ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఏప్రిల్ 1, 2008

**12** వ శా. స. **XIII** స. వాల్యూం -- **VI** నంబరు -- **4**

శక సంవత్సరము - **1930,** చైత్రం - **12**

**TUESDAY, THE 1st APRIL, 2008**

**12 L.A. XIII S. VOL-- VI No. - 4**

**12 - Chaitra, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| | | శ్రీమతి వి.ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకటరమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

(పదమూడవ సమావేశము ః ముప్పది నాల్గవరోజు)

మంగళ వారము, ఏప్రిల్ **1, 2008**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదనపై - చర్చ
(కొనసాగింపు)

------------

## మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదనపై – చర్చ
(కొనసాగింపు)

MR.SPEAKER: Yes, the Discussion continues.

శ్రీ వై రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, నిన్న తీర్మానంమీద తమరు ఏదో చెప్పారు . దానితో నిన్న సెషన్ ఎండ్ అయింది . ఆ తీర్మానం పాస్‌చేసి మిగతా డిబేట్‌కు వెళితే బాగుంటుంది .

MR.SPEAKER: I have already received the Resolution from the Government. But since it involves the entire House, ఈ చర్చ ప్రారంభం కానివ్వండి . నేను మిమ్ములను అందరినీ పిలిచి మాట్లాడి తీర్మానం ఫైనలైజ్ చేసిన తరువాత during the course in the next 1-2 hours, we will come back to the House.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మీరు ఎప్పుడు టైం ఫిక్స్‌చేస్తే అప్పుడేపోదాము . It has already come to your office.

శ్రీ వై . రామకృష్ణుడు : స్పీకర్ సర్, కాపీ సర్క్యులేట్ చేస్తే మేము కూడా మైండ్ అప్లయిచేసి తీర్మానం ఎట్లా ఉండాలనేది నిర్ణయం చేద్దాము .

MR.SPEAKER: Definitely, it will be given to you. No problem. ఈ చర్చ ప్రారంభమయిన తరువాత మిమ్ములను పిలుస్తాను. During the due course, మళ్లీ హౌస్‌కు వచ్చిన తరువాత చేద్దాము .

SRI Y.RAMAKRISHNUDU: Meanwhile, copy can be supplied to us.

MR.SPEAKER: It will be given to you. I will call all of you. We will sit and finalize. Also, we will take a view in the House.

SRI Y.RAMAKRISHNUDU: Meanwhile, we can be supplied with a copy of the Resolution.

MR.SPEAKER: No problem. I will ensure that. వెంకట రెడ్డిగారూ, before you begin, బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము . మీకు సమయం అరగంట ఇస్తున్నాము . అరగంటలో మీరు ఒక్కరే మాట్లాడుతారా, ఇద్దరు మాట్లాడుతారా మీ ఇష్టం . మీరు మాట్లాడే సమయంలో ఇప్పటివరకు ఎంత టైమ్ తీసుకున్నారో ఆ వివరాలు ప్రొసీజర్ హౌస్‌కు చెబుతాను .

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఈ మంత్రిమండలిపైన అవిశ్వాస తీర్మానంలో ఈ చర్చలో పాల్గొనే అవకాశం లభించింది . నిన్నటినుండి చర్చ కొనసాగుతున్న తరుణంలో సిపి ఐ పార్టీగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,

సంక్షేమ పథకాల అమలులో వైఫల్యం అన్నీ కూడా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది . అందుకే వీటికి సంబంధించి టిడిపి పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా తప్పకుండా మేమంతా పాల్గొనే అవకాశం లభించింది . అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెట్ కేటాయింపులు బాగా భారీగా పెరిగిన విషయం నేను ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు . ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ మనం మొన్ననే ఆమోదించుకున్నాము . ఈ డబ్బు ప్రజలనుండి పరోక్షపన్నుల రూపంలో వసూలు చేయబడుతుందనే విషయం కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు . ప్రజాస్వామ్యంలో ప్రజలచేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకమైన శ్రద్ధ కనపరచాల్సిన అవసరం ఉంది . ఏ ప్రభుత్వమయితే ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానంచేసి అమలుచేయదో ఆ ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా దూరం అవుతారు . ఈ రోజు అభివృద్ధి, కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు ఒకసారి నేను ఒక్కొక్క పథకం వారీగా మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . అయితే, ఈ సందర్భంగా ప్రధానంగా అభివృద్ధి , సంక్షేమ పథకాలకు సంబంధించి కేటాయింపులు అంకెలు ఘనంగా ఉండి, అమలులో అంతంత మాత్రంగా ఉందని స్పష్టంగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది . అయితే, ఈ ప్రభుత్వం కొన్ని ప్రతిష్టాత్మకమైన పథకాలు రూపొందించుకుని ఆ పథకాల అమలులో ఏరకంగా వైఫల్యం చెందుతుంది, ఆ పథకాలు ఏ విధంగా కొనసాగుతున్నాయి, అందులో లోపాలు ఏమిటి అని ప్రభుత్వదృష్టికి, ప్రజలదృష్టికి తేవలసిన దృష్ట్యా భూయజ్ఞానికి సంబంధించి ఏవిధంగా సాగుతుంది, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు ఏవిధంగా ఉందనేది తమరిద్వారా తెలియజేసేది, 9/77 యాక్ట్‌కు సంబంధించి 56 లక్షల ఎకరాల ప్రభుత్వభూమి గతం నుండి ఇప్పటివరకు పంపిణీ అయింది . అన్యాక్రాంతమైన భూములకు సంబంధించి , భూముల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఈ మధ్య చట్టానికి సవరణ తెచ్చాము . ఎందుకు భూములు అన్యాక్రాంతమయినాయి, చట్టం పకడ్‌బందీగా చేసి, శాసనసభ ఆమోదించినా అధికార యంత్రాంగం ఎందుకు వైఫల్యం చెందుతున్నారు లేకపోతే అమలు ఎందుకుచేయడంలేదు ? ఈ ప్రభుత్వం తప్పా, గత ప్రభుత్వం తప్పా అని ఆలోచించితే అప్పటినుండి ఇప్పటివరకు చట్టాలు వక్రీకరణకు గురవుతున్నాయి . సక్రమంగా అమలుపరచబడలేదు . అనేక సందర్భాలలో భూముల సమస్యలపైన చర్చించాము . మళ్లీ ఎందుకు చెబుతున్నానంటే, తప్పనిసరి పరిస్థితులలో భూ యజ్ఞం ఒక మంచి నినాదం అయినా దానిలో లోపాలు చూపించాల్సిన బాధ్యత ఉంది . భూమి చుట్టూ మనం తిరగుతున్నాము . భూమిపైన మనమంతా నిలబడుతున్నాము . ఈ భూమి ఎవరికయితే ఉంటుందో వారికి సమాజంలో గౌరవం ఉంటుంది . దానికి సంబంధించి వేరే చెప్పాల్సిన అవసరం లేదు . 73 భూ సవరణ చట్టం భూ స్థాపితం అయింది . చట్టాలన్నీ ఉన్నవారి చుట్టాలయినాయని, చట్టుబండలయినాయని అనేక సందర్భాలలో చెప్పాము . చెప్పిందే చెప్పాల్సి వస్తున్నది . 1980లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా, తెల్లకాగితంమీద రాసుకుంటే చెల్లుతుంది అన్నపుడు, దానికి అసెంబ్లీలో సవరణ తేవాలని చెప్పినా, గతం నుండి ఇప్పటివరకు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు . ఏ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి కనిపించడంలేదు . భూ యజ్ఞం అని చెప్పుకుంటూ ఇది వైఫల్యం కాదా అని అడుగుతున్నాను . ఈ ప్రభుత్వం 6 లక్షల ఎకరాలు పంపిణీచేశామని చెబుతున్నారు . ఏదయితే పేదవాళ్లు స్వాధీనంలో ఉన్నారో వారికి ఇచ్చారు తప్ప కొత్తగా ఇచ్చింది లేదు . వామపక్షాలు పెద్దఎత్తున భూపోరాటాలు చేపట్టాయి . ఆ సందర్భంగా ప్రభుత్వం కోనేరు రంగారావుగారి కమిటీ సిఫారసులు అమలుచేస్తామని కొన్ని సవరణలు తెచ్చి వాటిని అమలుచేయడానికి ప్రయత్నంచేస్తామని చెప్పారు . మేము తీవ్రమైన ఆందోళన చేసి ప్రత్యేక

కమీషనర్‌ను వేయాలని అడిగితే, కమీషనర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆ కమీషనర్ నిధులు, నిధులు లేని పరిస్థితిలో నిర్లక్ష్యం అవుతున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేని పరిస్థితి ఉంది. భూ పంపిణీలో పారదర్శకత లేదని అర్థం అవుతున్నది. సిపి ఐ పార్టీ అనేక సందర్భాలలో ఒకవైపు పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నాము. ఇంకొకవైపు ప్రభుత్వదృష్టికి ప్రాతినిధ్యం చేస్తున్నాము. అక్కడ పోరాటం, ఇక్కడ ప్రాతినిధ్యం రెండువైపులా వత్తిడిచేస్తున్నా, అమలు ఆమడదూరంలో కనిపిస్తుంది. ఉదాహరణకు ప్రకాశం జిల్లా చినగంజాంలో 565 ఎకరాలు గతంలో కేటాయించితే గత ప్రభుత్వకాలంలో ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రిగారు , ఇద్దరు అక్కడ చనిపోతే పోయి, వెంటనే మా ప్రభుత్వం వచ్చినపుడు భూమి స్వాధీనం చేసుకుంటుంది అన్నారు. ఇప్పుడు అనేక వొత్తిడుల మేరకు కేంద్రప్రభుత్వానికి లెటరురాశారు తప్ప అమలు ఇంకా జరగలేదు. రాజవరంలో ఇండ్లస్థలాలు 300 ఇవ్వాలని మా రాష్ట్రకార్యదర్శి జైలుకు వెళితే ఇప్పటికీ అతిగతి లేని పరిస్థితి ఉంది .కంభీరుగాం, భూపోరాటాలకు సంబంధించి ఇప్పటికి 30 సంవత్సరాలు అవుతుంది. కోర్టు లిటిగేషన్ పేరుతో ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి కనిపిస్తుంది. అలాగే బందరు దగ్గర 3 వేలమంది పేదవారు మాకు ఉప్పు తయారుచేసుకోడానికి పేదల సహకార సంఘంగా ఏర్పడితే వారికి భూమి కేటాయించడానికి చేతులు రావడంలేదు. కానీ, అదే బందరులో ఒక పెద్ద బడా కంపెనీకి ఒక రెండునెలల్లో 12 వేల ఎకరాలు ఈ ప్రభుత్వం కేటాయించిన పరిస్థితి కనిపిస్తుంది. అందువలన ఈ రకమైన పద్ధతులలో అనేక భూముల కేటాయింపులు, ఆ వివరాలు చెప్పడానికి సమయం కాదుగానీ, అనేకరకమైన పద్ధతులలో ఈ భూ పంపిణీ అనేది ఒకరకంగా నిర్లిప్తతకు గురవుతుంది. ఇది ఆషామాషీగా సాగుతున్నది. దీనిని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతున్నది. అందుకే కోనేరు రంగారావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. రెవిన్యూ విభాగం పూర్తిగా నిద్రావస్థలో ఉంది. స్కెలెటిన్ బాడీలాగా ఉంది. దానిని స్ట్రెంగ్తెన్ చేయాలని అంటే ఇప్పటివరకు దానిపైన చర్యలు తీసుకోలేదు.

ఉ.8.40

వారు సీనియర్ మంత్రి అయినప్పటికీ కూడా దాని మీద చర్యలు తీసుకోకపోవడం కరెక్టా అని అడుగుతున్నాను. సరే, గత ప్రభుత్వం నుంచి భూముల వేలం ప్రారంభమైంది కాబట్టి మేము కూడా చేస్తున్నామని, మీరు చెప్పవచ్చు. ఏది ఏమైనా భూములను అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పేదలలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇవ్వండి. 60 ఏళ్ల కాలంలో బిఆర్ అంబేద్కర్ గారు చెప్పిన క్రమంలో, రాజ్యాంగబద్ధంగా మనకు సంక్రమించిన ప్రాథమిక హక్కులలో వున్న కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్య సౌకర్యాల అమలులో అనేక వైఫల్యాలు కనపడుతున్నాయి. అందువల్ల భూములకు సంబంధించిన విషయంలో, నగరాలలో, పట్టణాలలో ఇప్పటికీ పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపులు చేయడం లేదు, ఆ విషయంలో చాలా అన్యాయంగా వుంది. కోర్టు లిటిగేషన్లు వున్నాయని అనేక సమస్యలను ప్రభుత్వం చెబుతోంది. ఏది ఏమైనప్పటికీ ఇళ్ల స్థలాలు ఇప్పటికీ అందకపోవడం, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల సందర్భంలో మాట్లాడతాను. ఇప్పటికీ రాష్ట్రంలో 50000 మంది గుడిసెలు వేసుకుని ప్రభుత్వ భూములలో 1, 2 సంవత్సరాల నుంచి అక్కడే వండుకుని తింటున్నారు. ఇండ్ల స్థలాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కనబరుస్తోందని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను.

అట్లాగే పుప్పాలగూడ కాందిశీకుల భూముల స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వం ఎంతో ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. కాగితాలు తారుమారు చేసే పరిస్థితి ఎట్లా వుందంటే, దాని ద్వారా రు.500 కోట్ల భూములను

కట్టబెట్టే పరిస్థితి వచ్చింది. అట్లాగే కోకాపేట ఎస్‌సి లాండ్స్ స్వాధీనం విషయంలో దాదాపు 100 ఎకరాల భూమిని సుమారు రు.25 కోట్లకు తీసుకోవడం అంటే అసలు పారదర్శకత లేకుండా జరిగింది. అట్లాగే సాగర్‌గూడా భూమి కుంభకోణానికి సంబంధించి, 900 ఎకరాలను అధికార పక్షం వారికి స్వాధీన పరిచారని, పోచారం భూసేకరణ పేరిట 391 ఎకరాల భూమి బలవంత స్వాధీనం అయిందని తెలుస్తోంది. ఇవన్నీ ఒక రకంగా ఈ ప్రభుత్వ వైఫల్యాలని తమరి ద్వారా చెప్పదలచుకున్నాను. ఇక ప్రత్యేక ఆర్థిక మండళ్ల విషయానికి సంబంధించి వేలాది ఎకరాల భూములను కాజేస్తున్నారు. ప్రధానంగా కాగ్ కూడా తప్పు పట్టింది. విశాఖలో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సంస్థకు ఎకరానికి రూపాయి చొప్పున 1000 ఎకరాల భూమిని కేటాయించారు. మరి ప్రభుత్వం ఎటు వైపు పోతోందని అడుగుతున్నాను. పేదలకు ఇళ్ల స్థలాలు వుండవు, సాగు చేసుకునేందుకు భూమి వుండదు. మేము ఎంత చెప్పినా అరణ్య రోదన అవుతోంది. మేము ఎంత చెప్పినా పట్టించుకోకుండా పోయింది. ఉద్యమాలు చేస్తే పిడిగుద్దులు గుద్ది జైళ్లలో పెట్టిన పరిస్థితి వుంది. ఇదేనా ప్రజాస్వామ్య ప్రభుత్వం ? ఇందుకేనా ప్రజలు ఎన్నుకున్నది ? పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములు ఇవ్వని పరిస్థితి వుంటే ప్రభుత్వం ఎక్కడికి పోతోంది ?

బడా పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు భూములను ప్రభుత్వం ఇస్తోంది అంటే ప్రభుత్వ వైఖరి ఏమిటి, ఎటువైపు పోతోంది అనే విషయం ఆలోచించవలసిన అవసరం వుంది. మనం పురోగమనం వైపు పోతున్నామా, లేక తిరోగమనం వైపు పోతున్నామా ? ప్రభుత్వం దీని మీద స్పందిస్తుందా లేదా అనే దానిపైన సీరియస్‌గా మీ ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాము. దానిపై స్పష్టమైన సమాధానం రావాలని కోరుతున్నాను.

ఇక ప్రభుత్వం యొక్క మరొక ప్రతిష్టాత్మకమైన పథకం జలయజ్ఞం . జలయజ్ఞాన్ని మేము స్వాగతిస్తున్నాము. 40 సంవత్సరాల పాటు అనేకమైన పోరాటాలు చేసాము. అనేక ప్రాజక్టులు పెండింగ్‌లో వున్నాయి, నిర్మాణ దశలో లేకుండా కూడా పోయాయి. రెండు సార్లు మా ప్రతినిధి బృందం ప్రాజక్టులను సందర్శించి ముఖ్యమంత్రి గారికి విజ్ఞాపన పత్రం ఇచ్చింది. ఉన్న లోపాలను, మీరు తీసుకోవలసిన స్టెప్స్ గురించి చాలా స్పష్టంగా చెప్పాము. మొట్టమొదట 26 ప్రాజక్టులను, రు.46000 కోట్లతో పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పింది. 5 సంవత్సరాలలో 18 ప్రాజక్టులను, 2 సంవత్సరాలలో 8 ప్రాజక్టులను చేస్తామని చెప్పారు. అందులో ఎన్ని పూర్తియ్యాయి, ఇంకా ఎన్ని పూర్తి కాలేదు, టైమ్ బౌండ్ ఎందుకు అమలు కావడం లేదు ? మొన్న ప్రధానమంత్రి గారి సమీక్షలో రు.1.30 లక్షల కోట్లకు పెరిగిందని చెప్పారు. దుమ్ముగూడెం సాగర్ టెయిల్‌పాండ్‌కు రు.8930 కోట్లు, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజక్టుకు రు.17,875 కోట్లు - తాజా టెండర్లతో రు.1.55 లక్షల కోట్లకు చేరుకుందని తెలుస్తోంది. ఎంతో పెద్దఎత్తున డబ్బులను వెచ్చిస్తున్న ఈ ప్రాజక్టులను ప్రభుత్వం అధునాతన దేవాలయాలు అంటోంది. మంచిదే, కాని నాణ్యతా ప్రమాణాలు లేకపోతే ప్రభుత్వం ఎటువైపు ఆలోచన చేస్తుందని అడుగుతున్నాను. మేము చెప్పాము, ఇంజనీర్లు తక్కువ మంది వున్నారు, చెకప్ చేసే వారు తక్కువ మంది వున్నారు, కాంట్రాక్టర్లు వారి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని స్పష్టంగా చెప్పాము. అయినా ఒక్కొక్క ప్రాజక్టుకు స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టి సూపర్‌వైజ్ చేయమని కూడా చెప్పాము. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో డిజైన్ల మార్పులు, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మా ప్రతినిధి బృందం వెళ్లి రిప్రజెంట్ చేసిన తరువాత ముఖ్యమంత్రి గారు ఎంక్వైరీ చేయించారు. తక్కువ డయామీటర్లు వున్న పైపులను వేసి కాజేయడానికి కాంట్రాక్టరు ప్రయత్నించారు. డిజైన్లు మార్పులలో కూడా గందరగోళాలు జరుగుతున్నాయని మేము చెప్పాము. అధికారులను సస్పెండ్ చేయడం, దీనివల్ల ఇంకా ప్రాజక్టుల మీద ప్రభుత్వం ఎందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరచడం లేదని తమరి ద్వారా

అడుగుతున్నాను. ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజక్టుకు సంబంధించి పదే పదే శాసన సభలో చర్చ జరుగుతోంది. గతంలో 15 రోజుల పాటు చర్చ జరిగింది, ఇప్పుడు కాగ్ తప్పు పట్టింది. పిఏసిలో దానిని పరిశీలిద్దామని 2, 3 సార్లు అధికారులతో మాట్లాడాము. ఫైల్స్ ఇంకా లోకాయుక్త దగ్గర వున్నాయని, తమకు ఇంకా రాలేదని, అందుచేత ఇవ్వలేమని అధికారులు చెప్పారు. రు.345.85 కోట్ల మేరకు అంచనాలను పెంచివేసారని కాగ్ తప్పు పట్టింది. కాగ్ కు తప్పు పట్టే అధికారం వుందా లేదా అనేది సమీక్ష చేసుకోవలసిన అవసరం వుంది. అయితే అధికారంలో లేనపుడు కాగ్ తప్పు పట్టింది కాబట్టి ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పడం, కాగ్‌కు అధికారం వుందని చెప్పవచ్చు. అధికారంలో వున్నపుడు ప్రాబ్లమ్స్‌ను రెక్టిఫై చేసుకోకుండా, కాగ్‌ను తప్పు పట్టే అధికారం వుందా అని ప్రశ్నిస్తే అది సరియైంది కాదని నేను భావిస్తున్నాను. తప్పులను సరిదిద్దుకుని ప్రజలకు జవాబుదారీగా వుండవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రాజక్టుల విషయంలో మొదటి నుంచీ చెబుతున్నాము. ఇపిసికు సంబంధించిన విషయంలో మరింత జాగ్రత్తగా వుండకపోతే ప్రజాధనం దుర్వినియోగమవుతుంది. మంచి కాన్‌సెప్ట్ అయినప్పటికీ, జవాబుదారీతనం లోపిస్తుంది, అది చెడుగా మార కూడదని కూడా చెప్పాము. అట్లాగే మొబిలైజేషన్ అడ్వాన్సులు, సబ్ కాంట్రాక్టులకు సంబంధించి, నియమనిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమాలను అరికట్టడంలో ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం సరియైంది కాదని చెప్పదలచుకున్నాను. అనేకమైన ప్రత్యేక ప్యాకేజ్‌లను నిర్వాసితులకు ఏర్పాటు చేసారు, అది మంచి ప్యాకేజ్ అని నేను చెప్పదలచుకున్నాను. ఇప్పటికీ భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారాన్ని ఇవ్వలేకపోయాము. ఎస్‌సి, ఎస్‌టిలు చాలా మంది మా దృష్టికి తీసుకొచ్చారు, భూములకు సంబంధించిన డబ్బులు వారికి రాలేదని. ప్రభుత్వం నుంచి అసైన్డ్ భూములను తీసుకున్నామని చెప్పారు. ఇటువంటి వాటిలో పారదర్శకత వుండాలి.

గత సెషన్‌లో మీ ఆద్వర్యంలో మైనింగ్‌లో జరిగిన అక్రమాలను పరిశీలించేందుకు ఫ్లోర్ లీడర్లను తమరు పంపించారు. ఓబుళాపురం మైన్స్, త్రిశూల్ సిమెంట్స్, రఘురాం సిమెంట్స్, బ్రాహ్మణి స్టీల్స్, అన్నిటినీ పరిశీలించి వచ్చాము. మీకు ఒక రిప్రజెంటేషన్‌ను కూడా ఇచ్చాము. దీనిపైన కొంత సమీక్ష చేయాలి, కొంత సమయం కావాలని ఒకటికి రెండు సార్లు లెటర్స్ వ్రాసాము. దాని మీద స్పందన రాలేదు. ఈ రోజున కూడా మా ఉద్దేశ్యం ఏమిటంటే ప్రభుత్వం నుంచి రావలసిన సొమ్ము కొంతమంది బడా కాంట్రాక్టర్లకు పోవడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. దానికి సంబంధించి మా పార్టీ ఆ సందర్భంగా మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దాని విషయంలో కూడా పరిశీలన చేయాలని మనవి చేస్తున్నాను. వీలైనంత వరకూ ప్రభుత్వ ఖజానాకు డబ్బు రాబట్టడానికి ప్రయతం చేస్తే మంచిదని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఇళ్ల స్థలాల విషయానికి సంబంధించిన విషయంలో ఈ ఆలోచన మంచిదని చెప్పాము. అమలులో వున్న లోపాలను గురించి చెప్పాము. అయితే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పేద వారికి వరాలను ప్రకటించారు కాని అవి శాపాలుగా మారకూడదని చెప్పడం జరిగింది. రు.27000 యూనిట్ కాస్ట్‌తో, రు.7500 సబ్సిడీతో ఇల్లు ఎట్లా పూర్తవుతుందని ప్రశ్నిస్తున్నాను. స్టీల్ ధర రు.1600, రు.1800 నుంచి రు.6000 వరకూ క్వింటాల్‌కు పెరిగింది. సిమెంట్, బ్రిక్, ఇసుక, ధరలు, లేబర్ ధరలు విపరీతంగా పెరిగిపోయిన తరువాత, మొదటి ఫేజ్‌లో స్వయంగా ఊరూరా తిరిగి బెనిఫిషియరీలతో మాట్లాడడం జరిగింది. వారు ఆర్థికంగా చితికిపోయి కట్టుకోలేని పరిస్థితులలో వున్నారు. అందులో వున్న లోపాలను గురించి చెప్పడం జరిగింది. ఉన్న వారు పెద్దగా కట్టుకున్నారు. కట్టుకున్న వారు కట్టుకుంటున్నారు. దానిని కూడా చెకప్

చేయకపోతే కష్టం . కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే చేసుకుంటున్నారని ఆరోపణలు వున్నా అది కరెక్టని నేను భావించడం లేదు.

ఉ.8.50

అయితే, దానిలో లోపాలు కనిపించే పరిస్థితి ఉంది. దానిని సీరియస్‌గా ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. పెన్షన్స్‌కి సంబంధంచి గ్రామ సభల్లో ఒక నిర్ణయం జరుగుతుంది. గందరగోళం జరుగుతోంది. అందరికి పెన్షన్స్, 60 సంవత్సరాలు నిండిన వారికి తెల్లకార్డ్, పెన్షన్స్ అమలు విషయంలో ఇబ్బందులున్నాయి. పట్టణాలలో ఇప్పటికీ ఇళ్ల స్థలాలు పరిష్కారం కాని పరిస్థితి ఉంది. ఇళ్ల విషయంలో ఫస్ట్ ఫేజ్ వారికి ఇళ్ల స్థలాలు ఇంకా రాకుండా ఎప్పుడు కడతారని ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడు ప్రశాంతమయిన ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల విషయంలో శ్రద్ధ వహించకపోతే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందా? చెడ్డ పేరు వస్తుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటాయి. ధరలు హద్దులు లేకుండా పోతున్నాయి. పేదవారికి రేటు తగ్గిస్తున్నారు, కాబట్టి కొంత వెసులుబాటు తప్ప కొనుక్కునే పరిస్థితి లేదు. నూనె ధరలు పెరిగాయి. పప్పు ధరలు ఎలా పెరిగాయో గమనించండి. మిగతా వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి . అల్టిమేట్‌గా వామ పక్షాలు ఈ విషయంలో చెప్పాము. కేంద్రంలో యుపిఏకి బయట నుండి మద్ధతు ఇస్తూనే, మొన్న మా జాతీయ మహాసభలో సిపియం జాతీయ మహాసభలో అక్కడ సీరియస్‌గా చెప్పాము. నిత్యావసర వస్తువుల ధరల పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని చెప్పాము. అక్రమంగా వ్యాపారస్తులు గోడౌన్‌లలో దాచిన నిత్యావసర వస్తువులపై దాడులు చేసి ప్రజలకు సరసమైన ధరలకు పంపిణీ చేయడానికి సీరియస్‌గా ప్రయత్నం చేస్తామని వామపక్షాలు నిర్ణయించాము. అందువల్ల కేంద్రం కూడా కదులుతుందనే ఆశను వ్యక్తపరుస్తున్నాము. రాష్ట్ర పరిధిలో ఉన్న రాష్ట్ర పౌర సరఫరాల విభాగం ఈరోజు ఏమి చేస్తుంది? గతంలో చెప్పాము. దాడులు చేసినప్పుడు చెప్పాము. ఆ సందర్భంలో చెబితే ఒకసారి మన రాష్ట్ర పౌర సరఫరాల విభాగం దాడులు చేస్తే, రు.70 కోట్లు అక్రమ నిల్వలు బయటకు వచ్చాయి. ఇప్పుడు ఎందుకు చేయడం లేదు? ముఖ్యమంత్రిగారు దాని మీద స్పందించకపోతే ఇది పెట్టుబడిదార్లకు, తోటి వ్యాపారస్థులకు కొమ్ముకాసినట్లుగా ఉంటుందితప్ప బడుగు,బలహీనవర్గాలకు, వారి సంక్షేమానికి తోడ్పడేటట్లు ఉండదని, ఈ విషయంలో స్పష్టత ఉండవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. ప్రత్యక్ష ఆందోళనకు తప్పనిసరి పరిస్థితిలో వెళ్లవలసి వస్తుందని చెబుతున్నాను. చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ విషయంలో అనేక లోపాలు ఉన్నాయి. ఈ లోపాలు అలాగే ఉంటే రెండు రూపాయలకు కిలో బియ్యం అమలులో అవరోధాలు ఎదుర్కొంటె, అనేక రకాలుగా ఈ బ్లాక్ మార్కెట్ పెరిగిపోయే అవకాశం ఉంటుంది. వాటి గురించి సీరియస్‌గా ఆలోచించి సమీక్షలో పెట్టుకుని జిల్లా సలహాసంఘ సమావేశాల్లో, మండల సలహాసంఘ సమావేశాల్లో చర్చించాలి. గ్రామాలలో అమలు ఉండదు. కార్డ్ ఎవరి వద్ద ఉన్నాయో తెలియదు. చాలా మంది అర్హులైన వారికి పింక్ కార్డులు ఉన్నాయి వైట్ కార్డులు రాలేదు. ఏమి అంటే సాఫ్ట్‌వేర్ ఇంకా + రాలేదని చెబుతున్నారు. మంత్రిగారితో, అధికారులతో మాట్లాడితే అలా చెబుతున్నారు. ఎప్పుడు వస్తుంది? 9వ తేదీ నుండి రెండు రూపాయలకు కిలో బియ్యం బ్రహ్మాండంగా అమలు చేయాలంటున్నామన్నారు. ఒక సామెత ఉంది. కుండెడు మంచినీరులో ఒక విషం చుక్క చాలు అన్నట్లు మీరు ఇంత మంచి చేసినా, ఊళ్లో 20,30,40 మంది తెల్లకార్డ్ ఉన్న వారు పింక్ కార్డ్‌తో వచ్చి, తమకు గతంలో వైట్ కార్డ్ ఉండిందనీ, మధ్యలో అధికారులు తప్పు చేసి మార్చారని చెబుతూ ఉంటే, దానిని అమలు చేయడం లేదు. సాఫ్ట్‌వేర్ వెంటనే అమలు చెయకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలియచేస్తున్నాను. ఈ యంత్రాంగాన్ని కదిలించడంలో ప్రభుత్వ వైఫల్యం లేదాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ రోజు పౌర సరఫరాల విభాగం

విషయంలో ఇన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు స్థానిక సంస్థల అధికారాల బదలాయింపుకి సంబంధించి కాగ్ తప్పు పట్టింది, ఎందుకు తప్పు పట్టింది? 1991లో కీ.శే. రాజీవ్‌గాంధి చాలా ఆలోచించి తీసుకువచ్చారు. స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు ఉండాలని తీసుకువచ్చారు. ప్రత్యేకమైన అధికారం ఉంటే బాగుంటుందని అన్నారు. ప్రతిసారి రాష్ట్రం జోక్యం చేసుకోవద్దు. 1995 నుండి ఇది అమలులో ఉంది. నేను మండల పరిషత్ అధ్యక్షుడిగా ఉన్నాను. ఇప్పటివరకూ దానికి సంబంధించిన అధికారాలు బదలాయించే పరిస్థితి లేదు. అధికారాలు బదలాయించకపోతే నిధులు ఇవ్వరు.ఈరకమైన పరిస్థితులు కేరళలో, పశ్చిమ బెంగాల్‌లో, మహారాష్ట్రలో కూడా కొంతమేరకు అమలవుతుంది. ప్రస్తుతం చూస్తే, మన భారతదేశంలో కేరళలో స్థానికసంస్థలకు సంబంధించిన నిధులు విధులు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడంవల్ల స్వచ్ఛమైన గ్రామ ప్రభుత్వాలు కనబడుతున్నాయి. దానిని కాగ్ తప్పుపట్టింది. 17 అధికారాలు బదలాయించడం అన్నారు. కాగితాలలో ఉన్నాయి , కాగ్ తప్పు పట్టింది. అటువంటి విషయాల మీద ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పారు. మేము అధికారాలు స్థానిక సంస్థలకు ఇస్తామన్నారు. ఏమి అధాకారాలు? ఎక్కడ ఇచ్చారు? ఇది కాగితాల మీద పరిమితమయితే సరిపోదు. సీరియస్‌గా అధికారాలు ఇవ్వకపోతే నిరాశ నిస్పృహలు ఉంటాయి. జనరల్ బాడీ మీటింగ్‌కి వెళితే సర్పంచ్, ఎంపిటిసిలు మా అధికారాలు మా అధికారాలుఅని గొడవలు పెడుతున్నారు. జిల్లా పరిషత్ మండల అధ్యక్షుడు,జడ్‌పిటిసి వారు అల్లరిచేసుకునే పరిస్థితి ఉంది. ఎవరి విధులు వారు నిర్వర్తించుకునే పరిస్థితిలో విఫలమవుతున్నారు. అనేక సందర్భాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. ఈ రోజు అన్ని సంస్కరణలు తీసుకువస్తున్నాము. కానీ ప్రభుత్వ యంత్రాంగం పరిపాలనా సంస్కరణలు ఎందుకు ఇలా చేయాలి? ఈ యంత్రాంగంతో మనం ఎలా పనులు చేయించగలమని గ్రామ పంచాయితీ కార్యదర్శి నుండి చీఫ్ సెక్రటరి వరకూ అనేక దొంతరలు ఉన్నాయి. సదరు స్టెప్స్ ఉన్నాయి. వీటి వల్ల పనులు సరిగ్గా కావడం లేదు. అనేక సందర్భాల్లో చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు దాని గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ఎక్కడికి వెళ్లినా సామాన్యుడికి ఒక సర్టిఫికేట్ కావాలన్నా జవాబుదారీతనం లేదు. ఈ ప్రభుత్వంలో వచ్చిందా, గత ప్రభుత్వంలో లేదా అంటే కాదు. ఇంతంకుముదు లేదా అంటే అవును, అవినీతి వ్యవస్థలో భాగం అనుకున్న ప్పుడు, వీలయినంత వరకూ తప్పకుండా అంతం చేయడానికి పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా మనకు పరిష్కారం దొరికే అవకాశం ఉంటుంది. తగ్గే అవకాశం ఉంది. దాని మీద తప్పకుండా దృ ష్టి కేంద్రీకరించకపోతే ఇబ్బంది. ఈ రోజు బడ్జట్‌లో చూస్తున్నాము. రు.70,000 కోట్లు సంక్షేమానికి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడానికి కేటాయింపు చేసుకున్నాము. మిగతాది సాలరీస్‌కి పోయినా రు.70,000 కోట్లు దాని మీద వాటన్నింటికి అమలు చేసేది ఎవరు? ప్రభుత్వ యంత్రాంగం, అది బలహీనంగా ఉంటే ఎలా? ప్రాక్టికల్‌గా దానికి సంబంధించిన విషయంలో సీరియస్‌గా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాము. మొదటి నుండి చెబుతున్నాము. గత ప్రభుత్వ కాలంలో అంతకు ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండేవారు. వారు వయసు పైబడి రిటైర్ అవుతున్నారు. పెళ్లి కూడా చేసుకోకుండా యువతీయువకులు నిరాశతో ఉంటున్నారు. తమకు భద్రత లేదు కాబట్టి ఏమీ చేయలేకపోతున్నామని బాధపడుతున్నారు. దానికి సంబంధించి కాంట్రాక్ట్ ఉద్యోగులను తప్పకుండా రెగ్యులరైజ్ చేయడానికి పరిశీలిస్తోందా, లేదా? ఎన్నికలలో చెప్పారు. ఆ విషయాలు ఏమిటి? తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇది వాగ్దానం కాదాఅని అడుగుతున్నాను. ఇటువంటి విషయాలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే మన ప్రభుత్వం తప్పనిసరిగా నిలబడగలుగుతుంది. దీనిని కూడా పరిశీలన చేయాలని కోరుతున్నాను. విద్యకి సంబంధించి చెప్పారు. ఈ రోజు ప్రతీ మనిషికి విజ్ఞానాన్ని సమకూర్చేది విద్య. విద్య లేని వాడు వింత పశువు అన్నట్లు ఈ రోజు ప్రాథమిక విద్య అమలు ఎలా ఉంది అంటే, సింగిల్ టీచర్ స్కూల్సు మూసివేస్తామన్నారు. సర్వ శిక్షా అభియాన్‌కి సంబంధించి రు.40 కోట్లు అవినితీ ఉందని పిఏసి కమిటీ బయటకు తీసుకువచ్చింది . ఎంక్వయిరీలు అయ్యాయి , అనేక మంది అందులో

భాగస్వాములని పత్రికలలో చూశాము. సుబ్రహ్మణ్యం, సరసాదేవి వీరు పేర్లు వచ్చాయి. వాటికి సంబంధించిన విషయాలను పకడ్బంధీగా అమలుపరచడంలో ఎంతవరకూ సక్సెస్ అయ్యారు? ఈ రోజు అవినీతికి సంబంధించి ప్రభుత్వం సీరియస్‌గా ఉంటే, యంత్రాంగం తప్పకుండా భయపడడానికి బాధ్యతగా గుర్తించి పని చేయడానికి, ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చేయడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల దానిని సీరియస్‌గా తీసుకోవాలి, అయితే, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. వైద్యానికి సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత సియం రిలీఫ్ ఫండ్ బ్రహ్మాండంగా అందరికి ఇస్తున్నారు. ఆ విషయంలో వేరే అభిప్రాయం లేదని అందరూ చెబుతున్నారు. ఆరోగ్యశ్రీ మంచిదే. దీని అమలుకు సంబంధించి మనప్రభుత్వం వైద్య సహాయం వాటిలో అధునాతనమైన పరికరాలు, యంత్రాలు సమకూర్చుకుంటే సిబ్బందిని సమకూర్చుకుంటే మంచిదే. అలా కాకుండా కేవలం కార్పొరేట్ ఆసుపత్రుల మీద ఆధారపడితే, అక్కడ వారు ఎస్టిమేట్ విపరీతంగా పెంచి టెస్ట్‌లకు సంబంధించి విపరీతంగా రేట్లు పెంచి ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసే అవకాశం ఉంది . దీనిని అడ్డుకునే ఆవశ్యకత ఉంది. కార్పొరేట్ హాస్పటల్‌కి ధీటుగా ప్రభుత్వం వైద్యాన్ని మెరుగుపరచాలనీ, ఆ బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను

**ఉ.9.00**

శ్రీ చాడా వెంకట రెడ్డి(కం. ): అందువల్ల దీనిపై మీ వైఖరి ఏమిటో చెప్పాలి. ఇవ్వాళ అక్కడక్కడా అవినీతి లీలలు కొనసాగడానికి మీరు తావిస్తారా లేక దానిపై చెక్ పెట్టి కంట్రోల్ చేస్తారా చెప్పాలి. అట్లాగే ఈ ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి సంబంధించి కొన్ని వేల కోట్ల రూపాయల టర్నోవర్ అయ్యే అవకాశముంది. నా నియోజకవర్గంలో కూడా చాలామంది ఆరోగ్యశ్రీ క్రింద నమోదు చేసుకుంటున్నారు. కార్డులు తీసుకుంటున్నారు. దీనిపట్ల ప్రజల్లో మంచి స్పందనే వస్తున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని ఆ పథకం అమలులో లోపాలు తలెత్తకుండా చేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ఈ విధమైన పద్ధతుల్లో ఇవ్వాళ కార్పొరేట్ వైద్యాన్ని ప్రోత్సహిస్తారా లేక ప్రభుత్వ రంగ వైద్యాన్ని మెరుగుపరచే విధంగా చర్యలు తీసుకుంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మేరకు డాక్టర్లను, సిబ్బందిని నియమిస్తారా అని అడుగుతున్నాను. వైద్య రంగంలో కాంట్రాక్ట్ బేసిస్ మీద నియామకాలు జరిపితే వాళ్లు ఎట్లా పని చేస్తారని ప్రశ్నిస్తున్నాను. ఆ రకంగా ప్రభుత్వం ప్రజల వైపు నుంచి వైఫల్యం చెందుతున్న పరిస్థితిని అరికట్టాలని కోరుతున్నాను. ఇవ్వాళ వ్యవసాయం అనేది మన రాష్ట్రంలోని చాలామంది ప్రజలకు ప్రధానమైన వృత్తి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందింది. గతంలో కరువులున్నా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బాగా వర్షాలు పడ్డాయి. సరే, వరుణదేవుడు కరుణించాడని అనుకున్నా ఇవ్వాళ వ్యవసాయరంగం అవసరాలు కూడా పెరిగాయి. పెట్టుబడులు కూడా పెరిగాయి. వ్యవసాయ రంగానికి సంబంధించిప్రత్యేక ప్యాకేజీల ద్వారా, రైతాంగ సంక్షేమ కార్యక్రమాల ద్వారా అభివృద్ధిని సాధించినా, హెల్ప్‌లైన్ల ద్వారా రైతుల ఆత్మహత్యల పరంపరను అరికట్టగలిగినా ఇవ్వాళ ప్రకృతివైపరీత్యాలపైన ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరమేర్పడింది. అందువల్ల జయతీ ఘోష్ కమీషన్, రాంచెన్నారెడ్డి కమీషన్ సిఫార్సులను ఇలాంటి వాటి విషయంలో అమలు చేస్తామని చెబుతున్నారు. వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఇవ్వాళ ఆదర్శరైతులకు సంబంధించిన వాళ్లు కాంగ్రెస్ పార్టీ వాళ్లా లేక మరొక పార్టీ వాళ్లా అనేది అటుంచితే వారికి వ్యవసాయంపై అనుభవం వుందా లేదా అన్నది చూడాలి. అలా కాకుండా ఇవ్వాళ మెకానిక్కులను కూడా ఆదర్శ రైతులుగా నియమించిన పరిస్థితి వుంటే దాని వల్ల ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుంది. ఇది దురుద్దేశంతో చెప్పడం లేదు. మంచి ఉద్దేశంతోనే చెపుతున్నాము. ప్రతిపక్షం చెప్పే మంచిని ప్రభుత్వం స్వీకరించకపోతే మేము చేయగలిగిందేమీ లేదు.

మిస్టర్ స్పీకర్: పూర్తి చేయండి.......

శ్రీచాడా వెంకట రెడ్డిః ఇవ్వాళ ఆకాల వర్షాలు, వడగళ్ల వానలు, ప్రకృతివైపరీత్యాల వల్ల వ్యవసాయ రంగం నష్టాలకు గురవుతున్నది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల ద్రాక్షతోటలకు చాలా అన్యాయం జరిగిందని ఆ రైతులు ఆందోళన పడుతున్నారు. వాళ్లను ఆదుకోవడానికి ఒక మంచి ప్యాకేజీ ఇవ్వాల్సిన అవసరమున్నది. ఆయా పంటలకు సంబంధించి ఇవ్వాళ పెట్టుబడులు కూడా పెరిగాయి. అందువల్ల ఇవ్వాళ ప్రభుత్వం ఇస్తున్న నష్ట పరిహారం ఏదైతే వుందో అది సరిపోదని చెప్పదలచుకున్నాను. నిజంగానే మాది రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం అకాల వర్శాలు, వడగళ్ల వానలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విషయంలో ప్రభుత్వం వైపు నుంచి వుండాల్సినంత చిత్తశుద్ధి లేదని నేను అభిప్రాయపడుతున్నాను. అందువల్ల .........

మిస్టర్ స్పీకర్ః వెంకట రెడ్డి గారూ, మీకు కేటాయించిన అరగంట సమయం పూర్తయిపోయింది. ఇప్పుడు మీరు గ్రేస్ టైంలో వున్నారు. కాబట్టి ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి.......

శ్రీ చాడా వెంకట రెడ్డిః అందువల్ల వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరముందని నేను తెలియజేస్తున్నాను. ఇక అసంఘటిత కార్మికులకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఈ సభలో హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు నిలబెట్టుకోలేకపోయారు. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా చట్టం తెస్తామని చెప్పారు. కాని ఆ చట్టం ఇంకా రావడం లేదు. అసంఘటిత కార్మికులు ఈ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది వరకు వున్నారు. కాని చట్టాలు లేనందున వాళ్లకు రావలసిన బెనిఫిట్స్ రావడం లేదు. వాళ్లకు సంబంధించి ఏదైనా ప్రమాదవశాత్తు కాళ్లూ రెక్కలూ కోల్పోయినా లేక చనిపోయినా వారికి నష్ట పరిహాం కాని, ఎక్స్ గ్రేషియా కాని చట్టం లేదు కాబట్టి రాదంటే ఎలా? మన పక్కనున్న మద్రాసులో వుంది, మహారాష్ట్రలో వుంది. ఆ రాష్ట్రాలలో వున్న చట్టాలను అధ్యయనం చేసి చట్టాలు తీసుకొస్తామని చెప్పినా మీరు ఎందుకు తీసుకురాలేకపోయారు? ఈ అసంఘటిత రంగంలో హమాలీ కార్మికులు, రిక్షాకార్మికులు, ప్లంబర్ కార్మికులు, గృహనిర్మాణ కార్మికులు చాలా మంది వున్నారు. వాళ్లకు ఏదైనా ప్రమాదం కాని ప్రాణ నష్టం కాని జరిగితే ప్రభుత్వం వైపు నుంచి ఆదుకునే దిక్కులేక కొట్టుమిట్టాడుతున్నపరిస్థితి వుంది. ఇవ్వాళ కేంద్రం కూడా వీరికి సంబంధించి ఒక ప్రత్యేక చట్టం రూపొందించింది. కనీసం దాని వెలుతురులోనైనా ఒక చట్టం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే ఇవ్వాళ నోడల్ ఏజన్సీ విషయానికి సంబంధించి ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. కాని ఆ కమిటి ఎన్ని సమావేశాలు నిర్వహించింది? సంక్షేమ రంగంలో పారదర్శకత పాటిస్తామంటూ సంక్షేమ బాట పెట్టి కచ్చితంగా ఏడవ తేదీనాటికి ఎస్టిమేట్స్ రావాలని, 15వ తేదీనాటికి మంజూరు చేస్తామని చెప్పారు. కాని ఇవ్వాళ ఒకటవ తారీఖులో వున్నాము. ఈ సంక్షేమ రంగంలో వున్న లోపాలను సరిదిద్ది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించి మీరు చెప్పిన దానికి, చేస్తున్న దానికి పొంతన లేకుండా ఎటువైపు మీరు పోతున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. ఇవ్వాళ హాస్టల్ల మరమ్మత్తుల విషయంలో కాని, మౌలికసదుపాయాల కల్పన విషయంలో కాని పేద విద్యార్థులను ఆదుకోవాల్సిన ఆవశ్యకత, బాధ్యతప్రభుత్వం మీద వుందని నేను గుర్తు చేస్తూ మీరు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. అట్లాగే సంక్షేమ రంగానికి సంబంధించి అనేక వైఫల్యాల విషయంలో దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఇవ్వాళ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ రుణాల రద్దుకు సంబంధించి వరాల జల్లులు కురిపించారు. అట్లాగే గీత ఫెడరేషన్ అప్పులను రద్దు చేసే విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయకపోతే ఎటువైపు మీ ప్రయాణం అని నేను అడగదలచుకున్నాను. వీటన్నిటి విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని, ఇందాక నేను చెప్పినట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్లకు సంబంధించి

రుణాలను రద్దు పరిచారు. నేను గతంలో కూడా చెప్పాను. ఇప్పుడు కూడా మళ్లీ చెబుతున్నాను. వాణిజ్య బ్యాంకులకు సంబంధించిన రుణాల రద్దు విషయంలో కూడా ప్రభుత్వం స్పందించి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరముందని నేను అభిప్రాయపడుతున్నాను.

ప్రధానంగా ఈ రోజు అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వం ఏ రకంగా స్పందిస్తుంది? తెలిసి కొన్ని, తెలియక కొని జరుగుతున్న పరిణామాలపైన, డిఫెక్ట్స్ పైన ప్రభుత్వం స్పందించి వాటిని తొలగించుకోవడానికి తగు చర్యలు తీసుకుంటుందా అని నేను అడుగుతున్నాను. అలాగే ఇవ్వాళ ప్రభుత్వ యంత్రాంగం అవినీతి నిలయంగా మారిపోయిన పరిస్థితి వుంది. అందువల్ల ఈ విషయంలో నిన్న మనం ఈ శాసనసభలో ఒక హైకోర్టు న్యాయమూర్తి చేత జుడిషియల్ విచారణ జరిపించేందుకు వీలుగా ఒక తీర్మానం చేయాలనుకున్నాము. ఆ విధంగా చేస్తే ప్రజల్లోకి మంచి సింప్టమ్స్ పోతాయి. దాని వల్ల తప్పనిసరిగా ప్రభుత్వం యంత్రాంగం కూడా పారదర్శకంగా వుండడానికి అవకాశముంటుంది. అందువల్ల అవినీతికి సంబంధించి పారదర్శకత అంశాన్ని నేను స్వాగతించాను.

ఎందుకంటే అవినీతి అక్రమాలతో ఎవరెవరు తమ ఆస్తులను ఏ విధంగా పెంచుకున్నారన్న విషయాలపై లోతుగా అధ్యయనం చేసి ఎవరు తప్పు చేసినా అలాంటి వారిని ఉపేక్షించకుండా కఠినచర్యలు తీసుకుంటే ప్రభుత్వ యంత్రాంగంలో కొంతైనా భయం, భక్తి వస్తుంది. అలాగే మనం పారదర్శకంగా వుండి ప్రభుత్వం యంత్రాంగం, ఇతరులు కూడా పారదర్శకంగా వుండేలా చర్యలు తీసుకున్నట్లయితే కొంతవరకైనా మన సమాజం బాగుపడే అవకాశముంటుందని నేను అభిప్రాయపడుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః థాంక్యూ........... గురుమూర్తిరెడ్డి గారూ, ఈ రోజు మీరు పుట్టిన రోజు. మీ పుట్టిన రోజు సందర్భంగా ఈ సభ తరపున మీకు శుభాకాంక్షలు.

శ్రీ జి.గురుమూర్తి రెడ్డి(పెందుర్తి)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి సమక్షంలో గౌరవ శాసనసభలోని సభ్యులందరి తరపున నాకు ఈ సభ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినందుకు అందరికీ కృత జ్ఞతలు తెలియజేసుకుంటూ మధ్యాహ్నం అందరికీ భోజనం ఏర్పాటు చేశాను కాబట్టి భోజనం అందరూ భోజనం చేయాలని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, సభ తరపున జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి అభ్యంతరం లేదు కానీ ఈ హౌస్‌లో వర్కింగ్ లంచ్ అయితే అసెంబ్లీ తరపున తమరు పెట్టాలి. కాని ఇలా ఓపెన్‌గా ప్రైవేట్ లంచ్ గురించి మాట్లాడడం సాంప్రదాయం కాదు. ఆనవాయితీ కాదు. సరే, వారు ఆనందంతో పెట్టారు. వెళ్లే వాళ్లు వెళతారు. అది వేరే సంగతి. కాని హౌస్‌లో ఈ విధంగా ఇన్‌వైట్ చేయడం మంచి సాంప్రదాయం కాదు.

ఉ.9.10

మిస్టర్ స్పీకర్ ః కె. మోహన్ రెడ్డిగారూ, ఈరోజు మీ జన్మదినం సందర్భంగా సభ తరపున మీకు శుభాకాంక్షలు .

శ్రీ కె. మోహన్ రెడ్డి : థ్యాంక్యూ సార్ .

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు): అధ్యక్షా, ఈరోజు మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఈ అవిశ్వాస తీర్మానంపై మాట్లాడే ముందు నాకు మూడు సామెతలు గుర్తుకు వస్తున్నాయి. ఒకటి – నరం లేని నాలుక ఏవిధంగానైనా మాట్లాడుతుంది, రెండు – పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనబడుతుంది, మూడు – ఒక నల్ల మేకను తీసుకెళుతుంటే కుక్క కుక్క అని అన్న సామెతలు గుర్తుకు వస్తున్నాయి. అధ్యక్షా, 1989 నుంచి మధ్యలో ఒక నాలుగేళ్లు తప్ప కంటిన్యూగా ఈ సభలో నేను సభ్యునిగా వున్నాను. ఈ సభలో 1983 లో అపోజిషన్ లీడర్‌గా మదన్ మోహన్‌గారు చేశారు, 1985 లో బాగారెడ్డిగారు చేశారు, అదే విధంగా 1989 లో స్వర్గీయ యన్.టి. రామారావుగారు అపోజిషన్ లీడర్‌గా చేశారు . తర్వాత భాష ప్రాబ్లంగా వున్నప్పటికీ కూడా పి. జనార్ధన్ రెడ్డిగారు అపోజిషన్ లీడర్‌గా చేశారు. ఈ సభలో నేను ఉన్నటువంటి కాలంలో జైపాల్‌రెడ్డిగారు గానీ, వెంకయ్యనాయుడు గారు కానీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులైన బోడేపూడి వెంకటేశ్వర రావుగారు గానీ, , పువ్వాడ నాగేశ్వరరావుగారు గానీ,చెన్నమనేని రాజేశ్వరరావుగారు గానీ, వీళ్లందరూ అపోజి షన్ లీడర్స్‌గా వారి వారి పాత్రలను ఏవిధంగా ఈ శాసనసభలో ప్రతిబింబింపజేశారు అనే విషయం ఒకసారి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ చూస్తే తెలుస్తుంది. ఏవిధంగా వాళ్లు ప్రభుత్వ పాలసీల మీద మాట్లాడారు, ఏవిధంగా ఎంత సున్నితంగా ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తి చూపారు, ఏమాత్రం కూడా ఎమోషన్స్ లేకుండా, ఎదుటి వారి మనసు గాయపరచకుండా .......

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) : సార్, వారు ఒక కామెంట్ చేశారు. పి. జనార్ధన్ రెడ్డిగారికి భాషా సమస్య ఉన్నప్పటికీ ... అని అన్నారు. ఈ సభలో ప్రజల కరెక్టు భాష మాట్లాడేది ఒక్క జనార్ధన్‌రెడ్డిగారే. తాను బయట ఎవరినైతే రెప్రజెంట్ చేస్తున్నారో, వాళ్లు ఏవిధంగా మాట్లాడుకుంటారో ఆవిధంగానే మాట్లాడే వ్యక్తి జనార్ధన్‌రెడ్డిగారు. ఆయనకు భాషా సమస్య వున్నట్లు మేము అనుకోవడం లేదు . ప్రజల భాష మాట్లాడే వ్యక్తి జనార్ధన్‌రెడ్డిగారు . అందుకని let us not insult the people.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, దాంట్లో నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. భాష అంటే fluency గురించే ఆ మాట అన్నానే తప్ప, ఆయన నిజంగా పేద ప్రజానీకం భాష మాట్లాడుతారు. దేవేందర్‌గౌడుగారు చెప్పినట్లుగా నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. పోనీ ఆవిధంగానైనా జనార్ధన్‌రెడ్డిగారిని గుర్తించారు, సంతోషం . ఆరోజుల్లో ఏవిధంగా శాసనసభ సమావేశాలు జరిగాయో రికార్డులు చూస్తే తెలుస్తుంది. రాజశే ఖర్ రెడ్డిగారు అపోజిషన్ లీడర్‌గా వున్నపుడు నేను సభలో లేను. వాళ్లు ప్రవర్తించిన తీరు ఏవిధంగా వుంది, మన తరాలే గాకుండా రాబోయే తరాలకు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ గానీ, పార్లమెంటరీ సాంప్రదాయాలు గానీ తెలి యజెప్పేలా ఏవిధంగా వాళ్లు ప్రవర్తించారన్నది ఒకసారి రికార్డులు చూసుకుంటే తెలుస్తుంది. ఈరోజు అపో జిషన్ లీడర్‌గా వున్న ఆయన భాష దగ్గర నుంచి చూసుకుంటే ఇది ఎక్కడికి వెళుతోందో ఒకసారి ఆలోచించుకో వాలి. వారి భాష గురించి కూడా నేను ఒక కామెంట్ చెబుతున్నాను. వారు(డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి) ఏ స్థానంలో నుంచి వచ్చినా ఇక్కడ ముఖ్యమంత్రిగా కూర్చున్నారు, మా, మీ ముఖ్యమంత్రిగా కాకుండా మన ముఖ్యమంత్రిగా కూర్చున్నారు. ఆయన(యన్. చంద్రబాబు నాయుడు) అంటారు – ముఖ్యమంత్రిగారిది వెకిలి నవ్వు అంటారు, ఏడ్వలేక నవ్వుతున్నారని అంటున్నారు. ఈ సందర్భంగా నేను ఒకటి మాత్రం చెబుతు న్నాను అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈరోజు ఆవిధంగా నిండుగా మనసారా నవ్వుతున్నారు కాబట్టే రాష్ట్రం నలువైపులా వర్షాలు పడుతున్నాయి, ఈ రాష్ట్రం నేడు సస్యశ్యామలంగా వుందంటే ఆ నవ్వు పుణ్యమేనని చెబు

తున్నాను. అధ్యక్షా, ఆయనగారు(చంద్రబాబు నాయుడు) నవ్వక నవ్వక నవ్వినా లేక ఒకసారి డ్యాన్స్ చేస్తే హైదరాబాదులో 50 మంది చనిపోయారు .

ఈరోజు మేము గుండెల నిండా ఆత్మ విశ్వాసంతో, మేము చేసిన పనులను ప్రజలకు చెప్పి, ప్రజల ముందుకు వెళ్లే స్థితిలో మేము వున్నాం . ఎక్కడా కూడా మేము తల దించుకునే పరిస్థితుల్లో లేము . మేము చేసిన పనులు ఇటువంటివి అని ఈరోజు ప్రజలకు చెప్పగలిగిన దమ్ము, సత్తా మా ప్రభుత్వానికి వుంది. మా ప్రభుత్వం చేసిన పనులు ఆవిధంగా వున్నాయి కాబట్టే జనంలోకి ధైర్యంగా వెళ్లే పరిస్థితి వుందని చెబుతున్నాను. నిన్న వాళ్లు ఒకటి, రెండు గంటలు మాట్లాడారు. ఒక్క పాలసీ మీద కూడా వాళ్లు వ్యతిరేకించలేదు. వారిది ఒకే ఒక ఎజెండా, అవినీతి అనే దాని మీద మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఒక బలమైన నాయకుణ్ణి, పేద ప్రజల ఇళ్లల్లో దీపం వెలిగించి సంతోషించే నాయకుణ్ణి, వంద మంది కోసం ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకునే నాయకుణ్ణి, ప్రజల్లోకి వెళ్లనీయకుండా , పరిగెత్తే గుర్రానికి ఏవిధంగా కళ్లెం వేయాలని, కొన్ని పత్రికలు ఏదో రాస్తే అదే నిజమనుకుని , అభూత కల్పనలతో ఆ పరిగెత్తే గుర్రానికి కళ్లెం వేయాలని అపోజిషన్ వాళ్లు చూస్తున్నారు. సముద్రంలో మునిగిపోతుంటే కుక్కతోకను పట్టుకుని ఈదాలనే ఆలోచన చేస్తారే, ఆవిధంగా ఎక్కడైనా అధికారులు పొరపాట్లు చేస్తే వాటిని పట్టుకుని భూతద్దంలో చూపించాలనే ఆలోచన చేస్తున్నారు వాళ్లు, ఒకసారి వాళ్లకు వాళ్లే ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు మాకు మిత్ర పక్షాల నాయకులున్నారు. నేను 1999 – 2004 లో సభలో వున్నాను. ఆరోజు సిపియం వాళ్లు , సిపిఐ వాళ్లు, మేము కలిసి పేద వారికి వైట్ కార్డుల కోసం రోడ్ల మీద ధర్నాలు చేశాం . ఆరోజు మా మిత్ర పక్షాల వాళ్లు కొంత ముందడుగు వేసి కొంతమంది అధికారులను, మంత్రులను manhandle చేశారు. కానీ మీ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎలక్షన్స్ ముందు కూపన్లు తప్ప ఎక్కడైనా వైట్ కార్డులు ఇచ్చారా అని అడుగుతున్నాను. మీ అంతట మీరు పరిశీలన చేసుకోండి. ఈరోజు మేము చేయగలుగుతున్నాం, ఇల్లిల్లు సర్వే చేశాం . ఒక కోటి ఎనభై లక్షల వైట్ కార్డులు ఇవ్వగలిగాం . ఈరోజు జనం ముందుకు వెళుతున్నాం, చెబుతున్నాం . ఇంతకు ముందు వెంకటరెడ్డిగారు చెప్పారు, అధికార్లు ఊర్లలోకి వెళ్లినపుడు ఆ సమయంలో ఊర్లో కొంతమంది లేకపోతే, 10 కార్డులో, ఐదు కార్డులో మిస్ అయి వుండవచ్చు, వాటిని పట్టుకుని భూతద్దంలో చూపెట్టడం, పత్రికలలో ఫోటోలు వేయడం, ఎక్కడ ఎక్కడ అని అడుగుతున్నారు. ప్రతి ఊరికి రమ్మని నేను అడుగుతున్నాను, ప్రతి ఊరిలో అటువంటి పది, పదిహేను తప్ప ఎక్కడైనా పొరపాటు జరిగిందా అని అడుగుతున్నాను. గతంలో పెన్షన్లకు సంబంధించి ఎవరైనా చచ్చిపోతే కాని తమకు రావని ఎదురు చూసేవాళ్లం . ఈరోజు ఒకటి నుంచి ఐదో తారీఖు లోపల వితంతువులకు గానీ, వికలాంగులకు గానీ, వృద్ధులకు గానీ నెలకు రూ. 200 లు ఇస్తున్న ఘనత రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సభా ముఖంగా మనవి చేస్తున్నాను. కాదని చెప్పమనండి. ఇంతకు ముందు వెంకటరెడ్డి గారు చెప్పారు. 65 ఏళ్లు దాటిన వారికి వైట్ కార్డులు లేవు, కొంత మంది తీసుకోలేదని అన్నారు. అటువంటివి ఏమైనా వుంటే ఆలోచించాలి. ఎక్కడైనా ఏ ఊరిలో ఎప్పుడు అమలు పరచలేదో చెప్పమనండి. ఇంతకు ముందు కూడా హౌసింగ్ ప్రోగ్రాము ఉండేది. సంతకాలు పెట్టి అప్పుజెప్పేవాళ్లం .

ఉ. 9.20

మేము ఎం.ఈ.ఓలను వేస్తున్నాము. ఆ ఇల్లు ఎంతవరకూ వచ్చింది, పునాదుల వరకూ వచ్చిందా, స్లాబ్ వరకూ వచ్చిందా, బెనిఫిషరీకి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఏ విధంగా ఉంది అని మా అధికారులు చూస్తున్నారు. అధికారుల ద్వారా ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుంది. 25 వేల రూపాయలు ఏ విధంగా

సరిపోతాయని ప్రతిపక్షనాయకులు చెబుతున్నారు. 25 వేల రూపాయల లోన్ ఇస్తున్నాము. ఇది కాక, 3200 రూపాయలు ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్ క్రింద, లెవలింగ్ కి అయిదు వేల రూపాయలు, ఇందిరా క్రాంతి పథకం క్రింద 20 వేల రూపాయలు, సబ్సిడీ క్రింద యాభై బస్తాల సిమెంట్ ఇస్తున్నాము. ఈ విధంగా ఇళ్లు కట్టించే కార్యక్రమం చేస్తున్నాము. రాష్ట్రంలో దరిదాపు 45 వేల ఇళ్లను నిర్మించడం జరిగిందని చెబుతున్నాను.

అధ్యక్షా, ఇంకొకటి. ఉచిత విద్యుత్ గురించి నిన్న మాట్లాడారు. మేము ఉచిత విద్యుత్‌ని ఇచ్చాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాడు, 1200 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను రద్దు చేసామని చెబుతున్నాను. కరెంట్ ఛార్జీలు ఒక్క పైసా పెంచకుండా నిరంతర విద్యుత్‌సరఫరాని అందిస్తున్నాము. చెప్పిన వాగ్దానాలను అమలుపరుస్తున్నాము. కరెంట్‌కి ఒక్క రూపాయి కూడా పెంచలేదు. మా ప్రభుత్వ ధ్యేయం ఒక్కటే. ప్రతి ఒక్కరినీ ఆర్థికంగా నిలబెట్టాలని మా ధ్యేయం. రెక్క ఆడితే గాని డొక్క ఆడని ప్రజానీకం ఉన్నారు. రాత్రి, పగలు, ఎండా, వాన అనే తేడా లేకుండా కష్టపడి పనిచేసినా సంసారాన్ని బాగుచేసుకోలేకపోతున్నారు. వాళ్లకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని, వాళ్ల కుటుంబాలని బాగు చెయ్యాలని, వాళ్ల పిల్లలు సుఖసంతోషాలతో ఉండాలని, వాళ్ల పిల్లలు బాగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి, భారతదేశం గర్వపడే పౌరులుగా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో మా వంతు కర్తవ్యంగా పావలా వడ్డీకి రుణాలిస్తున్నామని, వారిని ఆర్థికంగా నిలబెడుతున్నామా లేదా అని వారిని అడుగుతున్నాము.

అధ్యక్షా, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తాము. మేము రెక్టిఫై చేసుకుంటాము. కుల, మతాలు లేకుండా, పార్టీలకు అతీతంగా, వారు ఏ పార్టీ అయినా, ఏ కులమయినా సరే వాళ్ల ఇళ్లల్లో దీపం వెలిగించడమే మా ధ్యేయం అని మొట్టమొదటి నుండి చెబుతున్నాము. దానికి అనుగుణంగా మేము పనిచేస్తున్నాము. ఎక్కడైనా చిన్న పొరపాట్లు ఉంటే వాటిని భూతద్దంలో చూపించి, ఈ ప్రభుత్వ యంత్రాంగం ఈ విధంగానే పనిచేస్తుందనే అభూతకల్పన కల్పించకండని మనవిచేస్తున్నాను. పనిచేసే ప్రభుత్వాన్ని మెచ్చుకోవాలని, మంచి సజెషన్స్ ఇవ్వాలని వారికి మనవిచేస్తున్నాను.

ఆధ్యక్షా, 1983కు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ రోజున మేము ఇంత అసూయ పడలేదు. ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల తీర్పుకు కట్టుబడి ఉన్నామని చెప్పాము. 9 సంవత్సరాలు వాళ్లు అధికారంలో ఉన్నారు. ఇంత అసూయ, ఆక్రోశం వాళ్లకు ఎందుకు అని అడుగుతున్నాను. ఏమయ్యింది? ప్రజలు వాళ్లని కాదన్నారు, వారిని అక్కడ కూర్చోబెట్టారు. మాకు అధికారం అప్పజెప్పారు. మేము ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. మేము మంచి చేస్తున్నామా, చెడు చేస్తున్నామా అని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అనుభవించే వాళ్లు అనుభవిస్తున్నారు. మరో సంవత్సరం తరువాత ప్రజల తీర్పు ఇస్తారు. ప్రజల తీర్పు కోసం మనం వెళ్తున్నాము. ఆ తీర్పు రాకముందే నువ్వు దిగిపోవాలి, నువ్వు దిగిపోవాలి అని వాళ్లు ముఖ్యమంత్రి గారిని అంటున్నారు. నిద్రలోనూ దిగిపోవాలంటారు, కలలో దిగిపోవాలంటారు, పొద్దున్న లేచి పేపర్ చూసినప్పుడూ దిగిపోవాలని అంటారు. ఎందుకు ఇంత ఆత్రుత, ఎందుకు ఇంత కసి అని అడుగుతున్నాను. మేము చేసే పనుల గురించి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇరిగేషన్. వాళ్లు ఎప్పుడైనా, ఎక్కడైనా ఇరిగేషన్‌కి రూపాయి ఖర్చుపెట్టగలిగారా? ఇరిగేషన్ మీద వాళ్ల నాయకుని పాలసీ ఏమిటో చెప్పమనండి. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. అప్పుడు దేవేందర్

గౌడ్ గారు, జనార్ధన రెడ్డి గారు కూడా ఉన్నారు. ఇప్పుడు, ప్రాణహిత చేవెళ్ల, కృష్ణా జలాలు, దుమ్ముగూడెం ప్రాజెక్టు అని అంటున్నారు. మేము అధికారంలోకి వచ్చినతరువాత వీటిని వెలికి తీసి కార్యక్రమాలను చేపడుతున్నాము. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కి సంబంధించి బడ్జెట్ అలాట్ చేశాము. ఖర్చు పెడుతున్నాము. వాళ్లు ఎందుకు ఆ రోజు కామ్‌గా కూర్చున్నారు? You are No.1, No.2. ఆ రోజు ఎందుకు వీటిని కాదన్నారు? మా సోదరుడు వెంకట్‌రెడ్డి గారు చొక్కా చింపుకున్నారు. పులిచింతల ప్రాజెక్ట్ కట్టొద్దు అని అన్నారు. అంతకు ముందు సంవత్సరానికి ఒక కోటి రూపాయలు ఇచ్చేవారు. ఆయన చొక్కా చించుకున్న తరువాత బడ్జెట్ అయిదు లక్షల రూపాయలకు వచ్చింది. అడ్మినిస్ట్రేషన్ నడిపే వ్యక్తి , ఎవరో ఒకరు జడిపిస్తే, జడిసినట్లయితే ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా నడిపించగలరు? అధికారంలోకి రాక ముందు, అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు పులిచింతల ప్రాజెక్టును కడతాము, కృష్ణా డెల్టా పనులు చేస్తామని రాయలసీమలో, తెలంగాణాలో చెప్పారు. ఆరోజున కూడా మా పార్టీ ఎం.ఎల్.ఏలు కొంతమంది అడ్డుపడ్డారు. టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు ఎట్లా చేస్తారో చూస్తామని అన్నారు. నక్సలైట్స్ తగలబెడతామని అన్నారు. మేము ఎవరికీ భయపడ లేదు, జడవ లేదు. మీరు చెయ్యవలసింది చెయ్యండి, మేము చేయవలసింది మేము చేస్తామని తొడగొట్టి మరీ చెప్పారు. ఇవ్వాళ వర్క్ జరుగుతుందా లేదా అని అడుగుతున్నాను. పోలవరం ప్రాజెక్ట్‌కి ఎవరు అడ్డుపడింది? ఎందుకు అడ్డం వచ్చారు? ఎవరు ఆపమన్నారు?

అధ్యక్షా, మేము ఈరోజు గర్వంగా చెప్పుకుంటున్నాము. కృష్ణా డెల్టా చరిత్ర అయిపోతుందేమో, ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే కళ్లు మూసుకొని కూర్చున్నారు, మేము ఏమి అయిపోతామో అని ఆలోచించాము. మాకు ఇవ్వాళ ధైర్యం వచ్చింది. కృష్ణా డెల్టా గురించే కాదు అన్నింటిలో ధైర్యం వచ్చింది. ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టి ఈ రాష్ట్రాన్ని బ్రతికించాలని ఆలోచించాము. ఇంకొక ఆశ కూడా మాకు కలిగింది. ఇంకొక నూట యాభై సంవత్సరాలు కృష్ణా డెల్టా బాగుంటుంది. పోలవరం, పులిచింతల ప్రాజెక్టులు కంప్లీట్ అయితే రాబోయే తరాలకు సాగునీరు, త్రాగునీరు ఇచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ విషయమై వారు ఒకసారి ఆలోచించాలి. దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కంప్లీట్ అయితే ఎవరికి లాభం? ప్రాజెక్టులన్నీ కంప్లీట్ అయితే రాబోయే తరాలకు త్రాగునీరు, సాగునీరు వస్తుంది. వీటికి సంబంధించి కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ 23 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయి. నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ 40 వేల కోట్లరూపాయలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. టెండర్లు పిలవలేదు, వర్క్ బిగిన్ కాలేదని అంటున్నారు. ఒక వార్తాపత్రికలో ''వందకోట్ల రూపాయలు ఎక్సెస్'', ''తినేస్తున్నారు'', ''భోం చేస్తున్నారు ' అని రాసారు. ఇంతకంటే ఘోరం ఉందా అని అడుగుతున్నాను. కర్నాటకలో చూడండి. అక్కడ పిల్ల కాలవలను కూడా అన్ని పార్టీల వారూ బలపరుస్తున్నారు. అక్కడ జలయజ్ఞాన్ని నిర్విఘ్నంగా జరుపుకుంటున్నారు. ఆల్మట్టిని కడుతుంటే బయటకి పొక్కనివ్వలేదు. అప్పుడు మేము ఎంత చెప్పినా వాళ్లు పట్టించుకోలేదు. ఇవ్వాళ పరిస్థితి ఏ విధంగా ఉంది? పక్కనున్న రాష్ట్రాలను ఎగదోస్తున్నారు. హైకోర్టులో కేసులు వేస్తున్నారు. మనం ఎక్కడికి వెళ్తున్నాము? ఎవరికి అన్యాయం చేస్తున్నాము? రాజశేఖర రెడ్డి గారికి అన్యాయం చెయ్యడం లేదు ఈ రాష్ట్ర ప్రజానీకానికి అన్యాయం చేస్తున్నామని, ఈ విషయాన్ని వారు ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను. 9 సంవత్సరాలు వాళ్లు అధికారంలో ఉన్నారు. నీరు- మీరు కార్యక్రమం అన్నారు, ఇంకుడు గుంతలు అన్నారు, వాటర్‌షెడ్ కార్యక్రమం అన్నారు. వాటికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. వాళ్లు పెట్టిన కార్యక్రమాలలో ఒక్కటైనా ఈరోజు బ్రతికుందా అని అడుగుతున్నాను.

ఉ.9.30

ఇప్పుడు ఏమైనది? నేను ఎస్టిమేట్స్ కమిటీ సభ్యునిగా చిత్తూరు జిల్లా వెళ్లాను. అక్కడ అభివృద్ధి చేసిన వాటర్ షెడ్ కార్యక్రమాలను చూశాను. వారికి నీరు ఎక్కడ నిల్వ ఉంటుందో తెలియదు. అక్కడ వాటర్ షెడ్స్ కడితే ఏమైనాయో ఒకసారి చూడండి. అక్కడకు నేను వెళ్లి స్వయంగా చూశాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ): అధ్యక్షా, కృష్ణా జిల్లాను మేం ఉద్ధరిస్తున్నామని గౌరవసభ్యులు నెహ్రూగారు మాట్లాడుతున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పథకం పది గేట్లతో నిర్మాణం జరుగుతున్నది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి అయిదు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కృష్ణా జలాలను పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరిస్తామని రాజశేఖరరెడ్డిగారు చెబుతున్నారు. కానీ పులిచింతల ప్రాజెక్టు పనులలో కేవలం యాభై రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కనీసం ఇరవై శాతం పని కూడా పూర్తి కాలేదు. ఆరోజు ప్రతిపక్ష నాయకులుగా మీరు సహకరించకపోయినా ఈరోజు మేం ప్రతిపక్షంలో ఉండి మేం పూర్తిగా, సంపూర్ణంగా సహకరిస్తున్నాం. తొందరగా పులిచింతల నిర్మాణం చేపట్టమని కోరుతున్నాను. పులిచింతల ప్రాజెక్టుకు మొదటి అంచనాలలో ముప్పై మూడు గేట్లు ఉంటే ఇప్పుడు వాటిని ఇరవై నాలుగుకు తగ్గించారు. 355 మీటర్ల కాంక్రీట్ డ్యాంను ఎర్త్ డ్యాం చేశారు. పోలవరం పనులు నత్తనడక సాగుతున్నాయి. ఈ పెద్ద మనుషులు మంత్రి పదవులకోసం, ఉన్న పదవులు కాపాడుకోవడం కోసం నాగార్జున సాగర్ ఆయకట్టును, కృష్ణా డెల్టాను, 75 లక్షల ఎకరాలను తాకట్టు పెట్టి రాజశేఖరరెడ్డిగారు కృష్ణా జలాలను పులివెందులకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ద్వారా తరలిస్తుంటే మంత్రి పదవులకోసం .............. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, వారు అసలు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు. మేం 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చాం. కృష్ణా డెల్టాకు జూన్ మొదటివారంలో నీరు విడుదలచేసిన ఘనత మాది కాదా అని అడుగుతున్నాను. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు. రెండు పంటలకు నీరివ్వడం చేత కాలేదు. మీ రైతు నాయకులు నాగేంద్రనాథ్ వచ్చి నీటి గురించి అడిగితే బయటకు వెళ్లవయ్యా బాబూ, నాకు ఏం చేయాలో బాగా తెలుసు అని చెప్పిన మహా నాయకులు మీరు. అటువంటి మీరు కృష్ణా డెల్టాను గురించి మాట్లాడితే ఎట్లా? వారు అధికారంలో ఉన్నప్పుడు 5 సంవత్సరాలలో డెల్టాకు సాగునీరు సెప్టెంబర్, అక్టోబర్లో కూడా ఇవ్వలేని పరిస్థితి, మా భూముల్ని బీడుపెట్టిన పరిస్థితి ఉంది. కానీ మేం ఈరోజు జూన్ మొదటివారానికి రెండు పంటలకు నీరు ఇస్తున్నామంటే అది మా ఘనత కాదా అని అడుగుతున్నాను. పోతిరెడ్డిపాడు గురించి మా ప్రభుత్వం ఒకటే చెప్పింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరదనీటిని వాడుకుంటామని ప్రభుత్వం చెప్పింది. కృష్ణా డెల్టా మా ఇంటి ముందు నుంచే పోతుంది. ప్రకాశం బ్యారేజ్ నుంచి ప్రతి సంవత్సరం ఒక్కొక్కసారి 1500 టీఎంసీల చొప్పున రెండుసార్లు మొత్తం కలిపి మూడువేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుంది. రాయలసీమలో తాగడానికి, సాగు చేసుకోవడానికి నీరు లేక అలో లక్ష్మణా అని ఏడుస్తుంటే వారికి తాగడానికి నీరు ఇవ్వాలనుకోవడం తప్పా? అసమానతలు తగ్గించడం తప్పా? మీపార్టీవారే పోతిరెడ్డిపాడుద్వారా నీరు కావాలని అడుగుతున్నారు. అక్కడొక పద్ధతి, ఇక్కడొక పద్ధతా? భూమా నాగిరెడ్డిగారు ఒక మాట, ఇక్కడ మీరొక మాటా, ఇంకొకరు ఇంకొకమాట మాట్లాడుతున్నారు. మైసూరారెడ్డిగారు కోర్టులో కేసు వేశారు. వీరంతా ఎవరు? మీరు ఎందుకు పాలసీ లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఇంతవరకు ఈ విషయమై చంద్రబాబు నాయుడుగారు మాట్లాడరెందుకు? ఇప్పటికి కూడా వారు నోరు

విప్పడంలేదు. మీ నాయకులు వారిని ఎందుకు అడగడంలేదు. మీ విధానాన్ని మీరు ఎందుకు చెప్పడంలేదు. పోతిరెడ్డిపాడు వద్దా, పులిచింతల ప్రాజెక్టు వద్దా, పోలవరం ప్రాజెక్టు వద్దా? మీరు వద్దని చెప్పండి. ఈరోజు ఇంకొకమాట కూడా చెబుతున్నాను. కృష్ణా డెల్టా ఆధునికీకరణకోసం మూడు వేలకోట్ల రూపాయలు ఇస్తున్నాం. ఇవాళ్టికి కూడా కృష్ణా డెల్టా, గోదావరి డెల్టాను గానీ బతికించగలుగుతున్నామంటే అది మా ప్రభుత్వ పుణ్యం. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మీరు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? చెప్పండి. మీ బడ్జెట్ ఎంతో చెప్పండి. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని మేం తీసుకెళ్లి మీకు చూపిస్తాం. మీతో మీడియావారిని కూడా తీసుకరండి, మేం కూడా వస్తాం. ఖర్చు పెడుతున్న దానికి, చేసిన పనులలో తప్పులుంటే వారికి చూపించండి. అసలు చేసే పనులకు అడ్డం పడి జరగకుండా చేస్తున్నారు. రైతాంగం ఎంత బలంగా ఉన్నారో తెలుస్తుంది. మీరు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో మీకు రైతులు, రైతు కూలీలు, దళితులు, గిరిజనులు గుర్తుకు రాలేదు. ఎనిమిదిన్నర కోట్ల మంది ప్రజలు గుర్తుకు రాలేదు. కేవలం యాభై వేలమంది మాత్రమే గుర్తుకు వచ్చారు.

మీరు అప్పుడు ఆకాశంలో తిరిగారు. కానీ మీకు ఇప్పుడు ప్రజలు కనపడుతున్నారు. నేను అందుకు సంతోషడుతున్నాను. ఇవాళ చంద్రబాబునాయుడు గారు ఊరిలోకి వస్తుంటే వ్యవసాయ కూలీలు నాట్లు వేస్తుంటే ప్యాంటు పైకెత్తి నాట్లు వేస్తున్నారు. అవి చూసి ఫర్వాలేదు కిందకు వచ్చారని నేను అనుకున్నాను. పేపర్లలో కూడా చూశాను. డోలు కొడుతున్నారు, చిన్న పిల్లలను ఎత్తుకుంటున్నారు. మహిళలు పొయ్యి దగ్గర వంట చేస్తుంటే వారి దగ్గరకు వెళ్లి పొయ్యిలో పుల్లలు ఎగదోస్తున్నారు. కింది స్థాయిలో జనాభా ఈ విధంగా ఉన్నారని, వారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు వారు ఆయనకు కనపడకపోయినా, అధికారం పోయిన తరువాత ఆయన జనంలోకి రాగలుగుతున్నారు. మేం చేసే కార్యక్రమాలను బట్టి వారు ఈరోజైనా అర్థం చేసుకొని జనంలోకి రాగలుగుతున్నారని, కిందకు వెళ్లగలుగుతున్నారని, ఆ విధంగా అయినా వారు మారినందుకు మాకు సంతోషం .

అధ్యక్షా, కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం. అందరూ ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. దేవేందర్‌గౌడ్‌గారు, జనార్ధనరెడ్డిగారు గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేశారు. ఈ పథకం మీ తెలుగుదేశం పార్టీది కాదు. అది ఎన్టీ రామారావుగారి పథకం. 1996 పార్లమెంట్ ఎన్నికలప్పుడు మీరు చేసిన స్టేట్‌మెంట్లు చూసుకోండి. కిలో రెండు రూపాయలకు బియ్యం తూ.చ తప్పకుండా అమలుచేస్తామని, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పారు. మద్య నిషేధం విషయంలో డాక్టరు సర్టిఫికెట్ తీసుకొని ఇండ్లలో మద్యం ఉంచుకుంటే పట్టుకొని, తీసుకెళ్లి తన్నులు తన్ని కేసులు పెట్టారు. ఈ విషయంలో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోండి. ఎన్నికలైన తర్వాత మీరేం చేశారు? కిలో బియ్యాన్ని రెండు రూపాయలనుంచి 5 రూపాయలు పెంచారు. మద్య నిషేధం సడలించి బెల్టు షాపులు ఊరూరా, గొంది గొందీ, సందు సందూ వాటిని ఎంకరేజ్ చేసింది ఎవరు?

ఉ.9.40

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఇవాళ చెబుతున్నాము. ఇవాళ కిలో బియ్యం రు. 2 కు ఇస్తున్నారని చెబుతున్నారు. నేను ధైర్యంగా చెబుతున్నాను ఆ వేళ కిలో బియ్యం రెండు రూపాయలకు అనౌన్స్ చేసినపుడు నువ్వు లేవులే (సభ్యులు శ్రీ కె. బలరామకృష్ణమూర్తి గారిని ఉద్దేశించి) అప్పుడు నేనున్నాను. ఆ రోజున ఓపెన్ మార్కెట్‌లో రు. 3 వుంది. కానీ ఇవాళ మేము రు. 2 కు కిలో బియ్యం అనౌన్స్ చేసాము. కిలో బియ్యం ధర

ఓపెన్ మార్కెట్‌లో రు. 14 నుంచి 15 వున్నప్పుడు ఇవాళైనా మేము ధైర్యంగా చెప్పగలుగుతున్నాం, ఇస్తున్నామని చెబుతున్నాం. ఒకవైపు ధరలు మండిపోతున్నాయి, నేను కాదనడం లేదు. దానికి అనుగుణంగా మళ్లీ ఆలోచనలు చేసారు. ఇదంతా మిమ్మల్ని ఎందుకు ఆలోచన చేయమంటున్నానంటే, ప్రజల మనిషి, ప్రజల కోసం పరితపించే మనిషి, ప్రజల గుండెల్లో వుండాల్సిన మనిషి, పేద ప్రజల స్థితిగతులు తెలిసిన మనిషి, ఏవిధంగా చెయ్యాలనేటువంటి ఆలోచన చెయ్యగలిగిన మనిషి కాబట్టే ఒక మంచి నూనె గాని, కందిపప్పు గాని సబ్సిడీ మీద ఇవ్వడానికి ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఏనాడైనా ఒక్క నిమిషం ఆలోచించారా? 9 సంవత్సరాల మీ పాలనలో పేద ప్రజల బ్రతుకులు ఈవిధంగా వుంటాయి అని వాళ్లను ఆదుకునే ఆలోచన చేసారా మీరు? అని మీ ద్వారా అడుగుతున్నాను. ఎందుకు ఆలోచన చేయలేదు ఆ రోజున. ఇవాళ చెబుతారు అధ్యక్షా, ఈయన ఆర్థిక సంస్కరణలు చేసారంట, ఈయన కూడబెట్టి మాకిచ్చాడంట అధ్యక్షా. ఏం కూడబెట్టి మాకిచ్చారాయన? ఏమిటా ఫలాలు? ఏం ఫలాలు వచ్చాయండీ? మీరు అధికారంలో వున్నంతకాలం ఓవర్ డ్రాఫ్టు. జీతాలు నెలనెల వెదుక్కునే వారా? ఇన్ని చేసినటువంటి వాళ్లు మాకిచ్చారా? ఇవాళ మా ప్రభుత్వాన్ని ఏవిధంగా నడపాలో వాళ్లు చెబుతున్నారు, ఇందాక రోశయ్య గారిని అడగమని. ఆ రోశయ్య గారు అక్కడ వుండబట్టే, ఇవాళ ఈ ప్రభుత్వంలో ఇన్ని పథకాలు, ఇన్ని ఆర్థిక క్రమశిక్షణ గలిగిన పథకాలు మేము చెయ్యగలుగుతున్నామని ధైర్యంగా చెప్పుకుంటున్నాం. మేం ఖర్చు పెడుతున్నాం, ఆయన ద్వారా చెయ్యగలిగినవన్నీ చేస్తున్నాం. మేం గొప్పగా చెప్పుకుంటున్నాం మా ఆర్థిక మంత్రి రోశయ్య గారు వుండబట్టి ఆవిధంగా చెయ్యగలుగుతున్నాం, చెప్పుకోగలుగుతున్నాం.

(ఈ సందర్భంలో రోశయ్య గారేం మాట్లాడటం లేదు అంటూ తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ కె. బలరామ కృష్ణమూర్తి గారు అన్నారు)

ఈ జన్మలో నువ్వు మారవు. ఈ జన్మంతా మారవు నువ్వు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, ఇవాళ నేను ఒకటే చెబుతున్నాను. ఇవాళ సి.యం. రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి ఒక్కసారి వాళ్లందరినీ గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పమనండి. మీకు నిజంగా మనస్సాక్షి వుంటే, ఇది అత్యున్నతమైనటువంటి శాసనసభ, మనం శాసనాలు చేయడానికి వచ్చాం, ఇంత పక్కాగా పది మందిని ప్రతిబింబించే వాళ్లం మనం, ఒకసారి ఆలోచన చేయమనండి. నిజంగా మీమీ కాన్‌స్టిట్యుయెన్సీలలో మీరు ఎంత ఇవ్వగలిగారు? ఇవాళ నేను ధైర్యంగా చెబుతున్నాను. సియం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి నా కంకిపాడు కాన్‌స్టిట్యుయెన్సీలో రు. 3.50 లక్షలు ఇప్పించగలిగాను. అడిగిన ప్రతిఒక్కరికీ ఏ పార్టీ అని కూడా చూడకుండా, మీరెళితే మీరు ఎవరూ అని చూడకుండా సంతకం పెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎవరన్నా వున్నారంటే అది ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారేనని మీకు చెబుతున్నాను. ఇంకొకపక్క మైనారిటీలకు, ఎస్సీలకు, బిసిలకు ఏం చేసారని కూడా అడుగుతున్నారు. మైనారిటీలకు సంబంధించి చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. మొన్న సియం గారు కూడా మాట్లాడారు. మీ సమయంలో 2003-2004లో బడ్జెట్ రు. 4 కోట్లు అయితే, ఇవాళ వున్న బడ్జెట్ ఎంత రు. 120 కోట్లు. రు. 4 కోట్లెంత? రు. 120 కోట్లెంత? ఎస్సీలు, బిసిలు వీళ్లకు ఏవిధంగా పెంచాము అధ్యక్షా?

డా. నాగం జనార్థన రెడ్డి : స్పీకర్ సార్, రు. 120 కోట్లకు, స్నేహా గారికి ఇచ్చిన భూమికి రెండింటికి సరిపోతుంది సార్. బ్యాగు కూడా వుంది సార్. (తమ చేతిలో వున్న బ్యాగును చూపించారు)

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, తరువాత లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడారు. వాళ్లు పట్టుకునేది ఒకటే అది ఆయేషా కేసు. మీ ద్వారా వారిని ఒకటే అడుగుతున్నాను. కావలి టౌన్‌లో తస్లీమా బేగం అనే పాలిటెక్నిక్ స్టూడెంట్‌ను మానభంగం చేసి, హత్య చేసి రైల్వే ట్రాక్‌పై పడేసారు. మీరు మీ టైంలో ఏమన్నా చెయ్యగలిగారా? దాని వివరాలు బయటకు తీయగలిగారా? ప్రత్యూష కేసు ఏమైపోయింది? ఇవాళ్టికి కూడా హైకోర్టులో పోస్ట్‌మార్టమ్ రిపోర్టు సీజ్ చేసి వుంది, వున్న నిజాలన్నీ అక్కడ కప్పిపెట్టేసారు. దాని మీద మీరేం చేసారు? గుంటూరుకు చెందిన సునీత అనే హరిజన స్టూడెంట్‌ను ఎవరో రేప్ చేసారు, దానికి బాధ్యులెవరు, ఏ టైంలో జరిగింది, దాన్ని ఎందుకు బయటకు తీయలేకపోయారు? అధ్యక్షా, నేను తప్పు పట్టడం లేదు. అడ్మినిస్ట్రేషన్ పరంగా కొన్నికొన్ని సమయాలలో కొంత ఇబ్బందులుంటాయి. ఎందుకంటే మంత్రులుగా మీరూ చేసారు, మేమూ చేసాము. అధికారులు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో మీకూ తెలుసు. వాళ్ల దాంట్లోకి మనం కల్పించుకోనంత కాలం, దూరంగా వుండి, వాళ్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చినంత కాలం బ్రహ్మాండంగా అధికారులు వాళ్ల ఎఫిషియెన్సీని చూపిస్తారు. కొన్ని కొన్ని పరిస్థితులలో మీరు ఈ మూడు కేసులను ఎట్లాగయితే ఛేధించలేదో, అదేవిధంగా కొంత ఆయేషా కేసు వుంది. కానీ ఎంత అభూత కల్పనలు, ఎంతమంది మీద నేరారోపణలు, ఎన్ని అపోహలు సిన్సియర్‌గా పనిచేసే అధికారుల దగ్గర నుంచి క్రింద వున్నటువంటి వాళ్లు మొత్తాన్ని కూడా ఇబ్బంది పెట్టి, వాళ్ల తల్లిదండ్రులను వెంటేసుకుని, నిజామాబాద్, వైజాగ్, రాజమండ్రిలలో మీటింగ్‌లు పెట్టారు. ఏమిటిది? అధ్యక్షా, కడుపుకోత అందరికీ వుంటుంది. కాదనను. దాన్ని ఏవిధంగా లాక్కురావాలన్న ఆలోచన చేయాలి. వారిని ముందు కూర్చోబెట్టుకోవడం, నాలుగు టివిలు పెట్టడం, ఆమెతో ఏడిపించడం, మీరు పక్కన కూర్చోవడం, ఇదంతా ఏమిటండి ఈ ప్రచారం?

(ఈ సందర్భంలో 'స్పీకర్ సార్, మైకు ఇవ్వండి సార్, ఒక్కసారి వారికి క్లారిటీ ఇస్తాం' అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ అనసాగారు)

అధ్యక్షా, కాగ్ రిపోర్టు గురించి ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. నేను ఒకటే చెబుతున్నాను, ఇది ప్రజాశక్తి వారు వేసినటువంటి పుస్తకం (చేతిలో పుస్తకాన్ని చూపించారు). అధ్యక్షా, 'బాబు సర్కారుపై కాగ్ కొరడా వేటు – రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 2002 కాగ్ నివేదిక ముఖ్యాంశాలు' . ఇవాళ కాగ్ రిపోర్టు గురించి ఓ....బద్దలు కొడుతున్నారు. మీ కాగ్ రిపోర్టును, మీ మీద వచ్చినటువంటి తెహెల్కా రిపోర్టును మీరొక్కసారి చూసుకోండి. అవి కూడా పంపించమంటే మీకు పంపిస్తాను. అదేకాకుండా ఇంకొకటి కూడా కమ్యూనిస్టు పార్టీ సోదరులు 'నిజాలు – నిర్వాహకాలు' అని వేసారు.

(ఈ సందర్భంలో 'సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్, ఎందుకో చెబుతాను, ఒక్క నిమిషం మైకు ఇవ్వండి సార్ ' అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ అనసాగారు)

అధ్యక్షా, నేనూ.... వాళ్లు వేసిన పుస్తకంలోనిదే చదువుతున్నాను. ఇది నేను చెప్పడం కాదు.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): సార్, ఈ ప్రభుత్వ నిర్వాహకాల గురించి అవిశ్వాస తీర్మానం పెడితే, వారు గతం గురించి మాట్లాడుతుంటే మేము చూస్తూ వూరుకోవాలంటే ఎట్లా సార్?

శ్రీ దేవినేని రాజశేఖర్ ః నేను అవిశ్వాస తీర్మానం మీదే మాట్లాడుతున్నాను. మీరు చెప్పిన వాటికి సమాధానాలు చెబుతున్నాను. మీరు పెట్టినటువంటి వాటికి నేనూ చెబుతాను, మంత్రిగారూ చెబుతారు. నా ప్రభుత్వం గురించి నేను చెబుతున్నాను. నా ప్రభుత్వం చేసిన ఘనకార్యాలు, సంక్షేమ కార్యక్రమాలను గురించి చెబుతున్నాను. అదేవిధంగా మీ టైంలో మీరు అవలంభించిన అవినీతి కార్యక్రమాలను గురించి కూడా నేను చెబుతున్నాను. అవే చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

అధ్యక్షా, నకిలీ స్టాంపుల కుంభకోణం, మూసేసిన అర్బన్ బ్యాంకుల్లో డిపాజిట్‌లు, నీరు-మీరు పథకం ఖర్చు, పనికి ఆహార పథకం, ప్రభుత్వ సంస్థల అమ్మకం వల్ల నష్టాలు, మద్యం అక్రమాలు, సోమశిల భూ కుంభకోణం, ముఖ్యమంత్రి సహాయ నిధి, విజయవాడ సిమెంట్ ఫ్యాక్టరీ స్థలం, టూరిజానికి ఇచ్చిన స్థలం, మాదాపూర్‌లో రహేజా సంస్థలో స్థలం, ఏలేరు భూ కుంభకోణం మొత్తం కలిపి రు. 12,367 కోట్లు. ఈ పుస్తకం కావాలంటే మీకు పంపిస్తాను.

శ్రీ పి. కేశవ్ ః నాలుగు సంవత్సరాలు చేతకాలేదా, విచారణ జరపడానికి. ఏం మాట్లాడుతున్నారు మీరు, మైకులో మాట్లాడండి.

(అంతరాయం )

ఉ. 9.50

డా.కె. రోశయ్య ః అధ్యక్షా, నెహ్రూ గారు ప్రభుత్వం తరఫున జవాబు చెప్పడం లేదు. ప్రభుత్వం జవాబు చెప్పే సమయంలో తప్పకుండా మాట్లాడతాము. నెహ్రూ గారు మాట్లాడేది తన తరఫున మాట్లాడుతున్నారు. జనరల్‌గా అవిశ్వాస తీర్మానం మీద మాట్లాడేటప్పుడు ప్రజలు విశ్వాసం కోల్పోయారు కనుక అవిశ్వాసం పెడుతున్నామన్నారు. వారు కంపారిటివ్‌గా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న హయాంలో ఇంతకంటే తీవ్రమైన వైఫల్యాలు ఉన్నప్పటికీ కూడా మీరు రాష్ట్రం గురించి ఆలోచించలేదని చెబుతున్నారు. అది ఆయకున్న రైట్. నేను అభ్యంతరం పెట్టేదేమంటే కేశవ్ గారు ఏం మాట్లాడారో తిరిగి మాట్లాడడం నాకిష్టం లేదు. సంస్కారం కూడా కాదు. నాలుగు సంవత్సరాలు ఏం చేస్తున్నారని ఆయన చేతితో సంజ్ఞ చేసినది దయచేసి మీరు నోటీసు చేసి ఉంటే you must warn every Member. సార్, ఏం బూతులు మాట్లాడుతున్నారు? శాసనసభలో మాట్లాడుకునే తీరేనా ఇది? శాసన సభ్యులు గానీ, మంత్రులుగానీ మాట్లాడుకునే భాషేనా ఇది?

శ్రీ పి.కేశవ్ ః అయ్యా, మీరు, మీ వాళ్లు కూడా ఇదే తీరులో మాట్లాడుతున్నారు. మా వద్ద రికార్డులు ఉన్నాయి. మమ్మల్నేమీ అనక్కర్లేదు. గతంలో మీరు మాట్లాడింది ఇదే భాష.

డా.కె.రోశయ్య ః సార్, నాకు గానీ మరొకరికి గానీ సిగ్గు, లజ్జ, శరం గనక ఉంటే ఆ భాష వాడము. ఒకవేళ అనాగరికుడైన నా లాంటి వాళ్లు ఎవరైనా మాట్లాడితే, కేశవ్ , నువ్వు పెద్ద మేధావివి, చదువుకున్నావు, దేశవిదేశాలు తిరిగి వచ్చావు నీపరిజ్ఞానం ఇదటయ్యా? ఏం మాటయ్యా? ఇదిగో అచ్చంనాయుడు నేను గానీ మరెవరైనా మా వాళ్లు మాట్లాడినా అభ్యంతరకరమైనటువంటి మాట శాసన సభలో ఆ విధంగా మాట్లాడడం,

ఆ రకమైన సంజ్ఞలు చెయ్యడం అనుచితం . మర్యాద కాదు, ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ఇది మంచి పరిణామం కాదని మనవి చేస్తున్నాను.

( మాట్లాడడానికి అవకాశమివ్వమ్మని శ్రీ నాగం జనార్ధనరెడ్డి పట్టుబట్టారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు ఒక్క నిముషం కూర్చోండి . I will give you an option. please sit down.The issue is No Confidence Motion. On the No Confidence Motion each political party has been allocated certain time. ఎంత టైమ్ అనేది నేను అల్‌రెడీ ప్రకటించాను. Now the scope of discussion is, while moving the No Confidence Motion, the Members who have moved it are well within their right to speak on any lapses on the part of the Government and the reasons for their No Confidence Motion. Members who are opposing the No Confidence Motion are also well within their right to make comparision, if they have any. The issue before the House is either from this side or from that side, I would like to reiterate once again that the fact is that you need to be restrained. I do not want you to be restrained on your speech, but restrained on your language, restrained on your gesticulations and restrained on your criticism. If it is personal, they need to give a notice. These are the limitations. Even on that scope, I am observing that where there is any need to intervene, going by the spirit of the debate--ప్రతి సారి వారు మాట్లాడారు కాబట్టి మాకు అవకాశం ఇవ్వండి అని కాకుండా going by the spirit of the debate I have been allowing interventions; I have been allowing points of order. దయచేసి ఎవరి అలాకేటెడ్ టైమ్‌లో వారు మాట్లాడి- the rest leave it to the Chair.

డా.నాగం జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్): సార్, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను మేము బయట పెట్టాము. గతంలో ఉన్నటువంటివి అంటే 1989 నుండి 1994 వరకు జరిగిన దాని గురించి మేము మాట్లాడడంలేదు, స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి కాంగ్రెస్ వారు చేసిన వైఫల్యాల గురించి మాట్లాడడం లేదు. కేవలం ఈ ప్రభుత్వం వై.యస్. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో జరిగిన వైఫల్యాల గురించి మాత్రమే మేము మాట్లాడాము. నో కాన్ఫిడెన్స్ మీద మేము నోటీసు ఇస్తే వారు గతంలో మా ప్రభుత్వం చేసిన వాటిగురించి మాట్లాడుతున్నారు సార్ . ఇవాళ నేను రోశయ్యగారిని, మాట్లాడుతున్నటువంటి మా మిత్రులు నెహ్రూ గారిని ఒకటి అడుగుతున్నాను – జివోఎంఎస్ నం . 68 ఇష్యూ చేశారు. 12,000 చ.గ మన ముఖ్యమంత్రిగారు గతంలో తీసుకున్నటువంటి బంజారా హిల్స్ ....

మిస్టర్ స్పీకర్ : అది మీరు మాట్లాడే సమయం లో చెప్పండి. Now you cannot. This is what I said. ఇప్పుడు నేను మీకు అవకాశం ఎందుకు ఇచ్చాను? స్కోప్ ఆఫ్ డిస్కషన్, దానికున్న లిమిటేషన్స్ ఏమిటి అనేది వివరించాను. మీరు మళ్లా స్పెసిఫిక్‌గా ఒక ఇన్‌సిడెంట్ గురించి మాట్లాడాలనుకొంటున్నారు. మీకు తప్పకుండా అవకాశం వస్తుంది. You definetly raise it then. Now leave it here. If you want to bring up an issue, you will be given an opportunity. Within his time, let him speak. After that you can have an opportunity. పతి ఒక్క సభ్యుడు ఈ విధంగా పట్టింపుకు పోతే then the whole subject gets deviated. Now you have to listen to what I say.

(INTERRUPTIONS)

I have made my stand very clear. స్కోప్ ఆఫ్ డిస్కషన్ ఏ విధంగా ఉందో స్పష్టంగా చెప్పాను. Now if you want to speak, let him complete and then you can take it up. No problem.

డా. నాగం జనార్ధన రెడ్డి : సార్, ఒక్క నిముషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. నిన్న వాళ్ల మంత్రులకు అవకాశమిచ్చారు. మాకివ్వరా? ఇదెక్కడి న్యాయం సార్ ?

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డిగారు నేను మీకు ఏం చెప్పాను? ఒక్క నిముషం కాదు You have one and half an hour's time.

(INTERRUPTIONS)

స్పీకర్ మాట్లాడేటప్పుడు కూడా మీరు కంటిన్యుయస్‌గా ఇంటరప్ట్ చేస్తే how can I set the House in order? You have to listen to me. నేనేమి చెబుతున్నానంటే going by the spirit of the debate, I am allowing this side and that side. There is no straight lines drawn. I am going by the mood of the House. The spirit of the debate is there. The debate has to continue. During the course of the debate I will allow you. Now do not interrupt. Don't try to interrupt the Chair on this. I am telling you. నేను అటు సైడ్ అవకాశమిస్తున్నాను, ఇటు సైడ్ అవకాశమిస్తున్నాను. Janardhan Reddy garu, let him complete. I will come back to you. Don't be insistent.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, పెద్దలు జనార్దనరెడ్డి గారు మాట్లాడాలన్నారు. ఒక్కొక్క పార్టీకి ఇంత టైమ్ అని ఇచ్చారు. మా టైమ్‌లో నెహ్రూ గారు మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశమిమ్మని తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు )

MR. SPEAKER : Please sit down. Let him complete .

డా. కె.రోశయ్య : అంత ఫ్రస్టేషన్ అక్కర్లేదు. ఒక వేళ జనార్ధనరెడ్డి గారు మాట్లాడాలనుకుంటే మా నెహ్రూగారిని కూర్చోమంటాను. మీరు వారికి టైమ్ ఇవ్వండి. వారు మొత్తం టైమ్‌లో ఇది కూడా కలపండి. లేదంటారా, ఇంకోటి కూడా చెబుతున్నాను. మొత్తం వారే మాట్లాడతామంటారా! వారికున్నటువంటి 5 గంటలు కూడా వారిని ముగించుకోమనండి అప్పటి వరకు మేము మాట్లాడము. కానీ, మేము మాట్లాడుతూంటే ప్రతి మాటకీ ఇలా అడ్డం తగలడం గానీ, అభ్యంతరాలు చెప్పడం గానీ, సబ్జెక్ట్‌ను సైడ్ ట్రాక్ చెయ్యడం గానీ సబబు కాదు.

( గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Now the issue here is-- సరే మినిస్టరుగారు వారి ఒపీనియన్ చెప్పారు. నేను spirited debate అని చెప్పాను. Definitely there is no hard and fast rule. మాట్లాడే సమయంలో flexibility ని అడాప్ట్ చేస్తున్నాము. వారు మాట్లాడే సమయంలో if you want any intervention, yes, I have been giving. The intervention by the Chair is felt, as and when there is any need, it is allowed. The purpose of the intervention is to get elicited more information or to correct the member or to give any information to the Member. From the Chair I have to ensure that the debate runs continuously without any interruptions. You have given the powers to Chair to control the House. Basing on that the House runs. You cannot question the Chair on that. As and when there is any need, you will be given an opportunity for intervention. There is no hard and fast rule. Whenever I feel that there is any need, you will be given opportunity either from this side or from that side.

ఉ.10.00

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, నిన్న కూడా రోశయ్య గారు ఈ మాట చెప్పి ఉంటే చాలా సంతోషంగా ఉండేది. నిన్న నేను మాట్లాడిన దాంట్లో మీ వాళ్లు 1 గంటా 45 నిముషాలు కలుగజేసుకున్నారు. ఆ సమయం కూడా తీసి వేస్తే ఏ సమస్యా ఉండేది కాదు. మీ ఇంటర్‌వెన్షన్స్ తీసివేయలేదు. ఇప్పుడు మేము మాట్లాడింది తీసివేస్తున్నారు. ఇంటర్‌వెన్షన్స్ తీసివేస్తున్నారు అది వేరే. నరేంద్రరెడ్డి మాట్లాడేటప్పుడు మీరందరూ మాట్లాడారు. రోశయ్య గారూ మీరు కిరణ్‌కుమార్‌రెడ్డి గారు మాట్లాడుతుంటే నన్ను లేపి సమాధానం చెప్పించారు. నేను అడుగుతున్నాను రోశయ్య గారూ, మీరు ఇదే మాదిరి ప్లాన్, నాన్ ప్లాన్‌లో కూడా చాలా తెలివిగా ప్రవర్తించారు. నాన్‌ప్లాన్ ఖర్చు అంతా ప్లాన్‌కు తీసుకు వచ్చి రు.104000 కోట్లు పెట్టానని పెద్ద గొప్పగా చెప్పుకుంటారు, మీ అంత తెలివి నాకు లేదు గానీ మీకు చాలా తెలివి ఎక్కువైపోయింది. అందుకనే ఈరోజు నాన్‌ప్లాన్ ఖర్చు కూడా ప్లాన్ ఖర్చు క్రిందకు తీసుకు వచ్చారు. మీరు నిన్నేమి చెప్పారు? ఈరోజు ఏమి చెబుతున్నారు? నిన్న మీ వీలు కోసం ఒకరకంగా మాట్లాడతారు. నిన్న మంత్రులందరూ ఇన్‌వాల్వ్ అయ్యారు. నరేందర్‌రెడ్డి మాట్లాడితే ప్రతీసారీ ఇచ్చారు. కూర్చుండబెట్టారు. ఎంఎల్‌ఏలు అందరికీ ఇచ్చారు. ఈరోజు మాత్రం స్పీకర్ గారూ మీరు ఫెసిలిటేట్ చేస్తామన్నారు. మేము అడిగాం, ఇన్ని సార్లు మాట్లాడినా మేము కాముగా కూర్చున్నాం. కనీసం ఒక్కసారి ఇంటర్‌వెన్షన్‌కు మీరు ఇవ్వడం లేదు. దాన్ని బట్టి రోశయ్య గారు ఏమంటున్నారు, మేము ఇంటర్‌వీన్ అయ్యాం, మా టైములో కట్‌చేయమని అంటున్నారు. అంటే ఎంత తెలివి మీకు, మేము ఇంటర్‌వెన్షన్ అడుగుతున్నాం. రోశయ్య గారూ నేను చెప్పాక మీరు చెప్పండి.

శ్రీ కె.రోశయ్య : నేను చెప్పిన విషయాన్ని రిపీట్ చేస్తున్నాను. సార్, వారికిచ్చిన టైముకి ఇంటర్‌వెన్షన్ కూడా కలపమని పొరపాటున కూడా అనలేదు. వారు బయట నుంచి వచ్చారో, ఆదుర్దాగా విన్నారో, నేను అది కాదు చెప్పింది. వారికి కావాలంటే టైము ఇవ్వండి. నేను మా మెంబరుని కూర్చోమని చెబుతాను. వారి టైములో ఇప్పుడు ఇంటర్‌వెన్షన్ కాదు సుమా, దయచేసి గుర్తుపెట్టుకోమనండి. వారు మాట్లాడే దానికి మధ్యలోనైనా ఆపి మాట్లాడించండి. ఆ టైము, వారికున్న టైము తీసుకోండి అన్నాను. ఇంటర్‌వెన్షన్ కాదు, చంద్రబాబు నాయుడు గారూ, ఒక విషయం నా తెలివితేటల గురించి మీ సర్టిఫికేట్ అవసరం లేదు. మీ తెలివితేటల గురించి ప్రపంచ దేశాల్లో కూడా సర్టిఫికేట్లు ఉన్నాయి. నేనెంత, నా స్థాయి ఎంత? నేను మీతో పోల్చుకోలేను.

MR.SPEAKER: As far as this House is concerned- మళ్లీ మీ అందరికీ అవగాహన కల్పించేందుకే the question here is- మీరు ఆవేదన పడే అవసరం లేదు. ఎప్పుడైతే మీరు మాట్లాడే సమయం డిస్టర్బ్ అవుతుందో అది మా అకౌంట్‌లోకి వస్తుంది అనే అనుమానాలు కొందరికి ఉన్నాయి. అటువంటిది ఏమీ లేదు. I will just read out. ఇప్పటి వరకు జరిగిన ఇష్యూలో కూడా ఇప్పుడు కాంగ్రెస్ తరపున కిరణ్‌కుమార్‌రెడ్డి గారు మాట్లాడారు. He spoke for 1 hour 29 minutes. దాంట్లో ఇంటర్‌వెన్షన్స్ 1 hour 31 minutes and disturbances 7 minutes. Total 3 hours 7 minutes అయింది. ఈ టైము మొత్తం వాళ్ల అకౌంట్‌లోకి రాదు. వాళ్ల అకౌంట్‌లోకి 1 hour 29 minutes will come. Disturbances will go. ఎందుకు రాదంటే తెలుగుదేశం పార్టీ విషయానికొస్తే, చంద్రబాబునాయుడు గారు 2 గంటల 57 నిముషాలు మాట్లాడారు. నరేంద్రరెడ్డి గారు 36 నిముషాలు మాట్లాడారు. ఇంటర్‌వెన్షన్స్ 1 గంట

2 నిముషాలు అయింది. డిస్టబెన్సెస్ 2 నిముషాలు అయింది. టోటల్ 4 గంటలా 37 నిముషాలు అయింది. 4 hours 37 minutes మీ అకౌంట్‌లోకి రాదు. దీంట్లో కూడా మీరు గానీ, నరేంద్రరెడ్డి గారు ఎంతైతో మాట్లాడారో అంతేటైము అకౌంట్‌లోకి తీసుకుంటాము. వారెంతైతే మాట్లాడారో అంతే టైము అకౌంట్‌లోకి తీసుకుంటూ ఇప్పుడు ఏదైతే ఇంటర్‌వెన్షన్ అయిందో ఇదంతా కూడా నెహ్రూ గారి అకౌంట్‌లోకి రాదు. అలాగే మీ దాంట్లోకి కూడా రాదు. కాబట్టి మేము మాట్లాడేటప్పుడు డిస్టబెన్స్ అయ్యి మా టైమంతా పోతుందనేది కూడా రాదు. You are all well protected. So you can be very clear on that, but the question is- నేను ఇంటర్‌వెన్షన్‌లన్నింటిని, డిస్టబెన్స్ అన్నింటినీ తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : స్పీకర్ గారూ, ఎప్పుడైతే కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతున్నారో మీరు మాకు టైమిచ్చారు. లేకుంటే వారికి, అందరికీ టైమిచ్చారు. మేము మాట్లాడేటప్పుడు వారికి టైమిచ్చారు. కానీ మెజారిటీ టైము కాంగ్రెస్ వారే మాట్లాడారు. డిస్టబెన్స్ అనే పేరుతో, ఇంటర్‌వెన్షన్ అనే పేరుతో ఎక్కువ టైము వారికిస్తున్నారు. మాకు మైకు ఇవ్వడం లేదు. నిన్నంతా అదే జరిగింది. ఈరోజు కూడా అదే జరుగుతున్నది. అందులో కూడా ఇంటర్‌వెన్షన్స్ ఎవరెవరు ఏమి చేశారు, ఎవరెవరు మాట్లాడారు అది కూడా ఎనలైజ్ చేయండి. అప్పుడు మీకు ఒక ఐడియా వస్తుంది.

మిస్టర్ స్పీకర్ : ఇంటర్‌వెన్షన్స్‌లో కూడా ఎవరెవరు ఎన్నెన్ని నిముషాలు మాట్లాడారో అది కూడా రికార్డు అయింది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఆ రికార్డు తెప్పించండి. అది తెప్పిస్తే అప్పుడు తెలుస్తుంది మీకు.

MR.SPEAKER: We have the record, now leave it. Nehru garu మాట్లాడండి.

(అంతరాయం)

That is enough. I made it very clear now. Please let him finish. వారు మాట్లాడిన తరువాత I will come to you.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు ప్రభుత్వం మీద వారు ఎలిగేషన్ చేశారు. నేను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సభ్యుణ్ణి. నా ప్రభుత్వంలో వాళ్లు ఎలిగేషన్ పెట్టినప్పుడు నేను కంపేర్ చేయడంలో తప్పేముంది. మా కార్యక్రమాలను వారి కార్యక్రమాలతో కంపేర్ చేసుకోకూడదా, మేము డిఫెక్ట్‌లన్నీ తప్పకుండా కంపేర్ చేసుకొంటాం. ఇంకొకటి కూడా ఇందాక జనార్ధన్‌రెడ్డి గారు అన్నారు. 68 జీఓ గురించి చెప్పారు. నేను ఇప్పుడు చెబుతున్నాను. ఫ్లోర్ లీడర్స్ అందరూ ఉన్నారు. ఫైల్స్ తెప్పించుకోండి. నా ఇంటర్‌ఫియరెన్స్ గానీ ప్రభుత్వం ఇంటర్‌ఫియరెన్స్ గానీ చేసి ఉంటే నేను ఆరోజూ చెప్పాను, ఈరోజు చెబుతున్నాను నేను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. నేను పార్టీ కాదు సత్యనారాయణ మీ చుట్టం. నాకన్నా ముందు ఎన్టీ రామారావు గారు కొన్నారు. కావాలనుకొంటే ఫైల్స్ తెప్పించుకోండి. నేను దేనికైనా రెడీగా ఉన్నాను.

అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ గురించి చెప్పారు. వద్దని చెప్పమనండి. ఇవాళ ఆరోగ్యశ్రీ మూలాన పేదవారు వైట్ కార్డు ఉన్న వారు ఆసుపత్రికి వెళ్లి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తున్నారు.

అంతకన్నా గొప్ప పథకం ఏమన్నా ఉందా? ఇన్యూరెన్స్ కంపెనీ ఎవరికి ఇస్తే మీకెందుకు? అక్కడ ప్రజలకు న్యాయం జరుగుతుందా? లేదా? ప్రజా ప్రభుత్వంగా పేదవారికి ఎంత వరకు మేము చేస్తున్నామో ఒకసారి ఆలోచన చేయమని చెప్పి.......

(అంతరాయం)

అధ్యక్షా, ఉన్న నిజాలు చెబుతుంటే వారు గుండెలు బాదుకుంటున్నారు. ఇంతకన్నా మనం చెబుతాం. స్థానిక సంస్థల గురించి చెప్పారు. 9 సంవత్సరాలు వీళ్లు ఏమి చేశారు. ఇవాళ పుస్తెలంటారు, తాళ్లంటారు, ధర్నాలంటారు. ఒక్కటి బ్రతకనిచ్చారా?

(అంతరాయం)

MR.SPEAKER: My appeal is please let him complete. After that I will come to you. Please sit down now. ఇంత చెప్పిన తరువాత మరలా అదే పట్టింపులు ఎందుకండి? Please sit down now. Let him complete. ఒక మెంబరు మాట్లాడుతున్నప్పుడు కంటిన్యుయస్‌గా ఈ విధంగా అయితే you know, you will be only affecting his flow of speech. It is not right. నేను ఫైర్ గురించి చెప్పాను కదా, వారు మాటడనీయండి ఆ తరువాత I will give you an opportunity. Please sit down. You have to listen to the Chair. You have to adhere to what I say. If you go on like this- జనార్థన్‌రెడ్డి గారూ మీరు నాతో ఎంత వాదన పెట్టుకొంటే, you will be the loser. Please do not argue with the Chair. I told you very clearly. వారు మాట్లాడటం పూర్తి కానీయండి. I will come to you.

ఉ.10.10

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

MR. SPEAKER: You should not argue with the Chair. I have told you very categorically, please sit down. Let him complete, I will come back to you.

శ్రీ దేవినేని రాజశేఖర్: ఈ రోజు స్థానిక సంస్థల్లో మొత్తం ఇంప్లిమెంటు చేస్తున్నాము. మేము ఎంపిటిసిలకు గౌరవ వేతనం పెంచాము. నిన్న ప్రతిపక్ష నాయకుడుగారు మాట్లాడుతున్నారు. నాకు ఆశ్చర్యం వేసింది ఒకసారి పరిశీలించుకోమంటున్నాను. ఇదే హౌస్‌లో ఎన్.టి. రామారావుగారిని దించివేసిన తరువాత మాట్లాడుతూ నా బ్లడ్‌లో 30 శాతం కాంగ్రెస్ బ్లడ్ వుందని ఓపెన్‌గా అసెంబ్లీలో స్టేట్‌మెంటు ఇచ్చినటువంటి వ్యక్తి. ఆ రోజు పి.వి. నరసింహరావు సపోర్టు కావాల్సి వచ్చింది. పి.వి.నరసింహరావుగారు వంగితే వంగి హ్యాండ్ ఖర్చీఫ్ దగ్గర నుంచి నీళ్ల చెంబులవరకు అందించినటువంటి వాళ్లు. పి.వి.నరసింహరావుగారు పాటల సందర్భంలో విజయవాడ వచ్చారు. ఆ రోజు సపోర్టు కావలసి వచ్చి ఆ విధంగా మాట్లాడారు. ఆ రోజున పెద్ద మనిషి వయస్సుకూడా చూడకుండా ఆ విధంగా ఆయన వ్యక్తిత్వం ఆ విధంగా చూపించుకుంటున్నారని మా అందరి ముందు కామెంటు చేశారు. నిన్న ముఖ్యమంత్రిగారిని ఇక్కడ ఒక మాట అక్కడ ఒక మాట మాట్లాడుతున్నారని అన్నారు. మీరు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. మీరు 1999లో ఎలక్షన్సు అయిపోయిన తరువాత 2000 సంవత్సరలో విజయవాడ వచ్చారు విజయవాడని హైద్రాబాదు లాగా తయారు చేస్తామని అన్నారు. కరెంటు చార్జీస్ పెంచమన్నారు, పెద్ద హెడ్‌లైన్సులో పేపర్లో వచ్చాయి. అక్కడ నుంచి తిరుపతి వెళ్లారు అక్కడ మాట్లాడారు, తిరుపతి నుంచి హైద్రాబాదు వచ్చారు, వచ్చిన రెండవ రోజునే మీరు కరెంటు చార్జెస్ పెంచారు. ఈ విధంగా ప్రజల నెత్తి మీద భారం వేశారు. ఎవరండీ మాట తప్పే ముఖ్యమంత్రి. ఇవాళ మాకు వున్నది ఒకే ఒక ఆయుధం . ఇవాళ ప్రజలలో మేము చెప్పగలిగాము అంటే చేసింది చెప్పడమే మాది చెప్పిన మాట చెప్పినట్లు చేయడమే మా పద్ధతి కాదని చెప్పమనండి. ఏ మాట అయితే చెప్పామో ఆ

మాట కన్నా ఎక్కువగానే ఈ రోజు చేసే కార్యక్రమాలు చేస్తున్నాము. ఇవాళ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన దాని కన్నా ఎక్కువగానే చేస్తున్నాము. కాదని ఎవరిని అయినా చెప్పమనండి. ఆ విధంగా మహానాయకుడు ఎన్.టి.రామారావుగారు అన్నారు, మేము ఎవ్వరం కాదనడంలేదు. ఆయన పేరు మహానాయకుడని వారి నోటివెంబడే చెప్పినందుకు నాకు చాలా గర్వంగా వుంది. నేను 1995లో వారి క్యాబినెట్‌లో చేశాను. క్యా బినెట్ నుంచి ఆయన్ను వెన్నుపోటు పొడవబట్టి పదవి పోయింది. ఇదే శాసనసభలో ఒక్క నిముషం నేను ఎందుకు దిగిపోయాను చెబుతాను అంటే ఆ రోజు వున్న స్పీకర్‌గారు కానీయండి ఆ రోజు వున్న అధికార పార్టీ సభ్యులు కానీయండి ఆ మహానాయకుడ్ని ఒక్కతోపుతోశారు. ఒక్క సెకండ్ కూడా మాట్లాడనీయలేదు.

(INTERRUPTIONS FROM HON'BLE MEMBERS BELONGING TO T.D.P)

మిస్టర్ స్పీకర్: ఛైర్ గురించి అన్నారు కాబట్టి let me make it clear. The decisions taken by the Chair cannot be questioned either inside or outside the House. మీరు అది వదిలేసి మాట్లాడండి.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, వారు నిన్న చెప్పిన దాని మీద నేను చెబుతున్నాను. అదే కాదండీ, ఇవాళ

మిస్టర్ స్పీకర్: మీరు వినండి. Please don't mention such things and leave it there.

(INTERRUPTIONS)

Nehru (Sri D. Rajasekhar) Garu, you make a brief mention and leave it there.

శ్రీ దేవినేనిరాజశేఖర్: అధ్యక్షా, నిన్న కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ గురించి చెప్పారు. దాని మీద ప్రతిపక్షనాయకుడు చెప్పారు. వారు చెప్పిన తరువాత నిన్న సాయంత్రం మేము మొత్తం ఎన్.టి.ఆర్. ట్రస్టుకి వచ్చినటువంటివి అన్ని కూడా నెట్‌లో నుంచి డౌన్‌లోడ్ చేశాము. వారికి కావలసివస్తే ఈ పేపరు పంపిస్తాను. వారు చెప్పారు ఈ ఇండియన్ హెరిటేజి అనేది వారికి తెలియదు. వాళ్లు ట్యాక్స్ ఎగ్జంప్షన్ కోసం చేశారు. దాంట్లో నుంచి ఒక్క రూపాయి ఇక్కడ ఎక్కడ ఎలాట్ కాలేదు. ఒకసారి ఆలోచించండి. నిన్న ఏ విధంగా శాసనసభను తప్పుదోవ పట్టించారో ఒకసారి చూసుకోమనండి. నిన్న సాక్షి పేపర్ గురించి మాట్లాడారు నేను ఒకటి మీకు ఎగ్జాంపుల్ చెబుతున్నాను. సాక్షి కాబట్టి సాక్షిలాగానే ప్రవర్తించారు. నిన్న అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఈ నాడులో ఏ విధంగా వచ్చినాయో, సాక్షి పేపర్లో ఏ విధంగా వచ్చినాయో ఒకసారి చూడండి. సాక్షి పేపర్లో చంద్రబాబునాయుడుగారు మాట్లాడింది, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడింది రెండు కూడా ఫోటోలు వేసి ఎవరు ఏ విధంగా మాట్లాడారు అనేది తూచా తప్పకుండా ఉన్నది ఉన్నట్లుగా వ్రాశారు. ఇవాళ ఈ నాడు పేపరు ఒకసారి చూడండి వన్‌సైడెడ్‌గా అవినీతి, బంధుప్రీతి ఎవరికి, బంధుప్రీతి లేకపోతే వారు ప్రతిపక్షనాయుకుడిగా అక్కడ కూర్చునే వాళ్లు కాదు. ఇంకో సాక్ష్యం ఎందుకు సాక్షి పేపరు చూడండి. ఈ రోజు రాష్ట్ర ప్రజలకు నిజాలు అన్ని తెలుస్తున్నాయి. ఒక కోటరిగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు అన్నిటిని దాచి అంతేకాకుండా ఎక్కడైనా చిన్న లొసుగులు వుంటే భూతద్దంలో చూపించి అభాసుపాలు చేయాలని చూస్తున్నారు. ఈ బలమైన నాయకత్వాన్ని దెబ్బకొట్టాలి. పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే కార్యక్రమాలను వక్రీకరించి రోజుకి ఒక ఐటమ్. నేను ఇవాళ ఈ అసెంబ్లీ ద్వారా నేను వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిగారిని నిజంగానే అభినందిస్తున్నాను. ఎందుకంటే

మేము మా నిజాల్ని చెప్పుకోలేని పరిస్థితి చెప్పాను కాని ఇవాళ పరిస్థితులలో మీడియా పాత్రను ఒకసారి ఆలోచన చేయాలి. ఆల్‌రెడీ ఎలక్ట్రానిక్ మీడియా కూడా, ఆంధ్రజ్యోతిలో రామోజీరావుగారిని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటరాగేషన్ చేశారని, ఈనాడు పేపర్లో ఒక మాట కూడా కనపడదు. ఇంకో దాంట్లో వస్తుంది వైజాగ్‌లో 420 కేసులో ఇరుకున్నారని కొన్ని మీడియాలో చూపిస్తావుంటే కుర్చీలు అడ్డం పెట్టుకున్నారని, ఎవరికైనా ఒకే న్యాయం, కామన్ మ్యాన్‌కి ఒకే న్యాయం .

MR. SPEAKER: Let me set the record straight once again. The names of the persons, who are not Members of this House, cannot be mentioned. If any allegation has to be made against the Member of this House, prior notice has to be given other wise the allegations will be expunged from the records.

SRI PONNALA LAKSHMAIAH: Sir, it is not an allegation.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, నేను మీడియా ఏ విధంగా వన్ సైడెడ్‌గా ప్రవర్తన చేస్తుందో వాళ్ల భాషలోనే చెబుతున్నాను. మీడియా ఏ విధంగా వన్‌సైడెడ్‌గా ప్రవర్తిస్తుందో దానికి అనుగుణంగా ఇవాళ సాక్షి పేపర్ గురించి నేను చెప్పాను. ఇవాళ వాళ్లు అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు కూడా మేము గుండె మీద చేయివేసుకొని చెబుతున్నాము. మేము పెట్టిన ప్రతి పథకం పేద ప్రజల గుండెల్లో వుంది. పేద వాళ్ల ముంగిట్లోకి తీసుకొని వెళ్లాము. పేద వాళ్ల ఇంటిలో ఒక దీపం వెలిగించడానికి పెడుతున్నాము. పేద వాని ఆర్థిక పరిస్థితి పెంచడానికి పెడుతున్నాము.

ఉ.10.20

మరల ఇదే శాసన సభలో ఇంతే బలంతో, ఇంకా ఇంత కన్న ఎక్కువ బలంతో మరల మేము శాసన సభలో కూర్చుంటాము. ముఖ్య మంత్రి గారు, ఆ విధంగా పని చేసుకుంటుపోతున్నారు. మా మంత్రులు ఆ విధంగా పని చేసుకుంటుపోతున్నారు. కాబట్టి దయచేసి మీరు ఆత్మ పరిశీలన చేసుకొని, మేము చేసే మంచి పనులను సపోర్టు చేయవల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

మిస్టర్ స్పీకర్ : సత్య నారాయణ రెడ్డి గారు ఇప్పుడు మాట్లాడతారు.

(INTERRUPTIONS)

సత్య నారాయణ రెడ్డి గారు మీరు మాట్లాడక ముందు ఒక నిమిషం. (Addressing Dr. N. Janardhan Reddy) Why did you need intervention now?

డా. నాగం జనార్దన్ రెడ్డి: సార్, నేను మీకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: అవసరం లేదు. మీరు సబ్జెక్టు గురించి మాట్లాడండి.

డా. నాగం జనార్దన్ రెడ్డి: సార్, నేను సబ్జెక్టు గురించే మాట్లాడుతున్నాను. సార్, ఇక్కడ చర్చ జరుగుతున్నదేమిటి? ఇది అవిశ్వాస తీర్మానం మీద చర్చిస్తున్నాము. కదా, సార్, ఈ రోజు జరుగుతున్నదేమి? గత ప్రభుత్వం మీద ఏమైనా అవిశ్వాస తీర్మానం పెడుతున్నామా? హౌస్‌లో లేని వ్యక్తుల గురించి మాట్లాడ

వచ్చునా? నిన్నే చెప్పినాము. రామోజి రావు మీద 420 కేసు నమోదు చేశారా? ఈ విధంగా తప్పు మాటలు మాట్లాడవచ్చునా సార్? తప్పుడు మాటలు మాట్లాడానికా, ఈ సభ వున్నది?

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం మీరు మాట్లాడండి. Let me set the record straight. The names of the persons, who are not members of this House, cannot be mentioned. Prior notice is required to make allegations against the members of this House, other wise such allegations will be expunged from the records.

డా. నాగం జనార్దన్ రెడ్డి: సార్, రాజ శేఖర రెడ్డి గారు అక్రమించుకున్నటువంటి భూమి ప్రక్కన వున్నటువంటి 12,000 గజాలు జీఓ నెంబరు 68 ఇచ్చి, అక్కడ కోర్టులో కేసు వున్నా కూడా ఇల్లీగల్‌గా దాదాపుగా రూ.120 కోట్లు విలువ చేసే భూమిని పట్టా చేసుకొని పొందినటువంటి వ్యక్తి.

MR. SPEAKER: What is that you are trying to say?

డా. నాగం జనార్దన్ రెడ్డి: సార్, నేను చెప్పడం లేదు. వంగ కృష్ణ రావు ఎంఎల్ఏ గారే....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈ హౌస్ ముందు ఏమి చెప్పాలా? సత్య నారాయణ రెడ్డి గారు మాట్లాడండి. If you want a discussion then I will allow you.

(INTERRUPTIONS)

What is your clarification? జనార్థన్ రెడ్డి గారు మీతో చాలా మెటీరియల్ వుంది. నెక్స్టు స్పీకర్ మీరే కనుక మాట్లాడుతారు. ఇంటర్‌వేషన్స్ ఎప్పుడు వస్తాయి? This is not an intervention. మీరు ఇప్పుడు ఆరోపణలు చేయాలని అనుకున్నారు. మీకు అవకాశం వచ్చినప్పుడు ఆరోపణలు చేయండి. I have understood your contents. మీకు అవకాశం వచ్చినప్పుడు ఇస్తాను. ఇప్పుడు నాకు నోటీస్ పంపారు. నోటీస్‌లో ఏమి ఇచ్చారు? "I may be permitted to make allegations against Devineni Nehru (Sri Devineni Rajasekhar)" అని పంపారు. What does it mean? You wanted to make certain allegations against the member because you feel that it is part of "No Confidence Motion". Definitely, you will be given an opportunity.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: స్పీకర్ గారు, మీమీద గౌరవంతో మేము రెక్వెస్టు చేస్తున్నాము. నిన్న ఇంటర్‌వేషన్ అయిన వారందరూ మా మీద అలీగేషన్స్ పెట్టారా లేదా అదే రూల్ క్రింద మాకు మాట్లాడానికి అవకాశం ఇస్తున్నారా లేదా దీని పైన రూలింగ్ ఇవ్వండి. తర్వాత మేము ఫాలో ఆవుతాము. Other wise హౌస్‌లో అన్ని పార్టీలను కూడా మీరు పిలవండి. నిన్న ఎవరెవరూ ఇంటర్‌వీన్ అయ్యారు. ఎన్ని ఆరోపణలు చేశారు? ఈ రోజు మేము నోటీసు ఇచ్చిన తర్వాత కూడా మేము పెట్టం అంటే ఇది సబబు కాదు. మీరు ఒకసారి ఫ్లోర్‌లీడర్లతో మీటింగ్ పెట్టి, నిర్ణయించండి. దాని ప్రకారం మేము ఫాలో అవుతాము.

మిస్టర్ స్పీకర్: దీనిలో పెద్ద కన్‌ఫ్యూజన్ ఏమి అవసరం లేదు. The matter is very clear. ఇంటర్‌వేన్షన్ అనేది ఏమిటి? ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు, ఇంకొక్క గౌరవ సభ్యుడు ఇంటర్‌వీన్ అయి if he wants to set the records straight then that is called intervention.

(INTERRUPTIONS)

ఇప్పుడు నన్ను కూడా మాట్లాడ వద్దు అంటే ఎట్లా? How do we move forward? How does the House move forward? మీరు నిన్న నన్ను అడిగారు. You wanted me to clarify on very important aspect. దాని పైన నేను చెబుతున్నాను. When a member is speaking either this side or that side on specific issue - వారు మాట్లాడేటప్పుడు you have requested me for an opportunity to set the records straight. మీరు ఇంటర్‌వీన్ అవుతారని అన్నారు, మాట్లాడారు. The issue before the House is No Confidence Motion. As part of the No Confidence Motion the Hon'ble Member spoke. జనార్ధన్ రెడ్డి గారూ! Your intention was to make certain allegations against Nehru Garu. అని మీరు నాకు నోటీస్ పంపారు.

(INTERRUPTIONS)

Whatever it is. మీరు నాకు నోటీస్ ఎందుకు ఇచ్చారు? You have made it very clear. You have sent me a notice stating that "I may be permitted to make certain allegations against Devineni Nehru." అని సంతకం పెట్టి పంపారు. So, the question here is ..

(INTERRUPTIONS)

Please listen to me. We have still ample time. If you want to make allegations then you will be given opportunity in the time allotted for you. I will forward this notice to Nehru and he will also be given opportunity to offer his personal explanation. సత్య నారాయణ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ మందాడి సత్య నారాయణ రెడ్డి(హన్మకొండ)ః అధ్యక్షా, మీరు ఇప్పుడిప్పుడే మాట్లాడుతూ, సభాపతి చేసిన నిర్ణయాలను, ఎవరూ కూడా క్వొశ్చన్ చేయడానికి అధికారం లేదని మీరు ఇప్పుడిప్పుడే మాట్లాడారు. అది వాస్తవం సార్. మేమందరం మీ నిర్ణయాలకు మేము తల వంచి బద్దులమే వుంటాము. నాది ఒక రెక్వెస్టు సార్, నేను మీమ్మలను క్వొశ్చన్ చేసే అధికారం లేదు. కాని, నేను మీకు మొరపెట్టుకునే అధికారం వున్నదని, నేను అనుకుంటున్నాను. ఇప్పుడు వీళ్లు 45 మంది ఎంఎల్‌ఏలు వున్నారు. వారు 185 మంది ఎంఎల్‌ఏలు వున్నారు. మేము మధ్యన అన్ని పార్టీల వారము 52 మందిమి వున్నాం. వాళ్లకు 5 గంటలు మాట్లాడానికి అవకాశం ఇచ్చారు. వీళ్లకు 5 గంటలు మాట్లాడానికి అవకాశం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ః ఒక నిమిషం సత్య నారాయణ రెడ్డి గారు. మీరు కూర్చోండీ.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, తమరు చెప్పింది. మేము ఒప్పుకుంటాం. మేము ఏమి కాదనడం లేదు. నిన్న జరిగినటువంటి ప్రొసీడింగ్స్ ఒకసారి చూసినట్లైతే There are two things. 1. ఇంటర్‌వేన్షన్ 2. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇంటర్‌వేన్షన్ గురించి తమరు చెప్పారు. అదే విధంగా మాకు అవకాశం ఇవ్వమన్నాం. తర్వాత ఇప్పుడే ఇస్తామని అంటున్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద మంత్రులు గాని, ఎంఎల్‌ఏలు అందరూ నిన్న మధ్యలోనే మాట్లాడినారు. వారి మీద వచ్చిన అలీగేషన్స్ గురించి వారు వివరణ ఇచ్చుకున్నారు. మధ్య మధ్యలో మా మీద కూడా అలీగేషన్స్ పెట్టారు. ఇక్కడ నెహ్రూ గారూ మాట్లాడుతూ, మా పార్టీ మీద

మా నాయకుడు గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మా మీద కూడా అలీగేషన్స్ పెట్టారు. ఒక రాజకీయ పార్టీ మీద, రాజకీయ పార్టీ నాయకుడి మీద చెప్పినప్పుడు, మాకు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద మేము చేప్పే అవకాశం వుంది. కదా,

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడు గారు నిన్నటి నుంచి ఈ రోజు వరకు జరిగిన డిబేట్ అంతా చూశారు. So many allegations were made against the Leader of the House, against the Ministers and on certain policies and issues. అక్కడి నుంచి మాట్లాడేటప్పుడు Allegations were also made on the opposition when you were in government. మీ పై ఆరోపణలు, ఇవన్నీ చేశారు. ఇవన్నియూ reply and right to reply అనే దాని క్రింద వస్తుంది. If Mr. Nehru has said anything against N. Janardhan Reddy then opportunity will be given to Janardhan Reddy to offer his personal explanation. I am watching the entire proceedings. Going by the spirit of the discussion, the interventions and clarifications sought will be looked into. Let us not totally lock ourselves into the technicalities and lose time.

ఉ.10.30

Yes. Satyanarayana Reddy garu, leave it there. I have made it very clear. We are losing time.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద Not only against Member, ఎవరయినా ఏ పార్టీ మీదనైనా ఎలిగేషన్ చేసినప్పుడు, ఆ పార్టీ సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇచ్చే సాంప్రదాయం సభలో ఉంది. మన కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలో చాలా క్లియర్‌గా ఉంది. మనకి రూల్స్, సాంప్రదాయాలు ఉన్నాయి. అందుచేత మా పార్టీని లేక మా లీడర్‌ను అన్నప్పుడు, మా పార్టీలోని విప్ లేక చీఫ్ విప్ లేక డిప్యూటీ లీడర్‌కి గాని మాట్లాడడానికి అవకాశం కల్పించాలి.

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడు గారూ, ఒక్క నిమిషం వినండి. I am not disputing that. You will also not deny that. నేను ఎందుకు చెపుతున్నాను? మీరు మాట్లాడుతూ వారిపై చెప్పారు. వారు మాట్లాడుతూ మీపై చెప్పారు. అందుకే రేపు ఐదు గంటల సేపు రైట్ టు రిప్లై ఉంటుందనే మాట చెప్పాను. Every thing will come under Right to Reply.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, నేను మిమ్ములను ఒకటే కోరుతున్నాను. మిగతా అన్ని పార్టీలలో ఎమ్ఎల్ఏలు 52 మంది ఉన్నారు. అందులో 16 మంది రాజీనామా చేసినా 36 మందిమి ఇక్కడ ఉన్నాము. మేము రెండు పార్టీల మధ్యన ఉన్నాము. గత రెండు, మూడు సంవత్సరాల నుండీ వారు, వీరు చెప్పింది విని జనం విసిగిపోతున్నారు. రెండు పార్టీలకు మధ్యన మేము ఉన్నాం కదా, అందుకు మేము ఏమి చెపుతామో అది జనం వినాలనుకుంటున్నారు. దయచేసి మాకు కొంచెం సమయం పెంచమని నేను మీతో మొరపెట్టుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః సత్యనారాయణ రెడ్డిగారూ, మీ సమయానికి ఏమీ ఇబ్బంది లేదు. మీకు ఇచ్చిన సమయం 25 నిమిషాలు ఉంది. ఆ సమయం లోపు మీరు బాగా మాట్లాడండి.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఇది మరీ అన్యాయం. నాకు కేటాయించిన సమయాన్ని పెంచమని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారిని ఉద్దేశించి మీరు ఏ పార్టీకి చెందిన వారని అడిగారు)

అధ్యక్షా, నాలుగు సంవత్సరాల నుండి నేను ఏ పార్టీకి చెందిన వాడినో తెలియదంటున్న వారి అమాయకత్వానికి నేను జాలి పడుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నేను తెలంగాణా వాదిని. సభలో నవ్వు గురించి ప్రతీరోజూ ఎక్కడో ఒక చోట చర్చ వస్తున్నది. ఈ రోజు పత్రికలలో నవ్వు గురించి కార్టూన్లు కూడా వేశారు. మన అసెంబ్లీలో ఇద్దరు ప్రధాన వ్యక్తులు ఉన్నారు. ఒకాయనకు ఏడ్వ రాదు, ఒకాయనకు నవ్వ రాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, ప్రతి రోజూ సభలో ఇది ఒక సమస్యగా తయారవుతోంది. దయచేసి ముఖ్యమంత్రి నవ్వుతూనే ఉండాలి. రాజ్యాధికారం చేసే రాజు నవ్వకపోతే, రాజు ఏడిస్తే, ప్రజలకు ఏడుపే మిగులుతుంది. అవినీతి గురించి వేమ నరేందర్‌రెడ్డి గారు ఎమ్ఎల్ఏల మీద విచారణ జరపాలని ఒక ప్రతిపాదన ఇస్తే దాని మీద బ్రహ్మాండంగా స్పందన వచ్చింది. ఈ రోజు తీర్మానం వస్తున్నది. ప్రధానంగా ప్రభుత్వం, క్యాబినేట్ చేస్తున్న అవినీతి మీదనే అవిశ్వాస తీర్మానం ఎక్కు పెట్టి వచ్చింది. సభలో ఇటు ప్రక్క, అటుప్రక్క కూర్చున్న అందరూ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోమని మనవి చేస్తున్నాను. సమాజంలో ఉన్న అవినీతి వై.యస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పుడే వచ్చిందా? సమాజ జీవితం మీద కొన్ని వందల సంవత్సరాల క్రితం ఒక పెద్దమనిషి వ్రాసిన పద్యం ఒకటి ఉంది.

కరణముల ననుసరింపక
విరసమ్ముల తిన్న తిండి వికటించు సుమీ,
ఇరుసున కందెన బూయక
పరమేశుని బంటి అయిన పార్వతి సుమతీ .

అవినీతి గత 60 సంవత్సరాలుగా అంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండీ ఉంది. దానిని ఇప్పుడు పెద్ద భూతద్దంలో పెట్టి చూపవలసిన అవసరం లేదు. మనం పై, పైనే మందు పూస్తున్నాం. అసలు రోగ కారణం గురించి అటువైపూ, ఇటువైపూ కూడా చర్చ జరగడం లేదు. సమాజం మొత్తం అంటే శాసనసభ, మీడియా,సంస్థలు అందరూ కూడా జాతి జీవనాన్ని, జాతి మూలలను కొరికివేస్తున్న ఈ అవినీతి రక్కసిని రూపు మాపడానికి, మూల మూలలకు వెళ్లి మనం ఆలోచించాలి.

డా.బి.ఆర్.అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని వ్రాశారు. రాజ్యాంగంలో ఇది సంక్షేమ రాజ్యం అని మన పెద్దలు వ్రాసుకున్నారు. సంక్షేమం అంటే ప్రజల కనీస అవసరాలు తీరాలి. ప్రజల కనీస అవసరాలు అంటే కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యము. అంతేగాని, వారికి టీవీ, కారు, ఏసీ అవసరం ఉందా లేదా చూడవలసిన అవసరం లేదు. ప్రజల కనీస అవసరాలు తీర్చడం ప్రభుత్వ కర్తవ్యం అని రాజ్యాంగంలో వ్రాసి ఉంటే, అమ్మాయి

పెళ్లి చేసేటప్పుడు, మేనమామ తేవలసిన కట్నం వజ్ర వైడూర్యాల క్రింద, పట్టు వస్త్రాల క్రింద మీ మేనమామ ఐదు రూపాయలు సమర్పయామి అన్నట్లుగా, రాష్ట్రంలో మొక్కుబడిగా సంక్షేమ పథకాలు జరుగుతున్నాయి. వై.యస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ ఎత్తున సంక్షేమ పథకాలు వచ్చాయి. ఆయన రాజకీయాలతో విభేదించవచ్చు, ఆయనను ఓడిద్దామని అనుకోవచ్చు. కానీ, ఈ సంక్షేమ పథకాలను చేపట్టినప్పుడు, వారిని నిజాయితీ ఉన్న ప్రతీ వాడు మెచ్చుకోవాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మంచి జరిగినప్పుడు ఎవరయితే హర్షిస్తారో, మంచిని ఆహ్వానిస్తారో వారికే చెడును విమర్శించే హక్కు ఉంటుందని నేను అనుకుంటున్నాను. ఇల్లు లేని ప్రతీ వ్యక్తికీ, వాని వొంటి మీద ఏ రంగు అంగీ ఉంది, వాని ఇంటి మీద ఏ రంగు జెండా ఎగురుతుంది అని కాకుండా ప్రతీ పేద వానికి ఇల్లు ఇవ్వాలి. దిక్కులేని ప్రతీ ముసలివానికి, వితంతువులకు, అంగవైకల్యం ఉన్న ప్రతీ వారికీ ఫింఛన్ ఇవ్వాలనే కార్యక్రమం వచ్చింది. కరెప్ట్ గురించి, పొరపాట్ల గురించి కూడా నేను తప్పకుండా మాట్లాడుతాను. కానీ మంచి జరిగినప్పుడు హర్షించాలి. చెడు జరిగినప్పుడు విమర్శించాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గత యాభై సంవత్సరాల నుండీ తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ అధికారంలో ఉన్నాయి. యాభై సంవత్సరాలలో ఎన్. టి. రామారావుగారి ప్రభుత్వం, నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం కూడా వచ్చింది. గత అరవై సంవత్సరాల నుండి తెలంగాణా ప్రాజెక్టులు పెండెంగులో ఉంటే, పట్టించుకున్న నాధుడు లేడు. ఈ రోజు నిధులు కేటాయించారు. పనులు జరుగుతున్నాయి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేశారు)

మనం దానిని అభినందించాలి. తెలుగుదేశం పార్టీ వారు పైపులు లీకులవుతున్నాయని, పైపులు పగిలిపోతున్నాయని అంటున్నారు. వారు నీరు తెచ్చారు కాబట్టి పైపులు లీకవుతున్నాయి. అదే నీళ్లే తేకపోతే లీకులే ఉండవు, అసలు లొల్లే ఉండదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేశారు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు 2001 వ సంవత్సరంలో తెలంగాణా ఉద్యమం దెబ్బకు భయపడి ఆనాడు పురోహితులను, పునాది రాయిని తెచ్చి అడవిలోకి పోయి గోదావరి ఒడ్డున పునాది రాయిని వేశారు. అదే రోజు అంటే 14.06.2001 లేక 18.06.2001 తేదీలోనో సరిగా యాద్ లేదు కానీ వరంగల్‌లో పబ్లిక్ మీటింగ్ పెట్టారు. అందులో 18 మాసాలలో దేవాదుల పూర్తిచేసి, అక్కడ ఉన్న చేర్యాలలోని కొన్ని లక్షల ఎకరాల భూమికి నీళ్లు ఇస్తామని గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు చెప్పారు.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, అప్పుడు ఆయన మూడు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కానీ ఏమీ చేయలేదు. ఇప్పుడు అక్కడ పనులు జరుగుతున్నాయి కాబట్టి లీకేజ్‌లు అవుతాయి.

ఉ.10.40

మేము వ్యవసాయదార్లం మాకు తెలుసు. మీకు కూడా తెలుసు సార్ మీకూ వ్యవసాయం ఉంది, మా దయాకర్ అన్నకు కూడా వ్యవసాయం ఉంది. మన పొలంలో బావి తవ్వుకుంటే, 100 గజాలో, 200 గజాలో పైపులైన్ వేస్తే, ఏయిర్ పడతాది, లీకేజ్ వచ్చి నీళ్లు బయటకు పోతాయి.....

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : సత్యనారాయణరెడ్డిగారూ, ఒక నిమిషం.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట) : సార్, సత్యనారాయణరెడ్డిగారు సరే, వారు ఏ పార్టీ నుండి గెలిచారు అనే విషయం గురించి నేను అనదలచకోలేదు. ఆ వ్యక్తిగత విమర్శలకు నేను పోదలచుకోలేదు. సత్యనారాయణరెడ్డిగారు రాజశేఖర్‌రెడ్డిగారిని పొగడటం చూసి మాత్రం నేను ఆశ్చర్యపోతున్నాను........

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వినండి. దేవాదుల ప్రాజక్టుకు శంకుస్థాపన చేసింది మేము. వరద కాలువకు టెండర్స్ పిలిచింది మేము. ఎస్ఆర్ఎస్‌పి సెకండ్ స్టేజ్‌కు టెండర్లు పిలిచింది మేము. ఇప్పటికి నాలుగేళ్లు అవుతోంది. సత్యనారాయణరెడ్డిగారిని తన గుండె మీద చేయి వేసుకుని చెప్పమనండి కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎకరానికి అయినా సాగునీటిని ఇచ్చిందా? వరంగల్ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇచ్చిన ఘనత మా ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఈరోజున నేను పొన్నాల లక్ష్మయ్యగారిని ఛాలెంజ్ చేస్తున్నాను. 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని వారు పేపర్లో ప్రకటన ఇచ్చారు. ఆ విధంగా 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఉంటే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను, లేకపోతే, లక్ష్మయ్యగారిని రాజీనామా చేయమనండి. ఎందుకు సత్యనారాయణరెడ్డిగారు అలా మాట్లాడుతారు? రాజకీయాల్లో మీకు ఒక గౌరవం ఉంది.......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఎస్........సత్యనారాయణ రెడ్డిగారూ....

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : నేను ఏ పార్టీ నుండి గెలిచినా, ఎక్కడ అయితే మాట్లాడేందుకు నాకు నైతిక హక్కు వుందో , నేను ఎక్కడైతే గెలిచానో, గెలిచిన కాడ తప్పులు జరిగితే, నిలదీసినాం. తప్పులు జరిగితే సరిదిద్దుకోమని హెచ్చరించినాం తప్ప మీ లెక్క నాయకుడుకి వెన్నుపోటు పొడిచి కుర్చీలు గుంజుకోలే. మా నాయకుడ్ని వెన్నుపోటు పొడవలే. నాయకుడి తప్పుల్ని ఎత్తిచూపినాం. మీరు అన్ని వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చిండ్రు, ఇన్ని వేల ఎకరాలకు ఇచ్చిండ్రు అని నేను చెప్పడం లేదు. అవన్నీ మీరే అంటున్నారు. కాబట్టి నేను అనేది ఏమిటంటే, మంచి జరిగినపుడు దాన్ని హర్షించాలి. నేను ఎం.ఎల్.ఏ. అయినాక వరంగల్‌లో జరిగిన బహిరంగ సభ , రైతు సదస్సు అనుకుంటా, బహుశా దయాకర్‌రావు కూడా ఉండొచ్చు. వారి పార్టీకి చెందిన అనేక మంది ఉన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వారే ఉండ్రి. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిండ్రు. మా వరంగల్‌లో ప్రభుత్వ అధికారులు మాన్‌శాంటో డీలర్లతో కుమ్మక్కైవేలాది మంది రైతుల్ని నిండా ముంచితే, ముఖ్యమంత్రి సమక్షంలో నేను ఈ ప్రభుత్వ అధికారులు డీలర్లతో కుమ్మక్కు అయ్యారని ఎత్తి చూపినపుడు, ముఖ్యమంత్రిగారికి నా మీద ఎక్కడ లేని ఆగ్రహం

వచ్చింది. నేను మళ్లీ వెళ్లి వారికి చెప్పాను, మీరు అనవసరంగా కోప్పడుతున్నారు, నేను మీ గవర్నమెంట్‌ను అనడం లేదు, మా జిల్లాలో జరిగింది అన్న తర్వాత, యధార్థాలు తెలుసుకున్న తర్వాత , ఒక పిటీషన్ ఇవ్వమంటే, నేను పిటీషన్ పెట్టినా. అప్పుడు అగ్రికల్చర్ కమీషనర్‌గా పూనం మాల కొండయ్యగారు ఉండే. ఒక పిటీషన్ ఇస్తే, ఆ మల్టీ నేషనల్ కంపెనీ, ప్రపంచంలో వాడిని ఎవరూ నిషేధించలే, ఈ ప్రభుత్వం, ఈ రాజశేఖర్ రెడ్డిగారు, ఈ రఘువీరారెడ్డిగారు ఆ కంపెనీ మెడలు వంచి ఆ కంపెనీ విత్తనాల మీద రెండేళ్లు నిషేధం పెడితే, వారు చచ్చుకుంటా దిగొచ్చి, రైతులకు నష్టపరిహారం ఇవ్వడమే కాదు, ఎకరానికి సరిపడ విత్తనాల్ని రూ. 1800 లకు ఇచ్చే కంపెనీ ఈరోజు రూ. 750 లకు ఇస్తోంది. మనం హర్షించినామా? మనం హర్షిస్తే తప్పా? వాళ్లలో పొరపాట్లు జరగలేదని నేను అనడం లేదు.....

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం)

దయాకర్‌రావుగారూ, నేను మాట్లాడటం పూర్తి చేసినాక మీకు అప్పుడు అనుమానాలు ఏమైనా ఉంటే, అప్పుడు అడగండి. అంతే గాని మీరు అల్లరి చేసినట్లు, మీరు ఆరోపణలు పెట్టినట్లు నేను అనవసరంగా పెట్ట. ఇప్పుడు ఈ అవిశ్వాస తీర్మానం సందర్భంగా మీరు చాలా విషయాలు మాట్లాడారు. మీరు మాట్లాడినపుడు అందులో కొత్త విషయాలేవి లేవు. ఎల్లంపల్లి, దేవాదుల పైపు లీకు, చీమకుర్తి, కల్వకుర్తి, ఓబుళాపురం --ఇవన్నీ గత రెండేళ్లుగా చర్చకు వస్తూనే ఉన్నాయి అనేకసార్లు. ఇప్పుడు ఈ అవిశ్వాస తీర్మానంలో కొత్త విషయాలేమైనా ఉన్నాయా? పాడిందే పాడరా, పాచిపళ్ల దాసరి అన్నట్లు.....

(అధికార పక్షం నుండి చప్పట్లు)

నేనేమంటున్నాను అంటే, మీరు చెప్పే మాటలు విన్న తర్వాత ప్రజలు ఈ రాజశేఖర్ రెడ్డి అనెటోడు మన కొంప ఇంత ముంచుతున్నాడా అని ఆ నిమిషంలో అనుకుంటారు. అది వాస్తవం. పేపర్లు వ్రాస్తున్నాయి. కాని నిదానంగా ఆలోచించిన వాడికి ఆ...... వీళ్లు అన్నంత లేదు అని జనం కూడా అనుకుంటున్నారు. మీరు దాన్ని గ్రహించడం లేదు....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సార్, పల్లెటూరోళ్లు మ్యూజియం చూడటానికి వెళ్లారు. వారికేమీ పాపం తెలవదు. పల్లెటోళ్లు. మ్యూజియంలో అది ఇది అని చెప్పడానికి ఒక గైడ్ ఉంటాడు కదా ! ఏదో రికమెండేషన్ బాపతు. వాడున్నాడు అందులో. పాపం పల్లెటూరు వాళ్లు అన్నీ చూసిన తర్వాత ఒక మనిషి పుర్రెను చూసి , ఇది ఎవరిది అని అడిగింద్రు. వాడేదో అనాల కదా ! ఇది కృష్ణదేవరాయలది అన్నాడు. వీడు అన్నాడు--మేం కృష్ణదేవరాయల సినిమా చూసినాము, చాలా ఆజానుబాహుడు, ఆయన తలకాయ గంత పెద్దగా ఉంది, మరి ఈయన పుర్రె గింతెనే ఉంది ఎందుకు అంటే, వాడు ఠక్కున అన్నాడంట--చిన్నప్పటి కృష్ణదేవరాయలది అన్నాడంట....

(సభలో నవ్వులు )

పాపం ఆ పల్లెటూరు వాళ్లు నమ్మింద్రి. అవతల పోయినాక, అరె, మనిషికి రెండు ఉంటాయారా అనుకున్నారు....

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

కాబట్టి మీరు ఆరోపణలు చేసినపుడు అయ్యో నిజమే అనిపిస్తోంది. కాని నిదానంగా ఆలోచిస్తే ఆరోపణల్లో వాస్తవం 5 పైసలు ఉంటే,...హోటల్ వాడు మనకు ఇచ్చే మాంసం మీద శనగపిండి, కలర్ రుద్దినట్లు, భూతద్దంలో చూపించి మీరు మాట్లాడటం కరెక్టు కాదు....

(అధికార పక్షం నుండి హర్షాతిరేకం)

ఈవేళ నేను చెపుతున్నాను. తెలంగాణ ప్రాంత ప్రాజక్టులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని ప్రభుత్వం చెపుతన్నది. వాస్తవమే. మేము ఒప్పుకుంటున్నాము. సార్, 50 ఏళ్ల నుండి ఏ ప్రభుత్వం అయినా ఉండనీయండి, అది టిడిపి ప్రభుత్వం అయినా, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా, తెలంగాణ ప్రాజక్టులకు, తెలంగాణ అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు లిస్టు అంతా తీయండి సార్. 50 ఏళ్ల కాలంలో జరిగిన అన్యాయాన్ని ఈ ఒక్క బడ్జెట్‌లో మా ప్రాజక్టులకు......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

పెట్టిన నిధులు సరిపోతాయి అంటున్నాను. మీరు (తెలుగుదేశం పార్టీ సభ్యులను చూస్తూ) ఇటువైపు కూడా చూడండి. సంక్షేమ పథకాలు జరిగే క్రమంలో......

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్ ఆయన మా పేరు తీసిండు. I want to straighten the record.

MR. SPEAKER: Continuous interruptions are not allowed. Let him complete.

శ్రీ ఇ. దయాకర్ రావు : సార్, ఇంతకు ఆయన ఏ పార్టీనో చెప్పమనండి....

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : సార్, మా దయాకర్‌రావుగారు వాళ్లకు చెప్పినట్లుంది. నా బలహీనత మా జిల్లా వాడు కాబట్టి, అతనికి తెలుసు నాలుగుసార్లు ఇంటరప్ట్ చేస్తే నేను చెప్పవలసింది మరచిపోతాను అని అనుకుంటున్నారు.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంటిన్యూ

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఆయన మా పేరు తీసిండు. I want to straight the record.

MR. SPEAKER: Every Member has a right in this House. Please sit down.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : సార్, వీళ్లు ఇన్ని మాట్లాడుతున్నారు కదా ! వాళ్ల పార్టీ హయాంలో కడియం శ్రీహరిగారు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండే, వర్ధన్నపేటలో మా ఎస్ఆర్ఎస్పి వరద కాలువ గురించి.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

సార్ ఈ లొల్లి ఏంది? ఈ లొల్లిని మీరు కంట్రోలు చేయరా?

(అంతరాయం)

సార్, మీ మీదకు వస్తే అవతలకు పంపిస్తారు. మరి నాకు అడ్డం పడితే మరి గిట్లనే ఉంటాదా?

(అంతరాయం)

సార్, కడియం శ్రీహరిగారు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ...

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం సత్యనారాయణరెడ్డిగారూ.....మీరంతా కూర్చోండి.

ఉ. 10 . 50

MR.SPEAKER: I have mentioned as to the timings each party gets. The record is set. Basing on that allotment, he is speaking.

DR.N.JANARDHANA REDDY:I want to straighten the record.

MR.SPEAKER: The Chair will straighten the record. Not you Janardhana Reddy Garu.

డా . ఎన్ జనార్ధన రెడ్డి : ఇంత అడుక్కుంటున్నాను . ఒక్క నిముషం ఇవ్వండి సార్ .

MR.SPEAKER: Yes, what is that you want to submit?

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : అధ్యక్షా, సత్యనారాయణ రెడ్డిగారు చిన్నపుర్రె, పెద్ద పుర్రె చనిపోయినప్పుడు అంటూ మాట్లాడారు. నా దగ్గర ఇప్పుడు కూడా ఫైల్స్ రడీగా వున్నాయి . ఈ ప్రభుత్వానికి దమ్ముంటే, అది చచ్చిపోయినప్పటి పుర్రె అని కరక్టుగా మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము . రికార్డులు పెడతారా అని అడుగుతున్నాము . వీరు ఏ పార్టీ తరపున మాట్లాడుతున్నారు సార్, టిఆర్ఎస్ ఈ ప్రభుత్వాన్ని బయట తిడుతున్నది . టిఆర్ఎస్ పేరుమీద గెలిచి ఓటు జ్ఞానేశ్వర్‌కు ఎందుకు వేశారు సార్ ? ఏం మతలబు ఉంది సార్ ?

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను ఏపార్టీ అనేది స్పీకరుగారికి తెలుసు . ఎందుకయ్యా లొల్లి వూరికే . మా వరదకాలువ కొరకు జలసాధన సమితి వరంగల్ జిల్లాలో, అందులో తెలుగుదేశం పార్టీ గ్రామీణ రైతులు కూడా ఉన్నారు . జలసాధన సమితి ఉద్యమం జరుగుతుంటే, ఆ ఉద్యమాన్ని పోలీసుల ఉక్కుపాదంతో తొక్కి ఉద్యమనాయకులను నక్సలైట్లు అని తప్పుడుకేసులు పెట్టి దానిని అణచగొట్టి , ప్రజలను మభ్యపెట్టడానికి వరదకాలువకు రు . 850 కోట్లు మంజూరుచేశామని జివో, దొంగ జివో తీశారు . ఆ జివో రాగానే పెద్దిరెడ్డిగారిని హుజూరాబాద్‌లో, ఘనపూర్‌లో శ్రీహరిగారిని ఈ తెలుగుదేశం ఎంఎల్ఏలను ఘనంగా సన్మానంచేశారు . ఉద్యమం ఆగిపోయింది . ఎక్కడోడు అక్కడ పోయిండు . మా వీపులు పగిలినయ్ . కొందరిని జైళ్లకు తోలింద్రు . ఐపోయింది .

తరువాత ఆ రు. 850 కోట్లు ఏమయినాయి ? ఏమీలేదు. మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కాలువ త్రవ్వుతున్నారు ఇది మెచ్చుకుంటే తప్పా ? నేను ఈ సందర్భంలో చెబుతున్నాను. ఒక ఆఫీసర్ ఆఫీసుకు పోతున్నాడు. సార్ టైం ఎంతయింది అని అడిగాడు. వానికి బంగారం గడియారం ఉంటుందని ఎరుక. నేను ఇంటిదగ్గర మర్చివచ్చానని వాడు అన్నాడు. వీడు ఆఫీసుకు పోతే వాడు దొంగోడు ఇంటికిపోయి, ఒక కోడిపిల్లను, బ్రాందీసీసాను పట్టుకుపోయి, ఆ ఆఫీసర్ పెండ్లానికి ఇచ్చి అమ్మా, అయ్య పంపిండు, అప్పటికి ఎవల్లో వస్తారట, దావత్ అట, అంటే ఆమె సంబరపడి మంచానికి కోడిని కట్టేసుకున్నది. బ్రాందీసీసా అల్మారాలో దాసుకున్నది. అమ్మా గడియారం మర్చిపోయాడు, అయ్య గడియారం తెమ్మన్నాడు అంటే, నిజమేనని వాడికి ఇస్తే తీసుకుని పోయిండు. వాడు ఆఫీసునుండి వచ్చేప్పటికి కోడి ఉంది, ఇదెక్కడిదే అంటే వాడితో పంపినావు కదా, వానికి గడియారం కూడా ఇచ్చినా, అయ్యో అయిందా అని ఈయన పోలీసుస్టేషన్‌కు పోయిండట. పోలీసుస్టేషన్‌కు పోయిన తరువాత అదే దొంగోడు పోలీసువేషం వేసుకుని పోయి, వాడెవడో *★★ కోడినిచ్చి గడియారం తీసకపోయిండట గదా . సార్ పోలీసుస్టేషన్‌లో ఉన్నాడు.

మిస్టర్ స్పీకర్ : కొంచెం భాష గమనించండి. అదేదైతే వుందో ...........

శ్రీ ఎం. సత్యానారాయణ రెడ్డి : సార్ అది తొలగించండి. నన్ను క్షమించమని కోరుతున్నాను . సరే వాడెవడో దొంగ ఎత్తుకు పోయిండట. కోడికి పంచనామా చేయాలట పట్టకరమ్మని అన్నాడు. ఆమె కోడిని బయటకు ఇస్తే, వాడు పట్టుకుని పోయిండు. కోడి లేదు , గడియారం లేదు. మీరు కడియం శ్రీహరిగారు ఇచ్చిన జివో మా వరదకాలువకు గింతకుతప్పు ఏమైనా అయిందా ? ఆడినమాటను తప్పినవాడిని గాడిద కొడుకా అని తిట్టగా అది విని, వీడా నా కొడుకని గాడిద ఏడ్చెన్. వీళ్లు ఎన్ని వాగ్దానాలు చేశారు ? ఎన్ని అమలుచేశారు ? సార్, నేను ఒక్కటి చెప్పదలచుకున్నాను. రాజశేఖర రెడ్డిగారు మీరు ఎన్ని సంక్షేమ పథకాలు చేసినా, మీ సంక్షేమ పథకాలన్నీ నేను స్వాగతిస్తున్నాను. కానీ తెలంగాణా విషయంలో మీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, మా తెలంగాణా ప్రయోజనాలకు ఇబ్బంది కలుగుతున్నది. మీరు కృష్ణాజలాలను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఎత్తుపెంచి మీరు రాయలసీమకు తీసుకునిపోతున్నారు. వరదనీళ్లు అంటున్నారు. మాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. సముద్రంలో కలిసే వరదనీరు కరువున్న రాయలసీమకు ఉపయోగపడితే సంతోషిస్తాము. మీపార్టీలో పి జనార్ధన రెడ్డిగారు బ్రతికి ఉన్నన్నిరోజులు తెలంగాణా ప్రయోజనాల గురించి ఏది మాట్లాడారో, మేము అదే మాట్లాడుతున్నాము. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వరదనీరు మాత్రమే పోతే నికరజలాలకు ఢోకాలేదు అనే మెకానిజం ఏదో జనార్ధన రెడ్డిగారు అదే అడిగారు. మేము అదే అడిగాము. ఇప్పటివరకు గవర్నమెంట్ దానికి చెప్పలేదు. మా మెకానిజం ఏమిటో చెప్పండి. నికరజలాల విషయం చెప్పండి. జనం ఇచ్చినవాడిని మర్చిపోతారు. ఇస్తానని అన్నవాడిని యాదికుంచుకుంటారు. ఇస్తే ఐపోయె. వాడిని మర్చిపోతారు. పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నారు. చంద్ర బాబు అంటాండు. చలో, నేను అధికారంలోకి వస్తే 10 పైసలకు ఇస్తానని అంటున్నారు. ఇచ్చినోడు పోయిండు. కేంద్రప్రభుత్వం మధ్యతరగతి, సన్నకారు రైతులకు రుణాలు మాఫీ చేశారు. మేము అధికారంలోకి వస్తే మొత్తం రద్దుచేస్తామని అంటున్నారు. చీప్ పాప్యులారిటీ ఇది మంచిది కాదు. ఈ అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని అభిశంసించి ఈ

* Expunged as ordered by the Chair.

ప్రభుత్వం దిగిపోవాలని కోరడం ఇది కరక్టు కాదు . ఈ ప్రభుత్వంలో జరిగే పొరబాట్లు సరిచేసుకోవాలి . మా తెలంగాణాకు గానీ, మా గ్రామీణ ప్రాంతాలకు గానీ జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు . కాంగ్రెస్ వస్తే తెలంగాణా ఇస్తారని మేము అనుకుంటున్నాము గానీ మీరు ఎన్నిరోజులు నానబెడతారు? ప్రజల ఓపికకు లిమిట్ ఉంటుంది . మీరు తెలంగాణా ఇవ్వడానికి ప్రామిస్‌చేశారు . కాబట్టి మీ ప్రభుత్వం, మీపార్టీ తెలంగాణా ఇవ్వాల్సిన బాధ్యత మీమీదుంది . దానికొరకు అవిశ్వాస తీర్మానం పెట్టే పరిస్థితి అక్కరలేదు .

( టిడిపి నుండి అంతరాయం )

ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని మేము స్వాగతిస్తున్నాము . అధ్యక్షా, ఈ షంషాబాద్ ఎయిర్‌పోర్టు సంగతి వచ్చింది . దానికి ఈ రోజు రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు వాళ్లు ఎన్‌టి రామారావు పేరు పెట్టాలని అంటాంద్రు . నా ది ఒక రిక్వెస్ట్ . రాజీవ్ గాంధీ గారిపేరుమీద, ఇందిరాగాంధీగారి పేరుమీద ఈ దేశంలో చాలా స్మారకాలు ఉన్నాయి . ఎన్‌టి రామారావు పేరుమీద కూడా అనేక స్మారకాలు ఉన్నాయి . తెలంగాణా ముద్దుబిడ్డ తొలి తెలుగు ప్రధాని, ఎన్ టి రామారావుగారే చెప్పారు, తొలి తెలుగు ప్రధానికి మనం పోటీపెట్టవద్దని నంద్యాలలో ఏకగ్రీవంగా గెలిపించాలని పిలుపు ఇచ్చారు . తెలంగాణాలో పుట్టి పెరిగిన మా పివి నరసింహారావుగారికి స్మారకం లేదు . ఆ షంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పివి నరసింహారావుగారి పేరు పెట్టాలని వీరు అని వుంటే వారి నిజాయితీని మెచ్చుకునేవాళ్లం .

(INTERRUPTIONS FROM MEMBERS,TDP)

మిస్టర్ స్పీకర్ ః వారు నా అనుమతితో మాట్లాడుతున్నారు . Please be seated. What is this? You are all responsible Members. Let him complete now. Please sit down.

(INTERRUPTIONS FROM TDP CONTINUED)

What is that? He is a Member of this House. He is entitled to speak. With the permission of the Chair, he is speaking. There is no dispute on that. Every Member in this House is eligible to speak.

ఉ.11.00

ఎవరి అభిప్రాయం ఏమిటనేది when the motion is voted, అప్పుడు స్ట్రెంగ్త్ ఏర్పడుతుంది.

( అంతరాయం )

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డిః వీరు నాలుగు సంవత్సరాలు అధికారంలో లేకుంటే, నీళ్లలోని చేప బండ మీద పడితే ఎలా గిలా గిలా కొట్టుకుంటుందో అలా వారు చేస్తున్నారు. ఒకవేళ ఈ ప్రభుత్వం ఈ మంత్రివర్గం ప్రజా వ్యతిరేక పనులు చేస్తే వచ్చే ఎన్నికలలో తప్పకుండా వీరిని ప్రజలు ఓడిస్తారు. అప్పుడు అధికారం వారికే వస్తుంది. తొందర ఎందుకు? ఇప్పుడే ఎందుకు ఇంత తొందర?

( అంతరాయం )

వారు ఎంత ఆరాటపడినా అక్క ఆరాటమేకానీ, బావ బ్రతికేటట్లు లేదు అన్నట్లు అవుతుంది. చంద్రబాబునాయుడుగారిని, ముఖ్యమంత్రిగా చూడాలని, మా బావను అలాచూడాలని అనుకుంటున్నానని నిన్న కాక మొన్న హరికృష్ణ అన్నారు. మా వరంగల్ జిల్లాలో అనవలసి వచ్చింది. వారిని జై తెలంగాణాఅని ఎందుకు అనవలసి వస్తుందని అంటే, తెలంగాణా అనకపోతే, తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో....

( అంతరాయం )

ఓడిపోయే ప్రమాదం ఉంది. అందుకే అన్నానని అన్నారు. తెలంగాణా బాధల పట్ల, తెలంగాణా సమస్యల పట్ల స్పందన, శ్రద్ధ లేదు. ఎంత సేపూ ఓట్ల కొరకు వారు తెలంగాణాఅని మాట్లాడుతున్నారు. వారికి తొందర ఎక్కువ అవుతోంది.

( అంతరాయం )

ఒక తాత వెండి పళ్లెంలో అన్నం తింటూ ఉంటే....

మిస్టర్ స్పీకర్: ఈ విధమైన ఇంటరప్షన్స్‌వస్తే, రేపు డిబేట్ పూర్తవ్వడం ఇబ్బంది అవుతుంది. నేను చెప్పాను. ఎవరి మెంబర్.......

( ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ నుండి కొందరు సభ్యులు తమ తమ స్థానాల నుండి ముందుకు వచ్చి మాట్లాడసాగారు )

SRI P.KESHAV: He is passing uncharitable remarks. You are permitting him.

MR.SPEAKER: If these are the interruptions, I am telling you, it is not good. Every Member is well within his right. Please go back to your seats.

(AT THAT STAGE, MEMBERS BELONGING TO TDP STARTED ARGUING WITH THE HON'BLE SPEAKER)

How can you challenge the Chair? Whether he is supporting you or opposing you, that is his prerogative.You please sit down.

SRI P.KESHAV: How can he make uncharitable remarks? He has no right to comment us.

MR.SPEAKER: That is your opinion. He has every right to express his views. వారు నా అనుమతితో మాట్లాడుతున్నారు. చెప్పాను. ఉదయమే ఏ పార్టీకి ఎంత సమయం కేటాయించింది చెప్పాను. వారు ఎవరినయినా విమర్శించినా, he is speaking with my permission.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇది చాలా దురదృష్టకరం. వారు చెప్పిన ప్రకారంగా సభ నడవాలంటేనే నడవాలి. లేకుంటే లేదు. వారికి ఇష్టం వచ్చినట్లు అందరూ మాట్లాడితే అంతా బాగా ఉంటుంది. లేదు, ఇష్టం లేని మాటలు ఎవరు మాట్లాడినా , మేమే మాట్లాడుతాము, అంతే, లేకుంటే మొత్తం అందరూ లేస్తారు.

( అంతరాయం )

ఇది హెల్తీ డిబేట్ కానే కాదు. ఎవరయినా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడితే ఏదయినా సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడితే, the Speaker will decide whether it is correct or not. లేదు, అధ్యక్షా, తమరు చాలా క్లియర్‌గా చెబుతూనే ఉన్నారు. సత్యనారాయణరెడ్డిగారి విషయంలో ఆయన ఏ పార్టీకి సంబంధించిన వారో, ఏమిటో అనే విషయాలు. It is being agitated. It is being discussed in your court. ఆయన సభలో మెంబర్. ఆయన హౌజ్‌లో మెంబర్ కాబట్టి I have given him permission to speak. మీరు చెప్పిన తరువాత ఒకసారి జడ్జిమెంట్ వచ్చిన తరువాత రూలింగ్ ఇచ్చిన తరువాత ఆయన మాట్లాడకూడదనే పద్ధతిలో ప్రయత్నం చేశారు. చాలా గర్హించదగ్గది. ఒకసారి స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తరువాత ఆ రూలింగ్‌కి మేము ఒప్పుకోమనే పద్ధతిలో వీరువ్యవహరించారు. ఏ మాత్రమూ న్యాయం కాదు. నేను ఒక విషయం చెప్పడం బాగా ఉంటుందో, లేదో అనుకుంటున్నాను. వీరి స్ట్రాటజీ ఇలా ఉంది. వారు మాట్లాడితే అందరూ వింటారు. ఇంకొకరిని మాట్లాడనివ్వరు. నిన్న చంద్రబాబునాయుడుగారు రెండున్నర గంటలూ తిట్టని తిట్టు తిట్టకుండా తిట్టారు. నరేందర్ రెడ్డి గారు షుమారు 40, 50 నిమిషాలు మాట్లాడారు. ధారావాహికంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. యువకులు మాట్లాడుతున్నారని అనుకుంటే ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఫరవాలేదు. మేము ఎవరమయినా మధ్యలో మాట్లాడామా?

( డా.నాగం జనార్ధనరెడ్డిగారు ముగ్గురు మంత్రులు మాట్లాడారని అన్నారు )

జనార్ధనరెడ్డిగారూ, ఎవరయినా మాట్లాడే ప్రయత్నం చేస్తె స్పీకర్‌గారి అనుమతి తీసుకొని మాట్లాడాము. మీవారు అలా చేయలేదు. మీరు అలా చేయండి. మాకు అభ్యంతరం లేదు. అలా కాకుండా స్పీకర్‌గారు మేము చెప్పినట్లు పోవాలనే పద్ధతిలో మాట్లాడడం కాదు. స్పీకర్‌గారుచెప్పినట్లు మనందరం వ్యవహరిద్దాము. ఆ పద్ధతిలో పోదాము. స్పీకర్‌గారు చెప్పినట్లు కాదు, మేము చెప్పినట్లు హౌజ్‌లో పోవాలని అంటే కుదరదు. దయచేసి వీరు కొంచెం స్ట్రాటజీ మార్చుకుంటే బాగుంటుంది. ఇంతకుముందు మా పార్టీలోని సభ్యుడు మైసురారెడ్డి చంద్రబాబునాయుడుగారికి ఏదో అడ్వైజ్ చేస్తున్నారు. నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద ఎలా మాట్లాడాలని అంటున్నారు.

( మా రూములో జరుగుతున్నది మొత్తం తెలుసుకోవడానికి కెమెరాలు పెట్టారా? నాకు డౌట్)

అది పేపర్లో వచ్చింది, మీరు పేపర్ చదవరూ. పేపర్లో వచ్చిందయ్యా. పేపర్లో వచ్చిందయ్యా పెద్ద మనిషీ. మీరు పేపర్ చదివే వారయితేకదా? అక్కడ మేము అందరం కలిసి ఉన్నప్పుడు మీరు కూడా అన్నారు. మైసూరారెడ్డిగారు చాలా విషయాలు చెప్పేవారు. ఏదయినా ఒక ఇష్యూ వచ్చినప్పుడు...

( అంతరాయం )

వీరి పద్ధతి ఇంతే. ఎవరిని అయినా మాట్లాడనిస్తారా? ఇది ఏమిటి? కొంచెం కూడా మర్యాద లేదు. కొంచెం కూడా పద్ధతి లేదు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడాలా, లేకుంటే

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

లేదా? ఇది ఏమి పద్ధతి? నిన్న వారి నాయకులు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడితే ఎలా ఉంది? రెండున్నర గంటల సేపూ ఆయన మాట్లాడితే ఎలా విన్నారు? ఈ రోజు లీడర్ ఆఫ్‌ది హౌజ్ మాట్లాడితే కనీస మర్యాద కూడా లేదా? ఏమయినా ఆలోచన ఉందా? ఇది ఏమిటి? Your gesticulations, మీ వ్యవహారం జనం చూసి

నవ్వుతున్నారు. ఇది ఏమి పద్ధతి? లీడర్ ఆఫ్ ది హౌజ్ లేచి నిలబడి మాట్లాడుతున్నప్పుడు ఇంతయినా మర్యాద అవసరం లేదా? ఇది ఏమి పద్ధతి? కొంచెం అయినా మర్యాద ఉండాలి జనార్ధన్.

( అంతరాయం )

మీకు ఏమయినా మర్యాద ఉందా?

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడే సమయంలో పూర్తి చేయండి. వారిని మాట్లాడమన్నప్పుడు కంటిన్యూస్‌గా ఇంటరప్షన్ చేస్తే ఎలా? How can it be? When the Leader of the House speaks, definitely, he has a right in the House.

ఉ.11.10

( తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR SPEAKER: If you want, you can always seek permission. But, this kind of continuous interruptions is not welcomed, I am telling you. Such action repeatedly, will warrant action. That is not the way you have to be. Please sit down.

( తిరిగి అంతరాయం )

జరిగింది ఏమిటంటే, ........ one Member has been speaking.

( తిరిగి అంతరాయం )

please sit down Satyanaraya Reddy is speaking with the permission of the Chair, definitely. వారు మాట్లాడుతున్నారు. You see (1) irrespective of any Party, he is the Member of the House and he is entitled and వారికి పర్మిషన్ ఇచ్చినపుడు, నేను ముందరే చెప్పాను. మీరు ఆయన ఏ పార్టీ అన్నారు. ఒకటోది, ఏ పార్టీ అయినా, ............. he is the Member ........ రెండోది, వారు ఏ పార్టీ అనేది, నిన్న మాట్లాడినపుడు, ఏ పార్టీకి ఎంత సమయం అనేది నేను చాలా క్లియర్‌గా చెప్పాను. మూడోది, Now whether he is supporting the Government or opposing the Government, it is his prerogative అది వారి ప్రిరొగేటివ్. He is well within his right. If you want to criticize the Government, that is the Member's right. వారి క్రిటిసిజమ్‌లో ............ If there is anything personal in criticism, then your intervention is needed. If there is anything unparliamentary, then it is for the Chair to see that. But, beyond that, for last 15 minutes, you are continuously interrupting. కంటిన్యువస్‌గా మీరు ఇంటరప్ట్ చేసుకుంటూ పోతే ............. how can a Member ..............

( తిరిగి అంతరాయం )

మీరు వినండి. kindly let me complete. I am only putting what has happened. ఆ విధంగా జరుగుతూ వుందని ............ the Leader of the House has ................... వారు మాట్లాడుతూ ఏమి చెప్పారు, ............ the same thing he has repeated ......... వారు స్పీకర్ గారి అనుమతితో

మాట్లాడుతున్నారని చెప్పారు. అందులో కూడా జనార్ధన రెడ్డి గారు కంటిన్యువస్‌గా ఇంటరప్షన్స్ చేసారు. Once or twice it is OK. But, when there is continuous interruption... Secondly, obviously, మాట్లాడేవారు ఏమైపోతారు ? ఆబ్వియస్‌లీ వారు ఏమి మాట్లాడారనేది ..................

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

You see, what did I say?...One Minute, please sit down ............ వారు ఏ పార్టీ, ఏ స్టాండ్ అనేది , that is for the Speaker to decide. He is the Member of the House. In the debate, he has been allowed, with the permission of the Chair. `ఎటువంటి పర్మిషన్ ఇచ్చినా, ........... he is well within his right. అందుకని, I made an appeal to all that this is very serious debate ఈ డిబేట్‌లో మాట్లాడినపుడు కాని, ఎట్టి పరిస్థితులలో కూడా, నేను ముందే చెప్పాను, 15, 20 నిమిషాలు మాట్లాడితే He is an elderly man, he will close it down. For the last ten minutes, if there is continuous interruption, how can a Member speak like that?

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : నేను ఇంతకు ముందు మాట్లాడుతున్నపుడు ముఖ్యమంత్రి గారు లేరు.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వారు అందరికీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పారు. ఎవరి పేరైనా రెయిజ్ చేయాలంటే నోటీసు ఇవ్వాలని, నోటీసు ఇచ్చిన తరువాత రెయిజ్ చేయాలని చెబుతారు. సత్యనారాయణ రెడ్డి గారు ఎటువంటి నోటీసూ లేకుండా మా పేరు రెయిజ్ చేస్తారు, హరికృష్ణ గారి పేరు రెయిజ్ చేస్తారు, మా లీడర్ శ్రీహరి గారి పేరు రెయిజ్ చేస్తారు. ఈ హౌజ్‌లో డిఫెండ్ చేసుకోలేని వారి పేర్లను రెయిజ్ చేసినా మీరేమీ మాట్లాడరు. నిన్న సిఎం గారు మధ్యలో వచ్చి నాకు ఉపన్యాసం చెప్పారు. అపోజిషన్ పార్టీ లీడర్, మూవర్ కాబట్టి లాస్ట్‌లోరిప్లయ్ చేసుకోవచ్చునని, వ్రాసుకోమని అన్నారు. కాని ఆయన మాత్రం వచ్చి ఇంటర్‌ఫియర్ అవుతున్నారు.

మేము ఒక క్వశ్చన్ వేసాము. టిఆర్ఎస్ (కెసిఆర్) వారు రిజైన్ చేసి బయటకు వెళ్లిపోయారు. వారు వెళ్లిపోయిన తరువాత ఇక్కడ టిఆర్ఎస్ (వైఎస్ఆర్) వుందా ? ఎవరున్నారనేది మాకు అర్థం కావడం లేదు. మరి సత్యనారాయణ రెడ్డి గారికి మెంబర్‌గా ఇస్తున్నారా, టిఆర్ఎస్ పార్టీగా ఇస్తున్నారా అని మేము అడిగాము. మీరు చెప్పాలి కదా. మిమ్మల్ని అడిగితే నేను చెప్పానని అంటారు, ఆయనను అడిగితే స్పీకర్ గారికి తెలుసునని అంటారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు మధ్యలో హటాత్తుగా వచ్చి మీ పర్మిషన్ లేకుండానే మాట్లాడేసారు. నేను ఎన్నిసార్లు మైకు అడిగినా నాకు ఇవ్వలేదు. ఆయన లేవగానే మీరు మైకు ఇచ్చేస్తారు. ఈ హౌజ్‌ను రన్ చేసేది మీరని మీరంటున్నారు. మా అనుమానం, మీరు కాదు, ఆయన రన్ చేస్తున్నారని. నో కాన్ఫిడెన్స్ మీదనైనా మాకు న్యాయం జరుగుతుందని అనుకున్నాము. ముఖ్యమంత్రి గారు మమ్మల్ని తిట్టించడానికి కాదు, ఈ ప్రభుత్వం పైనా, ముఖ్యమంత్రి గారి పైనా మేము నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను పెట్టాము తప్ప మరొకటి కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని నేను కోరుతున్నాను.

MR SPEAKER: Yes, one minute. Let me set the records straight. I will set the records straight. You see, as far as Telugu Desam Party is concerned or a Congress Party is concerned or any Political Party is concerned, they are not personal. There are

public. They are subjected to public scrutiny. Hence, the criticism against the Party TDP or the Congress, will definitely come on no confidence Motion. మీరు గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించినా, మీరు ప్రస్తుతం వున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించినా that does not warrant personal clarification or explanation. The matter is very clear.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మీకు ఇవ్వాలంటే మీరు ఆ పరిస్థితులలో లేరు కదా. please sit down. The second aspect is as far as the Hon'ble Speaker is concerned , he as a Member of the House is well within his right what the time allocated under what party, what quota allotted. Why do the Speaker gives time? కాంగ్రెస్ పార్టీ వారు 189 మంది వున్నారు. మేమందరమూ అర్థ గంట చొప్పున మాట్లాడతాము, మాకు టైమ్ ఇవ్వమంటే సాధ్యం కాదు. ఈచ్ మెంబర్‌కు ఇంత టైమ్ అని చెప్పాను. దాని పైన మీరు మాట్లాడండి కాని మీరు టెక్నికాలిటీస్ విషయంలోకి పోకండని చెప్పాను. Every person is speaking under that. The issue here is, ultimately, you have to go into no confidence motion. Now Mr. Satyanarayana Reddy is speaking with my permission. He has been a quota under his party and what is his Party? Everybody knows. As far as Speaker of this House..... the matter is clear. There is no dispute. If there is any internal issue, it is for the political parties to settle. As far as Legislator is concerned, there is absolutely no problem. The rules are very clear.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి ః అధ్యక్షా, వారు ఇంకొక సంవత్సరం ఆగితే లేకపోతే ఇంకొక 10 నెలలు ఆగితే ....

( అంతరాయం )

SRI NARA CHANDRA BABU NAIDU: We are seeking clarification from the Chair ......... డి.కె.. అరుణ గారు సమాజ్‌వాది పార్టీకి చెందిన వారు. వారిని ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేసారు, వారికీ, ఆ పార్టీకీ సంబంధం లేదు. అదే మాదిరిగా కొమిరెడ్డి రాములు గారికి సంబంధించి సుబ్రహ్మణ్య స్వామి గారు ఒక లెటర్ ఇచ్చారు. ఆయనకూ మాకూ ఏమీ సంబంధం లేదని ఒక లెటర్ ఇచ్చారు. ఈ రోజుకీ మీరు వారిని రికగ్నయిజ్ చేస్తూనే వున్నారు. ఒక పార్టీనుంచి గెలిచిన తరువాత, ఆ పార్టీ డిజ్ ఓన్ చేసి, మాకు సంబంధం లేదంటే, ప్రజాస్వామ్య సాంప్రదాయాల ప్రకారం, మనకున్న రూల్స్ ప్రకారం పోవాలి తప్ప మరొక మార్గం మనకు లేదు. టిఆర్ఎస్ మొత్తం రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక్కడ వీరు కేవలం మెంబర్లు గానే వున్నారు. జాతీయ పార్టీ అయిన బిజెపికి 15 నిమిషాలు ఇచ్చారు, సిపిఐకి టైమ్ ఇచ్చారు, బాగుంది, సిపిఎంకు ఇచ్చారు, బాగుంది. కాని కేవలం మెంబర్ అయిన వారికి మాత్రం మీరు అర్థగంట టైమ్ ఇచ్చారు, ఆ టైమ్ కూడా మమ్మల్ని తిట్టడానికే ఇస్తే .........

( మైక్ కట్ చేయబడింది )

మిస్టర్ స్పీకర్ ః మీరు చెప్పినట్లుగా ఇది నో కాన్ఫిడెన్స్ మోషన్.

**ఉ.11.20**

Now, there are two issues. One is the Political parties aspect. That is not right to interpret on that. as far as debate is concerned, even not only registered political parties, but even endependent parties are definitely entited to speak in this House.

Basing on that only, the time is distributed and that has been spelt out in B.A.C. బిఎసిలో ఎవరికి ఎంత టైం అని చాలా వివరంగా చెప్పడం జరిగింది.

శ్రీ కొమిరెడ్డి రాములుః స్పీకర్ సర్........

(అంతరాయం)

SRI N. KIRAN KUMAR REDDY(Vayalpadu): Sir, my request is when a case is pending before the Speaker, which is called a Tribunal, is it proper to talk about? When hearing is going on before the Speaker, is it not subjudice to talk about their party. ఆయన ఈ సభలో ఒక మెంబర్ కాబట్టి ఆయన తన ప్రసంగాన్ని పూర్తి చేయనివ్వండి. Let it becomes subjudiced, what is going before the Judgment of the Speaker. Let him finish. As a group, there are ten M.L.As. i.e., 1/4th T.D.P. Strength. They(TDP) have to realize that.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః సార్ నేను ఒకటే అడుగుతున్నాను. ఈ పార్టీ ఆపార్టీ అని కాకుండా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు చాలా మంది వున్నారు ఎవరి బాధ్యతలు వారు నిర్వహిస్తున్నారు. అట్లాగే ఎవరికైనా బంధువులుంటారు. వాళ్లు కూడా వారి వారి పనులు, బాధ్యతలు నిర్వహించుకుంటూ వుంటారు. కాని వాళ్ల బంధువులు ఏం పాపం చేశారని వారు ఏ పని చేసినా వీళ్ల కోణంలో ఆలోచించి వాళ్ల మీద దాడి చేయడం ఎందుకు? కడప మేయర్ గారు ఆఫీసర్ల మీద దాడి చేసినా ఆయనరాజశేఖర రెడ్డి గారి బావమరిది కాబట్టి ఆయన మీద పోలీసులు కేసు పెట్టలేదని ఇక్కడ చర్చ జరిగింది. అనేక సార్లు, అనేక సందర్భాలలో పోలీసుల వైఫల్యం వుంటున్నది. ఆయన రాజశేఖర రెడ్డి గారి బావమరిది అయినందుననా అంటే ఎట్లా? మీరు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నందమూరి హరికృష్ణ ఇంట్లో........... సారీ నందమూరి బాలకృష్ణ ఇంట్లో హత్య జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి గారి బావమరిది ఇంట్లోహత్య జరిగిందని ఎవరూ పెద్దయెత్తున ప్రచారం చేయలేదే?

(తెలుగుదేశం వైపు నుంచి అభ్యంతరాలు )

అట్లాగేకడప మేయర్ గారు నేరం చేస్తే చట్టం ప్రకారం ఆయన చేసిన నేర తీవ్రతను బట్టి ఆయనను జైల్లో పెట్టండి. గతంలో ఆర్‌డిఎస్ హెడ్ రెగ్యులేటర్ దగ్గర మినీ హైడల్ స్కీం విషయంతో తెలుగుదేశం సభ్యులు అక్కడికి వెళ్లారు. నేను కూడా వెళ్లాను. ఇక్కడికి వచ్చిన తరువాత అది ముఖ్యమంత్రి గారి షడ్డకునికి సంబంధించిందంటూ దానిపై చర్చ చేశారు. దానిని కాంట్రాక్ట్‌కిచ్చింది ఎవరు? అది కర్నాటక రాష్ట్రానికి సంబంధించింది కాని మన రాష్ట్రానికి సంబంధించింది కాదు. ముఖ్యమంత్రి గారికి ఆయన షడ్డకుడైనందు వల్లనే ఆయన మీద ఇక్కడు దుమ్మురేపడం జరిగింది. ఆ విధంగా ఎవరికి సంబంధించిన వారైనా సరే బంధువులను ఇరికించకండని నేను మనవి చేస్తున్నాను.

(డా.ఎన్.జనార్ధన రెడ్డి గారి నుంచి అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ః సత్యనారాయణ రెడ్డి గారూ రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః నాకు ఇచ్చిన 20 నిమిషాలు ఇంకా పూర్తి కాలేదు సార్...... ఐదు నిమిషాల్లో పూర్తి చేస్తాను..... మిత్రులు వేం నరేందర్ రెడ్డి గారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసుల బనాయించి చిత్రహింసలకు గురిచేస్తున్నారని చెప్పారు. నేను వారికి ఒక విషయం చెప్పదలచుకున్నాను.

పోలీసుల దౌర్జన్యాలు అప్పుడూ జరిగాయి. ఇప్పుడూ జరుగుతున్నాయి. నా సొంత వూరు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెంలో తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు. అయినప్పటికీ 2001లో జరిగిన పంచాయతి ఎన్నికలలో ఆపార్టీని ఓడించి మెజారిటీ ఎమ్‌పిటిపి సీట్లు, జడ్‌పిటిసి సీట్లు మేమే గెలిచాము. ఆ సందర్భంలో ఊళ్లో ఒక ఊరేగింపు తీయటం జరిగింది. ఆ ఊరేగింపులో నేను కూడా ఉన్నాను. ఆ సందర్భంగా ఆ గ్రామంలోని తెలంగాణా ఉద్యమ సమితి నాయకుడు, బాధ్యత గల పౌరుడు, రైతు మరియు కోఆపరేటివ్‌సొసైటీ ఛైర్మన్ అయిన శ్రీ కె. రాజేశ్వర రెడ్డి అనే వ్యక్తిని మఫ్టీలో వున్న ఒక పోలీసు వచ్చి సిఐ గారు స్కూల్ దగ్గరున్నారు మిమ్మల్ని పిలుస్తున్నారు రమ్మంటూ తన స్కూటర్ మీద తీసుకెళ్లి నక్సలైట్లకు ఆయుధాలు చేరవేస్తున్నారంటూ వెంటాడి, వేటాడి పట్టుకున్నారని వార్తాపత్రికలలో వచ్చింది. ఆ సందర్భంగా ఆ ఆయనపై తప్పుడు కేసులు పెట్టి ఆయన మీద పడి తొక్కి ఏ కీలుకాకీలు విరగ్గొట్టారు. ఇది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు జరిగింది. ఇప్పటికీ ఆ కేసుంది. కాబట్టి పోలీసుల వైఫల్యం ఎక్కడైనా వుంటుంది. నేననేది ఒకటే. ఈ ప్రభుత్వం ఎన్ని చెప్పినా ఈ ప్రభుత్వంలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు అభివృద్ధిపథంలో పరుగులు పెడుతున్నా..... నేను రెండేళ్ల క్రితం ఇదేసభలో చెప్పాను. మళ్లీ ఈ రోజుకూడా చెబుతున్నాను. మీ యంత్రాంగంలో స్పందన లేదు. క్రిందిస్థాయిలో సరియైన కదలిక లేనందువల్ల మీకు చెడ్డపేరు వస్తున్నది. మీరు దానిపై దృష్టి సారించండి. ఈ కారణంగా ప్రధాన ప్రతిపక్షం వారు అవిశ్వాస తీర్మానం పెట్టాల్సిన అవసరం లేదు. ధరల పెరుగుదల వల్ల సామాన్యులు తల్లడిల్లిపోతున్నారు కాబట్టి ధరలను కంట్రోల్‌చేయండి.

మిస్టర్ స్పీకర్ః సత్యనారాయణ రెడ్డి గారూ పూర్తి చేయండి........

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః కాబట్టి మిత్రులారా, ఈ శాసనసభ మూడు రోజుల పాటు దీనికోసం సమావేశమవడం వల్ల ప్రజాధనం వృధా. దీన్ని ప్రచారం కోసం వాడుకోవడం తప్ప మరొకటి కాదు. ఇంకొక ఏడాదిలో ఎన్నికలొస్తున్నాయి. ఆ ఎన్నికలలో ప్రజలు తప్పు చేసిన వారిని తప్పకుండా శిక్షిస్తారు. అప్పుడు కుర్చీ మీకే అప్పజెప్పుతారు. అంత తొందరెందుకు? నాకు ఈ సందర్భంగా ఒక కథ గుర్తుకొస్తున్నది. ఒక తాత వుండేవాడు. ఆయన వెండి పళ్లెంలో తినేవాడు. ఆయన మనవడు తాతా నీవే ఎప్పుడూ వెండి పళ్లెంలో తింటే నేనెప్పుడు తినాలని ప్రశ్నించేవాడు. దానికి ఆ తాత నేను చచ్చిన తరువాత నీవే ఆపళ్లెంలో తిను మనవడా అని చెప్పినప్పుడు అయితే నీవు ఎప్పుడు చచ్చిపోతావు తాతా అని ఆ మనవడు ప్రశ్నించినట్లు వీళ్లకు ఓపిక లేదండీ...... ప్రజలు ఓడించేదాకా ఓపిక పట్టండి. ఈ అవిశ్వాస తీర్మానం రాజకీయ దురుద్దేశంతో తెచ్చింది. ఇప్ప టికైనా వారు వాపసు తీసుకుంటే మంచిది. లేదా ఈ సభ ఆ అవిశ్వాస తీర్మానాన్ని తోసిపుచ్చాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Now Tea break for 10 Minutes

(Then the House adjourned for Tea Break at 11:28 A.M.)

( తేనీటి విరామం అనంతరం సభ ఉదయం 11.52 గంటలకు పునఃప్రారంభమైనది.)
(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో వున్నారు. )

********

ఛైర్మన్ : దేవేందర్‌గౌడుగారూ, మీ పార్టీకి ఇంకా ఒకటిన్నర గంట సమయం వుంది, అడ్జస్ట్ చేసుకోవాలి మీరు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : గౌరవ స్పీకర్ గారూ, ఈరోజు ముఖ్యంగా అవిశ్వాస తీర్మానం మనం ఇక్కడ చర్చ చేసుకుంటున్నాం . నిన్నటి నుంచి చాలా మంది పెద్దలు మాట్లాడారు. చాలా విషయాలు కూడా ప్రస్తావనకు తీసుకరావడం జరిగింది. 14 సంవత్సరాల తర్వాత మళ్లీ ఈరోజు ఈ శాసనసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం రావడం, ముఖ్యంగా అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టవలసి వచ్చిందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఐదు సంవత్సరాల కోసం ఎన్నుకోబడింది. ఇంచుమించుగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వారు ప్రజలకు ఇచ్చిన హామీలలో కొన్నింటిని నెరవేర్చారు, మరి కొన్నింటిని నెరవేర్చకపోవడం, ఇదంతా ఒక ఎత్తయితే అసలు ఈ ప్రభుత్వ పని తీరే పూర్తిగా ప్రజాస్వామిక వ్యవస్థకే ముప్పు తెచ్చే పద్ధతిలో పోతోంది కనుక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ అవిశ్వాస తీర్మానాన్ని మేము ప్రవేశపెట్టాం . ఇది మా హక్కు, ప్రతిపక్షం యొక్క హక్కు . ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో, మా సంఖ్య మాకు తెలిసినా, తీర్మానం ఏమవుతుందనే విషయం తెలిసినా, మేము ముందు చెప్పినట్లుగా తప్పనిసరి పరిస్థితుల్లో ఇది ప్రవేశపెట్టాం .

కాంగ్రెస్ పార్టీ ఈరోజు కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోలేదు. 1982 కు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండేది, ఏకచ్ఛత్రాధిపత్యంగా వుండేది, అసలు ఆ పార్టీని అడిగే వాళ్లే వుండే వారు కాదు. 1982 తర్వాతే మా పార్టీ అధికారంలోకి వచ్చింది. స్వర్గీయ యన్.టి. రామారావుగారు పార్టీ పెట్టడం, తరువాత ఎన్నికలు జరిగాయి, ఎన్నికలలో గెలిచాం, మేము 1983 లో అధికారంలోకి రావడం జరిగింది. అయితే 1989 లో ప్రజలు వాళ్లకు మళ్లీ అవకాశం ఇచ్చారు. కొత్తగా వాళ్ల ధోరణిలో మార్పు రాకపోవడంతో 1994 లో ఆల్‌మోస్ట్ కాంగ్రెస్ పార్టీకి తుడుచుపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. 26 మంది సభ్యులతో ఈ శాసనసభలో కూర్చున్నారు. మళ్లీ పది సంవత్సరాలైంది. పూర్తిగా నీరసించి పోయిన ఆ పార్టీకి, మళ్లీ అసలు ఆ పార్టీకి రాజకీయ భవిష్యత్తు వుంటుందా వుండదా అన్న పరిస్థితుల్లో, ప్రజలు మరొకసారి వారికి అవకాశం ఇచ్చారు. ఆవిధంగా అవకాశం వచ్చిన సందర్భంలో మేమందరమూ అనుకున్నాం . ఈ ప్రభుత్వం బాగా పని చేస్తుండవచ్చని. ఎందుకంటే నిరంతరమూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేసినా, ఆనాడు మమ్ములను కాదని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు ప్రజలు, వారిపై విశ్వాసం ప్రకటించారు ఆ టైములో . ఈనాడు ఇక్కడ మాట్లాడుతున్న సభ్యులు, ప్రతిసారీ ముఖ్యమంత్రిగారు, మంత్రులు చెబుతున్న విషయాలు, మాపై విమర్శలు, ఇవన్నీ ఎన్నికల సమయంలో డిస్కషన్‌కు వచ్చాయి. కొత్తగా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీపైన గానీ, మాపైన గానీ విమర్శలేవీ చేయలేకపోయారు. ఈరోజు మీరు ప్రస్తావిస్తున్న ప్రతి విషయం కూడా ఆరోజు ఎన్నికలకు ముందు చెప్పారు కాబట్టే, ప్రజాకోర్టుల్లో మామాట కాదని ప్రజలు మిమ్ములను అధికారంలోకి తీసుకొచ్చిన తర్వాత, ఈనాడు అవిశ్వాస తీర్మానంపై ముందుకు పోతున్న

పుడు కూడా అవే విషయాలు చెబుతున్నారే తప్ప, ఒక ప్రధాన రాజకీయ పార్టీ మాపై అవిశ్వాస తీర్మానం పెట్టింది, కనుక దీంట్లో మనం విషయాలు తెలుసుకుందాం, మళ్లీ మనం రేపు ప్రజాకోర్టుకు వెళ్లాలి, దాన్ని ఏవిధంగా మార్చుకుందాం అనే ఆలోచన మాత్రం ఏ కోశాన వీరిలో నాకు కనిపించడం లేదు. ఎవరు ఏమి చేసినా ఫర్వాలేదు, మా పద్ధతిలో మేము పోదలుచుకున్నాం, మీకు దిక్కున్న చోట చెప్పుకోండనే పద్ధతిలో వీళ్లు నడిపిస్తున్నారు. సభను నడిపిస్తున్నారు, బయట ప్రభుత్వాన్ని కూడా అదే పద్ధతిలో నడిపిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలైన తర్వాత, మా అధ్యక్షుల వారు కూడా నిన్న చదివి వినిపించారు, రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఈ సభలో ప్రవేశిస్తాం . మంత్రివర్గంలో కూడా అదే పద్ధతిలో రాజ్యాంగంపై ప్రమాణం చేసి , రాగద్వేషాలకు అతీతంగా మేము పని చేస్తాం, ధర్మకర్తలుగా వుండవలసిన వ్యక్తులం అని చెబుతాం . కాని ఈనాడు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వం పని చేస్తున్నపుడు ప్రతిపక్ష పార్టీలు ఏమి చేయాలో ఒకసారి మీరు ఆలోచన చేయండి. ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని రాజశేఖర్ రెడ్డిగారు చాలా సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే వున్నాడు .

ఉ.12.00

వాళ్లు ఏ విధమైన కార్యక్రమాలు చేశారో అవన్నీ చెప్పడానికి టైం లేదు. వాటి జోలికి పోదలచుకోలేదు. అంతిమంగా అవకాశం తీసుకున్నారు. ఆనాడున్న వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలు, వాగ్ధానాలు చేశారు. స్వతాహాగా కాంగ్రెస్ పార్టీ, మ్యానిఫెస్టో ద్వారా 130 వాగ్ధానాలు చేశారు. ఆ విధంగా వాగ్ధానాలు చేసి, ప్రజలను మెప్పించి, ఒప్పించి చివరకు ప్రజాతీర్పులో విజయం సాధించారు.

అధ్యక్షా, ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యారు. అందరికీ సమాన అవకాశం ఇవ్వాలని, నిష్పక్షపాతంగా పరిపాలనను సాగించాలిలని రాజ్యాంగం చాలా స్పష్టంగా చెబుతుంది. రాగ ద్వేషాలకు అతీతంగా పరిపాలన చెయ్యాలని నిర్దేశించిన రాజ్యాంగం పై ప్రమాణం చేసిన వ్యక్తి ఈనాడు ఏమి చేస్తున్నారో ఒకసారి ఆలోచించాలి. డెమాక్రసీ అంటే ఒక నియంతను ఎన్నుకోవడం గాదు. మీరు అలెర్ట్‌గా ఉండాలని గాంధీ గారు చెప్పారు. Democracy is nothing but electing a dictator అని అన్నారు. ఆ విధమైన పరిస్థితులు ఏర్పడితే చాలా ప్రమాదమని చెప్పారు. We are not choosing the person. Let us remember this. ఎం.ఎల్.ఏగా ఒక వ్యక్తి ఎన్నిక అవుతాడు. ఆ పార్టీలోని సభ్యులు మెజారిటీ ద్వారా వాళ్ల నాయకుడిని ఎన్నుకొని పెట్టుకుంటారు. మంత్రివర్గం ఏర్పాటు చేసుకున్నారు. మంత్రివర్గం గురించి ఆలోచన చెయ్యండి. మూడు సంవత్సరాల వరకూ మంత్రివర్గం 21 మంత్రులతోనే నడిచింది. ఒకొక్క మంత్రీ రెండు, మూడు పోర్ట్‌ఫోలియోలు చూసేవారు. ఎవరు ఏ పోర్ట్‌ఫోలియో చూస్తున్నారో చాలా మందికి తెలిసేది కాదు. ఆ విధంగా మంత్రివర్గాన్ని వాళ్లు ఏర్పాటుచేసుకున్నారు. తమ స్వంత మనుషులు, తన వాళ్లను మంత్రివర్గంలో పెట్టుకున్నారని వార్తలు వచ్చాయి. చాలా పార్టీల నుండి విమర్శలు వచ్చాయి. మేము కూడా బయట నుండి చూస్తూనే ఉన్నాము. రాజ్యాంగ స్ఫూర్తి ఎక్కడ దెబ్బతింటుంది అనే విషయాన్ని ఆలోచన చెయ్యకుండా, నువ్వు తిన్నావు, నేను తిన్నాను, నువ్వు తిన్నావు, నేను తిన్నాను అనుకుంటే ఎట్లా? అసలు సమస్య ఎక్కడ ఉంది? ఈ రాష్ట్రంలో రాజ్యాంగానికి తీరని అవమానం జరుగుతుంది. ఆ విషయాన్ని నేను చెబుతాను.

అధ్యక్షా, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. What is Cabinet? ఈ రాష్ట్రంలో 8 కోట్ల మంది ప్రజానీకానికి సంబంధించి, పరిపాలన చేసే వ్యవస్థ ఇది. అధ్యక్షా, నేను చెప్పకూడదు కాని, చెప్పక తప్పడం లేదు.

ఈనాడు ఒక వ్యకి మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. అనేక విషయాలు, అనేక అంశాలు మంత్రి దృష్టికి వస్తుంటాయి. వాళ్లు తీసుకున్న నిర్ణయాలపై యావత్ రాష్ట్ర ప్రజల జీవన విధానం ఆధారపడి ఉంటుంది. వ్యవస్థను నడపవలసిన మంత్రివర్గంలో ఎవరిని పడితే వాళ్లను తీసుకున్నారు. ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. జక్కంపూడి రామ్మోహనరావు గారు ఉన్నారు. ఆయన ఒక జబ్బుతో బాధపడుతున్నారు. అలాంటి జబ్బు ఎవరికీ రాకూడదని నేను కోరుకుంటున్నాను. కానీ, వారికి వచ్చింది. ఇప్పటికీ ఆయనను ఇద్దరో, ముగ్గురో, నలుగురో వ్యక్తులు వచ్చి ఇక్కడ కూర్చోపెడతారు. ఆయనకు నడవడం చేత అవ్వడం లేదు. ఆయన అవస్థను నేను చూస్తున్నాను. ఆయనకు వచ్చిన జబ్బును నయం చేయించడానికి ఎన్ని కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టండి, నేను వద్దనడం లేదు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించండి. ఆత్మీయ మిత్రునిగా, ఆత్మీయ స్నేహితునిగా అతనిని అన్ని విధాలా ఆదుకోమని చెబుతున్నాను. ఒక నాయకునిగా వారిని చూసుకోవలసిన బాధ్యత మీ పైన ఉంది. కాని, can he discharge as a Minister. మినిస్టర్‌గా పనిచెయ్యడానికి అతని ఫిజికల్ కండిషన్ బాగా లేదు. ఆయన ఆర్ అండ్ బి మినిస్టర్‌గా పనిచేశారు. ఆర్ అండ్ బి మినిస్టర్‌గా ఎన్నో నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఇప్పుడు ఆయన ఎక్సైజ్ మినిస్టర్‌గా ఉన్నారు. మన రాష్ట్రంలో కొన్ని లక్షల మంది కార్మికులున్నారు. గీత కార్మికులు నా దగ్గరకు వచ్చి, సార్, మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి, మంత్రి గారి దగ్గరకు వెళ్తే ఆయన ఉండడం లేదు, ఆఫీసర్స్ మమ్మల్ని బెదిరిస్తున్నారని చెబుతున్నారు. నా వాడు ఇతను, నేను ఇతనికి చెప్పుకోవాలని, ప్రజాప్రతినిధులకు చెప్పుకుంటే కష్టం తీరుతుంది అనే భావన ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఉంటుంది. మంత్రిగా పెట్టుకోడానికి అతనికంటే మీకు ఎవ్వరూ దొరకలేదా అని అడుగుతున్నాను. ఈ 190 మందిలో మీకు ఎవరూ కనపడలేదా? Still you are continuing him. అంటే, నా మనిషి అని పెట్టుకున్నారు. ఏమైనాసరే రాజశేఖరరెడ్డి గారి ముద్ర ఉండవలసిందే! ఆ విధమైన ముద్ర ఉన్న వ్యక్తులు మాత్రమే నా వెంబడి ఉండాలి, నేను ఎంతైనా సహాయం చేస్తాను అనుకుంటారు. Is it not a dictatorial attitude? Is it a democritical approach? అదే విధంగా మంత్రివర్గం కాకుండా అవుట్‌సైడ్ మంత్రివర్గానికి సంబంధించి అధికారం ఎవరికి ఇచ్చారు? మీ వెంబడున్న వ్యక్తులకు ఇచ్చారు. సుధీర్ రెడ్డి అనే వ్యక్తిని హుడా ఛైర్మన్‌గా వేశారు. ఒక్క మెంబర్‌ని వెయ్యలేదు. ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు అవుతుంది, ఒక్క మీటింగ్ కూడా జరగలేదు. మా ప్రాంతంలో ఏమి జరుగుతుందో మాకు తెలియడం లేదు. పేపర్స్‌లో చదువుకోవాలి. హుడా ఏ విధమైన పనులు చేస్తుందో తెలియదు. సభ్యులు లేరు, వ్యక్తులు లేరు. ఒకే వ్యక్తి హుడా కార్యక్రమాలను చేస్తున్నారు. Because he is your man.

అధ్యక్షా, టి.టి.డిలో మీకు సంబంధించిన వ్యక్తిని వేశారు. కీలకమైన సంస్థల్లో మాకు సంబంధమున్న వ్యక్తులనే పెట్టుకుంటామనే పద్ధతి కొనసాగుతుంది. డెమాక్రసీలో ప్రజలను ఇన్వాల్వ్ చెయ్యకుండా, ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి వ్యవస్థను ఒక వ్యక్తి స్వామ్యంగా మార్చే ప్రయత్నం చేశారు. Is it not un-democratic? అందుకే మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము. ఇది ఒక రీజన్.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: నాకు ఆశ్చర్యమైన విషయం ఏమిటంటే, ట్రాన్స్‌ఫర్స్ విషయంలో, అపాయింట్‌మెంట్స్ విషయంలో, పోస్టింగ్స్ విషయంలో, క్యాబినెట్‌లో ఎవరిని పెట్టాలో ఇవన్నీ అపోజిషన్ పార్టీని అడిగి పెట్టాలా? తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చాలా సంవత్సరాలు అధికారంలో ఉంది. ఫలానా వ్యక్తిని ఫలానా చోట పోస్ట్ చెయ్యమని మేము ప్రైవేట్‌గా చెప్పి ఉండొచ్చు. కాని అసెంబ్లీలో వాళ్లు, మీరు ఫలానా వ్యక్తిని ఎందుకు మార్చారు, ఫలానా వ్యక్తిని ఎందుకు పోస్ట్ చేశారు అని అడుగుతున్నారు. Who are you to give

the judgment about the character of any one? You should understand. మీరు అధికారంలో లేరు. అధికార పార్టీకి ఎవరు మేలు అనిపిస్తే, ఆ పోస్టుకు ఎవరు suitable అనుకుంటే వారిని ఆ విధంగా అపాయింట్ చేసుకునే అధికారం గవర్నమెంట్‌కి ఉంటుంది. అంతేకాని, మేము చెప్పినట్లే చెయ్యండి అని అనడం ఎంతవరకూ సమంజసమో ఒక సారి ఆలోచించాలి. వి.సి గురించి నేను లెటర్ రాసాను. నేను చెప్పిన ఆయన్ని ఎందుకు అపాయింట్ చెయ్యలేదు, ఆయన మంచి వాడు కాడా అని మాట్లాడడం మంచి పద్ధతా అని ఒకసారి ఆలోచించుకోవాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను ఇక్కడ ఒక వ్యక్తి గురించి మాట్లాడడం లేదు. I am talking about the system. The Chief Minister is a system. అతను ఒక వ్యక్తి కాదు. అతను ఒక వ్యవస్థ. సర్వాధికారాలున్న వ్యవస్థను నడిపే వ్యక్తి. రాజ్యాంగం పైన రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానని ప్రమాణం చేసిన వ్యక్తి. ఒక ట్రస్టీగా ఉంటున్న వ్యక్తి చేస్తున్న కార్యక్రమాల గురించి నేను చెప్పదలచుకున్నాను. పవర్ ఆయనకి ఎక్కడ ఉంది? Can an individual Rajasekhara Reddy, can he appoint any one. నేను అడుగుతున్నాను ఇవ్వాళ. Because he is a Chief Minister. అందుకని, నీకు ఇష్టమైన మనుషులను, నీకు ఇష్టమైన చోట్ల వేయడానికి, నీకిచ్చిన అధికారాలను వినియోగించుకుంటున్నావని చెప్పదలచుకున్నాను. In a democracy, in politics an organized Minority is a political majority. రాష్ట్రం ఏ విధంగా తయారయ్యి...¨? Who is exercising the power? ఇక్కడున్న మంత్రులా? ఇక్కడున్న వ్యక్తులా? somebody outside this House. ఇక్కడున్న వ్యక్తులు కాదు. మీరు గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించండి. అడ్వైజర్స్ అని కొంతమందిని పెట్టుకొన్నారు. వాళ్లు వాళ్ల ఇష్టానుసారంగా కొంతమంది అడ్వైజర్స్‌గా పెట్టుకున్నారు. డేగకన్నులా మీ క్యాబినెట్ పనిచేస్తుంది. ఇక్కడున్నటువంటి మినిస్టర్స్ స్వేచ్ఛగా, కరెక్ట్‌గా మేము చెయ్యగలుగుతామా అని చెప్పమనండి. They will decide, he will sign. This is how the things are going on. Is it not extra constitutional authority?

ఏ కాన్స్‌టిట్యూషన్ ... I am not going to yield.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

వాళ్లు ప్రతిసారి ఈ విధంగా చెయ్యడం మంచిది కాదు. నేను బేసిక్ ఫండమెంటల్స్ మాట్లాడుతున్నాను.

ఉ.12.10

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు గత ప్రభుత్వంలో తొమ్మిది సంవత్సరాలు మంత్రిగా ఉన్నారు. వారు చాలా సీనియర్ సభ్యులు. ఆయన మంత్రులను ఈ విధంగా అగౌరవపరచే అధికారం తనకు లేదని చెబుతున్నాను. కానీ వారు వారి హయాంలో చేసి ఉండవచ్చు. ఆయన చంద్రబాబు నాయుడుగారు చెప్పినట్లు చేసి ఉండవచ్చు. కానీ మేం కాన్ఫిడెన్స్‌గా చెబుతున్నాం. మేం మాకున్న అధికారాలను మేం ఉపయోగించుకుంటున్నాం . నేను ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేశాను. కేబినెట్‌లో రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగేటువంటి చర్చ గతంలో ఏ ముఖ్యమంత్రి హయాంలో కూడా చూడలేదని చెబుతున్నాను. ఇక్కడ మాత్రమే చెప్పడం కాదు. నేను బయట కూడా చెబుతున్నాను. నేను ఇద్దరు ముఖ్యమంత్రుల దగ్గర పనిచేశాను. కేబినెట్‌లో ఏ చిన్న విషయాన్ని గురించి అయినా కూడా మంత్రులకు స్వేచ్ఛ ఇచ్చి, వారి అభిప్రాయాలను తీసుకొని చర్చించి ఇలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రిని నేను ఇంతవరకు చూడలేదు. తాను ప్రభుత్వంలో ఉన్నప్పుడు వారు చేసి ఉండవచ్చు. వారి

మంత్రివర్గం చేసి ఉండవచ్చు. మొత్తం తానే సీఈవోగా హీరో అనుకొని, మిగతావారు జీరో అనుకొని తొమ్మిది సంవత్సరాలలో జరిగింది తప్ప ఈ రోజు రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో మాత్రం అలా జరగలేదు. ఇప్పుడు కూడా దేవేందర్ గౌడ్‌గారు తన అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ తనకు లేదు. తెలంగాణ గురించి ఎందుకు మాట్లాడతారు? వారి నాయకుని కాదని ఒక్క మాట అయినా చెప్పమనండి. మా మంత్రివర్గంలో, ప్రభుత్వంలో మా మంత్రివర్గానికి, శాసనసభ్యులకు తమ అభిప్రాయాలను స్పష్టంగా , స్వేచ్ఛగా చెప్పుకొనే అవకాశం ఉంది.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

(శ్రీ ఇ.దయాకరరావుగారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఈ సభను వన్ సైడ్ రన్ చేయడానికి మేం నో కాన్ఫిడెన్స్ మోషన్ సభలో పెట్టలేదు. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతున్నప్పుడు ఇద్దరు మంత్రులు లేచి మాట్లాడుతున్నారు. వారికి అలా ఇచ్చినప్పుడు, ఇటువైపునుంచి కూడా కోరినప్పుడు ఇటువైపు కూడా మీరు అవకాశం ఇవ్వాలని కోరాం, కానీ మీరు ఇవ్వలేదు. ఆ విధంగా అవకాశం ఇవ్వకుండా హౌస్‌ను రన్ చేయడానికి వీలు లేదు. అది కరెక్ట్ కాదు. నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టిన తరువాత అయినా అర్థం చేసుకోవాలి.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

మేం ఇక్కడ నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టాం . దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతున్నప్పుడు, ఇద్దరు మంత్రులు లేచి మాట్లాడాలని కోరారు. ఇంతకు మునుపు స్పీకర్ ఉన్నప్పుడు మాకు ఎవరికీ అవకాశం ఇవ్వలేదు. నో కాన్ఫిడెన్స్ మోషన్‌మీద చర్చ జరుగుతున్నప్పుడు అటువైపు అవకాశమిచ్చినపుడు, ఇటువైపు కూడా అవకాశమివ్వండి. వారి అబ్జర్వేషన్ వారు చెప్పారు. మేం మా అబ్జర్వేషన్ చెపుతాం . తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. స్పీకర్ స్థానంలో కూర్చుని వన్ సైడ్ చేయడం కరెక్ట్ కాదు.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః చంద్రబాబు నాయుడు గారూ, ఏమండోయ్ చంద్రబాబు నాయుడు గారూ,..........

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్ల నుంచి లేచి అంతరాయం కలిగించారు)

CHAIRMAN: Please sit down. మీరు కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు అంతరాయం కలిగిస్తూ తమ సీట్లను వదలి ముందుకు రాసాగారు)

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

(అంతరాయం)

ఛైర్మన్ః మీరు కూర్చోండి. నేను మాట్లాడతాను. ఆయన మాట్లాడడం తప్పే. మీరు కూర్చోండి. కన్నా లక్ష్మీనారాయణగారూ..........

(తెలుగుదేశం సభ్యులు ఛైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు)

దయచేసి మీరు మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. నేను ఆయనకు చెబుతున్నాను. మంత్రిగారు, మీరు ఛైర్‌ను అడ్రస్ చేయండి. మీరు డైరక్టగా మాట్లాడడానికి వీలులేదు. ఏదేమైనా మీరు ఆ విధంగా మాట్లాడవద్దు.

(అంతరాయం)

నేను ఆయనను అడగవద్దా! You please sit down. I will call him. మీరు దయచేసి కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు పోడియంనుంచి తమ తమ సీట్లకు తిరిగి వెళ్లారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు తాను మాట్లాడేది మాట్లాడి, పక్కన మాట్లాడుతున్నారు. నేను చంద్రబాబునాయుడుగారూ అన్నాను. దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ, మంత్రులను మనస్సాక్షిగా చెప్పండని మమ్మల్ని అడిగారు. ఆ తరువాత మేం రియాక్ట్ కావడం జరిగింది. దేవేందర్‌గౌడ్‌గారు మంత్రిగా ఉండి ఆ శాఖలో జరిగిన ట్రాన్స్‌ఫర్ల గురించి తెలియదని చెప్పిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. అలా వారు చేశారేమో గానీ, మేం ఎప్పుడూ అలా చేయడంలేదు. ఆ ప్రభుత్వంలో జరిగింది కాబట్టి ఇప్పుడూ జరుగుతున్నదని వారు అనుకొంటే అది తప్పు. మా మిత్రులు చెబుతున్నారు, పచ్చ కామెర్లవాడికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందని చెబుతున్నారు. మేం మా అధికారాలను పూర్తిగా ఉపయోగించుకుంటున్నాం .

(అంతరాయం)

ఆయన మాట్లాడి కూర్చుని, పక్కన మాట్లాడుతుంటే చంద్రబాబు నాయుడుగారూ అన్నాను. అలా అనడం తప్పా? నేను ఇంక ఏమి చెప్పాను?

(అంతరాయం)

ఏమండోయ్ చంద్రబాబు నాయుడుగారూ, అన్నాను. అలా అనడం తప్పా?

శ్రీ ఇ.దయాకరరావుః అధ్యక్షా, ఇప్పుడు మంత్రుల ప్రవర్తన మీరు చూస్తూనే ఉన్నారు. ఈ మంత్రులను అవినీతిలో కూరుకపోయిన మంత్రులని రాష్ట్రం అంతటా మొత్తుకుంటుంది. మేం మీ మీద అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టామో ఒకసారి అర్థం చేసుకోవాలి. ఇవాళ ముఖ్యమంత్రిగారు బావమరిది మేయర్ అయ్యారు, కన్నా లక్ష్మీనారాయణగారి కొడుకు మేయర్ అయ్యారు. బొత్స సత్యనారాయణగారి భార్య ఎంపీ అయ్యారు. మంత్రి శ్రీ డి.శ్రీనివాస్ కొడుకు మేయర్ అయ్యాడు. వీరు కాక ఇతరులెవరూ సమర్థులు లేరా?

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

ఒక విషయం వినండి. వారి సమర్థత ఒకసారి ఆలోచించండి. స్పీకర్ సర్, ముఖ్యమంత్రిగారు, స్పీకర్‌గారు, ఛీఫ్ విప్, హోం మినిస్టర్ ఒకటే కులం . ఆరిక మంత్రి రోశయ్యగారు కూడా ఓ.సి. మేం మా ప్రభుత్వంలో సామాజిక న్యాయం పాటించాం . మీరు సామాజిక న్యాయం చేశారా? మీరు మా గురించి మాట్లాడతారా?

ఛైర్మన్ః దయాకరరావుగారూ, ప్లీజ్ సిట్ డౌన్.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఇ.దయాకరరావుకు అవకాశమివ్వాలని పట్టుబట్టారు)

శ్రీ ఇ.దయాకరరావు: అధ్యక్షా, కన్నా లక్ష్మినారాయణగారు మంత్రిగా ఉండి, ప్రతిపక్ష నాయకులను ఏ విధంగా మాట్లాడారో, ఏ రూపంలో మాట్లాడారో మీరు సభను వాయిదా వేసి రికార్డులు తీసి చూడండి. వారికి బలుపు ఉండి మాట్లాడారు. ఆ బలుపును కక్కిస్తాం.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, దయాకరరావు గారు మాట్లాడుతూ వారసత్వాల గురించి చెప్పారు. కన్నా లక్ష్మినారాయణగారి అబ్బాయి గురించి, నా భార్య గురించి, మిగతావారిగురించి చెప్పారు. ఈ సభలో ఈ అంశాలు చర్చకు తీసుకొచ్చినందుకు చాలా సంతోషం . అసలు వారి ముందున్న వారి నాయకులు ఎవరిద్వారా రాజకీయాలలోకి వచ్చారు? ఏ విధంగా ముఖ్యమంత్రి అయినది తెలుసు. వారు నా భార్య గురించి ప్రస్తావించారు. నా భార్య ప్రజలచేత నేరుగా ఎన్నుకోబడింది. కానీ, వారి నాయకుడు చంద్రబాబు నాయుడుగారు వారి మామను వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి సీటులో కూర్చున్నాడు. అంతేకాదు, నా భార్య ప్రజలచేత ఎన్నుకోబడి పార్లమెంటుకు వెళ్లింది. ఇన్ని కబుర్లు చెబుతున్న వీరు, మొన్న రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో వారి పార్టీ నాయకుల బావమరిది అయిన హరికృష్ణను ఏవిధంగా పంపించారు? వారు మాకు నీతులు చెబుతున్నారు. వారి పార్టీ వరంగల్లులో బీసీ గర్జన పెట్టి వంద సీట్లు బీసీలకు రాబోయే ఎన్నికలలో సీట్లు ఇస్తామని చెప్పారు. కానీ ఒక్క రాజ్యసభ సీటు వస్తే, దానిని, వారి పార్టీ నాయకుని బావమరిదికి ఇచ్చినారు. వారు బీసీల గురించి, వారసత్వాల గురించి మాట్లాడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది.

మ.12.20

శ్రీ ఇ.దయాకరరావు : సార్, బీసీ గర్జన పెట్టి బీసీలకు న్యాయం చేయలేదని వారు చెబుతున్నారు. సార్, ఒక్క నిముషం మీరు మైక్ కట్‌చేయకండి. వాళ్లకి ఎంత సేపైనా మైకు ఇస్తారు, మాకు మాట్లాడుతున్నప్పుడే మైక్ కట్ చేస్తే ఎలాగ? స్పీకర్‌గా మేము ఎస్‌సి మహిళను పెట్టాం, చీఫ్‌విప్‌గా బీసీ వ్యక్తిని పెట్టాం, గౌడ కులానికి చెందిన బీసీని హోమ్ మినిస్టర్ గా పెట్టాం, అదే ఫైనాన్స్ మినిస్టర్‌గా యాదవ్‌ని పెట్టాం. ఇవాళ వారు ఏ కులానికి చెందిన వారికి పెట్టారండి? కేంద్రంలో స్టేట్ కేబినెట్‌లో ఏడుగురు మంత్రులలో ఒక్క బీసీ లేరు.

ఛైర్మన్ : దయాకరరావు గారు దయచేసి కూర్చోండి, దేవేందర్‌గౌడ్ గారూ మాట్లాడండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, మా ఊరిలో ఒక సామెత ఉంది. ఒక చోట మంచి నృత్యం జరుగుతూ ఉంది, బాగా బ్రహ్మాండంగా జరుగుతుందని అందరూ ఆ నృత్యం దగ్గరకు వచ్చారు. అక్కడ నృత్యం చేసే నాట్యగత్తె వచ్చి నేను ఆడాలంటే, నేను గెంతాలంటే మద్దెల కూడా ఆడాలి. కానీ మద్దెల ఆడడం లేదు అందుకని నేను నాట్యం చేయలేకపోతున్నాను అని చెప్పిందట . అలాగే వీళ్లకు చేతకాక వీళ్లు ఓడి పోయి ఈరకంగా మాట్లాడడం మద్దెల బాగ లేదు కాబట్టి ఆడలేకపోతున్నాను అన్న సామెత లాగ ఉంది. మీకు చేతకాక ప్రజలు మిమ్మల్ని ఛీ కొట్టి ఓడిస్తే వారు ఇక్కడకు వచ్చి మేము గెలిచేవాళ్లం అంటున్నారు. ఏమి గెలుస్తారండి మీరు? అంతకు ముందు చెప్పేవారు నేనొక్కణ్ణే నాయకుణ్ణి, నేను ఉంటేనే మా పార్టీ, నేను 1 అయితే మా వాళ్లు 0 లు అని చెప్పారు. కాబట్టి దేవేందర్‌గౌడ్ గారూ మీరు మాట్లాడండి. కానీ మాట్లాడే మాటలు పది మంది హర్షించేటట్లు ఉండాలి. అంతేగానీ నాకే ప్రపంచం అంతా తెలుసు అనే అహంభావంతోటి దయచేసి

మాట్లాడకండి. గౌరవం ఇవ్వండి, గౌరవం పుచ్చుకోండి. మీ 9 సంవత్సరాల పాలనలో మీరు చేసిన పనులు చెప్పుకోండి. రాష్ట్రాన్ని ఈ రకంగా పరిపాలన చేశాం, ఈ రంగంలో మేము ఉజ్వల భవిష్యత్తు తీసుకు వచ్చాం, మీ అధికారం వచ్చాక మీ తాలూకు పరిపాలన వల్ల ఇదుగో ఈ రంగం కుంటుపడి పోయింది, ఈ వర్గానికి నష్టం జరిగింది అని చెప్పండి, సంతోషిస్తాం కానీ మీ నాయకుడు మాట్లాడిన మాటలు ఏమి మాటలండి? 9 సంవత్సరాల పరిపాలన చేసి పరిపాలన దక్షత కలిగిన వ్యక్తిగా మాట్లాడారా? ఈనాడు వచ్చి మాటలు చెబుతున్నారు.

ఛైర్మన్ : సత్యనారాయణ గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, తెలుగుదేశం పార్టీకి కూడా కొంత క్లారిటీ కొన్ని విషయాల మీద అవసరమని నేను కల్పించుకున్నాను అధ్యక్షా. నేను ఒక విషయం ప్రస్తావన చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో నేడు రాజశేఖర్‌రెడ్డి గారు ఉండవచ్చు, గతంలో బ్రాహ్మణ కులానికి చెందిన పివి నర్సింహారావు గారు ఉండి ఉండవచ్చు, అంతకు ముందు షెడ్యూల్డ్ కులానికి చెందిన సంజీవయ్య ఉండి ఉండవచ్చు, అంతకు ముందు వెలమ కమ్మకు చెందిన వ్యక్తి వెంగళరావు గారు ఉండి ఉండవచ్చు, నేను నేరుగా మీకు ఒక విషయం చెబుతున్నాను. ఒకవేళ మరలా ఎప్పుడో 10 సంవత్సరాల తరువాత గానీ 15 సంవత్సరాల తరువాత గానీ మీకు అధికారం వస్తే ఎవరికి వస్తుంది చెప్పండి. చంద్రబాబుకి, చంద్రబాబు కొడుక్కి, చంద్రబాబు మనవడికి, చంద్రబాబు ముని మనవడికి తప్ప ఇంకొకవరికి ఎవరికన్నా ఇచ్చే అవకాశం ఉందా అని ప్రక్కన ఉన్న దేవేందర్‌గౌడ్ గారిని అడుగుతున్నాను, వెనుక ఉన్న దయాకరరావు గారిని అడుగుతున్నాను. మీరా మమ్మల్ని అడిగేది. కాంగ్రెస్ పార్టీ గురించి మీరా చర్చించేది? ఇక్కడ మీ కేబినెట్ కాంబినేషనే మీరు స్టడీ చేయలేదు. మీరు అపోజిషన్ నుంచి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా బడ్జెట్‌లోఉండే సగం మొత్తాన్ని ఎలకేట్ చేసిన ఇరిగేషన్ మంత్రి బీసీ కులానికి చెందిన వ్యక్తి. నేడు రాష్ట్రంలో సాంప్రదాయంగా ఒక ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోగా భావించిన రెవెన్యూని ఒక బీసీ మంత్రి నిర్వహిస్తున్నాడు. ఇవేళ బడ్జెట్‌లో రు.5000 కోట్లు పెట్టి బీద ప్రజలకు ఇళ్లు కట్టిస్తున్న హౌసింగ్ బీసీ మంత్రి నిర్వహిస్తున్నాడు. ఈవేళ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో సగం ఆదాయం తెచ్చే ఇంపార్టెంట్ పోర్ట్ ఫోలియో కమర్షియల్ టాక్స్ రామకృష్ణ గారు బీసీ నిర్వహిస్తున్నారు. మీరు ఎవర్ని గురించి మాట్లాడుతున్నారు? ఏమి మాట్లాడుతున్నారు? ఏదో ఒక అంశం పెట్టుకొని దాన్ని తీసుకోండి. సంక్షేమానికి సంబంధించి పెద్దయెత్తున ఖర్చు పెడుతున్న పోర్ట్‌ఫోలియోని సుభాష్ చంద్రబోస్ నిర్వహిస్తున్నారు. మీకంటే నాలుగు రెట్లు పెద్ద యెత్తున బడ్జెట్ కేటాయింపులు చేసి రాష్ట్రం అంతా రైతాంగాన్ని ఆదుకునే వ్యవసాయాన్ని రఘువీరారెడ్డి గారు బీసీ కులానికి చెందిన వ్యక్తి నిర్వహిస్తున్నారు. ఎవర్ని ఉద్దేశించి మీరు మాట్లాడుతున్నారు. ఏదో కోపంతో మీరు ఉడికిపోయి చేస్తున్న మాటలు తప్ప, పవర్ ఒక పెద్ద పోర్ట్‌ఫోలియోని మైనారిటీకి చెందిన వ్యక్తి చేస్తున్నారు. ఈ ఆరోపణలను బయట ఉండే వ్యక్తులు నవ్వి పోతారని కూడా లేకపోతే ఎలాగ. మీరా మాట్లాడేది కమ్యూనిటీస్ గురించి. మీకు ఎన్ని కాలాలు ప్రజలు మీకు అధికారం ఇచ్చినా ఇంకొక వ్యక్తిని చూపించండి మీకు ముఖ్యమంత్రి వచ్చే అవకాశం వస్తుందా? మీ పార్టీలోనే అది లేదు, మీరా మాట్లాడేది కమ్యూనిటీస్ గురించి. అందుచేత ఈ జోలికి పోయి మమ్మల్ని మాట్లాడమంటే నాలుగు, అయిదు గంటలు మాట్లాడవలసిన సబ్జెక్ట్ ఉంది మాట్లాడతాం, మీరే దెబ్బతింటారు. దయచేసి దీని జోలికి వెళ్లవద్దని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ దేశానికి వచ్చినటువంటి ప్రధానమైన, భయంకరమైన విషయం ఏదన్నావుంటే అది కాంగ్రెస్ పార్టీ డైనాస్టీని పరిచయం చేసింది ఈ దేశంలో. వీళ్లు ఏమి మాట్లాడుతున్నారు, నెహ్రూ గారి దగ్గరి నుంచి ఇందిరా గాంధీ, ఇందిరా గాంధీ దగ్గరి నుంచి రాజీవ్‌గాంధీ, రాజీవ్ గాంధీ గారి దగ్గరి నుంచి సోనియా గాంధీ, సోనియా గాంధీ గారి దగ్గర నుంచి రాహుల్ గాంధీ దగ్గరి నుంచి రేపు కొలంబియన్. రేపు కొలంబియన్ కాబోతున్నది. ఇటలీ అయిపోయింది రేపు కొలంబియన్ కాబోతున్నది. వీళ్లు మాట్లాడుతున్నారా డైనాస్టీ గురించి. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను చంద్రబాబు నాయుడు గారు 1978 లోనే ఎంఎల్ఏ అయ్యారు. కానీ రాహుల్ గాంధీ గారు ఏమయ్యారని ఈరోజు జనరల్ సెక్రటరీ ఇచ్చారు. ఏమయ్యారని పార్లమెంట్‌లో సీటు ఇచ్చారు. ఏమయ్యారని మీరంతా పాదాలకు వందనాలు చేస్తున్నారని అడుగుతున్నాను. రాహుల్ గాంధీ వయస్సు ఎంత, రాహుల్ గాంధీ అనుభవం ఎంత రాజకీయాల్లో అదేవిధంగా రాహుల్ గాంధీ గారికి మీరంతా వత్తాసు పలుకుతున్నారే ఈనాడు జనరల్ సెక్రటరీని ఏమి అనుభవం ఉందని చేశారు? ఎవరు డైనాస్టీని పెట్టారు. మీరు పెట్టి దేశ భవిష్యత్తు అదే విధంగా ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. అది కాంగ్రెస్ కల్చర్ తప్ప ఎవరిదీ కాదు. రేపు కొలంబియన్ గానీ కొలంబియన్‌ను చేస్తారు, అమెరికన్ వస్తే అమెరికన్‌ను చేస్తారు. లేకపోతే ఇటాలియన్ వస్తే ఇటాలియన్‌ను చేస్తారు. ఈ విధంగా ఇతర దేశస్తులను నాయకత్వం వహించే సంస్కృతి, చట్ట సం స్కృతి సృష్టించింది ఈ కాంగ్రెస్ పార్టీయే గానీ మరెవరూ కాదు.

(అంతరాయం)

అధ్యక్షా, రెండవ విషయం చంద్రబాబు నాయుడు గారి కొడుకు వస్తాడని చెబుతున్నారు. లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. ఆయన వెళ్లి అమెరికాలో బిజినెస్సో, ఉద్యోగమో చేసుకుంటున్నారు. కానీ మీకు లాగా జగన్ గారికి వేలాది కోట్ల రూపాయలు కట్టబెట్టి జగన్ గారిని కాబోయో ఎంపీని చేయాలని సొంత తమ్ముణ్ణి రిజైన్ చేయించిన వ్యక్తి మీ నాయకుడు రాజశేఖర్ రెడ్డి. తమ్ముణ్ణి రాజీనామా చేయించి కొడుకుని డైనాస్టీలోకి తీసుకు రావాలని ప్రయత్నం చేసింది మేమా? చంద్రబాబు నాయుడి గారి అబ్బాయికి ఈనాడు రాజకీయాలకు సంబంధం లేదు. కానీ మీరే స్వయంగా జగన్ గారికి కటౌట్లు . మొన్న చూస్తే జగన్ గారికి కటౌట్లు చూస్తే విపరీతంగా కటౌట్లు పెట్టి ఆయనే కాబోయే నాయకుడు అన్న రీతిలో మంత్రులంతా పొగుడుతుంటే ఈ రాష్ట్రం సిగ్గుపడుతుందని చెబుతున్నాను.

ఉ. 12.30

రెండవది నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మేము బిసిలకు వంద సీట్లు ఇస్తామని అన్నాం. మీరేమన్నా ఇవ్వగలరా వంద సీట్లు, లేకపోతే ఎక్కువగా ఇవ్వగలరా? అనౌన్స్ చేయండి చూద్దాం. మీ ముఖ్యమంత్రి గారిని మాట్లాడమనండి. మూడవది Extra-Constitutional Authority KVP Ramachandra Rao గురించి మా దేవేందర్ గౌడ్ గారు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు ఎందుకు సమాధానం చెప్పడం లేదు? మీరెందుకు ఉలిక్కిపడుతున్నారు? ముఖ్యమంత్రి గారిని, ఆయన Extra-Constitutional Authority కాదని చెప్పమనండి. వీళ్లెందుకు సమాధానం చెబుతారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నిజానికి ఈ చర్చ మేము ఆహ్వానించలేదు. తెలుగుదేశం పార్టీ వైపు నుంచే దీన్ని ఇనిషియేట్ చేసారు. విషయాన్ని ఇక్కడ నుంచి కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ చెప్పారు. నేను మొన్న జరిగిన సంఘటన చెబుతాను. ఈనాడు కాంగ్రెసు పార్టీకి శ్రీమతి సోనియా గాంధీ గారు

అధ్యక్షురాలుగా వున్నారు.  4 సంవత్సరాల క్రితం పార్లమెంటరీ ఎన్నికలు జరిగాయి.  ఎన్నికలయిన తరువాత దేశంలోని ప్రజలంతా శ్రీమతి సోనియా గాంధీ గారే ప్రధానమంత్రి అవుతారని ఊహించినారు. ఎన్నికైనటువంటి పార్లమెంటు సభ్యులందరూ కన్నీరుపెట్టి శ్రీమతి సోనియా గాంధీ గారే ప్రధానమంత్రి కావాలని చెప్పారు. జ్యోతిబసుగారు కూడా పోయి మీరుండాలమ్మా అని చెప్పారు.  మీకు తెలుసు అధ్యక్షా, ఈ ప్రపంచంలో ప్రజాస్వామ్యంలో పెద్ద దేశం భారతదేశం .  ఇటువంటి ప్రజాస్వామ్య దేశం ఇంకొకటి లేదు.  భారతదేశంలో ప్రధానమంత్రి కావాలని కలలు కనే వాళ్లు కొన్ని కోట్ల ది మంది వుంటారు.  అలాంటి అవకాశం ఎన్నిక ద్వారా శ్రీమతి సోనియా గాంధీ గారికి వస్తే, తృణప్రాయంగా ప్రధానమంత్రి పదవిని విడిచిపెట్టి, ఈ దేశంలో ఆర్థిక శాస్త్రవేత్త అయినటువంటి, మచ్చలేనటువంటి ఒక క్యారెక్టర్‌ను తీసుకుని, ఆయన ప్రధానమంత్రిగా వుండాలని నిర్ణయించి,  పార్లమెంటు సభ్యులను పార్టీ తరపున ఆమె ఆదేశించింది.  మీరా కాంగ్రెసు పార్టీని విమర్శించేది?

ఈ రాష్ట్రంలో తీసుకుంటే బిసి వ్యక్తి నేడు ప్రదేశ్ కాంగ్రెస్‌కు అధ్యక్షుడుగా వున్నారు. అంతకుముందు కూడా ఒక బిసి వ్యక్తి అధ్యక్షుడుగా వున్నారు.  ఎప్పుడైనా చూడండి.. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీలో ఒక బ్యాలెన్స్ వుంటుంది, అన్ని కమ్యూనిటీలకు అవకాశం వుంటుంది.  మీరు చెప్పమనండి, పక్కనున్నటువంటి దేవేందర్ గౌడ్ గారిని చెప్పమనండి.  మీరు కనీసం పార్టీ అధ్యక్షుడుగా ఇతరులను పెట్టడానికి అవకాశం వుంటుందా? మీరే అధ్యక్షులు, మీరే ముఖ్యమంత్రులు.  ఇక పార్టీ నడపడానికి ఆ ఒక్క కుటుంబం తప్ప మీరా మాట్లాడేది? ఆ కుటుంబం తప్ప మీరు నడపడానికి మీకు సాహసం ఎక్కడిది? మీకు మాట్లాడడానికి సాహసం ఎక్కడిది?  మీరా కాంగ్రెసు పార్టీ గురించి మాట్లాడేది.  ఇంకొకసారి అవకాశం వస్తే కూడా  శ్రీ పి.వి. నరసింహారావు గారిని ప్రధానమంత్రిని చేసే కార్యక్రమం శ్రీమతి సోనియా గాంధీ గారు చేసింది.  ఈ రోజు ఆమె మాటను మీరు ప్రస్తావన చేయడానికి మీకు అర్హత వుందా అని అడుగుతున్నాను.  ఈ దేశంలో ప్రధానమంత్రులైనటువంటి నెహ్రూ,  ఇందిరాగాంధీ గార్ల పేర్లు మాత్రమే  మీరు చెబుతున్నారు గాని, కాంగ్రెసులో ప్రధానమంత్రులైనటువంటి ఇతరుల పేర్లు మీరు చెప్పడం లేదు.  మచ్చలేనటువంటి వ్యక్తి అయిన లాల్ బహదూర్ శాస్త్రి గారు ప్రధానమంత్రి అయినారు, పివి నరసింహారావు గారు అయినారు.  వీరంతా ఎవరి కాలంలో అయ్యారని అడుగుతున్నాను.  కాంగ్రెసు పార్టీతో మీరు పోల్చవద్దని మనవి చేస్తున్నాను.  ఈ రాష్ట్రంలో కూడా కనీసం  మీ పార్టీ ప్రెసిడెంట్‌గా కూడా ఇంకొళ్లను మీరు నమ్మలేరు.  పక్కనున్న వాళ్లను నమ్మరు, ఎవరినీ నమ్మరు మీరు.  మీరా ఈనాడు కాంగ్రెసు పార్టీ గురించి మాట్లాడేది.  దయచేసి  ఈ విషయాలను ప్రస్తావన చేయకండి, ఈ విషయాలను ప్రస్తావన చేస్తే మీకసలు డిబేట్‌లో చోటే వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు :  అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు చాలా బాగా చెబుతున్నారు. ఈనాడు ఇండిపెండెన్స్ వచ్చినప్పటి నుంచీ కూడా రాజ్యాంగాన్ని గాని, ప్రజాస్వామ్యాన్ని గాని, జ్యూడిషియరీని గాని భ్రష్టు పట్టించింది ఎవరు అధ్యక్షా? ఇది నేను చెప్పేది కాదు.  అనేకమంది మేధావులు చెప్పారు, అనేక రకాలైనటువంటి ఆర్టికల్స్, బుక్స్ వచ్చినటువంటి సందర్భం.  ఈ రోజున చెప్పారు కదా, ఎవరో అది కూడా చెబుతాను.  అదేకాకుండా ధర్మాన ప్రసాదరావు గారు చెబుతున్నారు సోనియా గాంధీ గారు త్యాగమూర్తి అని. పాపం సోనియా గాంధీ గారు...  అధ్యక్షా.. వినండి, త్యాగమూర్తే మేమూ ఒప్పుకుంటాం.  అక్కడ ఆ రోజున ప్రెసిడెంట్‌గా వున్నది అబ్దుల్ కలాం గారు.  అదేవిధంగా వీళ్లకు వచ్చిన సీట్లు 147.  నిజంగా త్యాగం చేసేది వుంటే లెటర్ పట్టుకుని రాష్ట్ర పతి భవన్‌కు వెళ్లడమెందుకు.  అక్కడికి వెళ్లిన తరువాత రాష్ట్రపతి వీళ్లకు మెజారిటీ లేదని, కేవలం 147 సీట్లేనని అడ్డు వేసారు.  అక్కడ వివరంగా చూస్తే  అసలు వీళ్లకు మెజారిటీ లేదు, అదేవిధంగా లెఫ్ట్ పార్టీల మీద ఆధారపడ్డారు, అక్కడ ప్రెసిడెంట్‌గారు అడ్డుపడ్డారు.  అందుచేత ఏదీ చెప్పలేక

ఇది త్యాగం అని చెబుతున్నారు గాని, త్యాగం కాదు అధ్యక్షా. నిజంగా త్యాగం వుండి వుంటే లెటర్ పట్టుకుని ప్రెసిడెంట్ దగ్గరకు ఎందుకు వెళ్లాలి. రెండవది చాలా త్యాగమూర్తి, చాలా క్లీన్‌చిట్ అంటున్నారు. భోఫోర్స్ కేసు ఎవరిది అధ్యక్షా? రాజీవ్ గాంధీ ఫ్యామిలీ గురించి. ఎవరితో కనెక్షన్ వుంది. వాస్తవమేంటో ఈ రోజుక్కూడా ఎస్టాబ్లిష్ అవుతుంది.

(ఈ దశలో శ్రీ యనమల రామకృష్ణుడు గారికి మైక్ కట్ చేయబడింది)

ఛైర్మన్ : లేదు, దయచేసి కూర్చోండి. Out of the subject. దేవేందర్ గౌడ్ గారు మాట్లాడండి... రామకృష్ణుడు గారూ.... మెయిన్ స్పీకర్ మీ పార్టీ నుంచి వున్నారు, ఆయన మాట్లాడాలి. మీరు out of the subject వెళ్లిపోతున్నారు.

(సార్, అంతా కూడా దీంట్లో (పుస్తకాన్ని చూపిస్తూ) వుంది,ఈ దేశాన్ని ఏవిధంగా భ్రష్టుపట్టించారనేది అంతా వుంది, మాకు మైకు ఇవ్వండి చదివి వినిపిస్తాను అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీయనమల రామకృష్ణుడు గారు ఛైర్మన్‌ను అభ్యర్థించసాగారు )

(ఈ సందర్భంలో తమకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలంటూ అధికార పక్ష గౌరవ సభ్యులు శ్రీ టి. జీవన్ రెడ్డి గారు తమ స్థానంలో లేచి నిలబడి అభ్యర్థించసాగారు )

ఛైర్మన్ : జీవన్ రెడ్డి గారూ... మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను పదేపది నిమిషాలు మట్లాడాను, అర్థ గంటకు పైగా ఇంటరప్షన్స్ వచ్చాయి. కాబట్టి ఇవాళ మంత్రులు ఇక్కడ లేవనెత్తిన సబ్జెక్టుపైన ఇంకొక సెపరేట్ సెషన్ పెట్టుకుందాం. I am going on record. నేను నిరాటంకంగా 4, 5 గంటలు మాట్లాడతాను. మొత్తం మీ కాంగ్రెసు పార్టీ వటవృక్షం ఎక్కడ వున్నది, ఎక్కడ నుంచి వచ్చింది మొదలైన అన్ని సంగతులు మాట్లాడతాను. కానీ ముఖ్యంగా ఈ రోజు మేము పెట్టింది No Confidence Motion. ఈ రోజు రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో వున్న ప్రభుత్వం విశ్వాస రాహిత్యానికి పాల్పడ్డది కాబట్టి, మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాం. మాకు డెమోక్రసీ ఊపిరి లాంటిది. ఈ రోజు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఎప్పుడైతే దెబ్బతింటుందో, ఎప్పుడైతే దాని మూలానికే ప్రమాదం ఏర్పడుతుందో, అటువంటి సందర్భంలో ఎవరైనా తెలిసి, అర్థం చేసుకుని దూరదృష్టితో ఆలోచన చేసే వ్యక్తుల యొక్క బాధ్యతతో, మనం దాన్ని ఎప్పటికప్పుడు ఇమిడియట్‌గా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలి అనే నైతిక బాధ్యతతో నేను ఇవాళ నిర్వహిస్తున్నాను. అధ్యక్షా, ఈనాడు if you go back to the history, I am telling about organized people. It is not Cabinet of the State. If you organise people, they are organising entire power. Power అంతా కూడా వాళ్లు exercise చేస్తూ వున్నారు. ఆ విధంగా వనరులు కొల్లేస్తున్నారు, distribution of power అక్కడే జరుగుతున్నది. అధ్యక్షా, ఈనాడు రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు మీరు చూడండి. Even Hitler was an ordinary soldier in the First World War. Later on he was elected in the democratic process. డెమోక్రటిక్ ప్రాసెస్‌లో వచ్చినాడు. కానీ తరువాత మొత్తం మెజారిటీ ఎప్పుడైతే తను పూర్తిగా కంట్రోల్‌లోకి తెచ్చుకోగలిగినాడో, ఎప్పుడైతే మొత్తం ప్రజాభిప్రాయాన్నే మౌల్డ్ చేసే శక్తి తెచ్చుకున్నాడో, ఎప్పుడైతే ప్రజల బలహీనతలను మొత్తం చేతుల్లోకి తీసుకున్నాడో, ఎంత ప్రమాదకారిగా ఏర్పడ్డాడో మనం ఒక సారి ఆలోచించాలి. ఈనాడు నేనూ అదే

కోరుతున్నాను, అయ్యా మీరేం చేస్తున్నారో, ఏవిధంగా చేస్తున్నారో అవన్నీ కూడా మనం మాట్లాడుకుందాం. కానీ మీరు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలను దెబ్బతీస్తున్నారు. అధ్యక్షా, ఈనాడు 60 సంవత్సరాల క్రితం మనం ఒక్కసారి వెనకుక వెళ్లి చూస్తే, కొన్ని వేల సంవత్సరాలు ఒక్కటి కాదు రెండు కాదు అనేకవిధాలైనటువంటి బాధలుపడ్డారు. ఎవరండీ ప్రజాస్వామ్యం దెబ్బతింటే బాధపడేది, ఎవరండీ సర్వవిధాలా తమ హక్కులు కోల్పోయేది? కేవలం బలహీన వర్గాలు. బలహీన వర్గాలు తమ వాణిని కూడా వినిపించే అవకాశం లేదు. ఈ 60 సంవత్సరాల ప్రజాస్వామ్య దేశంలో వాళ్లకన్నీ జరిగిపోయాయని నేను అనను. కానీ, ఎన్నికలప్పుడు ఎవరో ఇలాంటి పెద్దమనుషులు వచ్చి వాళ్లకు దండం పెడుతున్నారు, అయ్యా మాకొక్కసారి ఓటు వేయండని వాళ్లను అడుగుతున్నారు. అయ్యా మీకు బియ్యమిస్తామంటున్నారు, అయ్యా మీకు ఇళ్లు కట్టిస్తామంటున్నారు. కనీసం మనుషులనే వారు వున్నారనేదేనా ఈ ప్రజాస్వామ్యం అనే విషయాన్ని గుర్తు చేస్తున్నది. అంతకుముందు పరిస్థితి ఏవిధంగా వుండేదో ఒక్కసారి ఆలోచన చేయండి ఇవాళ.

మ. 12.40

కనుక డెమొక్రసీని ఎవరైనా సరే అన్‌కాంప్రమైజ్‌గా ప్రొటెక్ట్ చేసుకోవాలి. అదర్‌వైజ్ డెమొక్రసీ ఎక్కడ షేకప్ అయినా అల్టిమేట్‌గా పేద వర్గాలు, నోరులేని వర్గాలు దెబ్బ తింటారు. అదే నా ఆందోళన. దానిపైనే మేము అవిశ్వాసతీర్మానం పెట్టామని చెప్పదల్చుకున్నాను.

అధ్యక్షా, మీరొకసారి ఆలోచించండి politics management చాలాకాలం పనిచేయదు. మీరు తెలివిగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఈనాడు అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అనేకమంది వ్యక్తుల దగ్గరకు డిజిపిలు, ఆఫీసర్స్ వెడతారు. They take orders from the persons who are not Cabinet members at all. This is my concern. This is why as a Cabinet మీరు ఫెయిల్ అయ్యారు. Who is accountable in the State? అకౌంటబిలిటీ లేని వ్యక్తులు ఎప్పుడైతే పవర్‌ను exercise చెయ్యడం మొదలు పెడతారో is it not failure of the Cabinet అని నేను అడుగుతున్నాను. That is what I am cautioning them. It is totally undemocratic way in which your Government is functioning. దానిమీదనే మేము ఈనాడు అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము.

పాదయాత్ర తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా చక్కగా పరిపాలన చేస్తారని మేమంతా ఆశించాము. కానీ ఇప్పుడు ఏం చేస్తున్నారు? ప్రభుత్వ తీరు ఎటు పోతోంది? వాళ్లు, వాళ్లకు సంబంధించిన మిత్రులు, కుటుంబసభ్యులు మొత్తం వాళ్లే సర్వమై కూర్చున్నారు. ఈ నాడు రాష్ట్రంలో బయట వ్యక్తులు ఏ విధంగా అధికారాన్ని మిస్ యూజ్ చేస్తున్నారో , ఏవిధంగా వారు అన్ని రంగాలలో ఇంటర్‌ఫియర్ అవుతున్నారో ఒక్కసారి మనం ఆలోచన చెయ్యాలి. Is it fair? ఒక ముఖ్యమంత్రి చెయ్యవలసిన పనేనా ఇది ? I am straightaway asking them. ఈనాడు మానేజ్‌మెంట్ ఉండచ్చు. అవినీతి వల్ల విచ్చలవిడిగా డబ్బు వచ్చింది. దానితో ఎవరినైనా మానేజ్ చేసుకోవచ్చు. ఢిల్లీకి వెళ్లైనా సరే మానేజ్ చేసుకోవచ్చు. ఇదివరలో కేంద్రప్రభుత్వంలో ఉన్న నాయకులు స్టేట్‌లను కంట్రోల్ చేసేవారు. ఒకవేళ డెమొక్రటిక్ లేదా అన్‌డెమొక్రటిక్ గా ఉంటే సరిచేసేవారు. That is a different matter for discussion. But ultimately they used to have some interference. కానీ ఈ నాడు ఇక్కడ పరిస్థితి ఏ విధంగా ఉందంటే ఈ నాడు ఇక్కడ వాళ్లకు వ్యతిరేకంగా పిజెఆర్ లాంటి వాళ్లు గొంతు ఎండిపోయేటట్లుగా మాకు వచ్చే నీళ్లు పోతున్నాయి, మాకు

రావలసిన భూములు పోతున్నాయి, ఇది అన్యాయం అని చెబుతూ ఉంటే వాళ్ల లాంటి వాళ్లని కంట్రోల్ చెయ్యడానికి ఈ నాడు ఈ అధిష్టానం కేంద్రాన్ని వాడుకొంటోంది. ఆ విధంగా internal and external democracy ని మీరు దెబ్బతీస్తున్నారు. అందుకే మీ మీద అవిశ్వాసతీర్మానం ప్రవేశ పెట్టాము.

This is most important point. అవినీతి, అక్రమాలు ఇవాళ పూర్తిగా ఉన్నాయి. మొత్తం డెమొక్రసీని ఏ విధంగా కాలరాస్తున్నారో దానికి జవాబు చెప్పాలని కోరుతున్నాను. This kind of management things will not work.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉండేది అధ్యక్షా? కాంగ్రెస్ పూర్తిగా చచ్చి, మళ్లా తిరిగి అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదు. సరే రాజశేఖరుగారు పాదయాత్ర చేశారు. ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారు.

(ట్రెజరీబెంచెస్ నుండి అంతరాయం )

వస్తున్నా. నా పాదయాత్ర గురించి కూడా చెబుతాను. అన్నింటికంటే ప్రధానంగా ఆ నాడు ఉన్నటువంటి మిత్రపక్షాలు సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ పార్టీలు మూడూ మీతో కలిశాయి. ఆ విషయం మీరు మర్చిపోవద్దు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం )

ఓకే నేను ఒప్పుకుంటాను. మేము కూడా వాళ్ల సహకారం తీసుకున్నాము. మేము వాళ్లకు సహకరించాము. సిద్ధాంత పరంగా వచ్చిన విభేదాల వల్ల 1999లో వాళ్లు మాతో లేరు. ఆ విధంగా మాతో విభేదించిన వామ పక్షాలు మీ క్రెడిబిలిటీని పెంచాయి. కానీ అధికారంలోకి వచ్చాక మీరేమి చేశారు? ఇప్పుడు మీ వెంట సిపిఎం లేదు, సిపిఐ లేదు. టిఆర్ ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడినట్లు ఆడుకుంటున్నారు. నమ్మి విశ్వాసముంచి వీళ్లను గెలిపిస్తే తెలంగాణాను సర్వనాశనం చేసినటువంటి ఈ వ్యక్తుల యొక్క పద్ధతులు హాస్యాస్పదంగా ఉంది. Politics of management. అక్కడ ఉన్నదానిని విడగొట్టడం , తనని గొప్పగా చెప్పుకోవడం This is how dictators will always function in the State. చరిత్రలో జరిగిందే అది. తనే కరక్ట్‌గా చేస్తున్నాను అని అనిపించుకోవడం వాళ్లకే చెల్లింది. నా మిత్రులు ఒకరు యూనివర్శిటీ నుండి వచ్చి హిట్లర్ పుట్టి వంద సంవత్సరాలు పూర్తయింది I don't know what is the co-relation between these two. Powerful personalities- అతను చేసిన ప్రచారం ఏ విధంగా ఉండేదంటే జర్మన్స్ అల్టిమేట్‌గా ఓడిపోయామని అంగీకరించడానికి కూడా సిద్ధంగా లేరు. హిట్లర్ ఏ పరిస్థితికి వెళ్లిపోయారంటే మీరు ఓడిపోయారండి, ప్రజలకు మెల్లగా తెలుస్తోంది, మీకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి అంటే You change the people అన్నారు. That is how the dictator will function. పవర్ విపరీతంగా పెరిగిన తరువాత అల్టిమేట్‌గా జరిగేది అదే. ఈ విధమైన మానేజ్‌మెంట్ పాలిటిక్స్ నడవవు. మీరు నలుగురితో పొగిడించుకోవచ్చు. పార్టీలను విడగొట్టవచ్చు. లేదా పార్టీలను విడగొట్టి ఓటు బ్యాంకు రాజకీయాలు చెయ్యవచ్చు. ఆవిషయం వారికి బాగా తెలుసు. వ్యవస్థలో ఉన్న బలహీనతలను అనుకూలంగా మార్చుకొ నే ప్రయత్నం చెయ్యవచ్చు. But ultimately it is not going to help you. Ultimately you are the losers. This is the history. You must know. It is only a matter of time- అని మీరు గుర్తు పెట్టుకోవాలి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సంతోషంతో బల్లలు చరిచారు.)

1978, 1983లో కూడా చెన్నారెడ్డిగారు వచ్చినప్పుడు ఇదే విధంగా అన్ని పార్టీలను కలిపేసుకున్నారు. అల్టిమేట్‌గా ఏమయింది ఎన్‌టిఆర్ గారి ప్రభంజనంలో కొట్టుకుపోయారు. వెయ్యి కళేబరాలు తిన్న రాబందు ఒకే ఒక్క సుడిగుండంలో కొట్టుకుపోయినట్లుగా రామారావుగారి ప్రభంజనంలో అడ్రస్ లేకుండా కొట్టుకుపోయారు. ఒక్కొక్కసారి మీ మానేజ్‌మెంట్ గేమ్స్ కుదరవు. It is not a number game.

Who gave power? మనం ఆ పవర్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలి? తనకు, తన వర్గానికి మాత్రమే పవర్‌ను ఉపయోగించుకునే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హుడా ? అధ్యక్షా, ఈ రోజు Misuse of power ఏవిధంగా జరుగుతోందో మీకు వివరంగా చెబుతాను. For example let us start with his own constituency. ఏ విధంగా జరిగింది? నాకు సమయం తక్కువ ఉంది కాబట్టి నేను లోతుగా వెళ్లదల్చుకోలేదు. ఒక ప్రాంతంపైన అభిమానానికి హద్దులు ఉండాలి. మీరు రైల్వే స్టేషన్లు పెట్టుకుంటారా? ట్రిపుల్ ఐటీలు పెట్టుకుంటారా? మీ స్నేహితులు ఉన్నచోట నూజివీడులో ఆయనకొక ట్రిపుల్‌ఐటీ, ఈయనకొక ట్రిపుల్‌ఐటీనా? ఈ విధంగా వెయ్యి, వెయ్యి కోట్ల రూపాయలతో వాటిని పెట్టుకుంటున్నారు. మీ ట్రాన్స్‌పోర్టు ప్లానింగ్ గురించి రు. 25 కోట్లు ఇస్తారా? ఆఫ్టరాల్ 50 వేల మంది జనాభా కలిగి ఉన్న పులివెందుల మునిసిపాలిటీ కోసం రింగురోడ్డు వేస్తారా? గోల్ఫ్‌కోర్టులు పెట్టుకుంటారా? ఎవరిచ్చారండీ మీకీ అధికారం? మిగతా నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని ఎన్నుకోలేదా? దాదాపు ఏడు, ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ఖజానా నుండి తీసుకుపోయి.. Is there any separate planning for him? రోశయ్యగారు లేరిక్కడ . నేను అయనను ఒక వ్యక్తి కోసం సెపరేటు విధానాలు, సెపరేటు బడ్జెటును ఏమైనా తీసుకువచ్చారా అని అడగదల్చుకొన్నాను. Is it not unconstitutional? Is it proper? వీటికి సమాధానం ముఖ్యమంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎనిమిది కోట్ల మంది ఇప్పటికీ ఫ్లోరిన్ కలిసిన నీళ్లు త్రాగుతున్నారు. త్రాగునీరు ఇస్తామని చెప్పారుగానీ ఇంతవరకు ఇవ్వలేదు.

మ.12.50

మా జిల్లా లోపల నేను ఇవాళ చెబుతున్నాను. ఒక్క దగ్గర రోడ్లు లేక దెబ్బతిని మట్టిపోసే దిక్కులేక బస్సులు బందు అయినాయి. పులివెందలకు అయితే 6 లైన్లు రోడ్లు కావాలి, పులివెందల టు కడపకు 8 లైన్లు రోడ్లు కావాలి, రింగ్ రోడ్డు కావాలి, డ్రైనేజ్ కావాలి, హైమ్యాక్స్ లైట్లు కావాలి. మీ నియోజకవర్గ ప్రజానీకానికి మా మీద పెత్తనం చెలాయించేటటువంటి అధికారం ఎవరు ఇచ్చారు. వాళ్లకి ఏ విధమైన స్పెషల్ గ్రాంట్ ఇవ్వడానికి ఏ అధికారం ఏ విధంగా ఇచ్చినారు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, నేను నిన్న మాట్లాడినప్పుడు చెప్పాను. అప్పుడు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి చిత్తూరు జిల్లాకు త్రాగునీరు కాని సాగు నీరు కాని కనీసం యూనివర్శిటి కాని ఏది చేయలేదు. ఇప్పుడు వెటర్నరీ యూనివర్శిటిని ఇచ్చాము. రెండు షుగర్ ఫ్యాక్టరీస్ మూసివేసినారు. డైరీ మూసి వేశారు, మా జిల్లాకు ఒరిగింది ఏమి లేదు. రాజశేఖరరెడ్డిగారికి కడపపైన ప్రేమ వుందని అది చేస్తున్నారు, దానికి ఏమి ఇదిలేదు. కనీసం ఎన్నుకోబడిన నియోజకవర్గానికి, ,జిల్లాకు మీరు చేయకుండా వుంటే ఎందుకండీ ముఖ్యమంత్రి పదవి, చిత్తూరు జిల్లా బ్యాక్‌వర్డు ఏరియా కాదా? త్రాగు నీరు అవసరం లేదా కోటి రూపాయాలు ట్రాన్సుపోర్టు క్రింద ఖర్చు చేస్తావుంటే ఎందుకు చేయలేకపోయారు. నేను అడిగేది పొరపాటు

కాదు. పులివెందలకు రింగ్ రోడ్డు వేస్తున్నారని ఇప్పుడు చెబుతున్నారు. 162 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డు మొదలు పెడితే ఆపింది ఎవరు మహానుభావా, సిబిఐ ఎంక్వైరీ వేసేంతవరకు రింగ్‌రోడ్డు రాకుండా మీరు అడ్డు పడ్డారు. రింగ్‌రోడ్డు వస్తే హైద్రాబాదు చుట్టుప్రక్కల 5,6 జిల్లాలు అభివృద్ధి చెందుతాయోమో అని మీరు కదా ఆపింది. లేనిపోని అపోహలకు తావు ఇచ్చింది మీరు, మీకు సంబంధించిన పేపర్ల ద్వారా మీరు రింగ్ రోడ్డును ఆపే విధంగా చేశారు. సిబిఐ ఎంక్వైరీ ఎందుకు వేశామంటే ఎటువంటి పొరపాట్లు జరగలేదని రుజువు చేసేదానికి, వేస్తే మీరే కదా ఆపిందని ఒకసారి మీరు మాట్లాడే ముందర తెలియచేసుకోవాలి. ఆ రింగ్ రోడ్డు కాస్టు 4 వేల కోట్ల రూపాయలు. హైద్రాబాదులో డెవలప్‌మెంటు ఎంత జరుగుతుంది అంటే 28 వేల కోట్ల రూపాయలు ఇది గుర్తు పెట్టుకొని మీరు మాట్లాడితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను ఒక ఎగ్జాంపుల్ చెప్పాను, డిబేట్ ఎప్పుడు కూడా కరక్టుగా ఉండాలి. ఒక సైడ్ వాదన కూడా పోకూడదు. రెండు వైపుల నుంచి పోవాలనే ఉద్దేశ్యంతో వాళ్లు ఎవరు లేచినా కూర్చుంటున్నాను ఇక్కడ. Let the people also know. అల్టిమేట్‌గా నీవు, మేము ఇక్కడ కొట్లాడుకొని ఇది ఏమన్నా మల్ల యుద్ధమా, కుస్తీలు చేసేటటువంటిది ఒక పహిల్వాన్ లాగా కొట్టుకొనేదా, నీవు క్రింద పడుతున్నావు, నేను క్రింద పడుతున్నాను అనడానికి ఇది, మల్ల యుద్ధం చేస్తున్నామా, అల్టిమేట్‌గా ఇక్కడ జరిగే డిబేటు బయట ఉన్నటువంటి న్యాయ నిర్ణేతలు వాళ్లండి వాళ్లు నిర్ణయించుకుంటారు, నేను వాళ్లను దృష్టిలో పెట్టుకొని చెబుతున్నాను. Let it be a good debate. హైద్రాబాదు డెవలప్ చేస్తున్నామని చెప్పి ఎన్నో ప్రాజెక్టులకు మీరు అప్పులు తీసుకొని వస్తున్నారు. మీరు రైల్వేలు తీసుకోండి. Let the CM also react. మా రింగ్ రోడ్డు వున్నది మీరు తీసుకొని వస్తున్నారు, జెబిఐసి తీసుకొని వచ్చారు. 12 వేల కోట్లరూపాయలు మా జిల్లాలో ఆస్థులు అన్నీ అమ్మవచ్చు. ఈ యొక్క అప్పులు ఎందుకు తీసుకురావాలండీ,, కడప జిల్లాలో ఏమి ఒక్క రూపాయి అప్పులేకుండా చేసుకుంటారు. మీరు మొత్తం తీసుకొని పోయి యూనివర్శిటీలు పెట్టుకోవడం, రోడ్లు వేసుకోవడం ఆ విషయాన్నే నేను చెబుతున్నాను. Let the Government publish. కాన్‌స్టిట్యూ్యషనల్‌గా ఏ విధంగా ఎంత ఖర్చు పెట్టారు ఆ విధంగా పబ్లిష్ చేయమని చెప్పండి. దానిపైన కూడా మనం మొత్తం ఆలోచన చేద్దాము. Is it not mis-use of power? I am straight-away questioning that. మీకు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని మీరు పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే మీ మీద నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టామని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. ఒక వ్యక్తి ఒక ప్రాంతానికి, ఒక వర్గానికి, పనిచేసే ప్రభుత్వం అని మీ మీద నో కాన్ఫిడెన్సు మోషన్ మూవ్ చేశాము. ఈ రోజు మనకు వున్నటువంటి సంపద ఏమంటే తరతరాలగా మనకు వస్తున్నటువంటి సంపదలలో భూమి, నీరు, ఇవి ప్రధానమైనవి. జనరేషన్సు వస్తాయి, పోతావుంటాయి కాని ఈ యొక్క నీరు, భూమి చాలా కీలకమైన అంశాలు. నీటి కోసం యుద్ధాలు వస్తాయని వీరబ్రహ్మంగారు చెప్పారు. ఇప్పుడే స్టార్టు అవుతున్నాయి ఆ విధంగా నీటి కోసం చాలా సమస్యలు వస్తాయి because it is a natural resource. దానికి లిమిటేషన్సు ఉన్నాయి ఆ విధమైన రిసోర్‌సెస్ మనం వాడేటప్పుడు ఎంత కేర్‌ఫుల్‌గా వుండాలి. ఈ దేశంలో ఇవాళ రాజశేఖరరెడ్డిగారే ముఖ్యమంత్రిగారా, ఈయన ఒక్కరే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారా? ఇంతకుముందు వున్న ప్రభుత్వాలు లేవా? అంతకు ముందు వున్న ప్రభుత్వాలకు తెలివితేటలు లేవా? వాళ్లకి సిస్టమ్స్ తెలియవా? ఈ యొక్క రాష్ట్రం లోపల is he the only one individual? ఒక్కరే ఒక్కరా పనిచేసేది. There are so many systems. నీటి వినియోగం ఎట్లా ఉండాలనే ప్రపంచ వ్యాప్తంగా అనేక మోడల్సు ఉన్నాయి . వాళ్లు స్పష్టంగా చెబుతూ వుంటారు. ఇంటర్ స్టేట్ ప్రాబ్లమ్స్ ఎట్లా సాల్వు చేసుకోవాలి, ఇంటర్‌నేషనల్ కంట్రీస్ ప్రాబ్లమ్స్ ఎట్లా సాల్వు చేసుకోవాలి. అట్లాగే మ్యాగ్జిమమ్ యుటిలైజేషన్ తీసుకోవాలి, హక్కులేంటివి, హక్కుదార్లు ఎవరు ఈ విషయాలు అన్ని కూడా

చాలా స్పష్టంగా there are established systems. ఎక్కడైనా డిస్ప్యూట్సు వస్తే అవార్డ్సు ఉన్నాయి. అవార్డ్సు ఇచ్చినటువంటి తీర్పులు అవి పాటించడం మీ ధర్మం కాదా ఒక కాన్స్టిట్యూషనల్గా ఎన్నుకోబడ్డ అటువంటి వ్యక్తి కాన్స్టిట్యూషనల్గా ఏర్పాటు చేయబడ్డ ప్రభుత్వం అదర్ కానిస్ట్యూషనల్ ఇన్స్టూ్యషన్సును గౌరవించి దానిని ఫాలో చేయాలి చేయకుండా, ఈ రోజు డైరక్టుగా నేను అడుగుతున్నాను. ఇవాళ ఏమి చేశారు. కృష్ణా లో వున్న మన యాలెకేటెడ్ వాటర్ 800 టిఎంసిలు ఇంచుమించు ప్రాజెక్టులు అన్నిటికి కట్టుకున్నాము. మనకు వున్న 800 టిఎంసిలు కాకా సెల్ఫ్ రిచార్జ్ క్రింద ఇంకొక 11 టిఎంసిలు, మొత్తం 811 టిఎంసిలు వస్తావుంటాయి. దానికి ఇవాళ ఏమి చేశారు. ఆల్రెడి కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు చేయపడింది. ఆ ట్రిబ్యునల్ అక్కడ వుండనే వున్నది. ఏ ట్రిబ్యునల్కు సంబంధం లేకుండా ఎలాంటి అవార్డ్సుకి సంబందం లేకుండా ఒక బేసిన్ నుంచి రెండవ బేసిన్కు మార్చడానికి వీలు లేదండి. నాకు చెప్పండి ఏ పుస్తకంలో చూపిస్తారో, చూపించండి. Unless and until you fulfil the entire 60-70% in the first Basin, రెండవ బేసిన్లోకి తీసుకుపోవడానికి వీలులేదు. మీరు కృష్ణా బేసిన్ నుంచి తీసుకొని పోయి పెన్నా బేసిన్లోకి తీసుకొని వెళ్తారా? మీరు మొత్తం తీసుకొని వచ్చి పోతిరెడ్డిపాడు తీసుకొని వచ్చి 44 వేల క్యూసెక్కులు వాటర్ మరల్చుకొని పోతావుంటే క్రింద వున్న జిల్లాలో ఏమి కావాలి? 5 జిల్లాలో ఎష్టాబ్లిష్ అయి వున్న ఆయకట్టు ప్రజానీకం ఏమి కావాలి, ఎక్కడికి పోవాలి ఇది మీకు నిజంగా ఎవరు ఇచ్చినారు పవర్. Are you not mis-using that power? ఆ విధంగా మీరు ఇచ్చిన ట్రిబ్యునల్ లేదా? అవార్డ్సు లేదా, అగ్రిమెంటు లేదా, మీరు సొంతంగా రాజశేఖరరెడ్డిగారికి వచ్చినటువంటి ఏకైక ఆలోచనతో పులివెందులలో ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని హామిని నెరవేర్చుకోడానికి రాష్ట్ర ప్రజలను మొత్తం ప్రక్కన పెట్టివేసి వాళ్ల ఇంటరెస్టులు అన్నీ ప్రక్కన పెట్టివేసి అందుకే you have no moral right to continue as Chief Minister. భవిష్యత్తుతరాలకు అన్యాయం చేసి తరతరాలకు అన్యాయం చేసి నీటివనరులను అలాంటి ప్రధానమైన అంశాన్ని మీరు మీ సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. కనుకనే ఈ రోజు అవిశ్వాస తీర్మానం పెట్టినాము. ఫ్లోరోసిస్తో బాధపడుతున్న నల్గొండ జిల్లా వాళ్ల మీద జాలి ఎక్కడ కనిపించదా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, పోతిరెడ్డికి తీసుకొని వేళ్లేది సర్ప్లస్ వాటర్, అంతకుముందు ఎలకేట్ చేసిన వాటర్ వుంది. అది గాక అంతకుముందు ఎవరైనా ఎలకేట్ చేసినారు అంటే యాలేకేట్ చేసిన వాటర్ only goes to SRBC. తరువాత మద్రాసు వాటర్ సప్లయికి 2,3 ఎలకేట్ సోర్సెస్ ఉన్నాయి. ఎలకెటెడ్ వాటర్ కాకుండా ఎక్స్ట్రా కెపాసిటి which goes from Pothireddypadu is totally surplus water.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను మర్యాదగా దేవేందర్గౌడ్గారిని అడిగాను.

మ.1.00

అనంతపురానికి additional quanitity ఇప్పించాల్సిన అవసరం వుంటే, ఆ additional quanitityని కూడా ఇక్కడ కలిపి, అఖిల పక్ష పార్టీల మీటింగ్ ఏర్పాటు చేసి, ఆ అఖిల పక్షంలో నిర్ణయం తీసుకున్న వ్యవహారం ఇది. allocated వాటర్ కాకుండా అడిషినల్ వాటర్ పోతిరెడ్డి పాడు ద్వారా తీసుకొని పోయేవి టొటల్గా అవి సర్ప్లస్ వాటర్. ఈ విధంగా 44,000 క్యూసెక్స్కు పెడల్పు చేసేది. Is he against it? Is he not a party? ఆ రోజు అఖిల పక్ష పార్టీ మీటింగ్కు మీరు కూడా వచ్చారు. మీ వెనుకన వున్న కేశవ్ ఇంకా ఎవరో వచ్చినారు. I think Keshav has come. Whoever he is. మీ పార్టీకి సంబంధించి,

చంద్రాబాబు నాయుడు గారు మీ పార్టీ తరుపున పోతిరెడ్డి పాడు కెపాసిటీ 44,000 క్యూసెక్స్‌కు పెంచే విషయంలో వ్యతిరేకంగా వున్నారా? వుంటే చెప్పండి.

శ్రీ పి. కేశవ్‌: స్పీకర్ సార్, ఆ రోజు అఖిల పక్ష పార్టీ సమావేశమునకు నేను, దేవేందర్ గౌడ్ గారు, నాగం జనార్థన్ రెడ్డి తెలుగు దేశం పార్టీ తరపున వెళ్లాము. ప్రభుత్వం ఆ రోజు తామే చేయాలి అనుకున్నటువంటి పనికి అన్ని పార్టీలను భాగస్వాముల్యను చేసే ప్రయత్నం చేసింది. ప్రభుత్వం అర్ధ సమాచారాన్ని అక్కడ పెట్టినటువంటి పరిస్థితి వుంది. మాకు ముందు రోజు సాయంత్రం వరకు ఎజెండా అడిగితే ఇవ్వ లేదు. ఆ సమావేశములోకి అడుగుపెట్టిన తర్వాత కూడా సమాచారం మాకు ఇవ్వ లేదు. మేము ఒక చిత్రాన్ని చూపిస్తాం. ఆ చిత్రాన్ని చూసిన తర్వాత మీ అభిప్రాయాలు చెప్పండని అన్నారు. తెర పైకి కొత్త లాజిక్‌ని ముందుకు తీసుకొని వచ్చారు. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇవ్వాలి, కాబట్టి, మేము దీనిని వెడల్పు చేస్తున్నామని అన్నారు, వెంటనే, ఒక అనంతపురం జిల్లా వరకు ఎటువంటి అభ్యంతరాలు లేవని చెప్పింది. ఈ వైఖరీ పట్ల నిరసనంగా తెలుగు దేశం పార్టీ ఆ రోజు వాకౌట్ చేసింది. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇస్తామని చెప్పి 4 సంవత్సరాలు అయింది. దానికి నామమాత్రపు ప్రయత్నాలు కూడా చేయడం లేదు. అదే పోతిరెడ్డి పాడు కాలువను రాత్రి, పగలు పనులు చేసి, ఈ రోజు పులివెందులకు నీళ్లు తీసుకొనిపోవడానికి రాత్రి, పగలు పనులు చేయిస్తున్నారు. మేము పాద యాత్రలు ప్రారంభిస్తే, ఇక్కడ నుంచి రోజుకు ఒకటి చొప్పున అడ్వర్టయిజ్‌మెంట్లు పత్రికలలో కాలమ్స్ వచ్చినాయి. రూ.600 కోట్లు యస్‌యస్‌యల్‌సీకి కేటాయించాము. నేను ముఖ్య మంత్రి గారిని అనంతపురం సమావేశంలో రెక్వెస్టు చేశాను. సార్, మీరు రాష్ట్రం మొత్తం మీద మాట్లాడుతున్నారు. మా జిల్లా వాటా ఎంత? మీ లక్ష కోట్ల జలయజ్ఞంలో అనంతపురం జిల్లా వాటా ఎంత? అంటే ఆ రోజు దానికి ముఖ్య మంత్రి గారు స్పందించ లేదు. చివరకు మేము చేసిన ఒత్తిడికి, అటు పాదయాత్రలు చేసిన ప్రజల స్పందన చూసి, నిన్న కాక మొన్న టెండర్లను పిలిచారు. ఆ టెండర్లకు కూడా నిబంధన ఎట్లా పెట్టారంటే, 4 సంవత్సరాల కాలంలో పూర్తి చేయవచ్చుట, ఆ తర్వాత 2 సంవత్సరాలకు hand over చేయవచ్చుట. 6 సంవత్సరాల తర్వాత అంటే ఈ ప్రభుత్వం దాటిపోయి, వచ్చే ప్రభుత్వం దాటి పోయిన తర్వాత కూడా, మా అనంతపురం జిల్లా ప్రజలు ఆ నీళ్ల కోసం ఎందురు చూస్తునే వుండాలి. మా కాలువలలో మా కన్నీరు కారుతుంది తప్ప, ఈ ప్రభుత్వం ఇచ్చే నీళ్లు వచ్చే అవకాశం లేదు. అదే పులివెందలకు మాత్రం రాత్రి, పగలు పని చేస్తున్నారు. మమ్మల్ని ఎండబెట్టే ముఖ్య మంత్రి గారు, మరల తెలుగు దేశం పార్టీ తప్పు చేస్తుందని, ఒక దోషి లాగా వేలు ఎత్తి చూపించే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరం.

శ్రీ వైయస్ రాజ శేఖర రెడ్డి: అధ్యక్షా, నేను స్పెసిపిక్‌గా అడుగుతున్నదేమంటే, కేశవ్ గారు అడిగిన దానికి కూడా నేను సమాధానం చెబుతాను. అది ఏమి పెద్ద సమస్య కాదు. కేశవ్ గారు అడిగిందేమంటే అనంతపురం జిల్లాకు సంబంధించిన 10 టియంసీలు కదా allocation. ఆ 10 టియంసీల allocation we are already giving. ఈ రోజు కాదు. గడిచిన 2 సంవత్సరాల నుంచి ఇస్తున్నాము. తెలియకుండా మాట్లాడితే ఎట్లా కేశవ్? తెలియకుండా మాట్లాడితే ఎట్లా కేశవ్ ఊరుకో.

(అంతరాయం)

I will ask our Irrigation Minister to reply first and then I will speak.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నేను నిలుబడగానే, వీరికి వణుకుపుట్టు కొని వస్తున్నది. నాకు ఏమి తెలియదనట్లుగా, అధ్యక్షా, ఇక్కడ దేవేందర్ గౌడ్ గారు పోతిరెడ్డి పాడు గురించి ప్రస్తావించారు. ఆ వెనుక

నుంచి ఆయన లేచి, నాది ఏదని అడుగుతున్నారు. ఆ ప్రక్కన కూర్చుండిన పెద్ద మనిషి ప్రతిపక్ష నేత ఈ పోతిరెడ్డి పాడు గురించి గాని, ఈ 102, 112 టియంసీల గురించి గాని, గతంలో తాను పునాది రాళ్లు ఎందుకు వేశాడో గాని, ఈ రోజు పోతిరెడ్డి పాడ్ గురించి అఖిల పక్షం సమావేశంలో ఏర్పాటు చేసి, నిర్ణయాలు తీసుకునే దానికి తెలుగు గంగకు ఏ రకంగా నీళ్లు ఇస్తామని కాలువలు త్రవ్వారో చెప్పాల్సిన అవసరం కూడా వుందనే విషయాన్ని, వారి నాయకుడు మొదట ప్రస్తావిస్తే, తర్వాత మేము సమాధానాలు చెబుతాము. ఒక వైపు తీసుకొని పోతున్నామనే ఆరోపణ, మరొక వైపు కావాలని డిమాండ్, ఇంకొక్క వైపు అనంతపురమునకు ఇంకా ఎప్పుడు తీసుకొని వస్తారనే డిమాండ్. ఈ రకమైన విభిన్న కోణాల నుంచి అసలు సమస్య పార్టీ పరంగా ఏమి చెప్పాలని అనుకున్నారో, ఈ రోజైనా చెప్పండని, నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సార్, ముఖ్య మంత్రి గారు ఏమో, అనంతపురమునకు టెండర్ ఇస్తున్నాము. దాని విషయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని చెప్పమంటాను. వారు ఏదైనా చెబుతారని ఎదురూ చూశాము. కనీసం అనంతపురం జిల్లా వాస్తవ పరిస్థితులను కూడా దృష్టిలో పెట్టుకోకుండా, ముఖ్య మంత్రి గారు చెప్పిన దానికి సమాధానం చెప్పే ఆలోచన చేయకుండా, కేవలం రాజకీయంగా దానికి బురద చల్లే కార్యక్రమం చేస్తే ఎట్లా? మేము సూటిగా అడిగాం. ముఖ్య మంత్రి గారు ఏమి అన్నారు? అనంతపురం జిల్లాకు 10 టియంసీలు ఇస్తున్నామని అన్నారు. నేను వారిని తప్పు పట్టడం లేదు. వారి అధికారులు చెప్పిన సమాచారాన్ని బట్టి వారు చెబుతారు. వాస్తవంగా అక్కడ ఏమి జరుగుతుంది సార్, ఆ రోజు చంద్రాబాబు నాయుడు గారు 5 టియంసీల నీటిని కేటాయిస్తూ, జీఓ ఇచ్చారు. అదే జీఓను రెఫర్ చేస్తూ, ముఖ్య మంత్రి గారు 10 టియంసీలు చేశారు. కాని, అక్కడ జరుగుతున్నదేమిటీ సార్? నందమూరి తారక రామారావు గారు మొట్ట మొదట దీని మీద చరిత్రను సృష్టించారు. తుంగభద్ర డ్యామ్‌లో అదనపు నీటిని హై లెవల్ కెనాల్‌కు నీళ్లు రావాలని అనుకున్నప్పుడు, ఇతర సిస్టమ్స్ నుంచి డైవర్షన్ చేయవచ్చునని, శ్రీ రామ కృష్ణ గారు మనకు బోర్డు తీర్మానంలో వున్నాయని చూపించిన తర్వాత, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఒత్తిడి తీసుకొని వచ్చి, తుంగభద్ర బోర్డులో మేము ఇతర రాష్ట్రాల వాటాలో ఇతర సిస్టమ్స్ నుంచి డైవర్షన్ చేసి, అనంతపురం జిల్లాకు ఇస్తున్నామంటే, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు, ఆ డ్యామ్‌లో వున్న నీటిని బట్టి 2 టియంసీలు, 3 టియంసీలు, 5 టియంసీలు ఇస్తున్నారు తప్ప, ఈ ప్రభుత్వాలు చేసినటువంటి ఘన కీర్తులు ఏమి లేవు. ఆ 10 టియంసీల నీళ్లు మాకు రావాలంటే, కాలువలు వెడల్పు కావాలి. మా దుస్థితి ఒకసారి చెబుతాను. 108 కిలో మీటర్ల కాలువ కెనాల్ కర్ణాటకలో రావాలి. ఆ తర్వాత 100 కిలో మీటర్లు మాకు రావాలి. కాలువ క్యారీయింగ్ కెపాసిటీ ఏమి లేదు. దాన్ని వెడల్పు చేయలేదు. నీళ్లు వచ్చాయని అంటే ఎట్లా నమ్మమంటారు? అదనంగా డైవర్షన్ ఎప్పుడు జరుగుతూనే వుంది. ఇంకా ఈ ప్రభుత్వం ఘన కీర్తి చెప్పాలంటే, మధ్యలో నుంచి మా దివాకర్ రెడ్డి గారి నుంచి క్రింద కెనాల్ వైడనింగ్ మోడర్నయిజేషన్, నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు అని పెద్దలు అంటే, ఇప్పుడు నీరు పవర్ ఎరుగు అన్నట్లు అయింది. అధికారంలో వున్న పులివెందల వైపు కెనాల్ మోడ్రనైజేషన్ అయిపోయింది. అనంతపురం నుంచి అధికారంలో వున్న దివాకర్ రెడ్డి నియోజక వర్గంలో రూ.300 కోట్లతో మోడ్రనైజేషన్ అయింది. కాని, అనంతపురం నుంచి బళ్లారి వైపునకు కెనాల్ మోడ్రనైజేషన్ ఎప్పటికి కాదు. మేము ఒత్తిడి తీసుకొని వస్తే, చివరకు పిలిచారు. అది దాని చరిత్ర ఏమంటే, 6,7 ఏళ్లు అంటే సార్, దానికి బడ్జెటులో కేటాయింపులు ఎంతంటే రూ.25 కోట్లు కేటాయించి, రూ. 500 కోట్లకు టెండర్లను పిలిచి ఎవరిని దగా చేయాలని అనుకుంటున్నారు? ఇవి రాజకీయ టెండర్లు తప్ప, ఏ రకమైనటువంటి చిత్త శుద్ధితో చేసినవి కాదని నేను చెబుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః గతంలో ఆ ప్రభుత్వం 5 టియంసీలకు డైవర్షన్ స్కీమ్‌కు ఒప్పుకున్న మాట వాస్తవమే. అయితే అది ఎప్పుడూ కూడా 2 టియంసీలో, 3 టియంసీలో వచ్చాయి. తప్ప, అంత కంటే ఎప్పుడు రాలేదు. ఇప్పుడు కూడా మా ముఖ్య మంత్రి గారు రాజ శేఖర రెడ్డి గారు 10 టియంసీల డైవర్షన్ ఇచ్చినటువంటి మాట వాస్తవం.
మ.1.10

కేశవ్ గారు చెప్పినట్లుగా బళ్లారి ప్రాంతంలో కెనాల్ వైడనింగ్ కాలేదు. కర్నాటక ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు స్వయంగా మూడు సార్లు ఫోన్ చేసినా ఆ ప్రభుత్వం నుండి సరైన సమాధానం రాలేదు. చివరకు కర్నాటక గవర్నమెంట్ మీటింగ్ ఏర్పాటు చేయడానికి కూడా సుముఖత చూపించలేదు. ముఖ్యమంత్రిగారు, మేము, కేశవ్ కూడా కెనాల్ వైడనింగ్‌కు రెండు, మూడు సార్లు ప్రయత్నం చేశాం. కడకు కర్నాటక గవర్నమెంట్ ఒక్క రాగి పైసా కూడా పెట్టనవసరం లేదని, ప్రతీ పైసా మన ప్రభుత్వమే ఖర్చు పెడుతుందని, వారు పర్మిషన్ ఇస్తే చాలని కూడా మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయినా అక్కడి రాజకీయ కారణాల వల్ల వారు పర్మిషన్ ఇవ్వలేదు. ఈ రోజు కాకపోతే రేపయినా వారు దయ తలచరా అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాలో మోడ్రనైజేషన్ చేయడానికి టెండర్లు పిలవడం జరిగింది. కేశవ్ గారు డబ్బు లేక టెండర్లు పిలవడం లేదంటున్నారు. ఈ రోజున వేల, కోట్ల రూపాయలతో టెండర్లను పిలుస్తున్నాం. ప్రతీ ప్రాజెక్టుకు వేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించాము. ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాటను, ప్రతీ వాగ్దానాన్ని మేము నెరవేర్చుచున్నాం. మేము చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు చెపితే మేము ఏ పనినైనా చేస్తాం. కాని మేము వారి గవర్నమెంట్‌లో లాఠీ దెబ్బలు తిన్నాము. పోలీసులతో ఈడ్చి, ఈడ్చి కొట్టించారు. కేటాయింపులు లేవని వారు అనడం సరైన మాట కాదు. మీరు పనులు చేయగలిగితే ఏ విధంగా అయినా నిధులను ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, అనంతపురం జిల్లా గురించి కేశవ్ గారు చాలా బాగా డిమాండ్ చేస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పొన్నాల లక్ష్మయ్య గారికి ఏమీ తెలియదని అన్నారు)

అధ్యక్షా, వారికి తెలిసి మాట్లాడుతున్నారో, తెలియక రాజకీయం చేస్తున్నారో ప్రజలు బాగా చూస్తున్నారు. నేను ఎప్పుడూ కరెక్టే చెపుతాను. వారికే అబద్దాలు చెప్పే అలవాటు ఉంది. మమ్మల్ని రెచ్చగొట్టడం మంచిది కాదు. వారు అనంతపురానికి నీరు కావాలని చాలా బాగా మాట్లాడుతున్నారు. వారు 5 టిఎంసిల నీటి విడుదల గురించి జి.ఓ. ఇచ్చారని చెపుతున్నారు. దాన్ని మేము కాదనడం లేదు. కాని వాటి ద్వారా ఎంత నీటిని సరఫరా చేయగలిగారని ప్రశ్న వేస్తే దానికి సమాధానం ఉండదు. ఈ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం జిల్లాను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని, 10 టీఎంసిల నీటిని ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకొని, జి.ఓ. ను కూడా ఇవ్వడం జరిగింది. పోతిరెడ్డిపాడు ద్వారా 112 టీఎంసిల నీటిని సరఫరా చేసే ప్రక్రియ, మరొకవైపు ఎస్ఆర్‌బీసీకి, తెలుగు గంగకు, వారు పునాది రాళ్లు వేసిన హెచ్ఎన్ఎస్ఎస్‌కి (హంద్రీ-నీవా సుజల స్రవంతి) , అనంతపురానికి ఈ కార్యక్రమం తీసుకుంటే దాని గురించి వారు మాట్లాడడం లేదు. అనంతపురానికి 10 టీఎంసిల నీటిని కేటాయించాలన్నది ఈ ప్రభుత్వ నిర్ణయమే కాకుండా, ఈ ప్రభుత్వం మాత్రమే కర్నాటక ప్రభుత్వంతో పలు దఫాలుగా చర్చలు సాగించింది. ఇది అంతర్ రాష్ట్రాల జల వివాదంలో ఉన్నదనే సంగతి వారికి తెలవనిది కాదు. వారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో

ఉండి తుంగభద్ర నుండి శాశ్వత ప్రాతిపదికన అనంతపురానికి నీటి సరఫరా చేయగలిగారా సెలవిమ్మని వారిని నేను కోరుతున్నాను. డిమాండ్ చేస్తున్నాను. ఒకవైపు కర్నాటక ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి, మొత్తం డబ్బు ఆంధ్రరాష్ట్రం ఖర్చు పెడుతుంది అని చెప్పిన తర్వాత కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. అప్పుడు ఈ ప్రభుత్వం మన పోర్ట్‌లో ఆధునికీకరణకు స్వీకారం చుట్టింది. వారు దీనిని ఆరోపించడం సమంజసం కాదు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, అన్ని ప్రాంతాలలో సాగునీటి ప్రాంతాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నాం. దేవేందర్‌గౌడ్‌గారు ఇంటర్ బేసిన్ ట్రాన్స్‌ఫర్ గురించి మాట్లాడుతున్నారు. ఇంటర్ బేసిన్ ట్రాన్స్‌ఫర్ అనుమతితో తెలుగుగంగలో 5,40,000 ఎకరాల కోసం 20 సంవత్సరాల నుంచీ పని చేస్తున్న విషయం మీరు మరచిపోయారా? ఇటువంటి విషయాలు వారు సభలో ప్రస్తావించి సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రప్రభుత్వానికి ఏ విధంగా సహకరిస్తున్నారో హృదయం మీద చెయ్యి వేసుకొని ఒక్కసారి ఆలోచించమని వారిని కోరుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, కేశవ్ గారికి నిజంగా మనస్సాక్షి ఉందా లేదా అనే విషయం నాకు అర్థం కావడం లేదు. అతను తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు అయి ఉండొచ్చు కానీ, అనంతపురం జిల్లాకు సంబంధించి హంద్రీ నీవా సుజల స్రవంతి చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఈ కాల్వను కేవలం డ్రింకింగ్ వాటర్ కాల్వగా చేయాలని, ఇది ఇరిగేషన్ కాల్వకు అసలు ఫీజిబిలిటీ లేదని ఆయన అన్నారు. చాలా ఎక్కువ ఖర్చవుతుంది అని, దానిని ఇరిగేషన్ కాల్వగా రూపొందించకుండా, కేవలం 5 టీఎమ్సీలతో డ్రింకింగ్ వాటర్ కాల్వగా చేయాలని వారు అన్నారు. కేశవ్, నువ్వు తెలుగుదేశం పార్టీలో ఉన్నావు. కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి అక్కడ పెద్దగా లోకల్ స్టాండ్ లేదు. నీకు సమస్యలు ఎక్కువగా ఉంటాయి. నేను అర్థం చేసుకోగలను కానీ, కేశవ్ లాంటి మనస్సాక్షి ఉన్నవాడు, అనంతపురం జిల్లా వాడు అయివుండి తెలుగుదేశం పార్టీలో కంటిన్యూ కాకూడదు. మీ అదృష్టం బాగుండి కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి హంద్రీ నీవా సుజల స్రవంతికి 35 నుండి 45 టీఎమ్సీలను మేము అలొకేట్ చేశాము గానీ, దానికి సంబంధించిన పనులు జరిగాయి కానీ, అనంతపురం జిల్లా వాడిగా తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా మిమ్మల్ని మీరు ద్రోహం చేసుకోవడం తప్ప, మరొకటి కానే కాదు నాయనా. దేవేందర్ గౌడ్ గారూ, ఇంటర్ బేసిన్ ట్రాన్స్‌ఫర్ సెంటర్ అంటే, ఎక్కడెక్కడయితే సర్‌ప్లస్ వాటర్ ఒక నదిలో నుండి సముద్రంలోకి వృధాగా పోతూవుంటే, ఆ విధంగా సముద్రంలోకి పోవడం కంటే ఇంకొక బేసిన్‌లోకి పంపడం మంచిది. అవునా, కాదా? సముద్రంలోకి పోతున్న గోదావరి నీటిని నాగార్జున సాగర్ ఆయకట్టుకో, కృష్ణా డెల్టాకో మళ్లించడం తప్పా? అలాగే కృష్ణకు సంబంధించిన నీటిని పెన్నా బేసిన్‌కు మళ్లించడం తప్పా? అంతకు ముందున్న అలొకేషన్స్‌ను మేము ఏమీ ముట్టకోవడం లేదు. చంద్రబాబునాయుడు గారూ, 44,000 క్యూసెక్కులతో అంతకుముందు అలొకేటెడ్‌గా ఉన్న వాటర్ తప్ప, పెన్నా బేసిన్‌కు అడిషనల్‌గా తీసుకువెళ్లుతున్న ప్రతి నీటి చుక్క కూడా సర్‌ప్లస్ వాటరే. ఆ సర్‌ప్లస్ వాటర్ కోసం 44,000 క్యూసెక్కుల కెపాసిటి పెంచడం కొరకు పోతిరెడ్డిపాడును త్రవ్వడం విషయంలో చంద్రబాబు నాయుడుగారు అనుకూలమా, వ్యతిరేకమా క్లారిఫై చేయమని అడుగుతున్నాను. మీ పార్టీ నాయకునిగా.... బలరామ్ నిన్ను అడగలేదు. మీ పార్టీ నాయకుడిని అడిగాము. మీ పార్టీ స్టాండ్ చెప్పండి. 44,000 క్యూసెక్కుల సర్‌ప్లస్ వాటర్‌ను తీసుకుని వెళ్లడానికి గాను పోతిరెడ్డిపాడు ద్వారా సరఫరా చేయడానికి మీ స్టాండ్ ఏమిటో చెప్పండి. మీరు మాట మాట్లాడితే పోతిరెడ్డిపాడు, పులివెందుల అంటారు. మీరు భలే వాళ్లయ్యా ! మీరు తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? పులివెందులకు సంబంధించి మొత్తం ఆయకట్టు 1.30 లక్షల ఎకరాలు కూడా లేదు. ఆ 1.30 లక్షల ఎకరాలకు 10 టీఎంసిల నీళ్లు కావాలి. పోతిరెడ్డిపాడు నుండి 112 టీఎంసిల డైవర్షన్ ఉంటుంది. తెలుగుగంగకు నీరంతా ఇందులో నుంచే వెళ్లాలి.

మీరు తెలుగుగంగకు కూడా వ్యతిరేకమేనా? తెలుగుగంగకు పునాదిరాయి వేసింది ఎన్.టి.రామారావుగారు. పునాది రాయి వేసి ఆయన తెలుగుగంగ పనులు అక్కడో, ఇక్కడో కొంత చేశాడు కానీ పోతిరెడ్డిపాడును కావలసినంత వెడల్పు చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో పనులు చేయించాము. తెలుగుగంగకు సంబంధించిన కాల్వలు త్రవ్వారు. ఆ కాల్వల నుండి నీరు పోవాలంటే, పోతిరెడ్డిపాడు కాల్వలను వెడల్పు చేయాలి. కానీ ఎన్.టి.రామారావుగారు అది చేయలేదు. ఆ విధమైన ఆలోచనలను మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చేసి , కాంప్రహెన్సివ్‌గా ఏ మేరకైతే కావాలో అంతవరకు చేశాము. అందులో తప్పేమి ఉంది? దేవేందర్‌గౌడు గారూ, మీరు కూడా మమ్మల్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. పోతిరెడ్డిపాడు వెడల్పు చేసే విషయంలో మీ కంటే, కమ్యూనిష్టులకు మంచి అవగాహన ఉంది. మ.1.20

I think BJP also supported it. ఇందులో ఎక్కడా పొరపాట్లు జరగడం లేదండీ! ఏ ఒక్కరికి కాని, ఏ ఒక్క చోట కాని అన్యాయం జరగడం లేదు. గడిచిన 150 సంవత్సరాలుగా కృష్ణా డెల్టాకు నీళ్లు వస్తున్నాయి. ఆ కృష్ణా డెల్టాకు రావలసిన నీటిలో ఒక చుక్క తగ్గినా, 150 సంవత్సరాల నుండి అనుభవిస్తున్న వారికి బాధ ఉండదా? వారికి ఒక్క చుక్క నీరు అయినా ఖచ్చితంగా తగ్గడానికి వీల్లేదని చెపుతున్నాము. ఆ విధంగా కృష్ణా డెల్టాకు ఆల్టర్‌నేటివ్ సదుపాయం చేయగల్గితినే ఆ మేరకు పైన శ్రీశైలం దగ్గర నీటిని ఆపుకోవడానికో, శ్రీశైలం నుండి డైవర్ట్ చేసుకోవడానికో అవకాశం ఉంటుంది. అది కాకపోతే ఇది కాదు ఆటోమ్యాటిక్‌గా. అంతేగాని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాకు కావలసింది రాష్ట్ర మొత్తం ప్రయోజనాలు. నేను ఏదో ఒక్క పులివెందులకే ఛీఫ్ మినిస్టర్ అని మీరంటే, మీకు ఆలోచన ఉండి మాట్లాడుతున్నారో, రాజకీయం కోసం మాట్లాడుతున్నారో నాకు తెలియడం లేదు కాని, పులివెందులకు కూడా చేయాలి నేను. మంచో చెడో 1978 సంవత్సరం నుండి నేను ఎలక్షన్లో పోయినా పోకపోయినా అక్కడి ప్రజలు నాకు ఓట్లు వేస్తారు. 1978 నుండి ఇప్పటి వరకు అంటే గత 30 సంవత్సరాల నుండి నేను పులివెందులకు రిప్రజెంట్ చేస్తున్నాని చెప్పి, ఈ 30 సంవత్సరాల్లో అధిక కాలం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఆ negligence నుండి దాన్ని కాస్త బయట పడేస్తే గాని అభివృద్ధి చెందదు నాయనా. ఒక్క పులివెందులే కాదు, కడప జిల్లాకు చేస్తున్నా, అనంతపురం జిల్లాకు చేస్తున్నా, అంత కంటే ఎక్కువగా తెలంగాణకు చేస్తున్నాను నేను.....

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చెప్పండి సార్. ఇరిగేషన్‌లో 50 శాతం నిధుల్ని తెలంగాణలో ఖర్చు పెడుతున్నాము. కాదని చెప్పమనండి. మేం వచ్చిన తర్వాత గడిచిన నాలుగు సంవత్సరాల్లో 50,51 శాతం నిధుల్ని తెలంగాణ ప్రాంతంలో ఖర్చు పెడుతున్నామా లేదా? తెలంగాణ జనాభా ప్రకారం చూసుకుంటే, 40 శాతమే ఖర్చు పెట్టాలి కదా ! 52 శాతం ఖర్చు పెడుతున్నామే. తెలంగాణకు చేయడం లేదు, చేయడం లేదని ఎందుకు ఈరోజు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు? దయచేసి చేయవద్దండీ. తెలంగాణకు ఏం చేశాం, ఏం చేయలేదు, ఇరిగేషన్ కొరకు ఎంత డబ్బు ఖర్చు పెట్టాం, వివిధ డిపార్టుమెంట్లకు ఎంత ఖర్చు పెట్టాం అనేది లెక్కలు తీద్దామా? పోనీ మేం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో మేం ఖర్చు పెట్టిన దాని కన్నా అదనంగా మీరు తెలంగాణకు ఏమైనా ఖర్చు పెట్టారా? చెప్పండి. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజక్టు గురించి మీరు పరిపాలించిన తొమ్మిది సంవత్సరాల్లో ఎప్పుడైనా ఆలోచించారా? దాని గురించి ఎప్పుడైనా మాట్లాడారా? దేవేందర్ గౌడ్‌గారూ, మీరు ఎక్కడైనా ప్రయివేట్ సంభాషణల్లో మాట్లాడింది నేను బయట చెప్పకూడదు గాని, నిజంగా మీరు మీ పాద

యాత్ర మొదలు పెట్టడానికి ముందు కాని, తర్వాత కాని మీ మనస్సులో ఉన్న ఆలోచన -- ఈ గవర్నమెంటే గట్టిది, మొండి గవర్నమెంట్. ఇది ఏది చేయాలనుకుంటే అది చేస్తుంది , ప్రాణహిత -చేవెళ్ల ప్రాజక్టు చేయాలనుకుంటే కూడా ఈ గవర్నమెంట్ అయితేనే చేస్తుంది, మళ్లీ మా వాడు వస్తే చేసేది లేదు, చచ్చేది లేదు అనే ఆలోచన మీ మనస్సులో ఎక్కడో ఒక చోట ఉంటుంది.......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు బల్లలు చరిచారు)

మీ మనస్సులో అయినా ఉండే ఉంటుంది. అందుకనే మీరు పాదయాత్ర చేశారు. అందుకని మీ గవర్నమెంట్ ఉన్నప్పుడు మీ పార్టీకి చెందిన నాయకులు అడగలేదు.

(అంతరాయం )

ఎటూ జరగదు కాబట్టి. మా మీద ఒత్తిడి తీసుకుని వస్తే, మేము చేస్తామనే నమ్మకం మీకు ఉంది. ఆ నమ్మకానికి మేము కృతజ్ఞులం. తప్పకుండా అండీ ! మీరు అనుకున్న మేరకు ప్రాణహిత -చేవెళ్ల తప్పకుండా పూర్తి చేస్తాము. దీనికి సంబంధించి .......

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఇది ఇంటర్వెన్షనా , రిప్లయా?

(అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఓ.కే. ఓ.కే... ప్రాణహిత -చేవెళ్ల గురించి దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడినపుడు తిరిగి మాట్లాడుతాను. కాని అంతకంటే ముందు, పోతిరెడ్డిపాడును వెడల్పు చేసే విషయంలో చంద్రబాబునాయుడుగారూ, మీ పార్టీ స్టాండ్ చెప్పగల్గుతారా? అదొక్కటి చెప్పండి.

(కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ : దేవేందర్ గౌడ్‌గారూ మాట్లాడండి.

(అధికార పక్షం నుండి అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇంకొక చిన్న *విషయం. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇవ్వలేదని కేశవ్‌గారు అన్నారు. కాదండీ,* ఇచ్చినాము. ఈ సంవత్సరం ఇచ్చినాము, గత సంవత్సరం ఇచ్చినాము, అంతకు ముందు సంవత్సరం ఇచ్చినాము. పోయిన సంవత్సరం కూడా ఆరు టిఎంసిల పైనే నీళ్లు ఇచ్చినాము. ఈ సంవత్సరం కూడా 7.2 టిఎంసిల నీళ్లు ఇచ్చాము. అంటే మాకు ఉన్న అలొకేషన్‌లో తుంగభద్ర నుండి కె.సి. కెనాల్‌కు డ్రా చేసుకునే10 టిఎంసిలు కె.సి. కెనాల్‌కు కాకుండా, హెచ్‌ఎల్‌సి ద్వారా అనంతపురం జిల్లాకు ఇవ్వమని జి.ఓ. సారాంశం. కె.సి. కెనాల్‌కు కాని, లేకపోతే తుంగభద్ర నుండి మన డ్రాయల్స్ కాని, తుంగభద్ర సిల్టప్ అయింది కాబట్టి , తుంగభద్ర కెపాసిటీ తగ్గిపోయింది కాబట్టి, తుంగభద్రలో డ్రాయల్సే తగ్గిపోయాయి కాబట్టి, ఆ విధంగా తక్కువ డ్రాయల్స్ వచ్చాయి కాబట్టి 10 టిఎంసిల నీటిని మేము అలొకేట్ చేసినా కూడా, సిల్టప్ అయిపోయింది కాబట్టి ఆ 10 టిఎంసిలు వాళ్లు ఇవ్వలేక, ఆ ప్రో రేటా ప్రకారం 7.2 టిఎంసిల నీటిని ఈ సంవత్సరం కూడా ఇచ్చారు. ఆ 7.2 టిఎంసిల నీరు కూడా హై లెవల్ కెనాల్ ద్వారా అనంతపురం జిల్లాకు వచ్చింది. ఇంతకు ముందు రెండు, మూడు సంవత్సరాల్లో కూడా బాగానే ఇచ్చాము.

శ్రీ పి. కేశవ్ : ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు రెండు, మూడు విషయాలు ప్రస్థావన చేశారు. అయితే అనంతపురం జిల్లా ఇష్యూకు సంబంధించి కొంత స్పష్టత ఇచ్చిన తర్వాత, వారు కూడా తప్పకుండా మాట్లాడుతారు మీకేమి అనుమానం అక్కర్లేదు.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, 10 టిఎంసిల నీటిని ఇచ్చామని అంటే, 10 టిఎంసిలు ఇవ్వలేదు, మీరు తప్పు చేస్తున్నారని అనడం లేదు, మీ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని చెపుతున్నారని చెప్పాను తప్ప, నీళ్లు ఇవ్వలేదని నేను చెప్పడం లేదు. నేను రికార్డులను సరి చేస్తున్నాను. రెండవది ఏమిటంటే, దురదృష్టం ఏమిటంటే, ఇరిగేషన్ మినిస్టర్‌ను రిప్లయ్ ఇవ్వమన్నారు. ముఖ్యమంత్రిగారైనా రెండు, మూడు ముక్కలు చెప్పగలిగారు కాని, ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఆవు మీద వ్యాసం చెప్పారు. " రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం........ "అంటూ మాట్లాడారు. అనంతపురం జిల్లాకు 5 టిఎంసిలు ఇచ్చారా, 10 టిఎంసిలు ఇచ్చారా అంటే, ఆయన ఆవు మీద వ్యాసం వ్రాసినట్లు చెప్పారు. ఖచ్చితంగా నేను మన:సాక్షిగా నమ్ముతున్నాను సార్. అనంతపురం జిల్లా పట్ల మా ఇరిగేషన్ మంత్రిగారికి పూర్తి అవగాహన ఉందా లేదా అనే అనుమానం మాకు ఉంది. ఆయన ఆవు మీద వ్యాసం వ్రాసి ఆయన తప్పుకున్నారు. ఇక వ్యవసాయ శాఖ మంత్రిగారు జిల్లాలో అయినా, ఇక్కడ అయినా హెచ్ఎల్‌సి అన్న పదం పొరపాటునైనా మాట్లాడరు. దివాకర్‌రెడ్డిగారు హెచ్ఎల్‌సి విషయం ఎక్కడ నుండి మాట్లాడుతారు? ఆంధ్ర ప్రాంతంలో ఆయన నియోజకవర్గంలోకి నీళ్లు వచ్చేటటువంటి ప్రయత్నం చేసుకుంటారు తప్ప ఇంకొక ముక్క ఆయన మాట్లాడరు అధ్యక్షా. మేము ఎగువ భాగంలో ఉన్నాం, మా కష్టాలు, ఇబ్బందులు వారికి తెలియవు. వాళ్లకేమో బ్యాలన్సింగు రిజర్వాయర్లు ఉన్నాయి, తాడిపత్రికైనా, ఎక్కడికైనా నీళ్లు తీసుకునిపోతాయి అవి. మేము ఒక్కటే చెప్పాం సార్. ఎక్కడైనా హెడ్ లెవల్‌లో మోడ్రనైజ్ చేయడం చూశాము. ఇక్కడ మాత్రం ముఖ్యమంత్రిగారు ఉన్నారని అనంతపురం నుండి పులివెందుల కెనాల్ మోడ్రనైజ్ చేశారు. దివాకర్ రెడ్డిగారు ఉన్నారని అనంతపురం నుండి తాడిపత్రికి 300,400 కోట్ల రూ.లతో మోడ్రనైజ్ చేస్తారు. కాని పై నుండి మోడ్రనైజేషన్ కాలేదు. దీనికి మంత్రిగారు చెప్పేది పలు దఫాలుగా చర్చించామని. ఏ రోజున ఏ ఒక్కరితో మీరు చర్చించారు సార్ ? నాలుగు సంవత్సరాలు పాటు మీరు ఇక్కడ అధికారంలో ఉండి, పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ కూడా అధికారంలో ఉన్న రోజు మీరు ఎన్నిసార్లు ముఖ్యమంత్రులతో చర్చించారు? ఏ రోజు ఇది అజెండాలో ఉంది? దాని మినిట్స్ మీరు ఒకసారి సభ ముందు ప్రవేశపెట్టమని అడుగుతున్నాను. రాజకీయ ప్రయోజనాలు తప్ప అనంతపురం జిల్లా ప్రయోజనాల గురించి ఈ ప్రభుత్వం సక్రమంగా స్పందించలేదు. కర్ణాటక ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని రాలేదు. గతంలో ఏమి చేశారని అడిగారు. గతంలో తుంగభద్ర బోర్డుని మోడ్రనైజేషన్ కొరకు సర్వేను ఒప్పించింది తెలుగుదేశం ప్రభుత్వం. ఆ రోజు చంద్రబాబునాయుడుగారు లెటర్ వ్రాసి తుంగభద్ర బోర్డుతో మాట్లాడి, కర్ణాటకతో మాట్లాడిన తర్వాత .........

(అంతరాయం)

సార్, ఇవన్నీ గవర్నమెంట్ రికార్డుల్లో ఉన్నాయి. నేనేమి లేనివి చెప్పడం లేదు. ముఖ్యమంత్రిగారు అయిదారు టిఎంసిలు ఇచ్చామన్నారు. అవి కొత్తగా వచ్చినవి కాదు. నందమూరి తారక రామారావుగారు శివరామకృష్ణయ్యగారు ఇచ్చిన ఆలోచనను పురస్కరించుకుని 1994 నుండి కూడా తుంగభద్రలో ఉన్న నీటి లభ్యతను బట్టి 3 టిఎంసిలా, 5 టిఎంసిల నీళ్లా అని 1994లోనే మేము తెచ్చుకున్నాము. మేము అడిగేది 10 టిఎంసిలు.

కాబట్టి దాని కోసం మా కాల్వలు వెడల్పు చేయండి, తద్వారా సకాలంలో నీళ్లు వచ్చే పరిస్థితులు కల్పించమని డిమాండ్ చేస్తున్నాము.

సార్, దివాకర్‌రెడ్డిగారికి ముఖ్యమంత్రి మీద ఎంత కోపమంటే, బోడి పాదయాత్ర అన్నారు సార్. మరి ముఖ్యమంత్రిగారి పాదయాత్ర గురించి వారి మనసులో ఉన్న అక్కసు కొద్దీ అలా మాట్లాడినా, ఈవేళ మా అనంతపురం జిల్లా రైతాంగాన్ని అవమానం చేసినట్లు మాట్లాడటం ఎంతవరకు న్యాయం సార్?

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఇందాక మాట్లాడుతూ, నన్ను కాంగ్రెస్‌లో చేరమంటున్నారు. ఎందుకు చేరాలి సార్? అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని సీట్లల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి , జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు కొడితే, ఇంకా ఏ ముఖం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీలో చేరాలి సార్?

మ . 1 . 30

అనంతపూర్ జిల్లా లో ఇంకొకటి సార్ . దైవసాక్షిగా చెబుతున్నాను . ఈ రోజు కాంగ్రెస్‌నుండి నాయకులు మా దగ్గరకు వస్తున్నారు తప్ప, తెలుగుదేశం నుండి వెళ్లేపోయే ప్రసక్తి లేదు . అనంతపూర్ జిల్లా రైతాంగం ...........

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పాపం కేశవ్‌గారు చాలా ఆందోళనాపూరితంగా ఉన్నారు . సహజమే . ఎందుకంటే వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చినవారికి ఆవేదన ఉంటుంది . నాకు తెలుసు . కానీ వారి సమస్యల పరిష్కారం మీద చర్చగానీ, డిమాండ్‌గానీ పెట్టకముందు దేవేందర్‌గౌడ్‌గారు ఇంటర్‌బేసిన్ ట్రాన్స్‌ఫర్ ఏవిధంగా చేస్తారు అన్నారు . మొదట ప్రభుత్వం 10 టిఎంసి నీళ్లు కేటాయించినప్పటికీ ఇది తీసుకుపోవాలనసే ఉద్దేశ్యంతో గత రెండు మూడు సంవత్సరాల నుండి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 6 నుండి 7 టిఎంసి పై చిలుకు సరఫరా చేస్తున్నప్పటికీ ఈ రోజు ఈమాట మాట్లాడుతున్నారంటే, మొదలు మీ పార్టీలో మీ నాయకుడిని ఆ మాట విత్‌డ్రా చేసుకోమని చెప్పండి . ఆ మాట విత్‌డ్రా చేసుకోకపోతే ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్‌బిసి, తెలుగుగంగకు గానీ ప్రత్యేకంగా 10 టిఎంసి ఏ రకంగా తీసుకుని పోవాలని చెబుతున్నారో చెప్పమనండి . మిగతా విషయాలు స్పష్టంగా చెబుతాను .

శ్రీ పి . కేశవ్ : రెండూ కూడా కృష్ణా బేసిన్‌లోనే ఉన్నాయి . ఇరిగేషన్ శాఖ మంత్రిగారు ఎంత అమాయకంగా మాట్లాడుతారు సార్ .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మిత్రులు కేశవ్‌గారు చాలా విషయాలు మాట్లాడారు . హెచ్ఎల్‌సి గురించి, దివాకర రెడ్డిగారి నియోజకవర్గం గురించి అక్కడ కడప గురించి ముఖ్యమంత్రిగారు పట్టించుకుంటారు . అతనికి విశాలమైన దృక్పథం ఉంది కాబట్టి జిల్లా అంతా బాగా చూసుకుంటున్నారు . 9 సంవత్సరాలలో మాకు 35 లక్షల ఎకరాల భూమి ఉంటే మొత్తం ఆ భూమికి నీళ్లు తెచ్చే పరిస్థితి చేశారు . వ్యంగ్యం ఏమీ లేదు . నువ్వు చేశావు . మా జిల్లాలో అసలేమీ సమస్యలు లేవు . ఎందుకంటే జిల్లా మొత్తం అతను బాగా చూసుకుంటున్నాడు కాబట్టి ఏమీ

సమస్యలు లేవు . హంద్రీ నీవాకు మూడుసార్లు 96 పార్లమెంటు ఎలక్షను, 98 పార్లమెంటు ఎలక్షను ముందు, 99 అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లకు ముందు మూడుసార్లు పునాదిరాళ్లు వేశారు . భూమి పూజచేశారు . ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, 40 టిఎంసి అనుకున్నదానిని 5 టిఎంసిలకు కుదించిచేశారు . అది తప్పు ఇది సరైనది కాదు ఇది సరైనది కాదు అని ముఖ్యమంత్రికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి మా అనంతపూర్ ఎంపి వెంకట్రామి రెడ్డి పోతే అతని అంగీపట్టి చింపి కూడా పంపించారు . చాలాబాగా చేశారు . ఎక్కడా ఏమీ లేదు . అవన్నీ చేశారు కాబట్టే చేయాల్సిన అవసరం ఏమిటి ? అన్నీ చేశావుకదా ఎందుకు ? అవసరమే లేదు . ఎందుకడుగుతావు ? అతను చెబుతున్న గొప్పలు మొన్న జడ్‌పి ఎలక్షన్లు జరిగితే మూడు మండలాలు ఉంటే మూడు మండలాల్లో అతనే గెలిచాడు . మేము మొత్తం ఓడిపోయాము సార్, కదా కేశవ్, విషయం ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు ఒకటి అడిగారు . కేశవ్‌ను అడ్డం పెట్టుకుని తెలివిగా తప్పించుకునే ప్రయత్నం చంద్రబాబు నాయుడుగారు దయచేసి చేయవద్దండీ . ఈ రోజు మిమ్ములను కూడా నిందించడంలేదు . ప్రతి ఒక్కరికీ ఒక టైం వస్తుంది ఏ పని ఎవరు చేయాలనేది భగవంతుడు కూడా రాసి ఉంటాడు . ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే అవకాశం గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికి ఇచ్చినారు . భగవంతుడు మీకు ఇవ్వలేదు . దేవుడు మీకు అంత అవకాశాలు ఎందుకు ఇవ్వలేదో మేము కూడా ఇదవుతున్నాము . ఆ ఆలోచన మీకు ఇవ్వలేదు . అవకాశం ఇవ్వలేదు . మిమ్ములను తప్పు పట్టడం లేదు . ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా, ఈ దేశంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీకి మించిన నాయకులు ఎవరూ లేరు . అంత నాయకులు అని చెప్పుకునేవాళ్లు లేరు . ఆమె మెదక్ ఎంపిగా ఉన్నపుడు ఎంత డెవలప్ చేశారు ? కొంతమంది రాజకీయాలలో చరిత్రకారులు ఉంటారు . కొంతమంది చరిత్రహీనులు ఉంటారు . ఆయన రిప్రజెంట్ చేస్తున్న కానిస్టిట్యుయెన్సీకి చేసుకోకపోతే ఎట్లా ? మీ జిల్లా మంత్రిగా వున్నాను . మొదటి ఆలోచన నా కానిస్టిట్యుయెన్సీకే వస్తుంది . కొంతమంది చరిత్రహీనులు రెండు మూడు టెరమ్స్ పెద్దపెద్ద పదవులలో ఉన్నవాళ్ల నియోజకవర్గంలో ఏమీ కనిపించదు . నేను అడిగేది , కేశవ్‌ను అడ్డం పెట్టుకుని అతని తెలివితేటలు ఇక్కడ ప్రదర్శించి టైం వేస్ట్ చేసేదానికి కాదు . ముఖ్యమంత్రిగారు ఒకటి అడిగారు . పోతిరెడ్డిపాడు వెడల్పు చేయడాని మీరు సమర్థిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా స్ట్రెయిట్‌గా చెప్పండి . కుడి ఎడమలలో ఏమన్నా నొక్కుతున్నారా ఏమన్నా అడకత్తెరలో వేసి లాగుతున్నారా ? దయచేసి చెప్పండి .

( అంతరాయం )

ఛైర్మన్ : కేశవ్‌గారూ, మీకు చాలా సమయం ఇచ్చాను . I have given you ample time. I am sorry. నేను మీకు ఇచ్చాను, మీరు మాట్లాడారు .

శ్రీ పి . కేశవ్ : ఇవ్వండి సార్ .

ఛైర్మన్ : మీరు చాలాసేపు మాట్లాడారు . ప్లీజ్, కూర్చోండి .

శ్రీ పి . కేశవ్ : ఇవ్వండి సార్ .

ఛైర్మన్ ః మీపార్టీ డెప్యూటీ లీడర్ మాట్లాడుతున్నారు . మీరు కూర్చోండి . దయచేసి కూర్చోండి . కేశవ్‌గారూ, మీకు చాలా టైం ఇచ్చాను .

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (అద్దంకి)ః సార్, నా పేరు తీసుకున్నారు . దానిపై క్లారిటీ కావాలి సార్ . నాకు ఇవ్వండి . నా పేరు తీసుకున్నారు సార్ .

ఛైర్మన్ ః దేవేందర్ గౌడ్‌గారూ, మాట్లాడండి .

శ్రీ పి . కేశవ్ ః గవర్నమెంట్‌కు, రఘువీరా రెడ్డిగారికి ఎందుకు అంత భయం ?

( టిడిపి నుండి అంతరాయం )

ఛైర్మన్ ః కేశవ్‌గారూ, మీరు కూర్చోండి .

శ్రీ పి . కేశవ్ ః కాలువలు వస్తే మీకు మేఘమధనం ఆగిపోతుంది .

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి ః నా పేరు తీసుకున్నారు . సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది . మా లీడర్ మాట్లాడిన తరువాత ఇవ్వండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారి ఆందోళన చూశారు . ఆయన అపోజిషన్ లీడర్‌గా ఉన్నపుడు తెలుగుదేశంపార్టీలో తెలుగుగంగ ప్రారంభించినపుడు , చాలా స్పష్టంగా మనకు సర్‌ప్లస్ వాటర్ ఉంది . ఈ జలాలు సముద్రంలోకి పోతున్నదానికి , సర్‌ప్లస్ వాటర్ మనహక్కు . తెలుగుగంగ ప్రారంభిస్తామని అంటే అది కూడా ప్రధానమంత్రి ఇందిరాగాంధీగారు, ఎన్‌టి రామారావుగారు, తమిళనాడులో ఎంజిఆర్‌గారు , కర్ణాటక ముఖ్యమంత్రి వాళ్లందరి సమక్షంలో ఫౌండేషన్ వేశారు . ఇదే ముఖ్యమంత్రి అధికారంలో లేనపుడు, మాకు సర్‌ప్లస్ వాటర్ కాదు, నికరజలాలు కావాలని అనునిత్యం రాజకీయ సమస్య చేశారు . నీరు అనేది ఇంతకుముందు మిత్రులంతా చెప్పినట్లు చాలా జటిలమైన సమస్య . ఆ రోజు ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నాము . గోదావరి జలాలు ఏ విధంగా ఉపయోగించాలో, ప్రాజెక్టువారీగా ఎలొకేషన్ చాలా స్పష్టంగా ఆరోజు మేము డిసైడ్ చేశాము . గోదావరివాటర్ యుటిలైజేషన్ అధారిటి పెట్టాము . ఈ రోజు రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతున్నారు . ముఖ్యమంత్రిగా ఉంటే ఆయన కానిస్టిట్యుయెన్సీకి, ఇడుపుల పాయకు పనులుచేసుకోరా అంటున్నారు .

మ.1.40

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు నేను చేసుకోకూడదా అని. నేను అడుగుతున్నాను, ఇడుపుల పాయకు, పులివెందులకు రు.8000 కోట్లు ఖర్చు పెట్టారే, అదే అనంతపురం జిల్లాకు మొత్తం ఎంత ఖర్చు పెట్టారో చెప్పే ధైర్యం వుందా అని అడుగుతున్నాను. బడ్జెట్‌లో పెట్టలేదు. బడ్జెట్‌లో పెట్టకుండా, రు.8000 కోట్లు పెట్టి అన్ని పనులూ చేసుకుంటూ పోతున్నారు. ఇంకొక ప్రక్కన రు.3400 కోట్లు ఖర్చు పెట్టి లిఫ్ట్ ఇరిగేషన్ కాని డ్రిప్ ఇరిగేషన్ కాని చేస్తున్నారు.

మా కుప్పం నియోజకవర్గంలో ఎటువంటి డిస్ప్యూట్ లేదు, 25 కోట్లు ఖర్చు పెడితే పాలారులో ఒక మైనర్ ఇరిగేషన్ స్కీమ్ వస్తుంది, సుప్రీం కోర్టు కూడా డిసైడ్ చేస్తే, మనకు హక్కు వుందని చెప్పిన తరువాత తమిళనాడులో మీ పార్ట్నర్ అయిన డిఎంకె గవర్నమెంట్కు భయపడి ఆ ప్రాజక్టును నిలిపివేసి తిరిగి మమ్మల్ని బ్లేమ్ చేసే పరిస్థితి వుంది. ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. కృష్ణా జిల్లా, ప్రకాశం, గుంటూరు, నల్గొండ, మహబూబ్నగర్, ఖమ్మం – ఇట్లా అన్ని జిల్లాలలో ఆందోళన వుంది. వారికి నికర జలాలు పోతూ వుంటే, అటువంటి వారికి సర్ప్లస్ వాటర్ ఇస్తామని అంటారు. ఇంకొక ప్రక్క వారికి గ్రావిటీతో నీరు పోతూ వుంటే వారికి లిఫ్ట్తో ఇస్తామని అంటారు. దుమ్ముగూడెం నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని అంటారు. అక్కడ వారికి అనుమానం, ఆ నీటిని తీసుకుపోతే మేము ఏమవుతామని అంటున్నారు. మీకు ఒక ప్రయారిటైజేషన్ లేదు. మీకు కావలసింది ఇడుపులపాయ కావాలి, మీ ఆస్థుల విలువలు పెంచుకోవాలి, పులివెందులకు చేసుకోవాలి. ఆ దురుద్దేశ్యంతో చేస్తున్నారు కాబట్టే ఈ రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాలు వస్తున్నాయి, సమస్యలు వస్తున్నాయి. అక్కడ కూడా కాంట్రాక్టులు వస్తున్నాయి.

ఇది ఒక జటిలమైన సమస్య. ఇదే హౌజ్లో ఆ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పారు. వంశధార, పోలవరం గురించి చెప్పారు. అప్పుడు మేము ఒకటే చెప్పాము. సమగ్రమైన జల విధానాన్ని తీసుకురండి, ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి, అందరమూ కలసి డిస్కస్ చేద్దామని అంటే ఒక్క పోతిరెడ్డిపాడు గురించి చెప్పండంటే, మేము రాష్ట్రం మొత్తం సమగ్రంగా వుండాలి, అందరూ ఆనందంగా వుండాలని కోరుకుంటున్నామని చెప్పాము. మీరు కోరుకునేది పులివెందుల, ఇడుపులపాయ, మీ ఆస్థులను పెంచుకోవాలని. ఈ రోజు కడపలో ఏమైనా చేసారా ? కోడూరు, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి, రాజంపేట ప్రాంతాలలో ఏమి చేశారయ్యా మీరు ? ఎంతసేపు మాట్లాడినా పులివెందుల, ఇడుపులపాయ తప్ప మరొకటి మాట్లాడడం లేదు.

నేను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది, స్పష్టంగా ఒక సమగ్రమైన జల విధానాన్ని తీసుకురండి, చర్చిద్దాము. మీరొచ్చి 4 సంవత్సరాలైంది. అందుకే మీరు చేసిన పనుల వల్ల ఈ రాష్ట్రం మొత్తం తగలబడే పరిస్థితి వచ్చింది. దానికి నిరసనగానే మేము ఈ అవిశ్వాశ తీర్మానాన్ని ప్రవేశపెట్టామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సర్, మా దురదృష్టమో, లేక ప్రజలకు కొన్ని వాస్తువాలు చెబుతూ వుంటే వినడానికి అవకాశాలు లేకపోవడమో కాని, నేను మాట్లాడుతూ వుంటే 20 నిమిషాలు మాట్లాడితే 2 గంటలు ఇంటరప్షన్స్. నేను చెప్పవలసిన విషయాలు చాలా వున్నాయి, ప్రభుత్వం చేస్తున్న విన్యాసాలు చాలా వున్నాయి. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారూ మాట్లాడుతూ,

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సర్, ఒక్క నిమిషం .

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సర్, ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు ఏమి మాట్లాడారో, ఇరిగేషన్ మంత్రి గారు ఏమి మాట్లాడారో, ఇక్కడున్న వారికందరికీ తెలుసు, ఇక్కడున్న వారెవరూ చిన్న పిల్లలు కాదు. బయట వున్న ప్రజానీకం చూస్తున్నారు. నేను ఒక్క విషయం అడగదలచుకున్నాను. మొత్తం కృష్ణా డెల్టా అంతా 35 లక్షల ఎకరాలు వుంది. నాగార్జునసాగర్కు ....

( శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిచే అంతరాయం )

ఇట్లా అయితే మీ ఇష్టం సర్. ఈ విధంగా ఒక స్పీకర్‌కు 5 నిమిషాలు మాట్లాడగానే 20 మంది అడ్డం పడితే ఎట్లా ? మాకు కూడా ఫ్లో ఆఫ్ థాట్స్ వుంటాయి కదా. ముఖ్యమంత్రి గారిని నేను ఒకటే అడుగుతున్నాను. దుమ్ముగూడెం టెయిల్ పాండ్ యొక్క టెండర్లను పిలుస్తున్నారు. గోదావరి నీటిని తీసుకువస్తున్నారు.

( శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిచే తిరిగి అంతరాయం )

మీకు నమస్కారం . ఇప్పటికి 20 సార్లు లేచి 20 సార్లు కూర్చున్నాను. నాకు ఒక ఆలోచన వుంది, దానిని మీ ముందర పెట్టదలచుకున్నాను. వారు మాట్లాడేటపుడు నేను డిస్టర్బ్ చేయలేదు. అన్నీ వ్రాసుకున్నాను. నాకు చాతనైంది మాట్లాడతానని చెప్పాను. ఇప్పుడు ఇట్లా 10 నిమిషాలకొకసారి ఇట్లా అడ్డు తగులుతూ వుంటే ఎట్లా ?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సర్ నేను బయటనుంచి ఇప్పుడే వచ్చాను. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతూ వుంటే వచ్చాను. పాలారు ప్రాజెక్ట్‌ను మేము సక్రమంగా చేయలేదని చెబుతున్నారు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి, రు.30 కోట్లు, రు. 40 కోట్లు ఖర్చుతో పాలారు ప్రాంతం వద్ద ఒక ఆయకట్టు కట్టవచ్చు, 8 నుంచి 9000 ఎకరాలు సాగులోకి తీసుకురావచ్చునని ఆయనకు తెలియలేదా ? సొంత అసెంబ్లీ సెగ్మెంట్‌లో కనీసం ఎస్టిమేట్ కూడా వేసుకోలేకపోయాడంటే అది ఆయన ఫెయిల్యూర్ కాదా ? మేము వచ్చాక మేము ఎస్టిమేట్లు వేయించాము, టెండర్లు కూడా పిలిపించాము. టెండరు కన్‌ఫర్మ్ అయింది. సుప్రీం కోర్టులో ఫారెస్ట్ క్లియరెన్సుకు వుంది. అది వారికి తెలియదా ? 9 సంవత్సరాల పాటు వారు చేయని పనిని మేము చేస్తూ వుంటే, దానికి అడ్డు పడడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారో తెలియడంలేదు. ఎఐఎడిఎంకె వారి ద్వారా కోర్టుకు వెళ్లింది వాస్తవం కాదా ? నాన్ ఫారెస్ట్ ఏరియా వుంటే పనులు కూడా చేయమని చెప్పడం జరిగింది సర్.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు విషయాన్ని స్పష్టంగా చెప్పాల్సిన అవసరం వుంది. వారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. వారు ఫ్లడ్ ఫ్లో వాటర్ తీసుకెళ్లడానికి ఏ జిల్లా వారికీ అభ్యంతరం లేదు. కాని మీ విషయానికి వచ్చేసరికి 107 జిఒ ఎందుకు ఇష్యూ చేసారు, తరువాత దానిని రివైజ్ చేసి 170 జిఒ ఎందుకు ఇష్యూ చేసారు, 233 జిఒ ఎందుకు ఇచ్చారు ? జిఒ 3 ను ఎందుకు ఇష్యూ చేసారు ? మా జిల్లాలో మా పొట్టలు కొట్టడానికి, మా రైతాంగానికి అన్యాయం చేసే విధంగా రాత్రింపగళ్లు పని చేసుకుంటూ పోతున్నారు. ముఖ్యమంత్రి గారు చాలా తెలివిగా చెబుతున్నారు. మాకు ఫ్లడ్ వచ్చినపుడు పైన వున్న వాటర్‌ను తీసుకెళతామని చెబుతున్నారు. మీరు నికర జలాలను పులివెందులకు తీసుకెళుతూ వుంటే చివరకు వచ్చసరికి మా నీళ్లు మాకు లేక మేము అవస్థలు పడే పరిస్థితులకు వస్తే, ఎవరిని మోసం చేయడానికి ఈ విధంగా మాట్లాడుతున్నారో స్పష్టం చేయవలసిన అవసరం వుందని చెబుతున్నాను. వారికి సంబంధించిన ఎంపి గారు పోతిరెడ్డిపాడు గేట్లను ఎత్తారు. కేసైంది. ఇన్ని అక్రమాలు చేస్తూ, ఈ విధంగా దోచుకుపోతూ, ప్రజలను మభ్యపెడుతూ, ఎవరిని మోసం చేయాలని అడుగుతున్నాను.

డా. నాగం జనార్ధన రెడ్డి : సర్, నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈవాళ పోతిరెడ్డిపాడు వాటర్ శ్రీశైలం నుంచి తీసుకుంటున్నారు. అదే రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి ఎస్ఎల్‌బిసి సొరంగం, వెలిగొండ

సారంగం, హంద్రీనీవా కూడా అక్కడ నుంచే లిఫ్ట్ చేస్తున్నాము. పోతిరెడ్డిపాడు దగ్గర 30 రోజుల ఫ్లడ్, మాకు 90 రోజుల ఫ్లడ్. కల్వకుర్తి ప్రాజక్టు కాల్వలు అగ్రిమెంట్ చేసుకుని కూడా తగ్గించి తోడుతున్నారు. మా జిల్లాలో వుండే ముఖ్యమైన ప్రాజక్టులు నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ – వీటికన్నిటికీ నీరు పంపించాలంటే 30 దినాల ఫ్లడ్‌లో పంపించాలి కదా. మా జిల్లాలో వుండే మంత్రి గారు కాని, శాసన సభ్యులు కాని ఎవరూ పట్టించుకోరు. 30 దినాలతో అదే రిజర్వాయర్ నుంచి వున్న మా ప్రాజక్టులకు రూపకల్పన చేసేటపుడు, డిజైన్ చేసేటపుడు 90 రోజులు చేయడంలో ఎందుకు వివక్షత చూపిస్తున్నారు ? దయచేసి పెంచుతారా అని సవినయంగా మనవి చేస్తున్నాను.

మ.1.50

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః జనార్ధనరెడ్డిగారు తెలిసి అడుగుతున్నారో, తెలియక అడుగుతున్నారో నాకు తెలియదు. పోతిరెడ్డిపాడు డ్రాయల్ లెవెల్ ఎంత? కల్వకుర్తికి సంబంధించి డ్రాయల్ లెవెల్ ఎంత? Srisailam Reservoir itself is a storage reservoir for Kalwakurthy. శ్రీశైలం రిజర్వాయరులో ఉన్న నీరు ఒక లెవెల్‌లోనే పోతిరెడ్డిపాడు ద్వారా పోతోంది. కల్వకుర్తి డ్రాయల్ లెవెల్ క్రింద ఎక్కడో ఉంది. ఇది 854 లెవెల్‌లో ఉంది. అది 811 లెవెల్‌లో ఉంది.

( అంతరాయం )

కరణం బలరాంగారూ, డిజైన్ చేసింది నేను కాదు. For so many years, for so many decades అప్పటి ఇంజనీర్లు చేసింది. 811 లెవెల్‌లో ఉంది. ...

( అంతరాయం )

This scheme contemplated under flood waters of Krishna River. This scheme is based on the flood water have the following sealed level: For Kalwakurthy Lift Irrigation is not 811 it is 800. SLBC Tunnel is 824. Pothireddipadu Head Regulator is 841, Veligodu is 841, HNSS is 802. ఒక్క కల్వకుర్తి, హెచ్ఎన్ఎస్ఎస్ మాత్రమే 800, 802లో ఉన్నాయి. ఎస్ఎల్‌బిసి 824, పోతిరెడ్డిపాడు, వెలిగోడు 841. దానినిబట్టి ఎన్ని రోజులు ఉండాలనేది డిసైడ్ అవుతుంది. ఇలా మాట్లాడితే ఎలా?

( అంతరాయం )

ఇవన్నీ కాదు. అవన్నీ డెకేడ్ క్రింద తయారయినవి. వీటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్, వివరాలన్నీ వచ్చిన తరువాత చేసింది కాదు. ఎప్పటినుండో ఉన్నాయి. ఊరికే మూలపడి ఉన్నాయి ఎందుకూ, ఎవరూ పట్టించుకోకుండా ఉంటె, బయటకు తీసి చేస్తున్నాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత చేసింది కాదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఉన్నారు. రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా అడిగేదేమంటే ఈ ప్రశ్నకు సూటిగా వారిని సమాధానం తమ ద్వారా చెప్పమంటున్నాను. ఏదైనా, ఒక ప్రాజెక్ట్ మనం అనుకున్నప్పుడు, చాలా తీవ్రంగా వర్కౌట్ చేస్తాము. ఆయకట్టు సర్వే నంబర్‌తోసహా చెబుతారు. ఈ ఆయకుట్టుకు నీరు ఇస్తున్నాము కాబట్టి ఈ ప్రాజెక్ట్ అవసరం ఉంది కాబట్టి ఈ ప్రాజెక్ట్‌కి ఎంత అవుతుందని టోటల్ రిపోర్ట్ అంతా అందులో ఉంటాయి. ఈ రోజు గోదావరి మీద దుమ్ముగూడెం నుండి టైల్ బండ్‌లో గోదావరి వాటర్ తీసుకువెళతామని అనుకుంటున్నారు. ఆ నీరు ఎక్కడికి తీసుకువెళతారు. అది నాగార్జునసాగర్‌లో పోస్తారు. అది వారి ప్లాన్. ఆ విధంగా నాగార్జునసాగర్‌లో పోసే 165 టియంసి నీరు కోసం ప్రాజెక్ట్ తయారుచేశారు. దాని ఆయకట్టు

చెప్పమనండి. 18 లక్షల ఆయకట్టుకు సరిపోయే నీరు వస్తుంది. ఏ ఆయకట్టుకు తీసుకువెళ్లి నీరు ఇస్తారు. క్లియర్‌కట్‌గా ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు చెప్పినట్లు, కాన్స్‌ట్యూషనల్‌గా ఎన్నుకోబడిన ప్రభుత్వం, there are other Constitutional bodies. ఇతర అనేక రకాల ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. అన్నీ ఉన్నాయి. వారు వాటిని పట్టించుకోవడం లేదు. ఈ రోజు దుమ్ముగూడెం నుండి పోలవరం నుండి గోదావరి నీరు డైవర్షన్ చేసిన తరువాత రేపు అవార్డ్స్‌లో ఎంత డైవర్షన్ వస్తుందో ఆ నీరు ఏమవుతుందనేది నేను చెప్పదలచుకోలేదు. అది అనవసరం. ఆ విధంగా ఆయకట్టు ఎక్కడ ఉంది. ఖచ్చితంగా కృష్ణాడెల్టాలో ఉన్న నీరు, క్రింద ఉన్న నాగార్జునసాగర్ ఆయకట్టుకి తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ అష్యూర్డ్ వాటర్ డైవర్ట్ చేయకుండా ఉంటే, పోతిరెడ్డిపాడు నుండి తీసుకోకుండా ఉంటే, ఈ దుమ్ముగూడెం నుండి నీరు ఎందుకు? ఏదైనా, గుంతలో పోయాలి. అష్యూర్డ్ ఆయకట్టు కోసం తీసుకువెళుతున్న నీరు రేపు అష్యూర్డ్ ఆయకట్టుకి కృష్ణా నీరు రాదు. వారు తీసుకువెళుతున్న నీరు మూలంగా స్పష్టంగా అర్థమవుతుంది. అదే విధంగా, 7 లిఫ్ట్స్ తీసుకువెళ్లి టైల్ ఎండ్‌లో పోస్తున్నారు. ఇది గ్రావిటి మీద 150 సంవత్సరాలుగా చేస్తున్నారు. సాగర్ వచ్చిన తరువాత నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో గ్రావిటి ద్వారా నీరు పోతున్నాయి. గ్రావిటిని పక్కన పెట్టి లిఫ్ట్ తసుకుపోయి 7 లిఫ్టుల ద్వారా పోయాలని వారి ప్లాన్. ఇక్కడున్న ప్రజలు, తెలంగాణా వారు ఏమి పాపం చేశారు? అక్కడున్న గోదావరి పైన ఉన్న నీరు 7 లిఫ్ట్‌ల ద్వారా పెడితే తెలంగాణా ప్రాంతంలో అందరికి నీరు వస్తుంది. ఎందుకు పెట్టరు? మేము సర్‌ప్లస్ వాటర్ తీసుకువెళుతున్నాము. అష్యూర్డ్ వాటర్ తీసుకువెళుతున్నామని అంటున్నారుకదా? అష్యూర్డ్ వాటర్ మీద రెండవ అనుమానం లేదు. మమ్ములను పిచ్చివారిగా చేసి నలుగురు మేనేజ్‌మెంట్ పాలిటిక్స్ మాట్లాడారు. ఖచ్చితంగా ఇది అష్యూర్డ్ వాటర్ తీసుకువెళతారు. దాని లెవెల్స్, వారికి కావలసిన అరేంజ్‌మెంట్స్, అవి కూడా పర్‌ఫెక్ట్‌గా తీసుకుంటున్నారు. ఈ రోజు వచ్చే వాటర్‌కి ఒకవైపు ఈ ప్రాజెక్టులకి సంబంధించి చూస్తే, 1990నాడు ఫ్లడ్ వాటర్ అంటున్నారు. కల్వకుర్తికి సంబంధించి జనార్ధనరెడ్డిగారు అడిగినట్లు అది కూడా ఫ్లడ్ వాటరే. అది కూడా ఫ్లడ్ వాటర్ ఎలా కంట్రోల్ చేస్తారు? పోతిరెడ్డిపాడు కూడా ఫ్లడ్ అంటున్నారు. ఎలా రెగ్యులేట్ చేస్తారు. ఫ్లడ్ వాటర్‌కి అష్యూర్డ్ వాటర్‌కి ఎలా డిస్టింగ్విష్ చేసి సర్‌ప్లస్ వాటర్ రెండూ కలిపి ఎలా తయారుచేస్తారు? దానికి ఉన్న టెక్నికల్ సిస్టం ఏమిటి? ఖచ్చితంగా దీని నీరు మళ్లీంచే ప్రయత్నం చేస్తున్నారు. కాన్స్టిట్యూషనల్ అథారిటిని మొత్తం నీరు, వీరి సొంత అజెండా కోసం ముఖ్యమంత్రి అయ్యారుతప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాలేదు. ఇది కూడా వీరి అజెండాలో ప్రధానమయిన భాగం. అందుకే మేము ఈ రోజు అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము. పోతిరెడ్డిపాడు ఆ విధంగా చేస్తున్నారు. ఇక్కడ గోదావరి పైన జరుగుతున్న పరిస్థితి దారుణమయిన పరిస్థితి. తెలంగాణాలో బ్రహ్మాండంగా చేశామని చెబుతున్నారు. ప్రాణహిత, చేవెళ్లకి సంబంధించి పాదయాత్ర అన్నారు. అధ్యక్షా, వారు అధికారం కోసం ఆనాడు పాదయాత్ర చేశారు. నేను మా ప్రభుత్వం అధికారం నుండి పోయిన తరువాత ఒక సంవత్సరం తరువాత చేశాము. ఆ రోజు ఎందుకు చేశానంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక పాలసీ డాక్యుమెంట్ రిలీజ్ చేశారు . మొత్తం అన్నింటికన్నా ప్రధానమయిన అంశం జలాలకోసం జలయజ్ఞం చేయబోతున్నామన్నారు. బడ్జెట్‌లో సగం జలయజ్ఞంకి తీసుకోబోతున్నామన్నారు. కాబట్టి ఎన్ని వేల కోట్లు అయినా, అప్పులు తెస్తాము, ఖర్చుపెడతామన్నారు. అలాంటప్పుడు నాకు ఆశ ఎందుకు పుట్టదు? మా ప్రాజెక్ట్‌కి కావాలి. ఏమి ప్రాజెక్ట్ అది? ఈ రోజు తెలంగాణా పరిస్థితి ఏమిటి? ఎస్ఆర్ఎస్‌పి ఉంది. బాబ్లీ కడుతూ ఉంటే అప్పుడు మాట్లాడారు. మేము ఉద్యమం చేశాము. అప్పుడు వారి ప్రభుత్వం కేంద్రంలో ఉంది, మహారాష్ట్రలో ఉంది. బాబ్లీ ప్రాజెక్ట్ తయారయింది. నేను ఎన్ని అయినా చేసి ఉండచమ్చు. పెద్దగా రాత్రంతా చదివి పరీక్ష వ్రాయవచ్చు. కానీ పరీక్షలో ఫెయిల్ అయితే ఇక ఆ చదువు ఎందుకు? అందరిని బాబ్లీకి తీసుకువచ్చాను. ఇప్పటికే నీరు తక్కువగా ఉంది. ఎస్ఆర్ఎస్‌పిలో నీరు తక్కువగా ఉంది. ఎప్పుడు

బాబ్లీ సక్సెస్ అయిందో, మరొక 12 ప్రాజెక్టులు వారు వ్రాసి తీసుకుంటున్నారు. ఎస్ఆర్ఎస్పి ఉంటుందా? ఇక వరద కాలువ పరిస్థితి ఏమిటి? క్రింద ఉన్న ఎల్లంపల్లి ఏమిటి? ప్రతి రోజూ ఎలా జరుగుతుందో చూస్తున్నారు. ఉన్నది ప్రాణహిత, దానిని త్వరగా చేయాలని పాదయాత్ర చేసాను. నేను పొరపాటు చేసానా? నాలుగు ఏళ్ల క్రితం చేసేది ఉంటే అప్పుడే చేస్తాను. నేను అధికారం కోసం చేసానా? చేసేది ఉంటే అప్పుడే చేస్తాను. అధికారం కావాలి, ఇంకా ఆరు నెలలు ఉంది, నాకు ఓట్లు వేయండి, నేను గెలుస్తాను, నా జీవిత ఆశయం నెరవేరడం లేదు. అలా చెప్పి ఆ విధంగా చేయలేదు. ఈ ప్రాంతం తరతరాలుగా వెనకబడిన ప్రాంతం, వలసలు పోయి ఇబ్బంది పడుతున్న ప్రాంతం. బాగుపడాలనే చేసాను.

( అంతరాయం )

నేను ఎట్టి పరిస్థితిలోనూ కూర్చోను. తమరు కూర్చోమంటే నేను ఇక వెళ్లిపోతాను. అధ్యక్షా, ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతూ ఉంటే, నా ఓపికకు కూడా లిమిటేషన్ ఉంది.

( అంతరాయం )

వారు మాట్లాడాలంటే వారు జవాబు చెప్పేటప్పుడు చెప్పమనండి. As a Government you have every right to reply. కాబట్టి ఈనాడు అక్కడ పాదయాత్ర కార్యక్రమం చేపట్టాము. జలయజ్ఞం పేరుతో మీరు చేస్తున్న కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయో చూడండి. వారు మొదట్లో చేశారు. ఇదే శాసనసభలో ఇదే మైక్‌లో నిలబడి మూడున్నర సంవత్సరాల క్రితం బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడాను. ఒక్కసారి రికార్డ్స్ పరిశీలించండి.
మ.2.00

ఆరోజు నేను ఏమి చెప్పానో అవన్నీ కూడా నూటికి నూరుపాళ్లు కరెక్ట్ అవుతున్నాయి. అప్పుడే చెప్పాం, మీకు సమగ్ర ప్రణాళిక లేదు, మీరు ఒక పద్ధతి ప్రకారం పోవడం లేదు, పైసలన్నీ తీసుకెళ్లి పోస్తున్నారు, ఏటిలో పోసినట్లవుతోందని చెప్పాం . నీళ్లు సరిగ్గా వచ్చే కొన్ని ప్రాజెక్టులను తీసుకోండి. వాటిని కంప్లీట్ చేయండి. ఈరోజు ఏమైంది అధ్యక్షా . నాలుగేళ్లు పూర్తి అయింది. పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చుకున్నారే, రెండేళ్లలో ఇన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు కదా, ఐదు సంవత్సరాలలో మొత్తం 18 ప్రాజెక్టులు, 8 ప్రాజెక్టులు రెండేళ్లలో చేస్తామని చెప్పారు కదా, టెండర్స్‌ను ఆవిధంగా రింగ్ చేసుకోవడానికి మీరు అవకాశం ఇచ్చారు. ఇది పబ్లిక్ మనీ అధ్యక్షా, పబ్లిక్ మనీని ఖర్చు చేసేటపుడు మీ పార్టీ గానీ, మీ యంత్రాంగాన్ని కానీ strengthen చేసి ........... సార్, ఒక చిన్న విషయం చెబుతాను. మనం ఇళ్లు కట్టుకుంటాం, ప్లానింగ్ ఉండదా? నాకు రాత్రి పూట ఆలోచన వచ్చింది, పొద్దున లేచి నేను ఇళ్లు కట్టుకుంటాను, నాదగ్గర పైసలు వున్నాయి, ఎవరికో ఒకరికి కట్టడానికి ఇస్తాను అని అంటామా? ఆ ఇంటికి ఎంత అవుతుంది, ఎలా అవుతుందని, ఏమి చేయాలో ఆలోచించమా?

(ఈ దశలో మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు. )

సార్, ఎట్టి పరిస్థితుల్లో నేను కూర్చోను . I already told, if you give mike to him, I will get out of this House. Democratic గా ఇక్కడ డిస్‌కషన్ వుండాలి. అందరూ వినాలని ఇంతకుముందు మిమ్ములను ఎలా చేశాను. అవిశ్వాస తీర్మానం అంటే నువ్వు దొంగవు, నువ్వు దొంగవు అనుకుంటూ, నీ సంగతి నా సంగతి కాదు, ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా మల్ల యుద్ధం కాదు . రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన విషయాన్ని నేను ఇక్కడ ప్రస్తావనకు తీసుకొస్తున్నాను సార్. ఇప్పటికే నన్ను 20 సార్లు కూర్చుండబెట్టి లేపారు.

అధ్యక్షా, సురేష్ రెడ్డిగారు ఉంటే చెబుతామనుకున్నాను. గౌరవప్రదమైన స్థానంలో మీరు అక్కడ వున్నారు. పురాణ గాథ ఒకటి వుంది. అదేమంటే, ధృతరాష్ట్రుడు తనకున్న పుత్ర వాత్సల్యాన్ని చంపుకోలేక, వాళ్లు ఎన్ని తప్పులు చేసినా, ప్రతిసారీ వెనకేసుకొచ్చేవాడు, ధర్మాన్ని కూడా చుట్టబెట్టి, అధర్మాన్ని కూడా ధర్మంగా చేసే ప్రయత్నం చేశాడు . అల్టిమేట్‌గా ఏమైంది? కౌరవులు మొత్తం చనిపోయారు. చివరికి ఆయనకు పుత్రశోకం తప్ప ఏమీ మిగలలేదు. వంశనాశనం అయింది. ఆవిధంగా రేపు కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో పూర్తిగా వంశనాశనం అవుతుంది. కంట్రోల్ చేసుకుని సరైన దారిలో పెట్టుకుంటే కనీసం మిగులుతారు, లేకుంటే మీరు చేసే పొరపాట్లకు రాష్ట్రంలో తుడుచుపెట్టుకపోతారు. ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు. కాగ్ రిపోర్టు సంగతి చెప్పారు.

( అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి వున్నారు. )

సార్, మీరు లేనపుడు ధృతరాష్ట్రుని సంగతి చెప్పాను. మళ్లీ చెబుతున్నాను. మహాభారతంలో ధృతరాష్ట్రుని పాత్ర ఒకటి వుంది. ధృతరాష్ట్రుడు మహారాజు, చక్రవర్తి, అతని మాటకు తిరుగు చెప్పలేని పవర్స్ వున్న వ్యక్తి ఆయన. కానీ ఆయనకు తన కొడుకుల మీద వున్న ప్రేమ ఏదైతే వుందో అది it never allowed him , ఆయన తన డ్యూటీస్ డిస్చార్జ్ చేయడంలో చాలా అడ్డమైంది. ఆవిధంగా అల్టిమేట్‌గా తన వంశమే నాశనమైపోయింది. ఒక్క కొడుకు కూడా మిగులలేదు. ధర్మ యుద్ధంలో అందరూ పోయారు, ఎవ్వరూ మిగలలేదు. విదురుని వంటి మహానుభావుడు చెప్పినా కూడా వినకుండా, అల్టిమేట్‌గా సర్వ నాశనమైతే ఆయనకు పుత్ర శోకమే మిగిలింది. కనుక ఆవిధంగా వద్దు . ఏదైనా వుంటే మందలించండి, ఏదైనా వుంటే సరిజేసుకోమని చెప్పండి , వాళ్లు సరిజేసుకుంటారా ఇంకా ఒక ఏడాది వుంది, అంతిమంగా తెలుస్తుంది రేపు ఓటింగులో . లేకుంటే పుత్ర శోకమే మిగులుతుంది, మీకు గానీ, మీ అధిష్టాన వర్గానికి గానీ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తుడుచుపెట్టుకపోయిన తర్వాత . అప్పుడు గానీ అయ్యో మేము పొరపాటు చేశామే, అయ్యో మేము కంట్రోల్ చేయలేకపోయామే, అయ్యో ఈ జూదం ఆగివుంటే బాగుండెనే, అయ్యో మేము అడవుల పాలు కాకుంటే బాగుండెనే, అయ్యో అధర్మం చేస్తిమే అని చిట్టచివరకు పుత్ర శోకం మిగుల్చుకోవద్దని చెప్పదలిచాం సార్. పెద్దలు ముఖ్యమంత్రిగారు ఆనాడు ఇక్కడ(అపోజిషన్‌లో వున్నపుడు) వున్నపుడు కాగ్ గురించి మాట్లాడిన ఒక అంశాన్ని చెబుతాను.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడుగారూ, I got it, I just add little to it. ఇప్పుడు మీరు ఒక కంపేరిజన్‌లో మంచి వివరణ చెప్పారు. కానీ అప్పటికీ ఇప్పటికీ ఒక తేడా ఏమంటే,ఒక అదృష్టం ఏమంటే, ఆ కాలంలో లైవ్ టెలికాస్ట్ లేకుండేది, ఈ కాలంలో వుంది కాబట్టి ఆ ఇబ్బంది లేకుండా వుంటుంది. Finally, the people will decide the matter. We will leave it there.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : Sir, I pray to God. ఆ పైన వున్న మహానుభావుడు (సభలో వున్న మహాత్మాగాంధీ ఫోటో మరియు అక్కడ రాసి వున్న అక్షరాలను చూపిస్తూ) .... ' సత్యమేవ జయతే ' అని మీ నెత్తి పైన రాసి వున్నది, ఆయనే సాక్షి, పైన వున్న భగవంతుడు సాక్షి, నేను చెప్పిన విషయం రేపు నిజం కాకపోతే చూడండి, నేనేమో జ్యోతిష్యున్ని కాదు, అల్టిమేట్‌గా జరగబోయేది చెబుతున్నాను అంతే. అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రిగారు ఆనాడు ఇక్కడ(అపోజిషన్‌లో ) కూర్చుని ఏమి చెప్పారు, కాగ్ రిపోర్టు మాకు అడ్డంగా వచ్చిందని చెబుతూ, ' గుడ్డలో చెప్పు తీసుకుని మిమ్ములను కొట్టింది కాగ్ ' అని చెప్పారు ఆ పెద్ద మనిషి . దీన్ని అసెంబ్లీ రికార్డుల్లో చూపెట్టారు మావాళ్లు . అదే కాగ్ ఈనాడు ఆయనను తప్పు పడితే, ఆ ఏముందండీ, కాగ్‌లను మస్తుగా చూశాం, చాలా చెప్పారు, అదేమి కాగ్, అదేమి లోకాయుక్త అని మాట్లాడితే is it

responsibility ? ఒక రెస్పాన్సిబుల్ పొజిషన్‌లో వున్న మీరు మాట్లాడవలసిన పద్ధతేనా ఇది? మీరు చూశారా నిన్న రోశయ్యగారు ఏమి చెప్పారో . మా లీడర్‌కు సంబంధించిన విషయంపై ఒక అరగంట సేపులో ఇంటికి ఉరికి, నేను పోయి మొత్తం సొసైటీలో రికార్డులు సీజ్ చేసేశాను అని మీ ఎఫీషియన్సీని గొప్పగా చెప్పుకున్నారే, ఆ ఎఫీషియన్సీ ఏదో నిధుల దుర్వినియోగం అరికట్టడానికి ఉపయోగించడంటే బాగుండేది కదా. పట్టపగలే దోచుక తింటున్నారని చాలా సార్లు నేను ఇదే సభలో చెప్పాను. ఏవిధంగా ఎక్సెస్ పేమెంట్స్ చేస్తున్నారు, ఏవి ధంగా కాంట్రాక్టులలో దొబ్బుకుంటున్నారు అనే విషయాన్ని ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఎప్పుడైనా పరిశీలన చేశారా? ఈ కొంచెం కష్టం చేసి వుంటే మీకు వేల కోట్ల రూపాయలు మిగిలి వుండేవి కదా, ఆ ప్రయత్నం మాత్రం చేయరు. మేము ఎప్పుడైనా అడిగితే, నాకు సంబంధం లేదు, కాంట్రాక్టులు నాకు సంబంధం లేదు, కాంట్రాక్టులు తెలియదని, తనకు ఏమీ తెలియదన్నట్లుగా మాట్లాడతారు. మరి అపోనెంట్స్‌ను కంట్రోల్ చేయ డానికి మాత్రం ఉరికిచ్చి ఉరికిచ్చి ఈవిధంగా బ్రహ్మాండంగా చేస్తున్నారే, అదే విధంగా మీ ఫైనాన్సెస్ కంట్రోల్ చేస్తే మీకు ఎంత డబ్బు మిగిలేది? ఎంతో మిస్ యూజ్ కాకుండా వుండేది కదా, మీకు డబ్బులు మిగిలేవి , మీరు ఆ దిశలో ఎప్పుడైనా ఆలోచన చేశారా?

కృష్ణా వాటర్ హైదరాబాదు నగరానికి రావడానికి మేము ఆనాడు మూడు ఫేజులకు ప్రణాళిక వేసి, రెండు ఫేజులు పూర్తి చేశాం, వీళ్లు మూడో ఫేజు మాత్రం తీసుకరారు. చాలా తక్కువ ఖర్చుకు వస్తుంది అది. అలా గాకుండా గోదావరి నుంచి ఎల్లంపల్లి ద్వారా తెస్తామని చెబుతున్నారు. రూ. 3.5 వేల కోట్లతో చేసే ఎల్లంపల్లి గురించి చెబుతున్నారు. అయితే మేమందరమూ – ఇదేమిటయ్యా, ఎల్లంపల్లిలో ఎప్పుడో కొద్దిగా వాటర్ వుంటుంది, దాన్ని కూడా తీసుకపోతమంటే ఎలా అని అడిగితే, మళ్లీ ఇప్పుడు ప్రాణహిత అంటున్నారు. రోజుకు ఒక విధంగా మాట్లాడుతున్నారు. ఆ ప్రాజెక్టు కోసం రెడీగా పెట్టుకున్నారు. టెండర్లు పిలవాలి, అడ్వా న్సులు తీసుకోవాలి, వాళ్లకు అడ్వాన్సులు ఇప్పించాలి, అందులోంచి కమిషన్లు కొట్టేయాలి. ఇదే పని అధ్యక్షా వాళ్లకు . అధ్యక్షా, గండుపిల్లి ఎలుక చుట్టూ తిరుగుతుంటుంది, అవతల ఏమున్నది, కుండ వున్నదా ఏమున్న దనే విషయం చూడదు, కుండ పగిలిపోయినా దానికి అనవసరం, ఎలుకను తినాలే, తన కడుపును నింపుకో వాలే . కమిషన్లు వస్తాయనుకుంటే ఏ కార్యక్రమమైనా చేయడానికి వెనుకాడని ప్రభుత్వం అధికారంలో వుంటే ఇక దీని మీద ఎలా విశ్వాసం వస్తుంది అధ్యక్షా? కనుకనే మేము అవిశ్వాస తీర్మానం పెట్టాం . ఆవిధంగా మీకు సమగ్రమైన జల విధానం లేదు. ఎక్కడ చూసినా మోసపూరితమైన ప్రకటనలు . ఎవరండి ఈ మెగా కృష్ణారెడ్డి ? ఈయనకున్న అనుభవం ఏమిటి? వేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ ఒకరి పేరున ఉంటుంది, వేరే వాళ్లు పనులు చేస్తుంటారు. వీళ్లంటుంటారు, మేము మొత్తం శ్రీవైష్ణవులం, రొయ్యల బుట్ట ఎక్కడికిపో యిందో మాకు తెలియదనే విధంగా మాట్లాడుతుంటారు. మెయిన్ కాంట్రాక్టర్ ఒక దగ్గర వుంటాడు, హైద రాబాదులో కూర్చుని ఆ పేపర్లు అమ్ముకుని పైసలు తింటున్నాడు . సబ్ కాంట్రాక్టర్లు , ఆ తర్వాత ఇంకొక సబ్ కాంట్రాక్టర్ , ఈవిధంగా కొన్ని వేల కోట్ల రూపాయలు ఒక్కొక్క డిఫరెన్షియేషన్‌లో కొట్టేసుకుంటూ అను భవం లేని వ్యక్తులను తీసుకొచ్చి , వారి ముసుగులో వేల కోట్ల రూపాయలు ఎవరు కొట్టేస్తున్నారో జవాబులో చెప్పాలని కోరుతున్నాను. జవాబు చెప్పకపోయినా ఫర్వాలేదు, ఇలాంటి కమిషన్‌దార్లను, ఈవిధంగా దుర్మా ర్గంగా అవినీతి అక్రమాలను పోషిస్తున్న మీ ప్రభుత్వం మీద మేము అందుకే No confidence Motion ఇచ్చాం, ఇలాంటి దళారీ వ్యవస్థను అంతమొందించడానికేనని చెబుతున్నాం .

మ.2.10

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌: అధ్యక్షా, ఇన్నాళ్లూ జలాల మీద పడ్డారు. ఈనాడు జలాలు పోయాయి. ఇప్పుడు మైనింగ్ మీద పడ్డారు. ముఖ్యమంత్రి గారు సభలో లేరు. ఫైనాన్స్ మినిస్టర్ గారు పెద్దలు, అనుభవస్తులు ఇక్కడున్నారు. ఈ రోజున మన రాష్ట్రంలో ఓబులాపురం, చీమకుర్తి అట్లాగే విశాఖపట్నంలో బాక్సైట్ మైన్స్ గురించి మనం మాట్లాడుకుంటున్నాము. ఓబులాపురం మైన్స్ గురించి అందరికీ తెలుసు. Because it is not a secret. ఈ రోజున టన్ను ధర రెండున్నర వేల నుండి మూడు వేల వరకుంది.కచ్చితంగా దాని ధర ఎంతుందన్నది రసీదుల్లో వుంటుంది. Because they export it. కాని దానిపై ప్రభుత్వానికి సెస్ రూపంలో రు. 26 మాత్రమే వస్తుంది. ఎందుకంటే మీరు ఒక్కో దానికి ఒక్కో రకంగా ట్యాక్సులు వేస్తున్నారు. కాని వాళ్లు ప్రతి రోజూ అక్కడ మైనింగ్ జరిపి కొన్ని కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్నారు. మేము గతంలోనే లక్ష కోట్లరూపాయని లెక్క వేసి చెప్పాము. అదేవిధంగా చీమకుర్తిలో రు. 40,44 వేల కోట్లని చెప్పాము. దానిపైన మీకు అధికారం లేదా రోశయ్య గారూ? రాజ్యాంగం మనకు అధికారం ఇవ్వలేదా? వాళ్లేమైనా అక్కడ వాళ్ల డబ్బు ఖర్చుపెడుతూ డ్రిల్లింగ్ చేస్తున్నారా? ఆఫ్‌షోర్ కాని, ఆన్‌షోర్ కాని డ్రిల్లింగ్ చేయడం లేదు. కేవలం ప్రభుత్వం ఇచ్చిన ఒక కాగితం తీసుకుపోయి మైనింగ్ చేస్తూ రోజూ కొన్ని వందల లారీలు పట్టుకుపోయి అమ్ముకుంటుంటే ఈ విషయంలో State is helpless. మన రాజ్యాంగ వ్యవస్థలో మనకున్న అధికారాలనుపయోగించుకొని మనం రాజభరణాలను రద్దు చేయలేదా? బ్యాంకులను జాతీయం చేయలేదా? Land Ceiling Act తీసుకురాలేదా? జాగీర్దారీ వ్యవస్థను అబాలిష్ చేయలేదా? వాళ్లకు సంబంధించి ఆ మైన్స్‌ను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంలో Are we Incompetent? I will give you one suggestion Sir. You call us. Within 10 minutes we will draft a G.O. Within 10 minutes we will draft an Act. Whereby we can hand over that whole thing. తద్వారా కొన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనం ప్రభుత్వానికి వస్తుంది. put it in 9th schedule. అప్పుడు కోర్టులు కూడా దానిపై ఇంటర్‌ఫియర్ కావు. మీరు గ్లోబల్ టెండర్లు పిలవండి. ఎవరైతే ఐదు కోట్ల రూపాయలిస్తారో వారికే ఇస్తామని చెప్పండి. Say, from tomorrow onwards yes Obulapuram belongs to the State అని చెప్పే పరిస్థితులో మీరు Global Tenders పిలవండి. ఇంతకుముందే ఇచ్చిపోయారంటున్నారు. Cancel them. దానివల్ల Every month hundred crores of rupees ప్రభుత్వ ఖజానాకు వస్తుంది. దానితో ప్రజల మీద పన్నులు వేయకుండానేఎన్నో అభివృది కార్యక్రమాలు చేపట్టవచ్చు. These are the resources అని మేము చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారికి సంబంధించిన వ్యక్తులు అందులో లబ్దిదారులు. అందుకే ఈ ప్రభుత్వం వారి జోలికి పోవడం లేదు. ఈనాడు కేవలం కొన్ని కోట్ల రూపాయలు కాదు కొన్ని వందల, వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వారికి దోచిపెడుతున్నారు. ఆ విధంగా వచ్చిన డబ్బుతో They are becoming Mafia. ఈ రోజున వాళ్లు రేపు జరగబోయే ఎన్నికలలో ప్రభుత్వాల సంగతి తేల్చేస్తామనే స్థితికి వచ్చారు. అక్కడ కర్నాటకలో తేలుస్తారట. రేపు ఎలక్షన్లలో ఇక్కడ మా సంగతి తేలుస్తారట. మేము ఎవరిని అనుకుంటే వాళ్లను అధికారంలోకి తీసుకొస్తామనే పరిస్థితుల్లో ఈ రోజున ఈ మాఫియా వున్నది. అలాంటి మాఫియాను పెంచి పోషిస్తూ You are just destroying the democratic principles of the State. ఆ విధంగా ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసే వ్యవస్థల్ని పెంచి పోషించే ఈ ప్రభుత్వం మీద మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు ఈ ప్రభుత్వం భూముల కేటాయింపులు, భూముల అమ్మకాలు చేపట్టి 97 వేల ఎకరాల భూముల్ని కేటాయించడం, అమ్మడం చేసింది.

ఈ విధంగా చేయడానికి అదేమైనా రబ్బరా? లేక మనం దానిని ఉత్పత్తి చేయడం కాని తయారు చేయడం కాని చేయగలమా? Sale of land అన్నదానిని ఇష్టమొచ్చినట్లు చేయడానికి it is not an activity. భూమి అనేది మనిషికి ఒక జీవనాధారం. అది ఒక Civilization.ఒక ప్రాంతంలో కాని దాని Surrounding areaలో కాని నివసిస్తున్న ప్రజల జీవనాధారమైన ఆ భూమిని ప్రజల సంక్షేమం కోసం, భవిష్యత్ తరాల అవసరాల కోసం నిలబెట్టకుండా మీ ఇష్టమొచ్చినట్లు అడ్డగోలుగా అమ్మేస్తారా? రాజరిక వ్యవస్థలో కూడా ఈ విధంగా చేయలేదు. మీరు పదివేల కోట్లు ఆవిధంగా సంపాదించారు. ఈ బడ్జెట్‌లో కూడా దాదాపు 13, 14 వేల కోట్లు అలా అమ్మడం ద్వారా సంపాదించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇక్కడ నేను ఒక్కటి చెప్పదలచుకున్నాను. ఈ విధంగా చేస్తే రేపు భవిష్యత్ తరాలకు సంబంధించి స్కూళ్లు హాస్పిటల్స్, కాలేజీలు, చివరికి స్మశానాల వంటి పబ్లిక్ యుటిలిటీల విషయంలో కూడా ప్రభుత్వ భూమి దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. If you change the title of that particular land రేపొద్దున Public utility అవసరాలకు లేకుండా చేయడమే. Is it not the un-constitutional? ఎవరికైనా ఇల్లు కిరాయికిస్తే వాళ్లు ఇంట్లోని దూలాలు, తలుపులు, కిటికీలు ఒక్కొక్కటిగా అమ్ముకుంటుంటే ఊర్కుంటారా? మీకు ప్రజలు అధికారం ఇచ్చింది It is only five years period. అంతే కాని శాశ్వతంగా అధికారం ఇవ్వలేదు. ఐదు సంవత్సరాల్లో ఉన్నదంతా అమ్మేసుకుంటామంటే రేపు భవిష్యత్ తరాల అవసరాలు ఎవరు తీర్చాలి? దానికి కావలసిన ఒక ప్రణాళికను మీరేమైనా చేశారా? ఈ విధంగా అడ్డగోలుగా మీకు సంబంధించిన వారికి అమ్మేసుకొని ఒక కొత్త మాఫియా తయారు కావడానికి మీరు అంకురార్పణ చేస్తున్నారు. మీరు ఒక Basic fundamental అయిన ల్యాండ్ విషయంలో సరియైన ప్రణాళికను ఏర్పాటు చేయనందుకే మేము No confidence తీసుకురావడం జరిగింది. మంత్రివర్గం ఏ విధంగా తన బాధ్యతలను విస్మరించి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం, ప్రాంతీయతత్వంతో, కులతత్వంతో పని చేస్తున్నదో ఆ తీరుతెన్నులపైన మేము అవిశ్వాస తీర్మానం తీసుకురావడం జరిగింది. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ఒక దివ్యమైన ఆలోచన వచ్చింది .........

MR.SPEAKER: For your understanding, your time 20 minutes is still left. Would you like to continue that or save it for somebody? I am not going into that issue. As per the record which has come in. Interruptions. Allocated time 20 minutes is left. Out of the total five hours allocated, you want another 25 minutes is remaining. I think you talk about 47 minutes. One hour 06 minutes. I only want to advise you that this is the time left.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: సార్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి నాలుగు సంవత్సరాలుగా పట్టించుకోని ముఖ్యమంత్రి గారికి టిఆర్ఎస్ సభ్యులు రాజీ నామా చేసి వెళ్లిపోయిన తరువాత ఒక దివ్యమైన ఆలోచన వచ్చింది. ఆ ప్రాంతాల అభివృద్ధికి ఎవరికీ రానంత ఆలోచన సొల్యూషన్ తానే కనుక్కున్నానని ఈసభలో ఒక యాక్ట్ తీసుకొచ్చారు. నేను అప్పుడే చెప్పాను. దీని వల్ల లాభం లేదు. మీరు తొందరపడి చట్టం తీసుకురావద్దు. అది కేవలం ప్రజల్ని మభ్యపెట్టడానికి తెస్తున్నారు తప్ప ప్రజల మీద వున్న చిత్తశుద్ధితో కాదని, అది టేబుల్ తుడుచుకోవడానికి తప్ప దేనికీ పనికిరాదని. ఎస్..... I told on record and I also went on record. వాటికోసం చట్టబద్ధ సంస్థలు 1956 నుంచి వున్నాయి. పెద్దమనుషుల ఒప్పందాలున్నాయి. ఆరుసూత్రాల ప్రణాళిక వునɚ. Constitution was amended. The Presidential Order was given. కాని ఇవ్వాళ మీరు ఇక్కడి నుంచి పోతిరెడ్డిపాడుకు నీళ్లు తీసుకుపోతారు.

మొత్తం ప్రభుత్వాన్ని, సర్వ అధికారాల్ని తన కోసం, తన కుటుంబం కోసం, తన నియోజకవర్గం అభివృద్ధి కోసం, తన వారి ప్రయోజనాల కోసం, వాడుకుంటున్న వ్యక్తి....... మొత్తం తిని తిని పళ్లు అరిగిపోగా మిగిలింది ఇతరులకు ఇస్తున్న వ్యక్తి....... ఎందుకంటే ఓట్లు వేయించుకోవాలి కదా? ఏదో రు. 200 పింఛన్ ఇస్తే ఓట్లయినా వేస్తారన్న ఉద్దేశంతో....... దానినే గొప్ప అభివృద్ధిగా చెప్పుకుంటున్న వ్యక్తి.......
మ. 2.20

ఈనాడు ఈ ప్రాంతం గురించి మాట్లాడుతున్నారు. ప్రత్యేక తెలంగాణాకు సంబంధించి ఒక సొల్యూషన్‌ని తీసుకొస్తామని అన్నారు. ఆయనకి చరిత్ర అయినా తెలియకపోవాలి లేదంటే ఓవర్ ఇంటెలిజెన్స్ అయినా అయి ఉండాలి. Something called a criminal intelligence. ఆయన ఏది చేసినా దాని వెనుక పెద్ద ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన వల్ల తనకు ఏ విధంగా లాభం కలుగుతుందా అని చూస్తారు. ప్రజల గురించి ప్రజానీకం గురించి ఏ మాత్రం ఈ పథకంలో ఆలోచించలేదని తెలియజేస్తున్నాను. ఏ విధంగా వాళ్లచేత ఓట్లు వేయించుకోవాలి, వారికి ఏ పని చేస్తే ఓట్లు వేస్తారు అనే ఆలోచన తప్ప ఇంకొకటి కాదు. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలు కనపడతారు. ఆ తరువాత ప్రజలకు కనపడరనే విషయాన్ని తెలియజేస్తున్నాను. It is nothing but a fraud. మసిపూసి మారెడు కాయ చేసి ప్రత్యేక తెలంగాణాను తీసుకొస్తానని, ఈనాడు మోసం చేస్తున్నారు.

అధ్యక్షా, చాలా మంది పెద్దలు ఈ వ్యవస్థలో అతనికి ఉపయోగపడుతున్నారు. అతను వీరిని ఉపయోగించుకుంటున్నారు. మొన్నటివరకూ ఈ ప్రాంతం గురించి పోట్లాడిన వారిని కూడా ఇతను కంట్రోల్ చేస్తున్నాడు.

అధ్యక్షా, " పంచతంత్రం"లో నల్లత్రాచు కథ చెబుతాను. ఒక సరస్సు ఉంది. అందులో బోలెడు కప్పలు ఉన్నాయి. ఒక నల్లత్రాచుకు ఆకలి వేసి ఈ సరస్సు దగ్గరకు వెళ్తుంది. ఎప్పుడూ నన్ను అందరూ తిడుతుంటారు, ఇప్పటికైనా మంచిపేరు తెచ్చుకోవాలని దీనికి ఆలోచన వచ్చింది. కానీ, దీనికి ఆకలి వేస్తుంది. ఆ సరస్సులోని కప్పలతో ఈ నల్లత్రాచు ఏమని చెబుతుందంటే, "నేను మంచి పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నాను'' అని చెప్పిందంట. నేను ఈరోజు పొరపాటున ఒక ఆశ్రమానికి వెళ్లాను అక్కడి ముని కుమారుడు అతని కాలుతో నన్ను తొక్కాడు. అప్పుడు నేను అతన్ని కాటు వేసాను, ఆ ముని అతని యొక్క శక్తితో ఆ పిల్లవాడిని కాపాడుకున్నాడు కాని, నాకు మాత్రం శాపం ఇచ్చాడు, నువ్వు ఏ కప్పలను అయితే తింటున్నావో ఆ కప్పలను మోసుకొని తిరగాలని శాపం పెట్టాడు, కనుక, నేను మీదగ్గరకు వచ్చాను అని చెప్పింది. నేను మంచిగా ఉండాలని అనుకుంటున్నాను, మిమ్మల్ని మోసే దాకా నాకు శాపం పోదూ, ఇప్పుడు నన్ను ఏమి చెయ్యమంటారని ఆ నల్లత్రాచు కప్పలతో అందంట. అప్పుడు కప్పరాజు లేచి, బాధపడకు అని తాను, మిగతా సైన్యం ఆ నల్లత్రాచు మీద ఎక్కాయంట. ఆ విధంగా నల్లత్రాచు పాకుతూ కొద్ది దూరం వెళ్లి ఆగింది. ఎందుకు ఆగావు అని కప్పరాజు అడిగిందంట. నాకు ఆకలవుతుంది, నా ఆకలి తీరే వరకూ ముందుకు కదలలేను కాబట్టి నా ఆకలి మీరే తీర్చాలి అని ఆ నల్లత్రాచు చెప్పిందంట. పాపం ఆ కప్పరాజు ఆలోచించి, మేము చాలా మందిమి ఉన్నాము, ఒక కప్పను ఇస్తాను అని చెప్పిందంట. ఈ విధంగా నమ్మించి, నమ్మించి, మొత్తం సరస్సులోని కప్పలను తినేసి నేను చాలా బ్రహ్మాండంగా ఉన్నాను, మంచిపేరు తెచ్చుకుంటున్నానని అనుకుంటుంది. ఆ విధంగా ఉంది మీ కథ. ఈ విధంగా ఉంటే ఎవరు నమ్ముతారు?

అధ్యక్షా, నేను ఆరోజే చట్టం తెచ్చేటప్పుడు చెప్పాను. మీరు ప్రాంతీయతత్వంతో పనిచేస్తున్నారు, మా నీళ్లను దోపిడీ చేస్తున్నారు, మా భూములను అమ్ముకుంటున్నారు అని చెప్పాను. ఈ ప్రాంతానికి న్యాయం చెయ్యని వ్యక్తి, ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కొట్టేస్తున్న వ్యక్తి ఈ నాడు నేను వెనుకబడిన ప్రాంతాలను బాగు చేస్తానని చెబుతుంటే ఎవరు నమ్ముతారని నేను అంటున్నాను. నా పులివెందులను నేను అభివృద్ధిపరచుకుంటాను, 8000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకుంటాను, నా ఇష్టం, నేను ముఖ్యమంత్రిని అని ఇప్పుడే చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా ఆయనకి ఎక్కడ హక్కు ఉందని నేను అడుగుతున్నాను. ఆయన ప్రాంతీయతత్వం గురించి ప్రాంతీయ అసమానతలను తొలగిస్తానని చెబుతుంటే, అది ఎంతవరకూ సాధ్యం అని అడుగుతున్నాను. అది అయ్యే పనా అని అడుగుతున్నాను. ఆ విధంగా మోసం చేస్తున్నారు కనుక అవిశ్వాస తీర్మానం పెట్టాము.

అధ్యక్షా, అదే విధంగా అధికారం. అధికారం అనేది ఒక ముఖ్యమంత్రితో ఆగదు. ఒక వ్యక్తితో ఆగదు. మనం వైస్ ఛాన్స్‌లర్స్‌ను అపాయింట్ చేస్తాము, ప్రజలు ఎన్నుకోబడని వ్యక్తులకు నామినేటెడ్ పోస్టులు కూడా ఇస్తుంటాము. నాకు అవకాశం వచ్చింది, మళ్లీ భవిష్యత్‌లో వస్తుందో రాదో తెలియదు. కాబట్టి నాకు సంబంధించిన వారికి అపాయింట్‌మెంట్స్ ఇస్తాను అంటే అది ఎంతవరకూ సమంజసమో ఒకసారి ఆలోచించాలి. Is it not the misuse of power? ఈనాడున్న వైస్‌ఛాన్స్‌లర్స్‌లో, 5 వైస్‌ఛాన్స్‌లర్స్, కడప, రాయలసీమ ప్రాంతానికి చెందినవారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు ఒకరు, కోస్తా ప్రాంతానికి చెందిన వారు నలుగురు ఉన్నారు. ఓపెన్ యూనివర్సిటీకి సంబంధించిన వైస్ ఛాన్స్‌లర్ విషయాన్ని కిరణ్‌కుమార్ రెడ్డి గారు లేవనెత్తారు. నేను చెప్పాను. నేను చెప్పిన వ్యక్తి అన్యాయానికి గురయ్యాడు. తెలంగాణాలో ప్రతినిధులు ఉన్నారా, చచ్చారా, మాకింత అన్యాయం చేస్తుంటే, మీరు ముఖ్యమంత్రిని అడగడం లేదని నా దగ్గరకు మొత్తం యూనివర్సిటీ ప్రొఫెసర్స్ వచ్చి అడిగారు. అప్పుడు మనసు బాధ అనిపించి నేను ఒక ప్రయత్నం చేసాను. నేను చెప్పిన వ్యక్తిని, ఇప్పుడు మీరు అపాయింట్ చేసిన వ్యక్తిని కంపేర్ చెయ్యండి. రోశయ్య గారిని జడ్జ్‌గా పెడదాము. ఇంకా కొంత మందిని కూడా జడ్జిలుగా పెడదాము. నేను చెప్పిన వ్యక్తి ఆల్ ఇండియాలోనే ఎమినెంట్ పర్సన్. మీరేమో మీ బంధువులకి ఇచ్చారు. నేను ఒక వ్యక్తి గురించి అడిగితే, మీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. జాగీర్లు రాస్తున్నారు. నిజాం సర్కార్ అయినా వెనుకాడేవాడు. ఈనాడు మీరు మీ వర్గాన్ని పెంచిపోషించుకుంటూ, మిగతా వర్గాలను పక్కన పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా లేదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. హోం మినిస్టర్ గారు ఉంటే బాగుండేది. ఆయన ఆకాశం, భూమి రెండింటినీ చూస్తుంటారు. అదేంటో మరి ఆయన పైకి, కింద్రికి చూస్తుంటాడు. అతనికి ఏమి జరుగుతుందో తెలియదు, ఎక్కడికి వెళ్తాడో తెలియదు, ఏమి ఆలోచిస్తాడో తెలియదు. సుదీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనబడతాడు. మేము ఏదైనా అడిగితే, దేవుడు చల్లగా చూడాలి గాక, ప్రజలందరూ మంచిగా ఉండాలిగాక అని ఈ విధంగా రెండు ఉపన్యాసాలు ఇచ్చి కూర్చుంటాడు. అంతేగాని, మిగతా విషయాలు చెప్పరు.

అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో63 మంది హెచ్.ఎస్.ఓలు ఉన్నారు. వారిలో 11 మంది మాత్రమే ఇక్కడి వారు, 43 మంది రాయలసీమ ప్రాంతానికి చెందినవారు. సిటీ సరౌండింగ్స్‌లో యం.ఆర్.ఓలను అప్‌గ్రేడ్ చేశారు. ఇంపార్టెంట్ జిల్లాలకు సంబంధించి ఆరు పోస్టులను అప్‌గ్రేడ్ చేసి మొత్తం రాయలసీమ వ్యక్తులను

పెడతారా? హైదరాబాద్ సరౌండింగ్స్‌లో మీ అధికారం చెలాయించడానికా మీకు అధికారాన్ని ఇచ్చింది? ఈ ప్రాంత ప్రజలు మీకు అధికారాన్ని ఇవ్వలేదా? వాళ్లు ఏమి కోరారు? అయ్యా మాకు 40 శాతం జనాభా ఉన్నాము, మాకు న్యాయం చెయ్యండి, మాకు ఉద్యోగాలు ఇవ్వండి, మాకు వనరులు ఇవ్వండి అని కోరారు. వారి న్యాయం చెయ్యకపోగా, వారి చేత ఓట్లు వేయించుకొని, రోజుకొక తమాషా చేస్తున్నారు. ఇది ఎంతవరకూ సమంజసమో వివరణ ఇవ్వాలి.

అధ్యక్షా, రైతుల సమస్య గురించి చెబుతాను. మా కాలంలో దురదృష్టవశాత్తు వర్షాలు పడక 1200 మంది రైతులు ఇబ్బంది పడ్డారు. కరవు వచ్చింది, చాలా మంది ఇబ్బంది పడ్డారు. మీరు ప్రమాణస్వీకారం రోజు చెప్పారు. కావాలంటే టీవీలో చూడండి. ఈరోజు నుండి ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోడని ఈ మహానుభావుడు ప్రకటన చేశాడు. మరి 4625 మంది ఎట్లా చనిపోయారు? మీకు ప్రాపర్ ప్లానింగ్ లేదు. సమస్యను అర్థం చేసుకోలేకపోయారు. సమస్యను పూర్తిగా అటెండ్ అవ్వలేకపోతున్నారు కాబట్టి అగ్రికల్చర్ సెక్టార్‌లో క్రైసిస్ వచ్చింది. 500 కోట్ల రూపాయల స్థిరీకరణ చేస్తామని అన్నారు. కనీసం ఎరువులు కూడా సరఫరా చెయ్యడం లేదు. ఈరోజేమో ఈ విధంగా మాట్లాడుతున్నారు. దానిపైన కూడా మీరు చెప్పాలి. అగ్రికల్చర్ సెక్టార్ కొలాప్స్ అయ్యింది. దీని పై ప్రకటనలు చేసుకొని ముందుకు వెళ్తున్నారు తప్ప సిన్సియర్‌గా మీరు ఎఫర్ట్స్ పెట్టడం లేదు.

అధ్యక్షా, సంక్షేమం. చిత్తశుద్ధి లేని శివపూజ చేసినట్లు ఉంది. 80 శాతం సమాజంలో ఉన్న ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలు మీకు ఎప్పుడు జ్ఞాపకం వస్తారు? ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారకులు వాళ్లే.
మ.2.30

చాలా ప్రాంతాల్లో మనం చూస్తున్నాం. డబ్బు ఉన్నవారు, అన్ని వసతులు పొందుతున్నవారు ఓటింగ్‌కు రారు. తిండికోసం రాష్ట్రంలోని దూర ప్రాంతాలనుంచి వచ్చి నా నియోజకవర్గంలో పనిచేస్తున్న వ్యక్తులు వారి సొంత గ్రామాల్లో ఓటింగ్ ఉంటే చేతిలో పైసలు లేకపోయినా సరే, అప్పులు తీసుకొని సొంత గ్రామాలకు వెళ్లి ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని పేద ప్రజలు రక్షిస్తున్నారు. అటువంటివారి సంక్షేమం మీకు పట్టదా? రాష్ట్రంలో, దేశంలో ఈనాడు ఆర్థిక వ్యవస్థ బాగా పుంజుకోవడంవల్ల వనరులు పెరిగాయి. నిన్ననే కేంద్ర ఆర్థిక మంత్రిగారి ప్రకటన చూశాను. ఈ ఆర్థిక సంవత్సరం అనగా 2008-09లో ఆదాయం పన్ను ద్వారా కేంద్ర ప్రభుత్వానికి మూడు లక్షల అరవై వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను ప్రతి సంవత్సరం పెరుగుతుందని అన్నారు. ఆదాయం పన్ను ద్వారా వచ్చే ఆదాయం అబ్‌నార్మల్‌గా పెరుగుతుంది. నాలుగు సంవత్సరాల క్రితం ఆదాయం పన్ను అరవై వేల కోట్ల రూపాయలు వస్తుంటే ప్రస్తుతం అది 3.5 లక్షల కోట్లకు పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థికవ్యవస్థల మూలంగా పన్నులు ప్రభుత్వానికి విపరీతంగా వస్తున్నాయి. అందుకే కేంద్ర ఆర్థిక మంత్రిగారు రైతులు తీసుకున్న అరవై వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తున్నామని కేంద్ర బడ్జెట్‌లో కేటాయించకుండా ప్రకటించగలిగారు. ఆ విధంగా వనరులు వస్తున్నాయి గనుకనే అరవై వేల కోట్ల రూపాయల రుణ మాఫీ పెద్ద సమస్య కాదు. ఆదాయం పన్ను ద్వారా వచ్చే ఆదాయం గత సంవత్సర ఆదాయం కన్నా లక్షా యాభై వేలు అదనంగా ఈ సంవత్సరం వచ్చింది. ఆ విధంగా వస్తున్న నిధులతో ఎంతో బాగా సంక్షేమం చేపట్టవచ్చు.

ఆ విధంగా వస్తున్న నిధులతో పిల్లలకు చదువు చెప్పారా? మా పార్టీ శాసనసభ్యులం నియోజకవర్గాలలోని కనీసం పది గ్రామాలను తిరిగినాము. ఆ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల పరిస్థితి చూడండి. మీ పిల్లలు గానీ, మా పిల్లలు గానీ, ప్రభుత్వ అధికారుల పిల్లలు గానీ ఎవరూ అందులో లేరు. కేవలం పేదవారి పిల్లలు మాత్రమే ఆ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత పేద పిల్లలు చదువుకుంటున్న 1026 పాఠశాలలను మూసివేశారు. ఇంకా 6600 పాఠశాలలు మూసివేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. మీరు సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు. పేద ప్రజల పిల్లలు మాత్రమే ఆ పాఠశాలలకు వెళుతున్నారు. అయినా వారికి పిల్లలకు విద్య నేర్పరు, వారి సరైన వైద్యం ఇప్పించరు. ఆరోగ్యశ్రీ అంటారు, మేం నిన్న చెప్పినట్లుగా కమీషన్లు కొట్టివేయడానికి, ఆరోగ్యశ్రీ పథకాన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దోచిపెడుతున్నారు. కానీ పీహెచ్‌సీల పరిస్థితి ఏమిటి? వాటిలో డాక్టర్లు, నర్సులు ఉండరు, మందులు అంతకన్నా ఉండవు. అయినా వాటిగురించి మీరు పట్టించుకోరు. వాటిని గాలికి వదలివేస్తున్నారు. మేం సంక్షేమం చేస్తున్నామని మీరు చెబుతూ ఇప్పుడు ఏం చేస్తున్నారని ఈ విధంగా మాట్లాడుతున్నారు. మేం అధికారంలో ఉన్న కాలంలో మాకున్న నిధులను బట్టి మేం మాకు చేతనైనంతవరకు మేం ఖర్చు పెట్టాం. కానీ ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్ లక్ష కోట్ల రూపాయలు అని రొమ్ము విరుచుకుని చెబుతున్నారు. బడి పిల్లలకు మధ్యాహ్నం తిండి పెట్టడానికి అయిన ఖర్చును నాలుగు నెలల నుంచి ఇరవై కోట్ల రూపాయలు చెల్లించలేని పరిస్థితి ప్రస్తుతం ఉంది. పాఠశాలల్లో భోజనం పెడుతున్నారనే ఆశతోనే పేదల పిల్లలు బడికి వస్తున్నారు. భోజనం ఆపివేస్తే పిల్లలు కనిపించరు. ఇదా మీ సంక్షేమం?

రాష్ట్రంలో హాస్టళ్ల పరిస్థితి చూస్తే మీరు చెప్పే విషయాలు కాగితాలకే పరిమితమైనాయి. మీరు చేస్తున్న ప్రచారానికి పేపర్ ఖర్చులకు, ప్రకటనల ఖర్చులకు సరిపోతున్నాయి తప్ప వాస్తవంగా జరగడంలేదు. హాస్టళ్లలోని పరిస్థితులు తెలిసి, మేం మనోవేదన చెంది, శాసనసభ దృష్టికి తీసుకొచ్చి, ప్రజల దృష్టికి కూడా తీసుకరావడంతో మీరు విధిలేని పరిస్థితుల్లో మీరు సంక్షేమ యాత్ర చేపట్టారు. అధ్యక్షా, మేం పిల్లలతోబాటు హాస్టళ్లలో పండుకొన్న తరువాత మీరు ఈ సభలో వాస్తవ పరిస్థితులను అంగీకరించి, మీరు కూడా హాస్టల్‌లో నిద్రించారు. అన్ని పార్టీల శాసనసభ్యులను హాస్టళ్లలో పండుకోమన్నారు. ఆ విధంగా మేం సమస్యను లైమ్‌లైట్‌లోకి తీసుకొచ్చాము. ప్రతిపక్ష పార్టీగా మేం అంతకన్నా ఏం చేయగలం. ఆ విధంగా మేం ఒక సబ్జెక్టుపై కదిలామని చెబుతున్నారు కానీ కదలలేదు. ఇప్పుడు ఎన్నికల వస్తున్నాయని రైతుల రుణాలు మాఫీ చేస్తామని, రోజువారీ కులాలవారీగా మీటింగ్‌లుపెట్టి వారందరి ఓట్లు వేయాలి గనుక చెబుతున్నారు. ఎన్నికలు రాకపోతే కనీసం వారికి మంచినీరు కూడా ఇచ్చేవారు కాదు. అటువంటి ఆశతో సంక్షేమాన్ని ముందు తీసుకవెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు ఎంతమాత్రం మీకు చిత్తశుద్ధి లేదు.

మీరు అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ధరల పెరుగుదల గురించి సామాన్య ప్రజల గోడు మీకు పట్టదా? రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం సుమారు 200 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఆహారోత్పత్తి జరిగిందని చెబుతారు. అంతగా రాష్ట్రంలో ఆహారోత్పత్తి పెరిగిందని చెబుతున్నా, ఆహార వస్తువుల ధరలు మూడింతలు ఎందుకు పెరుగుతున్నాయి? ఆర్థిక శాస్త్రంలో డిమాండ్, సప్లై ఉంటుంది. వాటిలో వచ్చే హెచ్చుతగ్గుదలనుబట్టి రేట్లు పెరుగుతాయి. అటువంటి సమయంలో ఆహారధాన్యాల ఉత్పత్తి విపరీతంగా పెరిగినపుడు నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరిగాయి? సామాన్య మానవునికి సరైన ధరకు ఆహారధాన్యాలు ఎందుకు దొరకడంలేదు? ఎందుకు ధరలు మూడు రెట్లు పెరిగాయి? గ్యాస్ ధరపై వంద

రూపాయల సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం ఎన్నికలకు ముందు వాగ్దానం చేసింది. ఆ వాగ్దానం ఎక్కడికి పోయింది. మీరు ధరలు పెరుగుతుంటే చూస్తూ పట్టించుకోరా? విమానాలకు ఉపయోగించే ఇంధనంపై ప్రస్తుతమున్న పన్నును 33 శాతం నుంచి నాలుగు శాతానికి తగ్గించారు. అటువంటి వారికి ఆర్టీసీ బస్సులు కనిపించలేదా? సామాన్య ప్రజలు ఉపయోగించే స్కూటర్లు కనిపించలేదా? సామాన్యునికి ఉపయోగపడే లారీలు, బస్సులు కనిపించవా? ఈ వాహనాలన్నీ ఉపయోగించే పెట్రోలు, డీజిల్‌పై అమ్మకం పన్ను మినహాయించకుండా విమానాలలో ఉపయోగించే ఇంధనంపై ఉన్న పన్ను శాతాన్ని మాత్రమే ఎందుకు తగ్గించారు? మీ ఇష్టప్రకారం చేస్తున్నారు.

వారి అధికారమంతా తనకోసం, తనవారికోసం వాడుకుంటున్నారు. రాష్ట్రంలో సిమెంట్, స్టీల్ ధరలు మూడింతలు పెరిగాయి. మీరు పేదలకు ఇండ్లు కట్టిస్తామంటున్నారు. ఈ విధంగా ధరలు పెరగడంతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న మీకు, పేదవాడి గోడు పట్టించుకోని మీకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదు. అందుకే మేం అవిశ్వాస తీర్మానం పెట్టాం . ఈ విధంగా తొలగిపోవాలని గట్టిగా మేం కోరుతున్నాం .

రాష్ట్రంలో శాంతభద్రతల పరిస్థితి గురించి చెప్పాలంటే రాష్ట్రంలో జరిగిన బాంబు ప్రేలుళ్లు, రాజకీయ హత్యలు మన రాష్ట్రంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పుడు హోంమంత్రిగారు సభలో లేరు. I will take only just five minutes. మీరు లేస్తుంటే నాకు ఇబ్బందిగా ఉంది.

మిస్టర్ స్పీకర్ః మీరు మీ పనిచేస్తున్నారు, నేను నా పని చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, ఎన్నికలకు ముందు వారు పాదయాత్ర చేశారు. ఆరోజు వారు ఇంటర్నల్ అడ్జస్ట్‌మెంట్ చేసుకున్నారు. మంత్రి శ్రీ డి.శ్రీనివాస్‌గారు అప్పుడు పీసీసీ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన ఫోటో, సోనియా గాంధీ గారి ఫోటో వేసుకొని 131 వాగ్దానాలు చేశారు. అందులో నేను కొన్ని స్టడీ చేశాను. రాజశేఖరరెడ్డిగారి పాదయాత్రలో చేసిన వాగ్దానాలు కలిపితే మొత్తం వెయ్యి అవుతాయి. ఎక్కడ ధర్నా జరిగితే అక్కడ, కనిపించినవారికందరికీ వాగ్దానాలు చేసి, మమ్మల్ని అధికారంలోకి తీసుకరండి, మేం అధికారంలోకి రాగానే మీ కోరికలన్నీ నెరవేరుస్తామని చెప్పారు. ఆ వాగ్దానాలన్నీ ఎక్కడికి పోయాయి? శ్రీ డి.శ్రీనివాస్‌గారిది చాలా పెద్ద చేయి, ఆ చేయి చూపిస్తూ ఓటు వేయండి, ఒక్క బల్బు ఉపయోగించేవారికి ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పారు. ఎక్కడికి పోయింది ఉచిత కరెంటు? రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంకోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ అన్నారు. అదెటు పోయింది? స్థానిక సంస్థలకు అధికారాలిస్తామని ఆ మహానుభావులు చెప్పారు. వారిని ఎక్కడికి తీసుకెళ్లారు? స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు కోరితే వారిని తీసుకెళ్లి జైలులో పెడుతున్నారు. లాఠీ ఛార్జి చేస్తున్నారు. మేం అధికారంలోకి వస్తే ఆరు నెలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేస్తామని చెప్పారు. ఆ వాగ్దానం ఏమైంది? ఈనాడు ఎన్నికలు వస్తున్నాయి గావున డీఎస్సీ ప్రకటిస్తున్నారు. ఇంతకు ముందు ప్రకటించిన డీఎస్సీ కొన్ని టెక్నికల్ సమస్యలవలన ముందుకు వెళ్లలేదు. డీఎస్సీ నిర్వహించి, నియామకాలు చేపడతామని చెబుతున్నారు. ఎన్నికలు వస్తున్నందున, యువతరం మీరు చేసిన వాగ్దానాలు నెరవేర్చనందుకు మీకోసం సిద్ధంగా ఉన్నారు. వారి కోపానికి భగ్గుమని మండి బూడిద అయిపోతామన్న భయంతో వారికి ఏదో ఒకటి చెప్పి వారిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉద్యోగాలు ఇస్తామని యువతరాన్ని మభ్యపెడుతున్నారు.

పీపీఏలు సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ విధంగా ప్రభుత్వానికి సమగ్రమైన నిర్ణయం లేదు. రాష్ట్రంలోని వనరులన్నీ వారి ఇష్టానుసారంగా ఖర్చు పెడుతున్నారు. మద్యపాన నిషేధాన్ని దశలవారీగా పెడతామని చెప్పిన మహానుభావులు రోశయ్యగారు అయితే ఇంతకు ముందు మాట్లాడుతూ మీరు ఆముదం పోస్తున్నారా అని చెప్పినవారు ఇప్పుడు పది వేల కోట్ల రూపాయలు ఎక్సైజ్ శాఖనుంచి పొందుతున్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దఎత్తున ఈ శాఖనుంచి ఆదాయం తీసుకోవడంలేదు. రాష్ట్రంలో డెబ్బైవేల బెల్టు షాపులు పెట్టారు. గతంలో మీరు చేసిన వాగ్దానం ఏమైంది. ఇండ్ల పట్టాలు కావాలని ధర్నా చేస్తున్నవారిని మీరు ముదిగొండలో ఏవిధంగా రాక్షసంగా ప్రవర్తించిందీ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు, చూస్తున్నారు. ఈ నాడు ఈ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయాలి. ఇదేమీ వారి సొంత జాగీరు కాదు.

ఈ సందర్భంగా నేనొక సంఘటన చెప్పదలచుకున్నాను. అధికారమంటే ఏమిటో ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవాలి. వారు ప్రతిపక్ష నాయకులుగా ఇక్కడ ఉండి వారి పార్టీ శాసనసభ్యురాలి భర్త అయిన ఆయన అనుచరుడికి గన్‌మెన్ రక్షణకోసం ఎంత రాద్ధాంతం చేశారో, అల్టిమేట్‌గా స్పీకర్ స్థానం వద్దకు వచ్చి ఎంతగా కోరారో, హోం మంత్రిగా నేను ఉన్నప్పుడు నా వద్దకు వచ్చి ఒకసారి వినండి, నేను పూచీ ఉంటాను, వాడు తప్పు చేయడని మాట్లాడిన వ్యక్తి, ఒకేసారి నాలుగేళ్లలో సర్వాధికారిగా ఎలా తయారయ్యాడో చూడండి. ప్రజలు మీకు అధికారమిచ్చారు. మీరు పెద్ద క్వాలిఫికేషన్‌తో, పై నుంచి దిగి రాలేదు. ప్రజలు మీకు అధకారం ఇచ్చారు. ప్రజల గురించి పాటుపడాల్సిన అవసరం మీకు లేదా?

మ.2.40

ప్రజలను మభ్యపెట్టి మీ చుట్టూ, మీ కుటుంబం చుట్టూ, మీ వర్గం చుట్టూ, మీ ప్రాంతం చుట్టూ ఈ అధికారాన్ని తిప్పికొట్టిన మీకు ఒక్కరోజు కూడా అధికారంలో ఉండడానికి మీకు ఏ మాత్రం అర్హత లేదు. కనుకనే మీ పైన అవిశ్వాస తీర్మానం పెట్టాం. నేను దయచేసి మిత్రులందరినీ కోరుతున్నాను, మీకు తెలుసు నేను చెప్పింది నూటికి నూరు పాళ్లు కరెక్టేనని, మనస్సాక్షిగా దీంట్లో పాలు పంచుకోండి. ఈ నియంతృత్వ పాలనను భవిష్యత్తులో ఈ రాష్ట్రానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా ఇవాళ ఎదుగుతున్న ఈ ముఖ్యమంత్రిని దించేయాలి, దించేయాలి, ప్రజల మధ్యకు ప్రజా కోర్టులోకి ఈడ్చుకెళ్లాలి, ఆ విధంగా ఇతను చెప్పిన ప్రతి మోసపూరితమైన మాటలను ప్రజల కోర్టుకి తీసుకు వెళ్లాలి. ఈ ప్రభుత్వానికి ఒక్క నిమిషం కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదు గనుకనే తెలుగుదేశం పార్టీ ఒక బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా అవిశ్వాస తీర్మానం పెట్టామని చెప్పి దానికి అందరూ సహకరించాలని తెలియచేస్తూ, నాకు అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, పెద్దలు దేవేందర్‌గౌడ్ గారి ప్రసంగం సాధ్యమైనంత వరకు విన్నాను. మధ్యలో తమ చాంబరులోకి వెళ్లి వచ్చినా ఎక్కడో ఒకచోట వింటూనే ఉన్నా. చాలా పాయింట్లు రైజ్ చేశారు. వాటన్నిటికీ ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. చెబుతుంది కూడా. కానీ నేను వారిని కోరేది ఒక్కటే. ఆగ్రహంలో కూడా ఈ శాపనార్థాలు పెట్టకండి. ఏమి శాపనార్థాలండి? మీరు సర్వనాశనం అయిపోతారు. సర్వ నాశనం అయిపోతారు. ఇట్లాంటి శాపనార్థాలు ఎన్ని చూసాం. బజారులోకి ఈడుస్తావా? ఏమి దేవేందర్‌గౌడ్ గారూ ఇది గౌరవ ప్రదమైన భాషేనా? బజారులోకి ఈడుస్తావా? మీరు హోంమినిస్టర్ గా పనిచేశారు. ఒక సంబంధిత అంశంలో తప్పు చేశారని అంటే బజారులో ఈడవడమా? నేను మీరు మాట్లాడేటప్పుడు అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు కూడా సభా సాంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి కఠినమైన శాపాలు పెట్టడమేంటి? సార్, ఉట్టి క్రింద పిల్లి కూర్చుని ఎప్పుడు తెగి పడుతుందా అని చూస్తుంది.

ఎందుకంటే దాంట్లో మీగడ, పాలు ఉంటుంది తిందామనే ఉద్దేశంతో. కానీ ఎప్పుడో ఒకప్పుడు తెగిపోయింది. వచ్చి నెత్తి మీద పడింది. పిల్లి ఢాం అని చచ్చింది. అందువల్ల ఇట్లాంటి కథలు కావాలంటే వంద చెప్పవచ్చు. ఓకే, మీ మాటలు విని ప్రజా తీర్పు మీకు అనుకూలంగా వస్తుందని ఆశ పడండి. ఆశ పడడమే కాదు, ప్రయత్నం చేయండి. ఈ ప్రభుత్వాన్ని విమర్శించండి. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి. ప్రజల్లో ఇంకా బాగా తిరగండి. ఎవరు వద్దంటారు? కానీ శాపనార్థాలతో పనులు గావు. ఆ రోజులు ఎప్పుడో పోయినాయి.

శ్రీ సి.రామచంద్రా రెడ్డి (అదిలాబాదు): అధ్యక్షా, అవిశ్వాస ప్రతిపాదన తెలుగుదేశం పార్టీ వాళ్లు పెట్టారంటే ఇది మంత్రి మండలి పైననా? గెలిపించిన ఓటర్ల పైననా అనే విషయం ఇక్కడ విశదీకరించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి 5 సంవత్సరాలు పరిపాలన చేయమని ప్రజలు అధికారం ఇస్తే ప్రజాభిప్రాయం ప్రకారంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలు రెండూ తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి, మంత్రి మండలి సభ్యులు, గౌరవ శాసన సభ్యులు అందరూ కలసి ముందుకు పోతుంటే, గత అసెంబ్లీ సమావేశాల్లో ఏ విషయాలు చెప్పారో అవే విషయాలు మరలా ఈ రెండు రోజుల సమయంలో చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను. అబద్ధం చెబితే ప్రజలు నమ్ముతారు, విశ్వసిస్తారు అనే ఉద్దేశంతో తప్ప ఎటువంటి దశా, దిశా లేకుండా ఈనాడు ఈ అవిశ్వాస తీర్మానం ముందుకు తీసుకు వచ్చారని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ చెప్పేది శ్రీరంగ నీతులు, చేసేవి తప్పుడు పనులని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఎదుటి వారి తప్పులను ఎన్నడమే వారి కార్యక్రమం గానీ, మంచి పనులు ఏమి చేస్తున్నారు? దీని వల్ల సమాజానికి ఏమి లాభమౌతుంది? సమాజం కోసం ఎన్ని కార్యక్రమాలు చేస్తున్నారనే విషయం వారు ఆలోచించడం లేదని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు వీరు మనకు అన్నీ నీతులు మాత్రమే చెబుతున్నారు. కానీ వాస్తవంగా తప్పు చేస్తే తప్పును సరిదిద్దుకొనే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది, మా అందరి మీద ఉందని మనవి చేస్తున్నాను. కానీ ఇన్ని మంచి పనులు చేసినా ఒక్క మంచి పని మీద కూడా వారు మాట్లాడడం లేదు. ప్రతి దాంట్లో తప్పుంది అని చెప్పడమే వారి ఉద్దేశం అని తెలుస్తున్నది. అదే విధంగా ఆనాడు వాళ్ల మీద చాలా అభియోగాలు వచ్చాయి. ముఖ్యంగా ఫాక్షన్ రాజకీయం గురించి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారూ తన వాళ్లకే చేస్తున్నారని, ఫాక్షన్ రాజకీయం గురించి మాట్లాడుతున్నారు. వాళ్ల ప్రభుత్వంలో ఫాక్షన్ రాజకీయాలను సహించమంటూ, మరి మూఠా నాయకులనే మంత్రి వర్గంలోకి తీసుకున్న విషయం వాస్తవమా కాదా ఒక్కసారి ఆలోచించాలి. వారు ఎప్పుడూ రాజకీయాల గురించి మాట్లాడినా గానీ ఎదురుగా ఉన్న వాళ్లు ఈ రాష్ట్రం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం, రాష్ట్రంలో ఉన్న బీద ప్రజల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసం, మైనారిటీల కోసం ఏమి చేస్తున్నారనే విషయం ఒకసారి కూడా ఆలోచించరు. వారు ఎప్పుడు ఆలోచించినా గానీ ఏ విధంగా రాజశేఖర్‌రెడ్డి గారిని ఎప్పుడు దించేయాలి, ఎప్పుడు ఆక్రమించుకోవాలి అనే శ్రద్ధ తప్ప వారికి ఈ రాష్ట్ర భవిష్యత్తు గురించి గానీ, రాష్ట్రానికి మేలు చేయాలని ఎక్కడా ఆలోచించడం లేదు. అదేవిధంగా వారు నేరస్థులను మంత్రి వర్గంలోకి తీసుకున్న విషయం వాస్తవమా? కాదా?

ఒకసారి మనం ఆలోచిస్తే గత ప్రభుత్వంలో నేరస్తులు కూడా మంత్రి వర్గంలో ఉన్నారనే విషయం తెలుస్తుంది. నేను వేరే విషయాలకు పోవడం లేదు. వారు చెప్పే విషయం ఏవిధంగా కనబడుతుందో ఇంతకు ముందు కూడా మిత్రులు చెప్పారు, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాత్రమే కనబడుతున్నాయి కాబట్టి నేను ఆ విషయాలకు పోకుండా ఈ సందర్భంగా మా ముఖ్యమంత్రి గారు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఎన్ని వాగ్దానాలు చేసారో ఆ వాగ్దానాలను అమలు చేయడానికి, ఆ వాగ్దానాలన్నింటినీ ప్రజలకు తద్వారా సమాజానికి అందించడానికి వారు చేస్తున్న కృషిని గురించి నేను ఒక్క మాటను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్రీ పవర్‌కు మొదటి సంతకం చేస్తానని

వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం ప్రకారమే ఫ్రీ పవర్‌కు మొదటి సంతకం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. దానివల్ల తెలంగాణాకు చెందిన రైతులే ఎక్కువ లాభపడ్డారు. ఎందుకంటే వారు ఎక్కువ బావుల మీద గానీ, బోర్‌వెల్స్ మీద గానీ ఆధారపడ్డారు. తెలంగాణా ప్రాంతంలో ఇంతకు ముందు ఇరిగేషన్ సౌకర్యాలు, ప్రాజెక్టులు లేవు. నల్గొండ జిల్లాకు కృష్ణా జలాలు వెళ్లే అవకాశం ఉంది కానీ మిగతా జిల్లాలకు ఎటువంటి అవకాశం లేదు కాబట్టి ఎక్కువ మంది తెలంగాణా రైతులు బావులు, బోరు బావుల క్రింద పంటలు పండించే వారు. SRSP, నాగార్జున సాగరు ద్వారా కొంత ప్రాంతానికే మేలు జరుగుతుంది. మిగతా ప్రాంతం వాళ్లంతా అనగా కరీంనగర్, అదిలాబాద్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలోని రైతులు ఎక్కువగా బోర్‌వెల్స్ మీద, బావుల మీద ఆధారపడుతున్నారు. వారందరినీ ఆదుకొనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడు ఉచిత విద్యుత్తు ఇస్తామని వాగ్దానం చేసారు. ఉచిత విద్యుత్తు ఇవ్వడంతో బాటు విద్యుత్ బకాయిలు రు.1259 కోట్లు రద్దు చేసిన విషయం వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. ఆ విధంగా రద్దు చేసినందుకు మీరు అవిశ్వాస తీర్మానం పెడుతున్నారా? తెలంగాణా ప్రజలే కాదు, కోస్తా ప్రాంతంలోని ఎగువ ప్రాంతం గానీ, రాయలసీమ ప్రాంతంలో ఎక్కడైతే ఎక్కువ మంది బోర్‌వెల్స్ మీద ఆధారపడుతున్నారో వారంద రూ లాభపడ్డ విషయం వాస్తవమా? కాదా?

మ.2.50

బషీర్‌బాగ్‌లో వామపక్షాల వాళ్లు, కాంగ్రెసు వాళ్లు మొత్తం ఉచిత విద్యుత్తు ఇవ్వాలని నినాదం చేస్తూవస్తుంటే అక్కడ ముగ్గురిని పొట్టన పెట్టుకున్న విషయం వాస్తవమా కాదా? ఆనాడు మా ముఖ్యమంత్రి గారు అక్కడ వాళ్ల జ్ఞాపకార్థం స్థూపం కట్టిస్తానని వాగ్దానం చేసారు. వాగ్దానం చేసి ఈనాడు స్థూపం కట్టించిన విషయం వాస్తవమా, కాదా అని ఒకసారి ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. అందుకే ఈనాడు మేము కరెంట్ బకాయిలు మాఫీ చేస్తామని చెప్పి మాఫీ చేసాం. పాత బకాయిలు ఎన్నైతే వున్నాయో అవన్నీ రద్దు చేయడం జరిగింది. కాబట్టి, ఈనాడు నేను ఒక్కటే విషయం మనవి చేస్తున్నాను. ఆ బకాయిలు మాఫీ చేసినందుకు మీరు ఈనాడు మా మీద అవిశ్వాస తీర్మానం పెట్టారా? అదేవిధంగా రెండవ వాగ్దానం క్రింద ఈ రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో జలయజ్ఞం అని పెట్టుకుంటే, వీళ్లు దాన్ని ధనయజ్ఞంగా మార్చి పారేసారు. ఎందుకంటే ఈ జలయజ్ఞం ద్వారా ఈ రాష్ట్రంలో వున్న ప్రతి భూమికీ సాగునీటి సౌకర్యం అందితే, మాకు (తెలుగుదేశం పార్టీకి) పుట్టగతులుండవు అనే భయంతో, మేము భవిష్యత్తులో ప్రజలముందుకు పోయే శక్తి వుండదనే ఉద్దేశంతో, ప్రజలను ఓట్లు అడగాలంటే భయం పడుతుందనే ఉద్దేశంతో దాన్ని ధనయజ్ఞమని ప్రచారం చేసారు. మొట్టమొదట ఈ శాసనసభలో ముఖ్యమంత్రి గారు ఈ జలయజ్ఞం గురించి చెప్పినపుడు, మీ దగ్గర నిధులెక్కడివి, నీళ్లెక్కడివి అన్నారు. నిధులెక్కడివి అన్న వాళ్లు ఈనాడు ధనయజ్ఞం క్రింద మార్చారని మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే నీళ్లు , నిధులు రెండూ సమకూర్చి major projects అనాడు వాగ్దానం చేసినట్లే, ఈనాడు ఆ 27 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడమే కాకుండా, వాటి ద్వారా మా అదిలాబాద్ ప్రాంతంలో 6 medium irrigation projects చేపట్టి, మత్తడి వాగు ప్రాజెక్టు, వట్టి వాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా, వట్టివాగు ప్రాజెక్టు గట్లు తెగిపోతే, దానికి 7 రోజుల్లో G.O. ఇచ్చిన ఘనత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారిదని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఆనాడు సహకార ప్రాజెక్టులకు అవసరమైన నిధులు తక్కువ పడితే, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఒక కోటి తొంభై తొమ్మిది లక్షలు అడిగితే, రు. 50 లక్షలు ఇచ్చిన ఘనత ఆ పార్టీదని, ఆ విధమైన ప్రేమ వెనుకబడ్డ ప్రాంతాల మీద, అదిలాబాద్ జిల్లా మీద వుందని ఈ సభాముఖంగా మీకు మనవి

చేస్తున్నాను. అందుకోసమే ఈనాడు మంచి కార్యక్రమాలు చేసి, సాగునీటి సౌకర్యం కోసం గాని, త్రాగునీటి సౌకర్యం కోసం గాని, అదేవిధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే ఓర్వలేక, బాధపడుతూ, ఇబ్బందిపడుతూ ఈ అవిశ్వాస తీర్మానం కార్యక్రమం పెట్టుకున్నారు అని మనవి చేస్తున్నాను. ఇంకొక సంవత్సరంలో ఎన్నికలున్నాయి. అనాడు మీ సత్తా ఏందో, మా సత్తా ఏందో చూద్దాము. మేం ప్రజలకు మేలు చేసాం కాబట్టి మాకు నమ్మకమున్నది, మాకు విశ్వాసమున్నది, కాంగ్రెసు పార్టీ అత్యధిక మెజారిటీతో, ఈనాడు 180 సీట్లుంటే, 200 సీట్లతో గెలిచి ఈ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తుందని మనవి చేస్తున్నాను. అదేగాకుండా ఈనాడు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ పీరియడ్‌లో స్పీకర్ గారు మీకు తెలియంది కాదు,

ఆనాడు జన్మభూమి అనే కార్యక్రమం పెట్టారు. అందులో వారు ఒక నోడల్ వ్యవస్థ పెట్టారు. ఆ నోడల్ వ్యవస్థ ద్వారా మొత్తం రాజకీయమంతా నడిపించేవారు. పేరుకే గ్రామ సభలు జరిగేవి, గ్రామంలో జనమంతా వచ్చేవారు. జనం వచ్చి రేషన్ కార్డులు కావాలనో, పెన్షన్లు కావాలనో, లేక పోతే ఇళ్లు కావాలనో, ఇంటి స్థలం కావాలంటే ఆ జన్మభూమిలో అక్కడకు వచ్చిన నోడల్ ఆఫీసర్, రాత్రికిరాత్రే పోయి అక్కడున్న ఎంఎల్ఏతో, మంత్రితోటో పర్మిషన్ తీసుకుని ఎవరికివ్వాలని ఆదేశాలిస్తే వారికే ఇచ్చేవారనే విషయం వాస్తవమా? కాదా? కానీ, మా పీరియడ్‌లో మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈనాడు ఎవ్వరడిగినా గాని, ఏ పార్టీకి చెందిన వారు గాని, ఏ షర్టు తొడుక్కున్నా గాని, ఏ అంగీ తొడుక్కున్నా గాని, ఏ కలర్ తొడుక్కున్నా గాని, అర్హులైన బీదవాళ్లు ప్రతిఒక్కరికీ ఇవ్వాలనే ఒక మంచి ఉద్దేశంతో ఈనాడు కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక ఈ కార్యక్రమాలను చూసి సిమెంట్ ధర, స్టీలు ధర పెరిగిందంటారు. సిమెంట్, స్టీలు ధర పెరగడానికి గౌరవనీయులైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కారణమా? అని అడుగుతున్నాను. కాదు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కానే కాదు. ఇక్కడున్న పరిస్థితులు కారణం. ఇక్కడ అనేక మల్టీ నేషనల్ కంపెనీలు వచ్చాయి. Privatisation, Globalisation తరువాత ధరలు పెరుగుతున్నాయి. మన దేశంలో అసలు ఈ విధానాన్ని తీసుకువచ్చిందే పి.వి. నరసింహారావు గారని మనవి చేస్తున్నాను. ఆ విధానం వల్లనే ఈనాడు ఆర్థిక పరిపుష్టి పెరిగింది. దానివల్ల ధరలు పెరిగాయి, దాని వల్ల ఎక్కువ ప్రాజెక్టులు కడుతున్నాం. అదేవిధంగా ఇక్కడ మాత్రమే కాదు, భారతదేశంలో ఎన్నో ప్రాజెక్టులు కడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో 70 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, కనీసం ఒక లక్ష హెక్టార్లకు నీళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి గారు ముందుకుపోతుంటే, ఆ ముఖమంత్రిగారేదో ధరలు సొంతంగా పెంచినట్లు మీరు మాట్లాడుతుంటే మాకు ఆశ్చర్యం కలుగుతుంది. మొత్తం భారతదేశంలో పెరిగినాయి. అవి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధం లేదు, ఇంటర్నేషనల్ మార్కెట్‌తో సంబంధం వుంది. ఎప్పుడైతే ఎల్‌పిజి వచ్చిందో, ఇంటర్నేషనల్ మార్కెట్‌తో సంబంధం వుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అందుకోసమే ధరలు పెరిగినాయి. కానీ ముఖ్యమంత్రి గారి దయతో, ఆనాడు మీ పీరియడ్‌లో రు. 22,500 లు వున్న ఇళ్లకు రు. 31,250 లు ఒక్క ఇల్లుకు ఇస్తున్న మాట వాస్తవం కాదా? అదేవిధంగా బ్రిడ్జి లోన్‌కు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో రు.20,000 అదేవిధంగా పట్టణాల్లో అయితే రు. 30,000 ఇస్తున్న మాట వాస్తవమా, కాదా? దానివల్ల కొంత డబ్బు ఇంకా లబ్దిదారుడు పెట్టుకోవాల్సిన అవసరమున్నది. ఆవిధంగా తయారుచేస్తూ, సిద్ధం చేస్తూ, బ్యాలెన్స్ కూడా మీరు కట్టుకోండి, ఇటువంటి మంచి అవకాశం భవిష్యత్తులో ఎప్పుడూ రాదని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇస్తున్నామని చెప్పాం. ఆవిధంగా ఆనాడు ఇస్తే కూడా, మీరు మీ కార్యకర్తలు ఎవరు చెబితే వాళ్లకు, మీ చొక్కా వేసుకున్న వాళ్లకు, లేకపోతే వెనుక నుంచి వెయ్యి రూపాయలో, పదిహేను వందలో లంచమిచ్చిన వాళ్లకో ఇచ్చేవారా, లేదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఆ విధంగా

కాకుండా మా దగ్గర అర్హులైన వారికి ఇచ్చే విధంగా, కరప్షన్‌కు తావు లేకుండా పారదర్శకంగా ఇచ్చేవారమని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఆనాడు రేషన్ కార్డులు కావాలని జన్మభూమి కార్యక్రమంలో ఎవరైనా అడుగుతుంటే, అక్కడున్న అధికారులు మీ గ్రామంలో ఎవరి దగ్గరైనా రెండు కార్డులున్నాయా? దొంగ కార్డులున్నాయా? లేకుంటే  మీ డీలరు దగ్గర దొంగ కార్డులున్నాయా? అని అడిగే వారు.  కానీ, మేము ఈనాడు మా ఐరిస్ కెమెరాలతో  ఫోటోలు తీయించి రేషన్ కార్డులు  మంజూరు చేస్తున్నాం.  అప్పట్లో దొంగ కార్డులుంటే మీ కలెక్టర్, మీ సబ్‌ఇన్స్పెక్టర్, మీ తహసిల్దార్ వుండే వారు, వాళ్లేం చేసే వారు? అది ప్రజల్నే బీదవాళ్లు, బీదవాళ్లని కొట్లాడే విధంగా ఆనాడు వారు మాట్లాడేవారే, మరి ఈనాడు మేము ఎవరైతే అర్హులున్నారో ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులిచ్చే కార్యక్రమం చేస్తూ, అది కూడా కోటి ఎనభై లక్షల మందికి ఇంకా ఐరిస్ కెమెరాలు డివిజన్‌కు ఒకటి పెట్టి, ఎక్కడ అవసరముంటే అక్కడిచ్చే కార్యక్రమం మళ్లా చేస్తున్నామా, లేదా? అనే విషయాన్ని గౌరవ స్పీకర్ గారు మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు,ఈ సమాజానికి తెలియజేస్తున్నానని మనవి చేస్తున్నాను.  ఆ విధంగా చేసే కార్యక్రమం మేం చేస్తున్నాము.  ఒకవైపు శాశ్వత  గృహాలే  కాకుండా, రేషన్ కార్డులే కాకుండా పెన్షన్ల విషయానికి వస్తాను.

అనాడు పాపం వృద్ధులు పెన్షన్లు అడిగేవారు.  ముసలి వాళ్లు, ముతక వాళ్లు, అంగవైకల్యం వున్న వాళ్లు అదేవిధంగా భగవంతుని దయలేక భర్తలు పోగొట్టుకున్న స్త్రీలు నాకు ఇద్దరు చిన్న చిన్న పిల్లలున్నారని పెన్షన్లు అడిగేవారు.  మా గౌరవ ముఖ్యమంత్రి గారు చేవెళ్ల నుంచి శ్రీ కాకుళం వరకు పాదయాత్ర చేస్తున్నప్పుడు ఏ సమస్యలైతే వారి దృష్టికి వచ్చినాయో, వాటన్నింటిని అమలు చేయాలనే తపనతో ఈనాడు పెన్షన్ ఇచ్చే కార్యక్రమం మొదలుపెట్టి, దాంట్లో అర్హులైన వారందరికీ ఇస్తున్నాడు.  అర్హులైన వాళ్లు ఏ పార్టీకి చెందినవారనేది ముఖ్యం కాదు.   ఈనాడు మంచి కార్యక్రమాలు చేస్తే, ఎంతోమందికి పెన్షన్లు కావాలన్న వారికి దొరుకుతున్నాయి.   అదేవిధంగా ముఖ్యంగా physically handicapped వాళ్లకు, ఈనాడు గౌరవముఖ్యమంత్రి గారి దయతో, మంత్రివర్యులు  రాజ్యలక్ష్మి గారి రిక్వెస్టుతో, అందరి ప్రజల రిక్వెస్ట్‌తో  రు. 500, 600, 700 చేసిన మాట వాస్తవమా, కాదా?  40%, 60%, 80% వుంటే  అంతవరకు ఇచ్చే విషయాన్ని చెప్పిన, చేసిన ఘనత మా పార్టీది అవునా, కాదా? మీరు అధికారంలో వుండగా ఒక్క రూపాయి అయినా పెంచే ప్రయత్నం చేసారా? మీరు పది మందికి కాదు, మీరు ఒక్కటే చేసారు.  అనాడు ఎవరన్నా అడిగితే మీ గ్రామంలో vacancy వస్తే ఇస్తామని అన్నారు.  మా గ్రామీణ ప్రాంతాల్లో వుండే వారికి vacancy అంటే అర్థమే తెలియకపోతుండే.  Vacancy అంటే చచ్చిపోతే ఇస్తామనేంత నికృష్టమైన భాషలో ఎవరూ మానవత్వం వున్న వారు మాట్లాడని భాషలో మీరు మాట్లాడే వారా,  కాదా?  ఒక్కసారి మీ గుండెల మీద చేతులేసుకుని ఇది వాస్తవమా కాదా? చెప్పండి. మరి ఆవిధంగా  మా గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖామాత్యులు రోశయ్య గారు ఈనాడు రాష్ట్రంలో వుండే ఆర్హులైన వారందరికీ ఇస్తున్నారు  మీరు ఆవిధంగా నికృష్టమైన మాటలు మాట్లాడేవారు. మరి ఈనాడు మా మీద మీరు అవిశ్వాస తీర్మానం పెట్టారంటే, మమ్మల్ని గెలిపించిన ప్రజల మీద పెట్టినట్లు మాకు కనపడుతుంది.   నాయనా మీరు పొండి, 5 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించండి, ఒక దిశ, దశతో పరిపాలించండి అని  ప్రజలు ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు.  మీరు మా మీద అభియోగాలు మోపడమే కాని, మేం చేసే మంచి కార్యక్రమాల గురించి ఏనాడైనా పట్టించుకున్న పాపాన పోలేదు.  ఇంక మా మంచి అంతా కూడా మీకు చెడుగా కనపడుతుంది.  మరి అది మా దురదృష్టమో, ప్రజల దురదృష్టమో, మరి ఎవరి దురదృష్టమో మాకైతే తెలియదు. ప్రతి ఒక్కటి ఏవిధంగానైనా ఇబ్బందులపాలు

చెయ్యాలని ఆలోచిస్తారు. ఈనాడు ప్రాజెక్టులు పూర్తి కావద్దనే దృష్టి కూడా ఎవరికుందని నేను మనవిచేస్తున్నాను.

మ. 3.00

ఇంకొక ముఖ్యమైన కార్యక్రమం జలయజ్ఞం చేపట్టాము. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా ఎంతో మంది పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తున్నాము. ఇన్ని మంచి పనులు చేస్తుంటే మీరు మమ్మల్ని దించే ప్రయత్నం చేస్తున్నారు. మా మీద అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లకు అధికార కాంక్ష తప్ప సమాజం యొక్క మేలు అవసరం లేదు అని ఈ నాడు రాష్ట్రంలో ప్రజలు అనుకుంటున్నారు. ఎప్పుడూ వాళ్లకు అధికారం పిచ్చే. ఒకసారి స్వర్గీయ ఎన్‌టిరామారావుగారిని దించి అధికారంలోకి వచ్చారు. రెండవసారి బిజెపి పార్టీ ద్వారా వచ్చారు. ఈనాడు ఆ పార్టీని మతతత్వ పార్టీ అంటున్నారు. మరి ఆనాడు ఛరిష్మా ఉన్న వాజ్‌పేయిగారు అక్కడ కేంద్రంలో ఉన్నారు కాబట్టి మీరు వారిని చూసుకొని ఆ పార్టీ వైపు మొగ్గుచూపిన విషయం వాస్తవమా? కాదా?

ఈ నాడు రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని కోరుతున్న రాజశేఖర రెడ్డిగారిని దిగిపో దిగిపో అంటున్నారు. సంక్షేమ హాస్టళ్ల గురించి మాట్లాడుతున్నారు మరి మీరు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలు ఆ విషయం మీకు గుర్తు రాలేదా? ఆ నాడు సంక్షేమ బాట ఎందుకు చేపట్టలేదు? ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులు మీరు ఎందుకు చేపట్టలేదు? ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మీరు దిగిపో అన్నంత మాత్రాన మేమెందుకు దిగిపోవాలి? మీరు కలలు కంటూ ఉండండి మీకు ఎన్నడూ అధికారం రానే రాదు. రాజశేఖరరెడ్డి ఎన్ని రోజులుంటారో అంతవరకు మీకు అధికారం రానే రాదు. ఇది నిజం .

(ట్రెజరీ బెంచెస్ వారు హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

మా మిత్రులు అందరూ ఇప్పుడే చెబుతున్నారు, రాజశేఖర రెడ్డిగారు ఏదడిగితే దానికి ఎస్ అని చెబుతారు. ఆయన ఎన్నో వాగ్దానాలు చేశారు. వాటన్నింటినీ పూర్తి చెయ్యడానికి మా రోశయ్య గారు బడ్జెట్‌ను దానికి తగినట్లుగా పెంచారు. ఈ విషయమై మీరు ఆందోళన చెందుతున్నారు. మీకు భయం పట్టుకుంది. రేపు వచ్చే ఎన్నికలలో వీళ్లు విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తారేమోనని , మాకున్న నలభైఆరు సీట్లు వస్తాయో రావోనని మీకు భయం. ఈనాడు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానంలో మిగిలిన వామ పక్షాలు సంతకాలు చేశాయో లేదో నాకు తెలియదు. తెలుగుదేశం పార్టీలోని ఒక సభ్యుడు నేను సంతకం చెయ్యను అని చెప్పినట్లు నాకు దూరం నుండి తెలిసింది. అవిశ్వాస తీర్మానం పెడితే వారికి ఏం లాభమో నాకు అర్థం కావడం లేదు. నిజంగా ఈ మూడు రోజులుగా ఎంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న విషయం వాస్తవమా కాదా? వారిని ఆలోచించుకోమనండి అధ్యక్షా. గత ముప్ఫై రోజులుగా శాసనసభ నడుస్తుంటే మీరు చేసే విమర్శలు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు కూడా అవే విమర్శలు. ఇందకే మా సత్యనారాయణగారు చెప్పారు " చెప్పిందే చెప్పరా పాచిపళ్ల దాసరి " అన్నట్లుంది మీ పని.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి నవ్వులు)

ఆదిలాబాదు చాలా వెనుకబడిన ప్రాంతం . మీకు భగవంతుడు నీళ్లు ఇవ్వలేదు. మాకు నీళ్లే నీళ్లు . మాకు ఒక పక్క పెనుగంగ, మరొక పక్క ప్రాణహిత పారుతున్నాయి. దైవం మా వెంట ఉంది. మీ ప్రభుత్వం హయాంలో ఒక్క ప్రాజెక్టైనా ప్రజలకు ఇచ్చారా? ఈనాడు రు. 17 వందల కోట్ల రూపాయలు ఒక్క

ఆదిలాబాద్ జిల్లాకే మైనర్, మీడియం ప్రాజెక్ట్‌లకోసం మంజూరు చేశారు. ప్రాజెక్టులు కట్టామంటే కమీషన్లు తిన్నామంటారు. ప్రాజెక్టులు కట్టకపోతే రాష్ట్రాభివృద్ధి ఎలా జరుగుతుంది? పరిపాలించడానికి మాకు ప్రజలు అధికారం ఇచ్చారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు విద్యుచ్ఛక్తిని ఏవిధంగా సేవ్ చేస్తారు? అని అడిగారు. అప్పుడు రోశయ్య గారు నాకు విద్యుత్ శాఖ ఇస్తే నేను చేసి చూపిస్తాను అని ఛాలెంజ్ చేశారు. కానీ మీరే వెనకకు వెళ్లారు.

అన్నిటికంటే ముఖ్యమైన రంగం వ్యవసాయం. మా పార్టీ నాయకుడు రాజశేఖరరెడ్డిగారు, మేడమ్ సోనియాగాంధీగారి అదృష్టం వల్ల మన రాష్ట్రంలో అధికంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు పడితే కూడా మీకు భయం పట్టుకుంటోంది. ఈ రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా దశ, దిశ చూపించిన వ్యక్తులు ఎవరయ్యా అంటే మన రఘువీరారెడ్డిగారు, మన ముఖ్యమంత్రిగారు. మన ఆంధ్ర రాష్ట్రంలో మూడు లక్షల బి.టి. విత్తనాలు సరఫరా చేసి దగ్గర దగ్గర మూడు వందల కోట్ల రూపాయలు రైతులకు సేవ్ చేసిన ఘనత మా రఘువీరారెడ్డి గారిది, మా ముఖ్యమంత్రిగారిది. మీరు వ్యవసాయమే దండుగ అన్నారు. మేము వ్యవసాయమే పండుగ అన్నాము. ఈ నాడు మా ముఖ్యమంత్రిగారు మల్టీ నేషనల్ కార్పొరేషన్ కు సంబంధించి సుప్రీంకోర్టు వరకు వెళ్లి స్టే వెకేట్ చేయించారు. ఈ నాడు బిటి విత్తనాలు రు. 750 రూపాయల చొప్పున ఇప్పించారు. పత్తి 10 క్వింటాళ్ల నుండి 18 క్వింటాళ్ల వరకు పండిన విషయ వాస్తవం . రెండెకరాల పొలం ఉన్నవాళ్లు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఈ విధంగా సమాజంలో ఆర్థికాభివృద్ధిని సాధించిన ఘనత మా ముఖ్యమంత్రి శ్రీ వై.రాజశేఖరరెడ్డిగారిది అని మనవి చేస్తున్నాను.

మ. 3.10

ఈ రాష్ట్రంలో ఎన్ఆర్ఇజిపి తీసుకురావలని తీసుకొని వస్తే మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు వలసలు పోకుండా కాపడడానికి అక్కడ పని కల్పించాలనే ఉద్దేశ్యంతో మనకు వచ్చింది. మీ పిరియడ్‌లో పనికి ఆహార పథకం వుంటే మేము పోస్టాఫీస్ ద్వారా స్మాట్‌కార్డ్స్ ఇస్తే గౌరవ మంత్రిగారు చిన్నారెడ్డిగారు ఎంతో శ్రమపడి ఆ కార్యక్రమాన్ని తీసుకొని సక్రమంగా చేస్తే పారదర్శంగా చేస్తే మీరు విమర్శిస్తున్నారు అంటే మాకు ఆశ్చర్యం అనిపిస్తుంది. మీరు పనికి ఆహార పథకంలో పందికుక్కలా మేసిన విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పనికి ఆహారం పథకంలో దగ్గర, దగ్గర తిన్న డబ్బు ఎంత అంటే 560 కోట్ల రూపాయలు, మీరు దేని దగ్గర ఎంత డబ్బు తిన్నారో లెక్కలు నా దగ్గర ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఆ విధంగా ఎన్ఆర్ఇజిపి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతివారికి ఎవరు కష్టపడతారో వారికి ఉపాధి దొరికే విధంగా 2 సంవత్సరాల నుంచి మేము కార్యక్రమాలు నిర్వహిస్తే మీకు చూడ బుద్ధికావడంలేదు. ఇది అంతా బీదవాళ్లకి పోతున్నది కాదా? ఆ నాడు పచ్చాచొక్కాలు జేబుల్లోకి పోతే మీరు ఆనందపడ్డారు. సంతోషపడ్డారు. ఈ నాడు పచ్చచొక్కల జేబుల్లోకి పోకుండా శ్రమపడే వాళ్లకే దొరుకుతుంది కాబట్టే మీరు అందుకోసమా అవిశ్వాస తీర్మానం పెట్టినారని నేను అడుగుతున్నాను. అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ఏమి కారణమని నేను అడుగుతున్నాను. కారణం ఒకటే కనపడుతుంది ఎప్పుడు మేము అక్కడ కూర్చుంటాము, మాకు అధికారం కావాలి, మీకు అధికారం తప్ప ఇంకా ఏమి అవసరం లేదు. భగవంతుడు మాయందు ఉన్నాడు అందుకే మంచి వర్షాలు పడుతున్నాయి, మంచి పంటలు పండుతున్నాయి. కాబట్టి మా ప్రక్కన ఉన్నాడు కాబట్టి ఎప్పటికి ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి పరిపాలన, కాంగ్రేస్ పార్టీ పరిపాలన ఉండాలని ఈ సభా ముఖంగా నేను కోరుతున్నాను. మీరు అధికారంలో ఉండగాభూములు పంచడానికి అవకాశం వున్నా మీరు పంచలేదు. మేము 4 విడుతల భూములు పంచాము. రెవెన్యూ మంత్రిగారు 4 దఫాలుగా 6,30,809 హెక్టార్లు

భూమి పంచితే మీరు ఏమంటున్నారు. భూమి ఇప్పటికి ఎవరు దున్నుకుంటున్నారో వాళ్లకే ఇచ్చారని మాట్లాడినారు. మరి మీరు ఆ పని ఎందుకు చేయలేకపోయారు, ఆ గౌరవం ఎందుకు దక్కించుకోలేకపోయారు. మీకు ఆ లోచన లేదని విషయాన్ని మనవిచేస్తున్నాను. ఆ నాడు మీరు చేయని కార్యక్రమం మేము చేసి 6 లక్షల ఎకరాలు పంచాము. ఇంకో 5వ విడత భూములు పంచే కార్యక్రమం పెట్టుకున్నాము. అదిగాక ల్యాండ్ పర్చేజి స్కీమ్ క్రింద 4,495 ఎకరాలు భూమి పంచినాము. డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విధంగా ఆదుకోవాలని ఉద్దేశ్యంతోటి ఈ భూ పంపిణి చేసే కార్యక్రమం . ఆ నాడు మీరు భూములు పంచినా కాని ఆ భూమి సేద్యయోగ్యం వున్నదా? లేదా అని చూడకుండా చేస్తే రాజశేఖరరెడ్డిగారు, ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఇందిరాప్రభా అని కార్యక్రమం పెట్టి ఆ భూములు సాగుచేసుకొనే విధంగా ఆర్ఐడిఎఫ్ 9, ఆర్ఐడిఎఫ్ 10 ద్వారా 500 కోట్ల రూపాయలు తీసుకొని వచ్చి సాగుకు యోగ్యంగా చేశారు. మొట్టమొదట అదిలాబాదు నియోజకవర్గంలో కరెంజి అనే గ్రామంలో వాళ్లకి ఎంతపండుగ ఇది ఒక్క ఎకరానికి 7 నుంచి 10 క్వింటాళ్ల పత్తి వచ్చిందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ విధంగా చేయడంలో యుఎన్డిపి ప్రోగ్రాము ద్వారా సాగుకు యోగ్యం కాని భూములు అన్ని సాగు చేసిన కార్యక్రమం జరిగింది. మాకు అన్నిటికంటే ఆనందమైన విషయం ఈనాడు తెలంగాణా ప్రాంతంలో డైరక్టుగా గవర్నమెంటు తరుపున మెడికల్ కాలేజి ఇన్క్లూడింగ్ గాంధీ మెడికల్ కాలేజి కూడా ఆ నాడు గాంధీకాలేజి గవర్నమెంటు పెట్టలేదు ముందు ప్రయివేటుగా వచ్చి తరువాత గవర్నమెంటుకు వచ్చింది. ఈ నాడు అదిలాబాదు జిల్లాలో ఫస్టుటైమ్ ప్రభుత్వ నిధులతో మెడికల్ కాలేజి వచ్చిన ఘనత వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు దక్కిందని మనవిచేస్తున్నాను. మా జిల్లా శాసన సభ్యులం ఎవరం అడగలేదు. మేము ఎన్నడు ఊహించలేదు. మెడికల్ కాలేజి అదిలాబాదు జిల్లాకు ఇస్తారని వూహించలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు మెడికల్ కాలేజి ఇవ్వడమే కాకుండా 70 కోట్ల రూపాయలు బిల్డింగ్స్ కోసం కేటాయించి కార్యక్రమం జరుగుతున్న విషయం ఒకసారి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ నెలలో గౌరవ ముఖ్యంత్రిగారిని శంఖుస్థాపన చేయమని మేము ఆహ్వానిస్తున్నాము. ఎందుకంటే ఒక మహోత్తరమైన కార్యక్రమం ప్రజలకు మేలు చేసే కార్యక్రమం, న్యాయం చేసే కార్యక్రమం ఉండడం ఈ నాడు మాకు నిజంగా రాజశేఖరరెడ్డిగారికి ఏ విధంగా అభినందనలు తెలుపాలి, కృతజ్ఞతలు తెలియచేయాలి. నిజంగాఅదిలాబాదు వంటి జిల్లాకు ఒక మహోత్తరమైన కాలేజి ఇవ్వడం జరిగింది. బాసర్లో 1200 కోట్ల రూపాయలతోటి త్రిపుల్ ఐ.టి. ఇవ్వడం జరిగింది. సిరిపూర్ కాగజ్నగర్లో గురుకుల పాఠశాల ఇవ్వడం జరిగింది. ఈ నాడు కార్యక్రమాలు రెసిడెన్షియల్ స్కూల్సు, కాలేజీస్ మా దగ్గర డిగ్రీ కాలేజి మీ పిరియడ్లో లేని తాలుకా వున్నది అంటే బోథ్ ఉట్నూరు తాలుకా వుంది. ఇప్పుడు బోథ్ ఉట్నూరు తాలుకాలో ఒక డిగ్రీ కాలేజి మంజూరు చేసిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రిగారి దక్కుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మొన్న ఆదిలాబాదు జిల్లాకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఎన్నో అనౌన్సుమెంట్సు చేసినారు. ఏ విధంగా అమలు అవుతాయో ఒక భావం కలిగే విధంగా చేశారు. రాజశేఖరరెడ్డిగారిని అందరు దాన కర్ణుడు అంటే ఎవరో విమర్శించారు ఆయన దాన కర్ణుడా అని , దానకర్ణుడు కాకపోతే ఎనోఅ అభివృద్ధి కార్యక్రమాలు చేశారు కాబట్టి వారు దానకర్ణుడు కాదా ఏమిటి? అందరం ఆలోచించవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం 5 ఎకరాల వరకు అప్పు తీసుకున్న రుణాలు రద్దు విషయం వాస్తవం కాదా, మిగతా వాళ్లకి వన్టైమ్ సెటిల్మెంటు చేసింది వాస్తవం కాదా? ఆమ్, ఆద్మీ అంటే ఈ నాడు ఏదైనా ఇబ్బంది వచ్చిఇన్సిడెంట్, లేక సహజ మరణం చెందితే వాళ్ల భార్యలు వచ్చి నాకు ఏమైనా ఇప్పించరా అని అంటే మేము రాజశేఖరరెడ్డిగారి దగ్గరకు వచ్చి సి.ఎం . రిలీఫ్ ఫండ్ రాయమంటే దానికి రాయరాదు మనం ఏమన్నా భీమా పథకం పెడదాము అంటే.భగవంతుని దయవల్ల కేంద్ర ప్రభుత్వం ఆమ్, ఆద్మీ భీమా పథకం

ప్రకటించింది. దానికి సహజ మరణం అయితే 30 వేలు యాక్సిడెంటు అయితే 70 వేల రూపాయలు, ఇద్దరు పిల్లలకు 9,10,11,12 తరగతుల వరకు వెయ్యి రూపాయలు స్కాలర్‌షిప్ ఇచ్చే కార్యక్రమం పెట్టిన విషయం వాస్తవం కాదా? ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు బి.సి.లకు ఏమి చేయలేదని అంటున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లలో 50 శాతం బిసిలకు లేవా?సంఖ్యాపరంగా 50 శాతం పెన్షన్లు బి.సిలకు లేవా? వైట్ రేషన్ కార్డ్సు లేవా? హౌస్ సైట్సు లేవా? హాస్టల్సును మేము ఏదో ఉద్ధరించినట్లు మీరు హాస్టల్ బాట పట్టి కాంగ్రేస్ ప్రభుత్వం ఏమి చేయలేదు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు 3200 కోట్లరూపాయలు ఇచ్చి అన్నీ హాస్టల్సును ఆధనీకరణకు చేయడానికి ఇచ్చిన విషయం వాస్తవం కాదా? ఆమ్, ఆద్మీవల్ల బీద వాళ్లకు ఎంతో మేలైనది ఒకసారి ఆలోచించాలి. గిరిజన ప్రాంతాలలో ముఖ్యంగా అదిలాబాదు, ఖమ్మం, వరంగల్, విశాఖపట్టణం ఏరియాల్లో గిరిజనులు ఫారెస్టు భూములు ఇవ్వమని ప్రతి సంవత్సరం డిమాండ్ చేసే వాళ్లు. మాకు పట్టా ఇవ్వమని వారు అడిగారు. మేము ఎన్నికలప్పుడు గిరిజన ప్రాంతాలకు పోతే మాకు ఒకటే బాధ వుండేది. కేంద్ర ప్రభుత్వం దయవల్ల 2005 సెప్టెంబరు వరకు ఎవరు అయితే భూమి ఆక్రమణ వాళ్లకు యాజమాన్య హక్కు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం, అది అదిలాబాదు గిరిజన సోదరులకు ఎంతో ఆనందదాయకమైన విషయం . మా జిల్లాలో 2 లక్షల ఎకరాల భూమి వున్నది. ఆ భూమిని ఈ నాడు యాజమాన్యం చేసిన ఘనత మా పార్టీకి దక్కుతుంది.

ము.3.20

అదే విధంగా పశుక్రాంతి పథకంలో ఒక్కో గేదెకు రూ. 15000/- చొప్పున ఇస్తున్నాం. బ్యాంకు ద్వారా రూ.15,000/-లు ఇస్తున్నారు. రూ. 5000/-బెనిఫిషరీ కంట్రిబ్యూషన్‌తో ఇప్పించే కార్యక్రమం చేస్తున్నారు. మనకు ఇంతకు ముందే ఇస్తుంటిమి. ఎల్లయ్య బర్రెను మల్లయ్యకు, మల్లయ్య బర్రెను ఎల్లయ్యకు చూపించి డబ్బులు ఇచ్చే కార్యక్రమం వుంది. ఈనాడు ఆ విధంగా కాదు. ఈనాడు మేము చేస్తున్న కార్యక్రమం improve, variety ముర్రాగేదెలను తీసుకొని వచ్చి రైతులకు ఇస్తే అది పాలు ఎక్కువ ఇచ్చి ఆదాయం పెరిగి వాళ్లు బాగుపడితే మంచిగా వుంటుందనే ఉద్దేశంతో ఈనాడు మా ముఖ్యమంత్రిగారు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు ఈ పశుక్రాంతి పథకం తీసుకొని రావడం జరిగిందంటే, దానికి యాదవులకు మేలు చేయాలని, బిసీలలో అన్ని వర్గాల వారికి మేలు చేసే కార్యక్రమం అనిగౌరవనీయులైన మా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. దాని వల్ల సమాజంలో మాకు ఏ విధంగా విశ్వసనీయత పెరుగుతుందో చూడండి. ఈ విశ్వసనీయత పెరుగుటకు కారణమేమి? మేము చేస్తున్న ఆభివృద్ది కార్యక్రమం అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సంక్షేమాభివృద్ది కార్యక్రమాలు చేయడం వల్లనే ఈనాడు మాకు విశ్వసనీయత పెరుగుతోంది. మా విశ్వసనీయతకు మీ యొక్క సర్టిఫికేట్ మాకు అవసరం లేదు. మీ సర్టిఫికేట్ మీద మేము బ్రతికే సమస్యే లేదు. ప్రజలు మా విశ్వసనీయతను ఏ విధంగా గుర్తిస్తున్నారో, రేపు వచ్చే ఎన్నికలలో మీకు చెబుతారని మనవి చేస్తున్నాను. మీరు ఈనాడు కనీసం తెలంగాణా పేరు ఎత్తడానికి కూడా మీ నాయకుడికి భయపడుతున్నారు. తెలంగాణ సెంటిమెంట్ వుందని, మేము అనడం కాదు, తెలంగాణ సేంటిమెంట్ వుందని, గౌరవ ముఖ్య మంత్రి గారు కూడా ఒప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి హైకమాండ్ నిర్ణయం ఒప్పుకుంటే, అఖిల భారత కాంగ్రెసు, అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ ఎప్పుడు ఒప్పుకుంటే, ఆనాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి సిద్ధంగా వున్నారని చెప్పారు. నేను దానికి అడ్డం కాదు, నిలువు కాదని, మా ముఖ్య మంత్రి గారు చెబుతున్నారు. ఒకసారి ఆలోచించండి. మేము అంతా ఒక క్రమ శిక్షణతో వున్నాం. ఈ అంశాన్ని మా పార్టీ నాయకురాలికి అప్పగించాం. పార్టీ నాయకురాలు ఏమి నిర్ణయించిన, దానికి మేము కట్టుబడి వుంటాం. కాని, సెంటిమెంట్ వున్న విషయాన్ని మేము

అంగీకరిస్తాం. మేము చెబుతాం. ఇక్కడ వున్న తెలంగాణా ప్రాంతానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులలకు ఒక్కరికన్న ధైర్యం లేదు. తెలుగు దేశం పార్టీ, 9 సంవత్సరాలు అధికారంలో వున్న టైమ్‌లో కూడా తెలంగాణ గురించి మాట్లాడ లేదు. ఈనాడు తెలంగాణ గురించి మాట్లాడతామంటే, ప్రజలు మీ విశ్వసనీయతను నమ్మరు. కారణమేమంటే, అది కూడా చాటు చాటుగా మాట్లాడుతున్నారు. ఎక్కడనో కూర్చుని మాట్లాడుతున్నారు. కాని, నాయకుడికి చెప్పేంత ధైర్యం కూడా లేదు. ఈనాడు తెలంగాణా ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులందరూ కూడా తెలుసు. మా విశ్వసనీయత ఆ విధంగా వుందని, ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఆ రోజు అంగన్ వాడీ కేంద్రాలకు సంబంధించిన అంగన్ వాడీ టీచర్స్, వర్కర్స్ వచ్చి మాకు జీతాలు పెంచండంటే, అంగన్‌వాడీ వర్కర్స్‌కు, మీరు ఏమి చేశారో ఒకసారి జ్ఞాపకం చేసుకోండి. అంగన్ వాడీ కార్యకర్తలను గుర్రలతో తొక్కించిన విషయం వాస్తవమా కాదా, ఈనాడు మా, గౌరవ ముఖ్య మంత్రి వారి వేతనాలను డబుల్ చేశాడు. ఆనాడు మీరు అంగన్ వాడీ కార్య కర్తలను వాటర్ కేనన్స్‌తో కొట్టించారు, గుర్రాలతో తొక్కించారు. ఈనాడు అంగన్ వాడీ కార్యకర్తలు ఎంతో సంతోషంగా వున్నారు. అదే విధంగా హెల్పర్స్‌కు కూడా జీతాలు పెంచిన ఘనత మా కాంగ్రెసు పార్టీదేనని, నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం గురించి చాలా విమర్శించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, కార్పొరేట్ ఆసుపత్రులతో మేలు చేయుటకే చేస్తున్నారని, నేను గౌరవ శాసన సభ్యులకు, సభ ద్వారా మనవి చేస్తున్నాను. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకమునకు అర్హులు కావాలంటే, ఎవరికైతే తెల్ల రేషన్ కార్డు వున్న వారికి ఎవరైతే కార్పొరేట్ ఆసుపత్రులకు గాని, నిమ్స్‌కు గాని పోయే శక్తి వున్నది. లేకపోతే ఆపోలో ఆసుపత్రికి పోవుటకు శక్తి వున్నది. ఒక ధనవంతుల కోసమే కాదు, ఏ వ్యాధులు అయితే చిన్న ఆసుపత్రులలో, జిల్లా ఆసుపత్రులలో నయం కావో, వారికి సి.యం. రిలీఫ్ ఫండ్ ఎంత ఇచ్చేవారో, మీ గుండె మీద చేయి వేసుకొని చెప్పండి. ఈనాడు సి.యం., రిలీఫ్ ఫండ్ ఎంత ఇచ్చినా గాని, ఇంకా కావాలని ఎంతో మంది అడుగుతున్నారు. _ఆనాడు చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ చేయడానికి, 0 to 12 years అందరు పిల్లలకు ఆపరేషన్ చేయడానికి గౌరవ ముఖ్య మంత్రి గారు చర్యలుతీసుకుంటే, మీకు మంచి కార్యక్రమాలు కనపడవు. మీరు ఈనాడు అవిశ్వాస తీర్మానం పెట్టారు. గుండె ఆపరేషన్ చేయించకూడదని, ఆ అవిశ్వాస తీర్మానం పెట్టారా? అని నేను అడుగుతున్నాను.

మ.3.30

అదే విధంగా ఈ రోజు రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమం తీసుకొని వచ్చి దానిలో 108 అంబులెన్స్ వాహనం తీసుకొని వచ్చి, ఎవరికి ఎక్కడ ప్రమాదం జరిగిన గానీ, ఏ రుగ్మత వచ్చినా కాని ఈనాడు 108 సర్వీసు ఏ విధంగా పనిచేస్తున్నదో ఒక్కసారి ఆలోచించమని మిమ్మల్ని కోరుతున్నాను. ప్రభుత్వం అటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకే మీరు ఈ అవిశ్వాసం తీర్మానాం పెట్టారా? ఈనాడు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ఎటువంటి కారణాలు లేవు. ఈ ప్రభుత్వం సమాజానికి ఎంతో మేలు చేస్తున్నా కాని ఆ సమాజపు మేలు మీరు గుర్తించలేకపోతున్నారు. ఈనాడు ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీలకు చెందిన అప్పులు మాఫీ చేస్తే, మీరేమంటున్నారు అంటే, ఎన్నికలు వచ్చాయి కాబట్టి మాఫీ చేస్తున్నారని అంటున్నారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకునే మాఫీ చేస్తున్నామని మీరు అంటుంటే మాకు ఆశ్చర్యం అనిపిస్తోంది. కాని కొద్ది కాలం కిందటే ఇందిరమ్మ గ్రామాల కార్యక్రమం తీసుకున్నాము. ఈ కార్యక్రమం కింద అన్ని గ్రామాల్లో డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, అదే విధంగా సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి ఇళ్లు కట్టించే కార్యక్రమం కాని, పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం కాని మొదలు పెట్టాము. ఇవన్నీ చేయించిన తర్వాత ఈనాడు డబ్బు ఎంత ఖర్చు పెట్టాలో అంత ఖర్చు పెడుతోంది ఈ ప్రభుత్వం. అదే విధంగా ఉగాది నుండి రెండు రూ.లకు కిలో బియ్యం

పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నది. ఈ పథకం పెడుతుంటే, మీరేమంటున్నారు ఇది మా పథకం అని చెప్పుకుంటున్నారు. మీ పథకం ఎక్కడ ఉందయ్యా? మీరు ఎప్పుడైతే ఎన్టీ రామారావు ను తీసేశారో, వైశ్రాయ్ హోటల్ దగ్గర ఆయన మీద మీరు ఎప్పుడైతే చెప్పులు వేశారో ఆనాడే పోయింది. ఎన్టీ రామారావు పేరు తీసుకునే అర్హత మీకు లేదని మనవి చేస్తున్నాను....

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షాతిరేకం)

ఆయన మీద చెప్పులు వేసిన వారు ఈనాడు మళ్లీ ఎన్టీరామారావు పథకం అంటున్నారు. పేదలకు సహాయం చేసేందుకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకమే కాదు, ఈనాడు పప్పు , నూనెలు కూడా తక్కువ ధరలకు ఇచ్చే కార్యక్రమం చేపట్టబోతున్నాము. ఇటువంటి కార్యక్రమాలు ఎందుకు పెడుతున్నాము? బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, బలహీన వర్గాల మేలు కోసం, బలహీన వర్గాలకు సాయం చేయాలనే ఉద్దేశ్యంతో పెడుతున్నాము. మన సభా నాయకుల అనుమతితో ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామే, మీరు మా మీద విశ్వాసం ప్రకటించే బదులు అవిశ్వాసం ఎందుకు పెట్టారని అడుగుతున్నాను. పెట్టినా కూడా మీరు ఏమైనా కొత్త విషయాలు చెప్పారా? ఈ 30 రోజుల అసెంబ్లీ సమావేశాల్లో ఏవయితే చెప్పారో వాటినే మళ్లీ మళ్లీ వల్లిస్తున్నారే. కొత్త విషయం ఏదీ చెప్పలేదే. కొత్త విషయాన్ని ఈ శాసనసభ దృష్టికి కాని, ప్రజల దృష్టికి కాని తీసుకుని వెళ్లలేదే. చెప్పిన విషయాలే చెప్పి, ఏదో రకంగా ఓట్లు సాధించుకుందామని అనుకుంటున్నారు కాని మీ ఆశలు ఎన్నటికీ నెరవేరవు. ఈ ప్రజలు, ఈ సమాజం మీకు ఎన్నటికీ సహకారం చేయవు. సాయం చేయవు. మీకు ఓట్లు వేయవు. అయితే మా ప్రభుత్వం ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నది కాబట్టి మాకే ప్రజలు ఓట్లు వేస్తారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా మీ హయాంలో 5 వేల కోట్ల రూపాయల నకిలీ స్టాంపుల కుంభకోణం జరిగింది. అటువంటిది మీరు కూడా అవినీతి గురించి మాట్లాడితే ఆశ్చర్యమనిపిస్తోంది. దొంగనే తిరిగి దొంగ దొంగ అన్నట్లు అనిపిస్తోంది. నకిలీ స్టాంపుల కుంభకోణం 5 వేల కోట్ల రూపాయలు, మూసేసిన అర్బన్ బ్యాంకుల కుంభకోణం 2 వేల కోట్ల రూపాయలు. నీరు మీరు పథకం కింద 1600 కోట్ల రూ.లు, పనికి ఆహార పథకం కింద 560 కోట్ల రూ.లు, వాటర్‌షెడ్ పథకం కింద 2 వేల కోట్ల రూ.లు, అక్రమ మద్యం ద్వారా 600 కోట్లు, సోమశిల ప్రాజక్టు కుంభకోణంలో 112 కోట్ల రూ.లు, ముఖ్యమంత్రి సహాయ నిధిలో కూడా కుంభకోణాలే. అక్కడా పది కోట్ల రూ.లు కొట్టేశారు. అంటే ఎక్కడయితే ముఖ్యమంత్రి కూర్చొంటాడో, ఎక్కడయితే ఆయన స్టాఫ్ కూర్చొంటారో అక్కడా పది కోట్ల రూ.లు కొట్టేశారు.

అదే విధంగా, విజయవాడలోని సిమెంట్ ఫ్యాక్టరీ స్థలం 55 కోట్లు, టూరిజం కొరకు ఇచ్చిన స్థలం 350 కోట్ల రూ.లు, మాదాపూర్‌లో 50 కోట్లు, ఏలేరు భూముల కుంభకోణం రూ.100 కోట్లు, ట్రైమర్ల కుంభకోణం 30 కోట్ల రూ.లు, ఇండియా సిమెంట్ కంపెనీకి రూ. 100 కోట్ల రాయితీ. అదే విధంగా విద్యుత్ ప్రాజక్టుల విషయంలో కూడా అంతే. అయితే మా ముఖ్యమంత్రి దయార్థ హృదయుడు కాబట్టి మీ మీద ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. నిజంగా మీరు కొనుగోలు చేసిన విద్యుత్ విషయాన్ని బహిర్గతం చేస్తే, మీ పరిస్థితి ఏమిటో మీరు ఒకసారి ఆలోచించండి. ఒక్కొక్క మెగావాటుకు ఎంత చెల్లించారు? బిహెచ్ఇఎల్ వారు రూ. 2 కోట్ల 50 లక్షలకే ఇస్తామంటే, 3 కోట్ల 50 లక్షల నుండి 5 కోట్ల రూ.ల వరకు చెల్లించిన మాట వాస్తవమా కాదా? ఒకసా రి మీరు మీ గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించండి. మీరు ఇంత దుర్మార్గం చేసి మా మీద ఈనాడు అవిశ్వాస తీర్మానం పెడతారా? మా మీద ప్రజలకు విశ్వాసం లేదా? మీకు లేదా?

మీకు ఎట్లాగూ ఉండదు. ఎందుకంటే మీకు ఎన్.టి. రామారావు మీదనే విశ్వాసం లేదు. మీ మీద మీకే విశ్వాసం లేదు.

ఈ సందర్భంగా నేను ఎక్కువ విషయాల్లోకి పోకుండా మీ నుండి సెలవు తీసుకుంటాను. నేను ఈ శాసనసభలో రెండవ సారి మాత్రమే మాట్లాడుతున్నాను. కారణం ఏమిటంటే, మా రఘువీరారెడ్డిగారు, మా చీఫ్ విప్ కిరణ్‌కుమార్ రెడ్డిగారు, ధర్మాన ప్రసాదరావులు నన్ను మాట్లాడమని అడగటంతో నేను మాట్లాడుతున్నాను. మా మంత్రి మండలిలోని వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు, మా రోశయ్యగారు వీళ్లంతా ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నా, మీకు విశ్వసనీయత లేదు మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టే అధికారం, అవకాశం మీకు లేదు ఎందుకంటే, మేము బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రెండూ చేస్తున్నాము. అదే విధంగా మీరు ఎన్నడూ చేయని విధంగా సాగునీటి ప్రాజక్టులు కడుతున్నాము. ఈనాడు ఆదిలాబాద్ జిల్లాలో దగ్గర దగ్గర 50 శాతం భూములకు సాగునీరు వచ్చే విధంగా ప్రాజక్టులు కడుతున్నారు. గతంలో 16 శాతం మాత్రమే నీరు వచ్చే అవకాశం ఉంటే, ఈనాడు 50 శాతం భూములకు నీరు వచ్చే అవకాశం ఏర్పడింది. ఇంకొక ప్రాజక్టు గురించి మేము ప్రయత్నం చేస్తున్నాము. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పెన్‌గంగ ప్రాజక్టు తీసుకుని వస్తే, ఇక ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా సస్యశ్యామలం అవుతుంది.

నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ సభ్యులకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3.40 మరియు 3.50

جناب سید احمد پاشاہ قادری: اسپیکر صاحب! سب سے پہلے تو میں آپ کے سامنے یہ کہنا چاہتا ہوں کہ اہم اپوزیشن پارٹی تلگو دیشم کے لئے کوئی معقول وجہ تحریک عدم اعتماد پیش کرنے کی دکھائی نہیں دیتی۔ قائد اپوزیشن، جناب این چندرابابو نائڈو صاحب نے اس سلسلہ میں کسی اور اپوزیشن پارٹی کو اعتماد میں لینا تک گوارا نہیں کیا۔ یک طرفہ قدم اٹھاتے ہوئی اپنے طور پر یہ تحریک پیش کی۔ اس طریقہ سے قائد اپوزیشن ہونے کے ناطے انہوں نے دیگر اپوزیشن پارٹیوں کے تعلق سے عدم اعتماد کا اظہار کیا۔ اور چندرابابو نائیڈو صاحب ہمیں یہ موقع دے رہے ہیں کہ ہم ان کے خلاف عدم اعتماد کا اظہار کریں کیونکہ یہ ان کا اپنا فیصلہ ہے، اپوزیشن سے کسی قسم کی مشاورت نہیں کی گئی۔ انہوں نے خود تنہا یہ تحریک پیش کی ہے۔ ہم نے دیکھا کہ گذشتہ چار برسوں میں، جبکہ ٹی ڈی پی کو شکست کا سامنا کرنا پڑا اور کانگریس پارٹی ریاست میں اقتدار میں آئی، اس عرصہ میں باوجود یہ کہ چندرابابو نائڈو کو طویل عرصہ تک اس ریاست میں چیف منسٹر ہونے کا اعزاز ملا، اس کے باوجود انہوں نے بطور خاص کوئی بھی مسئلہ کو، اور خصوصاً مسلمانوں کے مسائل کو حل نہیں کیا۔ اور آج بطور قائد اپوزیشن کوئی اہم رول انجام دینے میں بھی ناکام رہے۔ یہاں ان حالات کا تذکرہ ضروری ہے کہ جن حالات میں 2004ء میں ریاست آندھرا پردیش میں تلگو دیشم پارٹی کو اسمبلی انتخابات میں شکست کا سامنا کرنا پڑا اور کانگریس کو اقتدار ملا، وہیں مرکز میں این ڈی اے کی حکومت کو بھی 2004ء کے لوک سبھا انتخابات میں شکست سے دوچار ہونا پڑا۔ جناب چندرابابو نائیڈو صاحب ساڑھے آٹھ سال تک اقتدار میں رہے اور مرکز میں این ڈی اے حکومت کی تائید کرتے رہے، باوجود اس کے کہ سنگھ پریوار کے لوگوں نے، اور خصوصاً چیف منسٹر گجرات، نریندر مودی نے قیامت خیز فسادات کے ذریعہ مسلمانوں کو نقصان پہنچایا۔ نریندر مودی کی قیادت میں مسلمانوں کا قتل عام ہوا۔ اور اس بات کا تذکرہ بیجا نہ ہوگا کہ چندرابابو نائڈو نے گجرات کے واقعات کے سلسلہ میں سودا کرتے ہوئے لاکھوں ٹن چاول مفت، غذا برائے کام اسکیم کے تحت حاصل کیا، اور یہ اسکیم تلگو دیشم کے کارکنوں کی غذا کے کام میں تبدیل ہوگئی۔ اگر اس دور میں تلگو دیشم پارٹی این ڈی حکومت کی تائید واپس لے لیتی تو بی جے پی کی قیادت میں این ڈی اے کی مخلوط حکومت بری طرح سے گر جاتی۔ لیکن ہم دیکھتے ہیں کہ گجرات کے مسلمانوں کے قتل عام کی پرواہ کئے بغیر تلگو دیشم پارٹی ظالموں اور قاتلوں کا ساتھ دیتی رہی۔ آپ بتائیے کہ آج ساڑھے آٹھ سال اقتدار میں رہنے کے باوجود ہمارے کسی بھی مسئلہ کی طرف توجہ نہیں کی گئی۔ آج سوال یہ پیدا ہوتا ہے کہ مسلمانوں کے جو مسائل ہیں، ان مسائل میں آپ نے کہاں تک پیش رفت کی، اور کس مسئلہ کو حل کیا؟ وہیں پر ہم کانگریس پارٹی سے بھی کہنا چاہتے ہیں کہ چار سال سے ہم ایوانِ اسمبلی میں مسلمانوں کے مسائل کو پیش کرتے جا رہے ہیں۔ اوقافی مسائل میں کسی حد تک پیش رفت ہوئی ہے، اور توقع کی جاتی ہے اور مطالبہ کیا جاتا ہے کہ مکمل طور پر اوقافی جائیدادوں کا تحفظ کیا جائے۔ اور جہاں تک ہاؤزنگ اسکیم میں مسلمانوں کے allotment کا مسئلہ آتا ہے، ایک طرف مسلمانوں کو مکانات نہیں دئے گئے اور ان کو محروم رکھا گیا، اور زمینات کے مسئلہ میں حیدرآباد ہی میں نہیں، آندھرا پردیش میں سوؤں سے نہیں، ہزاروں سے نہیں، لاکھوں ایکڑ زمین مسلمانوں کی حاصل کی گئی، لیکن جب تقسیم کا مسئلہ آتا ہے تو مسلمانوں کو محروم رکھا جاتا ہے۔ حکومت سے میرا مطالبہ ہے کہ مسلمانوں کو ان کے تناسبِ آبادی کے لحاظ سے زمینات تقسیم کی جائیں، تاکہ مسلمان بےگھر اور بےزمین نہ رہیں۔ مسلمانوں کے جو دیرینہ مسائل ہیں، ان کو حل کرنا حکومتِ وقت کی ذمہ داری ہے۔

میں یہ بھی بتانا چاہتا ہوں کہ آج شہر حیدرآباد جس کو ہم حیدرآباد اولڈ سٹی کے نام سے آپ کے سامنے ذکر کرتے ہیں، اولڈ سٹی یعنی قدیم شہر، شہر حیدرآباد کا اصل شہر ہے، اس شہر کو ایک منصوبہ بند طریقہ سے ہمیشہ نظر انداز کیا گیا۔ پرانے شہر میں عدالتیں تھیں، ان کو نئے شہر میں منتقل کیا گیا، پرانے شہر میں مجلس بلدیہ کا دفتر تھا، اس کو نئے شہر میں منتقل کیا گیا، سٹی پولیس کمشنر کا دفتر پرانے شہر میں تھا، اس کو نئے شہر میں منتقل کر دیا گیا، بلدیہ کا کونسل ہال پرانے شہر میں تھا، اس کو نئے شہر میں منتقل کر دیا گیا۔ اس طریقہ سے پرانے شہر کے ساتھ جو رویہ اختیار کیا گیا، اس کو بدلنے کی ضرورت ہے۔ آپ پرانے شہر کی ترقی پر زور دیجئے۔ شہر حیدرآباد میں جب کبھی بلدیہ کے الیکشنس ہوئے، ایم آئی ایم پارٹی کے خوف سے ہمیشہ بلدیہ کے الیکشنس کو روکا جاتا رہا، اور عدالتوں کے حکم پر بلدیہ کا الیکشن دو مرتبہ ہوا، 1986ء اور 2000ء میں۔ اور جب اس کے بعد بھی مجلس اتحاد المسلمین کی اکثریت ہوئی تو آج نئے طریقہ سے گریٹر حیدرآباد بنا کر مجلس بلدیہ میں اقتدار سے روکنے کے لئے ایک منصوبہ بنایا گیا تاکہ حیدرآباد کی بلدیہ میں مجلس کی اکثریت نہ رہے۔ آپ دیکھئے کہ جب ہمارے ہاتھ میں مجلس بلدیہ کا اقتدار تھا، تو ہم نے پانچ سال میں ہریجن نوجوانوں کو میئر کے عہدہ پر بٹھایا، اور مجلس نے حیدرآباد سے فرقہ پرستی کا خاتمہ کیا۔ فسادات کا سلسلہ مجلس کی اس پالیسی کے بعد ختم ہوا، کیونکہ ایم آئی ایم ہریجنوں کو، گریجنوں کو، اور پسماندہ طبقات کو ساتھ لے کر چلنا چاہتی ہے، اور اس طریقہ سے حیدرآباد کی مجلس بلدیہ میں ایم آئی ایم نے کامیابی اور حسن خوبی کے ساتھ اس فریضہ کو انجام دیا۔ میں آپ کو بتانا چاہتا ہوں کہ آج پرانے شہر اور شہر حیدرآباد کے بے شمار مسائل ہیں۔ پانی کا مسئلہ آج بھی سنگین صورت حال اختیار کرتا جا رہا ہے۔ بہت سارے علاقوں میں غریبوں کو راشن کارڈس نہیں ملتے، آج بھی کئی لوگ ان سے محروم ہیں۔ ان کے پاس گیاس کا کنکشن بھی نہیں ہے۔ ان کے لئے یہ سب انتظامات کرنا حکومت کا فرض ہے۔ میں آپ کو یہ بھی بتانا چاہتا ہوں کہ آج اردو کے مدارس انتہائی زبوں حالی میں ہے۔ چیف منسٹر صاحب سے میری درخواست ہے کہ اردو کے سرکاری مدارس پر توجہ دیں، اور خصوصی طور پر ایک ہدایت جاری کریں تاکہ اردو سرکاری مدارس میں جو غریب بچے تعلیم حاصل کرتے ہیں، ان کو اسکولوں میں تمام سہولیات مہیا ہو سکیں۔ اردو کو آندھرا پردیش میں دوسری سرکاری زبان کا درجہ دیا گیا، لیکن اردو زبان کی عمل آوری کے لئے ایم آئی ایم پارٹی کا دیرینہ مطالبہ ہے کہ اس کا ایک کمیشن قائم کیا جائے۔ وہ کمیشن سرکاری محکموں میں اردو زبان کی عمل آوری کی نگرانی کرے، اور کوتاہیوں اور خامیوں کی نشاندہی کرتے ہوئے ان کی اصلاح کرے۔ اس کمیشن کا قائم کرنا حکومت کی ذمہ داری ہے۔ آپ بتائیے کہ آج اردو کے ساتھ ناانصافی کی جاتی ہے۔ میں ایک بات ہمارے چیف منسٹر صاحب کے علم میں لانا چاہتا ہوں کہ جب ٹی انجیا صاحب چیف منسٹر تھے، تو اس زمانہ میں ایم آئی ایم کی نمائندگی پر اردو کے ایک شاعر کو ملک الشعراء کا اعزاز دلایا گیا تھا۔ اوج یعقوبی ایک اردو شاعر تھے، جن کو سرکاری اعزازات دے کر ملک الشعراء کا اعزاز دیا گیا تھا، لیکن جب این ٹی آر صاحب چیف منسٹر بنے تو اس شاعر کے اعزاز کو ختم کر دیا گیا، اور آج اردو کا کوئی شاعر ملک الشعراء نہیں رہا۔ اس سلسلہ میں ایم آئی ایم پارٹی کی اسکول ایجوکیشن منسٹر کے ذریعہ نمائندگی بھی ہوئی۔ چیف منسٹر صاحب سے میری گذارش ہے، اور مطالبہ ہے کہ اردو ادب کے لئے، اردو زبان سے ہمدردی اور وابستگی کے ثبوت میں حکومت اردو کے ایک ممتاز شاعر کو ملک الشعراء کا اعزاز عطا کرے۔ جو کام اور جو مسائل ٹی ڈی پی کے دور حکومت میں ادھورے رہ گئے، میں چیف منسٹر آندھرا پردیش سے توقع کرتا ہوں کہ وہ تمام

مسائل کو حل کریں گے، اور خصوصی طور پر اس سلسلہ میں توجہ دیں گے۔ جب مسلم تحفظات کا مسئلہ آیا تو انتخابات کے وقت وعدہ کیا گیا کہ ریاست کے سب مسلمانوں کو تحفظات دئے جائیں گے، لیکن جب تحفظات کا اعلان ہوا تو مسلمانوں میں زمرہ بندی بنا کر مسلمانوں کے تحفظات کا اعلان کیا گیا۔ آج بہت سارے مسلمان اس زمرہ بندی کی پالیسی میں تحفظات سے محروم ہیں۔ آپ کو جنرل طور پر، عام طور پر مسلمانوں کو تحفظات دینا چاہئے، اور یہ تحفظات سب مسلمانوں کے لئے ہونا چاہئے۔ میں سید احمد پاشاہ قادری ہوں، لیکن آج سید کو کوئی تحفظات نہیں ہیں، کوئی reservations نہیں ہیں۔ ایسے ہی آج مغل کو، پٹھان کو اور دیگر مسلمانوں کو تحفظات سے محروم رکھا گیا ہے جبکہ آپ کا انتخابی وعدہ تھا کہ سب مسلمانوں کو تحفظات دئے جائیں گے۔ آپ کو یقیناً سب مسلمانوں کو تحفظات دینا چاہئے۔ یہ ایم آئی ایم کا ایک دیرینہ مطالبہ ہے۔ ہماری پارٹی کے مرحوم صدر فخر ملت جناب عبدالواحد اویسی صاحب نے بھی اس تعلق سے آواز اٹھائی تھی۔ حکومت کو چاہئے کہ وہ سارے مسلمانوں کے تحفظات پر توجہ دے اور اپنے وعدے کی تکمیل کرے۔ آج جو مسائل ہمارے سامنے درپیش ہیں، وہ یہی ہیں کہ حیدرآباد میں شہر کی ترقی ہو، بلدی ترقیاتی کام ہوں، جن کے لئے حکومت کی توجہ بےحد ضروری ہے۔ جہاں تک حیدرآباد میں law and order کا مسئلہ ہے، مکہ مسجد میں بم بلاسٹ ہوا، اور دیگر دو مقامات پر بم دھماکے ہوئے، مکہ مسجد کے پاس پولیس کی فائرنگ ہوئی، مرنے والوں میں اکثریت مسلمانوں کی ہے، اس کے بعد بھی آج تک خاطیوں کا پتہ نہیں چلا۔ مکہ مسجد کی حرمت کو متاثر کرنے کے لئے دو حادثات ہوئے۔ ایک حادثہ کمیشنر پولیس بلویندر سنگھ کے دور میں، ان کی موجودگی میں مکہ مسجد میں بم دھماکہ ہوا تو وہ دہلی تک چلے گئے۔ اور دوسرا حادثہ، وجئے راما راؤ، جوسٹی کمیشنر پولیس تھے، جنہوں نے نہتے مسلمانوں پر مکہ مسجد کے پاس فائرنگ کی تھی، وہ آج ٹی ڈی پی میں چلے گئے۔ یہ دو حادثات مکہ مسجد کی حرمت کو متاثر کئے ہیں۔ آج بھی ہمارا مطالبہ ہے کہ آپ مکہ مسجد بم بلاسٹ کے اصل خاطیوں کو گرفتار کریں اور پتہ لگائیں کہ اس کے پیچھے کون ہیں اس اس کی سازش کس نے کی۔ لیکن ہم دیکھتے ہیں کہ بے قصور مسلمانوں کو گرفتار کیا گیا اور ان کو اذیتیں دی گئیں، بعد میں وہ نوجوان ضمانتوں پر رہا ہو گئے۔ لیکن ٹی ڈی پی کے دور حکومت میں دو نوجوانوں کو گرفتار کر کے گجرات کی جیلوں میں ڈال دیا گیا۔ آج چار سال سے زیادہ عرصہ ہوا، لیکن آج تک بھی وہ نوجوان گجرات کی جیلوں میں نظر بند ہیں۔ ان بچوں کو جھوٹے مقدمات میں ملوث کر کے گرفتار کیا گیا۔ اس طرح سے ٹی ڈی پی کے دور حکومت میں گجرات پولیس نے یہاں آ کر ان بچوں کو گرفتار کیا۔ اس وقت حکومت نے کچھ نہیں کیا۔ آج تک ایم آئی ایم کے سوا کسی اور نے اس کے خلاف آواز نہیں اٹھائی۔ اسی طرح ٹی ڈی پی کے دور حکومت میں اعظم اور عزیز نامی دو نوجوانوں کو جھوٹے انکاؤنٹر میں ہلاک کر دیا گیا، اور یہ کہا گیا کہ یہ دہشت گرد تھے۔ غریب گھرانوں کے بچے رمضان کے دنوں میں فجر کے بعد باہر نکلے تو ان کو گولیاں مار کر ختم کر دیا گیا۔ کیا آپ کو یہ یاد نہیں کہ تلگو دیشم کی حکومت کے دور میں بے قصور مسلم نوجوانوں کو انکاؤنٹر میں شہید کر دیا گیا؟ کیا اس کو کوئی بھول سکتا ہے؟ ان کی غریب ماں آج بھی ان بچوں کا یاد کر کے روتی ہی اور اس وقت کی حکومت کو کوستی ہے کہ میرے بے گناہ، معصوم بچوں کو گولی مار کر ختم کر دیا گیا۔ تو میں آپ کے ذریعہ یہی کہنا چاہتا ہوں کہ آج مسلمانوں کے جو مسائل ہیں، اوقافی جائیدادوں کے تعلق سے اور زمینات کے تعلق سے، ہاؤزنگ کے تعلق سے، ان چیزوں پر حکومت توجہ کرے، اور عائشہ میراں کا عصمت ریزی اور قتل کا جو واقعہ ہے، اس کی جلد سے

جلد تحقیقات ہونی چاہئے۔ اسی طرح سے مریم فاطمہ جس کا بھی ریپ کیا گیا، اس کی بھی تحقیقات مکمل کرنی چاہئے جس کی تفصیلات اس سے پہلے ہاؤز میں بتائی گئی ہیں۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ ایک اور بات یہ عرض کرنا چاہتا ہوں کہ آج طلباء کے اسکالرشپس کے ادا کرنے میں تاخیر ہوچکی ہے، تاخیر کی وجہ سے غریب بچے امتحانات میں بیٹھ نہیں سکے۔ ڈوموا اسکیم جو شروع کی گئی ہے، اضلاع میں اس اسکیم پر عمل آوری نہیں ہوئی ہے۔ اب تک اضلاع کے لوگوں کو کچھ بھی فائدہ نہیں پہنچا۔ میں حال ہی میں پارٹی کے دورہ پر نلگنڈہ گیا تھا۔ میں نے کلکٹر سے بات کی اور ان سے نمائندگی کی۔ تو میری درخواست ہے کہ اضلاع میں جو اسکیمات ہیں، ان کے ذریعہ، ڈوموا اسکیم کے ذریعہ وہاں پر بھی لوگوں کو لون دیا جائے۔ اور CMRY, PMRY سے جن لوگوں نے لون لیا ہے، اگر حکومت ان کے بھی قرضوں کو معاف کرے، یا کم سے کم سود معاف کرے تو اس سے غریبوں کو بہت فائدہ ہوسکتا ہے۔ میں آپ کے ذریعہ یہ بھی کہنا چاہتا ہوں کہ آج حیدرآباد کے اندر جو مسائل ہمارے سامنے ہیں، سب سے بڑا مسئلہ ٹریفک کو کنٹرول کرنے کا ہے، جو اوور برج، روڈ وائیڈننگ، انڈر گراؤنڈ سبوے، ان طریقوں کے ذریعہ حیدرآباد کی ٹریفک کو کنٹرول کیا جاسکتا ہے۔ جب مجلس اتحادالمسلمین مجلس بلدیہ میں اقتدار میں تھی، تو اس نے حیدرآباد میں سب سے پہلے اوور برج دبیر پورہ اور بیگم پیٹ کا فلائی اوور بنایا۔ اس وقت سب سے پہلا برج حیدرآباد میں تعمیر ہوا۔ اسی طرح جس وقت مجلس اتحادالمسلمین مجلس بلدیہ میں برسر اقتدار میں تھی تو اس وقت کوٹھی اور چار مینار کراس روڈ پر لوگوں کی سہولت کے لئے انڈر گراؤنڈ سبوے بنایا۔ آج ہم یہی کہتے ہیں کہ شہر کے دیگر علاقوں میں روڈ وائیڈننگ کا کام مکمل ہو جاتا ہے، لیکن پرانے شہر میں روڈ وائیڈننگ کے کام میں تاخیر کی جاتی ہے۔ چارمینار سے فلک نما تک کے علاقوں میں روڈ وائیڈننگ کا کام انتہائی سست رفتاری سے چلتا ہے۔ چند مہینوں میں شمس آباد انٹرنیشنل ایرپورٹ کے لئے سڑکیں بچھائی گئیں، برج بنائے گئے، کروڑوں روپے کا کام تکمیل پا گیا، لیکن حیدرآباد کے پرانے شہر کے کاموں میں تاخیر کی جاتی ہے۔ آخر کیا وجہ ہے اس تاخیر کے لئے؟ اس کے لئے کون ذمہ دار ہیں؟ حکومت کے ایسے ہی اقدامات لوگوں کے لئے شک وشبہ کے لئے راستہ فراہم کرتے ہیں۔ میں یاد دلانا چاہتا ہوں کہ پچاس سال سے مجلس اتحادالمسلمین نمائندگی کررہی ہے کہ محمدی لائن، اے سی گارڈس، بینڈ لائنس، فرسٹ لانسر اور سکنڈ لانسر کے سابق فوجیوں کو ان کے مکانات الاٹ کئے جائیں۔ اس سلسلہ میں چیف منسٹر صاحب نے ایک کمیٹی بنائی۔ انچارج منسٹر حیدرآباد، بی سی منسٹر اور ریونیو منسٹر نے اس علاقے کا دورہ بھی کیا ہے۔ اگر ان فوجیوں کے مکانات کے مسئلہ کو حل کردیا جائے تو میں سمجھتا ہوں کہ مجلس اتحادالمسلمین کی جانب سے گذشتہ پچاس سال سے جو نمائندگی کی جارہی ہے، اس کا ایک اچھا نتیجہ برامد ہوگا۔ میں آخری بات آپ سے یہ عرض کرنا چاہتا ہوں کہ آج شہر حیدرآباد کے اندر، مجلس اتحادالمسلمین ایوان اسمبلی میں ہمیشہ مسلمانوں کے مسائل کو اور دیگر تمام مسائل کو اٹھاتے آرہی ہے۔ میں چیف منسٹر صاحب سے آخر میں ایک گذارش کرنا چاہتا ہوں کہ آپ نے حال ہی میں بجٹ سیشن میں کہا تھا کہ میں مسلم ایم ایل ایز کو پورے ریاستوں کا دورہ کرنے کے لئے بھیجنا چاہتا ہوں، اور کہا تھا کہ میری ریاست سے زیادہ کہیں پر بھی مسلمانوں کے لئے کام نہیں ہوا ہے۔ یقیناً ہم اعتراف کرتے ہیں کہ آپ نے مسلمانوں کے لئے بہت کام کیا، لیکن آپ یہ بھی تو غور کیجئے کہ دوسری ریاستوں میں مجلس اتحادالمسلمین نہیں ہے۔ ہماری نمائندگی اور توجہ پر آپ نے ہماری نمائندگی کو قبول کیا اور تمام ریاستوں سے بڑھ کر آندھرا پردیش میں

مسلمانوں کے مسائل **حل** ہوتے جا رہے ہیں،اورمزید **حل** ہونا باقی ہیں۔ جس طریقہ سے آج **مجلس** اتحادالمسلمین نے حکومت سے نمائندگی کرکے اردوا کاڈمی کو قائم کیا، مائنارٹیز فائنانس کارپوریشن کو قائم کیا، مائنارٹیز کمیشن کو قائم کیا،قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کو قائم کیا،سیٹون کو قائم کیا،ان تمام کے قیام کے لئے **مجلس** اتحادالمسلمین حکومت سے نمائندگی کرتی رہی،اور یہ کام انجام ہوتے رہے۔ یقیناً ہندوستان کی دیگر ریاستوں کو یہ اعزاز نہیں ملا کہ وہاں پر ایسے کام ہوں جو یہاں پر ہو رہے ہیں۔ میری گذارش چیف **منسٹر** صاحب سے یہ ہے کہ آپ اردو مدارس کے لئے کوشش کریں،اورآپ اردوزبان پر عمل آوری کے لئے کمیشن کے قیام کا اعلان کریں،اوراردو کے ایک شاعر کے لئے آپ **ملک** الشعراءاعزاز کا اعلان کریں جو سابقہ حکومت نے ٹی انجیا صاحب کے دور میں اعلان کیا تھا۔ انہیں خطوط پر اردو کے ایک شاعر کو **ملک** الشعراء کا اعزاز دیں تو بہتر ہوگا۔ جناب اسپیکر صاحب! اوقافی جائیدادوں کے تعلق سے میں کہوں گا کہ جتنے ناجائز قابضین ہیں،ان کو بے دخل کرکے اوقافی جائیدادوں کا تحفظ کرنا،یہ حکومت کی ذمہ داری ہے،کیونکہ بہت سارے white-collared لوگ جواوقافی جائیدادوں پر قبضہ کئے ہوئے ہیں،ان کو وہاں سے بے دخل کرکے اوقاف کی زمین اوقاف کے حوالے کرنا بے حد ضروری ہے۔ میں یہ بھی کہنا چاہتا ہوں کہ سچر کمیٹی کے سفارشات پر عمل آوری شروع کی جائے،اور Prime Minister's 15 Point Programme کے لئے بھی حکومت اقدام کرے،اورجلد سے جلد حکومت اس کا اعلان کرے۔ آج سچر کمیٹی رپورٹ میں مسلمانوں کی پسماندگی کا ذکر کیا گیا کہ ہندوستان میں سب سے زیادہ اگر کوئی پسماندہ ہیں،تو وہ مسلمان ہیں۔ ان کی ترقی کے لئے،ان کے روزگار کے لئے،ان کی ملازمتوں کے لئے،ان کی تعلیمی سہولت کے لئے،حکومت کا کام ہے کہ سچر کمیٹی کی سفارشات پر عمل آوری کرتے ہوئے مسلمانوں کے دیرینہ مسائل کو **حل** کریں۔ آخر میں میں یہ گذارش کرنا چاہتا ہوں کہ جو کام نو سال میں تلگودیشم کے دور حکومت میں **حل** نہیں ہوئے ہیں،چیف **منسٹر** کا کام ہے کہ وہ اپنی ذمہ داری پر ان مسائل کو **حل** کریں۔ یقیناً ہم تائید کریں گے مسائل کی بنیاد پر،مخالفت کریں گے ہمارے ساتھ ناانصافی کی بنیاد پر۔ ہم آپ کی تائید اس لئے کرتے ہیں کہ آپ نے ہمارے مسائل کو **حل** کرنے کا تیقن دیا۔ آپ کو ایک سال اور باقی ہے۔ ہم امید کرتے ہیں کہ آپ کم سے کم ہمارے آدھے مسائل کو **حل** کرنے کا اعلان کریں،تو یہ ہمارے لئے بہتر ہوگا اور ہمارے لئے شکریہ کا موقع ہوگا۔ شکریہ۔

جناب ناگم جناردھن ریڈی: اسپیکر صاحب! نریندرمودی جو گودھرا کے incident کے بعد، آپ نے کہا کہ ہم نے ان کی تائید کی،حالانکہ ہم نے نریندرمودی کے استعفے کا مطالبہ کیا۔ ہم این ڈی اے میں کبھی بھی شریک نہیں تھے،ہم نے صرف باہر سے conditional support کیا۔ وہ بھی غلط ہے؟ صاحب! ان لوگوں نے کہا کہ ہم نے نو سال ان کے لئے کچھ بھی نہیں کیا۔ یہ صحیح نہیں ہے۔ دس اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا درجہ ہم نے دیا۔ ہم نے اقلیتوں کے لئے residential schools اور کالجیس بنائے،شادی خانے،دوکان،مکان،مساجد،اور اوقافی جائیدادوں کا تحفظ کیا۔ پورے **ملک** میں آندھرا پردیش کے این ٹی آر سب سے پہلے شخص ہیں جنہوں نے یہاں مائنارٹیز فائنانس کارپوریشن قائم کیا۔ وہ بھی یہ لوگ بھول گئے۔ ان کے بارے میں ایک اور چیز میں ان لوگوں کو یاددلانا چاہتا ہوں۔۔۔

جناب اسپیکر صاحب: نہیں نہیں۔ آپ لوگ detail سے بیٹھ کر آپس میں بات کر لیجئے۔ آپ بتا دئے۔ We will leave it here now.

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! ابھی جس بات کی وضاحت معزز رکن نے کی ہے، وہ مناسب نہیں ہے۔ مائنارٹیز فینانس کارپوریشن مجلس اتحاد المسلمین کی نمائندگی پر حکومت نے قائم کیا۔ حکومت کو مجلس نے توجہ دلائی، اور یہ کوشش مجلس اتحاد المسلمین کی ہے۔ آج بھی اللہ کا فضل ہے کہ مجلس اتحاد المسلمین جس جماعت کا ساتھ دیتی ہے وہ رولنگ میں آتی ہے اور جس کی مخالفت کرتی ہے وہ اپوزیشن میں آتی ہے۔ ہمارا کسی سے کوئی ذاتی جھگڑا نہیں ہے، حق کی بنیاد پر، مسائل کے اوپر بات ہوتی ہے۔ آج ایک بھی مسلمان کو نہ مکان ملا اور نہ دوکان ملی، وہ لوگ صرف اسکیم بناتے گئے اور بتاتے گئے۔

جناب اسپیکر صاحب: بہر حال، آپ بنائے یا وہ بنائے، جو بھی ہے، لوگوں کے فائدے کے لئے بنائے۔ بیٹھئے اب۔

సా.4.00

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, తెలుగుదేశం వారు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చారు. దాని మీద గత 2 రోజులుగా సుదీర్ఘమైన చర్చలు జరుగుతున్నాయి. ఇందాక పెద్దలు దేవేందర్ గౌడగారు కూడా చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం చేసారు. నేను వారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం మీద ప్రజలకు వున్న విశ్వాసం తగ్గి, ప్రభుత్వం పట్ల శాసన సభ్యులకు టెక్నికల్గా వచ్చిన మెజారిటీని క్వశ్చన్ చేస్తున్నపుడు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చి వుంటే సాధారణంగా ప్రజలు అప్రీషియేట్ చేసి వుండే వారు. కాని వారికి ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇవ్వడానికి టెక్నికల్గా సరిపోయేంత శాతం మంది సభ్యులు వుండడం వల్ల మాత్రమే ప్రజా సమయాన్ని, ప్రజా ప్రతినిధుల సమయాన్ని దుర్వినియోగం చేసి, రాష్ట్ర ప్రజలకు ఒక తప్పుడు సంకేతాన్ని ఇచ్చే విధంగా, సభ పట్ల తప్పుడు సంకేతం ఇచ్చే విధంగా వారు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ 'ను ఉపయోగించుకోవడం చాలా బాధాకరంగా వుందని తెలియజేస్తున్నాను.

వారు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చామని అంటున్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ఎలక్షన్లలో పోటీ చేసినపుడు, 2004 ఎన్నికలకు ముందు సుదూరమైన పాదయాత్ర చేసారు. ప్రజల యొక్క బాధలను ఆయన తెలుసుకుని, ఒక ప్రణాళికను రూపొందించుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్లింది. ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా ఎన్నికల మానిఫెస్టోకు మించి కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసారు. ఇంత మంచి కార్యక్రమాలు చేసినందుకా ఈ ప్రభుత్వం మీద మీరు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' పెట్టారు ? అనేక ప్రజాహిత కార్యక్రమాల అమలులో, ఎకానమీలో భారతదేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థానంలో వుంది. ఆర్థిక రంగంలో 10.37 శాతాన్ని సాధించి, ఆ తరువాత ఆ యావరేజ్ను దాటిపోయి ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అంత ప్రగతి సాధించినందుకా మీరు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చారు ?

పెన్షన్లు కాని, స్కాలర్షిప్‌లు కాని, ఎన్ఆర్ఇజిపి పథకం కాని, అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఇందిర ప్రభ, ఇందిర క్రాంతి పథకం, ఇందిరమ్మ గ్రామాలు, పేద వారి కోసం

అనేక సంక్షేమ కార్యక్రమాలను చేస్తూ, ముందుకు వెళుతూ, దేశంలోనే ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా ముందుకు వెళుతున్నందుకా మీ బాధ ? ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ను మీరు ఎందుకు ఇచ్చారు ? ఏ కారణాల దృష్ట్యా మీరు ఇచ్చారని నేను ప్రశ్నిస్తున్నాను. మీ 9 సంవత్సరాల కాలంలో పావర్టీని డిస్ట్రిబ్యూట్ చేసారు. మీ హయాంలో మీరు పేదరికాన్ని విస్తృతంగా పంచారు. రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత పేదరిక నిర్మూలనా కార్యక్రమాన్ని తీసుకుని ప్రాస్పరిటీని పంచుతున్నారు. అందుకేనా మీరు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చారు ? ఏమిటి మీకున్న అథారిటీ, మోరల్‌గా మీకు ఏమి హక్కుందని అడుగుతున్నాను. ఏ కారణంతో ' నో కాన్ఫిడెన్స్ మోషన్ 'ను మూవ్ చేసారు ? అభివృద్ధి జరగడం లేదనా ? లేక అభివృద్ధి జరుగుతూ వుంటే మీకు కళ్లు కుడుతున్నాయా ? పేదరిక నిర్మూలన జరిగి వారు అభివృద్ధి చెందుతూ వుంటే అది చూడలేక మీకు కళ్లు కుడుతున్నాయా ? మోరల్‌గా మీకు ఏమి రైట్ వుంది ? మీ పరిపాలనా కాలంలో జరిగిన అక్రమాలను గుర్తుకు తెచ్చుకోండి. ప్రజలు మిమ్మల్ని దూరం పెట్టారు. ఆ కాలంలో మీరు పాఠాలు నేర్చుకోవాలి. ప్రజలకు ఏ విధంగాను దగ్గరగా వెళ్లలేని ఈ కాలంలో మీరు ఆత్మవిమర్శలు చేసుకుని పాఠాలు నేర్చుకోకుండా ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ను మూవ్ చేసారంటే మీకు వాల్యూస్ లేవు, అన్‌ఎతికల్‌గా మూవ్ చేసారని చెబుతున్నాను.

' కాగ్ ' రిపోర్టు గురించి పదే పదే చాలా మంది తెలుగుదేశం సభ్యులు చెబుతున్నారు. అధ్యక్షా, కాగ్ అనేది రాజ్యాంగ పరంగా ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ కాదు. కాగ్ సంవత్సరానికి 3 రిపోర్టులను ఇస్తుంది. అవి 1. కమర్షియల్, 2. సివిల్ మరియు 3. రెవిన్యూ. ఒక్కొక్క రిపోర్టులో 200 పేజీలు వుంటాయి. సుమారు 600 పేజీల రిపోర్టును ప్రభుత్వాలకు అందజేస్తాయి. మీ పరిపాలన ఈ విధంగా వుంది, అకౌంట్స్ అడ్జస్ట్‌మెంట్ చేసుకోండి, జాగ్రత్తలు తీసుకోండి అని ఒక వార్నింగ్ ఇచ్చే వాచ్ డాగ్ లాంటి సంస్థ.

తెలుగుదేశం హయాంలో, వారు పరిపాలించిన 9 సంవత్సరాల కాలంలో మొత్తం 16,200 పేజీల కాగ్ రిపోర్ట్ ఇచ్చింది. ప్రతి రిపోర్టులో, ప్రతి పేజీలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని వార్న్ చేసింది. ఎప్పుడైనా మీరు కాగ్ రిపోర్టును పరిశీలన చేసుకున్నారా ? సరి చేసుకున్నారా, జాగ్రత్తలు తీసుకున్నారా ? ఎన్నిసార్లు మీ మీద వచ్చినప్పటికీ కూడా జాగ్రత్తలు పడ్డారా ? కాగ్ గురించి, ఆ రాజ్యాంగ సంస్థ గురించి అవమానకరంగా మాట్లాడడం అనేది దురదృష్టకరం . 9 సంవత్సరాల వారి పరిపాలనా కాలంలో చేసిన అక్రమాలకు, జవాబుదారీతనం లేనిదానికి మీకు మాట్లాడే హక్కు, అర్హత లేదని, ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' మూవ్ చేసే అర్హత లేదని మనవి చేస్తున్నాను.

' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ను మూవ్ చేయడానికి మీకున్న బెంచ్ మార్క్ ఏమిటి ? మోరల్‌గా అథారిటీ వుందా, ఎతికల్‌గా అథారిటీ వుందా ? లేక మీరు చాలా సుభిక్షమైన పరిపాలన ఇచ్చామని అనుకుంటున్నారా ? టెక్నికల్‌గా ప్రజలలో రాజశేఖర రెడ్డి గారి పట్ల ప్రజలలో విశ్వాసం తగ్గిందని నమ్ముతున్నారా ? బెంచ్ మార్క్ ఏమిటి ? ఎటువంటి బెంచ్‌మార్క్ లేదు. మీకు వాల్యూస్ లేవు, సిద్ధాంతాలూ లేవు. కేవలం అధికార కాంక్ష, కుర్చీ మీద కాంక్ష మాత్రమే, ఎటువంటి ప్రజాహితం లేదు.

వారికి కావలసింది ఎప్పుడూ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండాలి. 2004 ఎన్నికలు అయిన దగ్గర నుంచి జరిగిన అసెంబ్లీ మొదటి సమావేశాల నుంచీ కూడా ఆయన చాలా దూకుడుగా వస్తున్నారు. ఎందుకు మీకు ఆ దూకుడు ? ప్రజలు ఎన్నికలలో మాకు ఓట్లు వేసి మీరు ఓటౌట్ అని చెప్పారు కదా. 9 సంవత్సరాల కాలం పాటు పరిపాలించినప్పటికీ నన్ను ప్రజలు దూరంగా పెట్టారు, నేను ప్రజలను అర్థం

చేసుకోలేదు కాబట్టి నేను నేర్చుకోవాల్సింది ఇంకా చాలా వుంది, నేర్చుకుందామని కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ప్రతి సభలో, ప్రతి విషయంలో మీరు తొందర పడుతున్నారు, అది మంచి పద్ధతి కాదు, ప్రజాస్వామ్యంలో అది ఎటువంటి విలువలనూ రేకెత్తించదు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా అది వుందని చెబుతున్నాను.

నేను ప్రశ్నిస్తున్నాను. మై కెప్టెన్, మై లీడర్, మై డాక్టర్. మా వైఎస్ మా కెప్టెన్. మా కాంగ్రెస్ పార్టీని, మా కాంగ్రెస్ కార్యకర్తలను వచ్చే ఎన్నికలలో సోనియా గాంధీ గారి నాయకత్వంలో ఎట్లా ముందుకు తీసుకెళ్లాలో ఆయనకు బాగా తెలుసు. ఆయన ప్రజాహితంగా పరిపాలిస్తున్నారు. ఆయన మొన్న మా గుంటూరు జిల్లా పర్యటనకు వచ్చినపుడు కూడా చూసాను. ఏమిటి ఈయనలో వున్న మహిమ ? 4 సంవత్సరాలైనా కూడా చరిష్మా తగ్గలేదు, ఆయన చేయి ఊపుతూ వుంటే ప్రజలు కేరింతలు కొడుతున్నారని అక్కడ వున్న వారిని అడగడం జరిగింది. ఆయన మా క్యాప్టెన్, మా లీడర్. ఎట్లా నడపాలో ఆయనకు తెలుసు. మా పార్టీని ఎట్లా ముందుకు తీసుకెళ్లాలో తెలుసు. ఆయన డాక్టరు. ప్రజల హృదయాలలో ఏముంది, వారికి ఏమి కావాలి, పేద ప్రజానీకానికి ఏమి కావాలో తెలుసు. ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పెట్టి ఎట్లా ముందుకు పోవాలో ఆయనకు బాగా తెలుసు. అటువంటి డైనమిక్ సిఎంను ప్రశ్నించడమనేది మీ అవివేకానికి, మీ అజ్ఞానానికి నిదర్శనమని తెలియజేస్తున్నాను.

తెలుగుదేశం వారు ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చామని అంటున్నారు. 4 సంవత్సరాల నుంచి రోశయ్య గారు బడ్జెట్‌ను పెడుతున్నారు. ప్రతి బడ్జెట్‌లో టాక్సులను పెంచుతారేమోనని చూస్తున్నాను. ఒక్క రూపాయి టాక్స్‌ను పెంచకుండా ఒక్క రూపాయి భారం కూడా ప్రజలపైన పడకుండా లక్షల కోట్ల రూపాయలను ప్రజాహితం కోసం ఖర్చు పెడుతున్నారు. అటువంటి పరిపాలన చేస్తున్నందుకా ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ఇచ్చారు. ఒకసారి గత తెలుగుదేశం ప్రభుత్వం వారి హయాంలో, కాంగ్రెస్ ప్రభుత్వం వారి హయాంలో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆస్థులు, అప్పులు గురించి పరిశీలిద్దాము.

సా.4.10

చంద్రబాబునాయుడుగారి పరిపాలన రాకముందు ఆస్థులు, అప్పులు ఏ విధంగా ఉన్నాయో ఒక్కసారి పరిశీలిద్దాము. ఆస్థులు : అప్పులు చూస్తే, 101:100 రేషియోలో వారు పరిపాలనలోకి రాకముందు ఉంది. చంద్రబాబునాయుడుగారు పరిపాలనలోకి వచ్చిన తరువాత 53:100 శాతానికి పడింది. రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఈ నాలుగు సంవత్సరాలలో 104:100 శాతానికి ఆస్థులు పెరిగి ఈ రోజు రాష్ట్రంలో దేశంలో ఒక ఆదర్శవంతమయిన అసెట్స్ క్రియేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంది. మన రాష్ట్ర ఇంపోర్ట్ 10.37 శాతం ఉంది. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలను మించి అభివృద్ధి జరుగుతోంది. నేషనల్ యావరేజ్ 8.73 శాతం ఉంటే, మన రాష్ట్రం 10.3 శాతం ఉంది. గత 50 సంవత్సరాల నుండి ఎప్పుడూ ఇంత అభివృద్ధి రేటు మన రాష్ట్రం సాధించ లేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ క్రెడిట్ రాజశేఖరరెడ్డిగారిదే. ఈ రోజురాష్ట్ర తలసరి ఆదాయం, జాతీయ తలసరి ఆదాయం కన్నా ఎక్కువగా ఉంది. ఆహార ధాన్యాల విషయం గురించి చెప్పాలి. వ్యవసాయాన్ని ఒక మంచి ప్రియారిటి రంగంగా తీసుకొని ముందుకు వెళుతున్నారు. గత ఏడాది 163 లక్షల టన్నులు ఉంటే, దానిని 189 లక్షల టన్నులకు సాధించి ఆహార రంగంలో కూడా అత్యధిక ఉత్పత్తి సాధించిన ఘనత డా.రాజశేఖరరెడ్డిగారికే దక్కింది. రైతులకు అనేక

రకాలయిన కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఇందాకే రామచంద్రారెడ్డిగారు వివరంగా చెప్పారు. రైతాంగానికి రు.60,000 కోట్ల రుణాలను రద్దు చేసి యు.పి.ఏ., ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటే, ఆ రైతాంగాన్ని ఆదుకోవడం కోసం కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించినందుకు ఈ నోకాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారా? తెలుగుదేశం పార్టీ వారు రైతు వ్యతిరేకులుగా పనిచేస్తున్నారు. అనేక రంగాలలో పెన్షన్స్, గృహ నిర్మాణంలో అభివృద్ధి చేస్తూ ఉంటే, నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసి అవినీతి కార్యక్రమం ఒక ఇమ్మోరల్ యాక్టివిటి, రాజ్యాగ్యంపట్ల ఒక ఎపార్ట్‌ని వారు తయారు చేశారు. తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబునాయుడుగారు ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్పారు. వారు మరచిపోయారేమో. ఇప్పుడు ఏ ఇజం లేదు, ఓన్లీ టూరిజం మాత్రమే అన్నారు. కమ్యూనిస్ట్‌ని గేలి చేశారు. కానీ వారు ఇప్పుడు ఆయనతో చాలా దగ్గరకు పోవడానికి ఉన్నారు.ఆయనకు ఏ సిద్ధాంతం లేదు. మామగారిని గౌరవ పెద్ద మనిషి ఎన్.టి.రామారావుగారిని ఏ విధంగా అవమానపరచింది, ఏ విధంగా వారు ఆత్మక్షోభతో మరణించింది అందరికి తెలుసు. వారుచనిపోయే ముందు సైకిల్ గుర్తు కూడా వారికి లేకుండా సింహం గుర్తు తెచ్చుకున్నారు. అటువంటి అవమాన పరిస్థితిలో వారిని చంపి వారి వారసత్వాన్ని క్లెయిమ్ చేస్తున్నారు. ఆయనకు సిద్ధాంతం లేదు. ఆయన సిద్ధాంతం అధికారం. అధికారం ఎలా పొందాలని తహతహలాడుతున్నారు. అటువంటి మనిషికి ఈ రోజు మాట్లాడె అర్హత లేదు. ఆయన చెప్పేవారు. నేను సిఇఓని అని చెప్పేవారు. నేను కార్పొరేట్ సిఎం.,ని అని చెప్పేవారు. ఇందాక దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, రాజ్యాంగవిరుద్ధమైన పనులు కాంగ్రెస్ చేసిందని, నోకాన్ఫిడెన్స్ మోషన్ గురించి మాట్లాడుతూ చెప్పారు. క్యాబినెట్ ఎలా అపాయింట్ అయిందో ఆయనకు తెలియకపోవడం దురదృష్టకరం. క్యాబినెట్ మంత్రులను ఎలా తీసుకుంటారు? వారిని గవర్నర్‌గారు అపాయింట్ చేసుకుంటారు. మెజారిటి పార్టీ లీడర్‌ని ముఖ్యమంత్రిగా గవర్నర్ అపాయింట్ చేస్తారు. గవర్నర్‌గారు ముఖ్యమంత్రిగారి సలహా మేరకు క్యాబినెట్ నియమిస్తారు. ముఖ్యమంత్రిగారికి ఆ ప్రొరొగేటివ్ ఉంది. రాజ్యాంగం ప్రకారంగా, క్యాబినెట్‌ని నియమిస్తారు. ఎంత మంచి క్యాబినెట్ అంటే ఈ రోజు ఎంతో మంచి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలుస్తోంది. ఆ ఆథారిటిని క్వశ్చన్ చేయడం వల్ల తెలుగుదేశం పార్టీ వారికి రాజ్యాంగంపట్ల విశ్వాసం, రాజ్యాంగ విలువల పట్ల గౌరవం లేకపోవడమే. వాగ్దానాల గురించి చూసినట్లయితే, గతంలో ఎవర యినా వాగ్దానాలు చేస్తే, చంద్రబాబునాయుడుగారు ఏదయినా మాట్లాడారంటే, ఎన్నికల సమయంలో మాట్లాడే మాటలు, వాటికి విలువ లేదు, నీటి మీద రాతలుఅని జనం అనుకునే వారు. రాజశేఖరరెడ్డిగారు ఏది చెబుతారో, ఆ మాట కోసం నిలబడే మనిషి, ఈ రోజు రాష్ట్రంలో ప్రజలు కొనియాడుతున్నారు. ఏ మాట అంటారో, దాని కోసం నిలబడతారు. ఏ వాగ్దానం చేశారో వాటిని నెరవేర్చి, ఆ విధంగా గుర్తించబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ఇందాకే దేవేందర్‌గౌడ్‌గారు చాలా సంధర్భాలలో తూలనాడారు. కాంగ్రెస్‌పార్టీనిఅనే నైతిక అర్హత తెలుగుదేశం పార్టీకి లేదు. కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ. త్యాగాల మీద నియమించబడిన దానిని ప్రశ్నించే అర్హత లేదు. మహాత్మా గాంధి ప్రాణ బలిదానం చేశారు. దేశం కోసం ఇందిరాగాంధి ప్రాణాలు వదిలేశారు. రాజీవ్‌గాంధిగారు అలాగే ప్రాణాలు వదిలేశారు. సోనియాగాంధిగారు ప్రధాని పదవిని త్యాగం చేసి, దేశంలో తన పేరు మీద సంక్షోభం రాకూడదని దేశం అభివృద్ధి చెందాలని దేశం కోసం ఆమె ప్రధాని పదవిని త్యాగం చేశారు. అటువంటి నాయకురాలు ఆవిడ. అటువంటి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అర్హత లేదని తమద్వారా తెలియచేస్తున్నాను. వారికి అటువంటి అర్హత మోరల్ రైట్ లేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు గతంలో జన్మభూమి కార్యక్రమంలోకి వెళితే ఇలా చెప్పుకునేవారు. హైదరాబాద్‌లో హెలికాప్టర్ నుండి, వెళుతూ ఉంటే ఒక అధికారినో, స్కూల్ టీచర్‌నో, ఎండిఓ.,నో, ఎవరో ఒకరిని సస్పెండ్ చేసేవారు. హింసించేవారు. జన్మభూమి అంటే ప్రజలు అసహ్యించుకునే కార్యక్రమం చేసి అధికార యంత్రాంగాన్ని భయభ్రాంతులకు గురి చేసేవారు. అభివృద్ధి

కార్యక్రమాలను నిర్లక్ష్యం చేసిన ఘనత చంద్రబాబునాయుడుగారిది. ఈ రోజు వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు, అధికార యంత్రాంగాన్ని ప్రోత్సహిస్తూ తన సిద్ధాంతాల పట్ల మౌల్డ్ చేసుకుంటూ ముందుకు వెళుతూ అభివృద్ధిని సాధిస్తున్నారు. రాజశేఖరరెడ్డిగారి అధికారాన్ని, ప్రభుత్వాన్ని, నడిపే శక్తి, ఆ విధానాన్ని ప్రశ్నించే నైతిక అర్హత వారికి లేదు. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చాలా మంది మాట్లాడారు. ఇరిగేషన్ రంగాన్ని రాజశేఖరరెడ్డిగారు సమయ స్ఫూర్తితో ఆదుకోవడానికి ముందుకు వచ్చారని అందరికి తెలుసు. వ్యవసాయం రంగం మీద ఇరిగేషన్ ప్రాధాన్యతను గుర్తించి, ఆ విధంగా దానిని అభివృద్ధి చేసిన ఘనత రాజశేఖరరెడ్డిగారిదే. చైనా రెవల్యూషన్ చదివేటప్పుడు నాకు గుర్తు ఉంది. రాజశేఖరరెడ్డిగారు బహుశా అది చదివే ఇంప్లిమెంట్ చేశారు. చైనా విధానాలు చదవడం వల్ల, యాదృచ్ఛికంగా ఆయనకు వ్యవసాయం పట్ల ఉన్న ప్రేమతో అలా ఇంప్లిమెంట్ చేశారేమో అనిపిస్తుంది. 'మావో' ఒక మాట చెప్పారు. అగ్రికల్చర్ ఈజ్ ది మదర్ ఆఫ్‌ది ఇండస్ట్రీఅని చైనాలో చెప్పారు. వ్యవసాయ రంగానికి ఇరిగేషన్ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లి ఈ రోజు చైనా పెద్ద గ్రోత్ సాధించి ప్రపంచ ఆర్థిక విధానంలో ముందంజలో ఉంది. ఆ స్ఫూర్తితో రాజశేఖరరెడ్డిగారు ముందుకు వెళుతున్నారు. ఏ కారణాలో నాకు తెలియదు, ఈ రోజు రాజశేఖరరెడ్డిగారు నాలుగు సంవత్సరాల నుండి ఇరిగేషన్ పట్ల తీసుకున్న శ్రద్ధ వ్యవసాయ రంగం పట్ల తీసుకున్న శ్రద్ధ వల్ల 10.37 శాతం గ్రోత్ సాధించి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంది. ఇన్ని ప్రాజెక్టులను ఇన్ని కోట్లాది రూపాయలతో నిర్మించి గ్రామీణ ప్రాంత రైతులను, రైతుకూలీలను ఆదుకున్నందుకుగాను వారు నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చారాఅని ప్రశ్నిస్తున్నాను. గతంలో ఈ సభలో తెలియచేయడం జరిగింది. తెలుగుదేశం వారికి ఏ మాత్రమూ ఇరిగేషన్ ప్రాజెక్టుల పట్ల విశ్వాసం లేదు. వ్యవసాయ రంగం మీద విశ్వాసం లేదు. చంద్రబాబునాయుడుగారు తన ఆత్మ కథలో వ్రాసుకున్నారు. మనసులో మాటఅని వ్రాసుకున్నారు.

సా.4.20

చంద్రబాబు గారు వ్యవసాయాన్ని వదిలేయండి. వ్యవసాయాన్ని వదిలేస్తే బాగుపడతారని తాను అధికారంలో వున్నప్పుడు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ విషయాన్ని ఆయన తన 'మనసులో మాట' లో రాసుకున్నారు. అది ఆయనకు వ్యవసాయ రంగం పట్ల వున్న అభిప్రాయం. వ్యవసాయం గురించి, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఈ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఇస్తున్న ప్రాముఖ్యతఈ సభలో వున్న మనందరికీ తెలిసిందే. ఇరిగేషన్ ప్రాజెక్టులు అంటే జవహర్ లాల్ నెహ్రు గారో లేక కె.ఎల్. రావు గారో చాలామందికి గుర్తుకొస్తారు. నేను చెప్పేది ఈ సభంతా జాగ్రత్తగా వినాలి. ఈ దేశంలో ప్రాజెక్టుల నిర్మాణాల్ని చేపట్టే విషయాన్ని మొట్టమొదటగా రాజకీయంగా ఆలోచించాలని చెప్పిన వ్యక్తి ఎవరంటే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహానుభావుడు. దామోదర వ్యాలీ ప్రాజెక్టు, హీరాకుడ్ ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగాన్ని, ఇరిగేషన్ రంగాన్ని ఈ దేశంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత అంబేద్కర్ గారిదని నేను ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. అలాంటి అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని చేపట్టిన డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు అంబేద్కర్ విజన్‌ను అమలుపరచారని గుర్తు చేస్తున్నాను. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఈ ముఖ్యమంత్రి నిజమైన అంబేద్కర్ వారసుడని చెప్పవచ్చు. వ్యవసాయం వల్ల ఉపయోగం లేదని, వ్యవసాయం దండగ అని మాట్లాడిన ఘనులు రైతులకు మేము ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పినప్పుడు అందులో కరెంటు ప్రవహించదని, ఆ తీగెలు కేవలం బట్టలు ఆరవేసుకోవడానికే పనికొస్తాయని చెప్పిన ఘనులు మేం అధికారంలోకి వస్తే మేం కూడా ఉచిత విద్యుత్ ఇస్తామని, రైతుల్ని ఆదుకుంటామని ఇప్పుడుచెబుతున్నారు. దీనిలో ఎంత మోసం వుందో గమనించాలని ప్రజల్ని ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. హరితాంధ్ర ప్రదేశ్ దిశగా ఈ రాష్ట్రాన్ని మా ముఖ్యమంత్రి గారు గ్రీన్ అండ్ సెక్యులర్ రాష్ట్రంగా మార్చడానికి క్రాప్ ఇన్సూరెన్స్

స్కీమ్ మరియు డెల్టా ఆధునీకరణ, నాగార్జునసాగర్ ఆధునీకరణ , పత్తి విత్తనాల సరఫరా మొదలైన వాటి ద్వారా రైతాంగాన్ని ఆదుకోవడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు కాబట్టి ఈ గ్రేట్‌చీఫ్ మినిస్టర్ పై నో కాన్ఫిడెన్స్ మూవ్ చేసే అధికారం, నైతికత లేదని నేను మా తెలుగుదేశం మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల ద్వారా పేద వారందరికీ ఇళ్లు కట్టివ్వాలని ఈ ముఖ్యమంత్రి కృషి చేస్తున్న తరుణంలో మీరు అధికారంలో వున్నప్పుడు ఎప్పుడైనా ఆ విధంగా ఆలోచించారా? నేను ఇందాకే చెప్పినట్లు మీకు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలన్న ఆలోచన రాలేదు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలన్న ఆలోచన రాలేదు. రైతాంగాన్ని ఆదుకునే పద్ధతులలో వ్యవసాయం, నీటిపారుదల వంటి ప్రాథమిక రంగాలను వదిలేసి, పేదవారిని వదిలేసి మీరు ఊహల్లో విహరించారు. హైటెక్ అంటూ బిల్ క్లింటన్ వెంట అమెరికా తిరిగారు. దావోస్ అన్నారు. ఎక్కడెక్కడో తిరిగారు. ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఇందిరమ్మ గ్రామాల కార్యక్రమం క్రింద పేద ప్రజలందరికీ ఇళ్లు కడుతున్నారు. ఇందిరమ్మ గ్రామాల క్రింద రాజశేఖర రెడ్డి గారు 70 లక్షల ఇళ్లు కట్టి చరిత్రపురుషుడయ్యాడని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అశోకుడు చెట్లు నాటించెను' అని మనం చరిత్ర పుస్తకాల్లో చదువుకున్నాము. అట్లాగే రేపు భవిష్యత్‌తరాల వారు కూడా డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు పేద ప్రజల కోసం 70 లక్షల ఇళ్లు కట్టించాడని చదువుకునే రోజు వస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ విధంగా రాజశేఖర రెడ్డి గారి పేరు చరిత్ర పుటలకెక్కి ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలబడిపోయే ముఖ్యమంత్రి డాక్టర్‌రాజశేఖర రెడ్డి గారేనని తెలియజేస్తున్నాను. ఈనాడు ఈ ప్రభుత్వం చేపడుతున్న ఏ అభివృద్ధి కార్యక్రమాలలోనైనా లేదా సంక్షేమ కార్యక్రమాలలోనైనా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే శాచురేషన్ అనే కాన్సెప్ట్ ప్రాతిపదికన ముందుకుపోతున్నది.

స్కాలర్‌షిప్పుల చెల్లింపు విషయంలో కాని, పెన్షన్ల చెల్లింపు విషయంలో కాని ఇందిరమ్మ గృహాల మంజూరు విషయంలో కాని శాచురేషన్‌కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టి అర్హులైన పేదవారందర్నీ ఆదుకునే మహానుభావుడు రాజశేఖర రెడ్డి ఇన్ని మంచి పనులు చేస్తూవుంటే అవి చెయ్యవద్దని నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టడం మీ అవినీతికి, అనైతికతకు నిదర్శనమని నేను మా తెలుగుదేశం మిత్రులకు తెలియజేస్తున్నాను. పేదలకు భూపంపకం అనేది చాలా అవసరం అది కంటిన్యువస్ ప్రాసెస్. భూపంపకం ఎప్పుడూ జరుగుతూ వుండాలి. అది జరుగుతూవుంటేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. అది అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతంగా వుంటుంది. ఆ అంశాన్ని ప్రధాన రాజకీయ అజెండాగా, ఒక ప్రధానమైన చర్చగా తీసుకొచ్చి పేదలకు భూపంపిణీ చేసిన ఘనత ఈ దేశంలో రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. కోనేరు రంగారావు గారి కమిటీని వేసి, ఆయన సిఫార్సులను ఇంప్లిమెంట్ చేయడంలో భాగంగా ఇప్పటివరకు సుమారు ఆరు లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేసి దేశ చరిత్రలో ఒక మంచి ముఖ్యమంత్రిగా నిలిచిపోయి హరితాంధ్ర ప్రదేశ్ సాధించడానికి దీనిని ఒక మంచి అవకాశంగా మలచుకొని భూమి పంపిణీ చేసిన ఘనత రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఈమధ్య నాలుగైదు నెలల క్రితం నేను ఒక రైతుతో కలిసివెళుతూవుంటే ఆయన రాజశేఖర రెడ్డి గారి హయాంలో భూమి పులకరించిందని చెప్పాడు. అంటే ఆయన హయాంలో వ్యవసాయం, భూమి అద్భుత ఫలితాలిస్తూ రాజశేఖర రెడ్డి ఎక్కడ పాదం పెడితే అక్కడ వర్షాలొచ్చి, ఆ వర్షాల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగం పట్ల రాజశేఖర రెడ్డి గారు చూపిన మక్కువ అంతా ఇంతా కాదు. మీరు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క ఎకరా భూమి అయినా పేదలకు పంపిణీ చేశారా అని

నేను మా తెలుగుదేశం మిత్రులను ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబు గారి మదిలో వ్యవసాయ రంగం పట్ల అబిమానముందనో లేక ఆచార్య ఎన్‌జి రంగా గారి మీద ఎమ్.ఫిల్ చేశామనో చెబుతున్నారే మరి ఒక్క ఎకరం భూమి అయినా పంచారా అని అడుగుతున్నాను. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఆరు లక్షల ఎకరాలు పంచిన విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలని తెలియజేస్తూ నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేయడం లాంటి ప్రజా వ్యతిరేకమైన విధానాన్ని ఆపాలని మా తెలుగుదేశం మిత్రులకు తెలియజేస్తున్నాను.ఇక సంక్షేమ రంగం విషయానికి వస్తే తక్కువ బడ్జెట్ కేటాయింపుల వలన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల చెల్లింపుల విషయంలో కాని, హాస్టళ్లలో సదుపాయాల కొరత విషయంలో కాని దౌర్భాగ్యకరమైన పరిస్థితులుండేవి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు అఘోరుమంటూ అల్లాడిపోతున్న పరిస్థితుల్లో మీకు ఆ వర్గాల పట్ల మక్కువ ఎక్కడిదని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చాక హాస్టళ్లను ఆధునీకరించడం కోసంబడ్జెట్‌లో అవసరమైన నిధులుకేటాయించి రాజశేఖర రెడ్డి గారు అనేక చర్యలు తీసుకుంటున్న విషయం ఒకసారి గమనించాలని కోరుతున్నాను. బీసీ వెల్ఫేర్ విషయంలో మీరు అధికారంలో వున్నప్పుడు 2000-01లో రు. 184 కోట్లు, 2001-02లో రు.206 కోట్లు, 2002-03లో రు. 250 కోట్లు,2003-04లో రు. 348 కోట్లు మొత్తం కలిపి మీ హయాంలో రు.988 కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా దానిని రు. 1512 కోట్లకు పెంచిన ఘనత రాజశేఖర రెడ్డి గారిదని తెలియజేస్తున్నాను. అట్లాగే సాంఘిక సంక్షేమ శాఖ విషయంలో ప్రతి సంవత్సరం గ్రాడ్యువల్‌గా పెంచుకుంటూపోతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు అనేక కార్యక్రమాలు అమలు జరుపుతున్న విషయం నిజం కాదా అని ప్రశ్నిస్తున్నాను.

అట్లాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులకు సంబంధించిన హాస్టళ్లను పరిశుభ్రంగా వుండేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు, అదేవిధంగా సమాజంలో వాళ్లు అభివృద్ధి చెందాలని కోరుకున్నందుకు, వాళ్లు బాగా చదువుకోవాలని ఆశిస్తూ అందుకవసరమైన చర్యలు తీసుకుంటున్నందుకు మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చారా అని ప్రశ్నిస్తున్నాను. ఈ సందర్భంగా నోడల్ ఏజన్సీ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అట్లాగే ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాలలో కూడా ఆయా వర్గాల వారికి రిజర్వేషన్స్ ఇచ్చే కార్యక్రమాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారికి నేను ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**సా.4.30**

అధ్యక్షా, దళితుల గురించి మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీకి లేదు. దళిత వ్యతిరేకి తెలుగుదేశంపార్టీ నాయకత్వం. దళితుల పట్ల దుర్మార్గమైన వైఖరి చూపించిన అనేక మందితో స్నేహం చేసిన ఘనత చంద్రబాబు నాయుడిగారిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. యన్‌డిఏ ప్రభుత్వంలో పని చేసిన అరుణ్‌శౌరి అనే ఒక మంత్రిని చంద్రబాబు నాయుడుగారు ఇక్కడకు తీసుకొచ్చారు. అరుణ్‌శౌరి ఎవరంటే – దళితుల్లో గౌరవం వుండే, దళితులకు దేవుడిగా ఉండే అంబేద్కర్‌ను దూషించిన ఒక దుర్మార్గుడు. Worship of all Gods అనే పుస్తకాన్ని ఆయన రాశారు, మీరు సపోర్టు చేసిన యన్‌డిఏ ప్రభుత్వంలో బిజినెస్ మంత్రిగా వున్న ఆయనను చంద్రబాబు నాయుడుగారు ఇక్కడ హైటెక్ సిటీ ఓపెనింగుకు తీసుకొచ్చి ఇక్కడున్న దళితులను అవమానించిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దళితుల పట్ల మీకు విశ్వాసం లేదు, అంబేద్కర్ పట్ల మీకు గౌరవం లేదు. మీరు దళితుల వ్యతిరేకులు,అంబేద్కర్ వ్యతిరేకులతో స్నేహం చేయడమే మీ లక్ష్యమని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు తన ఆత్మకథను రాసుకున్నాడు, అది ' మనసులో మాట ' . దీంట్లో రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి ఆయన ఏమి మాట్లాడారో ఒకసారి చదువుతాను, వినండి. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి ఆయన వ్యతిరేకం , ఆయన సబ్సిడీలకు వ్యతిరేకం, పేద వర్గాలకు వ్యతిరేకమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ' 1999 నాటికి సబ్సిడీ 14 రెట్లు పెరిగిపోయింది, సబ్సిడీ ఇవ్వడం పులి మీద స్వారీ లాంటిది, సబ్సిడీ ఉపసంహరించుకోవడంతో ప్రభుత్వ పాప్యులారిటీ దెబ్బ తింటుందని సామాన్యుల అభిప్రాయం, వాస్తవం ఏమంటే సబ్సిడీల వల్ల రాజకీయ ప్రయోజనాలు నష్టపోతాయి, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం పెట్టి 1989 లో యన్.టి. రామారావుగారి నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ ఓడిపోయింది. కానీ ధర పెంచినప్పటికీ సబ్సిడీ కొనసాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లిపోయింది, కాబట్టి సబ్సిడీలు ఇవ్వవద్దు ' అని రాసుకున్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం వద్దని చెప్పిన మహానుభావుడు చంద్రబాబు నాయుడు. ఇప్పుడు మళ్లీ అంటున్నాడు, నేను రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఇస్తానని. ఎంత వంచన ! ఈ వంచన చేసినందుకే యన్.టి. రామారావుగారి ఆత్మ క్షోభిస్తోంది. రామారావుగారిని అవమాన పరిచేందుకేనా ..... ఆ పుస్తకం పంపిస్తాను, చదువుకోండి, ఆ పుస్తకం పేరు మనసులో మాట . రైతులకు సబ్సిడీలు వద్దు, రైతులకు ఉచిత విద్యుత్ వద్దు, రైతులకు ఎలాంటి సబ్సిడీలు వద్దు, రైతాంగాన్ని ఆదుకోవద్దు, వెనుకబడిన వర్గాలకు ఇళ్ల పథకం మరొక ఖరీదైన సబ్సిడీ పథకం అని అన్నారు ఆయన . ఇళ్లు కట్టవద్దని చెప్పారు ఆయన . ఈరోజు ఆయన అంటున్నాడు, నేను అధికారంలోకి వస్తే ఇళ్లు కట్టిస్తానంటున్నాడు, బియ్యం ఇచ్చే పథకాన్ని తీసుకొస్తానన్నాడు, నేను అధికారంలోకి వస్తే రైతులకు అన్నీ ఇస్తాను, రైతుల కోసం నా ప్రాణాలు కూడా ఇస్తానన్నాడు . ఏమిటి బాబూ? నీ మనసులో మాట తప్పా, నీ ఆత్మకథను వంచన చేసుకుంటున్నావా? నీ ఆత్మ కథను రద్దు చేసుకుంటున్నావా? ఏమి మాట్లాడుతున్నావు ? ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్పినందుకా మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసింది? ఇలాంటి వంచన చేయవద్దు . ప్రజలను మోసగించేపార్టీ తెలుగుదేశం పార్టీ . you have no moral right, you have no moral authority to move this No Confidence Motion అని తెలియజేస్తున్నా ను.

ముస్లిం మైనారిటీల గురించి ఇంతకు ముందు ముస్లిం సోదరులు మాట్లాడారు. ముస్లింలు కూడా వెనుకబడి వున్నారు, వారు కూడా దేశంలో అభివృద్ధి చెందాలి, వారికి కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలనే ఆలోచన మీరు అధికారంలో వున్నపుడు ఎప్పుడైనా ఆలోచన చేశారా? మీరు అధికారంలో వున్నపుడు మోడీతో స్నేహం చేసి గుజరాతును అల్లకల్లోలం చేశారు. ముస్లిం సోదరులను ఊచకోత కోయించారు, బిజెపి ప్రభుత్వ హయాంలో ముస్లింలను, క్రైస్తవులను సర్వ నాశనం చేసిన ఘనత మీది కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఈరోజు నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా ముస్లిం పిల్లలు డాక్టర్స్‌గా, కంప్యూటర్ ఇంజినీర్స్‌గా తయారుకావాలని డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారు తలంచారు. ఈరోజు రాష్ట్రం మొత్తం మీద ముస్లిం ప్రజానీకానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సచార్ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చేసింది రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వమేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకా, ముస్లింలకు సహాయం చేస్తున్నందుకా మీరు ఈ అవిశ్వాస తీర్మానాన్ని మూవ్ చేశారని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

అధ్యక్షా, కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం గురించి దేవేందర్‌గౌడుగారు చాలా మాట్లాడారు. మీ హయాంలో ఎప్పుడైనా ఈ దేశంలో పేద వారిని ఆదుకోవడానికి ఏదైనా ఒక కార్యక్రమం ఆలోచించారా?

యన్‌డిఏ ప్రభుత్వం, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం, అనేక ప్రభుత్వాలలో మీరు చక్రం తిప్పారే కేంద్రంలో, మరి పేద వారిని ఆదుకోవడానికి ఏమైనా కార్యక్రమాలు చేశారా? ఈరోజు యుపిఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందంటే అది సోనియా గాంధీగారి ఘనత కాదా అని అడుగుతున్నాను. Right to Information Act ఎవరు తీసుకొచ్చారండీ? మీరు ఎప్పుడైనా దీని గురించి ఆలోచించారా? ప్రభుత్వ విధానాలలో ట్రాన్స్‌పరెన్సీ కావాలని, గుడ్ గవర్నెన్స్ అని చాలా విషయాలు మాట్లాడారు. మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నపుడు ఈ కార్యక్రమం గురించి ఆలోచించారా? ఈ Right to Information Act ను తెచ్చింది సోనియా గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు ఎవరో మిత్రులు చెప్పారు గిరిజనులకు అటవీ హక్కులు ఇవ్వడం గురించి . అది అద్భుతమైన చట్టం . గిరిజన ప్రజానీకాన్ని ఆదుకోవడానికి చట్టం తెచ్చింది యుపిఏ ప్రభుత్వం . ముస్లిం సోదరులను అనేక మందిని టెర్రరిస్టుల పేరుతో అణచి వేస్తున్న పోటా చట్టాన్ని రద్దు చేసింది యుపిఏ ప్రభుత్వం . మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది యుపిఏ ప్రభుత్వం . ఇలాంటి మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించే మోరల్ రైట్ మీకు లేదు, కాబట్టి ఈ నో కాన్ఫి డెన్స్ మోషన్‌ను విత్‌డ్రా చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంగా కొన్ని విషయాలు ప్రస్తావించుకోదలిచాను. నాకొక ఆలోచన వుంది. చాలా మంది సీనియర్ సభ్యులు వున్నారు. జాతీయ పార్టీలకు, ప్రాంతీయ పార్టీలకు వున్న తేడా ఏమిటి? అని ఆలోచిస్తే, జాతీయ పార్టీలు నేషన్ ఇంట్ర స్ట్‌ను, పేద ప్రజల అభివృద్ధిని, ముఖ్యంగా దళితులు, మహిళలు, ట్రైబల్స్, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే ఆలోచిస్తాయి. ఇవన్నీ నా పర్సనల్ రిమార్క్స్, నా పర్సనల్ ఆలోచన, నా వ్యక్తిగతమైన ఆలోచన . ప్రాంతీయ పార్టీలన్నీ కూడా భూస్వాముల చేతుల్లో వుండే పార్టీలే. పేద వర్గాలకు వ్యతిరేకమైన పార్టీలు ప్రాంతీయ పార్టీలు, ఎక్కడైనా తీసుకోండి, ఏ రాష్ట్రంలోనైనా తీసుకోండి . ప్రాంతీయ పార్టీలన్నీ పేద ప్రజానీకాన్ని అణచివేసే పార్టీలే. మీ మిత్రులు అకాలీదళ్‌ను తీసుకోండి, ఇతర రాష్ట్రాలలో వున్న మీ మిత్రులు ఎవరైనా సరే వాళ్లందరూ కూడా పేద, దళిత, బలహీన వర్గాలను అణచివేసే పార్టీలే. ప్రాంతీయ పార్టీల పుట్టుకే పేద వర్గాల వ్యతిరేక పుట్టుక . తెలుగుదేశం పార్టీ పుట్టుకే పేద వర్గాల వ్యతిరేక పుట్టుక . పేద వర్గాలను అణచి వేసే ఆలో చన తెలుగుదేశం పార్టీ ఆలోచన అని తెలియజేసుకుంటున్నాను. జాతీయ పార్టీలు మాత్రమే పేద వర్గాల గురించి ఆలోచిస్తాయి. వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వం, సోనియాగాంధీగారి sacrificing నాయక త్వంలోని ప్రభుత్వాలు పేద, దళిత వర్గాల గురించే ఆలోచిస్తాయి. మీకు అలాంటి ఆలోచనలే రావని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఇందిరమ్మ గ్రామాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, పేదరిక నిర్మూలన, పావలా వడ్డీకి రుణాలు, యస్టీ, యస్సీ, బలహీన వర్గాలకు వారివారి కార్పోరేషన్లలో తీసు కున్న రుణాల మాఫీ, రైతుల అప్పుల మాఫీ, ఇలాంటి మంచి కార్యక్రమాలు తీసుకున్న రాజశేఖర్ రెడ్డిగారు నెక్స్ట్ అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో తెలుసా? ఆయన జీవితమంతా మొన్న సభలో చెప్పారు. మొన్న ఏమి చెప్పారు ఆయన సభలో . నేను పొద్దున లేస్తేనే, గాంధీగారి ముఖం గుర్తుకు తెచ్చుకుంటాను అని . గాంధీ గారు ఏమి చెప్పారంటే, పేద వాడిని గుర్తుకు తెచ్చుకో, పేదవాడి కోసం సహాయం చేయమని. రాజశేఖర్‌రెడ్డి గారు ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమం పేదరిక నిర్మూలనా కార్యక్రమమే. ప్రతి కార్యక్రమం పేదవాడిని ఆదుకునే కార్యక్రమమే, ప్రతి కార్యక్రమం ఈ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించే కార్యక్రమమే. ఆయన మళ్లీ ముఖ్య మంత్రి అయితే ఏమి ఆలోచిస్తారు? ఈరాష్ట్రంలో పేదరికం ఉండకూడదని . అలాంటి మంచి మనిషి మీద No Confidence Motion move చేసే హక్కు మీకు లేదని మనవి చేస్తున్నాను. ఈ సభ ద్వారా నేను కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. అవి ఏమంటే, సభల ద్వారా చంద్రబాబు లాంటి వాళ్లు ఇలాంటి నో కాన్ఫి

డెన్స్ మోషన్స్ పెట్టి , అనవసరమైన చర్చలు పెట్టి , సభను బయట ప్రజల ముందు చాలా అగౌరవపరుస్తున్న విషయాన్ని మనమందరమూ చూస్తున్నాం . ఈ మధ్యన ఉపరాష్ట్రపతి అన్సారీ గారు గోవాలో ఒక సెమినార్‌లో మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. పార్లమెంటులో, అసెంబ్లీలలో చర్చలు సవ్యంగా జరగడం లేదు, ఈ చర్చలు సవ్యంగా జరగకపోతే ఇనిస్టిట్యూషన్స్ దెబ్బతింటాయి, పార్లమెంటులో, అసెంబ్లీలలో చర్చలు ట్రాన్స్‌పరెంటుగా జరగాలి, టైము వృధా చేయకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుగారికి ఒక సూచన చేస్తున్నాను. అయ్యా, మీరు సభను అగౌరపరచవద్దు . ఈ సభలో మనమందరమూ **elected representatives** గా వున్నాం, మనం 8కోట్ల మందిని రెప్రజెంట్ చేస్తున్నాం . మన భాష, మనం మాట్లాడే తీరు, మనం బిహేవ్ చేసే విధానం మొత్తం 8 కోట్ల మందికి ఆదర్శవంతంగా వుండాలి కాబట్టి మీరు ఈ సభను అగౌరపరచవద్దు .

సా. 4.40

దీని ద్వారా ప్రజాస్వామ్యానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయి, డెమాక్రసీకి అన్యాయం జరుగుతుంది, ఈ సభ యొక్క నైతిక విలువలను కాపాడాలని నేను చంద్రబాబు నాయుడి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిసారి మనం ఎన్నికలు జరుపుకుంటున్నాము. ఎన్నికల సందర్భంలో యంత్రాంగం ఇన్‌వాల్వ్ అవుతుంది. లోకల్ బాడీ ఎన్నికలు, సొసైటీ ఎన్నికలు, జనరల్ ఎలక్షన్స్ ఈ విధంగా అనేక రకాల ఎన్నికలు జరగడం ద్వారా యంత్రాంగం అంతా ఇన్‌వాల్వ్ అవుతుంది. అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు లేట్ అవుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చెయ్యడానికి, ఎన్నికలను నిర్వహించడానికి ప్రత్యేక ఎన్నికల యంత్రాంగాన్ని రూపొందించాలని నేను సూచన చేస్తున్నాను.

అధ్యక్షా, అవినీతి గురించి చాలా మంది పెద్దలు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారు కూడా మాట్లాడారు. 9 సంవత్సరాలు వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో కుంభకోణాలు జరిగాయి. స్కాలర్‌షిప్స్ కుంభకోణాన్ని కూడా ఆపలేదు. సోమశేఖర్ కమీషన్ మీద ఎందుకు స్టే తీసుకొచ్చారు? ఎరాక్ కుంభకోణం పై ఎందుకు కోర్టుకి వెళ్లారు? పనికి ఆహార పథకం కుంభకోణాన్ని ఎందుకు ఆపలేకపోయారు? ఇన్ని కుంభకోణాలను వారి దగ్గర పెట్టుకొని, అవినీతి గురించి మాట్లాడుతున్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. నరేంద్రకుమార్ గారు లేరనుకుంట! చంద్రబాబు నాయుడు గారు గుంటూరు తెలుగుదేశం పార్టీ సమస్య గురించి మాట్లాడుతు ఏమన్నారంటే, " తమాషాగా ఉందా, తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు తాళం వేసుకొని వెళ్తాను" అని అన్నారు. ఆయనకి యన్.టి.ఆర్ ట్రస్ట్ అంటే ఓన్ ప్రాపర్టీ క్రింద లెక్క.. ప్రజాసమస్యలు అక్కరలేదు, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకు గౌరవం లేదు. తాళం వేసుకొని వెళ్తాను అన్న వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడం దురదృష్టం. దెయ్యాలు వేదాలు వల్లించడమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆయన అధికారం కోసం ఎన్నో అబద్ధాలు చెబుతారు.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, చిన్నప్పుడు గ్రామాలకు పిట్టలదొరలు వచ్చేవారు. వాళ్లు వచ్చి, మీ ఊరంతా బాగు చేస్తాము, మీ ఊళ్లో రోడ్లు వేయిస్తాము, మీకు భోజనాలు పెడతాము, మీకు ఏమి కావాలంటే అవి చేస్తామని హామీ ఇచ్చేవారు. ఆ పిట్టలదొరల కథలే ఈ మధ్య నాకు గుర్తుకు వస్తున్నాయి. ఈ మధ్య చంద్రబాబు నాయుడు గారు ఏమి చెబుతున్నారంటే, మీకు లోన్లు ఇస్తాము, మీ లోన్లను రద్దు చేస్తాము, మాజీ సైనికులకు ప్రత్యేక బడ్జెట్ కల్పిస్తాము, అప్పులు తీర్చవలసిన పని లేదు, వరాల జల్లు, పది పైసలకే రుణాలు, అన్నీ ఫ్రీ

అంటున్నారు. రైతుల కోసం రక్తదానం చేస్తాను, నా రక్తం దారపోస్తానని అంటున్నారు. ఏమి మాటలివి? ఏమి అబద్ధాలివి? అధికారం కోసం ప్రజలను అంత వంచెన చెయ్యాలా? అధికారం కోరుకుంటే రాదు, ప్రజలు ఓట్లు వెయ్యడం ద్వారా వస్తుంది. ప్రజలను వంచించొద్దని తెలుపుతున్నాను. వారికి నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసే అధికారం లేదని తెలుపుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారు చాలా ఎమోషన్ అయ్యారు. ఆయన 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. ఆయన ఇంత ఎమోషన్ అవ్వవలసిన పని లేదు. ఆయన ఉద్రేకపడుతూ చాలా ఆవేశంగా అవినీతి పైన, కరప్షన్ పైనా మాట్లాడారు. ముఖ్యమంత్రి గారికి ప్రాజా ఫ్రంట్ ఒక బహిరంగ లేఖ రాసింది. ప్రజాఫ్రంట్‌లో చాలా రాజకీయపార్టీలున్నాయి. చాలా పార్టీలు సంతకాలు చేశాయి. అందులో ముఖ్యమైన వ్యక్తి బొజ్జా తారకం. ఆయన దళిత నాయకుడు, అడ్వొకేట్. ఆయన రిపబ్లికన్ పార్టీకి సంబంధించిన అధ్యక్షుడు. చంద్రబాబు నాయుడు గారు నా దగ్గర ఆస్తులు ఉంటే, తీసుకోండి అని అంటున్నారు. ఆయన పేరు మీద ఆస్తులు లేకపోవచ్చు, ఆయన బంధువుల పేరు మీద ఉండొచ్చు, అటువంటి వాటిని క్రమబద్ధీకరిస్తే ఆయనకే లాభం చేకూరుతుంది. మిగిలిన జిల్లాల సంగతి తరువాత చూద్దాము. నెల్లూరు జిల్లా బాలాయపల్లి మండలంలో చంద్రబాబు నాయుడి గారికి వందల ఎకరాల భూమి ఉందని అందరికీ తెలుసు. అలాగే అనంతపురం జిల్లా ఉరవకొండలో , చిత్తూరు జిల్లా మంగపేట రోడ్ అడవిలో ఉన్నాయంటున్నారు, సర్వే చేయించ ండి అని ముఖ్యమంత్రి గారికి లేఖ రాసారు. ఆయన్ని అడగండి మీరు. ఆయన పై మీరు కోర్టుకి వెళ్లండి. ఆయన ఏమంటున్నారంటే, చంద్రబాబునాయుడి గారికి అక్రమ ఆస్తులు ఉన్నాయని అన్నారు. అవినీతి గురించి ఆయన మాట్లాడుతున్నారు. ఆయన పై ఒక పుస్తకం వచ్చింది అది " చంద్రబాబు కుంభకోణాలు ''. మద్యం కుంభకోణం, ఏలేరు స్కామ్, భూముల దారాదాత్తం కుంభకోణం, నకిలీ స్టాంపుల కుంభకోణం, నీరు- మీరు కుంభకోణం, వాటర్‌షెడ్స్ కుంభకోణం, పనికి ఆహార పథకం కుంభకోణం ఈ విధంగా ఉన్నాయి.

అధ్యక్షా, ఇందాక ఎవరో చెప్పారు. దొంగే! దొంగ, దొంగ అంటాడంట! వారికి నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసే అధికారం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికలప్పుడు ప్రామిస్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇంప్లిమెంటేషన్ అఫ్ ఎలక్షన్ మ్యానిఫెస్టో అనే కమిటీ ఉంది. ఈ కమిటీ సంవత్సరానికి రెండు సార్లు మీట్ అవుతుంది. నాలుగు రిపోర్ట్స్ ఇచ్చింది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఎన్ని హామీలు ఇచ్చింది, ఎన్ని హామీలను ఇంప్లిమెంట్ చేసిందని బహిరంగంగా తెలియజేసింది. ఈ విధంగా ఎక్కడైనా ఉందా? ఈ విధంగా అకౌంటబిలిటీ ఉన్న నాయకత్వం వై.ఎస్ నాయకత్వం అని తెలియజేస్తున్నాను. వై.ఎస్ ఏమి చెబితే అది చేస్తారు. అలాంటి ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి అని తెలియజెస్తున్నాను. హామీలు నిలబెట్టే మా ముఖ్యమంత్రి పై వారికి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అర్హత లేదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చాలా విషయాలు మాట్లాడారు. రాజశేఖర రెడ్డి గారి హయాంలో 14% ఐ.టి ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి. A.P. State has become an IT Hub under the leadership of Sri Y.S.Rajasekhar Reddy. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చెప్పారు. ఏ ఇజం లేదని అన్నారు. విద్యార్థులకు విద్యార్థి సంఘాలు వద్దని చెప్పారు, రాజకీయాలు వద్దని చెప్పారు, హిస్టరీ చదవద్దు కంప్యూటర్ విద్యను నేర్చుకోండని చెప్పారు. కార్మికులకు కార్మిక సంఘాలు వద్దని చెప్పారు. ఇప్పుడు కార్మికులకు కార్మిక సంఘాలు, విద్యార్థులకు విద్యార్థి సంఘాలు పెట్టారు. ఎందుకు పెట్టారు? మీ ఆలోచన ఏమిటంటే, మీకు జండాలు మోసే వాళ్లు కావాలి.

అందుకని మీరు అబద్ధాలు ఆడుతున్నారు. ఎందుకు రివైవ్ చేశారు? అధికారంలో ఉన్నప్పుడు ఒకటి, అధికారంలో లేనప్పుడు ఒకటి చెప్పడం వల్ల ప్రజలకు ఏ విధమైన సందేశం ఇవ్వదలచుకున్నారు? మీకు నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసే అధికారం లేదని తెలుపుతున్నాను.
సా.4.50

చాలా విషయాలు మాట్లాడారు కానీ, మైనింగ్ పాలసీ గురించి కూడా మాట్లాడారు. మైనింగ్ పాలసీని నేను ప్రైవేటైజేషన్ చేశానని చెప్పారు. మీరు అన్నింటినీ ప్రైవేటైజ్ చేశారు. మీరు నేనే ప్రైవేట్ కంపెనీలకు ఛైర్మన్‌ను, నేనే సీఈవోను, I am Hitec Chief Minister అని చెప్పిన తరువాత ఇప్పుడు మైనింగ్‌ను ప్రభుత్వాన్ని తీసుకోమని చెబుతున్నారు. మైనింగ్ పాలసీని రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం మార్చిందా? ఈ ప్రభుత్వం కొత్త మైనింగ్ విధానాన్ని ఇంట్రడ్యూస్ చేసిందా? మీరు ఇచ్చిన విధానాలనే మేం కంటిన్యూ చేస్తున్నాం. గ్లోబల్ లెవెల్‌లో అనేకమైన మార్కెటింగ్ విధానాలు రావడంతో మైనింగ్ తీసుకున్నవారు బాగుపడుతున్నారు. ఇప్పుడు మైనింగ్‌ను ప్రభుత్వమే తీసుకోవాలని మీరు చెబుతున్నారు. ఇప్పుడు తీసుకోవడం సాధ్యమవుతుందా? మీ విధానాలనే మేం కొనసాగిస్తున్నాం . మైనింగ్ విధానాన్ని మార్చాలంటే ఏమి చేయాలో అందరం కలిసి ఆలోచించాలి. ప్రభుత్వం ఒక విధానాన్ని కొనసాగిస్తున్నప్పుడు కొత్తగా విధానం చెప్పడం....... దెయ్యాలు వేదాలు వల్లించినట్లు చెబుతూ, అన్నీ అబద్దాలు చెబుతున్నారు. ప్రైవేట్ రంగం ఉండాలి, I am champion of Privatization అని చెప్పిన మీరు మైనింగ్ పాలసీన మార్చాలని, ప్రభుత్వమే తీసుకోవాలని చెప్పడం బాగాలేదు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్: వారు అన్‌పార్లమెంటరీగా మాట్లాడుతుంటే వద్దని చెప్పవచ్చు. రికార్డుల నుంచి తొలగించవచ్చు. ఇప్పుడు వారు మాట్లాడుతున్నారు, మీకు అవకాశం ఇచ్చినపుడు మీరు మాట్లాడండి. వారు మాట్లాడవద్దని మీ ఉద్దేశమా?

శ్రీ పి.కేశవ్: అవాస్తవాలను వాస్తవాలుగా చెబుతున్నారు మేడం .

మేడం డిప్యూటీ స్పీకర్: మీరు మాట్లాడేటప్పుడు వారు మాట్లాడినవి అవాస్తవాలు అని చెప్పండి.

(అంతరాయం)

మీ ఇష్టం, ఏదైనా చేసుకోండి. అన్‌పార్లమెంటరీ పదాలు మాట్లాడుతుంటే వద్దని చెప్పవచ్చు.

శ్రీ డి.మాణిక్యవరప్రసాదరావు: అధ్యక్షా, వైఎస్ రాజశేఖరరెడ్డిగారితో చరిత్ర రహస్య ఒప్పందం చేసుకున్నది. ఆయన చరిత్ర పురుషుడు. ఆయన చరిత్ర సృష్టించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ నాయకత్వంలో మరలా అధికారంలోకి వస్తే పేదరికాన్ని నిర్మూలించి చరిత్ర సృష్టిస్తారు. అలాంటి చరిత్ర పురుషుడినా మీరు ప్రశ్నించేది?

(శ్రీ కొత్తపల్లి సుబ్బరాయుడునుంచి అంతరాయం)

మీలో ఎంత మందికి మీ నాయకుని మీద విశ్వాసం ఉందో మీరు గుండెలమీద చేయి వేసుకొని చెప్పండి. మీరు గత రెండు రోజులనుంచి ప్రభుత్వంమీద ఛార్జి షీట్ పెట్టి, పత్రికల్లో వచ్చిన అభూత కల్పనలను, వ్యాసాలను, వార్తా క్లిప్పింగులమీద ఆధారపడి మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చినారు. ఆ విషయాలనే పెద్ద ఛార్జి షీటుగా, నేరాలుగా తీర్మానాన్ని మూవ్‌చేశారు. అందులో ఎలాంటి వాస్తవాలు లేవు. పత్రికలు ఎలాంటివో, వాటివలన నష్టం ఎలా ఉంటుందో ఒక సందర్భంలో మహాకవి శ్రీ శ్రీగారు స్వయంగా చెప్పారు. అమృతం కురిసిన రాత్రి అనే కవితకు ముందు మాటగా రాసిన దానిని నేను మీకు చదివి వినిపిస్తాను. నేను పత్రికలన్నీ చదవవద్దని చెప్పడంలేదు. పత్రికా స్వేచ్ఛను కాపాడే వ్యక్తులలో నేను మొదటి వ్యక్తిని. కేవలం పత్రికా కటింగులు తీసుకొన్ని అవిశ్వాస తీర్మానం పెట్టి, ఛార్జి షీటు పెట్టి మాట్లాడడం చాలా తప్పు, అనైతికమని, అన్యాయమని చెబుతున్నాను. ఛార్జి షీటు, నోటీసు అంతా కూడా తప్పు అని ప్రూవ్ చేయడానికి శ్రీ శ్రీ గారి కవిత వినిపిస్తాను.

మేడం డిప్యూటీ స్పీకర్: మీరు ఛైర్‌ద్వారా సభకు వినిపిస్తారా? నేరుగా వినిపిస్తారా?

శ్రీ డి.మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, మీద్వారా సభకు వినిపిస్తాను. " అది నాకు నాకు తెలియకు అడుగుతున్నాను, ఏమిటి ఈ ఘోరం, అబద్ధాలు ప్రకటించడానికి అలవాటుపడిపోయిన కాదు అంకితమైపోయిన ఓ వార్త పత్రికలారా! చెప్పండి ఈ వార్త నిజమేనా? " కవిత ఇంకా చాలా ఉంది. కేవలం మీరు పత్రికలమీద ఆధారపడ్డారు. పత్రికల్లో వచ్చిన విషయాలలో అప్పుడప్పుడు నిజాలు రాయవచ్చు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ కె.సుబ్బరాయుడు: సాక్షి పేపర్ కూడా ఇంతేనా చెప్పండి. దానిగురించి కూడా చెప్పండి.

శ్రీ డి.మాణిక్య వరప్రసాదరావు: నేను పత్రికలు కొన్ని వాస్తవాలు రాశాయని చెప్పాను కానీ ఇప్పుడు తెచ్చిన ఛార్జి షీట్‌లో పెట్టినవి అవాస్తవాలు అని చెప్పడానికే ఆ కవితను కోట్ చేశాను. మీ నాయకత్వం ఎలాంటిదో, మీ పార్టీ ఎలాంటిదో చెబుతాను. No Leader in the Sate Union trusted another. No one can trust Leader and the people did not trust the Party.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

నో కాన్ఫిడెన్స్ మోషన్ తప్పని చెబుతున్నాను. చంద్రబాబు నాయుడుగారు చాలా సందర్భాలలో నేను మారాను, మీరూ మారండని చెబుతున్నారు. నేను అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తానని, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తానని, అవి చేస్తానని, చాలా చేస్తానని చాలా విషయాలు చెబుతూ, నేను మారాను, నన్ను నమ్మండని పదే పదే చెబుతున్నారు. నాకు ఈ సందర్భంగా ఒక మాట గుర్తుకు వస్తుంది. No worker trusted the Leader and the people did not trust the Party. నాకు ఈ సందర్భంలో ఒక పాట కూడా గుర్తుకు వస్తుంది. అక్కినేని నాగేశ్వరరావుగారు ఒక సినిమాలో దొంగతనాలు చేస్తుంటారు. తరువాత ఒక సందర్భంలో మనసు మారిపోయి దొంగతనాలు చేయకూడదని నిర్ణయించుకొని, నేను మారానని అందరికీ చెబుతారు. మారిన తరువాత పోలీసులు నమ్మరు, ప్రజలు నమ్మరు. ఆ పరిస్థితిలో ఎవరూ నమ్మకపోవడంతో "నమ్మరే, నేను మారానంటే నమ్మరే'' అని పాట పాడుతుంటారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడుగారి పరిస్థితి అదే. పదే పదే నేను మారానని చెబితే ప్రజలు ఆయనను విశ్వసించడంలేదు, సభ విశ్వసించడంలేదు. వారు ఇచ్చిన అనైతిక నో మోషన్ పోతుంది. ఆయన చివరకు పాడుకొనే పాట ఒకటే మిగిలింది. " జన్మమెత్తితిరా, అనుభవించితిరా " అనే పాట పాడుకుంటే బాగుంటుంది. ఇలాంటి వ్యక్తి............

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్‌: వారు మాట్లాడుతున్నప్పుడు మాట్లాడవద్దని ఎలా చెబుతాం, వారు అన్‌పార్లమెంటరీగా మాట్లాడంలేదు కదా. మీరు కూడా మాట్లాడేటపుడు కోట్ చేస్తారు కదా, కథలన్నీ చెబుతారు కదా. ఉదయం దేవేందర్‌గౌడ్‌గారు కథ చెప్పారా, లేదా? వారు మాట్లాడినది అన్‌పార్లమెంటరీ అయితే చెప్పండి. మీరు ఎవరైనా మాట్లాడాలంటే అవకాశం ఇస్తాను. వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. మీరు వ్యవహరించే తీరు బాగాలేదు. మీ లీడర్ మైక్ ఎత్తివేశారు. మీరు వ్యవహరిస్తున్న తీరు బాగా లేదు. మీరు ఎవరిమీద తగవు పడుతున్నారు.

(అంతరాయం)

ఆయన అన్‌పార్లమెంటరీగా మాట్లాడలేదు. మీరు మాట్లాడాలంటే అవకాశం ఇస్తాను. ఆయన మాట్లాడుతున్నప్పుడు ఎలా కూర్చోమంటారు? ఆయన మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

మీ ఇష్టం వచ్చినట్లు ఏమైనా చేసుకోండి.

శ్రీ డి.మాణిక్య వరప్రసాదరావుః అధ్యక్షా, నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టడానికి అసలు మీకు ఎలాంటి నైతిక హక్కు లేదు. మీరు ప్రజలచేత తిరస్కరించబడ్డారు. అందుకే మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. మీకు ఎలాంటి నైతిక హక్కు లేదు. ప్రజలు ఇచ్చిన హక్కును మీరు గేలి చేస్తూ సభను అగౌరవపరుస్తున్నారు. సభా ప్రమాణాలను ...............

సా.5.00

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః సభ్యులు మాట్లాడేటప్పుడు వద్దని చెప్పడానికి మీరు ఎవరండి? మీరు కౌంటరు మాట్లాడాలని పర్మిషన్ అడగండి. అంతేగానీ మీరు జగడం ఎవరి మీద చేస్తారు? ఆయనకు అవకాశం ఇచ్చాం కాబట్టి మాట్లాడుతున్నారు. మీరు అవకాశం అడగండి. మీరు మధ్యలో కల్పించుకొని అవకాశం ఇమ్మంటే ఇస్తారా? ఎప్పుడంటే అప్పుడు అడిగితే మీకు అవకాశం ఇస్తారా? మీ లీడరు లేచి నిలబడి మాట్లాడుతుంటే మీరు వాదన ఎందుకు చేస్తారు? మీ లీడరు గారు లేచారు ఆయనకు మాట్లాడటానికి పర్మిషన్ ఇచ్చాను, మీరు ఆయన్ని మాట్లాడనీయకుండా వాదిస్తే ఎట్లా ?

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, సభను నడిపే పద్ధతి ఇది కాదండి. ఇదే సభలో దేవేందర్‌గౌడ్ గారు ఇంతకు ముందు మాట్లాడితే అడుగడుగునా వాళ్లు ఇంటర్‌వీన్ అయితే మీరు వాళ్లకు మైకు ఇస్తారు. అవతల వాళ్లు మమ్మల్ని పర్సనల్‌గా తిట్టినా మాకు మైకు ఇవ్వరు. ఇది పద్ధతి కాదు అని చెబుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః మైకు ఇచ్చాను కదండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఎప్పుడు ఇచ్చారు? నాకు కాదండి. ఎప్పటి నుంచి అడుగుతున్నాం, దాదాపు గంట నుంచి మైకు అడుగుతున్నాం. ఇప్పుడిచ్చారు మైకు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు గలాటా చేస్తున్నారు. మాట్లాడాలని ఎవరూ అడగలేదు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : గంట నుంచి మావాళ్లు అడుగుతున్నారు. మీరు లైవ్‌లీగా ఈ సభలో ఉండాలంటే సమానావకాశాలు ఇచ్చే పరిస్థితి ఉండాలి. అవిశ్వాస తీర్మానంలో కూడా మీరు ఆ వైపు నుంచి మమ్మల్ని తిట్టించాలంటే ఇది న్యాయం కాదు. అది ఛైర్‌ను కూడా మంచిది కాదు. ఆ విషయం చెప్పడానికే నేను లేచాను. మేము చూశాము. వారు నన్ను వ్యక్తిగతంగా మాట్లాడారు. మా పార్టీ గురించి కూడా మాట్లాడారు. దేవేందర్‌గౌడ్ గారు ఏమి మాట్లాడినా మీరందరూ లేచారు. ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడారు. మీరు 30 మంది మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. అన్నీ వాళ్లు మాట్లాడిన తరువాత మాకు అవకాశం ఇస్తామని అంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఈసభను హుందాగా నడిపే ప్రవర్తన నేర్చుకోవలసిన అవసరం ఉంది. ఇది ఒక పార్టీ సభ కాదని మరొక్కసారి తెలియచేస్తున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఆ విషయం మీ సభ్యులకు చెప్పండి. హుందాగా వ్యవహరించమని మీ సభ్యులకు చెప్పండి. కేశవ్ గారూ మాట్లాడండి. మీరు వింటే కదండి మూడు సార్లు చెప్పాను, కేశవ్ గారూ మాట్లాడండని. మూడవసారికి విన్నారు. మీరు ఛైర్ నుంచి వచ్చే విషయాలు మీరు వింటే కదా. బెదిరించి మాట్లాడాలంటారా, ఏమిటి?

శ్రీ పి.కేశవ్ : మేడమ్ మీరు మా ఆవేదనను అర్థం చేసుకోవాలి. దాన్ని ఆవేశంగా మీరు చూడకూడదు. ఈరోజు చర్చ ఏమిటి? దుర్మార్గమైన, అవినీతి మయమైనటువంటి ఈ ప్రభుత్వం కొనసాగడానికి వీలు లేదని మేము అవిశ్వాసం పెడితే, అవిశ్వాసం మీద చర్చ జరుగుతున్నది, కాంగ్రెస్ పార్టీ వాళ్లు రాజశేఖర్‌రెడ్డి గారిని పొగడాలనుకుంటే పొగడవచ్చు మాకేమీ అభ్యంతరం లేదు. కానీ వ్యక్తిగత దూషణలను మీరు ఏరకంగా అనుమతిస్తున్నారు? చంద్రబాబునాయుడు గారి పేరు పెట్టి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగా ఈనాడు రాజశేఖర్‌రెడ్డి గారిని మేము ఏమన్నా అంటే ఆయనను వ్యక్తిగతంగా అనడం కాదు, ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా ఆయన తీసుకొనేటువంటి నిర్ణయాలను, మంత్రి వర్గం తీసుకొన్న నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రం ఏ రకంగా నష్టపోతున్నది, ఈ ప్రజలు ఏ రకంగా నష్టపోతున్నారు, వీళ్లు ఏ రకంగా లాభపడుతున్నారు అనే టువంటిది మేము చెబుతుంటే ఆయన మమ్మల్ని వ్యక్తిగతంగా తిట్టడమేంటమ్మా? పాటలు పాడుతున్నారు. రెండు రోజులు పోతే అసెంబ్లీలో డ్యాన్సులు చేస్తారు, ఈసభ హుందాతనం ఏమైపోవాలి? రెండు మాటలు మేము అడిగింది. వారు ప్రభుత్వాన్ని ఎన్నన్నా పొగడవచ్చు, మీరు మాకు చెబుతారు కానీ వాళ్లను కంట్రోల్ చేయలేకుండా ఉన్నారు మీరు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ ఎన్.దివాకరరావుచే సభకు అంతరాయం)

మేడమ్ ఈసభలో మాట్లాడేది ఎవరంటే కాంట్రాక్ట్‌లో లబ్ధి పొందిన వాళ్లు మా మీద ఉసిగొల్పబడినట్లుగా మాట్లాడుతున్నారు. ఇది సరియైన చర్చ కాదని నేను చెబుతున్నాను. మేడమ్, మాణిక్యవరప్రసాద్ గారు మాట్లాడుతూ ఆస్తుల గురించి మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారికి నెల్లూరులో ఉన్నాయని చెప్పారు. మీ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాలు అయింది. గత ప్రభుత్వ హయాంలో ఏదో పేపర్‌లో వచ్చిందని ఆయన

చదువుతున్నారు. చాలా తెలివిగా చదువుతున్నారు. నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వంలో ఉన్నారు. గత ప్రభుత్వంలో మీరు కమిటీ వేసుకున్నారు. ఏమీ లేవు అని తేలిన తరువాత మరలా పదే పదే చెబుతున్నారంటే మీ విశ్వసనీయత ఎంత దిగజారి పోయిందో ఆలోచించుకోమని వరప్రసాద్ గారిని కోరుతున్నాను. ఇంకో విషయం మీరు అవినీతి గురించి మేము చాలా పవిత్రులం అని చెబుతున్నారు. నిజంగా మీరు అంత పవిత్రులయితే, పాలు పోసి కడిగిన ముత్యాలయితే మేము అడిగిన ఫైల్సు సభలో పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. మైనింగ్ పాలసీ గురించి చెప్పారు. మేమేదో పాలసీ పెట్టాం దాన్నే కొనసాగిస్తున్నామని చెప్పారు. గ్లోబల్ టెండర్లు పిలవడం మేము పెట్టిన పాలసీ కానీ ఆ పాలసీ వారికి కావలసిన వాళ్లకు మార్చుకున్నారు. ఇట్లాంటి అసత్యాలు తెలపవద్దు.

ఇంకో విషయం విద్యార్థుల గురించి మాట్లాడారు. కాలేజీ లెవల్‌కు పాలిటిక్స్ పోకూడదు, అధికారంలో మనం ఉన్నాం, మనమొక అడుగు ముందుకు వేసి విద్యార్థుల భవిష్యత్తును రాజకీయాల్లోకి తీసుకు పోకూడదని ఆనాడు ఒక సదుద్దేశంతో పెట్టాం.అంటే ఈ పార్టీలన్నిటికీ కూడా వీరందరూ కూడా రాజకీయాలు ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థుల మనస్సులను కలుషితం చేస్తున్నారు. ఈ కుళ్లిపోయిన సమాజాన్ని, అవినీతిని పెకలించడానికి మనం కూడా అదే విద్యార్థుల సంఘాన్ని ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీ మాట్లాడితే దాన్ని కూడా రాజకీయం చేసే దుస్థితికి దిగజారారు. ఒకే మాట చెబుతున్నాను. తరం మారుతున్నది, తరం మారుతున్నదిలే ఆ ముసి ముసి నవ్వుల వెనుక విషం మరుగుతున్నదిలే అని మా రఘువీరారెడ్డి గారు, ఇంకా చాలా మంది ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు. వారు మమ్మల్ని తిడుతుంటే వారి ముసి ముసి నవ్వుల వెనుక ఉన్న విషాన్ని ఈరోజు ప్రజలు గమనించగలుగుతున్నారు. ప్రజా ప్రస్థానం ద్వారా ఏ విధంగా అయితే మీరు అధికారంలోకి వచ్చారో అదే విధంగా మీ ప్రభుత్వానికి మహా ప్రస్థానం పట్టే రోజులు తొందరలోనే ఉన్నాయి.

శ్రీ కె.రోశయ్య : మేడమ్ డిప్యూటీ స్పీకర్ నా రిక్వెస్ట్ ఒక్కటే. మాణిక్య వరప్రసాద్ గారికి కాంగ్రెస్ పార్టీకి కేటాయించిన సమయంలో కొంత సమయాన్ని కేటాయించారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఎందుకుండీ అట్లా రెచ్చగొట్టుకొంటారు?

శ్రీ కె.రోశయ్య : వారు రన్నింగ్ కామెంటరీ ఆపితే మర్యాదగా ఉంటుంది. మీరు సభలో మాట్లాడేటప్పుడు మేము వింటున్నాం కదా, ఎందుకండీ మాట్లాడేటప్పుడు రన్నింగ్ కామెంటరీ చేసి సభకు చెడ్డ పేరు తీసుకు వస్తారు. ఎవరు మాట్లాడుతున్నా మధ్యలో అడ్డు తగులుతుంటే ఎట్లా?

మేడమ్ నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. సభ్యులు వారికిచ్చిన సమయం లోనే మాట్లాడాలి. ఏదైనా అభ్యంతరకరమైన మాట కానీ, లేదా ప్రజాస్వామ్య విరుద్ధమైన రీతిలో శాసనసభలో చేయగూడని ప్రసంగాలు ఏమన్నా చెబితే అభ్యంతరం పెట్టవచ్చు అంతవరకే. కానీ మరలా కేశవ్ గారు లేచి దానికి రిప్లై చెప్పారు. ప్రభుత్వం మీద ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మీద చర్చ జరుగుతున్నది, అంతేకదా. మా అవినీతి గురించి ఎవరు మోషన్ ఇచ్చారు? వారి నీతి ఏమిటి? వాళ్ల గత చరిత్ర ఏమిటి చెప్పక్కర్లేదా? మా మీద మోషన్ మూవ్ చేసిన వారు ఎంత సచ్ఛీలురో, ఎంత నీతిమంతులో, ఎంత నిజాయితీపరులో, దేశాన్ని ఎంత కాలం

దోచుకున్నారో నాచురల్‌గానే చెబుతారు. కనుక ఎప్పుడైతే నో కాన్ఫిడెన్స్ మోషన్ చర్చకు వచ్చిందో మీ గురించి మేము కానీ, మా గురించి మీరు కానీ కొన్ని పరిమితులకు లోబడి మాట్లాడటానికి సిద్ధం కావాలి. మీరు ఏమి మాట్లాడినా మేం సహనంతో ఉన్నాం. కానీ తిరిగి ఒక్క మాటంటే మీరు ఓర్చుకోలేని తనంతో ఒకరికి నలుగురు లేచి మీద పడటం మంచిది కాదు. చంద్రబాబు గారూ మీరు చూడండి, మా వాళ్లు కేకలు వేస్తుంటే నేను కూర్చోమని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఎప్పుడా? అంటే మీరు అటు ఎటో చూస్తూ ఉండి ఉంటారు. నేను కూర్చుని గోల లేపండి అని చెప్పేవాణ్ణి కాదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఎవరు మాట్లాడినా కొన్ని పరిమితులకు లోబడి మర్యాదపూర్వకంగా మాట్లాడుకోవాలి. వాద, ప్రతివాదనలు కూడా నాగరికంగా ఉండాలి, దాంట్లో అనుమానం లేదు. కనుక నేను కోరేది ఒక్కటే మేము ఎవరన్నా లేచి మాట్లాడుతుంటే అడ్డగించటం వద్దు. నో కాన్ఫిడెన్సు మోషన్ మీద చర్చ జరుగుతున్నదని మీరు మరచి పోవద్దు. కొన్ని అటు, ఇటూ వస్తూంటాయి. మీరు నో కాన్ఫిడెన్సుకి సంబంధం లేనివి ఎంతో తీవ్రమైన పూర్వ చరిత్రలన్నీ తీసుకు వస్తుంటారు. నాచురల్, తీసుకు రారు, తీసుకు రాకూడదు అని మేము అనడం లేదు. తిరిగి ఒక మాట అనేటప్పుడు కూడా ఓర్పుగా కూర్చోండి.

సా. 5.10

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, No Trust Motion కు సంబంధించి పెద్దలు రోశయ్య గారు కొత్త నిర్వచనం ఇచ్చారు, No Trust Motion ఎవరైతే ఇచ్చారో వాళ్ల మీద కూడా మేము విమర్శలు చేయవచ్చని. సరే దాని మీద మీరు స్పీకర్ గారు రూలింగ్ ఇవ్వాలి. ఎందుచేతనంటే ఈ గవర్నమెంట్ 4 సంవత్సరాలలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడింది. ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని మేము No Trust Motion ఇచ్చాము. అందుచేత మాకు మాట్లాడేటువంటి హక్కు వుంది. ఇంతకుముందు జైపాల్ రెడ్డి గారు 1978 లో అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు మేము ఏవిధమైన నోటీస్ ఇవ్వవలసిన అవసరం లేదు No Trust Motion అంటే అని చాలా క్లియర్‌గా ఆ రోజున కూడా చెప్పడం జరిగింది. ఎవరైతే No Trust Motion ఇచ్చారో వాళ్లకు అన్ని రకాలుగా మాట్లాడేటువంటి హక్కు వుంటుందని ఈ రోజు కేంద్రంలో వారి ప్రభుత్వంలో వున్నటువంటి జైపాల్‌రెడ్డి గారు, ఆరోజు ఇక్కడ ప్రతిపక్ష నాయకుడిగా వున్నప్పుడు ఆయనిచ్చినటువంటి, చెప్పినటువంటి సూచనలు కూడా వున్నాయి. ఇప్పుడు రోశయ్య గారు కొత్తగా చెబుతున్నారు. ఆ రోజున స్పీకర్ గారు కూడా ఒప్పుకున్నారు. అయినప్పటికీ కూడా ఆ ఇష్యూ రెయిజ్ చేస్తే కూడా స్పీకర్ గారు కూడా రూలింగ్ ఇచ్చారు, మేం కూడా కాదనలేదు. స్పీకర్ గారు రూలింగ్ ఇంకొకటి వుంది. 320 క్రింద వీళ్లు అలిగేషన్ ఎవరి మీద పెడుతున్నారో, దానికి సంబంధించి నోటీస్ ఇవ్వాలి కదా? నోటీస్ ఇవ్వరు, ఏవిధంగానూ అలెర్ట్ చెయ్యరు. టైం వుంది కదా అని చెప్పి, వాళ్ల ఇష్టమొచ్చిన మెంబర్సుకు ఇస్తుంటారు, మాట్లాడిస్తూ వుంటారు. మరి దానికి తగ్గట్టుగా మాకు కూడా టైం ఇవ్వండి. టైం ఇస్తే వాళ్ల గతాలు చెప్పడానికి అవకాశం వుంటుంది. మాకు టైం ఇవ్వకుండా వాళ్లకి టైం ఇచ్చి, వాళ్లను నోటీస్ ఇవ్వమనకుండా, మమ్మల్ని నోటీస్ ఇవ్వమని, ఈ విధమైనటువంటి వైఖరి మంచిది కాదు. ఎందుచేతనంటే క్లియర్‌కట్‌గా నో ట్రస్ట్ మోషన్ ఇచ్చినపుడు ఇదే హౌస్‌లో 5 సార్లు ఇచ్చారు, దేశం మొత్తం మీద 25 సార్లు పైన ఇచ్చారు. ఎప్పుడిచ్చినప్పటికీ కూడా నో ట్రస్ట్ మోషన్‌లో గవర్నమెంట్‌ను ఎండగట్టే సందర్భాలున్నాయి తప్ప, తిరిగి గవర్నమెంట్ అంతా కూడా పాత ప్రభుత్వాలు, పాత కథలు చెబుతామంటే మేం కూడా చెబుతాము, మాక్కావాల్సింది కాదు. మాకు 19 గంటలు సమయం ఇచ్చారు. మేం చేసినటువంటి అలిగేషన్‌కు మీరు సమాధానం చెప్పుకోవాలిప్పుడు. మీరు సమాధానం

చెప్పండి అంటే రోశయ్య గారు అంటారు ఆ మెంబరు పేరు, ఆ పార్టీకి సంబంధించిన వాళ్లు మాట్లాడతారు, అదేవిధంగా మేం మంత్రులు సమాధానం చెబుతాము అంటారు. పార్టీకి సంబంధించిన వాళ్ల దగ్గర గవర్నమెంట్ రికార్డ్స్ ఏవిధంగా వుంటాయి. ఈ రికార్డులన్నీ వుంటాయి గాని గవర్నమెంట్‌కు సంబంధించి రికార్డులు పెట్టమంటే పెట్టరు. అదేవిధంగా మేం రికార్డ్సు అడిగితే పెట్టరు, కానీ రోశయ్య గారికి కావాల్సింది జూబ్లీహిల్స్ రికార్డు అడిగితే మాత్రం 5 నిమిషాల్లో వస్తుంది. ఎల్లంపల్లి రికార్డు మాత్రం 5 సంవత్సరాలకు కూడా రాదు. ఇదేం ద్వంద్వ వైఖరి? ఇటువంటి వైఖరి మంచిది కాదు. మేము డిమాండ్ చేసినటువంటి వాటికి, మేము అలిగేషన్ పెట్టినటువంటి వాటికి సమాధానం చెప్పండి. మేం పెట్టమన్న రికార్డ్సు, ఫైల్సు పెట్టండి, ఆ విధంగా పెట్టి , మీరు సమాధానం చెప్పకుండా పారిపోయేటువంటి పరిస్థితిలో మీరు నిర్వచనాలు చేయొద్దు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడు సభ్యులు మాట్లాడుతున్నది సమాధానం కాదు గదా . రోశయ్య గారూ...

డా. కె. రోశయ్య : మేడమ్, మామూలుగా వీరు పరిపాలనలోకి వచ్చిన తరువాత 1990 లో అక్టోబర్ 12,13 తేదీల్లో ఒక No Confidence Motion పెట్టి రెండు రోజులు చర్చించారు. 1994 మార్చిలో 30, 31తేదీల్లో రెండు రోజులు, రెండు No Confidence Motions మీద చర్చించారు. మేం కూడా ఈ రాష్ట్రంలో పొలిటికల్ పార్టీలకు చెందిన వాళ్లమే. ఏమైనప్పటికీ కూడా పెద్దలు రామకృష్ణుడు గారు స్పీకర్‌గా పనిచేసారు కాబట్టి వారికి అనుభవం ఎక్కువ వుంటుంది, నాకు అభ్యంతరం లేదు. అలాంటి రూలింగ్ జైపాల్ రెడ్డి గారు చెప్పినటువంటి మాటలు ఆధారం చేసుకుని, రూలింగ్ ఏమన్నా వుంటే అది చదివి వినిపించండి నేను మాట్లాడను. జైపాల్ రెడ్డి గారు అన్న మాటలు ఇప్పుడు గుర్తు తెచ్చుకుని కన్వీనియెంట్‌గా.. వారు అన్న మాటలు కన్వీనియెంట్‌గా గుర్తు తెచ్చుకోవడం కాదు, రూలింగ్ వుంటే చెప్పండి.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఏంటీ? No Confidence Motion మీద move చేసే వాళ్లు ఏమైనా మాట్లాడొచ్చా? దాన్ని అపోజ్ చేసే వాళ్లు మాత్రం ఏవిధమైనటువంటి మాటలు మాట్లాడకూడదా? కంపారిటివ్‌గా మీరు ఇది తప్పంటున్నారు. తప్పు కాదు, మీ కాలంలో కూడా ఇలా జరిగింది. ఇంతకంటే ఇంకొక రకంగా కూడా జరిగింది అని కంపారిటివ్‌గా మేం మాట్లాడితే అది తప్పా? ఎవరూ మాట్లాడకూడదా? వారు సమాధానం చెప్పాలా? మెంబర్స్ సమాధానం చెబుతారా? లేక మంత్రులు సమాధానం చెబుతారా? చెప్పండి రామకృష్ణుడు గారు. మెంబర్లను సమాధానం చెప్పమంటారా?

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

అదే.. అదే.. నేను ఆ మాటే చెబుతున్నాను, వారు మాట్లాడుతున్నారు, అదే సమయంలో వెనుకనుంచి మీరు నలుగురు మాట్లాడుతున్నారు. ఎందుకట్లా? నోటీస్ ఇవ్వాలన్నారు. ఎవరి మీదైనా అలిగేషన్ పెట్టినప్పుడు నోటీస్ ఇవ్వాల్సిందే నేనూ కాదనడం లేదు. ఎవరిమీదైనా అలిగేషన్ పెట్టినపుడు నోటీస్ ఇవ్వాలని అబ్జెక్ట్ చెయ్యండి. నోటీస్ ఇచ్చే మాట్లాడమని చెబుతాను, నేను వద్దనలేదు. కానీ మీరు ఇంత అసహనంగా, ఎవరినీ నోరు విప్పనీయకుండా గయ్యిన మీద పడటం మంచి పద్ధతి కాదు.

(అంతరాయం)

ఒక్కసారి నాకు... కూర్చుని ఎక్కడో చెట్టు క్రింద మెటికలు విరిచినట్లుగా వద్దండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఆ రోజున సెక్రటేరియట్‌లో 1978లో No Trust Motion పెట్టినపుడు, మేము ఇప్పుడు రెయిజ్ చేసిన ప్రశ్నే జైపాల్ రెడ్డి గారు అప్పుడు లేవనెత్తారు. ఎందుచేతనంటే No Trust Motion పెట్టినపుడు గవర్నమెంట్ మీద అలిగేషన్‌పెట్టినపుడు, నోటీస్ ఇవ్వాల్సిన అవసరం లేదనేటువంటిది వారు చాలా సుస్పష్టంగా చేసారు, చేసింది ఆ రోజు వున్న స్పీకర్ గారు ఆమోదించినట్లు కూడా లైబ్రరీ రికార్డ్సులో మాకు సమాచారం వుంది. అందుచేత అది కోట్ చేస్తూ నేను చెప్పాను. చెబితే, 320 క్రింద నోటీస్ ఇవ్వాలనే ఒక రూలింగ్ మీరిచ్చారు. ఆ రూలింగ్ మీ మీద బైండ్ కాదు, మీకు వున్న పవర్స్ వుపయోగించే మీరు ఇచ్చారు. మమ్మల్ని అడిగారు కాబట్టే మేము నోటీస్‌లు ఇచ్చాం, ముఖ్యమంత్రి గారికి మేము నోటీస్‌లు ఇచ్చాం, మేం మాట్లాడాము. ఈ రోజు నేను అనేదేమంటే మరి అదే ప్రిన్సిపుల్ మరి వాళ్లకు కూడా వర్తిస్తుంది కదా. ఏ నోటీస్ ఇవ్వకుండా, చంద్రబాబు నాయుడు గారిని, తెలుగుదేశం పార్టీ అని వాళ్లు మాట్లాడుతుంటే, నోటీస్ ఇవ్వకుండా ఎట్లా మాట్లాడతారు. నిన్నే మీరు రూలింగ్ ఇచ్చారు "will not go on record" అని మీరు చెప్పారు. మరి ఆయన చెప్పిందంతా మాట్లాడుతుంటే ఎట్లా పోతుంది రికార్డుల్లోకి.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ... దీంట్లో ambiguity ఏమీ లేదు. The matter is very clear. ఇప్పుడు మీరు అడిగింది గాని, వారు చెప్పింది గాని, personal allegations మీద నోటీస్ ఇవ్వాలనే మా ట చెప్పాను. అంతేగాక I also made it very clear. Political parties whether Telugu Desam or Congress, these are not personal parties. Public interest ఇన్‌వాల్వ్‌మెంట్ వుంది కాబట్టి they are subjected to public scrutiny. Political parties పైన ఆరోపణలు చేసేటప్పుడు especially during No Confidence Motion, it cannot be treated as a personal allegation. ఎందుకంటే when the Government is defending or they have a right to reply. There is a scope to defend. When there is a personal allegation against the Chief Minister or administration, it can be termed as part of No Confidence Motion. When there is personal allegation against the Chief Minister, then definitely it amounts to giving a notice, wherein he can seek intervention—whether it is the Chief Minister or Minister or Leader of the Opposition or for that matter any Member of the House. So, ఇది చాలా స్పష్టంగా మార్నింగ్ చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. During the course of your discussion either from this side or that side, if any Member is commenting on the performance of the Government now or the previous Government, he does not need to give any notice. But if he is commenting on the Member personally, then definitely it requires a notice to be given. The matter is very clear. మీరడిగింది అదే, నేను చెప్పేది అదే. Once again I am reiterating it for the better understanding and consumption of the House. It is already 5.15 p.m. now. నిన్న గాని, ఈ రోజు గాని- నేను మళ్లీ చెబుతున్నాను when you are speaking, ultimately it is not a No Confidence Motion against an individual. It is against the Government and when they try to defend it when they try to defend their stand also- వాళ్లు కూడా మాట్లాడే టైంలో, మీరు మాట్లడే టైంలో you are not going against an individual. If you try to go against an individual, then definitely it amounts to personal allegation.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మీరు చెప్పింది hundred per cent ఒప్పుకుంటాము. ఆ విధంగానే మేము చేస్తున్నాం. మేం మాట్లాడేటప్పుడు, మా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడేటప్పుడు పర్సనల్ అలిగేషన్ చేస్తామని మేము నోటీస్ ఇవ్వడం జరిగింది. వరప్రసాద్ గారు ఇవ్వాల్సిన నోటీస్ మాకు

అందాలి కదా. మాకు నోటీస్ అందలేదు. మీకేమన్నా నోటీస్ ఇచ్చారా? అధ్యక్షా. మీకివ్వలేదు. వర ప్రసాద్ గారు చంద్రబాబు నాయుడు గారి పేరు పెట్టి దూషిస్తుంటే రోశయ్య గారు రూల్స్ చెబుతున్నారు, ఇంటర్‌ప్రెటేషన్ చెబుతున్నారు. ఎట్లా చేస్తారు? దాని మీద మిమ్మల్ని అడుగుతున్నాను. మీరన్న రూలింగ్ ప్రకారమే నేను అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు అని పేరు పెట్టి ఆయన విమర్శిస్తున్నాడు. ఆయన ఇష్టమొచ్చినట్లు విమర్శిస్తున్నాడు. మరి నోటీస్ ఇచ్చి చేయొచ్చు కదా.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ... నేను ఇప్పుడే చెప్పాను. I will verify the record. చంద్రబాబు నాయుడు గారి గవర్నమెంట్‌పైన గాని, వారి పరిపాలనపైన గాని అంటే definitely you will have a right to reply. But if it a personal allegation, definitely he has to give a notice. If you also make an allegation of anything personal, a notice has to be given.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, రామకృష్ణుడు గారు హౌస్‌కు లాస్ట్‌లో వచ్చినారు. నేను ఇక్కడే వున్నాను. వరప్రసాద్ గారు వ్యక్తిగతమైన విమర్శ ఏమీ చేయలేదు. Please go through the record. కాబట్టి వాళ్ల పరిపాలనలో, అతను ఏవిధంగా చేసినాడు, లేకపోతే అతను చెప్పినటువంటి మాటలేమిటి అనేటువంటిది చెప్పినారు. అలిగేషన్ అనేటువంటిది చూస్తే ఇప్పుడు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ మా పేర్లు కూడా తీసారు, అది అలిగేషన్ కాదు. మేము వ్యవసాయశాఖా మంత్రిగా ఈ విధంగా చెయ్యలేకపోయినామని అన్నారు. అది వ్యక్తిగతమైనదా? మంత్రిగా నేను ప్రభుత్వం తరపు నుంచి చెప్పాల్సింది చెబుతాను. అది అట్లా కాదు. కాబట్టి, అతను వ్యక్తిగతమైన విమర్శలు ఏమీ చేయలేదు. ఆ విధంగా మేము కూడా అలిగేషన్ చేసే పరిస్థితి వస్తే, తప్పకుండా నోటీస్ ఇచ్చే చేస్తాం సార్, ఏం తొందర లేదు.
సా.5.20

MR. SPEAKER: I will verify that. I will verify the record and set it straight. Any personal allegations, if they are on record, will be expunged. We are getting a little too much into highly technical వెడుతున్నాము. You go by the spirit of the debate. Let us continue with that. At any point of time if there is anything personal, we will intervene and stop. కానీ ఒక మాటను పట్టుకొని ఇటూ, అటూ గంటలు సాగదీసే అవసరం లేదు. It is O.K. now. He will complete now.

(INTERRUPTIONS)

I will verify the record.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద్ రావు: అధ్యక్షా, నేను మాట్లాడిన ప్రతి విషయం కూడా గతంలో జరిగిన సంఘటనలు, వారి ఆత్మకథ నుండి కోట్ చేశాను. నేను మళ్లీ చెబుతున్నాను మీకు పంపిస్తాను కావాలంటే చదువుకోండి. ఆయన ఆత్మకథలో సబ్సిడీ ఇవ్వడం తప్పు, పేదలకు గృహాలు కట్టించడం తప్పు. పేజీ 119 చూడండి. ఆయన చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అనడానికి ఇది ఒక ఉదాహరణగా నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వరప్రసాద్ గారు మీరు చదివేది ఏ పుస్తకం, ఏ పేజీనో చెప్పండి.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద్ రావు :‘మనసులో మాట – నారా చంద్రబాబు నాయుడు గారు" ఇది ఆయన ఆత్మకథ. చంద్రశేఖర రెడ్డి గారి అనువాదం .

(అంతరాయం )

ఈ పుస్తకం లోని పేజీ 119 లో చంద్రబాబు నాయుడు గారు ఏం చెప్పారంటే – " ఆ విధంగా 1983 లో మొదలైన సబ్సిడీ 1999 నాటికి 14 రెట్లు పెరిగింది. సబ్సిడీ బియ్యం ఇవ్వడం పులిమీద స్వారీ లాంటిది. సబ్సిడీని ఉపసంహరించుకోవడంలో ప్రభుత్వ పాపులారిటీ దెబ్బ తింటుందని సామాన్యుల అభిప్రాయం. వాస్తవమేమిటంటే రాజకీయ ప్రయోజనాలు నష్టపోతాయి. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి కూడా 1989 లో తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో ఓడిపోయింది. కొంత ధర పెంచినప్పటికీ సబ్సిడీ కొనసాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం 1994 లో ఓడిపోయింది. రైతులకు ఉచిత విద్యుత్తు, సాగునీరు సబ్సిడీలు ఇచ్చిన ప్రభుత్వాలేవీ నిలబడలేదు. "

పేజీ 124 లో '' వెనుకబడిన వర్గాల వారికి ఇళ్లు నిర్మించే పథకం మరో ఖరీదైన సబ్సిడీ పథకం . ఈ పథకాన్ని ఉపసంహరించుకోవాలి.'' మరి ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఏం చెబుతున్నారండీ – నేను అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తును ఇస్తాను, నేనొస్తే కిలో రెండురూపాయలకు బియ్యం ఇస్తాను, నేనొస్తే అన్నీ ఫ్రీగా ఇస్తాను. అని వాగ్దానాలు చేస్తున్నారు మరి ఆయన ఆత్మకథలో ఏం చెప్పారు అని నేనడుగుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షాతిరేకం వ్యక్తమయింది)

అధ్యక్షా, నేనదేమంటే ఆయన ఏదీ వాస్తవం చెప్పడం లేదు. అధికారంలో ఉంటే ఒకటి చెపుతారు. అధికారం లేనప్పుడు మరొకటి చెపుతారు. అధికారం కోసం ఒకటి చెబుతారు. ఆయన అన్నీ అబద్ధాలు చెబుతారని నేనంటున్నాను. ఈ మాటలన్నీ సత్యదూరం . ఈ పద్ధతిని ఆయన మానుకోవాలి. ప్లెయిన్‌గా ఉండాలి.

అధ్యక్షా, ఈ విషయంలో చరిత్రలో జరిగిన ఒక సంఘటనను మీకు గుర్తు చేస్తున్నాను. బ్రిటీషు వారు మహాత్మా గాంధీగారిమీద దేశ ద్రోహం కేసు పెట్టారు. అది సెడెషన్ కేసు. అలహాబాద్ హైకోర్టులో . ఆయన వ్రాసే రచనలలో కొన్నిబ్రిటీష్ ప్రభుత్వాన్ని కూలదోయటానికి వ్రాశారు అని ఆయన మీద ఆరోపణ. అప్పుడు ఆయన కోర్టుకు వెళ్లి ఏం చెప్పారంటే ఇది మీరు దేశద్రోహంగా భావించినట్లైతే దానికి కట్టుబడి ఉన్నాను నిజాయితీ గా అన్నారు. రాజశేఖరరెడ్డి గారు చాలా సందర్భాలలో ఎంతో నిజాయితీగా ఉన్నారు. కావాలంటే మీరు రికార్డులు తియ్యండి మొన్న హౌస్ సైట్ గురించినప్పుడు కూడా నిజాయితీగా అవును నేను నిజాం వారుసుల వద్ద నుండి లీగల్‌గా కొనుక్కున్నాను. అన్నారు. అదే చంద్రబాబు నాయుడుగారు కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఏదో అడిగితే నాకు లేదు అని భయపడిపోయారు. నేను ఇరువురి కారక్టర్‌లగురించి చెబుతున్నాను. రాజశేఖరరెడ్డిగారిది మహాత్మాగాంధీగారి వారసత్వం. మీది తప్పుడు వారసత్వం .

(అధికార పార్టీ సభ్యులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు)

ఏదైనా విషయం జరిగినప్పుడు వాస్తమని ఒప్పుకోవడం, వాస్తవం కాకపోతే వాస్తవం కాదు అని ఒప్పుకోవడంముఖ్యం. రాజశేఖర రెడ్డిగారు మాట ఇస్తే దానికి కట్టుబడి ఉంటారు. అందుకనే మా నాయకుడంటే ప్రజలలో విశ్వాసం ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, చరిత్రలో మరో సంఘటన ఉంది. ఈ రోజు నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేస్తున్నారు. ఎందుకు మూవ్ చేస్తున్నారు? ఎందుకు సభా సమయాన్ని వృథా చేస్తారు? విద్యుత్ బకాయిలు రద్దు చేస్తున్నందుకా? పేదలందరికీ రెండురూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నందుకా? పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నందుకా? వేలాది కోట్లు ఖర్చు పెట్టి జలయజ్ఞం ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరణ చేస్తున్నందుకా? తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నందుకా? ప్రాణహిత లాంటి ప్రాజెక్టులు చేపట్టినందుకా నో కాన్ఫిడెన్స్ మూవ్ చేసింది.

రైతులకు పావల వడ్డీకి రుణాలు ఇస్తామంటున్నారు రాజశేఖర రెడ్డి గారు. వారికి గిట్టుబాటు ధరలు ఇస్తున్నందుకా మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టింది? ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలకు రుణాలు మాఫీ చేస్తున్నందుకా? ఉపాధి హామీ పథకం తెచ్చినందుకా? పశు క్రాంతి పథకం తెచ్చి మళ్లీ గ్రామీణ ప్రాంతాలలో పాడిపంటలను అభివృద్ధి చేసినందుకా? ఆరు లక్షల ఎకరాలు పేద వాళ్లకు భూమిని పంచినందుకా? దేనికి పెట్టారు? నేను ఇందాక చెప్పినట్లుగా రాజశేఖరరెడ్డి చరిత్రలో నిలబడతారు. అశోకుడు చెట్లు నాటించినట్లుగా రాజశేఖరరెడ్డి ఇళ్లు కట్టిస్తున్నాడు. అశోకుడు చెట్లు నాటించాడని చరిత్రలో చదువుకున్నాము. అలాగే రాజశేరరెడ్డి ఇళ్లు కట్టించారని చరిత్రలో చదవబోతున్నారు. అర్హులైన పేదలకు, అడిగిన వాళ్లకల్లా రెండువందల రూపాయల పెన్షన్లు ఇస్తున్నందుకా మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టింది? అంగన్ వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచినందుకా? అరవై వేల కోట్ల రూపాయలు రైతుల రుణాలు మాఫీ చేసినందుకా? చేనేత రంగాన్ని ఆదుకున్నందుకా? 80 శాతం మందికి రేషన్ కార్డులిచ్చినందుకా మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసింది?
సా.5.30

ఆరోగ్యశ్రీ పథకం పెట్టినందుకా మీరు నో కాన్ఫిడెన్సుమోషన్ మూవ్ చేసింది. మత్స్యకారులను ఆదుకున్నందుకా,ఐ.టి. రంగాన్ని అభివృది చేసినందుకా మీరు నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టింది. ఇందాకా దేవేందర్‌గౌడ్‌గారు అంటున్నారు ఉద్యోగాలు అన్నీ ప్రకటిస్తారు అని, ఎన్నికల కోసం ఉద్యోగాలు ఇస్తే తప్పా? నిరుద్యోగులను ఆదుకుంటే తప్పా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? ఉద్యోగాలు ఇచ్చినందుకా నో కాన్ఫిడెన్సు మూవ్ చేసింది. ఉద్యోగాలు కూడా ఇవ్వడం తప్పు అయితే మీరు విలువలు చాటడానికి నిరుద్యోగులను ఎలా ఆదుకుంటారని చెప్పి నేను ప్రశ్నిస్తున్నాను. మౌలిక సదుపాయలు కల్పించి ఖాయిలా పడ్డ పరిశ్రమలను ఆదుకున్నందుకా, ఆర్‌టిసిని ఆదుకున్నందుకా, యువజనులను ఆదుకున్నందుకా, గిరిజనుల అటవి హక్కు ఆదుకున్నందుకా మీరు నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టింది. చంద్రబాబునాయుడుగారు చాలా సందర్భాలలో చెప్పారు. దావోస్ ఎకనిమిక్ ఫోర్మ్స్‌కు వెళ్లారు. నేను సిఇఒ అని చెప్పాడు. నేను ఐ.టి. ముఖ్యమంత్రిని అన్నారు. మేము ఎప్పుడైనా ఢీల్లీ కాని ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అయ్యా మీకు చంద్రబాబునాయుడుగారు ఉన్నారని చెప్పే పరిస్థితి. దేశంలోని ప్రజలందరు చంద్రబాబునాయుడుగారు ఏమని చెబుతారని ఎదురుచూసే పరిస్థితిని క్రియేట్ చేశారు. ఆయన, ప్రపంచ బ్యాంకు విధానలవల్ల ప్రజలకు వచ్చిన నష్టాలు, రైతుల ఆత్మహత్యలు, పేద ప్రజల ఆత్మహత్యలు, పేద ప్రజల వలసలు భయంకరమైన కరువుకాటకాలతో గంజి కేంద్రాలు పెట్టే పరిస్థితి మీ కాలంలో వుంది. గంజి కేంద్రాలు లేకుండా పేద వాడు, రైతుకూలీలు, ఇతరులు సంతోషంగా ఉన్నందుకా మీరు ఈ రోజు నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టింది. చంద్రబాబునాయుడుగారు మారారని చెబుతున్నారు. మారితే నిజాయితీగా ఒప్పుకోండి. నేను ఇందాకే

చెప్పాను. గాంధీగారు తన జీవితం అంతా నిజాయితీ కోసం " Truth will always prevail " అని చెప్పారు. గాందీగారు చెప్పిన సిద్ధాంతాన్ని రాజశేఖరరెడ్డిగారు నమ్మారు. ట్రూత్ చెప్పండి, ప్రజలు ఓట్లు వేస్తారు. ప్రజలు వాళ్లకి నచ్చిన విధంగా ఓట్లు వేస్తారు. మీకు ఓట్లు వేస్తే మీరు రావచ్చు. కాని ప్రపంచ బ్యాంకు విధానాలవల్ల మారారా? మీ విధానాలు మార్చుకున్నారా, ప్రపంచ బ్యాంకు విధానాలను మీరు తుంగలో తొక్కారా? ఏమిటి విధానాలు మార్చుకున్నది. అయితే ప్రపంచ బ్యాంకు విధానాలు ఒక పుస్తకం చూపిస్తాను. ఈ సభలోవున్న ప్రతి సభ్యుడు చదవాలి ఈ పుస్తకాన్ని, ప్రపంచ బ్యాంకు విధానాల ద్వారా ఈ దేశంలో, ప్రపంచంలో ఎన్నో అనర్ధాలు జరుగుతున్నాయి. మరి ముఖ్యంగా థర్డువరల్డు కంట్రీస్‌లో ఎంతో అన్యాయం జరుగుతోంది. పేద వాడు ఎంతో దౌర్భాగ్యానికి గురౌతున్నాడు. పేద ప్రజలను ఎంత పీల్చి పిప్పి చేయబడుతుంది ప్రపంచ బ్యాంకు విధానాల ద్వారానే అని చెప్పి ఒక ఆయన వ్రాశాడు. ఆయన ఏమి పుస్తకం రాశాడు అంటే జాన్ పెర్కిన్‌సన్ ప్రపంచ బ్యాంకులో పనిచేశారు. ఆయన రాశారు ఏ పుస్తకం అంటే చంద్రబాబునాయుడుగారు చెబుతున్నట్టు నేను మారాను మారాను అని ఆయన ఇంకో భాషలో చెప్పాడు. ఒక దళారి పశ్చాత్తాపం అని చెప్పాడు. ఈ పుస్తకం చదవండి . నేను ప్రపంచ బ్యాంకులో పని చేయడం వల్ల, నేను ప్రపంచ బ్యాంకు విధానాల కోసం పని చేయడం, ప్రపంచ బ్యాంకు ఉద్యోగిగా ఈ ప్రపంచాన్ని దోచుకోవడం అనేది నేను చేసిన పాపం అని చెప్పి జాన్‌పెర్కిన్‌సన్, దళారి పశ్చాత్తాపం - the confession of the economic hipman. ఇంగ్లీష్‌లో ఈ పుస్తకం వుంది, ఈ పుస్తకం చదవండని నేను చెబుతున్నాను. మీకు నో కాన్ఫిడెన్సు మోషన్ మూవ్ చేయడానికి ఎలాంటి నైతిక హర్హత లేదు, ఎలాంటి అర్హత లేదు. ఎలాంటి ప్రజా విశ్వాసం లేదు నో కాన్ఫిడెన్సు మోషన్‌కు ఎలాంటి విలువలేదు. మీ నాయకత్యంలో మీ అందరు గుండె మీద చేయివేసి చెప్పండి, రాజశేఖరరెడ్డిగారి విధానాలు రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకొని వెళుతున్నారు. లేదా మీ సభ్యులు కూడా ఆలోచించాలని తెలియచేస్తున్నాను. తెలుగుదేశానికి ఒక ఆంధోళనకరం అంశం క్రింది లెవెల్లో వాళ్ల పార్టీలో చర్చ జరుగుతుంది. No leader trusts another leader in the party, no worker trusts the leader and the people did not trust the party. అలాంటి పరిస్థితిలో మీపార్టీవుంది. అందుకని నేను చెబుతున్నాను మీ నో కాన్ఫిడెన్సు మోషన్‌కు విలువలేదు. మీ నో కాన్ఫిడెన్సు మోషన్‌కు అర్హత లేదు, మీ నో కాన్ఫిడెన్సు మోషన్ ద్వారా ప్రజలను తప్పు దోవ పట్టించారు. మీకు కుంభకోణాలు గురించి అవినీతి గురించి మాట్లాడే అర్హత లేదని చెప్పి మరొకసారి చెబుతూ మీకు చివరికి మిగిలింది ఒకటే మీ అందరికి ఏమి గతి పడుతుంది ఈ నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టిన తరువాత అందరు కూడా జన్మమెత్తితిరా అనుభవించితిరా అని పాడుకుంటూ మీరు పోవడమే అని తెలియచేస్తూ నేను ఈ కాన్ఫిడెన్సు మోషన్‌ను, ప్రజలు, ఈ సభ తిరస్కరించాలని చెప్పి కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, వర ప్రసాదరావుగారు అంటున్నారు, మేము కూడా అదే అనుకుంటున్నాము. దాదాపు చాలా మంది ముఖ్యమంత్రులను చూశాము. ఈ ముఖ్యమంత్రిగారి సమయంలో ఈ హౌస్‌లో ఎందుకు ఉన్నామని బాధపడుతున్నాము. గాంధీగారు చాలా నిజాయితీగా చెప్పారని వరప్రసాదరావుగారు చెప్పారు. మహాత్మాగాంధీ చాలా నిజాయితీపరుడు, మహాత్మా గాంధీగారు ట్రూత్ మాట్లాడుతాడు. మనకు స్వాతంత్ర్యం రాగానే గాంధీగారు ట్రూత్ మాట్లాడాడు. ఈ కాంగ్రేస్ పార్టీవల్ల ఈ దేశం భ్రష్టుపడుతుందని చెప్పాడు. అందుచేత కాంగ్రేస్ పార్టీని వైండ్‌అప్ చేసుకోమని చెప్పాడు. కాని ఆట్రూత్ కాంగ్రేస్ పార్టీ ఎందుకు పాటించలేదు. ఎందుకు నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టారో అడిగారు, ప్రజల పేరుతోటి ప్రజా ధనాన్ని మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. దాని మీద నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టాము.

MR. SPEAKER: Why did you seek this intervention? మీరు నో కాన్ఫిడెన్సు మోషన్ ఎందుకు పెట్టారో చెప్పారు. అవసరం లేదని వాళ్లు చెప్పారు. తరువాత గవర్నమెంటు రిప్లయి వస్తుంది. Ramakrishnudu Garu! It comes under right to reply. He has not made any personal allegations against you. He is only defending the Government and you can defend your party and you have to defend your No Confidence Motion.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక్క నిముషం వరల్డు బ్యాంక్ గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిముషంలో వరల్డు బ్యాంకు గురించి ఎక్కడ అవుతుంది? మీరు ఫైనాన్సు మినిష్టర్‌గా ఉన్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, వరల్డు బ్యాంక్ పాలసీస్ మేము అవలంబిచాము అనేటటువంటి రీతిలో ఆయన విమర్శించారు. వరల్డు బ్యాంక్‌ను మొట్టమొదట అప్రోచ్ అయింది ఇప్పుడు ఉన్న ప్రధాన మంత్రి మన్‌మోహన్‌సింగ్‌గారు చేసినటువంటిది. అదే విధంగా ప్రతీ రోజు స్టేట్‌మెంట్సు వస్తున్నాయి. స్టేట్ గవర్న మెంటు వరల్డు బ్యాంకును అప్రోచ్ అవడంకాదు వరల్డు బ్యాంకుతోటి కాంటాక్టు పెట్టుకోవడమే కాదు, వరల్డు బ్యాంక్‌తో అగ్రిమెంటు అవడం కాదు. ఇప్పటికి అవుతుంది. ఇవాళ రాజశేఖరరెడ్డిగారు వాళ్లతోటి భోజనం చేశారు. ఈ రోజు చిదంబరం గారు వరల్డు బ్యాంక్ పాలసీస్ స్వయంగా చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరల్డు బ్యాంకు గురించి మమ్ములను విమర్శించి ఈ రోజు వాళ్లతో అగ్రిమెంటు పెట్టుకొని వాళ్ల దగ్గర అప్పులు తెచ్చుకుంటూ, అప్పులు ఇచ్చింది దేనికి ఉపయోగిస్తున్నారు. ఇవాళ మొత్తం డబ్బులు అన్‌ప్రొడక్టువిటి ఎక్స్‌పెండించర్‌కు ఉపయోగిస్తున్నారు. అందుచేత వీళ్లకు మమ్ములను విమర్శించే హక్కుఎక్కడ వుంది.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడుగారు ఒకటి, రెండు పాయింట్సు రిప్లయి చేయడానికి ప్రయత్నించారు. నా రిక్వెస్టుఏమంటే మీరు మాలాంటి వాళ్లకి రూల్సు చెప్పేవాళ్లు. ప్రొసీజర్సు చెప్పే వాళ్లు, జైపాల్‌రెడ్డిగారు ఎప్పుడో అన్నాడని గుర్తు పెట్టుకొని చెప్పగల్గిన వాళ్లు. ఏ రూల్సు ప్రకారంగా మీరు వారికి రిప్లయి చెబుతున్నారు. రేపు చంద్రబాబునాయడుగారి వైండింగ్‌లో రిప్లయి చెప్పడమే కాదు ఇంకా నాలుగురెట్లు రైట్ అండ్ లెఫ్టు ఆయన మమ్ములను వాయించగలడు. ఆయన్ని వాయించ గలడు. మీరు ఇప్పుడు లేచి ఇంటర్‌వీన్ అయి నెం .1, నెం .2 ఎట్లా చెబుతున్నారు, ఏ రూలు ప్రకారం గా చెబుతున్నారు.
సా.5.40

మీకు ఇచ్చిన ఇంటర్‌వెన్‌షన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం కాదు. దయచేసి ఆలోచించండి. నలుగురికి చెప్పవలసిన వాడివి.

శ్రీ వై. రామకృష్ణుడుః ఇంటర్‌వీన్ అయ్యేటటువంటి హక్కు ప్రతి ఒక్కరికి వుంటుంది. దానికి పెద్ద రూల్ అవసరం లేదు. ఎందుచేతనంటే, ప్రపంచ బ్యాంకుకు మేమే ఏదో చేశాం. కాంట్రాక్ట్ పెట్టుకున్నామంటే, మీరు కూడా పెట్టుకున్నారని, చెప్పడానికి నేను చెప్పాను. అదే విధంగా గాంధీ గారి సిద్ధాంతాల ప్రకారం

అయితే ఈ కాంగ్రెస్ పార్టీ వుండనే వుండదు. అని నేను చెప్పడం జరిగింది. తప్ప, వేరే విధంగా కాదు. ఆయన అవిశ్వాస తీర్మానం ఎందుకు ఇచ్చారని అడిగారు, కాబట్టి, నేను చెప్పాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, ఈ యొక్క అవిశ్వాస తీర్మానంపైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నేను వ్యక్తిగతంగా ఎవరి మీద కూడా ఆరోపణలు చేయడం లేదు. ముఖ్య మంత్రిగా వైయస్ రాజ శేఖర రెడ్డి గారు వున్నారు. కాబట్టి, వారిని ఉద్దేశించి, కొన్ని విషయాలు చర్చలోకి తీసుకొని వస్తున్నానని, నేను మనవి చేస్తుకుంటున్నాను. ఈ రోజు 9 సంవత్సరాల తెలుగు దేశం పాలనలో విసిగి వేసారినటు వంటి ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అధికారం కోసం అన్ని వర్గాల ప్రజలకు రకరకాల వాగ్దానాలు చేసి, అధికారములోకి వచ్చిన కాంగ్రెసు పార్టీ, తన వాగ్దానాలను తుంగలో త్రొక్కి 4 ఏళ్లలో కాంగ్రెసు పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. అన్ని రంగాలలో ఘోరంగా వైఫల్యం చెందినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం కార్మికుల గురించి, కర్షకుల గురించి, ఉద్యోగస్థుల గురించి, రైతు కులీల గురించి, ప్రధానంగా గ్రామీణ చేతి వృత్తుల గురించి, త్రోపుడు బడ్ల మీద వ్యాపారం చేసే వారి గురించి, గృహిణులు, పేద మధ్య తరగతి ప్రజల గురించి, విద్యార్థులు, వైద్యులు, పారిశ్రామిక వేత్తలు ఒకటేమిటి, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల యొక్క విశ్వాసాన్ని ఈ ప్రభుత్వం కొల్పోయింది. ఈ ప్రభుత్వం పూర్తిగా రాష్ట్రంలో జీరో గవర్నమెంట్ ఈ ప్రభుత్వం తయారు అయింది. ముఖ్య మంత్రి ఒకరే అంత తాను అయి హీరోగా వెలిగిపోతూ వుంటే, మిగిలిన క్యాబినేటు మంత్రులు ఒక్కరూ, ఇద్దరూ తప్ప, అంతా జీరోలుగా వెలుగుతున్నారు. తమ మంత్రిత్వ శాఖలో జరుగుతున్నదేమిటో కూడా సదరు మంత్రులకు తెలియడం లేదు. మరుసటి రోజు పేపరు అడ్వర్‌టైజ్‌మెంట్‌లో చూసుకోవల్సిన పరిస్థితి వచ్చింది. ఈ రోజు రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రభుత్వం తరపున ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే అది మంత్రి వర్గ సభ్యుల సమిష్టి బాధ్యతగా, సమిష్టి నిర్ణయంగా వుండాలి. కాని, ఈ రోజు రాష్ట్ర మంత్రి వర్గంలో అది వుండడం లేదు. ముఖ్య మంత్రి కార్యాలయం, ముఖ్య మంత్రి వెంట వుండే అనుచర గణంగా వున్నటువంటి కొంత మంది మంత్రులు నిర్ణయం తీసుకొని పత్రిక ప్రకటన చేస్తే, మంత్రి వర్గ సభ్యులు చూడాల్సిన పరిస్థితి వున్నదా? లేదా? అని ఈ రోజు మంత్రులు గుండె మీద చేయి వేసుకొని ఆలోచించల్సింగా నేను కోరుతున్నాను. ఈ రోజు కేటాయింపు మాటలు కోటలు దాటుతున్నాయి. రాజ శేఖర రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో ఏ రకంగా పరిపాలన చేస్తున్నదో, ఒకసారి ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. అవినీతి, బంధుప్రీతి, ఆశ్రుత పక్షపాతం, అధికార దుర్వినియోగం, అక్రమ పరిపాలన, అహంకారం, రైతుల ఆత్మహత్యలు, రాజకీయ హత్యలు, నమ్మక ద్రోహం, ప్రజా ద్రోహం, ల్యాండ్ మాఫీయా, కిడ్నాపులు సర్వత్రా విలయతాండం చేస్తున్నాయా? లేదా? చూపించాల్సిందిగా నేను కోరుతున్నాను. వైఫల్యాలు మీ ప్రభుత్వాన్ని వెక్కిరిస్తున్నాయి. ఒక ప్రక్క రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతుంటే, ఇటలీలో రోమ్ చక్రవర్తి ఫిడెల్ వాయిస్తున్నట్లు, ఈ రోజు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనే విషయాన్ని ఈ సందర్భంగా, నేను మనవి చేస్తున్నాను. ఓట్ల కోసం జనాకర్షణ పథకాలను ఎన్నికల ముందు ప్రకటిస్తూ, రాజకీయ వ్యాపారం చేసేటటువంటి దివాళ కోరు సంస్కృతి తమిళనాడు రాష్ట్రం నుంచి మన రాష్ట్రానికి అధికార పక్షం, ప్రధాన ప్రతి పక్షం దిగుమతి చేసుకోవడం దురదృష్టకరమని చెప్పి, నేను మనవి చేసుకుంటున్నాను. ఈ రోజు అందరూ ఆలోచించాల్సిన విషయం. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం, దానికి ప్రాతిపదికనే ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగించవల్సిన బాధ్యత నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నటువంటి రాజకీయ పార్టీలు ప్రక్కకు జరగడం విచారకం, కాదా? అని ఈ రోజు ఆర్థిక శాఖ మంత్రిగా వున్నటువంటి రోశయ్య గారిని నేను ప్రశ్నిస్తున్నాను. న్యాయ వ్యవస్థపైన, పత్రిక వ్యవస్థ పైన, పత్రికలపైన దౌర్జనాలు, నిర్బందాలు, దాడులు హెచ్చు

పెరుగుతున్నాయి. విలేఖరులను అక్రమ కేసులలో ఇరికించి ఈ ప్రభుత్వం జైలుపాలు చేసింది. న్యాయమూర్తులను బెదిరిస్తున్నారు. బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుకొమ్మలు అయినటువంటి పత్రికల మీద దాడులు కొనసాగిస్తున్నారు. ఇష్టా రాజ్యంగా ప్రభుత్వ అధికారులను బదలీ చేస్తున్నారు. పరిపాలనలో అనిశ్చిత నెలకొన్నది. రాజ్యాంగబద్ధమైనటువంటి కమిటీలు నిర్వీర్యమవుతున్నాయి. లోకాయుక్త ఆదేశాలు ఖాతరు చేయడం లేదు. పిఏసి రిపోర్టులను అవహేళన చేస్తూ, బుట్ట దాఖలు చేస్తున్నారు. చట్టాలు చేసే ఈ శాసన సభ హౌస్ కమిటీ నివేదికలను మీరు అమలు చేయడం లేదు. 610 జీఓ మీద హౌస్ కమిటీ, నిజాం షుగర్స్ మీద ఒక హౌస్ కమిటీ, రైతుల హత్యల మీద జయతీ ఘోష్ కమీషన్, అదే విధంగా రామ చెన్నారెడ్డి కమిషన్ నివేదిక, అవినీతి పైన రామ చంద్ర సమాల్ కమిషన్ వేశారు. బ్రిటీష్ విధానాలను మీ ప్రభుత్వం అవలింబిస్తుంది. రాయలసీమ పేరు మీద, కొస్తా పేరు మీద, ఉత్తరాంధ్ర పేరు మీద, తెలంగాణ పేరు మీద, హైదరాబాదు ప్రత్యేక పేరు మీద ఈ రోజు విభజించి పాలించే విధానం ఈ ప్రభుత్వం పాటిస్తున్నది. రాజ్యాంగ ప్రకారం, మత ప్రాతిపదిక మీద రిజర్వేషన్స్ చెల్లవని న్యాయ స్థానం తీర్పును ఇచ్చిన ఓట్ బ్యాంక్ రాజకీయలకు పాల్పడుతున్నారు. ముస్లిమ్‌లకు నాలుగు శాతం రిజరేవషన్స్ ఇప్పించడానికి, హై కోర్టు కేసు కొట్టివేసిన ప్రభుత్వం బరితెగించి నాలుగు శాతం రిజర్వేషన్స్ కల్పించి, బుజ్జగింపు రాజకీయాలకు, ఓటు బ్యాంక్ రాజకీయాలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఒక రాజకీయ ప్రయోగశాలగా మార్చింది. హాజ్ యాత్రలకు ముస్లీమ్‌లకు ప్రయాణ చార్జీల రాయితీలు ఇచ్చిన రీతిలోనే, క్రిస్టయన్స్ కూడా ఇజ్రాయిల్ జెరూసలేముకు ప్రయాణ రాయితీలు కల్పించి రూ.2 కోట్లు బడ్జెటులో కేటాయించారు. చర్చీల, మసీదుల మర్మత్తులకు రూ.5 కోట్లు కేటాయించారు. ముస్లిమ్, క్రిస్టయన్స్ సామూహిక వివాహాల కోసం రూ.5 కోట్లు బడ్జెటులో కేటాయించడం కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరాకాష్ట. హిందూవులకు అమరనాథ్ యాత్ర విషయంలో మానస్ సరోవర్ పుణ్య క్షేత్ర యాత్రలకు వెళ్లే విషయంలో అనేకమైనటువంటి రాయితీలు ఇస్తే, బాగుంటుంది ఈ ప్రభుత్వానికి హిందూవుల ఓట్లు వద్దా? ఈ ప్రభుత్వానికి ముస్లీమ్, క్రిస్టయన్స్ ఓట్లే కావాలా? ఈ రోజు చెప్పవలసిన అవసరం వుంది. మత మార్పిడులవిషయంలో సామూహిక ఆందోళన కలిగించేటటువంటి తీవ స్థాయిలో జరుగుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మత మార్పిడులను పరోక్షంగా ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నది. యూనివర్సిటీల నుంచి మొదలు పెడుతే, లంబాడీ తండాల వరకు, యస్‌యలోసీల వరకు, సామూహికంగా ఈ రోజు మత మార్పిడులు జరుగుతున్నాయి. హిందూ దేవాలయాల వద్ద అన్య మత ప్రచారాలు జరుగుతున్నవి.

సా.5.50

గ్రామాలకు గ్రామాలు, మండలాలకు మండలాలు, తండాలకు తండాలు మూకుమ్మడిగా సామూహిక మత మార్పులు జరుగుతుంటే, గిరిజన ప్రాంతాల ప్రజల పేర్లు మారుతున్నాయి. కట్టు, బొట్టు మారుతోంది. జీవన విధానం మారుతోంది. అసెంబ్లీ రూపొందించిన 1/70 యాక్ట్‌కు అర్థం లేకుండా పోయింది. గిరిజనుల సంస్కృతి దెబ్బ తింటోంది. దేవాలయ భూములను విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఇడుపులపాయలో కూడా దేవాలయ భూములను ఇటీవలే వేలం వేసిన విషయాన్ని జ్ఞాపకం చేస్తు న్నాను. రాష్ట్రంలో ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా మారడమే గాక, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ, ప్రజలకు దూరమవుతున్నది. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకులే చెపుతున్న విషయం. ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డిగారి దూకుడులు అదుపు చేయలేని నిస్సహాయ స్థితిలో, ఆ పార్టీ అధిష్టాన వర్గం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులే అంటున్నారు. జలయజ్ఞం, ఇందిరమ్మ కార్యక్రమాల ద్వారా ఓట్లు వస్తాయని భావించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ఆ భ్రమలు తొలిగాయి కాబట్టే, రుణాల రద్దు పేరుతో, కిలో రెండు రూపాయల బియ్యం పేరుతో, అనేక రకాల ఇతరత్రా

తాయిలాల పేరుతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఎన్ని జనాకర్షణ పథకాలు ప్రవేశపెట్టినా, ప్రజలు విశ్వసించరనే విషయం గత ఎన్నికలలో నిరూపణ అయిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు, పథకాలకు కేంద్ర సహాయం పొందడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఎన్‌డీఏ ప్రభుత్వం 1,000 కి.మీ స్వర్ణ చతుర్భుజి పథకం కింద రహదారులను నాలుగులేన్ల రోడ్లగా మార్చగా, ఈ ప్రభుత్వంలో కనీసం ఒక్క కిలో మీటరు రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదు. కొత్త లైన్లు, డబ్లింగ్, లైన్ల విద్యుదీకరణలలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. ఇటీవల కేంద్రం ప్రకటించిన 16 యూనివర్సిటీలలో, 14 జాతీయ సాగునీటి ప్రాజెక్టులలో రాష్ట్రానికి సంబంధించి ఒక్కటి కూడా లేకపోవడం సిగ్గుచేటు కాదా? ఈ రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులను తమిళనాడు రాష్ట్రం తరలించుకుపోతుంటే అడిగే నాథుడే లేడు. రాష్ట్రం నుండి 36 మంది కాంగ్రెస్ ఎం.పి.లను గెలిపించినా, 8 మంది కేంద్ర మంత్రులున్నా రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు సాధించడంలో ఈ ప్రభుత్వం ధారుణంగా వైఫల్యం చెందింది. అందుకే ఆ ప్రాతిపదిక మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. దానికి మీరు అర్హులా కారా ఆలోచన చేసుకోండి.

టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని తెలంగాణా రాష్ట్రం ఇస్తామని మానిఫెస్టోలో పేర్కొని, అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణా ప్రజలకు మొండి చేయి చూపించారు. కాంగ్రెస్ నాయకులు తలా ఒక మాట మాట్లాడి తెలంగాణా ప్రజలను మోసం చేయడంలో ఒకరికొకరు మించిపోయారు. ఈ రోజు 16 మంది ఎమ్.ఎల్.ఏలు, నలుగురు ఎం.పీలు రాజీనామా చేశారు. ఉప ఎన్నికలు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు కారణం కాదా అని ప్రశ్నిస్తున్నాను. దీనికి ఈ ప్రభుత్వం సంజాయిషీ ఇవ్వవలసిన అవసరం ఉంది. దీనికి కాంగ్రెస్ పార్టీయే పూర్తి బాధ్యత వహించాలి అని కోరుతున్నాను. టీఆర్ఎస్ సభ్యులు రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజలను మోసం చేసిందని అన్నారు.

(బెల్)

అధ్యక్షా, నేను మాట్లాడటం ప్రారంభించి 10 నిముషాలు కూడా కాలేదు. మీరు సభలో 30 నిమిషాల సమయమును అన్నీ పార్టీలకు ఇచ్చారు. నా దగ్గరకు వచ్చేటప్పటికి అందులో కోత ఎందుకు? అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం?

మిస్టర్ స్పీకర్ : త్వరగా ముగించండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను సబ్జెక్ట్‌లో డీవియేషన్ అయితే అడగండి. తెలంగాణా అనగానే మీరు అడ్డం పడితే ఎలా?

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డిగారూ, మీరు ఏదైనా మాట్లాడండి. I am only trying to caution you. మీకు allotted time 30 minutes. బీఏసీ లో కూడా నేను చెప్పాను. ఫ్లోర్ లీడర్స్ ఉన్న పార్టీలకు 30 నిమిషాలు, మిగతా పార్టీల సభ్యులకు 20 నిమిషాలు అని డిస్ట్రిబ్యూట్ చేశాము. మీ గురించి మళ్లీ చదువుతాను. టీడీపీకి 5 గంటలు, కాంగ్రెస్‌కు 6 గంటలు, టీఆర్ఎస్‌కు 30 నిమిషాలు కేటాయించాము.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ నేషనల్‌లెవెల్‌లో ఒక ఆల్టర్నేటివ్ పార్టీ. రేపో మాపో మేము అధికారంలోకి రాబోతున్నాము.

మిస్టర్ స్పీకర్ ః నేను దానిని డిస్ప్యూట్ చేయడంలేదు. I wish you all the best in your endeavor. ప్రస్తుతం ఉన్న పొజిషన్ బట్టి నేను చెబుతున్నాను. ఐదు నిముషాలలో ముగించండి. ప్రతీ ఒక్కరికీ ఆవేశం వస్తే ఎలా?

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం. తెలంగాణా విషయంలో కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. మెసం ముందు పుట్టి కాంగ్రెస్ పార్టీ తర్వాత పుట్టింది. ప్రజల తీర్పును వమ్ము చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య. తెలుగు భాషలో మోసానికి ఎన్ని పర్యాయపదాలున్నాయో, ప్రపంచంలోని ఎన్ని భాషలలో మోసానికి, ద్రోహానికి, దగాకు, అన్యాయాలకు, అక్రమాలకు ఎన్ని పదాలున్నాయో అన్ని పదాలు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడినా, వాడినా తక్కువే. ప్రధానంగా నేను కోరేది ఒక్కటే. ఏరు దాటి తెప్ప తగలేసిన విధంగా తెలంగాణా మాటను ప్రక్కన పెట్టి ప్రజలను మోసం, దగా చేస్తు న్నారు. ఒకరిని ఒకరు తిట్టుకుంటూ ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. నేను ఈ సందర్భంగా ఘర్షణ వైఖరిని విడనాడవలసిందిగా, మొండి వైఖరిని విడనాడవలసిందిగా తెలంగాణా ఏర్పాటుపై మీ వైఖరిని స్పష్టం చేయవలసిందిగా తమ ద్వారా కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను.

తెలంగాణా పార్టీని కాంగ్రెస్ పార్టీ అనేక రకాలుగా మోసం చేసింది. ఉద్యమాలు చేపట్టింది. బంధ్‌లు నిర్వహించింది. జై ఆంధ్ర పేరు మీద, జై తెలంగాణా పేరు మీద కాంగ్రెస్ పార్టీయే ప్రజలను రెచ్చగొట్టింది. లాఠీలు, తుపాకులు చేతబట్టి రక్తపాతం సృష్టించి ప్రజా జీవితాన్ని దిగ్బంధం చేశారు. తెలంగాణా ఎందుకు ఇవ్వరని నేను ప్రశ్నిస్తున్నాను. అనేక రకాలుగా సీట్ల ఒప్పందం చేసుకున్నారు. రాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకున్నారు. కేంద్ర మంత్రివర్గంలో టీఆర్ఎస్‌ను చేర్చుకున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో చేర్చుకున్నారు. ప్రణబ్ ముఖర్జీ కమిటీని వేశారు. ముందు మీ పార్టీ అభిప్రాయం ప్రణబ్ ముఖర్జీకి ఎందుకు ఇవ్వడం లేదు? ఇది ఏ రకమైన మోసమో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. భారతీయ జనతా పార్టీ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ తర్వాత అతి పెద్ద రాజకీయ పార్టీ. బిల్లు పెడితే మద్దతు ఇస్తామని మా పార్టీ స్పష్టంగా తెలియజేసింది. అయినా మీరు ముందుకు రావడం లేదు. ఇది మోసం కాదా అని ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు తెలంగాణా విషయంలో రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించవలసిన పరిస్థితి వస్తుంది.

ముస్లింలను తెచ్చి బీసీలలో కలపడం ఇదెక్కడి రాజకీయం? భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లుపొడిచిన ఘనత ఈ ప్రభుత్వానిది. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా మతం పేరుతో రిజర్వేషన్లు కల్పించడం ఎంతవరకు సమంజసం? హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయస్థానాల తీర్పులను కాలరాచి, న్యాయస్థానాలను ఖాతరు చేయకుండా ముస్లిం రిజర్వేషన్లు కల్పించడం ఎక్కడి న్యాయం అని అడుగుతున్నాను. ముస్లింల అభివృద్ధి 60 సంవత్సరాలుగా పట్టని మీకు ముస్లింలు వెనుకబడ్డారని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? ఇది ఓట్ల కోసం కాదా అని అడుగుతున్నాను. బి.సి. లకు చెందాల్సిన రిజర్వేషన్లను రాజ్యాంగ పరమైన హక్కులను మతం పేరిట ముస్లింలకివ్వడం, బి.సి.లకు ద్రోహం చేయడం కాదా? రిజర్వేషన్లు కావాలని అడుగుతున్న బి.సి కులాల వారిని పట్టించుకోరు. అడగని ముస్లిం మతస్థులను మాత్రం బి.సి.లలో కలుపుతూ రిజర్వేషన్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం?

ప్రభుత్వం జీహాదీ ఉగ్రవాదం పట్ల మెతక వైఖరి అవలంబిస్తుంది. ఉగ్రవాదం పట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తోంది. ఐఎస్ఐ, లష్కర్ తోయిబా, సిమీ తదితర ఉగ్రవాద సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది. క్షమాభిక్ష పేరుతో అడిషనల్ ఎస్.పి. కృష్ణప్రసాద్‌ను హతమార్చిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రవాది ముజీబ్‌ను హైకోర్టు జీవిత ఖైదీగా శిక్ష వేసిన తీవ్రవాదిని విడుదల చేయడం ఈ ప్రభుత్వ బాధ్యతారాహిత చర్యకి పరాకాష్ఠ కాదా? ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఢిల్లీ నుండి హైదరాబాదు వరకు ఉగ్రవాదులను వెనకేసుకు రావడం మీకు పరిపాటి అయింది. డీజీపీ ఆఫీసు మీద, కమీషనర్ ఆఫ్ పోలీసు ఆఫీసు మీద, పోలీస్ స్టేషన్ల మీద మతోన్మాదులు దాడి చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. మక్కామసీదు, లుంబినీపార్కు, గోకుల్ చాట్ బండార్ పేళుళ్లలో 46 మంది అమాయకులు బలి అయిపోతే ఈ రోజు వరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. అంతేకాదు, ఈ రోజు మత తీవ్రవాదాన్ని సమర్థంగా ఎదుర్కొంటున్న అధికారులను బదిలీ చేస్తున్నారు.
సా.6.00

అవార్డులు ఇవ్వవలసిన అధికారులకు షోకాజ్ నోటీసులిస్తున్నారు. మత తీవ్రవాదం ఎదుర్కోవడం కోసం పోలీసు డిపార్టుమెంట్‌లో ఆక్టోపస్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అది ఇంకా పేపర్ మీదనే ఉంది. ఈ రోజు మోకా వంటి ప్రత్యేక చట్టాన్ని తీసుకుని వస్తామన్నారు. అది కూడా ఈనాటికీ అతీ గతీ లేదు. అమాయక ప్రజల్ని తీవ్రవాద ముఠాలు అమానుషంగా బాంబులు పెట్టి చంపి పది నెలలు కావొస్తున్నా దర్యాప్తులో ఎటువంటి పురోగతి లేదు. ఇది మీ బుజ్జగింపు రాజకీయాలకు పరాకాష్ట. ఈ రోజు పాకిస్థాన్ తీవ్రవాద కార్యకలాపాలకు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారింది. ఈ రోజు అధ్యక్షా, అన్నింటి కంటే ప్రధానమైనది అవినీతి. అన్నింటా అవినీతి అదే కాంగ్రెస్ రీతి. ఈ రోజు సాగునీటి ప్రాజెక్టులు, భూముల వ్యవహారాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు, , పోస్టింగులు ఒకటేమిటి అనేక కార్యక్రమాల్లో ఈ రోజు అవినీతి పెరిగిపోయింది. కోటి ఎకరాలకు నీరు దేవుడెరుగు, కాంగ్రెస్ నాయకులు మాత్రం కోట్లు దండుకుంటున్నారు. పనుల సంగతేమో కాని, అంచనాలు మాత్రం హనుమంతుని తోకలా పెరుగుతూనే ఉన్నాయి. నిపుణుల కమిటీ 21 వేల కోట్లకి అంచనా వ్యయం పెంచింది. అవినీతిలో కొత్త రకమైన విధానాన్ని ఈ ప్రభుత్వం పాటిస్తున్నది. ఢిల్లీకి కప్పమెంత కట్టాలి, ఎవరి వాటాలెంతనో లెక్కలేసి ప్రాజక్టు అంచనాలను పెంచి, ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బులు మళ్లించుకునే కొత్త విధానానికి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తడిగుడ్డతో గొంతుకోసే విధానాన్ని ఈ ప్రభుత్వం అవలంబిస్తోంది. ఈ రోజు సెక్రటేరియేట్‌లో ఏ బ్లాక్‌కు ఎంత, జూబ్లీ హిల్స్‌కు ఎంత, బంజారాహిల్స్‌కు ఎంత, ఢిల్లీకి ఎంత, గల్లీ కెంత ఎవరికి ఏంత కావాలో ఈ ప్రభుత్వ లెక్క కట్టుకుని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎస్టిమేట్లను పెంచుకుని, ఎవరి వాటా వారు తీసుకుంటున్నారు. అవినీతిలో నూతన విధానాన్ని ఈ రాష్ట్రంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ప్రవేశపెట్టారు. అవినీతిలో కొత్త టెక్నాలజీ, అవినీతిపై new policy, అవినీతిలో new method ను ఈ ప్రభుత్వం పాటిస్తున్నది. ప్రాజక్టులు పూర్తవుతున్నాయా లేదా అని మాత్రం చూడటం లేదు.

అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు ప్రాజక్టుల గురించి -- నిన్నొక కల, నేడొక నిజం అదే జల యజ్ఞం, అని. కాని, నిన్నొక భ్రమ నేడొక దోపిడి అదే ధన యజ్ఞం. ఇదే సమగ్ర జల యజ్ఞ విధానం.

అధ్యక్షా, ఈనాడు ఈ పార్టీ ఆ పార్టీ అని కాకుండా అన్ని పార్టీలు పత్రికల గురించి నిన్నటి నుండి మాట్లాడుతున్నారు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. అక్కడ కిరణ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడారు.

ఇందాక వరప్రసాదరావుగారు మాట్లాడారు. వాళ్ల అభిప్రాయాలతో నేను ఏకీభవించడం లేదు. ఈనాడు దినపత్రిక తెలుగుదేశం పార్టీ పత్రిక కాదు. సాక్షి పత్రిక కూడా కాంగ్రెస్ పత్రిక అని నేను అనుకోవడం లేదు. అలా అని రాజశేఖర్‌రెడ్డిగారు కూడా చెప్పాలి. అది కాంగ్రెస్ పత్రిక కాదని ఆ పత్రిక ఆవిష్కరణ సభలో దాని ఛైర్మన్ చెప్పారు. మా పత్రిక ప్రజల పక్షాన ఉంటుందని చెప్పారు. కాబట్టి ఈనాడు దినపత్రిక మీద, సాక్షి పత్రిక మీద ఒకరినొకరు పదే పదే విమర్శించుకోవడం ఎంత వరకు సమంజసం అని నేను ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు గత నాలుగు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీనుద్దేశించి మీ పత్రిక మీ పత్రిక, ఆ రెండు పేపర్లు అని విమర్శించడం ఎంత పొరపాటో, ఈరోజు సాక్షి పేపరు మీద కూడా ఎవరైన విమర్శ చేస్తే అది కూడా అంతే పొరపాటని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నాకు తెలిసినంత వరకు ఈనాడు పత్రికతో తెలుగుదేశం పార్టీకి సంబంధం లేదు. ఆంధ్రజ్యోతి పత్రికతో తెలుగుదేశానికి సంబంధం లేదు. ఈనాడు పత్రిక తెలుగుదేశం పార్టీది అయితే, వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు పాదయాత్ర చేసినపుడు, పతాక శీర్షికల్లో తెలుగుదేశం పత్రిక ఎందుకు ప్రచారం ఇస్తుంది అధ్యక్షా? ఇది చెప్పవలసిన అవసరం ఉంది. మీకు ప్రచారం ఇచ్చినప్పుడేమో అది జనం పత్రిక, మీకు వ్యతిరేకంగా వ్రాస్తేనేమో, తెలుగుదేశం పత్రికానా? దీని గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈరోజు తెలుగుదేశం పార్టీ పత్రిక మా గురించి ప్రచారం చేయడం ఏమిటని ఆ రోజున మీరు ఎందుకు అనలేదు? రామోజీరావుగారు మొదటి నుండి కూడా కాంగ్రెస్ వ్యతిరేక వాది. ప్రజల పక్షాన, ప్రజల తరఫున నిలబడిన వ్యక్తి. ప్రభుత్వాలు కాంగ్రెస్ కాని, టి.డి.పి. కాని పొరపాట్లు చేస్తే, వాటిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టిన వ్యక్తి రామోజీరావుగారు. ప్రభుత్వ అవకతవకలను, అన్యాయాలను, అక్రమాలను, అధికార దుర్వినియోగాలను ఎండగట్టడం రామోజీరావుగారు చేశారు. ఈ విషయం ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా అధ్యక్షా, సాక్షి దినపత్రిక ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తే నేను కూడా వెళ్లాను. వై.ఎస్. జగన్‌గారికి గాంధీభవన్ నుండి నిధులేమి రాలేదు. అది తెలుగుదేశం పార్టీ వాళ్లు గుర్తు పెట్టుకోవాలి. అనేక మంది పెద్ద వాళ్లు ఆ పత్రికలో పెట్టుబడులు పెట్టారు. కాబట్టి నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను ఆ పత్రిక రాజకీయాలకు అతీతంగా కొనసాగాలని, కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను. వై.ఎస్. జగన్‌గారుగాను కూడా నాది కాంగ్రెస్ పార్టీ కాదని భావిస్తాడనే విశ్వాసం నాకు ఉంది. అదే దిశలో సాక్షి పత్రిక ఉంటుందని భావిస్తున్నాను. అదే విధంగా ఈనాడు, ఆంధ్ర జ్యోతి దినపత్రికలు , సాక్షి పత్రికల గురించి ఒకరినొకరు విమర్శించుకోవడం ఏ రకమైన ఆరోగ్యకరమైన పరిణామం కాదు. పత్రికలు ప్రజాస్వామ్యానికి ఊపిరి. ప్రభుత్వాలు చేసే పొరపాట్లు, ప్రభుత్వాలు చేసే అక్రమాలను ప్రజలకు తెలియచేసే సంధానకర్తలు. పాలకపక్షం ఏ తప్పు చేసినా రాజకీయ పార్టీల కంటే ముందు పత్రికలు మన రాష్ట్రంలో నిలబడ్డాయి. ఆంధ్రజ్యోతి, వార్త, ఈనాడు, ఆంధ్ర భూమి అనేక పత్రికలు ఆ విషయంలో నిలబడ్డాయి. నిలబడతాయి. కాబట్టి దయచేసి మీ అందర్నీ కోరేది ఒక్కటే పత్రికల మీద దాడులు ఆపాలి, పత్రికా స్వేచ్ఛ ఇవ్వాలి.......

మిస్టర్ స్పీకర్ : ఎస్......కిషన్‌రెడ్డిగారూ రెండు నిమిషాల్లో పూర్తి చేయాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇందాకే వరప్రసాదరావుగారు ముఖ్యమంత్రిగారి గురించి చెప్పారు. ఏ విధంగా అశోకుడు చెట్లను నాటించాడో ముఖ్యమంత్రిగారు అదే విధంగా ఇళ్లను కట్టించి ఇస్తున్నారని చెప్పారు. కాని ఈ ముఖ్యమంత్రిగారు ఈనాడు, ఈటివి కార్యాలయాల్లోని చెట్లను పీకేశారు. వాజ్‌పేయిగారు రోడ్లు వేస్తే, రోడ్లు పగులగొట్టారు. కాబట్టి వరప్రసాదరావుగారు చెప్పింది తప్పు అని చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆ ....కిషన్‌రెడ్డిగారూ దయచేసి పూర్తి చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వ కార్యక్రమాల్లో పూర్తిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఈ రోజు ప్రభుత్వ కార్యాక్రమాల నిర్వహణకు ఇందిరమ్మ కమిటీలు గాని, ఏయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి కాని అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ఏ ప్రాతిపదిక మీద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మీద సోనియా గాంధీగారిని ఈ రోజు అధికార కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది? రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వీరప్ప మొయిలీ ఏ ప్రాతిపదిక మీద వేదిక మీద కూర్చొన్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య ఉన్న లక్ష్మణ రేఖను ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది. రాజీవ్‌గాంధీగారి పేరు మీద ఎన్ని కార్యక్రమాలు ప్రారంభించారో మీకు

(ఈ దశలో ఎం.ఐ.ఎం.సభ్యులు తమకు అవకాశం ఇవ్వవలసిందిగా అంతరాయం కల్గించసాగారు)
ఏమైనా గుర్తుందా?

శ్రీ కె. రోశయ్య : సోనియా గాంధీగారు ఏ హోదాలో ఆ ఫంక్షన్‌కు అటెండ్ అయ్యారని అంటున్నారు. ప్రధానంగా ఆమె ఇక్కడ లేదు. అది కాదు. ఆమె జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాబట్టి ఆమె గురించి మీరు మాట్లాడవచ్చు. మీరు గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే, ఢిల్లీలో ఉన్న గవర్నమెంట్ యు.పి.ఏ. గవర్నమెంట్. ఏ కూటమి గవర్నమెంట్‌కు అయితే ఆమె అధ్యక్షురాలుగా ఉన్నారో, దానికి తగినటువంటి హోదా ఆమెకు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే కాదు it is public and private partnership. కాబట్టి GMR Company మరియు ప్రభుత్వం పిలవడం ఉచితమనుకున్నారు. ప్రధానంగా పిలిచింది GMR Company వాళ్లు. కనుక, ఆవిడను ఎలా పిలిచారు ఏమిటి అనేది ఇక్కడ చర్చనీయాంశం కానే కాదు. మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద మిగిలినవన్నీ మాట్లాడండి. నో కాన్ఫిడెన్స్ మోషన్‌తో సంబంధం లేని కొన్ని మాటలు చెప్పారు. Failure, Failure అని చెప్పారు. Very good. అంతేకాని, సంబంధం లేని విషయాల్ని దయచేసి తీసుకుని రావద్దు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, ఈ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తున్నది అని చెప్పడానికి అది చెప్పాను. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రారంభానికి సోనియా గాంధీగారిని ఏ విధంగా మీరు పిలిచారు? అధ్యక్షా, యు.పి.ఏ. ఛైర్ పర్సన్ అనేది పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం. ప్రభుత్వ బాధ్యతలు చేపట్టేందుకు ఆమె ప్రమాణ స్వీకారం చేయలేదు. ఈ విషయాన్ని రోశయ్యగారు తెలుసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈనాడు ప్రభుత్వానికి, పార్టీలకు మధ్య ఉన్న లక్ష్మణ రేఖను కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో పూర్తిగా గాలికి వదిలేసింది.
సా . 6 . 10

రాజీవ్‌గాంధీ పేరుమీద ఎన్ని ప్రభుత్వ పథకాలు ప్రకటించారో రోశయ్యగారికి తెలుసు . రాజశేఖర రెడ్డిగారు చెబుతారు . ఈ మంత్రివర్గం చెబుతారు . ఒక వ్యక్తిపేరుమీద ఇన్ని పథకాలు ప్రవేశపెట్టిన ఘనత , ఈ రకంగా ప్రవేశపెట్టి గిన్నిస్‌బుక్‌లో పెట్టే అర్హత ఆయనకు రాజశేఖర రెడ్డిగారు సంపాదించారు . రాజశేఖర రెడ్డిగారు రాజీవ్‌గాంధీ పేరుమీద ఇన్ని పథకాలు ప్రకటించి,

అందులో వైఫల్యం చెందిన పథకాలు, చేయని పథకాలు , పనికిరాని పథకాలు అనేకం ఆయన పేరున పెద్దఎత్తున పథకాలు పెట్టారు . రాజీవ్‌గాంధీగారు ప్రవేశపెట్టిన 73/74 రాజ్యాంగ సవరణ మాత్రం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది . పేరుకుమాత్రం రాజీవ్‌జపం . రాజీవ్‌గాంధీ విధానాలతో ఈ ప్రభుత్వం పనిచేయడంలేదు . రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో ఈ ప్రభుత్వం పనిచేయడంలేదు . ఇంతకంటే ఉదాహరణ అవసరం లేదని తెలియజేస్తున్నాను .

అధ్యక్షా, కాంగ్రెస్‌ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని భూముల విషయంలో గానీ, స్పెషల్ ఎకనామిక్ జోన్స్ విషయంలో గానీ వైఎస్ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ లిమిటెడ్‌గా ఈ ప్రభుత్వం మార్చివేసింది . 71 ఎస్‌ఇజడ్‌ల కోసం 29 వేల ఎకరాల భూమిని బలవంతంగా రైతుల నుండి లాక్కుని వేలాదిమంది రైతులను రైతుకూలీలుగా , నిర్వాసితులుగా చేసి, ఆ భూములను పెద్ద పెద్ద కంపెనీలకు , మీ మద్దతుదారులకు, ధారాదత్తం చేయడం ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం కాక మరేమిటి అని అడుగుతున్నాను . రియల్ ఎస్టేట్‌కు భూమిని సమకూర్చే బ్రోకర్‌గా ఈ ప్రభుత్వం మారిపోయిందని తెలియజేస్తున్నాను . పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలకు, పరిశ్రమలకు , పెద్ద పెద్ద సెజ్‌లకు డబ్బులు ఉన్న బడా వ్యాపారస్తులకు పేదలభూములు, దళితుల భూములు, బలహీనవర్గాల భూములు, ఇండ్లు, గ్రామాలు, గిరిజన గ్రామాలు కూడా నేలమట్టం చేసి ధారాదత్తం చేయడం ఎంతవరకు న్యాయమో, ఇది సంక్షేమరాజ్యమా, ఈ ప్రభుత్వం చెప్పాల్సి ఉంది . ఈ ప్రభుత్వం మీద ఎందుకు అవిశ్వాసం ప్రకటించకూడదో నేను అడుగుతున్నాను . బహుళ జాతి కంపెనీలకు, విదేశీ కంపెనీలకు, స్టార్ హోటల్స్‌కు ...........

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కన్‌క్లూడ్ చేయండి . I am not taking your time. రెండు నిముషాలలో పూర్తిచేయండి . మీరు చివరిపేజికి వచ్చేయండి . మీరు అడిగిన టైమ్ ఐపోయింది .

శ్రీ జి . కిషన్ రెడ్డి ః ఇంకా అరగంట కాలేదు . మీరు చెప్పారు . ఈ రోజు పెద్ద పెద్ద కంపెనీలకు భూమిని సమకూర్చే విధానం అన్యాయం . బలవంతపు భూసేకరణను అడ్డుకున్న రైతులు, పేదలు, దళితులపైన అక్రమకేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారు . ఈ రోజు తాతలు, తండ్రులు, ఒక్క ముఖ్యమంత్రిగారిమీద అవిశ్వాస తీర్మానం పెడితేనే మనం ఇంత బాధపడుతున్నాము . తాతలు, తండ్రులు సంపాదించిన భూములు, వాళ్ల వూరు, వాళ్ల గాలి, వాళ్ల చెట్లు చేమలు వదిలేసి గ్రామాలనుండి పొమ్మని అంటే రైతులు, రైతుకూలీలు ఎంత బాధపడతారో ఆలోచించండి . అయిదు సంవత్సరాల కోసం వచ్చిన ముఖ్యమంత్రి పదవి, మంత్రి పదవి, ఎంఎల్‌ఏ పదవి వదిలేసి పొమ్మంటే ఇంత బాధపడిపోయి, నిన్నటి నుండి ఇంత గొడవ చేస్తున్నామే, రైతులు, వాళ్ల భూమి, ఇండ్లు వదిలేసి పోవాలంటూ, పేపరుమీద ఆదేశాలు పాస్‌చేస్తే అమాయకులైన గ్రామీణప్రజలు , పేదప్రజలు, ఎంత బాధపడతారో ఈ ప్రభుత్వం సాయంత్రం , రాత్రి నిద్రపోయిన తరువాత రాజశేఖర రెడ్డిగారు ఆలోచన చేసి, మంచి ఆలోచన రావాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను . రైతు పెట్టే కన్నీరు ఈ ప్రభుత్వానికి శాపంగా మారుతుంది . ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ముందుకు సాగదు, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు . రైతుల ఆత్మహత్యలు ఆగలేదు . రైతులు వారి పంట గిట్టుబాటు ధరల కోసం ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి . అనేకరకాలుగా చెప్పారు . అధిధరల సమస్య ఆ రకంగానే ఉంది . భూముల ధరలుగానీ, కిరోసిన్‌గానీ, పెట్రోలుగానీ ఈ ప్రభుత్వం

వచ్చిన తరువాత ఏడుసార్లు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచారు . గృహనిర్మాణం ప్రభుత్వం మరి పేదవాడుగానీ, కార్మికుడు, ఉద్యోగస్థుడుగానీ కలలో కూడా స్వంతఇల్లు వూహించుకోలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చింది . సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది .

MR.SPEAKER: You have made your point now.

శ్రీ జి . కిషన్ రెడ్డి : గ్రామీణ చేతివృత్తులు అన్యాయానికి గురౌతున్నాయి . ఒక్కటే చెప్పి ముగిస్తాను . ఈ ముఖ్యమంత్రిగారు శాచ్యురేషన్ గురించి చెబుతారు . వారు చెప్పే శాచ్యురేషన్ కాదు . ఆ విషయం నేను చెప్పగలుగుతాను . అవినీతిలో శాచ్యురేషన్, ప్రభుత్వభూములు తెగనమ్మడంలో శాచ్యురేషన్, పేదలభూములు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంలో శాచ్యురేషన్, మైనారిటీలను బుజ్జగించండంలో శాచ్యురేషన్, ల్యాండ్‌మాఫియాను పెంచి పోషించడంలో శాచ్యురేషన్, ప్రజాధనాన్ని వెచ్చించి పబ్లిసిటీ చేసుకోవడంలో శాచ్యురేషన్, ఎదురుదాడిలో శాచ్యురేషన్, పత్రికాదాడిలో శాచ్యురేషన్, అధికార దుర్వినియోగంలో శాచ్యురేషన్, న్యాయస్థానాలను బెదిరించడంలో శాచ్యురేషన్, విపక్షాలను భయపెట్టడంలో శాచ్యురేషన్, రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలలో శాచ్యురేషన్ అమ్మాయిల కిడ్నాప్, హత్యలలో శాచ్యురేషన్, బాంబుదాడులలో ఎక్కువమంది చనిపోవడంలో ఈ ప్రభుత్వం శాచ్యురేషన్, ఈ ప్రభుత్వం ............

మిస్టర్ స్పీకర్ : మీ టైం కూడా శాచ్యురేట్ ఐపోయింది . That is enough. నేను చాలా స్పెసిఫిక్‌గా మొదటే చెప్పాను . ప్లీజ్ ........ కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ జి . కిషన్ రెడ్డి : ఈ ప్రభుత్వం అన్నిరంగాలలో కూడా వైఫల్యం చెందింది . అవినీతి, అహంకారం, అధికార దుర్వినియోగం, అస్థవ్యస్థ పరిపాలన ఈ ప్రభుత్వానికి పరిపాటయింది కాబట్టి బిజెపి తరఫున ఈ ప్రభుత్వం అధికారంలో ఉండే నైతికహక్కు ఈ మంత్రిమండలి కోల్పోయింది కాబట్టి వెంటనే రాజశేఖర రెడ్డిగారి మంత్రిమండలి రాజీనామా చేయాల్సిందిగా, ఈ ప్రభుత్వంపైన సభావిశ్వాసం లేదు కాబట్టి రాజీనామా చేసి, చేసిన పొరబాట్లకు ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిజెపి తరఫున మేము డిమాండ్ చేస్తూ, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి ప్రజలపక్షాన మేము మద్దతు ఇస్తున్నాము .

మిస్టర్ స్పీకర్ : చెప్పలేదా ? If you have not mentioned, O.K.. That is fine.

శ్రీ జి . కిషన్ రెడ్డి : చెప్పలేదు . ముస్లింల గురించి ఒక మాట చెప్పాలి .

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! ابھی معزز رکن کی جانب سے مسلمانوں کے تعلق سے کہا گیا کہ مسلمانوں کو تحفظات دینا مناسب نہیں ہے۔ جو جماعت مسلم دشمنی کی بنیادوں پر قائم ہوئی، ہندوستان کے عوام شاہد ہیں کہ اگر مسلمانوں کی دشمن کوئی جماعت ہے تو وہ سنگھ پریوار اور بھارتیہ جنتا پارٹی ہیں جو ہمیشہ مسلمانوں کی ترقی کے مخالف رہے۔ آج ایوان میں مسلمانوں کو دیئے گئے تحفظات کی مخالفت کرنا خود اس بات کی دلیل ہے کہ ان کی بنیاد مسلم دشمنی پر ہے، اور آج ان کی تائید میں جو میز تھپتھپا رہیں ہیں تلگودیشم کی طرف سے، آج بھی ان کا گھٹ بندھن ویسا ہی ہے جیسا کہ این ڈی اے کی گورنمنٹ میں ان کی سپورٹ تھی۔ بہت افسوس کی بات ہے مسلمانوں کے قاتلوں کی جماعت کی مدد کرنے کا آج بھی وہ وہی پالیسی کو اپنائے ہوئے ہیں۔ جو لوگ قتل و غارت گری کر کے گجرات میں ہزاروں مسلمانوں کو تباہ کیے، آج بھی تلگودیشم کی جانب سے اس جماعت کی تائید کی جارہی ہے۔

جناب جی کشن ریڈی: میں نے مسلمانوں کے خلاف ایک لفظ بھی نہیں کہا۔ میں نے صرف یہی سوال کیا کہ گذشتہ ساٹھ سالوں سے کانگریس پارٹی نے مسلمانوں کے ساتھ کیا کیا؟ آج مسلمانوں میں جو غریبی ہے، جو پچھڑا پن ہے، وہ کانگریس کے ساٹھ سالہ اقتدار کی وجہ سے ہے۔

సా. 6.20

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : సర్, నాకు తెలిసిన ఒక సబ్జెక్ట్ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానం మీద భారతీయ జనతా పార్టీ సభ్యులు సంతకాలు పెట్టలేదని నా అభిప్రాయం . ఏమైనా తేడాలుంటే కరెక్ట్ చేయండి. దానిని వారు సమర్థించారు. 1998కి ముందు వారు చెట్టాపట్టాలు వేసుకుని తిరిగారు. అంతకు ముందు భారతీయ జనతా పార్టీ వారు ఛార్జ్ షీట్ వేసారు. ఆ తరువాత చెట్టా పట్టాలు వేసుకుని తిరిగారు. మళ్లీ 1999 ఎన్నికలలోనూ, ఆ తరువాతా కలుసుకున్నారు. తరువాత విడిపోయారు. తరువాత మళ్లీ వాళ్లు కలుసుకున్నారని అనుకోవాలా ? ఎందుకంటే కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూంటే వారు బల్లలు బాగా చరిచారు. తెలుగుదేశం, బిజెపి మళ్లీ కలిసిన అభిప్రాయం మాకు కలుగుతోంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మేము ప్రవేశపెట్టిన ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' పైన కిషన్ రెడ్డి గారు మాట్లాడారు. ఎందుకంటే అది గవర్నమెంట్‌కు వ్యతిరేకంగా ఇచ్చింది. దానికి అన్ని రాజకీయ పార్టీలూ, ఆయా పార్టీల పాలసీలకు అనుగుణంగా సపోర్ట్ చేస్తూ వుంటారు. సిపిఎం సపోర్ట్ చేస్తోంది. సహజంగానే ఏ సభ్యుడైనా ప్రభుత్వం చేసిన తప్పిదాలను గురించి మాట్లాడినపుడు మెచ్చుకునే వారు మెచ్చుకుంటారు, వ్యతిరేకించే వారు వ్యతిరేకిస్తారు. మేము అదే మాట్లాడుకుంటున్నాము. కిషన్ రెడ్డి సాట్యురేషన్ పాయింట్ గురించి బాగా డిఫెండ్ చేసారు, ఏ ఏ ఏరియాలలో సాట్యురేషన్‌కు వెళ్లారో చెప్పారని అనుకుంటున్నాము.

రఘువీరారెడ్డి గారికి ఏమి అర్థమైందో, ఎంఐఎం సభ్యులకు ఏమర్థమైందో తెలియదు కాని, ఏదో రకంగా భారతీయ జనతా పార్టీకి మేము సపోర్ట్ చేస్తున్నట్లుగా, ఆ రకంగా మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి

లేదు. ఈ దేశంలో ఏ పార్టీకైనా నైతిక హక్కుంది కాని మీకు హక్కు లేదని చెబుతున్నాను. నేను ఇంతకు ముందు మాట్లాడినపుడు కూడా చెప్పాను, మూడు కండువాలు వేసుకున్నారు. మీ డి. శ్రీనివాస్ గారు వస్తూనే కండువాలు వెతుక్కుంటూ తిరుగుతున్నారు. ఏ కండువా వేస్తారు, ఎవరు వేస్తారు, బయట వారు వేస్తారా, మళ్లీ ఒకసారి మాకు అధికారం ఇవ్వండని అడగడం, కండువా వేసుకోవడం, ఓట్లు వేయించుకోవడం, మోసం చేయడం . మోసంలో పుట్టి మోసంలో పెరిగిన వారికి మీకు ఎక్కడ హక్కుందండీ మా గురించి మాట్లాడడానికి ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : దేవేందర్ గౌడ్ గారు ఇంతకు ముందు చాలా ప్రశాంతంగా మాట్లాడేవారు. ఈ మధ్య ప్రతి దానికీ చాలా ఆవేశపడుతున్నారు. ఆయనకున్న ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కాలేదు. వారిని ఆ విధంగా చూసినపుడు మళ్లీ కలుసుకుంటున్నారని సిగ్నల్స్ వస్తున్నాయి. లేకపోతే లేదని చెప్పండి. అధ్యక్షా, ఆయన కాదని అనడం లేదు. ఎంతో తెలివిగా మళ్లీ కాంగ్రెస్ అంటున్నారు. సరే, వారు కలిసినా మాకు అభ్యంతరం లేదు. మీ లీడర్ ఇదే హౌజ్‌లో మాట్లాడుతూ నా శరీరంలో 30 శాతం కాంగ్రెస్ రక్తం వుందని అన్నారు. జస్ట్ 4, 5 సంవత్సరాల క్రిందట. కాంగ్రెస్ పార్టీ భిక్ష పెడితే ఎంఎల్ఏ అయ్యారు, తరువాత మంత్రి అయ్యారు, ఆ తరువాత ఎన్‌టిఆర్ అల్లుడయ్యారు, ముఖ్యమంత్రి అయ్యారు, తరువాత ప్రతిపక్ష నాయకులయ్యారు. దానికేమంటారు మీరు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని మీరు తూలనాడుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మీ పార్టీలో ఎంతమంది టిడిపి వారు వున్నారు ? ఎంతమంది ఈ రోజు మీ పార్టీలో ఎంఎల్ఏలుగా వున్నారో చూడండి. అవుట్‌సైడ్ కాదు. ఆ విధంగా మీ క్యాబినెట్‌లో కూడా వున్నారు. మీ క్యాబినెట్‌లో జానారెడ్డి గారితో సహా టిడిపి తయారు చేసిన లీడర్లు చాలా మంది వున్నారు. ఆ విధంగా చెప్పదలచుకుంటే చాలా పెద్ద లిస్ట్ అవుతుంది. మీ దగ్గర పెట్టుకుని మమ్మల్ని అంటే ఎట్లా ? మీ ముఖ్యమంత్రి గారు రెడ్డి కాంగ్రెస్ నుంచి గెలిచారు కదా. అందుకే, ఆ పేరు నిలబెట్టడానికే సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ తరువాత వచ్చి ఇక్కడ చేరిపోయారు కదా. ఈ రకంగా లెక్కలు చూసుకుంటూ పోతే చాలా వున్నాయి. ఈ రోజు మనం ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' మీద మాట్లాడుకుంటున్నాము. కొన్ని విషయాలు బయటకు తెచ్చాము. ఆ విషయాల మీద మాట్లాడండి, వాటికి జవాబు చెప్పే ప్రయత్నాలు చేయండి కాని, ఎవరితో ఎవరు కలుస్తున్నారనేది అందరికీ తెలుసు.

మీరు ఒకసారి మునిసిపల్ ఎలక్షన్లు చూడండి. బిజెపి వారు మాకు సపోర్ట్ చేస్తే కనీసం 10, 15 మునిసిపాలిటీలలో గెలిచేవారం . కాని మేము కామ్‌గా వున్నాం . వారు మాకు సపోర్ట్ చేస్తామన్నా, పాలసీ మేటర్ క్రింద డిఫర్ అయ్యాం కాబట్టి ఆ తరువాత కలవదలచుకోలేదు. ఈ ఎలక్షన్స్ అయిన తరువాత కూడా , వన్ రీజన్ ఈజ్ కామారెడ్డి. బిజెపి మాకు అన్‌కండిషనల్ సపోర్టు చేస్తామని చెప్పినా కూడా మేము వద్దని చెప్పాము. వద్దని అనుకున్న తరువాత మేము కలవకూడదని మేము ఇన్ ప్రిన్సిపుల్ వెళుతున్నాము. అది ఒదిలిపెడితే మీరు టిఆర్ఎస్‌తో కలుద్దామా, సిపిఐతో కలుద్దామా, సిపిఎంతో కలుద్దామా అని అ కండువాలు మార్చుకుని తిరుగుతూ మా గురించి మీరా మాట్లాడేది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(మంథని) : ఈ రోజు తెలుగుదేశం పార్టీ, గౌరవ ప్రతిపక్ష నాయకులు కాని, వారి సభ్యులందరూ కూడా రోజురోజుకూ రాష్ట్రంలో ప్రజల విశ్వాసం కోల్పోవడం జరుగుతోంది. వారి రాజకీయ ఉనికికి ప్రమాదం ఏర్పడుతున్న తరుణంలో అన్ని రీతులైన రాజకీయ ఎత్తుగడలు విఫలం అవుతున్న

తరుణంలో, ఇంకొక ప్రక్క ఈ లెజిస్లేటివ్ ప్లాట్‌ఫామ్‌ను ఒక సరియైన విధానంలో ఉపయోగించుకోలేక వారి చాతకాని తనాన్ని ఈ రోజు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చి, ఒక దురుద్దేశ్యంతో కేవలం ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమంతో ముందుకు వెళుతున్న వైనం మనకు అందరికీ తెలుసు. We have no regrets if they are on the notice. They have a right of expression of their own opinion. But I would like to request them to do it with a genuine heart for the betterment of the people of Andhra Pradesh. If this notice was borne out of deep sense of social responsibility, we would have appreciated. If it is borne out of real concern for the direction that our State is taking, we would have really appreciated. I would like to say, it is just borne out of capricious thinking and arrogant behaviour of the opposition. This is a very dangerous phenomenon to this political democracy. At the same time, we welcome this motion because at least, now, we will have a chance. Again and again, our Hon'ble Chief Minister and our Council of Ministers are trying to convince people that we are taking care of their basic needs. We are taking them and their dignity to the upper esteem. This is a good and unique opportunity to present to the Assembly as well as to the public at large in Andhra Pradesh as to what we have done to the public for the last four years. అధ్యక్షా, మనం చూస్తున్నాము, ఒక ఫేమస్ జర్నలిస్ట్, I do not want to quote his name. The Opposition in Andhra Pradesh have become negoholic.

ఈ రోజు చాలా మంది బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. చేస్తున్నపుడు ...

It is nothing but the people who are addicted to negativeness. Just like a alcoholic is addicted to drink, they have become negoholic. For everything, in every policy issue, they make a negative of everything. That is the reason as to why people are not going to believe them. People do not see any leader in them. Even their own party men feel that negativeness will definitely bring a downfall within a year or so. At least I would request......

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

నేను రన్నింగ్ కామెంటరీ చేసే పరిస్థితులలో లేను. I am also a legislator for the past eight years.

**సా.6.30**

ఈ రోజు బిజెపి గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడారు. 9 సంవత్సరాలు విసిగి వేసారి పార్టీ పరంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారన్నారు. పాపం, కిషన్‌రెడ్డిగారు మరచిపోయారు. ప్రజలను విసిగివేసారిపోయే స్థితికి తీసుకువెళ్ళిన ఘనతలో బి.జె.పి వారికి 5 సంవత్సరాల భాగస్వామ్యం ఉంది. ఈ రోజు ప్రభుత్వంలో ప్రత్యక్షంగా ఉన్నా, పరోక్షంగా ఉన్నా నిరంతరం వీరు వారికి, వారు వీరికి కేంద్రంలో సపోర్ట్ చేశారు. గత 9 సంవత్సరాలు అనేక కార్యక్రమాల పట్ల ప్రజలకు క్షమాపణ చెప్పి మాట్లాడాలి. ఆ కథ పోలేదు. చరిత్రలో కథ అప్పుడూ ఉంది, ఎప్పుడూ నిలబడుతుంది. History does not go. History does not vanish. It is always there. It will be recorded in the books. అప్పటి ప్రభుత్వ మిత్ర పక్షమైన బిజెపివారు మాట్లాడుతూ, ప్రజలు అప్పుడు విసిగి వేసారిపోయారని చెప్పినమాట వాస్తవం. ఈ రోజు తెలుగుదేశం పార్టీ వారికి ఏ నైతిక హక్కు ప్రభుత్వాన్ని అనడానికి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిపైన, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పైన ప్రకటించడానికి వారికి ఏ నైతిక హక్కు లేదు. ఈ రోజు చీఫ్ విప్ గారు ఇందాక మాట్లాడుతూ చెబుతున్నారు, ఎందుకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నారని చెప్పారు. మిత్రులు మాణిక్య వరప్రసాదరావు గారు కూడా అడిగారు. ఎన్నో విషయాల్లో, ఎన్నో సందర్భాల్లో కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఒకటి, రెండు కాదు. ఈనాడు కనీసం చెప్పదలచుకుంటే మా మ్యానిఫెస్టోని ఒక్కసారి చదవమనండి. అందులో కొన్ని నూటకి 99 శాతం మేము ఇంప్లిమెంట్ చేస్తున్నాము. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా చెబుతున్నాను. ఇంప్లిమెంట్ చేస్తున్నాము. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ రేపు సభలో

లెక్కలు చెబుతారు. రేపు స్టాటిస్టిక్స్ చెప్పే దిశలో ఉన్నారు. కేవలం వారు మాట్లాడిన దానికి, అనేక అంశాల మీద ప్రజలకు సరయిన విషయాలు చెప్పడానికి నాకు అవకాశం ఇచ్చారు. ఈనాడు ఎన్నికల ముందు జనాకర్షణ పథకాలు అంటున్నారు. ఎన్నికలు రెండు నెలల్లో ఉన్నాయని అంటున్నా, కోటి వరాల పథకాలని అన్నారు. జనాకర్షణ పథకాలు ఇంప్లిమెంట్ చేయాలని ఆ రోజు వారికి చిత్తశుద్ధి లేదు. ఈ రోజు చిత్తశుద్ధి లేని ఆ పథకాలు ఆ రోజు కూడా ఎందుకు పెట్టడం జరిగింది. ఈ ఒక సమస్య మీద ఇంకా రెండు నెలలు ఉన్నా, ఎలక్షన్ ఇప్పుడు లేదు. అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నాము. ఈ ప్రభుత్వం ఏ పరిస్థితిలో అధికారంలోకి రావడం జరిగిందో అందరికి తెలుసు. ఆనాడు ఎక్కడ చూసినా ఈ సమాజంలో , ఈ రాష్ట్రంలో నిరాశ, నిస్పృహలతో ప్రజలందరూ బ్రతుకు దుర్భరంగా, జీవితం నరకంగా అన్ని వర్గాల్లో అసంతృప్తి అన్ని రంగాల్లో కన్ఫ్యూజన్, అధోగతి ఉండింది. ఆ విధంగా, 9 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం అయిందని మేము చెబుతున్నాము. గడచిన కాలంలో నేను కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, గౌరవ ముఖ్యమంత్రి అప్పుడు సిఎల్పి నాయకుడిగా పాదయాత్ర చేసినప్పుడు ప్రతి ఇంటికి వెళ్లి పాదయాత్ర చేస్తున్న తరుణంలో పేద ప్రజలను కలుసుకోవడం జరిగింది. అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తులను ప్రజలను కలుసుకున్నారు. బడుగు, బలహీనవర్గాలకు సంబంధించిన అనేక సమస్యల పట్ల ఒక సామాజిక దృష్టితో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం సదరు సమస్యలను పరిష్కారం చేయలేదు. మేముఅధికారంలోకి వస్తే, చేస్తామని చెప్పి ఆ రోజు పాదయాత్రలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామనే ఆలోచనా దృక్పథాన్ని వ్యక్తపరచడం జరిగింది. తద్వారా మ్యానిఫెస్టో తయారుచేసి ఇంప్లిమెంట్ చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో మన దేశంలో ఆ విధమైన మొట్టమొదటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారుఅని చెప్పకతప్పదు. అదోగతి పరిస్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, ఆర్థిక వ్యవస్థాపరంగా నిర్ణయం తీసుకొని ముందుకు నడవడం జరిగింది. ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయం గురించి, పద్దుల గురించి చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. అనేక సందర్భాల్లో మాట్లాడారు. ఆనాడు వారి పాలనలో ఏ విధంగా ఆర్థిక వ్యవస్థ ముందుకు నడిచిందో మనందరికి తెలుసు. ఈ రోజు పెద్దలు డా. రోశయ్య గారు ఒక ఆర్థిక శాస్త్రవేత్తగా ఫిజికల్ డిసిప్లేన్తో ఆర్థిక క్రమశిక్షణతో గత నాలుగు సంవత్సరాల నుండి ఎన్నో ప్రజాకర్షణ పథకాలు పెట్టి, ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రు.1,400 కోట్ల బడ్జట్ను ప్రవేశపెట్టడం జరిగింది. 2007-08 బడ్జట్లో మన రాష్ట్ర ప్రణాళికా వ్యయం రు.32,978 కోట్లు. మన కన్నా రెట్టింపు జనాభా ఉన్న రాష్ట్రం ఉత్తర్ప్రదేశ్ ప్రణాళికా వ్యయం కేవలం రు. 30,777 కోట్లు, మనకన్నా ధనిక రాష్ట్రమయిన మహారాష్ట్ర ప్రణాళికా వ్యయం రు.20,777 కోట్లు. జనాభాలో కూడా మహారాష్ట్ర మనకన్నా ఎక్కువ జనాభాతో ఉంది. ప్రణాళికా వ్యయంలో మన రాష్ట్రం ఒక మనిషికి సగటున రు.4,721 ఖర్చు చేస్తే, గుజరాత్ కమర్షియల్ క్యాపిటల్ అక్కడ చూస్తే, రు.2,848 ఖర్చు చేస్తుంది. పశ్చిమ బెంగాల్ రు.1,362 ఖర్చు చేస్తుంది. ఎందుకంటే, ఈ రోజు మౌలిక సదుపాయాలు, పరిశ్రమలపై ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలంటే ముందుగా ప్రభుత్వం ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. ఆ పెట్టుబడులు గణనీయంగా పెంచడంతోబాటు, ప్రైవేట్ పెట్టుబడులు మన రాష్ట్రంలో వచ్చే అవకాశం ఉంది. దానితో ఆర్థిక వృద్ధి రేటు పెరుగుతుంది. దానితోబాటు మనకు అభివృద్ధి పెరగాలి. వృద్ధికి, అభివృద్ధికి వ్యత్యాసం ఉంది. ఆదాయాలు పెరిగితే మనకు వృద్ధి పెరుగుతుంది. అభివృద్ధి అంటే ఈనాడు మౌలిక సదుపాయాలతోబాటు అన్ని వర్గాలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉద్యోగాంశాలు పెంచడంతోబాటు ప్రజల జీవితాలు మెరుగైన మార్పు సంభవిస్తే అభివృద్ధి అంటారు. ఈ రెండూ కేంద్రీకరించి ఆర్థికమంత్రిగారు మన ముఖ్యమంత్రిగారు ముందుకు నడిపిస్తున్న ఈ తరుణంలో, ప్రజలే ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసాన్ని చూపుతారు. We have confidence in our Chief Minister and in our Council of Ministers. ఈ విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్న తరుణంలో మేము ప్రభుత్వం

మీద విశ్వాసాన్ని ప్రకటిస్తాము. ఆ విధంగా ముందుకు తీసుకువెళ్తే దిశలో అనేక అంశాలున్నాయి. ప్రతి ఒక్క విషయంలోనూ, మైన్యూట్‌గాపోతూ, ప్రభుత్వం సమాధానం చెబుతున్నది. నిన్న నరేందర్ రెడ్డిగారు మాట్లాడారు. వారు బాగా మాట్లాడారని తమరూ కితాబు ఇచ్చారు. ఒక యువ శాసనసభ్యుడు పూర్తి స్థాయిలో బాగా మాట్లాడుతూ ఉంటే, వారి ప్రక్కనున్న మిత్రులు ప్రలోభ పెట్టడంతో వారేమి మాట్లాడారో మరచిపోయి ఉంటారు.

**సా.**6.40

ఎందుకంటున్నానంటే ఉద్యోగాల గురించి మిత్రులు మాట్లాడారు. ఏ ఒక్కరికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నట్లు మాట్లాడారు. కాని ఆయన పక్కనున్న మిత్రులు ఆయనను పక్కదారి పట్టించారు. ఈనాడు రాష్ట్రంలో అనేక అంశాలతో పాటు ఉద్యోగావకాశాల విషయంలో ఎన్నడూ లేని విధానాలు తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాలలో వుంటున్న విద్యార్థులకు ఈ పోటీతత్వ ప్రపంచంలో వారు కూడా ముందుకు వెళ్లేందుకు అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిక్రూట్‌మెంట్ విషయంలో గతంలో జరిగిన వాటి గురించి అందరూ ఒక్కసారి తెలుసుకోవాల్సిన అవసరమున్నది. గత తొమ్మిది సంవత్సరాలలో ఏనాడైనా రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరిగిందా అని అడుగుతున్నాను. సర్వీస్ కమీషన్ ఆఫీసు అనేది బూజుపట్టి పోయి ఆఫీస్ ఫంక్షనింగ్ కూడా లేకుండా పోయిన తరుణంలో ఈనాడున్న ప్రభుత్వం ఎంతోమంది నిరుద్యోగులకు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని వేలాది ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రకటనలు విడుదల చేసి ఈనాడు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతున్న విషయం వాస్తవం కాదా అని నేను మిత్రుల్ని అడుగుతున్నాను. అదేవిధంగా ప్రైవేట్ రంగంలో ఒకసారి చూస్తే ఈ ప్రభుత్వం ఐటి సర్వీసెస్ మరియు ఐటి సంబంధిత సర్వీసులకు సంబంధించిన ఉద్యోగాల విషయంలో మన రాష్ట్రం గతంలో ఏనాడూ లేనివిధంగా దేశంలోనే ఎక్కడ కూడా లేని విధంగా కేవలం అర్బన్ ప్రాంతాలలోని నిరుద్యోగులకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలలోకూడా వాటిని విస్తరణ చేసి ఈనాటి పోటీ ప్రపంచంలో వారికి కూడా అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు జవహర్ నాలెడ్జ్ సెంటర్ అన్న కాన్సెప్ట్‌తో వేలాది మందిని ఉద్యోగులుగా తీర్చిదిద్దిన వైనం మీ అందరికీ తెలియనిది కాదు. ఈ ప్రభుత్వం కేవలం ప్రకటనల వరకే పరిమితం కాకుండా వాటన్నిటినీ ఆచరణలో పెడుతూ అమలు చేస్తున్న మంచి పనులను మీరు అభినందిస్తే బాగుండేది. ఒకవేళ అందులోని తప్పొప్పులను ఎత్తి చూపినా వాటిని తప్పకుండా ప్రక్షాళన చేయాలన్న పెద్ద మనసుతో మా గౌరవ ముఖ్యమంత్రిగారున్నారు. నేను ఈ జవహర్ నాలెడ్జ్ సెంటర్ పరంగా మా కరీంనగర్ జిల్లాను ఒక ఉదాహరణగా చెబుతున్నాను. జవహర్ నాలెడ్జ్ సెంటర్ పరంగా ఈనాడు గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను ఐటి ఉద్యోగావకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల ద్వారా అనేక ఫలితాలు వస్తున్నాయి. ప్రకటనలకే పరిమితం కాకుండా ఈనాడు కరీంనగర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులకు తాము చదువుకున్న చదువుకు తగిన ఫలితం కలుగుతుందన్న ఆత్మస్థైర్యం కల్పించడం తోపాటు వారి వ్యక్తిత్వాలను పెంచి, వారి వికాసానికి, ఉజ్వల భవిషత్‌కు తోడ్పడే విధంగా ఐటి ఉద్యోగాలు వారికి లభించడానికి ఈ జవహర్ నాలెడ్జ్ సెంటర్లు పని చేస్తున్నాయి. గత మూడు సంవత్సరాలలో 25 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు మరియు పది వేల మంది డిగ్రీ విద్యార్థులు ఈ జవహర్ నాలెడ్జ్ సెంటర్ల వల్ల ప్రయోజనం పొందారన్న వాస్తవాన్ని నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అదేవిధంగా మా కరీంనంగర్ జిల్లాలో దాదాపు ఇప్పటి వరకు 1250 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సంపాదించుకోగలిగారు. ఒకవేళ ఇలాంటి కాన్సెప్ట్ లేకున్నట్లయితే మా జిల్లాలోని నిరుద్యోగ యువత నిరాశానిస్పృహలకు లోనై సమాజానికి ఇబ్బందికరమైన

వాతావరణాన్ని కల్పించేరీతిలో అసాంఘిక శక్తులుగా మారే అవకాశాన్ని అందిపుచ్చుకునే దారి నుంచి వాళ్లను మంచి దారిలో పెట్టడానికి ఉపయోగపడే రీతిలో వున్న ఈ జవహర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు విషయంలో బాగా చేస్తున్నారని ప్రభుత్వాన్ని అభినందించి మీకున్న అపారమైన అనుభవంతో, పరిజ్ఞానంతో వాటికి సంబంధించిన వాల్యూయాడెడ్ కార్యక్రమాలను చేపట్టాలని, వాటిని మరింతగా విస్తరించాలని సలహాలు, సూచనలు చేస్తే బాగుంటుంది. కాని ఈనాడు మేము ఏమి చేసినా తప్పు, ఏది చేపట్టినా తప్పు, మీరు దేన్నో ఆశించి చేస్తున్నారుఅనేపద్ధతిలో మీవైపు నుండి మాటలు వినపడితే చాలా బాధ అనిపిస్తుంది. అలాగే ఈనాడు రాజీవ్ ఇంటర్నెట్ పథకం ద్వారా డిజిటల్ సేవలనుఅందించి రాష్ట్రంలోని పది జిల్లాలలోని 110 మండల కేంద్రాలు, 95 గ్రామాలను ఆప్టికల్‌ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమం ప్రత్యేకించి ఈ ఆధునిక యుగంలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను తీసకొచ్చి గ్రామీణ వ్యవస్థలోని అన్ని వర్గాల ప్రజలనుద్దేశించి విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలను కల్పించాలన్న లక్ష్యంతో తనదైన శైలిలో ఈనాడు మారుమూల ప్రాంతాలకు కూడా ఈ సౌకర్యాలన్నీ కల్పించే రీతిలో ముందుకుపోతున్న ఈ ప్రభుత్వ విధానాన్ని ఈనాడు మనందరం చూస్తున్నాము. ఇక హౌసింగ్ విషయంలో అనేక అంశాలు మాట్లాడారు. హౌసింగ్ పరంగా సబ్సిడీ ఇస్తే తప్పని పెద్దలు చంద్రబాబు నాయుడుగారు మాట్లాడారు. రాబోయేకాలంలో అధికారంలోకి వస్తే అన్నీ ఫ్రీగా ఇస్తామని వారు ఇష్టారాజ్యంగా, అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఇంకొకపక్కన నరేందర్ రెడ్డి గారు హౌసింగ్ కార్యక్రమం కాని పెన్షన్లిచ్చే కార్యక్రమం కాని వారి ప్రభుత్వంలోనే మొదలుపెట్టామన్నట్టు మాట్లాడారు. అన్ని కార్యక్రమాలూ వారే చేశామన్నట్లు చెప్పారు. అన్నీ మీరే చేసిన తరువాత ప్రజలు మీ పార్టీ పట్ల ఎందుకు విశ్వాసం చూపించలేకపోయారని నేను అడుగుతున్నాను. మీ ప్రభుత్వంలో అన్నీ మంచి కార్యక్రమాలు చేసివున్నట్లయితే ప్రజలు ఎన్నికలలో మీ పార్టీ పట్ల తప్పకుండా విశ్వాసం చూపించి మీ పార్టీని గెలిపించివుండేవారు. అలాంటి మంచి కార్యక్రమాలు మా గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు కాబట్టి ప్రజలు మా పార్టీ పట్ల విశ్వాసం చూపించి మమ్మల్ని గెలిపించారు. అందువల్ల we have confidence on the ministers and chief minister అనే మాట మనవి చేస్తున్నాను. మీరు ఎందుకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారనటం లేదు. we have total confidence కాబట్టి మేం మంచి కార్యక్రమాలతో ముందుకెళుతున్నాం. మేం మా బలం విషయంలో కూడా మాట్లాడడం లేదు. ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వల్ల ఈనాడు ప్రతి కాంగ్రెస్ నాయకుడు కాని, కార్యకర్త గాని నైతికంగా మాట్లాడే పరిస్థితి వుంది. ఈనాడు ఏ ప్రజల దగ్గరకు వెళ్లినా ఈ ప్రభుత్వం మీకు ఇళ్లిచ్చింది, పెన్షన్లిచ్చింది అని సగర్వంగా చెప్పుకునే పరిస్థితిలో వున్నాడు. మా ఎన్నికల మేనిఫెస్టోలో మేం పేర్కొన్నట్లు ప్రతిఒకరికి మౌలిక సదుపాయాలు కల్పించటంలో, పేద ప్రజల బాగుసేత విషయంలో ప్రభుత్వం చేపట్టిన పనుల వల్ల కాంగ్రెస్ కార్యకర్త కాలరెగరేసుకొని ఏ సభలోనైనా చెప్పుకునే పరిస్థితి వున్నది. మీరేవిధంగా ప్రజల ముందుకెళ్తారయ్యా? మీ కాలంలో పెన్షన్లిచ్చినప్పుడు ఎవరికో కొంతమందికి మాత్రమే ఇచ్చేవారు. పెన్షన్లు కావాలని అడిగిన వాళ్లకు పెన్షన్లు తీసుకుంటున్నవారిలో ఎవరైనా చనిపోతేనో లేక ఎవరైనా కాదనుకుంటేనే తప్ప కొత్తవాళ్లకు పెన్షన్లు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వంలో అర్హత ప్రాదిపదికన ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా మేం చిత్తశుద్ధితో కచ్చితంగా ఇస్తున్న విషయం వాస్తవం అవునా కాదా అన్న విషయం మీరు గుండెల మీద చేయివేసుకొని చెప్పండి. ఇప్పటికైనా మేం చేస్తున్న కార్యక్రమాల విషయంలో ఆత్మవిమర్శ చేసుకొని ఆలోచిస్తే కనీసం రాబోయే కాలంలో అయినా మీ పార్టీ బాగుపడే అవకాశముంటుంది ఈనాడు నేను అందరికీ ఒకటే మనవి చేస్తున్నాను. మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి మా గౌరవ సభ్యులు కొంతమంది స్టాటిస్టికల్‌పరంగా చెప్పడం జరిగింది. మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యం చాలా ప్రాముఖ్యత గల అంశం కాబట్టి పేదల ఆరోగ్యం పట్ల సిఎమ్ రిలీఫ్ ఫండ్ మంజూరు విషయంలో గత ప్రభుత్వంలోనూ ఈ ప్రభుత్వంలోనూ తీసుకుంటున్న

శ్రద్ధ గురించి ఒక ఉదాహరణ వివరిస్తాను. గత ప్రభుత్వంలో మేం 90 మంది శాసనసభ్యులం సిఎమ్ రిలీఫ్ ఫండ్ కోసం నిరంతరం అప్పటి గౌ.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దగ్గరకు ఐదారు అప్లికేషన్స్ తీసుకు వెళినప్పుడు ఆయన ఒక్కటే సంతకం పెడితే కనీసం ఒక్క పేదవాడికైనా సహాయం అందుతుందని ఎంతో సంతోషపడేవాళ్లం. కాని మా ప్రభుత్వం వచ్చాక పార్టీల గురించి ఆలోచించకుండా మా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ్యులకు కూడా మాతో సమానంగా సిఎమ్ రిలీఫ్ ఫండ్ మంజూరు చేస్తున్న విషయం వాస్తవమో కాదో ఒక్కసారి గౌరవ సభ్యులు శ్రీ దయాకర్ రావు గారిని అడిగితే తెలుస్తుంది. ఎందుకంటే మాతో పాటు సమానంగా సిఎమ్ రిలీఫ్ ఫండ్ శాంక్షన్స్ ఆయనకే వున్నాయి కాబట్టి ఈ విషయం ఆయనకు బాగా తెలుసు. సిఎమ్ రిలీఫ్ ఫండ్ శాంక్షన్స్ విషయంలో పార్టీలకతీతంగా విశాల హృదయ దృక్పథంతో పేదల ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి వున్న చిత్తశుద్ధి ఏమిటో దీని వల్ల అందరికీ అర్థమవుతుందన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

**సా.6.50**

ఆదర్శంగా నిలబడాలని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబితే, మరి ఏవిధంగా నిలబడతారో వారు తీసు కునే స్టాండ్‌ను బట్టి చెప్పవచ్చు . ఈనాడు ఎవరిని అడిగినా, ప్రక్కన వున్న గౌరవ సభ్యులను అడిగినా, గౌరవ సభ్యులు దయాకర్‌రావుగారిని ఉదాహరణగా తీసుకున్నా, చాలా మంది గౌరసభ్యులు, చాలా సందర్భా లలో – ఈ గౌరవ ముఖ్యమంత్రిగారు సియంఆర్‌యఫ్ చాలా ఉదారంగా ఇస్తున్నారని చెప్పిన మాట వాస్తవం కాదా? మీకు మీరే ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. మేము అనేక దేశాలకు వెళ్లి వచ్చాం 2001 సంవత్సరంలో . చైనా మరియు ఐదు దేశాలకు వెళ్లి రమ్మని, అక్కడ వున్న పరిస్థితులు, అభివృద్ధి, కొత్త విష యాలను తెలుసుకుని రమ్మని అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి, ఇప్పుడు టిడియల్‌పి నాయకులు చంద్ర బాబు నాయుడు చాలా మంది గౌరవ సభ్యులను ప్రభుత్వపరంగా పంపించారు. మేము ఐదారు దేశాలు తిరిగి వచ్చాం . అధ్యక్షా, మేము వెళ్లిన ట్రిప్‌లో మీరున్నారు, మాకు లీడర్‌గా వ్యవహరించారు. యువ శాసన సభ్యులం వున్నాం . చాలా మంది శాసనసభ్యులు చైనా, కొరియా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ వున్న ఆరోగ్య పరి స్థితుల గురించి తెలుసుకోవడం జరిగింది. అక్కడ మేము చూడడం జరిగింది. పేద ప్రజలు ఎవరైతే చాలా కడు పరిస్థితుల్లో వున్నారో, ఏదైనా పెద్ద ఆపరేషన్ చేయించుకోవాలన్నా, ప్రాథమిక చికిత్సకు కూడా ఎక్కువ ఖర్చు అవుతున్న తరుణంలో, చాలా వరకు వారికి అక్కడ బ్యాంకులు ఫైనాన్సింగ్ చేస్తాయి , డబ్బులున్న వాళ్లు స్వతహాగా ప్రీమియం కట్టుకుంటే, ఇన్సూరెన్స్ పాలసీల ద్వారా , ఇన్సూరెన్స్ ఏజన్సీల ద్వారా వైద్యం చేయించు కుంటారు. బాగా అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో కూడా హెల్త్ అన్నది చాలా ముఖ్యమైన సబ్జెక్టు . ఈ ముఖ్యమైన సబ్జెక్టులో ప్రీమియం వ్యాల్యూస్‌ను సబ్సిడీ పరంగా అక్కడ వున్న రాష్ట్ర ప్రభుత్వాలు గానీ, ఫెడ రల్ గవర్నమెంట్స్ గానీ ప్రీమియంతోబాటు పేద వారికి ఇన్సూరెన్స్ కల్పిస్తున్నాయి. ఈ విధంగా గాకుండా రాష్ట్రంలో ఒక్కొక్క పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు గౌరవ ముఖ్యమంత్రిగారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న వాళ్లు, ఎవరైతే తెల్ల రేషన్ కార్డులున్న వారు న్నారో, ఆ కుటుంబ సభ్యులకు దాదాపు రూ 2 లక్షల వరకు ప్రతి సంవత్సరమూ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం మన రాష్ట్రంలో తప్ప భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఏ దేశంలో లేదని మేము గట్టిగా చెబుతున్నాం . దీన్ని ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యే కార్యక్రమంగా చేపట్టారు.

అధ్యక్షా, మొన్న ఈ మధ్యన అమెరికాకు సంబంధించిన కొంతమంది రాయబారులు ఇక్కడికి వచ్చారు. ఈ ఆరోగ్య శ్రీ కార్యక్రమం ఏమిటి? వేలాది మందికి ఇన్సూరెన్స్ ప్రీమియం కడుతున్నారట, ఏవి

ధంగా ముందుకు వెళుతున్నారని ఆసక్తితో ఈ కార్యక్రమ వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అది మేము పేపర్లో చూశాం . మహారాష్ట్ర , గుజరాతు వంటి ఇతర రాష్ట్రాలకు చెందిన మిత్రులు కూడా వచ్చి తెలుసుకుని వెళ్లారు. ఈరోజు ఆరోగ్య శ్రీ కార్యక్రమం దేశ వ్యాప్తంగా వినిపిస్తోంది, ఇది ఒక బృహత్తరమైన కార్యక్రమం అని చెబుతున్న తరుణంలో, ఎలా నడిపిస్తున్నారని ఆసక్తితో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారు ఇక్కడకు వచ్చి కనుక్కుంటుంటే, మన రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపక్ష నాయకులు మాత్రం – దీంట్లో ఏదో వ్యవహారం వుంది, దీని వెనక ఏదో వుందనే ఒక నెగెటివ్ కాన్‌సెప్ట్‌తో, నెగెటివ్ ఎప్రోచ్‌తో, నెగెటివ్ యాటిట్యూడ్‌తో పోతున్నందుకు చాలా బాధ కలుగుతోంది. ఇదొక మంచి కార్యక్రమం, ఇంకా ముందుకు తీసుకెళ్లండి, రెండు లక్షలు కాదు ఐదు లక్షల వరకు కవర్ చేసే విధానంలో మీరు ముందుకు వెళ్లాలని చెప్పేది పోయి, దీని మీద కూడా బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాల పరంగా గాకుండా ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో పదో తరగతి పాసైన వారు, 12 వ తరగతి పాసైన వారు, డిగ్రీ చదువుకుని ఉపాధి దొరకని వారిని దృష్టిలో పెట్టుకుని ఈనాడు రాజీవ్ ఉద్యోగ శ్రీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. దీని ద్వారా అనేక మంది మారుమూల ప్రాంతాలలో వున్న యువకులకు, వారికి ఆసక్తి వున్న రంగంలో, అవసరాలకు అనుగుణంగా ఆ టెక్నికల్ ఫీల్డ్‌లో శిక్షణ ఇవ్వడానికి అనేక ట్రెయినింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండున్నర ఏళ్లుగా 77425 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మరొక 17500 మంది శిక్షణ పొందుతున్నారు . వారిలో 80 శాతం మంది ప్రైవేటు ఉద్యోగాలు పొందుతున్నారు. ఈవిధంగా ఒక ప్లాన్డ్ ఎకానమీని గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రులు ముందుకు తీసుకెడుతన్న విషయాన్ని మనం చూస్తున్నాం .

అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ప్రక్కన బెట్టిన అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని, తెలంగాణాను అభివృద్ధి చేసేందుకు lion's share ను బడ్జెటు కేటాయింపుల్లో చేయడంతోబాటు, అక్కడ వున్న వ్యవసాయానికి, ఇరిగేషన్ సెక్టారుకు ఎక్కువ నిధులు కేటాయించుకోవడం జరిగింది. ఈ ప్రాంత అభివృద్ధికి షార్ట్ టెర్మ్ మెజర్స్, లాంగ్ టెర్మ్ పాలసీ ఇనీషియేటివ్స్ ముఖ్యమంత్రిగారి చొరవతో, అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. మా జిల్లాకు సంబంధించి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో నేను ఒక మాట మనవి చేస్తున్నాను. మా ప్రక్కన వున్న యన్‌టిపిసి కి యస్‌ఆర్‌యస్‌పి ద్వారా 6.5 టియంసి వాటర్‌ను వాడుకుంటుంటారు. యన్‌టిపిసి వాళ్లు నిరంతరమూ కోరుకునే వాళ్లు, యన్‌టిపిసి వాళ్లు ఎప్పుడూ రెప్రజెంట్ చేసేవాళ్లు, మీరు ఎల్లంపల్లిలో ప్రాజెక్టు చేపడితే , దాని ద్వారా వచ్చే ఆ 6.5 టియంసిల కు అయ్యే నిధులను యన్‌టిపిసి ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పినా కూడా అప్పుడు కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం ఆసక్తి చూపించలేదు, ఇక్కడ అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం ఆసక్తి చూపించలేదు. మేము ఎప్పుడు రెప్రజెంట్ చేసినా ఎఐబిపి క్రింద పంపించాం, తప్పకుండా వస్తుందని చెప్పేవారు . యన్‌టిపిసి వాళ్లు ఇస్తామన్న నిధులను కూడా ఉపయోగించుకోలేని తరుణంలో, ఈ ప్రాజెక్టు చేపడితే తెలంగాణా ప్రాంతంలో వున్న కరీంనగర్ మరియు చుట్టు ప్రక్కల జిల్లాలకు ఉపయోగపడుతుందనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు, ఈ ప్రాజెక్టును తెలంగాణాలో మొట్టమొదటిసారిగా చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు ఎక్కడైనా టెక్నికల్ ఇబ్బందులుంటే వాటిని అధిగమించి, ఎవరైనా ఎక్కడైనా తప్పు చేస్తే, ఆ తప్పులను అధిగమించి, శిక్ష విధించడానికి కూడా వెనకాడమని ఎన్ని సార్లు అసెంబ్లీలో చెప్పారు. పెద్దలు దివాకర్‌రావుగారు ఇంతకు ముందు చెప్పారు. మేడారం నియోజకవర్గంలోని రామగుండం దగ్గర ఈ డ్యాము నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ డ్యాము నిర్మాణం అయిన తర్వాత ఎక్కడ ఆయకట్టు వస్తుందంటే – ప్రక్కన వున్న చొప్పదండి, జగిత్యాల నియోజకవర్గాలలో, నిత్య నీళ్లు కావాలని గత 60 సంవత్సరాలు ఎదురు చూస్తున్న సిరిసిల్ల నియోజకవర్గానికి

మేలు జరుగుతుంది. 65 టియంసి ల తో ఈ ఎల్లంపల్లిని చేపట్టారు. నా నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్క చుక్క నీరు గానీ, ఒక్క ప్రాజెక్టుగానీ ఇప్పటి వరకు చేపట్టలేదు. కానీ పెద్దలు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు మా నాన్న గారి పేరిట, పార్టీ పరంగా వారి ప్రాణ త్యాగాన్ని గౌరవించి వారి పేరు మీద ఒక ప్రాజెక్టు పెడితే, దాన్ని కూడా రాజకీయం చేశారు, సార్, మంథని ప్రాంతానికి మీరు పేరు పెట్టారు.
రా.7.00

రెండు టి.యం.సిల నీటిని అలకేట్ చెయ్యమని అడిగిన వెంటనే రెండు టి.యం.సీల నీటిని కేటాయించడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష నాయకులు మా పేరు తీసారు. సబ్ కాంట్రాక్టర్ల వ్యవస్థ విషయంలో మా పేరును తియ్యడం బాధాకరం, దురదృష్టకరం. ఇది వారి చౌకబారుతనాన్ని, డొల్లతనాన్ని బయటపెడుతుంది. దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారు. నా నియోజకవర్గం పేరు తీసారు. నేను ఎనిమిది సంవత్సరాల క్రితం రాజకీయాలలోకి వచ్చాను. వారిని ఒక మాడల్‌గా మేము వారిని చూడడం జరిగింది. మేము కుటుంబపరంగా సాఫ్ట్‌వేర్ కంపెనీని నడిపిస్తున్నాము. For a decent living. It is there on the record. I am feeling bad. ఈనాడు ఒక డీసెంట్ లివింగ్ గురించి మేము ఆలోచిస్తున్నాము. నా కుటుంబసభ్యులు అమెరికాలో ఉన్నారు. నేను ఒక్కడినే రాజకీయాలలో ఉన్నాను. సాఫ్ట్‌వేర్ కంపెనీతో that is my bread and butter. ఇవ్వాళ కాకపోతే రేపు. రాబోయే ముప్పై సంవత్సరాలలో మేము రాజకీయాలలో ఉంటే ఏ విధంగా ఉంటామో చూడండి. This clearly reflects. I am sorry to say. అది మీ డొల్లతనాన్ని, bankruptcy of your ideals, and your principles. I am very sorry for it.

అధ్యక్షా, నరేంద్ర కుమార్ గారు లేదని అంటున్నారు. పాసింగ్ రిమార్క్స్ చెయ్యడం మంచిది కాదు. ప్రజలకోసం పనిచేసే వ్యక్తులపై ఈ విధంగా చెయ్యడం మంచిది కాదు.

(INTERRUPTIONS)

దయాకర్ రావు గారు! పర్సనల్‌గా అలిగేషన్ చేశారు కాబట్టి చెబుతున్నాను. నోటీసు ఇవ్వకుండా అలిగేషన్స్ చేశారని చెబుతున్నాను. నేను, ఎప్పుడూ ఆ విధమైన ప్రకటనలతో ముందుకు వెళ్లలేదు. ఈ విషయాన్ని దయచేసి గమనించాలని కోరుతున్నాను. You have to respect others individuality. నేను శాసనసభాపతి గారిని కోరేది ఏమిటంటే, మీరు రికార్డ్స్ నుండి తొలగించండి. ఎందుకంటే, ఒక బాధాకరమైన విషయం. అది అందరికీ బాధ కలిగించింది. దీనిని మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ప్రాజెక్ట్ గురించి చెబుతాను. దీనికి 99 శాతం పనులు పూర్తయ్యాయి. ఎల్లంపల్లి, శ్రీపాదసాగర్ ప్రాజెక్టులను కో ఆర్డినేట్ చేశారు. ఎస్.ఆర్.ఎస్.పి ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ని సింక్రనైజ్ చేసి మిడ్‌మానేరు ప్రాజెక్టును చేపట్టారు. ఈ మిడ్‌మానేరు ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతానికి గుండెకాయ వంటిది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణా ప్రాంతానికి చెందిన ఆరు జిల్లాలకు లాభం చేకూరుతుంది. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు, గౌరవముఖ్యమంత్రి గారు స్వతహాగా కన్సీవ్ చేసి కాన్సెప్చ్యువల్‌గా , టెక్నికల్ డిఫికల్టీస్ ఏవి లేకుండా చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నుండి గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకొచ్చారు. ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టుల ద్వారా మిడ్‌మానేరుకు నీళ్లు తీసుకొచ్చి, వరంగల్‌కు, కరీంనగర్‌కు అందించారు. చాడా వెంకటరెడ్డి గారిని అడగండి. కరీంనగర్‌లో చాలా మెట్ట ప్రాంతం ఉంది. ఇందుర్తి ప్రాంతం వారు తోటపల్లి రిజర్వాయర్ గురించి ఎన్నో రోజుల నుండి చూస్తున్నారు. తోటపల్లి రిజర్వాయర్ పనులు మొదలవుతున్నాయి. మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు త్రాగునీటిని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో

టెండర్లు కూడా పిలవడం జరిగింది. టెండర్స్ పిలిచి మా చిత్తశుద్ధిని నిరుపిస్తుంటే, దానిని వక్రీకరించి బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారు. ప్రాణహిత చేవెళ ప్రాజెక్ట్ ఏదైతే ఉందో, దీని వల్ల ఏ విధంగా ఇతర జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందో తెలుగుదేశం పార్టీ మిత్రులు చెబితే బాగుంటుందని చెబుతున్నాను.

అధ్యక్షా, ఇలాంటి ముఖ్యమంత్రి గారు రాబోయే కాలంలో దొరకరు కనుక, ఇప్పుడే పనులను చెయించుకోవాలని, త్రాగునీటి వనరులను పెంచుకోడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ కార్యక్రమంతో మొదలుపెట్టాము. ఉచిత్ విద్యుత్ బకాయిలను రద్దు చెయ్యాలని అనుకున్నాము. 1995 నుండి 2004 సంవత్సరం వరకూ అనేక సారు విద్యుత్ ఛార్జీలను పెంచారు. ఆనాడు విద్యుత్ ధరలను పెంచారు. సామాన్యుడు, రైతు విద్యుత్ ధరలను చెల్లించలేకపోయేవారు. 1995 లో 3HP కి 150 రూపాయలు ఉండేది. దీనికి యాభై అయిదు శాతం ధరను పెంచడంతో 2004కు వచ్చేసరికి 825 రూపాయలు అయ్యింది. సత్యదూరమైన మాటలతో వారు రైతులను పక్కదారి పట్టించారు. విద్యుత్ బకాయిలను రద్దు చెయ్యాలని మేము కోరాము. అప్పుడు విద్యుత్ బకాయిలను రద్దు చెయ్యలేదు. ఒక సిస్టమ్యాటిక్ ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ అని, మీరు డిస్టబ్ చెస్తే రెతులకు మేలు జరగదని ఆనాడు అనేక సార్లు చెప్పి మాతోబాటు, రైతులను, రైతుకుటుంబాలను పక్కదారి పట్టించారు.

అధ్యక్షా, నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమంలో ముగ్గురు మీ వల్లే చనిపోయారని అన్నారు. విద్యుత్ ఉద్యమానికి సంబంధించి 11 రోజుల ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది. వామపక్షాలతో పాటు మేము ఉద్యమం చెయ్యడం జరిగింది. అసెంబ్లీ ముట్టడి చేద్దామని అనుకున్న తరుణంలో మా పార్టీకి సంబంధించిన వారిపై, వామపక్ష పార్టీలకు సంబంధించిన వారిపై ఎవ్వరూ చెయ్యలేని విధంగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపి, ముగ్గురిని పొట్టన బెట్టుకున్నారు. నరేందర్ రెడ్డి గారు అప్పుడు లేరు. అయినా వారికి తెలిసి ఉండొచ్చు. అంతర్జాతీయంగా ఈ వార్త ప్రసిద్ధికెక్కింది. రోల్‌బ్యాక్ అన్నందుకు మేము ప్రభుత్వంలోకి వచ్చినతరువాత విద్యుత్‌బకాయిలతోబాటు ఉచిత విద్యుత్‌ని కూడా ఇచ్చాము. తెలంగాణా మెట్ట ప్రాంతంలో అధికంగా 80 శాతం మంది రైతులు ఉచిత విద్యుత్‌తో లాభపడిన మాట వాస్తవం. అది వారికి కూడా తెలుసు. రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలుసని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పావలా వడ్డీ గురించి అనేక సార్లు మాట్లాడారు. మహిళకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయి. పెద్దలు శ్రీ పి.వి. నర్సింహారావు గారు ఈ మూవ్‌మెంట్‌ని మొదలుపెట్టారు. దినదినాభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారికి ఇస్తున్నాము. మేము కూడా వెళ్లి చూసాము. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మీటింగ్స్‌కి అటెండ్ అవ్వడానికి వారిని అటూఇటూ తిప్పారు. వాళ్లు ఏర్పాటు చేసుకున్న నిధిని పదింతలుగా పెంచే ఏర్పాటు ఎప్పుడూ చెయ్యలేదు. ఈనాడు పావలా వడ్డీకి రుణాలు ఇవ్వాలని, అధిక మిత్తిని మేము చేపట్టలేకపోతున్నామని అప్పటి ప్రతిపక్షనాయకులైన రాజశేఖరరెడ్డి గారిని మహిళలు కోరితే, తప్పకుండా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పావలా వడ్డీకి రుణాలు ఇస్తామని అన్నారు.

రా.7.10

పావలా వడ్డీ రుణాలు స్వయం సహాయక బృందాలకు ఎంతో ఉపయోగపడుతున్న రీతిని ఈనాడు వారిలో ఆత్మవిశ్వాసం పెంచే రీతిని ప్రజలందరూ గమనిస్తున్నారు. కావున మీరందరూ వారిని చూసి

నేర్చుకోండి. కాంగ్రెస్ పార్టీ పరంగా ఏర్పాటుచేసే మీటింగ్‌లకు వారికి ఏదో ఇస్తామని చెప్పి తీసుకరావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం వారి అభివృద్ధి విషయంలో చర్యలు తీసుకుంటున్నందున, వారు ఆసక్తి చూపించి మీటింగ్‌లకు రావడం జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారు వస్తున్నందున, వారు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలద్వారా మాకు ఎంతవరకు ఉపయోగపడతాయో, మా నిజ జీవితంలో ఏ విధమైన మార్పు జరుగుతుందో అనే ఆసక్తితో చాలామంది మహిళా సోదరీమణులు ముఖ్యమంత్రిగారు హాజరయ్యే ప్రభుత్వ కార్యక్రమాలకు వస్తున్నారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మీటింగ్‌లకు మేం మహిళా గ్రూపులను రప్పించుకున్నట్లుగా మీరు చెబుతున్నారు.

2008-09 ఆర్థిక సంవత్సరానికి మొన్ననే బడ్జెట్ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. అందులో ఈ పథకం కింద పది వేల కోట్ల రూపాయలు రుణాల కోసం కేటాయించడం జరిగింది. మనమందరం చూస్తున్నాం . 8600 మహిళా స్వశక్తి గ్రూపులకు పావలా ప్రభంజనం ఏవిధంగా ముందుకు వెళుతుందో చూసి పావలా వడ్డీకే రుణాలు కావాలని ఆర్టీసీ కోరుతుంది, రైతు సోదరులు కోరుతున్నారు, చేనేత కార్మికులతో సహా అన్ని వర్గాలవారు ముందుకు వస్తున్నారని ఈ తరుణంలో ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాం . ముఖ్యమంత్రిగారు పావలా వడ్డీకే రుణాలు మహిళా స్వశక్తి గ్రూపులకు ఇస్తూ, కేవలం మాటలకే పరిమితం కాకుండా అమలుచేస్తున్నాం కనుకనే ముఖ్యమంత్రిగారిపై విశ్వాసంతో, మంత్రులపై విశ్వాసంతో అన్ని వర్గాలవారు పావలా వడ్డీకి రుణాలు అడుగుతున్నారు. అది కూడా తప్పు అంటే ఎలా అధ్యక్షా? ప్రజలందరూ ప్రభుత్వంపైన విశ్వాసం చూపిస్తున్నారు కావున మీరు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోతుందని మేం చెప్పే రీతిలో మేం చెబుతున్నాం .

చరిత్రలో నిలిచిపోవాలని చాలా మందికి ఉంటుంది. చరిత్రలో మనం ఏదో మంచి చేయాలనే ఉద్దేశం ఉన్న నాయకులు మా ముఖ్యమంత్రిగారు. అనేక మంది అనేక కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో ఈ దశలో అనేక కార్యక్రమాలకు మొదట నాంది పలికింది 2004 నుంచి 2008వరకు ఈ ప్రభుత్వం నడుస్తున్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామంటే ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డిగారిదే.

భారత ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త డా.మన్మోహన్ సింగ్‌గారు భారతదేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించిన పెద్ద మనిషి. వారు అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల పట్ల, నిర్ణయాల పట్ల ఆకర్షితులై మన గౌరవ ముఖ్యమంత్రిగారిని విషయంలో అనేక సందర్భాలలో కొనియాడడం జరిగింది. ఆయన ఆషామాషా వ్యక్తి కాదు. ఈనాడు జలయజ్ఞం విషయంలో అప్పట్లో సర్ ఆర్థర్ కాటన్ తరువాత భారతదేశంలో ఆ విధంగా కృషిచేస్తున్నారంటే ఆ ఘనత డా. రాజశేఖరరెడ్డిగారే కృషి చేస్తున్నారని చెప్పడం, అది కూడా భారత ప్రధాన మంత్రిగారి నోటి వెంట వినడం చాలా సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రిగారు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరూ కూడా సంతోషంగా స్వాగతిస్తున్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ విషయంలో గానీ, పావలా వడ్డీ విషయంలో, రాజీవ్ ఉద్యోగశ్రీ విషయంలో గానీ, హౌసింగ్ విషయంలో గానీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గృహనిర్మాణ కార్యక్రమం కన్నా అత్యధిక స్థాయిలో ఇండ్ల నిర్మాణం చేస్తున్నది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కేవలం అర్హులైన లక్షలవరకే కాదు, ఇల్లు లేని నిరుపేదలు ఎవరైతే ఉన్నారో, వారందరికీ కూడా ఇల్లు కట్టించాలనే

సదుద్దేశంతో ప్రభుత్వం ముందుకు నడుస్తున్నది. ప్రభుత్వ సబ్సిడీని పెంచడం, అదే విధంగా బ్యాంకు రుణాలద్వారా లింకేజీ చేసి ఆర్థికంగా ముందుకు పోలేని గిరిజనులకు గానీ, దళితులకు గానీ ప్రత్యేక అంశంగా తీసుకొని ఈనాడు ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టాలనే ఉద్దేశంతో దాదాపు 51 వేల రూపాయల పైచిలుకు పేద ప్రజలకు ఇస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మీ మీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ గృహనిర్మాణంలో మీరందరూ పాల్గొంటున్నారు. ఇది వాస్తవం కాదా? ఎక్కడైనా చిన్న చిన్న టెక్నికల్ సమస్యలుంటే వాటిని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. వివిధ కార్యక్రమాలు చేస్తు న్నప్పుడు, ప్రారంభించినపుడు, చిన్న స్థాయిలోని వర్క్ ఇన్స్పెక్టర్ చేసిన తప్పున, అసిస్టెంట్ ఇంజనీర్ లేదా డిప్యూటీ ఇంజనీర్ చేసిన తప్పును, గ్రామ స్థాయిలోని సిబ్బంది చేసిన తప్పులను మ్యాగ్నిఫై చేసి చూపిస్తున్నారు. పెద్ద స్థాయిలో అమలు జరుగుతున్నప్పుడు చిన్న చిన్న తప్పులు జరుగుతుంటాయి. వాటిని సరిచేసుకొని పనులు జరుగుతున్నాయి. ఎవరైన సరిగా అమలు కావడంలేదని కంప్లైంట్ చేస్తే, ఆ కంప్లైంట్ పరంగా వెంటనే చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రిగారితోబాటు, హౌసింగ్ మంత్రిగారు కూడా ఆ ఫిర్యాదులపై తప్పకుండా చర్యతీసుకోమని అధికారులను ఆదేశిస్తున్నారు. నా నియోజకవర్గంలో కూడా నేను చూశాను. కమ్యూనిస్టు పార్టీలకు చెందిన వ్యక్తులు ఇందిరమ్మ గృహాలలో కొన్ని ఇబ్బందులున్నాయని, ఈ తప్పిదాల గురించి కమ్యూనిస్టు పార్టీవారు ఎవరు ఫిర్యాదు ఇచ్చారో నాకు తెలియదు గానీ, హౌసింగ్ మంత్రిగారినుంచి జిల్లా స్థాయి అధికారులకు వెంటనే సూచనలు వచ్చాయి. ఎటువంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి వాటిని సరిదిద్దుకోవాలని, తప్పిదాలు చేసిన సిబ్బందిపై తగిన చర్య తీసులకోవాలని ఆదేశాలిచ్చారు. ఇంకా పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకవెళ్లాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈ విధంగా కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నాం, కేవలం అరవై లక్షలకే పరిమితం కాకుండా కోటి గృహాలవరకు కూడా నిర్మించాలనే సత్ సంకల్పం గౌరవ ముఖ్యమంత్రిగారి మదిలో ఉందో, దానిని అమలుపరచేందుకు రాబోయే సంవత్సరంలో ఇందిరమ్మ మూడవ దశకింద తప్పకుండా ఫలితాలు అందుతాయని నేను మనవిచేస్తున్నాను. తప్పకుండా పెద్దఎత్తున చేస్తాం .

ఒకపక్కన ఇరిగేషన్ ప్రాజెక్టులు, అదే విధంగా హౌసింగ్ కార్యక్రమాలు చేస్తుంటే, వాటి నిర్మాణానికి కావలసిన సిమెంట్, స్టీలు చాలా అవసరం. సిమెంట్ కంపెనీల విషయంలో, స్టీలు కంపెనీల విషయంలో బురదజల్లడానికి ప్రయత్నం చేస్తుండడాన్ని మనం చూస్తున్నాం. ఖనిజ సంపద రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నందున కంపెనీలను ముందుకు తీసుకవెళ్లాలనే దృక్పథంతో రాబోయే కాలంలో ఏ ప్రభుత్వాలు వచ్చినా, వాటికి ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశంతో సిమెంట్, స్టీలు పరిశ్రమలను ప్రోత్సహిస్తుంటే longtime perspective, long term planning లేని తెలుగుదేశం పార్టీవారు వారి మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా శోచనీయం. ఒక పరిశ్రమ రాష్ట్రంలో వచ్చిందంటే కొన్ని వందల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశముంది.

గౌరవ మంత్రివర్యులు స్పెషల్ ఎకనామిక్ జోన్ ద్వారా ఈనాడు ఇంప్రూవ్ చేస్తున్నారు. చాలామంది గౌరవసభ్యులు కూడా చైనాలో ఎస్ఈజడ్లను చూడడం జరిగింది. మీరు కూడా చూశారు. మనం కూడా చాలా ఫ్యాక్టరీలకు వెళ్లాం . చైనాలో అనేక నగరాలను సందర్శించాం . ఒక్కొక్క ఎస్ఈజడ్ ఒక్కో సిటీగా ఏర్పడింది. అక్కడ మౌలికవసతులు పెరగడంతోపాటు ఉద్యోగావకాశాలు భారీగా పెరిగాయి. చైనాలో ఏ నగరానికి వెళ్లినా అక్కడ ఒక ఎస్ఈజడ్ ఏర్పాటుచేయడం జరిగింది. పారిశ్రామిక విధానం గురించి చెప్తూ చైనా విషయం ఎందుకు చెపుతున్నారని అడగవచ్చు. మీ నాయకుడే అక్కడున్న అనేక కార్యక్రమాలపట్ల అవగాహన

పెంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టి గత ప్రభుత్వ కాలంలో శాసనసభ్యులను చైనాకు పంపించారు. మేం చెబుతున్న ఎస్‌ఈజడ్‌ల విషయంలో గానీ, అక్కడి పారిశ్రామిక విధానంలో గానీ, ఇప్పుడు హైదరాబాదుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ మల్టీ నేషనల్ కంపెనీ చైనాలోని ప్రావిన్స్‌లొ వారి షాప్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి భూమిని ఉచితంగా ఇవ్వడంతోబాటు, మౌలిక వసతులను పూర్తిగా కల్పించి, బిల్డింగ్ కట్టి ఇచ్చి, యాభై శాతం వేతనాలు కూడా ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. ఈ విధమైన నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్‌ఈజడ్‌లతోబాటు అనేక కొత్త పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ప్రయత్నం చేస్తుంటే దానిపైన బురదజల్లుతున్నారు.

రా.7.20

ముఖ్యమంత్రి గారి ప్రోత్సాహం లేకుండా, వారి పోరాట పటిమ లేకుండా హైదరాబాద్ సిటీకి ఫ్యాబ్ సిటీ వచ్చేదా అనే విషయం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఫ్యాబ్ సిటీ గురించి అనేక రాష్ట్రాలు పోటీ పడితే ముఖ్యమంత్రి గారి ప్రోద్బలం వల్ల, నిరంతర పోరాటం వల్ల ఫ్యాబ్‌సిటీ ఇక్కడకు వచ్చింది. దాని ఫలాలు వెంటనే అందడంలేదని ఆందోళన చెందుతున్నారు. ఏ ఫ్యాక్టరీ చేపట్టినా, ఏ పరిశ్రమ చేపట్టినా వెంటనే రిజల్ట్సు ఎక్కడా రావు. కానీ పెట్టుబడులను ఆకర్షించే పనిలో భాగంగా మనం ఏ విధంగా ముందుకు సాగాలి అనే ఆలోచనతో గౌరవ ముఖ్యమత్రి గారు ముందుకు వెళుతున్నారు. ఫ్యాబ్‌సిటీ రాబోయే కాలంలో హైదరాబాదుకే కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఒక మణిరత్నంగా హార్డ్‌వేర్ రంగంలో ఉండటం తథ్యం. రాబోయే కాలంలో హార్డ్‌వేర్‌కు సంబంధించిన ఏ టెక్నాలజీ గానీ, రాబోయే వాల్యు యాడెడ్ టెక్నాలజీస్ ఏవైతే ఉన్నాయో ఇక్కడ నుంచే మొదలు కావడం జరుగుతుంది. Hyderabad is not only a Software capital tomorrow, it will become a hardware capital too అని వారి డిక్షనరీస్‌లో రాసుకోవడం, డిక్షనరీ పరంగా నడవడం చూస్తున్నాం. విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో తెలంగాణా విషయానికొస్తే కరీంనగర్ జిల్లాలో NTPC విద్యుదుత్పాదన ప్లాంట్ ఉంది. తెలంగాణా ప్రాంతంలో ఇంకో విద్యుచ్ఛక్తి ప్లాంటును తీసుకు రావాలని వరంగల్ జిల్లా, భూపాల్‌పల్లి గ్రామంలో 500 మెగావాట్ల పవర్ ప్లాంట్‌కు ఫౌండేషన్ స్టోన్ వేసి రాబోయే 6 నెలల్లో కమిషన్ చేయాలని ఒక ఆలోచనా దృక్పథంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జెన్‌కోను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పెట్టుబడిదారులను ప్రోత్సాహం చేసిన తెలుగుదేశం పార్టీ వారు జెన్‌కోను అసలు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉన్న తరుణంలో ప్రస్తుతం జెన్‌కో ప్రభుత్వ సంస్థ గనుక జెన్‌కో ద్వారానే ఈనాడు మనకు కోల్ లింకేజీ కూడా ఉన్న నేపథ్యంలో ఇక్కడ గానీ, అదే విధంగా ఆంధ్రా ప్రాంతంలో గానీ, కొత్తగూడెంలో గానీ రాబోయే కాలంలో వెంకట్రావు గారి నియోజక వర్గంలో మరొక పవర్ ప్లాంట్ తీసుకు రావాలనే ఆలోచన చేస్తున్న తరుణంలో మేము కూడా మా దగ్గర బొగ్గు సంపద ఉన్నది, పక్కనే గోదావరి నది ఉన్నది, మా నియోజక వర్గంలో ఖచ్చితంగా 500 మెగావాట్ల ప్లాంటు ఏర్పాటు చేయాలని గౌరవ ముఖమంత్రి గారి దృష్టికి తీసుకు వెళితే, ఆ విషయం గౌరవ మంత్రి షబ్బీర్ అలీ గారితో చెప్పి feasibility study కూడా తెప్పించడం జరుగుతున్నది. అది ఒక positive line of thinking అని చెప్పడానికి నేనీ విషయాలను చెబుతున్నాను. ట్రాన్స్‌కో విద్యుత్ సరఫరా చేసే విభాగాన్ని కూడా గ్లోబల్ స్టాండర్డ్‌కు చేరుకుంటున్నాయని పెద్ద మాటలు చెప్పిన వారు ఈనాడు ఉచిత కరెంటు ఇస్తున్న సమయంలో గానీ, విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన తరుణంలో గానీ ఈనాడు అనేక అవాంతరాలు వచ్చిన తరుణంలో గానీ ఈ సరఫరా చేసే కార్పోరేషన్ భారతదేశంలోనే మంచి పేరును తీసుకొని రావడానికి ముఖ్యమంత్రి గారు అహర్నిశలు కృషి చేసి, రైతు సోదరులకు ఏడు గంటలు నిరంతరం కరెంటు ఇచ్చే కార్యక్రమంలో ఎక్కడా వెనుకాడకుండా విద్యుచ్ఛక్తి సరఫరాను ముందుకు తీసుకు వెళ్తున్న వైనం కూడా గుర్తుంచుకొని ఆరైతు సోదరులు ముఖ్యమంత్రి గారి పైన విశ్వాసం చూపిస్తున్నారు.

రైతు సోదరుల విశ్వాసాన్ని పక్కన బెట్టి తెలుగుదేశం పార్టీ వారు అవిశ్వాసాన్ని పలుకుతున్నారు. ప్రజల నాడి చూసి, ప్రజల విశ్వాసం ఏ విధంగా పోతుందో దాని పరంగా మీరు నిలబడితేనే మీ పార్టీ నిలబడుతుంది తప్ప ప్రజలు విశ్వాసం చూపిస్తున్న తరుణంలో మీరు అవిశ్వాసం చూపెడితే మీ పార్టీ ఎక్కడ కూడా నిలవడం జరుగదు. రాబోయే సంవత్సరం కాలంలో తప్పకుండా ప్రజలు మీకు గుణపాఠం చెప్పక తప్పదని మనవి చేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాల్లో ఏమి చేసారని అంటున్నారు. నేను స్టాటిస్టిక్స్ చెప్పడం లేదు. నేను జనరలైజ్ సబ్జెక్ట్ చెబుతున్నాను. స్టాటిస్టిక్స్ చెప్పేందుకు గౌరవ మంత్రివర్యులున్నారు, వారు చెప్పడం జరుగుతుంది. సంక్షేమ కార్యక్రమాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించిన స్టూడెంట్లకు మెస్ ఛార్జీలు, హాస్టల్ ఫీజు గణనీయంగా పెంచడం జరిగింది. మైనారిటీ సోదరులకు ఎక్కడా రాజీ పడకుండా పేదరికంలో ఉన్న మైనారిటీలను సాంఘికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్లే కార్యక్రమంలో భాగంగానే హాస్టల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల విషయంలో ఇన్ని కార్యక్రమాలను చేపడుతున్న తరుణంలో ఏమీ చేయడం లేదని, ఇంకేదో చేయాలని మీరు చెబుతున్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించి బిజెపీ కి చెందిన కిషన్‌రెడ్డి గారు ఏ విషయంలో శాచ్యురేషన్ అని అడుగుతున్నారు, దేవేందర్‌గౌడ్ గారు కూడా చెప్పారు. ప్రగతి విషయంలో, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలో, హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పుల విషయంలో శాచ్యురేషన్, మెస్ ఛార్జీల పెంపులో శాచ్యురేషన్, ఇందిరమ్మ ఇళ్లను కట్టుకోవాలి, పేద వాళ్లు పూర్తి స్థాయిలో ఇళ్లను కట్టుకొనే విషయంలో శాచ్యురేషన్, పెన్షన్‌లు ఇవ్వాలనే శాచ్యురేషన్ స్థాయి, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే విషయంలో శాచ్యురేషన్ స్థాయి, నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సాగుచేసుకోవడానికి భూమి కావాలంటే భూమిని కొనైనా పేదవారికి ఒక ఎకరమైనా భూమిని ఇవ్వాలని శాచ్యురేషన్ భావంతో ముందుకు పోతున్నారు. నెగో హాలిక్ అని కొత్త వెబ్‌స్టర్ డిక్షనరీలో చూసాము. నెగటివ్ మీనింగ్‌లో శాచ్యురేషన్ పాయింటు తీసుకొని మా మీదనే ఉపయోగించుకొనాలంటే గొప్ప అర్థం ఇచ్చే విషయంలో శాచ్యురేషన్ అనే పదానికి వేరే అర్థం ఇవ్వకుండా, ఆ భావాన్ని రాబోయే కాలంలో ఒక మంచి ఉద్దేశాన్ని 10 సంవత్సరాలకో, 15 సంవత్సరాలకో మీకు అధికారం వచ్చినప్పుడు దీన్ని ఉపయోగించుకోండి. 2020 వరకు కూడా మీరు అధికారంలోకి వచ్చే అవకాశం లేని తరుణంలో ఈ శాచ్యురేషన్ విషయంలో మీ పార్టీ ప్రయోజనాలు ఏ విధంగా శాచ్యురేషన్ చేసుకోవాలో ఆలోచించమని కోరుతున్నాను.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి నుంచి సభకు అంతరాయం)

కిషన్‌రెడ్డి గారూ, అన్యాయం కాదు, మీరు కూడా 185 మంది సభ్యులున్న పార్టీని ఎంచుకోండి మీకు కూడా ఎక్కువ సమయం ఇవ్వడం జరుగుతుంది. మీరు ఒక్కరే ఉంటారు. మీకు ఒక్కరికి ఎక్కువ సమయం ఇస్తున్నారు. మొట్టమొదటి సారి ఎన్నికైన మా శాసన సభ్యులు మేము ఇంత మందిమి ఉన్నాం, ఒక్కసారి కూడా అవకాశం రాదని బాధపడుతూ ఉంటారు. కానీ ఈ డెమొక్రటిక్ సిస్టమ్‌లో పార్టీలకు అవకాశం ఇవ్వాలని ఒక విశాల హృదయంతో ప్రభుత్వం ఉంది. మా స్పీకర్ గారికి కూడా అందరినీ కలుపుకొని వెళ్లాలనే ఉద్దేశం ఉంది కాబట్టి మీకు కూడా పదే పదే అవకాశాలు దొరకడం చాలా సంతోషం. మీరు ఇచ్చే పాజిటివ్ దృక్పథాన్ని తీసుకోవడానికి మేము రెడీగా ఉన్నాం. నేను వ్యతిరేకించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరంగానే ఒక సెంటిమెంట్ ఉంది కాబట్టి ఒక నిర్ణయానికి వచ్చి ఆ ప్రాజెక్ట్ పేరు పెట్టారు. నా ప్రాంతానికి నీరు రాకున్నా జిల్లాకు నీరు వస్తుందని ఆ పేరు పెట్టడం జరిగింది. మేము సర్వదా ఆ కుటుంబం తరపున ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి గానీ

ప్రభుత్వ పరంగా నడిచే ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసే అవకాశం కూడా మీ ద్వారా దొరికింది. తప్పుల, తడకలు జరిగాయని మీరంటున్నారు. ఎక్కడైతే తప్పు, తడకలు జరిగాయో తప్పకుండా ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి గారు గానీ, సంబంధిత మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది.

రెండు రూపాయలకు కిలో బియ్యం విషయానికొస్తే, సంక్షేమం అంటే అన్నీ ఇస్తున్నా.......

(ఆవు కథ మాదిరి అయిపోయింది సార్ అని సభ్యులు శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు)

ఆవు కథ కాదండి, మీకు ఎన్ని సార్లు చెప్పినా మేనేజిమెంట్‌లో రీఇన్‌ఫోర్స్‌మెంట్ థియరీ అని ఉంటుంది, రీఇన్‌ఫోర్స్‌మెంట్ థియరీ అంటే ఏమిటంటే పీటర్ డ్రక్కర్ అని ఒక మేనేజిమెంట్ ఫిలాసఫర్ చెప్పింది ఏమంటే ఎవరైతే వినియోగదారుడు, ఉదాహరణకు టిడిపి వాళ్లు అనుకుంటే ఈ ప్రాడక్ట్ బాగుంది, బాగున్నా, ప్రాడక్ట్ బాగా లేదని అనుమానాలు.
రా.7.30

వినియోగదారులకు ప్రాడక్టు బాగుంది, ఇది అన్ని అవసరాలు తీర్చే ప్రాడక్టు అని చెప్పి ఆ ప్రాడక్టు విషయంలో మీరు వినియోగదారులకు నమ్మకం కలిగించడానికి, నాణ్యత పరంగా ఎక్కడా కూడా రాజీపడకుండా ముందుకు తీసుకెళ్లాలంటే, చెప్పిందే పదిసార్లు చెప్పాలని, ఆవిధంగా చెబితే తప్పకుండా వినియోగదారుడు ఒప్పుకుంటాడని, లేనిపక్షంలో ఆ వినియోగదారుడు మన దాకా వచ్చే అవకాశం లేదని చెప్పాడు. కానీ మాకు ఇంకా ఆశ వుంది అధ్యక్షా. మేము ఆశావాదులం. ఇంకొక సంవత్సర కాలంలో వీరి బుద్ధి మారకపోతుందా అని మేము మంచి విషయాలు చెప్పి, వారిని మంచిదారిలో నడిపించే ప్రయత్నం చేస్తున్నాం. కానీ దాన్ని కూడా అనేక రకాలుగా తప్పుదారి పట్టించే అవకాశం వుంది.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఆయన **పీటర్ డ్రక్కర్** గురించి చెబుతున్నాడు సార్. సరే, నాగం జనార్ధనరెడ్డి గారు ఏం చెప్పారంటే, ఆవు కథ చెప్పిందే చెబుతున్నారు అనే విషయం చెప్పారు. ఆయన వాస్తవాన్ని ఒప్పుకున్నందుకు సంతోషం సార్. పదే,పదే చెప్పిందే చెప్పి, చెప్పిందే చెబితే తప్ప ఈ జనం అర్థం చేసుకోరనే భ్రమ, బాధ కాంగ్రెసుపార్టీలో వుంది కాబట్టి, చెప్పిందే చెప్పి అది సత్యమో, అసత్యమో కానీ 'ఆవు తెల్లగనుండు' అని చిన్నప్పుడు చెప్పినట్లుగా చెబుతున్నారు సార్. **పీటర్ డ్రక్కర్** అసలేం చెప్పాడో దాన్ని పక్కన పెట్టి మిగిలింది చెబుతున్నాడు. ఆయనేం చెప్పాడు సార్? Find the need and fill it అన్నాడు. అయ్యా ప్రజల అవసరాలు ఇవీ, ఇవీ అని, మేము నెత్తి మొత్తుకుని చెబుతుంటే, ఆ అవసరాలను తీర్చడానికి వారు ప్రయత్నం చేయకుండా, కాదు ప్రజల అవసరాలు ఇవే, ఇవే, మేము ఇవి చేస్తున్నాం, చేస్తున్నాం అని చెప్పుకుని, వాళ్లు భ్రమలో వున్నారే తప్ప, ఇది నిజంగా పీటర్ డ్రక్కర్ థియరీ కాదు. ఇది గోబెల్స్ థియరీ సార్, వాళ్లు చెప్పిందే పదే పదే చెప్పి అది నిజం చేయాలనే థియరీ సార్.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఇప్పటికైనా మా మిత్రుడు కేశవ్ గారు, ఆ నెగటివ్ ఆలోచనల నుంచి బయటపడతారేమోనన్న ఒక ఆశాభావంతో చెప్పాం. కానీ వారి పార్టీలో ఏది మాట్లాడినా దానికి ఉల్టా ఆలోచన చేయాలని ట్రైనింగ్ ఇస్తారేమో అధ్యక్షా. ఆవిధంగా అయితే మాకెప్పుడూ ట్రైనింగ్ ఇవ్వలేదు. We always think and behave positively. ఈ రోజు ఆవు కథ అంటున్నారు కాదు, నెగటివ్ థింకింగ్ అధ్యక్షా. మా

కేశవ్ గారు చెప్పారు అధ్యక్షా. ఈ రోజు మేము ఒక మంచి పనిచేస్తున్నాము. మేము ఇళ్లు కట్టిస్తున్నాము మీరు చూస్తున్నారు అని మేమంటే, లేదు మేము చూడటం లేదు అంటున్నారు. ఆ ఇళ్ల దగ్గరకు పోతున్నాం గాని మేము చూడటం లేదు, చూడటం లేదు అంటున్నారు. అక్కడ ఇళ్లకు శ్లాబ్ పడుతుందంటే, శ్లాబ్ పడటం మాకు కనపడటం లేదు అంటే మేమేం చెబుతాం అధ్యక్షా. మేమేం చెబుతున్నాం, శ్లాబ్ పడుతుంది, శ్లాబ్ మంచిగా వుంది, పేద ప్రజలు ఇళ్లలో వుంటున్నారు, ఆ విధంగా వుంటున్నది కూడా వాస్తవం కాదని చెప్పే రీతిని మర్చిపోండి. పాజిటివ్ ధృక్పథంతో ఆలోచన చేయండి. దయచేసి ఆ నెగటివ్ థింకింగ్ నుంచి బయటపడండి. ఎందుకంటే దేశ ప్రజలు కొంతమంది మీ యూఎన్‌పీఏ మీద నమ్మకం పెట్టుకుని వున్నారు, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా రాబోయే కాలంలో కొంతమంది కాకపోయినా కొంతమంది మిమ్మల్ని నమ్ముకుని వున్నారు కనుక, వారిని సరైన దిశలో తీసుకుపోవడానికి మీరు ప్రయత్నం చేయాలని చెబుతున్నామే తప్ప, మీ వైఖరిని తప్పుపట్టడానికి నేనెవర్ని. కానీ ఒక మంచి దృక్పథంతో వెళ్లండి. ఒక పాజిటివ్ ధృక్పథంతో వెళ్లాలని మేం కోరుతున్నాం. ఈ విషయాన్ని ప్రత్యేకించి ఆవు కథ అంటున్నారు పెద్దలు. కానీ ఇది ఎద్దు కథ .. ఒంగోలు జాతి ఎద్దు మాది . ఈనాడు బుల్ .... **డోయర్.** Next half century వరకు కూడా ఇక్కడ వుండేది బుల్...

('ఒంగోలు జాతి పశువులు అంతరించి పోతున్నాయి చూడండి' అని గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ అనసాగారు. )

ఇక్కడ వుండి మేం రాష్ట్రాన్ని పరిపాలించే కార్యక్రమం కూడా, ఈనాడు ఒంగోలు జాతిపరంగా ముందుకు వెళ్లే ఎద్దే తప్ప ఇంకేది కాదని మనవిచేస్తున్నాను. ఈనాడు మీ అందరికీ ఒక మాట మనవి చేస్తున్నాను. అనేక కార్యక్రమాలు వున్నాయి.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు తమ స్థానం వద్ద లేచి నిలబడి అంతరాయం కలిగించసాగారు )

Please don't try to divert the topic Narendra Garu....**దయచేసి డయగ్రేట్** చేయకండి. ఈనాడు మరి గేదెలు అంతరించిపోతున్నాయని పశుక్రాంతి పథకం తీసుకువస్తున్నాము. అది కూడా కనపడకుండా పోతే ఎట్లాగండి? పశుక్రాంతి పథకం మీ ముందు పెట్టాం.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారు 'అది పశు భ్రాంతి పథకం ' అని అన్నారు )

మీరు చెప్పినట్లుగా అది పశు భ్రాంతి కాదు. మీరున్న సమయంలో గేదెలు అంతరిస్తున్న పరిస్థితులు ఏర్పరిచారు, కాబట్టి ఈ రోజు ఎస్సీలకు సంబంధించి వారిని కూడా ముందుకు తీసుకువెళ్లాలని, పశు క్రాంతి పథకాన్ని ముందుకు తీసుకురావడం జరిగింది. నిజంగా చెబుతున్నాం, ఇది చాలా దురదృష్టకరం. ఈనాడు కొంతమంది మేము కనులుండీ చూడలేమంటారు, కొంతమంది చెవులుండీ వినలేమంటారు, మరికొంతమంది జనం తీర్పు చెప్పినా ఆ తీర్పు ప్రకారం నడవాలనే ఆలోచన మేం చేయమని అంటారు, అందులో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులందరూ. అందుకోసమే మార్పు కోరుతున్నాము.

('ఔను... మేమూ మార్పు కోరుతున్నాం' అని గౌరవ సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి గారు అన్నారు )

మాకు ఎలక్షన్ ఇప్పుడు లేదు, సంవత్సరం మీద ఒక నెలరోజులుంది. ఆ సమయంలోనే మీలో మార్పు తీసుకురావాలి, తెచ్చుకునే ప్రయత్నం మీరు చేయండి. మేము కూడా ఆ భగవంతుణ్ణి, ఆ అల్లాని, ఆ ఏసుక్రీస్తును అందరినీ కూడా ప్రార్థిస్తున్నాం. వీరికి మంచి మనస్సు, మంచి బుద్ధి ఇవ్వాలని, అదేవిధంగా మంచి హృదయంతో మేము చేసే ఆలోచనలు సరైన దిశలో తీసుకెళ్లి ఒక మంచి విజన్, పేదవాడికి ఉపయోగపడే కార్యక్రమాలు మేం చేస్తున్నందుకు, పూర్తి స్థాయిలో వారి నుంచి సహకారం అందించే ప్రక్రియ చేపట్టాలని కోరుతున్నాం.

('ప్రజలు సమాధులు కడతారు' అంటూ సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి గారు అన్నారు)

ఈనాడు ఎవరుఎవరికి సమాధి కడతారో ప్రజలు చెబుతారు అధ్యక్షా. ఈనాడు ఎవరెవరికి ఏం చేస్తారో ప్రజలు చెబుతారు. అధ్యక్షా, ఈనాడు ఏ రాజకీయపార్టీ అయినా ప్రత్యేకించి మా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలన్నింటినీ కూడా సమతులాభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ముందుకు వెళుతున్న తరుణంలో, ఇరిగేషన్ విషయంలో మేము ఇంతకుముందే చెప్పాం. ఈనాడు మీ ప్రాంతానికి సంబంధించి ఉదాహరణ చెబుతున్నాను. గుప్త అలీసాగర్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టడం, అది కంప్లీట్ చేయడం జరిగింది. దానివల్ల వంద కోట్ల రూపాయల మేరకు పంటను ఆ ప్రాంత రైతులు తీసుకోగలగడం జరిగిందా, లేదా, ఒక్కసారి మీ ద్వారా సభ్యులకు తెలియజేయాలి. అదేవిధంగా ఈనాడు మెదక్‌లో వరంగల్ జిల్లా, ఖమ్మం జిల్లా, నల్గొండ జిల్లాల నుంచి ఎప్పుడు కూడా సాగునీరు వస్తుందని కూడా ఊహించలేదు. మా గౌరవ మంత్రివర్యిణి సబితా ఇంద్రారెడ్డి గారు కూడా చేవెళ్లకు నీళ్లు వస్తాయి, రావాలి అన్న ఆకాంక్షతో అడిగినప్పుడు, వారు అడిగిన వెంటనే రాబోయే కాలంలో చేవెళ్ల దాటి మన ఆంధ్రరాష్ట్ర బార్డర్ వరకూ కూడా సాగునీటిని అందించే అవకాశం ఈనాడు ముఖ్యమంత్రిగారు కల్పించారు.

(ఈ సందర్భంలో 'ఆ నీళ్లే అసెంబ్లీలోకి వచ్చాయి, కాళ్లు తడిచి పోతున్నాయి, పాదాలు పైన పెట్టుకుని నడుస్తున్నాము' అని గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ అన్నారు. )

ఈనాడు మేము చెబుతున్నాం. మీరు ఇవాళ ఒక ప్రాజెక్టు చేపడితే, రేపటికి నీళ్లు కనపడాలంటే కనపడవు. అందుకోసమే you change your vision, your attitude and your mind-set. నేను ఈ రోజు మైండ్ సెట్ మార్చుకోవాలని చెబుతున్నాను. నేను ఎందుకంటున్నానంటే, మేము అక్కడ (ప్రతిపక్ష స్థానంలో) కూర్చున్నప్పుడు ఎప్పుడూ, ఇక్కడ (అధికారపక్షంలో) కూర్చున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 'మీరు మైండ్ సెట్ మార్చుకోవాలి' అనేవారు. నేను ఎప్పుడూ ఆలోచన చేసేవాడిని. నిజంగా పాజిటివ్‌గా ఆలోచించేవాణ్ణి. నా నియోజకవర్గంలో ఎక్కడైనా తప్పిదాలు జరిగినా నిజంగా పాజిటివ్ ధృక్పథంతో పోవాలని, పార్టీలకు సంబంధించి వ్యవహారాలు వచ్చినా కూడా మైండ్ సెట్ మార్చుకుందామని ఆలోచిస్తూ, అంత ఓపెన్ మైండ్‌తో పార్టీల పరంగా ముందుకుపోతున్నాము. తెలంగాణా జిల్లాలకు సంబంధించిన విద్యావకాశాల గురించి చెబుతున్నాను. ఈనాడు ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ ఇవ్వాలనే కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే నల్గొండలో ఒక యూనివర్సిటీని, నిజామాబాద్‌లో ఒక యూనివర్సిటీని, అదేవిధంగా స్పెషలైజ్డ్ మెడికల్ ఫీల్డ్‌లో ఒక నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్‌ను, అదేవిధంగా ఐఐటీలకు సంబంధించి తెలంగాణ ప్రాంతంలో ఐఐటీని ఏర్పాటు చేయాలని, మెదక్‌లో ఒక ఐఐటీని, బాసర కేంద్రంగా ట్రిపుల్ ఐటీని, కరీంనగర్‌లో 11 వ తేదీనాడు యూనివర్సిటీ పరంగా ఫౌండేషన్ కూడా చేయబోతున్నాము. దీన్ని ఇప్పటివరకు కరీంనగర్ జిల్లా ప్రజలు ఊహించలేదు.

రా.7.40

కరీంనగర్‌లో 11వ తారీఖు నాడు యూనివర్శిటీ పరంగా ఫౌండేషన్ చెయ్యబోతున్నాము. ఇప్పటివరకు కరీంనగర్ జిల్లా ప్రజలు కూడా ఊహించలేదు. ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క యూనివర్శిటీని చేపట్టాలనేది మా ఆలోచన. ఆ ఆలోచనను ఇంప్లిమెంట్ చెయ్యాలనే ఉద్దేశ్యం బలంగా కలిగిన వ్యక్తి మన ముఖ్యమంత్రి డా. రాజశేఖర్ రెడ్డిగారు. ఎక్కడైతే విద్యాపరమైన అసమానతలు ఉన్నాయో అక్కడ సమానమైన అభివృద్ధిని తీసుకురావాలనేది మా ప్రభుత్వం యొక్క ఆలోచన. ఈనాడు కాన్సెప్ట్ స్కూల్ విషయంలోగానీ, గురుకుల పాఠశాలల విషయంలోగానీ తెలంగాణాలో అత్యధిక విద్యాలయాలను స్థాపించే భాగంలో ఇంతకుముందు మా మిత్రులు చెప్పిన విధంగా కస్తూరిబా విద్యాలయాలు , ఎస్.సి గరల్స్ హాస్టళ్ల విషయంలో కూడా ప్రతి నియోజక వర్గంలో ఒకటో, రెండో కస్తూరిబా బాలికా విద్యాలయాలను నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నాము. ఇవన్నీ చేస్తున్నాకూడా ఈనాడు విద్యాపరంగా ఇంకా కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యను పక్కన పెట్టారు. తెలంగాణా ప్రాంతంలో విద్యావకాశాలు సన్నగిల్లిపోయాయి అంటూ అన్ని పార్టీలవారు అసత్యప్రచారాలు చేపడుతున్నారు. ఇవన్నీ సత్యదూరమైనటువంటి మాటలు. ఈనాడు అనేక రంగాలలో తెలంగాణా ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలనే కాంక్షతో , గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు నడుస్తున్నారు.

అధ్యక్షా, తెలంగాణా మరియు ఇతర ప్రాంతాలకు సంబంధించిన 610 జి.వో గురించి రెండు నిముషాలు మనవి చేసి కన్‌క్లూడ్ చేస్తాను. గతంలో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు 610 జివో కు సంబంధించి హౌస్ కమిటీ వెయ్యడం జరిగింది. హౌస్ కమిటీకి పెద్దలు ప్రకాశ్‌రెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నారు. మేము కూడా హౌస్‌కమిటీలో సభ్యులుగా ఉన్నాము. ప్రభుత్వ పరంగా ఉన్న స్టాటిస్‌టిక్స్ గానీ, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో కొన్ని ఇబ్బందికరమైన వాస్తవాలను వెలికి తీయలేకపోయాము. అప్పుడు హోంమంత్రిగారు కూడా మేము పడుతున్న ఇబ్బందులను గమనించారు. ఈనాడు కాబినెట్ సబ్‌కమిటీ వేసి ఉన్న వాస్తవాలను గమనించి , అనేక సంవత్సరాలుగా రికార్డుల పరంగా ఉన్న వాస్తవాలను గమనించి వాటిని పరిగణనలోకి తీసుకొని వాటిని ప్రక్షాళన చేసి 610 జివోకు వ్యతిరేకంగా వచ్చిన ఉద్యోగస్తులను వెనక్కు పంపించడం జరిగింది. హోం డిపార్టుమెంట్‌లో కొన్ని కారణాల వల్ల కొందరు కోర్టుకు వెళ్లడంతో ఆగిపోయింది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో కూడా కోర్టుకు సంబంధించిన విషయాల వల్ల ఈ ప్రక్రియ ఆగిపోయింది. కానీ హౌసింగ్ డిపార్టుమెంట్‌లో, ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో గానీ , ఎనర్జీ, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్టుమెంట్‌లలో , ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌లలో 610 జివో కి విరుద్ధంగా పనిచేసేవారిని వెనక్కి తిప్పి పంపించడం జరుగుతోంది. హైదరాబాద్ ఫ్రీ జోన్ గా ప్రకటించి తెలుగుదేశంపార్టీ ఇష్టారాజ్యంగా డెప్యుటేషన్లు చేసిన వైనం అందరకూ తెలుసు. పెద్దలు జనార్దనరెడ్డిగారు అప్పుడు పంచాయితీరాజ్ శాఖామాత్యులుగా ఉన్నారు. హోంమంత్రిగా దేవేందర్‌గౌడ్ గారు ఉన్నారు. అప్పుడు కూడా తెలంగాణా ఆఫీసర్లకు సంబంధించిన వాళ్లు ఎంతోమంది ఇది ఫ్రీజోన్ కాదు, 6 వజోన్ కింద ఉండాలి అని రిప్రజంట్ చేశారు. కానీ అప్పటి ప్రభుత్వం వారు ఆ విషయాన్ని పెడచెవిని పెట్టారు. కాంగ్రెస్ పార్టీ 610 జీవోను అమలు చేస్తామని కంకణం కట్టుకొని ఉన్న తరుణంలో రాజశేఖరరెడ్డిగారు ధైర్యంగా హైదరాబాద్ ఫ్రీజోన్ కాదు, 6వ జోన్ అని చెప్పడం జరిగింది. 1985 లో వారి ప్రభుత్వ హయాంలోనే ఈ జీవోను తీసుకురావడం జరిగింది. 22 సంవత్సరాలు అమలు చెయ్యకుండా ఇప్పుడు మా మీద నిందలు వేస్తున్నారు. మా ప్రభుత్వం 18 వేల మంది ఉద్యోగస్తులను వారి వారి స్థలాలకు ట్రాన్స్‌ఫర్స్ చేసి తిరిగి పంపించడం జరిగింది. ఈ విధంగా ప్రణాళికా

బద్ధంగా ఒక కార్యక్రమం తరువాత ఒక కార్యక్రమం చేపట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడుతుంటే మా మీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు.

అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక చిన్న కథ మనవి చేస్తాను. ఒక ఊరిలో చంద్రయ్య అనే సర్పంచ్ ఉండేవారు. తరువాత కాలంలో ఒక విద్యావంతుడు, ప్రజలకు మంచి చెయ్యాలనే ఉద్దేశం కలిగిన రాజన్న అనే ఇంకొక యువకుడు ఆ గ్రామానికి సర్పంచ్ అయ్యాడు. రాజన్నను చూసి చంద్రయ్యకు ఈర్ష్య పుట్టింది. ఈ రాజన్నకు ప్రజలంతా పూర్తి స్థాయిలో ఆశీర్వాదం పలుకుతున్నారు. రాజన్న గ్రామానికి మంచి పనులు చేస్తున్నాడు. మంచి పనులు చెయ్యడంతో పాటు మంచి పేరు సంపాదించుకుంటున్నాడు కనుక ఎలాగైనా ఈ రాజన్నను డిస్‌క్రెడిట్ చెయ్యాలని ఉద్దేశ్యంతో చంద్రయ్య గారు బజారులో వెళ్లేటప్పుడు రోజూ ఇతను మంచివాడు కాదు, ఇతను మంచివాడు కాదు అనేవాడు. ఇలా రోజూ అనేసరికి రాజన్నకు బాధకలిగి ఒక పెద్దమనిషి దగ్గరకు వెళ్లాడు. అప్పుడు ఆ పెద్దమనిషి చంద్రన్న పది సంవత్సరాలు సర్పంచ్‌గా చేశాడు. ఇప్పుడు అతనికి అధికారం లేదు. ప్రజలంతా రాజన్న మంచివాడు అని అంటూంటే అతనికి మానసికంగా ఇబ్బందిగా ఉంది. కాబట్టి చంద్రయ్య ఏమన్నా నువ్వు పట్టించుకోవద్దు అని చెప్పారు. సరే రాజన్న తనకు చేతనైనంత మంచి పనులను చేసుకుంటూ చంద్రయ్య ఏమన్నా పట్టించుకోకుండా ప్రజల సమస్యలను తీరుస్తుండేవాడు. రాజన్న తన మాటలను పట్టించుకోకపోవడం తో చంద్రయ్య రాజన్న చుట్టూ ఉన్న వాళ్లను వీళ్లు మంచివాళ్లు కాదు, వీళ్లు మంచివాళ్లు కాదు అని ప్రచారం చెయ్యడం మొదలు పెటాడు. వాళ్లు కూడా చంద్రయ్యకు ఏదో మానసికమైన ఇబ్బంది ఏదో ఉందని అతనిని చూసీ, చూడకుండా వదిలి వేశారు. ఇక అప్పుడు ఏం చెయ్యాలో తెలియక ప్రజలందరినీ కూడా ఇబ్బంది పెడుతుంటే ఇక అందరూ కలిసి లాభం లేదు ఇతనికి మానసికమైన ఇబ్బంది ఏదో వచ్చింది కనుక ఇతనిని హైదరాబాదులోని ఎర్రగడ్డ అసుపత్రిలో చేర్పిద్దామనుకున్నారు.

(ట్రెజరీబెంచెస్ నుండి నవ్వులు)

దయచేసి మీరు ఆ పరిస్థితులను తీసుకురాకండి. మంచి పనులు చేపడుతున్నాము. ప్రతి ఒక్కరిపైన బురద జల్లే కార్యక్రమం చెయ్యకండి. నేను మా గ్రామంలో జరిగిన సంఘటనను చెప్పాను, దయచేసి ఎవరికైనా ఇబ్బంది కలిగితే క్షమించాలి. ఎవరూ భుజాలు తడుముకోవద్దు. ఏ రాజకీయ పార్టీకైనా ప్రజల విశ్వాసం చూరగొనడం చాలా ముఖ్యం . అందుకోసం నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తున్నారు మన గౌరవ ముఖ్యమంత్రిగారు.

రా.7.50

ఈ నాడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కళ్లుతెరచి కనిపిస్తావున్న వాస్తవాలన్ని గ్రహించి మరి మార్పు తేకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కాకతప్పదు. ప్రజలు విశ్వాసంతో మా పార్టీకి, మా నాయకుడికి బ్రహ్మరథం పట్టారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేకించి మా మిత్రులు వరప్రసాదరావు ఒక విషయం చెప్పారు. ప్రపంచ బ్యాంకు విషయంలో ఆ నాడు ప్రధానమంత్రిగా ఉన్న పి.వి.నరసింహారావుగారు ఏ సందేశాన్ని ఇచ్చారో మీరు ఆ సందేశాన్ని మర్చిపోయారు. "Reforms with humane face". ఆ ప్రపంచ బ్యాంకు రిఫార్మ్స్ అది కూడా ఈ నాడు మా ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు ఒక మానవతా దృక్పథంతో హ్యూమన్ ఫేస్‌తో తీసుకొని వెళుతున్నారు. ఈ రిఫార్మ్స్‌ని ప్రపంచ బ్యాంక్ పరంగా కమ్యూనిస్టు పార్టీలకు సంబంధించి గవర్నెన్స్ చేస్తున్న రాష్ట్రాలలో ప్రపంచ బ్యాంకుపైన

ఆధారపడకుండా ఎక్కడ కూడా లేరు. ఇది వాస్తవక పరిస్థితి. ఈ నాడు ఇంటర్‌నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ అనే ఒక సంస్థ ,లోను పరంగా ఇస్తున్న సంస్థ. ఆ సంస్థ ద్వారా అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు చేపట్టారు. వెస్టు బెంగాల్‌కు మా గౌరవ సభ్యులు వెళ్లి అధ్యయనం చేసి ఆ విషయాలు అన్ని కూడా రికార్డు పరంగా కూడా తీసుకురావడం జరిగింది. ఈ ఇంటర్‌నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ అనేది వింగ్ ఆఫ్ వరల్డు బ్యాంక్ అనేది మీ అందరికి మనవిచేస్తున్నాను.గత 4 సంవత్సరాల క్రితం మీ పై విశ్వాసం ఉంచారు కాని ఇంకా విశ్వాసం ఏమిటి అని అడిగితే సమంజసమే. దానిని మేము తప్పు అనడంలేదు. దాని తరువాత జిల్లా పరిషత్తు, మండల, మున్సిపల్, పంచాయితీ, కోపరేటివ్ సహకార సంస్థల ఎన్నికలు అయినాయి. ఈ అన్నీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటి సంపాదించిన పార్టీ కాంగ్రేస్ పార్టీ కాదా, నిరంతరం ఎన్నికలకు పోతావున్నాము, నిరంతరం జనంలో వున్నాము. మాపైవున్న ఉన్న ప్రజల ఫేస్‌ను రెన్యూ చేస్తావున్నాము. ఈ రెన్యూ చేస్తావున్నప్పుడు విశ్వాసం ప్రజలు చూపెడుతున్నప్పుడు మీరు అవిశ్వాసం ఏ విధంగా ప్రకటిస్తారు. మూడు నెలల క్రితం నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి , ఆ నీటి సంఘాల ఎన్నికల్లో కూడా అత్యధికస్థానాలు కాంగ్రేస్ పార్టీ గెల్చింది వాస్తవం కాదా? ఒకసారి అడగండి. ఆ విధంగా నిన్న, మొన్న మహబూబ్‌నగర్ జిల్లాలో, పాణ్యంలో, నిజామాబాదు జిల్లాలో ఎన్నికలు జరిగాయి, రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటి స్థానాల్లో కాంగ్రేస్ పార్టీకి దక్కించుకోవడం మీరు కూడా చూశారు. ఇది ప్రజల విశ్వాసం కాదా? ఇది ఒకసారి ఆలోచన చేయమని మేము తెలుగుదేశం పార్టీని కోరుతున్నాము. ఈ నాడు ఎన్నో ఎన్నికల్లో గెల్చాము, ప్రతి ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి మెజారిటి ఇస్తూనే వున్నారు. ప్రతి ఎన్నికల్లో టిడిపిపై అవిశ్వాసం ప్రకటిస్తావున్నారు. ప్రకటిస్తున్న తరుణంలో ఈ నాడు వాళ్లు ఆరోపణలు చేయడంలో - we are putting before you - వాళ్లకి గుండె వుండాలి - to absorb the hard facts ధైర్యం వుండాలి. ఈ నాడు మేము కూడా చెబుతున్నాము. మీరు 9 సంవత్సరాలు పాలనలో మీరు ఏవిధంగాప్రజలకు చెప్పిన వాగ్దానాలకు దూరంగా వుండి అవిశ్వాసం మీ పరంగా ప్రజలయందు వున్నదో ఆవిశ్వాసం విశ్వాసంగా మార్చుకొనే విధంగా మేము చేసే కొన్ని కార్యక్రమాలను, అన్ని కార్యక్రమాలకు బాసటగా ఉండమనడంలేదు. ప్రోత్సాహం చేయమని అనడంలేదు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో మీరు సహకరించండి మీరు సహకరిస్తే మీరు కనీసం ప్రజలకు క్షమాపణ చెప్పిన వారిగా చరిత్రలో నిలబడతారని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు అనేక విషయాల్లో చెప్పిన వేదాంతం టిడిపి పార్టీ వారు ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని గట్టిగా మేము వ్యతిరేకిస్తున్నాము. ఈనాడు కాంగ్రేస్ పార్టీ తరుపున ఉన్న గౌరవ సభ్యులు యావత్ ఆంధ్రప్రదేశలో ఉన్న ప్రజలందరు కూడా ఈ నాడు ముఖ్యమంత్రిగారిపైన , ఆ విధంగా కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సుపై విశ్వాసం వున్న తరుణంలో ఇది తప్పకుండా చెబుతూనే వున్నాము. దీనికి ఏ విధమైన అర్ధం లేదు. దీనిని మీరు మరి విత్‌డ్రా చేసుకోమని ప్రజలు వారి పరంగా విత్‌డ్రా ఎప్పుడో చేసుకోవడం జరుగుతావుందని చెబుతున్నాము. హిందీలో ఒక కహావత్ వుంది.

فنوس بن کے جس کی حفاظت ہوا کرے
رہا شمع کیا بجھے جسے روشن خدا کرے

అంటే ఈ నాడు దేవుడు వెలిగించిన దీపం, ఈ నాడు కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్ని హరికేన్సువచ్చినా ఆ దీపాన్ని ఎవరు కూడా ఆపలేరని, ఉర్దూ కహావత్ ప్రత్యేక సారాంశం నాకు ఈ అవకాశాన్ని మీరు ఇచ్చినందుకు మీకు మా పార్టీ సభ్యులకు అందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ శాసన సభ్యుడు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, మేము బిజెపితోటి ఎలియన్సుకు మేము ప్రయత్నం చేయడంలేదు బిజెపితో కలసి పనిచేయడం లేదు అనేటటువంటిది మాట్లాడారు. మేము ఏదో తెలుగుదేశం పార్టితో కలసి పనిచేయడానికి ముందుకు వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీకి ఏదో కలసి ముందుకు రానట్టు వారు చెప్పారు. వారి జిల్లాలోనే శంషాబాదు మండలంలో మా జిల్లా పార్టీతోటి తెలుగుదేశం పార్టీకి ఒప్పందం కుదుర్చుకుంది. అక్కడ ఎంపిపి అధ్యక్షుని ఎన్నికకు మా వారు వారికి ఓటు వేశారు, ఉపాధ్యక్షునికి మాకు ఓటు వేశారు. ఈ విషయం శంషాబాదులో జరిగినటువంటి విషయం . కాబట్టి మా పార్టీ ఆఫీసుకు టిడిపి ఆఫీసు ఎంతదూరమో, టిడిపి ఆఫీసుకు బిజెపి ఆఫీసు అంతే దూరం, ఆ విషయాన్ని తెలుగుదేశం పార్టి గుర్తు పెట్టుకోవాలి. ఆ రకంగా అనేక జిల్లాలో , అనేక ప్రాంతాలలో ఆనాడు జరిగింది కాబట్టి ఆ విషయాన్ని వారు గుర్తు పెట్టుకోవాలి. నిన్న చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ గాలి జనార్ధనరెడ్డిగారు కర్నాటకలో బిజెపికి 200 కోట్ల రూపాయలు ఇస్తున్నట్టు ఇక్కడ పార్టీల గురించి తీసుకురావడం జరిగింది. అక్కడ వాళ్ల సోదరుడు బిజెపికి సంబంధించిన వ్యక్తి అని, గాలి జనార్ధనరెడ్డిగారు బిజెపికి సంబంధించిన వ్యక్తి. ఈ రోజు టిడిపికి సంబంధించిన అనేక మంది కాంట్రాక్టర్సు, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్టర్సుగా లేరా ఆ విషయాన్ని చంద్రబాబునాయుడుగారు డినైడ్ చేస్తారా? అనేక మంది కాంట్రాక్టర్స్‌కి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నవరత్నాలలో కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించినటువంటి వాళ్లు ఉన్నారు. కాబట్టి రాజకీయాలను ఎప్పుడు కూడా పార్టీలతో ముడిపెట్టవద్దు. ఆ విష యాన్ని ఈ రోజు చంద్రబాబునాయుడుగారు కాని తెలుగుదే శం పార్టీ కాని తెలుసుకోవలసిన అవసరం వున్నది. గాలి జనార్ధనరెడ్డిగారు ఈ రోజు వరకు వాళ్ల సోదరుడు కాని వాళ్ల కుటుంబం కాని భారతీయ జనతా పార్టీలో ఉన్నారు. వాళ్లు ఏ రకంగా మాకు 200 కోట్ల రూపాయలు ఇస్తున్నారు. చాలా సత్యదూరం, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రోజు తెలుగుదేశం పార్టీ గుర్తులో పెట్టుకొని రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా మీకు ఏదైనా వ్యాపారం వుంటే వ్యాపారం చేయండి తప్ప పార్టీకి, రాజకీయాలకు సంబంధం లేని విషయాన్ని ఈ సందర్భంగా నేను మా పార్టీ తరుపున స్పష్టం చేయదల్చుకున్నా ను.

రా.8.00

డా. నాగం జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులు కిషన్ రెడ్డి గారు చెప్పింది, వాస్తవం కాదు. మేము ఒక వేళ అట్లే పొత్తులు పెట్టుకున్నామనుకుంటే, దాదాపు 16 నుంచి 18 మునిసిపాలిటీలు మాకు కైవసం అయ్యేవి. మేము ఆ పొత్తులను పెట్టుకోకూడదనే ఆ మునిసిపాలిటీలను వదులుకోవడం జరిగింది. లోకల్ 1 లేదా 2 చేసుకొని వుంటే చేసుకొనవచ్చు. గాలి జనార్ధన్ రెడ్డి గారి విషయంలో యస్‌ఎం కృష్ణ గారు, సోనియా గాంధీకి ఉత్తరం వ్రాసినట్లు పత్రికలలో చదివాం దానికి రూ. 200 కోట్లు కాదు.. రూ. 2,000 కోట్లు కూడా, ఈ కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా గాలి జనార్దన్ రెడ్డి గారి ద్వారా అక్కడ వున్న బిజెపి నాయకులకు ఈ రోజు అందజేసి, ఆ ఎన్నికలకు సహాయపడుతున్నారని అంటోని గారు గాని, అదే విధంగా యస్‌ఎం కృష్ణ గారు గాని, ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా మేము చెబితే, దానికి వీరు వక్రీకరించి చెబుతున్నారు.

(అంతరాయం)

శ్రీ జె. రంగా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీదర్ బాబు గారు మాట్లాడుతూ, వెస్ట్ బెంగాల్ నుంచి కూడా ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తీసుకొని వస్తున్నారు. ఈ గవర్నమెంటే కాదని చెప్పడం జరిగింది.

తర్వాత అంతకు ముందు గౌరవ సభ్యులు వర ప్రసాద్ గారు మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తీసుకొని వచ్చిన అన్ని రాష్ట్రాలు, దేశాలని కూడా కొలాప్స్ అయిపోయాయి. ప్రపంచ బ్యాంకు అప్పులు చాలా ప్రమాదకరమని చెప్పడం జరిగింది. వెస్టు బెంగాల్‌లో కూడా షరతులు లేకుండా అప్పులు తీసుకుంటున్నారు. తప్పు, షరతులతో కూడిన అప్పులు లెఫ్టు వామ పక్ష ప్రభుత్వాలు తీసుకరావడం లేదు. మీరు గతంలో కూడా ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా మీరు, మేము కలిసి పెద్ద ఎత్తున ఇక్కడ ఉద్యమాలు నడిపాం. ప్రపంచ బ్యాంకు జీతగాడు చంద్రబాబు నాయుడు గారు అనుకుంటూ మీరు, మేము కూడా కలిసి తిరిగాం. మీరు అది మరచిపోయి మాట్లాడితే ఎట్లా అది?

శ్రీ డి. శ్రీధర్ బాబుః వెస్టు బెంగాల్‌లో అనేక సంవత్సరాలుగా ముఖ్య మంత్రిగా వుండి, వారు అన్న మాటలు చెప్పాను. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకరావడం తప్పు కాదని, నేను షరతుల గురించి మాట్లాడనే లేదు. మీరు కూడా తీసుకుంటున్నారని చెప్పాను. మీరు షరతులతో తీసుకుంటున్నారో, షరతులు లేకుండా తీసుకుంటున్నారో మీరు ఇప్పుడు ఇక్కడ క్లారిఫై చేస్తే తప్పు, నేను ఆ విధంగా చెప్ప లేదు. ఎందుకంటే మా మిత్ర పక్షం. మా మిత్ర పక్షమునకు సంబంధించిన ఏ భావాలను కూడా hurt చేయాలని, మాకు ఉద్దేశం రాదు. కాని, మేము షరతులు, వేము షరతులు లేకుండా కాదు. ఈనాడు ప్రపంచ బ్యాంకు నిధులు, ఈనాడు రాష్ట్రాలకు కవాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ విషయంలో, ఈనాడు మౌలిక సదుపాయాల విషయంలో గాని, వారి సహాయ, సహకారం తీసుకొనే పరిస్థితి ఏర్పడే తరుణంలో, ఒక human faceతో పోవాలనే ఉద్దేశం, మా ముఖ్య మంత్రిలో వుందని చెప్పాం.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ఈ అవిశ్వాస తీర్మానాన్ని పూర్తిగా నేను వ్యతిరేకిస్తున్నాను. కిషన్‌రెడ్డి గారు ఇంతకు ముందు చెప్పారు. ఏదైతే ఇద్దరి మధ్య అలియెన్స్ వున్నదన్నారో, అలియెన్స్ అన్ని నియోజక వర్గాలలో ఈ విధంగా చేశారు. వీళ్లు అంత కలిసి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, లేకపోతే భాషా సంయుక్త రాష్ట్రం అయిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లో వచ్చిన ముఖ్య మంత్రులు ఎందరు వున్నారో, అందరి కంటే మంచిగా, అందరి కంటే బాగా ఈ ముఖ్య మంత్రి, కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ బాగా పని చేస్తున్నారని, నేను భావిస్తున్నాను. నిజంగా ఈ ముఖ్య మంత్రి గారు అందరికంటే మంచి ప్రోగ్రామ్స్ తీసుకురాలేదా? సామాన్యునికి ఇంత వరకు ఏ ముఖ్య మంత్రి తీసుకురానన్ని స్కీమ్స్ గాని, శాంక్షన్ వర్క్స్ తీసుకొని వచ్చి అందరికి లాభం చేయ లేదా? ఈ విషయం విచారించండని, నేను మీ ద్వారా ప్రతి పక్ష పార్టీ నాయకులకు నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మనం ఏమి చేస్తున్నామో, మనం ఏమి మాట్లాడుతున్నామో బయట వున్న జనం చూస్తున్నారు. కొంత మంది అర్థం చేసుకోవచ్చు. కొంత మంది అర్థం చేసుకొకపోవచ్చు. కాని, ఇక్కడ మేధావులు వున్నారు. వాళ్లు ఏమి భావిస్తున్నారు. ఈ రోజు వార్త పత్రికలు వ్రాసిన, టివి ఛానెల్స్ వారు చెప్పినప్పుడు ఎక్కడెక్కడ ఇంటర్వ్యూ చేసిన గాని, గ్రామాలకు పోతే, సామాన్య జనం రాజ శేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏదైతే వున్నదో, మాకు ఇళ్లు వచ్చిందని, మాకు పెన్షన్ వచ్చిందని, ఆరోగ శ్రీ వచ్చిందని, భూమి ఇచ్చినారని ప్రజలు చెబుతున్నారు. మొత్తానికి ఈ భావం ప్రజలలో వచ్చిందనేది గమనించాలి. ఏదైతే అవిశ్వాస తీర్మానం పెట్టారో, దీన్ని ముక్త కంఠంతో అందరూ ఖండించాలని, నేను అందరికి అప్పీల్ చేస్తున్నాను.

రా.8.10

తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్జిలను భయపెడుతున్నారని, జ్యుడీషియరీ మీద పెద్ద రభస చేస్తున్నారు. చంద్రబాబుగారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మా నియోజక వర్గమునకు చెందిన సభ్యుడే

ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. ఆ ఫ్లోర్‌లీడర్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీలో మెంబర్‌గా నియమించారు. నేను దానిని హైకోర్టుకు తీసుకువెళ్లాను. చంద్రబాబుగారు అతనిని మెంబరుగా నియామకం చేసినది తప్పు అని చెప్పిన తర్వాత హైకోర్టు స్టే చేసింది. హైకోర్టు స్టే చేస్తే పెద్దలు రాజేశ్వర రావుగారు, ముఖ్యమంత్రి గారు కలిసి ఇక్కడ ఒక సెషన్ పెట్టి, హైకోర్టులో ఆర్డరు ఇచ్చిన విధంగా ఆర్డరు ఇస్తే దానిని వారు రద్దు చేశారు. జ్యుడీషియరీ ఎంక్వయిరీ జరగవలసిన అవసరం ఉంది. అందుకు సంబంధించిన రిజల్యూషన్ పెట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పత్రికలలో ఒక్క ఎమ్ఎల్‌ఏ 10,000 కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపణలు వచ్చాయి. అటువంటి ఆరోపణలు రావడం వల్ల మాలాంటి ఎమ్ఎల్‌ఏ లకు కష్టమవుతుంది. వాటిపై పూర్తిగా ఎంక్వయిరీ కావాలని చెపుతున్నాను. ప్రభుత్వాన్ని రిజుల్యూషన్ పెట్టమని మనవిజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఆ రిజల్యూషన్ పెడతామన్నందుకు ఆయనను అభినందిస్తున్నాను. శశిధర్‌రెడ్డిగారు, అరుణగారు, రాజారావు గారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా తెలుపుతూ, ఈ నో కాన్ఫిడెన్స్ మోషన్ని అపోజ్ చేస్తున్నానని మీకు మనవిజేస్తూ , ఈ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వమును నేను గట్టిగా బలపరుస్తున్నానని తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. శశిధర్‌రెడ్డి(మెదక్): అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక ప్రభుత్వం. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా చూరగొన్న ప్రభుత్వం. నిజానికి ప్రజల యొక్క విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయి, ప్రజల చేత ఛీ కొట్టబడి, అల్లంత దూరానికి విసిరివేయబడి, చివరికి వచ్చే 2009 సంవత్సరంలో అసెంబ్లీ నుండి కూడా బయటకు పంపించుకొనే కార్యక్రమంలో వుండవద్దని తెలుగుదేశం పార్టీ సభ్యులకు హితవు చెపుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాల మూడు నెలల పరిపాలనలో నిరాధారమైన ఆరోపణలు చేసి కనీసం ఒక్కటైనా వారు నిరూపించుకోగలిగారా? ఈ అసెంబ్లీలో దాదాపుగా 143 మంది సభ్యులం నవ, యువ శాసనసభ్యులుగా మొదటిసారి గెలిచిన వాళ్లం ఉన్నాము. శాసనసభకు వచ్చిన తర్వాత నాలెడ్జ్ వస్తుందని మేము అనుకున్నాం. కానీ ఇలాంటి వారి వల్ల మాకు ఏమి నాలెడ్జ్ వస్తుందో అనిపిస్తుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మేలు కోరి, వారి జీవన ప్రమాణ స్థాయిని, జీవన విధానాన్ని, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచినటువంటి వై.యస్.రాజశేఖర రెడ్డి గారి పైనా వీరి అవిశ్వాస తీర్మానం ? తొమ్మిది సంవత్సరాల వారి పాలనలో ప్రజల సమస్యలను, గ్రామాల సమస్యలను గాలికి వదిలివేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచారు. వీటన్నింటిని కాదని ప్రజా రంజకంగా, ప్రజల చేత ఎన్నుకోబడిన వై.యస్.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం మరియు వారి కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్‌పై వారు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం పూర్తిగా బూటకమని తెలియజేస్తున్నాను.

వై.యస్.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా పయనింప చేయడాన్ని దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షిస్తున్నారు. మీరు కూడా ఈ విషయాన్ని చాలాసార్లు అంతరంగికంగా మాతో ప్రస్తావింపలేదా అని అడుగుతున్నాను. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా వదిలేసి, వ్యవసాయమే దండగ అన్న వారా ఇప్పుడు రైతుల గురించి మాట్లాడేది? గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వ్యవసాయదారులకు వ్యవసాయానికి నూటికి నూరు శాతం పంటల భీమా పథకం క్రింద ప్రభుత్వం మద్దతును ఇస్తోంది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో బీడు బారిన బంజరు భూములలో బంగారు పంట పండించాలనే ఉద్దేశ్యంతోనే ఇందిరాప్రభ కార్యక్రమం చేపట్టిన వై.యస్.రాజశేఖర రెడ్డి గారి పైనా వారి అవిశ్వాస తీర్మానం అని అడుగుతున్నాను.

స్కాలర్‌షిప్పుల విషయంలో శాచ్యురేషన్ పాయింట్‌గా ఎస్సీ, ఎస్టీ లకు, అర్హులందరికీ కూడా స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. అదే విధంగా బీసీ మైనారిటీలకు కూడా స్కాలర్‌షిప్పులు ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతున్నందుకా వారు ఈ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఉచిత కరెంటు విషయంలో వారు మా ప్రభుత్వాన్ని హేళన చేసి నవ్వారు. ఉచిత కరెంటు ఇస్తే బట్టలు ఆరవేసుకోడానికి కూడా పనికిరాదు అన్నారు. ఇప్పుడు వారిని వెళ్లి తీగలు పట్టుకోమనండి అక్కడ పరిస్థితి వారికి తెలుస్తుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము కూడా ధర్నాలో పాల్గొన్నాము. కాంగ్రెస్ పార్టీ, వామపక్ష పార్టీలు కలిసి మహా ధర్నాలు చేస్తే, ఆ ధర్నాలపై గుర్రాలతో పోలీసుల యొక్క రాక్షస కక్షతో నలుగురిని పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపిన విషయం మరొకసారి వారిని గుర్తు చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఉచితంగా రైతులకు కరెంటు ఇస్తున్న విషయం వాస్తవం కాదా? బకాయిలను కూడా మాఫీ చేసింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కూడా ఈ బకాయిలలో భాగం లేదా అని అడుగుతున్నాను. మా తండ్రిగారు 1989 నుండి 1994 వరకు ఈ సభలో ఎమ్‌ఎల్‌ఏగా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1993లో లాండ్ డిస్ట్రిబ్యూషన్ చేసింది. తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క గుంట భూమి కూడా పంపిణీ చేయలేదు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఆరు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉంది. ఈ ప్రభుత్వం సాంఘిక సంక్షేమంలో, బలహీన వర్గాల సంక్షేమంలో , మహిళల సంక్షేమంలో, మైనారిటీల సంక్షేమంలో కృషి చేసింది. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పాలనలో ఉన్నప్పుడు మీ పార్టీకి సంబందించిన గ్రామాలలో ఉన్న బ్రోకర్లకు 1000 రుపాయలు ఇచ్చి కూడా, కాళ్లకు ఉన్న చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్‌కార్డులు రాలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత ఉన్న ప్రతీ వ్యక్తికీ, తమ ఇంటి వద్దనే ఐరిష్ కెమేరాలతో రేషన్ కార్డులను అందించిన ఘనత ఈ ప్రభుత్వానిది కాదా? రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి కూడా ఉగాది నుండి కిలో రెండు రూపాయలకు బియ్యం పథకాన్ని ప్రవేశపెడుతోంది ఈ ప్రభుత్వం కాదా?

విద్యారంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర రెడ్డి గారు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో మాట్లాడి మెదక్ జిల్లాకు, వెనుకబడిన తెలంగాణా జిల్లాకు, ఇందిరాగాంధీ గారు ప్రాతినిధ్యం వహించిన ఐఐటీని తీసుకువస్తే దానికి వారు నానా రాద్ధాంతం చేశారు. వారు తినరు. మరొకరిని తిననివ్వరు. వారు పని చేయరు, మరొకరిని పని చేయనివ్వరు. ట్రిపుల్ ఐటీ, బిట్స్ పిలానీ రాజమండ్రి, కడప, నిజామాబాద్, నల్గొండ జిల్లాలలో యూనివర్సిటీలు ఇచ్చిన విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 2004 వరకు మన రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలు ఉంటే, మన ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను.

రా.8.20

సార్, ఎస్సీ, ఎస్టీ, బిసి., మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఋణాలు తీసుకుని వాటిని కట్టలేని పరిస్థితిలో అనేక సంవత్సరాలుగా మూలుగుతున్న బకాయిలన్నింటిని మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని తెలియచేస్తున్నాను.

పారిశ్రామిక రంగం సూపర్ సార్. రాజశేఖర్‌రెడ్డిగారికి రైతులు ఒక కన్ను అయితే, పరిశ్రమలు మరో కన్ను. అయితే తెలుగుదేశం పార్టీ హయాంలో 1999-04 సంవత్సరాల్లో 429 పారిశ్రామిక యూనిట్లను స్థాపించి, రూ. 257 కోట్లు పెట్టుబడి పెడితే, కేవలం పది వేల మందికి మాత్రమే ఉద్యోగవకాశాలు కల్పించింది. కాని అదే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 3148 పరిశ్రమలు స్థాపించి, రూ. 550 కోట్లు పెట్టుబడి పెట్టి, 25 వేల మందికి డైరక్టుగాను, 25 లక్షల మందికి ఇన్‌డైరక్టుగాను ఉపాధి కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిది. ముఖ్యంగా మా మెదక్ జిల్లాలో సూపర్ సార్. రాజశేఖర్‌రెడ్డి మరియు గీతారెడ్డిల నేతృత్వంలో 2004 నుండి 2007 సంవత్సరం వరకు 57 యూనిట్లు స్థాపించి, రూ. 825 కోట్లు పెట్టుబడి పెట్టి, 6000 మందికి డైరక్టుగానూ, 60 వేల మందికి ఇన్‌డైరక్టుగాను ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. పారిశ్రామికీకరణ వల్ల అనేక మంది నిరుద్యోగులు ఉపాధి కల్పించబడింది. ఈ విషయం మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

మైనార్టీ సంక్షేమ విషయానికి వస్తే, ఈ భారత దేశ స్వాతంత్ర్య సముపార్జనలో హైందువులకు ఎంత సమాన ప్రతిపత్తి ఉందో, ముస్లింలకు కూడా అదే సమాన ప్రతిపత్తి ఉందనే విషయం గుర్తించాలి. అనేక మంది ఈ దేశ స్వాతంత్ర్య సముపార్జన సందర్భంగా అసువులు బాసిన విషయం మరొక్కసారి గుర్తు చేసుకోవాలి. అటువంటి వారి గురించి, వాళ్ల పిల్లల అభివృద్ధి గురించి, వారి ఉద్యోగావకాశాలు గురించి ఈ ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది. సార్, తెలుగుదేశం హయాంలో 2004 సంవత్సరం వరకు కేవలం కంటి తుడుపు చర్యలుగా బడ్జెట్‌లో రూ. 39 కోట్లు మాత్రమే పెడితే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 40 కోట్లు, 50 కోట్లు, 60 కోట్లు, చివరకు ఈనాడు దాదాపు 189 కోట్ల రూ.లను బడ్జెట్‌లో పెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. అందు గురించేనా మీరు ఈ పార్టీపై, ఈ ముఖ్యమంత్రిపై అవిశ్వాసం తీర్మానం పెట్టింది?

డిప్యూటీ స్పీకర్ సార్, తొమ్మిది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంలో ప్రజలు బయట వణికిపోతుండే వారు. పన్ను మీద పన్ను పన్ను మీద పన్ను ..... వేసి ప్రజల నడ్డి విరిగేలా పన్ను వేశారు. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 13 సంవత్సరాలు ఒక ఫైనాన్స్ మినిస్టర్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏనాడూ ఒక్క నయా పైస కూడా పన్ను వేయలేదే. అందుకోసమే మీరు ఈ ప్రభుత్వం మీద అవిశ్వాసం తీర్మానాం పెట్టారా?

నభూతో నభవిష్యత్తు అన్న విధంగా ఒక శ్రేయో రాజ్యం యొక్క ప్రథమ కర్తవ్యం, ఒక రాజ్య స్థాపన యొక్క ప్రథమ కర్తవ్యం మనిషి యొక్క ప్రాణాలు కాపాడటం. ఆ మనిషి యొక్క ప్రాణాలు కాపాడటంలో స్వయాన డాక్టరు అయిన డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎన్నో కోట్ల రూ.లను మంజూరు చేశారు. గతంలో నేను అనేక మంది ముఖ్యమంత్రుల దగ్గరకు వెళ్లే వాడిని. సి.ఎం. రిలీఫ్ నుండి ఏనాడు ఇంత మొత్తం విడుదల కాలేదు. ఈరోజు వరకు రూ. 325 కోట్లు పంపిణీ చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. దానితోపాటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టింది మరి ఈ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను.

సార్, ఇంటికి దీపం ఇల్లాలు. ఆ ఇల్లాలు ఆర్థిక స్వావలంభన సాధించిన నాడే కుటుంబం బాగుంటుంది అనే సిద్ధాంతాన్ని గ్రహించిన రాజశేఖర్ రెడ్డిగారు ప్రతి మహిళ లక్షాధికారిని చేయాలనే సంకల్పంతో అనేక వేల కోట్ల రూపాయల్ని పావలా వడ్డీ పథకం కింద ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు మీరు ఈ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టారా?....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి...

శ్రీ పి. శశిధర్ రెడ్డి : ఏదేమైనప్పటికీ, స్పీకర్ సార్, జన రంజకుడు, ప్రజా రంజకుడు, అపర భగీరథుడు మనిషై పుట్టంగ మంచి ఇంత చేయాలనుకున్నవాడు రాజశేఖరుడు కాదా........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

నూనూగు మీసమందే నిజం తెలుసుకున్న వాడై, నిజం తెలుసుకుని రైతన్న భుజంతో కలిపి నడిచినోడా, ప్రజల కొరకు, రైతుల కొరకు, ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడుతున్న

(అంతరాయం)

రాజశేఖర్‌రెడ్డి మీద పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా అగ్రిమెంటు ప్రకారం ఇప్పుడు ఎంత టైమ్ గడిచింది ఈ చర్చ మీద. ఎంత మంది మాట్లాడారు? జనతా పార్టీ నుండి వాళ్లు సస్పెండ్ అయ్యారు. కాని జనతా పార్టీ నుండి మీరు ఇద్దర్ని మాట్లాడించారు. మేము ఇంత మంది ఉంటే మమ్మల్ని మాట్లాడించలేదు. ఇది కరెక్టు కాదు అధ్యక్షా. ఇప్పుడు స్పీకర్‌గారు తీర్మానం ప్రవేశపెడతామన్నారు అవినీతికి సంబంధించి. దాన్ని ఎప్పుడు ప్రవేశపెడతారు? ఎందుకంటే ఈనాటి ప్రొసీడింగ్స్ చివరకు *వచ్చాయి. రెండవది,* మాకు ఇచ్చిన తర్వాత వాళ్లకు ఇవ్వండి కావాలంటే, ముందు మా వాళ్లు మాట్లాడుతారు. ముందు సునీత మాట్లాడుతుంది. ఆమెకు ఇవ్వండి.

ఛైర్మన్ : వాస్తవానికి మీకు అలొకేట్ చేసిన అయిదు గంటలు అయిపోయింది. అయితే, వాళ్లకు స్పీకర్‌గారు టైమ్ అలాట్ చేశారు. ఆ టైమ్‌లోనే వాళ్లు మాట్లాడుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు : నేనూ అదే చెపుతున్నాను. ఒక పార్టీలో ఇద్దరు మెంబర్స్ ఉంటే, ఆ పార్టీ ఉందా లేదా అన్నది వేరే సంగతి, మీ లెక్కల ప్రకారం ఉన్నట్లు ఉన్నారు, ఉంటే మాత్రం ఇద్దరి మెంబర్స్‌కు ఎట్లా ఇస్తారు? బిఏసిలో అనుకున్నది ఒక్కొక్క పార్టీ కింద ఒక్కొక్కరు అనుకున్నాము. ఆ విధంగానే జాతీయ పార్టీలైన సిపిఐ, సిపిఐ(ఎం), బిజెపి పార్టీలకు ఒక్కొక్కరికే ఇచ్చారు. అటువంటిది జనతా పార్టీ నుండి ఇద్దరికి ఎట్లా ఇస్తారు? ఇదెక్కడి న్యాయం?

ఛైర్మన్ : స్పీకర్‌గారు వారికి అలొకేట్ చేసిన టైమ్‌లోనే వారిద్దరు మాట్లాడారు. సునీత పేరు ఇప్పుడు ఇచ్చారు, నేను తప్పకుండా వారికి అవకాశం ఇస్తాను. కృష్ణారావుగారిది అయిపోగానే ఇస్తాను.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌పైన అవిశ్వాస తీర్మానం పెట్టింది. ప్రస్తుత ప్రతిపక్ష నాయకులు వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపైన అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఏనాడు అయితే కాంగ్రెస్ పార్టీ 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిందో ఆనాడే చంద్రబాబునాయుడుగారికి ప్రజలపైనే విశ్వాసం పోయింది. ఎందుకంటే వారే సమర్థంగా పరిపాలిస్తారు, ఇంక ఎవరూ ఈ రాష్ట్రంలో ఎవరూ లేరనే ఆలోచనతో ఒక దురభిప్రాయంతో, తప్పుడు ఆలోచనతో ఉన్నారు. ఒకటి మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఒక వైపేమో తెలుగుదేశం పార్టీ వాళ్లు కాంగ్రెస్ పార్టీపైన అవిశ్వాసం ప్రకటిస్తారు, మరో వైపు ఈ మధ్య జరిగిన జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఉప ఎన్నికల్లో రాష్ట్ర మొత్తం మీద ఎక్కడ చూసినా, మహబూబ్‌నగర్ జిల్లాలో చూసినా కూడా గతంలో తెలుగుదేశం గెలిచిన బిజినేపలి జెడ్‌పిటిసి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

రా . 8 . 30

అదే కల్వకుర్తి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జడ్‌పిటిసిల మెర్జింగ్‌లో కాంగ్రెస్‌పార్టీ గెలవడం జరిగింది . నిన్న రెండురోజుల క్రితం కొడంగల్ నియోజకవర్గంలో మద్దూరు మరియు కొత్తపల్లి గ్రామాలలో టిడిపి ఎంపిటిసిలు ఉన్నారు . వారు ఉద్యోగం వచ్చి రాజీనామా చేస్తే ఈ రెండుస్థానాలలో కాంగ్రెస్‌పార్టీ పెద్ద మెజారిటీతో గెలిచింది . అది కూడా ఆ నియోజకవర్గానికి చెందిన గౌరవ గురునాథ రెడ్డిగారు ప్రచారానికి వెళ్లలేదు . కేవలం కాంగ్రెస్ కార్యకర్తలతో మీటింగ్ పెట్టారు . టిడిపికి సంబంధించి జిల్లా నాయకులు, మాజీమంత్రులు, ప్రస్తుత ఎంపిలు క్యాంపువేసి ప్రచారం చేసినా అక్కడ చీరలు కూడా పంచితే పట్టుకున్నాము . అయినా కూడా ఒక్కస్థానం గెలవలేదు . 1983 లో గౌరవనీయులు ఎన్‌టి రామారావుగారిని ఈ రాష్ట్రప్రజలు ఆదరించారు ఆనాడు ఆ పేరు అందుకేవచ్చింది . ప్రజా నాయకుడుగా రు 2 లకు కిలో బియ్యం , మద్యపాద నిషేధం, కరంటుకు స్లాబ్ పద్ధతి ఈ మూడు స్కీముల కొరకు ఇంతసేపు మాట్లాడిన ప్రజా నాయకులు, మా నందమూరి తారక రామారావు అన్నారు . అప్పుడు కేవలం మూడు స్కీములు పెడితే, ఇప్పుడు 30 స్కీములు పెట్టి రాష్ట్రప్రజానీకానికి మేలు చేసే కార్యక్రమం చేస్తుంటే అవిశ్వాస తీర్మానం ఎందుకొరకు ? ఇక్కడ అవిశ్వాస తీర్మానం కాదు . ఎప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుందామా అనే తాపత్రయంతోటి ఒక దుష్టస్వభావంతో చేశారు తప్ప వాస్తవంగా ప్రజలు ఈ ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారు . హర్షిస్తున్నారు . రేపు వచ్చే ఎన్నికల్లో కూడా ఇక్కడ ఉన్న 43 మంది ఇక్కడకు వచ్చే పరిస్థితి లేదు . ఈ కారణాలు ఉన్నాయి . వీళ్లు మాట్లాడిన దాంట్లో అవినీతి అంటే జలయజ్ఞం అంటే ధనయజ్ఞం అంటూ పొలాల గురించి మాట్లాడుతున్నారు . ప్రధానంగా ఆకారం ఉండగానే సరిపోదు . శ్రీకారం ఉండాలి . మాట్లాడేటప్పుడు చదువుకున్న వాళ్లకంటే, అని ఇంకొక సామెత ఉంది . ఆ పదం వాడితే బాగుండదు . ఈనాడు ప్రాజెక్టులపైన అవినీతి అని మాట్లాడుతున్నారు . పాలమూరు జిల్లాకు సంబంధించి , ప్రాజెక్టులపై అవినీతి గురించి మాట్లాడుతున్నవారు దీనికి ఒక సమాధానం చెప్పాలి . నేను రాష్ట్రం మొత్తంమీద ఉన్న ప్రాజెక్టుల గురించి మాట్లాడడంలేదు . కేవలం ఒక్క ఉదాహరణకు వారు సమాధానం చెప్పాల్సి ఉంది . పాలమూరు జిల్లాకు సంబంధించి రు . 6000 కోట్లతో 8 లక్షల ఎకరాలకు నీళ్లు పారించే కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టారు . ఆనాడు గత ముఖ్యమంత్రి పాలమూరును దత్తతకు తీసుకున్నామని చెప్పి ఒరగబెట్టింది ఏమీలేదు . రు . 6300 కోట్లతో 8 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తున్నపుడు ఎకరానికి రు . 80 వేలు పడింది . 1981 లో అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జూరాల ప్రాజెక్టు ప్రారంభించితే ఆనాడు ఆ ప్రాజెక్టుకు అంచనా

గ్రావిటీకి రు . 76 కోట్లయితే, ఆనాడు రు . 10, 20 సిమెంటు బస్తా, రు . 2 , 3 వేలు టన్ను స్టీలు ఉంది . ఆనాడు రు . 150 కోట్లతో డ్యామ్ నిర్మాణం పూర్తయింది . అంచనా రు . 76 కోట్లు, మొత్తం ప్రాజెక్టు ద్వారా 1 లక్ష ఎకరాలకు సంబంధించింది . అటువంటి జూరాల ప్రాజెక్టు 1981 నుండి 2004 వరకు 24 సంవత్సరాలు పట్టింది . ఖర్చు ఎంత ? సుమారు రు . 1150 కోట్లు పట్టింది . ఎకరానికి రు .1 .10 లక్షలు పట్టింది అంటే, 20 సంవత్సరా క్రిందట రు . 10, 20 ఉన్న సిమెంటు , రు . 4 వేలు, 5 వేలు స్టీలు, సిమెంటు కొన్న రేట్ల ప్రకారం, ఆ ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం 24 సంవత్సరాలు కట్టినదానికి రు .1 లక్ష 10 వేల రూపాయలు ఉంటుంది . ఈనాడు రు . 200 సిమెంటు, రు . 30 వేలు టన్ను స్టీలు అది కూడా ఎత్తిపోతల సుమారు 1000 అడుగులు ఎత్తిపోసి సొరంగమార్గాల తీసి ఈ రేట్ల ప్రకారం ఈ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు రు . 80 వేలు ంటే ఎక్కడ అవినీతి . మాట్లాడేప్పుడు కొంచెం కామన్‌సెన్స్ ఉండవద్దా ? దీనికి సమాధానం చెప్పాలి . నాలుకకు ఎముకలేదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా ? నాలుకకు నరంలేదని ఎట్లాపడితే అట్లా మాట్లాడుతారా ? మాట్లాడడానికి ఒక పద్ధతి, విధానం ఉండాలి . వీరు ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు . మీకు మాట్లాడే నైతికహక్కు లేదు . కూర్చో .

( అంతరాయం )

( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

మిస్టర్ స్పీకర్ ః మిస్టర్ కృష్ణారావ్, ఛైర్‌ను అడ్రస్‌చేసి మాట్లాడండి .

శ్రీ జె . కృష్ణారావు ః అధ్యక్షా, 1996 లో బీమా ప్రాజెక్టుకు అన్ని క్లియిరెన్స్‌లు ఉన్నాయి . 1998 నుండి 2004 వరకు అన్ని క్లియరిన్స్‌లు ఉన్న ప్రాజెక్టును వీరు ఎందుకు మొదలుపెట్టలేదు . ఏది మొదలుపెట్టాలన్నా చిత్తశుద్ధి ఉండాలి . ఏదిచేయాలన్నా చిత్తశుద్ధి ఉండాలి . తపన ఉండాలి . పేదల పట్ల ప్రభుత్వ ఆలోచన ఉండాలి . అది లేదు . వాళ్లకు పేదప్రజలు, రైతాంగం పట్ల అటువంటి ఆలోచన లేదు . మాట్లాడితే ఆ ప్రాజెక్టు మేము ప్రారంభం చేశామని అంటారు . చేసినట్లు ఫౌండేషన్ వేశారు . 1999 ఎన్నికల్లో పునాది వేశారు . 2004 ఎన్నికల్లో మరొకసారి పునాదివేశారు . రు . 3000 కోట్ల ప్రాజెక్టుకు వీళ్లు చేసింది రు . 5 కోట్లు . ఈ లెక్కన ఈ రాష్ట్రప్రజల అదృష్టం బాగుంది . ఇదే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా, రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి కాకుండా ఉంటే ఈ ప్రాజెక్టులు వంద సంవత్సరాలయినా వీళ్లు పూర్తిచేసేవారు కాదు . దీనికి వీళ్లు సిగ్గుపడాలి .

( షేమ్ షేమ్ అని పాలకపక్ష నుండి కేకలు )

నిన్న గౌరవ నరేందర్ రెడ్డిగారు మాట్లాడుతూ, శాసనసభ్యులం అయినందుకు తలదించుకోవాలని మాట్లాడారు . దానిని ఖండిస్తున్నాను . ఈరోజు రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వంలో శాసనసభ్యులం అయినందుకు తలఎత్తుకోవాలి . తలదించుకోవలసింది వాళ్లు వాళ్ల నాయకులు ఈ పనులు చేయనందుకు తలదించుకోవాలి . ఇక్కడవాళ్లు ఒప్పుకోలేరు, ఇక్కడవాళ్లు మాట్లాడలేరు . ఆంతరంగికులతో ఇదే దేవేందర్ గౌడ్‌గారు గానీ, నాగం జనార్ధన రెడ్డిగారు గానీ వారు చెప్పిన మాటలు మాకు తెలిసింది . ఈ రాజశేఖర రెడ్డిగారు మొండివాడు, చెప్పినపని చేస్తాడు . మళ్లీమనం అధికారంలోకి రాము అని వాళ్లే అంతర్గతంగా మాట్లాడుకుంటారు . దక్షిణాసియాలో

ఎక్కడ లేనివిధంగా టన్నెల్ బోరింగ్ మిషన్ తీసుకుని వచ్చి మొదటిసారిగా 44 కిలోమీటర్లు టన్నెల్ చేశారు. గౌరవ ప్రతిపక్ష నాయకుడు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ సమగ్ర జలవిధానం ఉండాలని న్నారు. సమగ్ర జలవిధానం అంటే మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలయింది. ఈ 60 సంవత్సరాలలో మన నదీజలాలు సముద్రంలో పోతుంటే గుడ్లప్పగించి చూశారు. ఈనాడు అన్నిప్రాంతాల వాళ్లకు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర అన్ని ప్రాంతాలలో మనకున్న నీటిని సద్వినియోగం చేసుకుంటే, ప్రతి జిల్లాలో రిజర్వాయర్లు నిర్మాణం చేసుకుంటే, గత ఒక్క సంవత్సరం సముద్రంలో పోసినవి 6 వేల టిఎంసి లు. దీనిని ఉపయోగించుకుంటే ఆరుకోట్ల ఎకరాలకు నీళ్లువస్తాయి.

రా.8.40

6 కోట్ల ఎకరాలకు నీరు వస్తుంది, అంటే 6 సంవత్సరాల పాటు కరువు వచ్చినా కూడా రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా వుంటుంది. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం కూడా లేకుంటే మనం ఏమీ చేయలేము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కృష్ణారావు గారూ, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, మేము 11 మంది ఇండిపెండెంట్ సభ్యులం వున్నాము. 45 మంది వున్న వారికి 5 గంటల సమయం ఇచ్చారు. నాకు కనీసం 20 నిమిషాల టైమ్ అయినా ఇవ్వండి.

ఈ రోజున ఈ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్లు, పెన్షన్లు అన్నీ ఇస్తోంది. మీకు ఒక సంఘటన గురించి చెబుతాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగా వున్నపుడు, రు.5000 సిఎం రిలీఫ్ ఫండ్ కోసం వారి దగ్గరకు వెళితే కనీసం ముఖం కూడా చూడకుండా ఆ దరఖాస్తును ప్రక్కన పెట్టేసారు. ఆ తరువాత ఒక్క రోజు కూడా నేను సిఎం రిలీఫ్ ఫండ్ కోసం వెళ్లలేదు. మొన్న ఈ మధ్య కేర్ ఆసుపత్రిలో నా నియోజక వర్గానికి చెందిన ఒక వ్యక్తి చనిపోయాడు. ఆతని కొడుకు హైదరాబాదులో కూలీ నాలీ చేసుకుంటూ రు.35000 బిల్లు కడితే ఇంకా రు.85000 కడితే తప్ప శవం ఇవ్వమని హాస్పిటల్ వారు చెప్పారు. నేను ఆ హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను కలిసి ఇతని పరిస్థితి చాలా దీన పరిస్థితి, సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మీకు 24 గంటలలో డబ్బులు ఇప్పిస్తానని చెప్పాను. వెంటనే ఒక్క సెకండ్ కూడా లేటు చేయకుండా డెడ్ బాడీని ఇచ్చేసారు. ఆ పిల్లవాడి కళ్లలో నీళ్లు తిరిగాయి. దటీజ్ వైఎస్ఆర్. అటు పేద వారికీ, ఇటు హాస్పిటల్ అథారిటీస్‌కూ కూడా ముఖ్యమంత్రి గారి మీద నమ్మకం కలిగింది. ఎటువంటి ప్రాణాపాయ స్థితి కలిగినా, మనకు 104 వుంది, 108 వుంది, ఆరోగ్యశ్రీ వుంది, సిఎం రిలీఫ్ ఫండ్ వుంది, నాకు అండగా ఇన్ని వున్నాయి, మాకు వైఎస్ అన్న అండగా వున్నాడనే ధైర్యం ప్రతి పేదవాడికీ వుంది.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Go back to your seats. Do you want me to end the Debate now? Please go back to your seats.

శ్రీ జె. కృష్ణారావు : సర్, కాంగ్రెస్ పార్టీలో డిక్టేటర్‌షిప్ వుందని అన్నారు. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీలో డిక్టేటర్‌షిప్ వున్నట్లయితే స్వర్గీయ పిజెఆర్ గారు కాని, ఈనాడు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్

సభ్యులు కాకా గారు కాని, హనుమంతరావు గారు కాని, పురుషోత్తము రెడ్డి గారు కాని, వారు ఎన్ని మాట్లాడినా కాంగ్రెస్ పార్టీలో వారిని సస్పెండ్ చేయలేదు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వుంది. నిన్న కాక మొన్న విద్యాధర రావు గారు పార్టీ గురించి ఒక్క మాట మాట్లాడితే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసారు. అందువల్ల ఇక్కడ ఎవరు డిక్టేటర్లు, ఏ పార్టీలో ప్రజాస్వామ్యం వుంది, ఏ పార్టీలో లేదనేది మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ రోజున నేను మాట్లాడాలంటే చాలా విషయాలు వున్నాయి, మళ్లీ మళ్లీ నోరు ఎత్తకుండా మాట్లాడవచ్చు. కాని నాకు టైమ్ లేదు కాబట్టి, తమరు నాకు టైమ్ ఇవ్వడం లేదు కాబట్టి కొన్ని విషయాలను మాత్రమే చెబుతాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారంటే నాకు చాలా గౌరవం . కాని వారు వారి స్థాయికి సరిపోని మాటలను, వారి ప్రక్కన వున్న వారు చెబితే, బట్ట కాల్చి ముఖం మీద వేసే పద్ధతిలో అనడం జరిగింది. నేను సబ్ కాంట్రాక్టులు చేస్తానని చంద్రబాబు నాయుడు గారు మాట్లాడడం నాకు చాలా బాధ కలిగించింది. అది ఆయనకు హుందాతనం కాదు, ఆయనకు సరిపోయేది కాదు. అధ్యక్షా, ఒకరిపైన ఎలిగేషన్లు చేసేటపుడు ఒకసారి వారి గురించి, వారి కుటుంబం గురించి, వారి బ్యాక్‌గ్రౌండ్ గురించి ఆలోచన చేయాలి. ఎక్కడైనా ఒక ఇంటికి పిల్లనివ్వాలంటే వారిని గురించి, వారి తల్లితండ్రుల గురించి, వారి తాతముత్తాతల గురించి అడుగుతారు. ఎందుకోసం అధ్యక్షా ? పుట్టుకతో వచ్చింది గిట్టే దాకా పోదని ముఖ్యమంత్రి గారు మొన్న ఒక సామెత చెప్పారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Please close now. You have to close after this. Now no more on this. You have to close.

శ్రీ జె. కృష్ణారావు : సర్, ఒక విషయాన్ని తమరి దృష్టికి తీసుకురావాలి. 1981లో మా నాన్న గారు సర్పంచ్‌గా వున్నపుడు, మధ్యాహ్న భోజన కార్యక్రమం జరిగేది. ఆ స్కీమ్‌లో సర్పంచ్‌లకు అధికారాలు ఇస్తే, అక్కడ వున్న స్కూల్ హెడ్ మాస్టర్లు, అక్కడ వున్న ఎండిఒలు బిల్స్ రికార్డ్ చేసి, ఆ స్కూల్‌కు సంబంధించి రు.5000 మొత్తాన్ని తీసుకొచ్చి మా నాన్నగారికి ఇస్తే, ఆ ఎండిఒలు, హెచ్ఎం లను మా నాన్న గారు పిలిచి, మా స్కూల్‌కు ఖర్చయింది రు.2000 కూడా కాలేదు, రు.5000 ఎట్లా ఇచ్చావని ప్రశ్నించి, 30 సంవత్సరాల క్రితం మిగిలిన రు.3000 మొత్తాన్ని వాపసు చేసిన చరిత్ర మా కుటుంబానికి వుంది. మీరేదో అడ్డుగోలుగా మాట్లాడడం కాదు. మాకు ఆ ఖర్మ ఏమీ పట్టలేదు. అందువల్ల నేను ఎటువంటి సబ్ కాంట్రాక్ట్‌లూ చేయలేదు, నాకు అటువంటి దుస్థితి లేదు. నేను గత 18 సంవత్సరాల నుంచీ కన్‌స్ట్రక్షన్స్ చేస్తునాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఇటువంటి ఆరోపణలు చేసే వారికి నాది ఒకటే సలహా. నేను 18 సంవత్సరాల నుంచీ కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో వున్నవాడిని. ఈ రోజు నా మీద అటువంటి అపవాదు వేయడం జరిగింది. కాని వాస్తవంగా నాకు కాని, నా కుటుంబానికి కాని అటువంటి దుస్థితి లేదు. నా మీద లేనిపోని అభాండాలు వేస్తున్నారు. ఇటువంటి ఆరోపణలు చేస్తున్న వారికి నా ఛాలెంజ్ ఒకటే. నా పైన కాని, నా కుటుంబం మీద కాని, నా పిల్లల మీద కాని ఈ 18 సంవత్సరాల నుంచీ వున్న మొత్తం ఆస్థిని ఇప్పుడే వ్రాసి ఇస్తాను. ఏ వ్యాపారం లేకుండా, ఒక్క నయాపైసా వచ్చే వ్యాపారం చేయకుండా ఈ రోజు కోట్లకు పడగలెత్తారు. చంద్రబాబు నాయుడు గారు కాని, నాగం

జనార్ధన రెడ్డి గారు కాని, ఎవరైనా కాని, నాది ఒకటే ఛాలెంజ్, నేను నా ఆస్థి మొత్తాన్ని సమాజం కోసం డొనేట్ చేస్తాను. ఈ రోజు గుడిసెలో వుండగలననే ఆత్మస్థయిర్యం నాకుంది, ఆ ధైర్యం నాకుంది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సర్, నిన్న ఇదే హౌజ్‌లో వారు డిమాండ్ చేసారు.

రా.8.50

నేను ఈనాడు వీరితో సవాలు చేస్తున్నాను. మొత్తం నా ఆస్థులు మొత్తం ఇస్తాను. వారిని ప్రూవ్ చేయమనండి. దమ్ము ఉందా?

( అంతరాయం )

చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, సబ్ కాంట్రాక్ట్‌కి ఎవరిస్తారు అన్నారు? చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ పేరుఅని అన్నారు.

( అంతరాయం )

డా. నాగం జనార్ధనరెడ్డిః ఎంత బాధగా ఉందంటే , మేము గొంతు చించుకుంటే మాకు మైక్ రాదు. మమ్ములను తిట్టడానికి వారికి మైక్ ఇస్తున్నారు.

( అంతరాయం )

MR.SPEAKER: One minute. You have to sit down. Every party has been given time for interventions. I will give you time for personal explanation. What is your explanation Janardhana Reddy Garu? మీరు మధ్యన నాన్ స్టాప్ కామెంటరీ చేస్తున్నారు. ఉదయం నుండి చేస్తున్నారు. నా రిక్వెస్ట్ ఏమంటే, ఎలిగేషన్ చేసినప్పుడు, ఎవరిపై చేస్తున్నారో, వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి అవకాశం ఇవ్వబడుతుంది. ఒక మెంబర్ మాట్లాడుతూ ఉంటే, ఈ విధంగా మాట్లాడారుఅని మీరు, మీరు మాట్లాడితే అక్కడ నుండి మాట్లాడాతారు, ఇటువంటి పరిస్థితి ఉంటే then where will the debate lead to? If you want to make allegations, you are entitled to make personal allegations. But you have to give notice. Yes, now you please complete your personal explanation.

డా.నాగం జనార్ధనరెడ్డిః ఆయన ప్రసంగం 20 ని.లు కేవలం నా మీదే ఉంది. తమరు యస్ అంటున్నారు. దయచేసి నాకు మాట్లాడడానికి తగినంతగా టైమ్ ఇవ్వాలి. ఆయన చెప్పిన ప్రతీదానికి నేను జవాబు చెప్పాలి. నాకు అడ్డం రాకుండా సమయం ఇవ్వాలని తమరిని సవినయంగా చేతులు జోడించి వేడుకుంటున్నాను.

( చేతులు జోడిస్తూ అన్నారు )

మిస్టర్ స్పీకర్ః జనార్ధనరెడ్డిగారూ మీకు మాటిమాటికి అనుకుంటూ పోవడం అలవాటయింది. Very specific please. I am not restricting you on the Debate. Now you are on the personal explanation.

( అంతరాయం )

డా. నాగం జనార్ధనరెడ్డిః కల్వకుర్తి విషయంలో ఇదే సభలో చాలా సార్లు అనేక అంశాలు లేవనెత్తారు. తప్పు జరుగుతోంది. అనర్హులైన వారికి టెండర్స్ ఇస్తున్నారు. టన్నల్స్‌కి పిలుస్తామన్నారు. ప్రక్కనే ఎస్ఎల్‌బిసిలో 4,000 క్యూసెక్కులు 9.2 మీటర్స్ టన్నల్ తోడుతూ ఉంటే, మా జిల్లాలో మేము ఏమి పాపం చేశాము. 5,000 క్యూసెక్కులకు 6.65 మీటర్స్ టన్నల్ త్రవ్వుతున్నారు. అదే విధంగా ప్రపోజ్డ్‌కి అగ్రిమెంట్ చేసుకున్నారు. 6.65 మీటర్ టన్నల్ తోడుతున్నారు. అదేవిధంగా పైప్స్ 3 మీటర్స్ అగ్రిమెంట్ చేశారు. రెండున్నర మీటర్స్ వేస్తే నిన్న ఉదయం వచ్చింది. అదే విధంగా పోతిరెడ్డిపాడుకు 30 రోజులు ఫ్లడ్ వాటర్ వదలమంటారు. మాకు 90 రోజులు పెట్టారు. మా జిల్లా శాసనసభ్యులకు ఎవరు పెట్టారు. కెనాల్ 20.5 మీటర్స్ ఉంటే దానిని 12 మీటర్స్‌కి కుదించారు.

మిస్టర్ స్పీకర్ః పర్సనల్ ఎలిగేషన్ కోసం అవకాశం ఉంది. జనరల్ డిబేట్‌లో ఈ విషయం చెప్పండి. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌లో వారి ఆరోపణ మీద సమాధానం చెప్పుకుంటూ, మళ్లీ చర్చించే ప్రయత్నం కాదు.

( అంతరాయం )

అందరూ ఒకేసారి మీద పడి అల్లరి చేయడం అలవాటయింది నేను చెప్పింది వినండి. If you want to participate in the Debate, ample time has been given. మీరు జనరలైజ్ చేస్తే, వారూ జనరలైజ్ చేసి మాట్లాడతారు. No, it will not be like that. You be very specific. If you feel that there is an allegation being made, you can refute that. But you cannot get into the whole ambit.

డా. నాగం జనార్ధనరెడ్డిః విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఈ కల్వకుర్తి ప్రాజెక్ట్‌లో రెండవ లిఫ్ట్‌లో కాంట్రాక్టర్స్ అనర్హులైనవారికి ఇచ్చారని , మేజర్ పనిష్మెంట్ చేయాలని చెప్పడం జరిగింది. సబ్ కాంట్రాక్ట్‌లో అనర్హులైనవారికి ఇచ్చింది చెప్పమనండి.

MR.SPEAKER: You have any involvement in that or not? If there is nothing, be clear.

డా.నాగం జనార్ధనరెడ్డిః నాకున్న బాధ, నేను ఎప్పుడో, డాక్యుమెంట్స్ తప్పులు జరిగినప్పుడు బయట పెట్టినప్పుడు వీరందరూ గోల్గొండ హోటల్‌లో సెంట్రల్ కోర్ట్‌లో కాంట్రాక్టర్స్‌తో మీటింగ్ పెట్టారు. మీటింగ్‌కి వారు వెళ్లేటప్పుడు మామూలుగా వెళ్లారు. వచ్చేటప్పుడు సూట్‌కేసులు మోసుకొని వచ్చారు. వారన్నీ ప్రొడెన్షియల్ బ్యాంక్‌లో పెట్టారు. ఈ పెద్ద మనిషి రు.22 కోట్లు .....

( అంతరాయం )

MR.SPEAKER: Now, you are converting it into a general debate. Enough is enough, I have to bring the House into order and close the Debate.
మళ్లీ మీరు మాట్లాడే సమయంలో అనేక విషయాలు మాట్లాడండి. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి సమయం కాదు. It is not permissible. Your time is over now. That is enough. Please be seated. నేను రిపీటెడ్‌గా చెబుతున్నాను. మీది ఉంటే చెప్పండి. ఇక్కడ ,అక్కడ ఆరోపణ కాదు. అదంతా రిప్లయిలో వస్తుంది. అప్పుడు చెప్పండి anything specific on this. I am telling you.

డా. నాగం జనార్ధనరెడ్డిః వారు చెబుతున్నారు. పెద్దలు డబ్బులు కాజేశారు. ఛాలెంజ్ చేస్తున్నారు. ఆస్థుల గురించి ఛాలెంజ్ చేస్తున్నారు. నేను బీద కుటుంబం నుండి రాలేదు. ఉన్నత కుటుంబంలో నుండి వచ్చాను. ఎవరినీ ముంచ లేదు. ఏ కాంట్రాక్టర్ దగ్గర డబ్బులకు చేయి చాచలేదు. ఈ ప్రభుత్వానికి దమ్ము ఉంటే నిరూపించమనండి. నా జీవితం క్లియర్‌గా ఉంది. అవినీతిపరులమని మమ్ములను అంటారు. మొత్తం ఆవేదనతో చెబుతున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నేను హౌజ్‌లో చెబుతున్నాను.

( ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు దూసుకువచ్చారు )

మీ మీ సీట్లలోకి వెళ్లండి. పన్నెండున్నర గంటల చర్చ జరిగింది. I have to tell something important. Krishna Rao Garu, please sit down. One minute. It is 9.00 p.m. I wanted to make an announcement regarding yesterday's Resolution.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 8.59 p.m. to meet again 8.30 a.m. on Wednesday, the 2nd April, 2008.)